# DAMAGE BOOK

UNIVERSAL
LIBRARY
OU_204165
UNIVERSAL
LIBRARY

OUP—881—5-8-74—15,000

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T 88.1 Accession No. T 541

Author L 195

Title

This book should be returned on or before the date last marked below

చీలకమర్తి లక్ష్మీనృసింహకవి

# సంపూర్ణ గ్రంథావళి

## షష్టిపూర్తి ముద్రణము

### వివసంపుటము—నవలలు

సౌందర్యతిలక - అహల్యాభాయి - హేమలత.



షష్టిపూర్తి సంఘకార్యదర్శి :

పాలకోడేటి గురుమూర్తిగారిచే

ప్రకటితము.

1927

All Rights Reserved ]

[ Price Rs. 3

CHECKED 1954


రాజమహేంద్రవరము

శ్రీ సువర్ణరంజనీ ముద్రాక్షరశాలయందు

పోతాప్రగడ శేషగిరిరావుగారిచే

ముద్రింపఁబడియె.

1927.



మాలపల్లి — ఉన్నవ లక్ష్మీనారాయణ.

# సౌందర్యతిలక.

## మొదటి పరిచ్ఛేదము.

"భగవంతుఁడగు నారాయణుఁడు మనుష్యరూపము ధరించి పవిత్రక్షేత్రముగ ద్వారకానగరముననుండి జగములు నేలుచుండఁగ నే నావంటి వృద్ధులకింత పాటును మనుష్యులకింత చేటును గల్గుచున్నదిగదా! ముందురాఁగల యుగముయొక్క ధర్మములు మందుఁడనగు నాకె కనులకుఁ గట్టిన ట్లెదుటఁ గనఁబడుచుండ వేదవ్యాసునంతటి మహాత్మునకుఁ గనఁబడకుండునా! నేఁడుదయమునుండి నే నెవ్వరియింటికిఁ జనినను నాకు నొక కబళ మన్న మయినను దొరకదయ్యె. ఇది యేమి యాఁకలియొగాని కడుపులోనున్న వేదవ్యాసుని, మాంసమునుగూడ హరించు చున్నది. ఈ మునులిక్షేమమునకుఁ దోడ్పడి నాయాఁకలి నన్నుఁ బెట్టు తిప్పలు చెప్పుకొనఁగలన్న నాలకించువా రెవ్వరు నీగిరివ్రజపురమునఁ గానరారు. అయ్యో! కొడుకా! నీవెంతచేసితివి. కొడుకుల నంకఱ దిగ్రమ్మింగి సంపూర్ణమయిన యాయుష్షుతో నేనింక నెన్ని సంవత్సరములు జీవింతునోకద. దైవమా! కనులు గానక చెవులు వినరాక పరిజనులఁ బీడించుచు దినమంతయుఁ బంచపంచఁకుఁ దిరిగి పట్టెడోగిరాగు నయినను దెచ్చుగానఁజాలక హేయమయిన జీవనముఁ జేయుచున్నానాకుఁ బూర్ణాయు

వ్యాపంగి పరిజ్ఞావంతులను, సకలైశ్వర్య సంపన్నులను, శ్రేయఃకాము
లను నేడియో నంకఁజెట్టి తెప్ప వేయునంతలో నంత మొందిఁగాడు
నీకార్య సైపరీత్యముల కెవరుఁ గారణముఁ జెప్పరు గదా! హరవిభ!
నామీఁద నీకిఁత నిజ్జారుచేష్టలేమేల? నాకు నేనే భారముగ నుండ
నీభక్తులకి నీ సగతములకు నిందలి పరిజనులకు భారమని తోఁచుట యొక
యాశ్చర్యముగాదు. ఎంతలేసి సంకటములు నాకు సంభవించియు,
మంచు విరియునట్లు చులకనగ నెగిరి పోవును. భగవంతుఁడా! నా
నిమిత్తము నీవెన్ని క్రొత్త క్రొత్త సుఖముల నిలువచేసి యున్నావో
యన్నియు నొక్కసారిగ నాపయి దండెత్తఁబంపి నన్ను నీకడకుఁగొ
నిపోవఁ గటాక్షింపుము. అహహా! ఇంత పొడవును విడివియుఁ గ
లిగి సకలైశ్వర్యములతో విలసిల్లు నీసగరిమేమి? కుబేరు నైన దిర
స్కరించు నీవణకెక్కుంపుమేమి? కైలాసపర్వతములవలెఁ గొత్తగా
నలఁదిన సున్నముతో నలరారు నీమేడలేమి? నాకుఁగూడు దొరక
కుండుటయేమి? నేనెచ్చటికిఁ బోయిన నచ్చట లేదు పొమ్మనువారు
ను, నీకొఱ కెవ్వరాయత్నము చేసి యుంచినారను వారును నీ! య
ఱవకు మనువారును, జేయి యూరకొన లేదనువారును లోనికి రా
వలదనువారును గట్టి దీసికొని కొట్టనచ్చువారును దిట్టువారునేగాని
యీమనుజులి దయ్యమునకుఁ బిడికెడు బియ్యమో పట్టెఁడన్నమో,
గుక్కెఁడు నీరో యాదరించి యొసఁగినవారు లేరయిరి. నేను
యుఁ బెఱవ్రుఁ గమ్మని కూరలు, పిండివంటలు బొట్టలు విచ్చునట్లు
మెక్కి పొర్లిద్దువోవక సాగటాలో, కల్లజూదమో యాడుచు నొకరిని
మించునట్లొకరు పందెమునకుఁ బయిపందెమిడుచు నన్నుఁ జూచి జా
లిఁబడుటకు మాటు వికవిక నవ్వి, వీఁడు ముచ్చు వీని కాకలి యొ
క్కఁడిది నెడల నడుగ్రుఁడని సేవకుల కానతిచ్చు పడుచువాండ్రి ని
లుకళ్లు నాలుకలో, యిరుపతునకలో నేనెఱుంగను. మద్యపానవ

సకును గాంతా ప్రసన్నతకును బ్రీణయ ద్యోతమునకునఁ నీపరిభు
వు లోకనాఁడు వ్యయముఁజేయు ధనము నాకు రెండేండ్లు బ్రిదుకఁ
జాలు నర్థముగదా. అహహా! అప్పుడప్పుడే వార్చిన వెచ్చవెచ్చని
గంజిలో రవంత యుప్పుఁగూడ నైచి ఫుల్లని యూరఁగాయి నం
జుకొనుచు నాకలిఁ దీఱ నారగించి నేటికి మూఁడు దినములయినది.
అయ్యో! ఆకలి, ఆకలి, దాహము, ఓరోరిపాపాత్ములారా! ఓరో
రి పొరులారా! నాకడుపు కాలుచున్నది. ఏసతర్కములకుఁ జనరాని
బోధరించియున్న బ్రాహ్మణులు నాదరించువారేగాని నాదెసఁ జూ
చువారు లేరేమి? మీరుండఁజుఁ గటకవాండ్రివలెఁ గనఁబడుదు
న్నారు. ఇండ్లదగ్గర గావలియుండు సేవకులు యజమానుని సేవ
గుటతోడనే కనికరము దొలఁగి తాతి మెల్లమీఁదనుండి దొర్లనట్లు
నన్ను మెడఁబట్టి గెంటుటకు నాహసించిరి. అసమయముఁ జగిలి
నదెబ్బలు సన్నింకను భాధించుచున్నవి. "అయ్యో! అన్నమన్న
ము నాతండ్రిలారా ఇంక నిలువఁజాల" అని యఱచుచు నొక
ముసలివాఁడు వాడలంబడి తిరుగుచు గిరివ్రిజపుర జనుల యా
చించుచుండెను. అతఁడు శత వృద్ధగుట జీర్ణమయిన కాయము
గలవాఁడు. శరీర మెంత జీర్ణమయి యుండెనో యతఁడు బా
ల్చిన వలువయు సతిజీర్ణమయి పలు చిఱుగులు గలదయి
డుమూసి దగ్గరనుండు పౌరుల కతనిపయిఁ గల సహజమగు నసూ
యను ద్విగుణము సేయుచుండెను. వివర్ణమయి మోమంతయుఁ
బెక్కుముడుతలతో నిండియుండెను. అవయవపటుత్వము తప్పి
యో, యెల్లప్పు డన్న మన్నమని యఱచుచుండుటఁ బానినోరు ని
రంతరముఁ దెఱచుకొని యుండుటయు రెండు సెలవులనుండియు
లాజలము లూఁపినవాఁగక స్రవించుటయు కన్బొలమీఁది రెండు
కళ్లు నయితము నెరయుటయుఁ జేసి పాటవము సడలినయవయవ

న్నలు విలపించుచున్నవో యనునట్లు వానినుండి దుర్జలము దొరగుట యు, మొగమునకు విపరీతమయిన భయంకరరూపముగల్గుటయు నా యాకారమున కాయాలక్షణము లనుయూహములగునట్లు ముసలికాపున కుఁ దగునట్లు వచ్చి యీతని నాశ్రయించెను. పూరింపఁబడినగా లియంతయుఁ బోయినవెనుక మెత్తనయి యణఁగియుండు చర్మభ స్త్రివలె వాని దేహము శల్యానశిష్టమయి వ్రేలాడుచు రక్తమాంస క్షయమును వెల్లడిసేయుచుండెను. బహుసంవత్సరముల భారమువ హించుటచేఁ గ్రిందగెనో యనునట్లు వాని నడుము నేలఁదాకునట్లు మగతయుండెను. కనులకుఁజూపులేదు. చెవులకు వక్కని వినికిలేదు. దంతములు మొదలంట నూడుటచే నాతని బోసినోటనుండి వెడలు మాట యొకపట్టున విస్పష్టముగఁ దెలియుచుండుటలేదు. దేహబల ముతోఁ గర్భబలమును గర్భబలముతోఁ బంధుబలమును ధానితోఁ మ నోబలమును క్షయము నొందుటయు, విసుగు చిరాకు మొదలగుమన లిచిన్నెలు పొడసూపుటయు, గిరివ్రజ నివాసులు కాంచి యతనినా దరింపరయిరి. పయినుదహరింపఁబడిన తెఱఁగున నాదినమున నీమున లివాఁడు వీథులంబడి యఱచుచుండ నత్యంత వినోదముగనుండి కాఁ బోలును గొందఱు బాలురా నిసుపేద వెంబడింబడి చేతనుండుయూఁ తకోలఁ దిగలాగుచుఁ దిరిపమెత్తుకొను పాత్ర మూఁడఁబెఱుకుచు టాల రువ్వుచు నింకఁ బలువిధముల విసిగింపఁజొచ్చిరి. మితిమీరి రవ్వలుచున్న క్షుధానలంబునకుఁ గ్రిధానలంబు తోడయిన తఱి వాని యవస్థ యెట్టుండునో వర్ణింప నేరితరము? జరాభారమును నీరసత్వమును బాధించు బాలకులను శిక్షలేనివారఁగా నొన ర్చినను దననోటిలో నేమో గొణుఁగుకొనుటయు నోపిక యున్న ప్పుడు స్పష్టముగాఁ బల్కుటయు మాత్ర మతఁడుమానఁడయ్యెను. కడదరిఁ జేరుచున్న కొర్వలేక యతఁడు నిటు విదుర్చుకొను ముసలి

యూలపోతు బలె నతఁడు కొండఱ నవ్వలఁ గసిరి కొట్టుచుండ నొకఁడు మెల్లమెల్లనె వచ్చి వాని చెవిలో ధామ్మని పెద్దపెట్టున గొంతు చేసెను. వృద్ధుఁ డది యేమోయనియడలి బెదరి బెదరి చూచుచునుండఁ జేతనున్న దండము లాగికొని యొక పలుగాకి వాని నిరాయుధునిఁ జేయ వాఁడును వడవడ వడఁకుచు నేలంబడి బికిరపుటన్న మున్న పాత్రముఁ బగలఁగొట్టుకొనెను. అంతలోనొ కరథము చప్పు డప్పుడు చెవిఁ బడుటయు, వారు పెరిగిన హారము లోని ముత్యములవలె యథాయథలై నలుదెసలకుఁ బరుగెత్తిరి. వెంటనే సేవకు లిరువురు ముందు పరుగులిడుచువచ్చి భూటనడచు జనుల నొత్తిగించుచు "లెండు తప్పుకొనుఁడు ప్రధానమంత్రి యగు పుష్ప కేతుని కొమరుఁడు వ్రజదంతుఁ డరదమునెక్కి ప్రియు రాలితోఁగూడ మధుసాగరమను నుద్యానవనమున కరుగుచున్నా రఁడు. దారి యొసఁగుఁడీ" యని యఱచుచు, జారిన యూతకోలకు దడవువాని, భిన్నమగు భిక్షాపాత్రమునకు వగచువానిఁ గుఱ్ఱలను నిందించువానిఁ దన యవస్థకు రోదనము సేయువాని, ముసలివానిఁ దొలఁగుమని చెప్పిరికాని వాని గొడవలో వాఁడుండి వీరిమాటఁ జెవినిడఁడయ్యె. సేవకులా బలహీనునిఁ బలిమిచే నీవలకు లాగఁ బ్రయత్నింపుచుండ నింతలో నరదము సమీపించెను. ఏదియుఁ జే యునదిలేక భటులు తొలఁగిరి. అధికారి రథముతోలు గర్వము చేఁ బోతరించిన సూతుఁడు కనులఁ గానకయో దయారసములేక యో, నిలుపక రథముఁ దోలెను. నిమిష నిమిషము దొర్లుచు సిరు సుపైఁ దిరుగు నినుపచక్రముళ్ళతోడను నానావర్ణములఁ గనులు మి ఱుమిట్లుగొలుపు కాంతులతోడను జంగుచంగున నిరాఘాటముగఁ బరుగువాఱు ధవళాశ్వంబులతోడను, వెలయుచా రథంబు ముసలి యనద యెడమకాలి పై నుండిపోయె. సూతుఁ డెట్టి యుక్తినీతుఁడొ

కాని ముసుముం దా వృద్ధుని దా గనుంగొనకున్నను, వానికాలిపై దము పోవుట దెలిసినంతనైనఁ దాను జాలిపడఁడు. రథము నుపఁడు. యజమానుని కావార్త విన్నవింపఁడు. యజమానుఁడు స్వయముగా నేల వారింపఁడందురో యాతఁడును మద్యపాన మత్తుఁడై ప్రియురాలిపై నానకొని ప్రపంచమెఱుఁగక పొరలు చుండెను. ఇట్లు సారథి కనుమూయునంతలో నెంతయుఁ దప్పువన కు రథము తోలుకొనిపోవుటయు నీయనాథుఁడు కెవ్వున నఱచి నేల మూర్ఛిల్లెను. అతనియొడలనున్న నాలుగు నెత్తురుచుక్కలు నాఁ డెచ్చట నేలఁబడి రాజమార్గమున నరుగు ప్రజకుఁ గనికరంబుఁ గలి గించె. ఈవినోదంబు సందర్శింపఁ జనంబులు తండోపతండము లుగవచ్చి యాతనిచుట్టుఁజేరి యీపాపి యింతకాలమేల జీవింపవల యునని యు, దైవము నిందార్హుఁడని యు, సూతుఁడు శిక్షార్హుఁ డని యు, వజ్రదంతుఁడు కడుఁబొగరుపోతని యు, నేలిక కిది యెఱిఁగిం చినఁ దప్పక యతఁడు రథిక సారథుల దండించుననియుఁ బలుకు చుఁ గాలముప్రుచ్చువారెకాని కాలోచితమగు చికిత్సఁజేయనెవ్వరు సాహసింపరైరి.

---

*

## రెండవ ప్రకరణము.

"రోహణకా! ఎంతసేపు నీయంగడిమీఁద గూర్చుండుదు? ప్రొద్దువ్రాలినది. నేవచ్చి చాలదడవయినది. నాప్రియసఖి యేమని యలుకఁబూనునో? నాకన్న నేడువెరుక లాలస్యముగ వచ్చిన మువ్వుర నడపితివి. బేరగాండ్ర నంతఅ వెంట వెంటనే పంపి నాపట్టున నిట్లాలస్యము జేసెదవేమి? ఇప్పుడేకాదు. నీవేమి కతమ్మునకో నేనెప్పుడు నీయంగడికి బేరమునకు వచ్చినను జాలసేపు నన్నిందు నిలుపక యనుపవుగదా" అని చిఱునగవు మొగము నలంకరింపఁ దలవంచి పలుకు నాగవల్లి గనుఁగొని "బాల నీకడ నాకుఁగల చనవుచే నిన్నుఁ గొంతతడవాపి క్రొత్తగా వచ్చిన బేరగాం డ్రావలియంగళ్ళికుఁ బోవకుండ ముందు వారి నడపితిని. నిరంతరమును మీ యంతిపురమునసేయున్న మాయంగడి పావనంబగుట యెన్నఁడు? ఇంచుకసేపు మాయంగడిపైనుండి నీదు వాలుగంటిచూపులు మాపై, మాపూవులపై, మాయంగడిపైఁ బ్రసరింపఁజేయరాదా?" అని ప్రూలవర్తకుఁడగు రోహణకుఁడా పడుచును హెచ్చరించుటయు నామె కినుకతో "నీపలుకులకేమి? దండల నిమ్ము. ఈయవేని వేఱొకవర్తకునివద్దఁ గొనఁబోయెదనుమా!" అని బెదరించుటకు రెండడుగులిడియె. రోహణకుఁ డామె చిత్త మెఱిఁగియు రారమ్మని పిలిచి యిట్లనియె. "ఇవె బాజిపూవుల దండలు. ఇట్టి వీ మగధలోనెందునుఁ దలక్రిందుగఁ దపసుఁజేసిన నీవు తేఁజాలవు. ఇవి కమ్మసంపంగిపూలచెండ్లు రసికురాలవగు నీకు నేను వీని యుపయోగమును జెప్ప నక్కఱలేదు. ప్రణయకళ లమలుగలక్రొత్తదంపతు లొకరినొకరు మోదుకొను నాయుద్ధ

లుగా నుండునట్లు వీనిఁ జేయించితిని. ఇట్టివి వేయివరాలిచ్చియు నీవు సంపాదింపనేరవు. ఇవె మల్లెపూవులు యంగీలు. ఇవి తప్పక మీచెలివద్ద నుండఁదగినవి. నాణెముఁజూచి వెలయడుగుము. మీ నిమిత్తమే వీనిఁ జేయించితిని." అని సోత్కర్షముగఁ బల్కుచున్న యవ్వాణిజునిఁ గాంచి నాగవల్లి "నీసొమ్మ్ము నీవు పొగడుకొనుట సహజము! తన వస్తువులు చక్కగ లేవను వెంగలి వర్తకునేనెన్నఁడు నెఱుఁగ. వానికేమి. ఒక డండయు, నొక చెండును, నొక యంగీయు నిమ్ము. వాని నింటికిఁ గొనిపోయి యీ యమ్మకుఁ జూపి కావలయువాని వలయు వెలయిచ్చి తీసెద. అక్కరలేనివాని మరలఁ దీసికొనవలయుఁజుమీ! అయిననువెల ముందుగా నిచ్చెద. ఇవిగో మూడు మాడలుతీసికొమ్ము" అని వానిపై నాణెములువైచి యీ సరులు చేతఁ బట్టుకొని నిజగృహమువైపు పరుగుచుండెను. అంతలో రోహణకుఁడ కెద్దియోమాటజ్ఞప్తికిరా నతఁడు "నాగవల్లీ! నాగవల్లీ!" యని పిలువ నాబాలికయు విసుగుకొనుచు వెనుకకు వచ్చి "మాటిమాటికి నిటు లభ్యంతరములు కల్పించుచుందువు. నాతో నిపుడేమి రాచకార్యము మించిపోవుచున్నది. అని యించుక యలిగి నిలుచుండ రోహణకుఁడు మందహాసముతో "సుందరీ! పూలచెండొకటి యీఁదలఁచి మఱొకటి యిచ్చితిని. ఇదె గుమగుమతావుల నెల్లదెసలకుఁ బర్వఁజేయుచున్న యీ సంపంగిచెండు చూడు. దీని గర్భమున నొక దివ్య కుసుమంబమర్పఁబడియున్నది. దాని నొక సిద్ధుండొసఁగుచు నందలి తావుల నాఘ్రాణించు స్త్రీపురుషులకు మనోరథములు కరతలామలకములని యానతిచ్చెనఁట. అందుచేతఁబ్రత్యేకముగ మీనిమిత్తమయిదీనిఁ గట్టించితి" ననికాంచనకందుకమువలె కాఁతుల వెదజల్లు నొక పూలచెండొసంగినదానిఁగైకొని మునుపటిదానినారోహణకునకుఁగ్రమ్మఱ నొసఁగివెడలు

చుండ భోగమునకునచ్చి నిలువఁబడిన యొక స్త్రీ వచ్చి నాపై కన్న నించుక జిన్నయగు నొక పురుషుఁడును, బ్రసంగవశమున నజ్జయినిమాట యెత్తినఁ బనకా నుపుపు రుచించుటచే నాగవల్లి యించుక తాళి తానేనియు నెఱుఁగనిదాని నెఱుఁగుఁ బోలి పరస్పర సంభాషణములు నాలకింపఁ దొడఁగెను.

పు—అవునీసఁడుమ నేనిచటలేను. ఉజ్జయినికిఁ జనినాఁడను.

స్త్రీ—నృద్ధుఁడైన విక్రమసింహ మహారాజు కుశలముగనున్నాఁడా

పు—ఆ, పరలోకమున.

స్త్రీ—పాపము, అతఁడు లోకాంతరమున కరిగెనా. కుమారునకుఁ బట్టాభిషేకమహోత్సవమయిరచా? అందుల కాటంక మేమముండును?

పు—అంతయు నాటంకమే, పిశృవియోగముచే ఖిన్నుఁడయిన యాతని శోకమును వానితల్లి పాండురాజు మరణాంతరము నమాత్రి యెట్లునేసెనట్లు తనపాతివ్రత్యమును జూపి ద్వి గుణముఁ గావించెను—తల్లిదండ్రులిటులేకకాలమునఁ మృతి నొందుటచే దుస్సహమైన దుఃఖవార్ధిఁ చాటలేక చిన్నరాజు రాజ్యసన్యాసముఁ గైకొని హిమాచలమున కరిగి తపమాచరింప నిశ్చయించుకొనెనని ప్రజలు చెప్పుకొనుచున్నారు.

స్త్రీ—అట్లయిన నింక నేల సన్యసింపలేదు?

పు—ఈనడుమ సింధురాజు తనదేశముపై దండువెడలుననియుఁ గౌరవులు వారికి సహాయము వత్తురనియువిని తాసీసమయమున సన్యసించినఁ గౌరవులకు వెఱచి యట్లుచేసెనని లోకులపనింద మోపుదురని జంకి యాదండయాత్ర యేమోచ్చునవెనక తన సంకల్పము నెఱవేర్పఁ దలఁచుకొన్నవాఁడు

స్త్రీ—ఇది మరయమూరిలోఁ గొండఱు ప్రజలకు సంతాపమే

అని పూలదండలఁ దీసికొని యిరువురు ముచ్చటించుకొనుచుఁ బోయిరి. నాగవల్లికి వారిసంభాషణలో నొక్కొక్క శబ్దము వినఁబడుచున్నకొలఁది నామె మొగము తేటలో నొక్కొక్క-వన్నెతఱుగిరఁగొన్నెను.

ఆపలుకు లామెపాలికి మంత్రాక్షరములుకా నాయొయ్యారి మాంత్రికునిచేతి యాపుపామువలె కదలఁజాలక నిల్చి వారి ప్రసంగము ముగియు నసంతరము వారిచేఁ జూడఁబడకుండ మెనువెంటఁ జని యాయిరువుర యింట్లఁజూచి గుఱుతెఱిఁగి మన్మథునిచేతి యమ్ములవలె నలరుచున్న యలరుదండలతో సందిగ్ధమగు మనసుతో విచారాతిశయముచే మంగమైన నడకతో గృహముసొప్పు రాఁదొడఁగె. అట్లు కొంతదడపు తత్ప్రసంగాయత్తమగు చిత్తముతో నడచి, యొకచోట రాజమార్గమున నలయూకారముగఁ బలువురు పౌరులుమూగియుండ నాగసంపుసడుమకున్నవింతఁ దానును నేత్రోత్సవముగ వీలోకింపఁదలఁచి దండలు నలుగకుండఁ జేయి పైకెత్తి యామనుజుల నడుమకువచ్చి నిల్చెను. ఇట్లు నిల్చి కట్టెదుట బడుగుమేనితో నొక పీనుఁగుచాడ్పునఁ బడియున్న యాపృద్ధుని కాలినుండి తొరఁగురక్త ముఁజూచి, మేనుగగుర్పొడువ నటుచూడఁజాలక యిందుకి యావలిప్రక్కకు మోముద్రిప్పి లోనుండి తనంతఁ బట్టరాని వేగముతో బయలువెడలు జాలికి వగపునకు లోనై యామె యిట్లు విచారించెను. "కటకటా పట్టెడన్న మడుగుకొని పొట్టఁబోసికొను నీమిది బిచ్చగానికి దైవమీ యాపత్తుఁగూడఁ గల్పింపఁజనునా ? ఇట్టి నిఱు వేద కాపత్కాలమున నుపచరించిన నాఫ్టుపు సార్థకమగునుగదా ! కావున నాయోపిన కొలఁది వీనికి సాయమొయఁబూనుకొనియెదను" అని కుడిచేత దండల్ల నెడమచేతఁ బుచ్చుకొని యెల్లరు తెప్పవాల్పక చూచుచుండ నాజీవచ్ఛవమును సమీపించి నాసికాపుటములకడ

వ్రేళ్లులుంచి కొనయూపిరితో నాతఁడుండు మెతుకిగి పరుగుపరుగునఁ బొరుగిఁటికిఁ జని గ్రుక్కెఁడు గంజియుఁ గొంచెము శీతలోదకమును దెచ్చి నీట మొగముఁ దుడిచి బలిమిచే నోరు తెఱుచునట్లు చేసి యందు గంజిఁబోసి కడుపుప్పైఁ జేతితో నిమురసాగెను. వాఁడందు గొంత చప్పరించి త్రావి మిగిలినదాని నమిసి యింపుక నేడఁ దేఱి యంధుఁడగుటఁ దన కుపచారమొసర్చు బాలికను జన్ను మున్ను సిలుసులఁబెట్టిన పలుగాకి పదుములలో నొకర్తగా భావించి, చేరుకొన్న సత్తువతో నల్లనల్లనఁ గట్టయెత్తి యెూపికకొలఁది నాగవల్లిని దానితో మోఁదెను. అప్పటికిఁ గొన్నిదినములక్రిందట నాఁటి కౌముదీమహోత్సవమునకు మనసుపడి తొడిగించుకొనిన వింతగాజు లాదండప్రహారమునకుఁ బొడిగాఁ బటిలెను. తోడనె వేపుకఁజూడవచ్చిన జనులు ముక్కున వ్రేలువైచుకొని యక్కజపడి యుపకారమునకుఁ బోవ నపకార మెదురువచ్చెనను మాటయసృగ్గుకాదు. ఇతఁడెన్ని కానిపనులు చేయుటచే నిట్టి దుర్దశ సంప్రాప్తమయ్యెనో బాలా! యీదోసకారిక నీవుపోసిపగంజి విసిమై రల కెక్కినది. చప్పిడఁ జచ్చు సీవీవలీకిరమ్ము వీనితోఁ నేల" అనిమందలించిరి. ప్రాణతుల్యముగఁ జూచుకొనుచున్న తన దినుసుగాజులు పగిలెననియైనఁ గోపింపక చివురుటూకువంటిమేను గట్టతాకుటఁ గండెనసియైన వగవక వారిమాటలు సరకు సేయక వారితో "మీపలుకులుచాలింపుఁడు వీనికాలినుండి నేలఁగాఱు రక్తబిందువులతోడ నాకన్నులనుండి వేడికన్నీటిచుక్కలు గాఱుచున్నయవి. ఇంతనేటినుండి యీతీరున సతఁడు గాసిపడుచుండఁ జూచుచు నూరకుంటను నను లెప్పెను! మీరిదు మిక్కిలి సాయముచేయు నన్ను వెనుకకుదిగలాగెదరేల? మీరెఱుఁగుదురేని వైద్యుని యిలు నాకుఁజూపుఁడు. లేకపోయినఁ బరుగుఁడు" అని తనచెమ్మొగమునఁ గెంపుగరర వాకిఁ గనుఁ[illegible]

దొకఁడామెను మెచ్చి "అమ్మా! తమూడుకాళ్ల ముసలి భూషించి న నేమి దూషించిన నేమి నీయుద్యమము సంస్తనీయము. రాజు గారి యుద్యానవనమగు పుష్పకరండసమీపమున ధావకుఁడన్ను మం గలి వ్రణనైద్యముఁ బేరుమోసినవాఁడొకఁడు గలఁడు. లాతని కడ కుఁ దీసికొనిపొమ్ము" అని పలికి తనదారిం జనియెను. నాగవల్లియు ముసలివానిపాలి దల్లియై యొకబండిఁ దెప్పించి, యిరుప్రరు మనుజుల సాయముఁ జేసి వండెక్కించి, దాని ధావకుని గృహమునకుఁ దో లించుకొనిపోయి, గాయమూహైద్యునకుఁ జూప నతఁడు రెండుమూ ఁ లిచ్చిఁగాని మండిడినసియె. అనఁడు నావటికుఁ దనహస్తము నలంకరించుచున్న విరిసరములుఁ ద్రోవరిబోవు నొకవన్నెకానికి మూ డుమూఁడులకు విక్రయించి, నైద్యునకును, బండివానికిని వలయుపైక మొసంగి, ధావకుని యింట నారోగినిఁ బుండుమూరుదనుకనుఁపఁ నలిచి, యుత్తరని భోజనమునకు మఱికొన్నాళ్లుగు మాఁడల నియ నొప్పు ంచి, యిూయొక్కసు తనకిడలేమి తనముగ్గుటుఁగిరి మాత్రనియొద్ద కుఁపవేళ్లఁగొని. ధావకుఁడు వ్రణంబుటికి నైచిన వెన్నకఁ దన్నక్కిఁడకుఁ గొనఁదెచ్చిఁ దులకు నోటికి నచ్చినట్లాతెల్లఁదిట్టుచున్న మతిమాలిన యామునలి సందుమిడిచి జాగరూకత్తో చికిత్సఁ జేయువలయునని ధావకునతోఁ బలుమారు నొక్కిచెప్పి కన్నబిడ్డ నెడబాయు తల్లి పలెఁ దల్లడిలుచుఁ మామె నిర్గమించి స్వస్థానముఁ జేరెను.

## మూడవ ప్రకరణము.

జయసేనుఁడు విజయసేనునకుఁ గడుఁ గూర్చెడు తనయుఁడు. విజయసేనుఁడు మగధరాజు సేనలలోఁగొన్నిటి కధికారియై, రాజున కత్యంతము హితుఁడై ప్రసిద్ధివడసిన క్షత్రియవంశ భూషణుఁడు. జయసేనుఁడు తల్లిదండ్రులకుఁ జరకాలమున కుదయించిన సోము పంటయగుట నెంతయు గారామునఁబెరిగి చిన్ననాట హస్తిపురమున ద్రోణాచార్యునియొద్ద విలువిద్దె నేరిచి, వేదములు వేదాంగములు కాశికానగరమున బ్రహ్మరేశ్వరుండను నొక సన్యాసియొద్ద నభ్యసించి తండ్రియనుమతిఁ బెండ్లియాడఁదలంచి చక్కదనంబున రతీదేవియు గుణముల దీవియునగు తారామతిని బాణిగ్రహము చేసికొనెను. ఆడంబరుల మోహాలత్ర పూచిన పూవుచందమున వారికి నిరుపమానమైన హేగువయు సోయగమునుఁ గల రాజసేనుఁడును కొడుకల్లారు ముద్దుగా నుదయించి, వృద్ధులగు సవ్వకుం దాతకుఁ బ్రొద్దులుపుచ్చు ముద్దులబొమ్మలై వర్ధిల్లుచుండిరి. తండ్రికొలుచుచున్న రాజులక్ష్మీకటాక్ష సంపన్నుఁడయ్యు, గుణసంపన్నుఁడు కామి యెఱిఁగి జయసేనుఁ డాతని సేవింపఁదగదని యూరకుండెను. అయినను లావు [illegible] మగఁటిమి రాజెఱిఁగి యప్పటికిఁ గొన్నిదినములఁ బిమ్మట శ్రీకృష్ణునితో జరిగిన మహాయుద్ధమునఁదనకుఁ దోడుపడ్డని జయసేనునిఁ బిలిచెను. మనసులోఁ గన కట్టికార్య మిష్టముగాకున్నను, దనతండ్రి కాగ్రహము పుట్టునను భయముతో నాకయ్యమునకుం బోయి యాదవులెల్ల జెల్లాచెదరై పఱచునట్లు చేసి తన స్వామియగు జరాసంధునకు విజయముఁ గల్పించి వాసుదేవుని బరాజయము నొందించెను. సకల సద్గుణరాశియని జయసేను

సందఱు పొగడుచుండినను, రాజును, రాజునుంబట్టి తండ్రియు, తండ్రింబట్టి తదనుచరులును, గొన్ని సమయములయందు "మన జయసేనుఁడు సర్వవిధముల యోగ్యుఁడేకాని వానికి వానుదేవునిపై భక్తి మెండు. అతని హృదయమునుండి యావెట్టితనముఁ బాఱఁదోల వలయుఁజుఁడీ" యని తలంచుచుండుదురు. ఒకనాఁడు జయసేనుని సమాయుఁడు రాజసేనుఁడు, సంజవేళఁ గార్యాంతరముమీఁదఁ దన పుత్రునిఁ గనఁబోవుచున్న తండ్రితోఁ బోవఁ బయనమై, యాతఁడు రా వలదని కసరఁ జిన్నమొగము వేసికొని పోరుపెట్టి వెక్కి వెక్కి యేడువసాగెను. తండ్రిపోయినదిక్కు మొగముద్రిప్పి బాలకుఁడు కన్నీఁద నూఱడించిన నూఱడక, చేతికిచ్చిన బొమ్మల దూరమ్మున బోఁజాలై చి, యోదార్పవచ్చిన తల్లిచంకను నిలువక, యవ్వయొద్దకును గోవక మువ్వలందెల రాపిడి నేల యెరయునట్లు కాలు నేల రాయు మోఁగన్నులనీరు నించుచు గ్రుక్కఁ బెట్టి యేడుచుచుండెను. ఇంతలో పిట్టనుండియో వచ్చిన దాసి బాలుని డాసి, చనువులసఁదసవంకకుఁ జిత్తులుసాఁచు రాజసేను నెత్తుకొని, కన్నీరుదుడిచి, చెమటలార్చి, తల్లి దండ్రులపయి నెప్పసిపాపఁడు తనతోఁ జెప్పునేరములు నాలఁచి, తలవాకిటికిఁబోయి, సంజకెంజాయఁజూపి, మెల్లమెల్లవ్యాధము చెన్నెలలంజూపి, రాజవీధినరుగు పొరులంజూపి, తండ్రిమాట లనుపించి, వాని నూఱడించి, తనవద్దనున్న యొక పూలచెండును నండయు నాడుకొమ్మని వానిముందువై చి, క్రిందఁ గూరుచుండఁ బెట్టెను. అవికంటఁబడినతోడనే విలక్షణమైన యొక యానందము బాలునకుదయింప వడివడి నాకొంటిని జెఱి యొకచేతను బట్టుకొని తాళము వాయించుచుఁ, దనముందున్న దానిపై విసరి నవ్వుచు, శాంతసేపు నోటఁబెట్టుకొని పంటఁ గొఱికి, యొక్కొక్కపూవు నేలఁ జాల్చుచు, రాఁగినవాసివంక నెప్పవాల్పక చూచుమఁగిలకిలనవ్వుచు

నూడిన కుసుమములఁ బట్టి పరీక్షించుచు నత్యానందకరములగు శై
శవక్రీడా వినోదములఁ దేలి తేలి యొక నిమిషములో నాదండను
జెండును నూడఁబెఱికి పూలకుప్పచేసెను. మీఱి కొంతసేపున కారా
జసేనుఁడు పూలకుప్పను విరజిమ్మి దానినడుమఁ గానఁబడు మడఁ
చిన తెల్లని మొగలిరేకు నొకదానిని బైటకుఁదీసి యిదె బూచి
బూచియనుచు బెదరించుచు దాసిపై నై చెను. దాసియు భ్రాంతుని
చాపలమును రెట్టించు తలఁపున జడిసినదియుఁ బోలె వెనుక వెనుకకు
జరిగి భయము నటింపుచుండఁ గుట్టఁడును మరలమరల దానిపై రేక
వేయఁదొడఁగెను. రేకు [illegible] బడిసప్పుడెల్ల దాని యండలి మహి
[illegible] నాసది యుదయిం
[illegible] నది మెల్ల మెల్లగఁ బల్ల.

దీపికవద్దకుఁ జని యందు లిఖితములగు ముత్యములవంటి యక్షరము
లఁ జదువుకొనుచుండెను. అంతఃపురమునుండి తారామతి బాలుని
నూరడించినండఁబలుకు దాసిని మెచ్చుకొనుచునచ్చి, దాసీపుత్రపై
బండుకొనియున్న చిన్నకొడుకు నెత్తుకొని ముద్దాడి దానిచేతి కేతకీ
దళమును బుచ్చుకొని చదివి యండలి యర్థము గోచరింపమి
నీకిట్టి యుత్తర మెక్కఁడిది, నీకెవ్వరు వ్రాసినారే, రాజలేఖా!"
యని యడుగుచు నించుక యలుక బూని చీటి మరలఁ గడముట్ట
లోలోపలఁ జదువుచుండెను. అంతలో మిత్రదర్శనముచేసి సఫల
మనోరథుఁడై మందహాస మొనర్చుచు జయసేనుడు గుమ్మముదా
టి లోపలఁ బ్రవేశించెను. దాసియుఁ దారామతియు, దివ్వెనంక
దిరిగి రేకుఁ జదువుకొనుచుఁ బరాకుననుండి యాతనిం జూడరయిరి.
అట్లు సందడిలోనున్న కులకాంతను దాసినిఁ జమత్కారార్థము జడి
ఫింపవలయునని రాచకొమరుఁడు చిరునగవు నగుచు వెనుకనెవచ్చి
కన్నుచేతులతో భార్య కనులమూసి చెప్పవలదని దాసికిఁ గనుసన్న

సేయ నింగలోఁ జంకనున్న రాజసేనుఁడు చప్పటులుచఱచి యప్పప్ప యని యఱచెను. ఆమాటలు విఱఁబడుటయు దాసి వెలవెలఁబోయెను. తారామతి తెలతెలఁ బోయెను. దాసి నెమ్మోముఁ జెమర్పసాగెను. తారామతి తనులత గిడగిడ వడంకఁదొడఁగెను. బాలుఁడు తనఁ దల్లిచంకనుండి దిగఁజాలెను. తారామతి చేతనున్న కేతకీదళ మష్ట డఘ్రియత్నముగ నేలరాలెను. యజమానురాలు దాసివంకఁ జూసి యజమానురాలి వంకయుఁ జూడ నారంభించిరి. ఈవిలక్షణ తలఁగని జయసేనుఁడు కారణ మాలోయఁజాలక నివ్వెఱపడి యిరువుర మొగంబుల నవలోకించుచుండెను. కార్యము తప్పివచ్చినదని గను యోచితమగు యోచనముజేసి దాసి ఓపఁగ గ్రీనీకరనీలచి మొగలి [illegible] డడిచూచి "ఛ! అది నాది యడినాది" అని యఱచి యూరకుఁ గ్గొనెను. తండ్రియుఁ గుమారకుని చేతినుండి చల్లగా దాని గ్రహించి చూచుసప్పటి కందు ముత్తియముల కోనలలె ప్రాతఁ కనఁ బడియె. ఆవ్రాతఁ దనలోఁ దానె చదువుకొనుచుండఁ దారామతి యక్కడ నిలువం బాలునైనఁ బిలువక శయనాగారముసకుఁ జని యెను. దాసి నిలిచినది నిలిచినట్లెయుండి కాఁగల జైవకృత్యమున కైనఁ జూచుచుండెను. అందు లిఖింపఁబడిన మాటలలోనొక్కొ కదానిం జదువుసపు డాశోరశిఖామణి యలుక యొక్కొక మెట్టి క్కియుత్తరము చదువుట పూర్తియగువఱ కాకాశమంటెను. అనం తరము జయసేనుఁడులేచి, రాజలేఖ నుద్దేశించి "ఏమే దీని వృత్తా మేమి? దీని లిఖించినవారెవ్వరు? పూలదండయను నమ్మకముతో నింతకాలమును నాలోగిటఁ దాచిపాముసు బాలువోసి పెంచి కొంటినిగదా! అని యించుక యోచించి తన్నుద్దేశించుకొని "జయ సేనుఁడా! నీవు నిశ్చేతుకముగా వంచింపఁబడితివో భ్రాంతి మంతు

నై యపోహపడుచుంటివో యింకను నిర్ణయింపఁదగియున్నది సుమీ నీసన్మార్గములును, నీయనురాగమునును శోధింప నిదే యవసరమ్."

అని పలికి, తనకాళ్ళు చుట్టుకొని విడవకున్న కొడుకును విదల్చి లోనికిం జనుమని యానతిచ్చి యొక పీఠమునఁ గూరుచుండి, తలమోఁదికెత్తి చూచుచు నెడమమోసముపయి నెడమచేయి నైచి చువ్వచు నంతరాయములేని యోచనము సలుపఁదొడఁగెను. దాసి కొండొకసేపటి కటుఁబోసి, రాజసేవనిఁ జంక నిముగ్గని మందిరంబున కరిగి సంతాపశ్రమతియగు తారామతికి మగని యెగువమాటలు సవరింపున్న యునికియు ఖిన్నవించుచుండనాపడఁతి చెప్పరానిరోసము దన్నావేశింపఁ బొనుపుమీఱి బవ్వళించి కారణములేక పతిమనమునకు సందియము గల్గినందులకుఁ దద్దయుఁ బొక్కుచు నెడ్డియురుపాయము గానక, వెక్కసపడుచుండెను. ఈవల సీమగువయు నన్నయు నానవనామె మగని యవస్థయు గని రాజలేఖ తన కొమ్ముని నింత ప్రొద్దెగదాయని చింతిలనారంభించెను. జయసేనుఁడు కేతకీదళ వృత్తాంతమునుగూర్చి దాసినిఁజక్కఁగా నడుగకయు, లోనికింజని తారామతితోఁ బ్రసంగింపకయు, నామె పూర్వచారిత్రము జ్ఞప్తికిఁ దెచ్చుకొనకయు, గాటమగు నలుమానము నెమ్మనమున బూని పరికింపఁజొచ్చెను. ఆదినమున నెద్దియో కార్యాలోచనము సేయవలసియుండుటచే రాజు, విజయసేనునిఁదనకోటకుఁ బిలుపించుకొనియె. పరిజనములు జయసేనుని యవస్థఁజూచి దేవితోడన్ను, దేవి యవస్థఁజూచి జయసేనుని తోడిను జెప్పఁబోయి కనగళపడఁజొచ్చిరి. అనుదినమును సంజవేళ దల్లికిఁ బాదాభివందన మాచరించు వాడుకయున్న నానాఁడు దేవతాపూజయు మాతృదేవతాపూజయుఁగూడ మఱచి జయసేనుఁడు, భోజనార్థము సేవకులు పిల్చినను, జ్వరక యొక్క మొగివితర్క సముక్తిముస మునిగియుం

డె. తల్లియుఁ గుమారుని యొద్దకు వచ్చి సంతాపకారణ మడిగి యుఁ దెలియఁజాలక భోజనమునకు రమ్మని బ్రతిమాలి నిరుత్తరుఁ డయిన కొడుకు దెస నిరాశచేసికొని లోనికిం జని మగని దారిని వగఁగూడిన కోడలివలనఁ గారణ మంతకన్న నెఱుఁగలేక యీయూ కస్మికమగు మార్పున కక్కజపడుచుండెను! సతీపతులు వేడుకలవె ల్లిలో మునిఁగినప్పుడు నిమిషములవలె జాములు పరుగులెత్తినట్లుచే సినకాలము, నేటిరేయి నిమిషములను జాములుగాఁ జట్టుపఱిచివారి నలయించెను. దురంతమయిన పగిళయకాలపు రాత్రియోయిదియని జయసేనుఁడు సందేహమందుచుండ సంతలోఁగాముకు చెవులకుఁ బిడుగుపాటయి నాలనజాముకొక్కొరోకోయని కుక్కుటముల కూ తవిసనయ్యెను. అనంతరము రాజకోటనయిపునుంచి వేకునఁ జరుగు టూర్యాది మంగళధ్వనులును నందిమాగధ వైతాళికుల కయివార ములును, తెల్లవాఱుట తెలియఁజేసెను.

---

## నాలుగవ ప్రకరణము.

మితిమీఱిన బిట్టులుకచేఁ గెంపుగడరియున్న జయసేనునిముఖ మండలములవలె సూర్యమండలము బద్మరాగ మాణిక్యములకాంతు లు దిగంతముల వెదజల్లుచు, నుదయపర్వతముపైఁ దోఁచెను. దినాం తమునఁ దాను విడిచిపోయిన ప్రపంచమంతయుఁ బరికించుటకో యన సూర్యుఁడుదయశైలమున నించుక మీఁదికి లేచుచుండుట జనుల కగపడఁజొచ్చెను. ఒకరాజు నేలుబడిలో నెంతయు సంతసము నొందు వారు పరరాజు లాక్రమించుతఱి ధాటికోర్వఁజాలక స్రుక్కుదురను

నీతి లోకవిదితమగునట్లు చెంగలువలు మూతి ముడుచుకొనుటయుఁ దమ్మినేలిన స్వామి యేలుబడి వచ్చినప్పుడు ప్రజలుచెందు ప్రమోదము వర్ణింప నలవికాదని చాటునట్లు తామరపూవులు విచ్చుటయు మొదలగు చర్యలు జరుగసాగెను. పౌరులు తూరుపుదిక్కు లాకసమునఁ బొడగట్టునప్పుడు లేచి సముచిత కర్మములు దీర్చుచుండ జయసేనుఁడు చింతానిమగ్నుఁడగుటచేఁ బ్రభాతమగుటయుఁ దెలియకఁ గొంత తడవుండి, గవాక్షములనుండి వేఁడి కిరణములు సూదులవలెఁ జుఱుకు చుఱుకున నాతని మేనుదాఁకుట తోడనే లేచి, ప్రాభాతికకృత్యముల నిర్వర్తించుటకు లోనికిం జనియె. పోవుచు నిద్రాభారమునను, మనోవికారమునను మొగలిరే కచ్చటవిడిచి, కొన్నియడుగులు చనినపిదప జ్ఞప్తికివచ్చి మరల రానశక్తిద్ధవాడమ నింతలో నేమగునని లోనికరిగె. పరిచారకులు యజమానసమేతముగ, లోసనన్న యాసమయమున జయసేనునితోఁ బనియుండి యొకపురుషుఁడుమప్పదియేండ్ల ప్రాయపువాఁడు కవాటముదాఁటి లోనఁ బ్రవేశించి జయసేనా! జయసేనా! యని రెండుమాఱులు పిలిచి యాతఁడుపలుకకుండుటయు నెవ్వరుత్తర మీయకునికియుఁ జూచి మురహరస్మృతిఁ బచ్చట నొకక్షితముఁ గూచుచుండె.

అతఁడు మిగుల పొడవగు మేనితోఁ మేని పొడవునకుఁ దగిన యంగపుష్టిలేక గడకట్టులాగుననుండును. మేనికాంతి పసిమికెక్కియు నేమికతముననో యుండవలసిన నవకముగానుండదయ్యె. మొగము బాల్యమున మిక్కిలి చక్కనిదని పలువురు వర్ణించిరికాని యతఁడు బాల్యమును విడిచి యౌవనమునఁ బ్రవేశించుచుండుట మీసకట్లు రామిచే వేడిమూతి యతనిలావణ్యమున నొకకళతగ్గించెను. అంతతోడ బోవక లోనికిదించుకొనిపోయిన చిన్నకన్నులు పానిసాగసున కంతకు భంగమునాటిలజేయుటచే నాతనిపైఁ గిట్టని కొందెల్లవాండ్రు

తిలాంబకుఁడని పరిహసించుచుండురు. ఇవియొక్క తక్కువయంగసౌష్ఠవముఁ దాత్పరికిఁ గొరంత గోరంతయులేదు. నాఁడతఁడు తాల్చిన వలువలు విలువగలయవి. మెడలోనిహారములుకు, ముంజేతులకంకణములును త్రైళులవజ్రిపుటుంగరములుకు హానిసంపడను వెల్లడిజేయకిపోవు. ముఖలావణ్యవిహీనమయిన వానిమోపు చందిరిదర్శనము లేక కేవల సహజకాంతిగల యాకనమ్ము భూషణకాంతులచే సంగ్రహించి బ్రకాశింపకుండెను. జరాసంధుని కీపురుషునిమీఁద వేగిమము మెండు. ఆకారణమున నీతఁడు గలుపు దుండగములకెల్ల రాజునకువెఱచి పౌరులు సహించుచుందురు. చక్కఁదన మెట్లున్నను గుణములు నీతనికీడగువా రాకాలమునకెకా కీకాలమునకును లేరు. అంతఃపురమున నుండు పరిచారకులఁ గూర్చియు, మంత్రి, సేనాధిపతి, లోనగాఁగల యుద్యోగులఁ గూర్చియు, సత్కుటుంబములఁ జనియించి గౌరవమున గాలక్షేపముసేయు పౌరులఁ గూర్చియు, నీతఁడు రాజసన్నిధిని యథేచ్ఛముగ నోటికివచ్చినట్లెల్ల బలికి, ఏలికకు వారిపై నిగ్రహానుగ్రహములను బర్యాయమునఁ గలిగించుచుండును. ఏరిపైనైనఁజెప్పవాడు కయొకటిఁ బగవారివలనఁ బుట్టిపొక్కినప్పుడు, కల్ల నిజమ్ములరయక తానదియెఱిఁగినవాఁడపోలె రాజునకు విన్నవించి నమ్మించుచుండును, అట్లఁడుపకారమునఁబుచ్చుమని జెనితో నొక్కనిగూర్చియుఁ, జెప్పియెఱుఁగఁడుగాని మాపినకొంపలు వేనవేలు. అతని మాటవలన భైక్కండ్రు నిరపరాధులు రమయుపురులు గోల్పడుటఁబట్టి పురజనులు వానినాలుకకునెట్లుతాచనియు, మెత్తనికత్తియనియుఁ బేళ్ళువెట్టిరి. ప్రపంచమున మాయలె ముందు బయలువెడలెనో యీతఁడె ముందు జనించెనో కాలనిర్ణయమునేయుటకుఁ దగిన యాధారములుగనఁబడవు. అయినను వీనికుచ్చితములకుఁ గపటోపాయములకు, భూయిష్ఠమెచ్చి, జరాసంధుఁడు రత్నములకుస్థానమగు నింద్రము

నకు రత్నాకరశబ్దము సార్థకమగునట్లు, మాయలకుఁ బుట్టినిల్లగు వానికి మాయాకరుఁడని పేరువెట్టుట యొప్పదాయని యాముద్దుపే రం బిలుచుచుండెను. శ్రీకృష్ణపక్షచరులందఱు వీఁడు రాక్షసాంశ మునఁ బుట్టెనని కొందురు. గిరివ్రజపురమున నెవ్వఁడేమూల నేర హాస్యప్రబంధమునేయు, నెవ్వఁడేయుత్తరమున నెవ్వరికి వ్రాయు, నెవ్వఁ డెవ్వరితో నెట్టిపలుకులు పలుకు, నవియెల్ల నాపూఁట నీతఁడు తెలి సికొని సర్వజ్ఞుమే విభునకు నివేదించుచుఁ నీతఁడు రాజునకు మాఁ డవకన్నఁగానుండెను.

అతఁ డట్లానిరాక్షస్య మైనచోట రెండుగడియలు జయసే నుని నిమిత్తము ప్రతీక్షించి, కొంచెము మోచిఁచి రెండుసారులు తొంగిచూచి యిటుపటుఁ బరికించి, యెంతకు నాతఁడు రామికి విసిగి యటనుండి లేవిపోవ సమకట్టి యెట్టయెదుట, రాతిరియెల్ల జయసేనుని చేతనుంట, మెయికాకం గమలి, నలిగి, వాడియున్న మొగలిలేకుంగని యెత్తి యందిలి యతిరమునఁ జదివి చడి చప్పుడు గాకుండ దానిఁ గత్తియొఱలోఁ బదిలపఱిచి, యొక్క నిమేషమయి న నచ్చట నిలువక, వడివడిగ నడచుటలోఁ దనకుఁగల బలమంత యు వినియోగించి, తిరిగిమైనఁజూడక, యిల్లుదాఁకెను. ఇతఁ డిల్లు చొచ్చుటయు, నిలువెడలుటయు నింటివారెవ్వరెఱుఁగరు. అంతటనా తఁడుచనినమఱియొక గడియకు జయసేనుఁడు ప్రాతఃకాలోచితముల నిర్వర్తించుకొని యథాస్థానమునకు వచ్చి కూరుచుండి, తనకు సం తాపకారణ మగు లేఖలోని కొన్నిమాటలుజ్ఞప్తికిరామఱల దానిఁ జదువు తలఁపున లేకున కిటుపటు వెదకుకొనియెను. ఎంతవెదకిన నది దొరకకపోవ నంతస్వల్పకాలములో నది యేమయియుండునని తలపోతలకుఁ బొచ్చి, యిట్లనుకొనియెను. "నేనీస్థలము వాయు వప్పటి కిక్కడ నెవ్వరులేరు. బరులు వచ్చినారనుటకు వీలులేదు.

వచ్చిరనుకొనుము. వారు మా యుత్తరవు లేక యిచ్చట వస్తువుల నేలగైకొని పోవుదురు ? కైకొనువారు కలరన్నను వారికది యెట్టి ప్రయోజనకారియగు ? ఏమీ ! యీయాశ్చర్యము. ఇది యుత్తర ముకన్న నెక్కుడు వింతగానున్నది. తారామతియు, రాజలేఖయుఁ దమమీఁద నాకుఁ గల యనుమానము మాన్పుకొనుటకు లేకుహూపు మాఁప దలఁచి యిట్లు నేయవలయు, వారికన్న ననూయలకీ కేతకీ దళముతో నక్కఁ అయున్నట్టు నామతికిఁ దోఁపదు. ఈగడియవఱకీయు త్తరమునకుఁ దారామతికినిఁగల సంబంధ మస్తినా స్తివి చికిత్సా హేతువయి యుండెను గాని మొగలి లేకు మాయమగుటవలన నాయను మానము దీరిపోయినది. ఈసాహసము తప్పక యీమెదియే యయియుండనోపు. ఇట్టి నెఱజాణయగు దాసి యింటనుండ నామెక ట్టిపనులు కరతలామలకములగుట కేమి యాశ్చర్యము ? హా ! తారామతీ ! ఎంతపనిచేసితివి? కలంక మెన్నఁడెఱుఁగని నీ పుట్టినయింటి గౌరవమును, నీకన్నతండ్రి పరువునయిన దలపోయవైతివి. ఈవల నామాట కేమిగాని పావనులలోఁ బావనుఁడగు మాతండ్రిని మావంగడముసయినఁ దలంపవయితివి. అచ్చపుఁ గొలములకు రెంటికి మచ్చదెచ్చిన నీవు నామనస్సనియెడు దూదిబుంగకు రవ్వలుచున్న కొఱవివి సుమీ? నాఁటి నీముఖస్తోత్రములఁ దలఁచి నేటియీ కేతకీదళమునందలి వాక్యములఁ దలఁప నీకడ నింత సాహసము కలదేయని సందేహ మొదవును. రాచపుట్టుకపుట్టియిట్టి చెట్టచేసిన పడఁతికి మగఁడనయి యుసుఱులు నిలుపుకొనుటకన్న యీవాడిఁ వాలున నన్ను నేఁబొడుచుకొన్న నొప్పదే. గుణసౌందర్యములనాకన్న నిన్ను వలపించిన యవ్వీరుఁ డెవ్వఁడో యెఱుఁగనయితి. స్త్రీల సాహసములు గ్రంథములలోఁ జదువుటయుఁ బెద్దల నోట వినుటయుఁ గాని యనుభవ సిద్ధముగ నెఱిఁగిన వారుండరు. నీ స్త్రీ

స్వభావమును నాకనుభవసిద్ధముగ నేర్పిన యొజ్జవగుట నాకు వందనీ యురాలవయితివి గనుక మానసిక నమస్కారము నిండారుభక్తితో నీకునేనొనర్చెదను. ప్రత్యక్షవందన మొనర్చుటకు నీముఖము చూచియేను భరింపనోపఁ. హా ! మాలదైవమా ! జయసేనునిబ్రతుకింత యూఅడివోనఁ జేయుదువే. ఇంకబోరుల మొగము లెత్తెఅఁగున గాంతు? మాయయ్యతోనేమొగము పెట్టుకొని మాట లాడుదును? ముద్దులాడు రాజసేనునకు నాకు నింతటితో బుణము దీఁతెనొకో! యేమిసేయుదు? యెద్దియుపాయము? అయ్యో ! కేతకీ దళమా ! నీవు సన్నిధినుండియు లేకుండియు నాకలమటఁ గలిగించు చున్నావుగదా" అని వగచుచుఁ బ్రాణముపయి నిరాశ నొందుచు, దైవమును దూఱుచుఁ, గులకాంతను నిందించుచు, నడుమ నడుమఁ దన్నుఁ దామఱచుచు, నాఁకలి యగుటయుఁ, దప్పిగల్గుటయుఁ బ్రొద్దెక్కుటయు నెఱుఁగఁడయ్యెను.

అటఁ దారామతియు నెజ్జపయిఁ జేర్చిన మేను చేర్చినట్లి యుండ, కనులనుండి రాలుచున్న బాష్పములు రాలుచునెయుండ, వీడిన కచభారము వీడినట్లయుండ, నూరక పతిమతము తెలియక వా పోవుచునుండెను. ఆమెనూఱడింపఁ బలుమాఱు దాసి డగ్గఱియు నోరురాక, దేవికంటె నెక్కువనక్కన్నీరు కాలువలుగట్టఁ దన తెలివి మాలినతనమునకు జయసేనుని కారణ మరయని యలుకకు వగను చుండెను. తారామతియు నొకమాఱు దాసి మొగమువంకఁజూ డ్కులు నిలిపి తనయవస్థయె యదియు ననుభవించుట యెఱిఁగి యిట్లని విచారించె. ప్రాణేశ్వరుఁడు మొగలిరేకు నాచేతఁజూచిన ది మొదలు లోనికిఁ రాడయ్యెను. నిదానీ హారములు లేక డస్సి యున్నవాఁడు. నాపయిం గట్టియనుమానము నెమ్మనమున నుదయిం పనోపు. దాసిన్నో నన్నో, చేర్చంబిల్చి కారణ మరయఁడు. మను

ముందు నేనె యీబాబు పూర్వోత్తర సందర్భములవిన్న విఁపుదమను కొన్న, నాయనకట్టి యనుమానము కలిగెనో, లేదో తెలియరాదు. ఏమనుకొనుచున్నవారో, యేది యోచించుచున్నవారో తెలిసికొన క మగవారియొద్దఁ జనవుఁ గయికొని సంభాషించితిమేని మానహాని వాటిల్లు. నిజము విన్నవింపకున్న హృదయేశ్వరుని మనంబెంత ద వ్వుల కరుగునో యని భయము వొడముచున్నది. అయిన నటులేలు యగు ! ఇంతకాలమునుండి యీమహాత్మునితోడఁగూడి కాపురము సేయుచున్న యిల్లాలి సుగుణ దుర్గుణముల నరయక మనోనిశ్చయ ముఁ జేసికొనుటకు విజయనేనని కుమారుఁడు సామాన్యుఁడా! కట కట! మొగలిరేకువఱ్ఱుపుబాకునలె నాహృదయమును హృదయేశ్వరు నిహృదయమును వ్రక్కలించుచున్నది. జీవితేశ్వరుఁడడుగకున్ననేనే నైనను నిందిలి నిజ మరయవలయుఁగదా" అని దానినిబిలిచి, దాని వెఱపుఁదీర్చి లాలనముతో "రాజలేఖా! ఇంతకాలమునుండి నీవు నా యంతిపురమునఁ దలలో నాలుకవలె మెలఁగుచునెఱిఁగియోయొఱుఁగ కయో పంచువంటి నాకాఁపురమునకుఁ జేతులార ముప్పు తెచ్చితివి. గిరిన్రిజపురమున నీకెవ్వరయిన మనోహరుఁడుండి యీయుత్తరము లిఖించెనా ? లేక తాతేమ్యమెఱుఁగక నానిమిత్తమేదోసకారియెవ్వఁ డైన నిది యుద్దేశించెనా ! ఇందలి నిజముదాఁపక నీకు నేను దల్లివం టిదాననగుట నాతోఁ జెప్పు"మని మందలించెను. రాజలేఖ యమ్మా టలవిని గడగడవడఁకుచు గద్గదస్వరముతోఁ గన్నీరుదేవిపవ్వళించిన పానుపుం దడుప నిట్లనియె. "అమ్మా ! నేను నిక్కము దాఁపక తెలి పెదను. నే నిందేపాప మెఱుఁగను. ఇందలి సత్యమును గ్రిమముగ నెఱుఁగవలయునుగాని యిది యిట్టిదని యిప్పుడు తెలువఁ జాలదు. మిాపాదములాన.

అమ్మ నాగవల్లి బయలుదేరి పెద్దయుం డడవగుటకుఁ దనచెలి కత్తె చీవాట్లుపెట్టునోయని శంకించుచుఁ గడువడి నడువ నుఁకించుచు రాజమార్గమునఁ దన కెదురై తేఱుచుగ వచ్చు జనులగుంపునకు దొలఁగి నిలచుచుఁ దనతోఁ బని కలిగిదో, లే న్నాసవాలెఱిఁగి యో పలుకరించు స్వపరిచితుల మాటల విరుటకు వ్యవధిఁ గాన క సత్వరముగ నిలుచేరు నభిలాషతో నరుగుచుండఁ దాను విక్రయిం చిన పూలవృత్తాంతము దన మరముసకు ములుగుర్చుకొన్న తేఱఁ గున స్మరణమునకు వచ్చెను. వచ్చుటయు నాసుందరి ముందఱి కడుగిడఁజాలక యించుక నిలచి "ఆహా ! యిదియేమి? ముసలివాని పయిఁ గలిగిన యక్కటికము మిక్కుటమగుట నొడలెఱుఁగని నీవ మె త్తి పూలదండను చెండును మొగమెఱుఁగనివాని కెవనికో విక్రయించితిని. చెండునందు దివ్యకుసుమదళ ములుపర్వఁబడి యున్నదని పూలవర్తకుఁడు నన్నుఁ బిలచి నొక్కపలికి దాని నిచ్చెను. సాధారణమైన చెండుగదా యని విక్రయించితిని. కాని యీమాట తప్ప మయమున జ్ఞప్తికిరాదయ్యె. ఈమాట మాచెలికత్తెకుఁ దెలియకుండ దాఁచియుంతునా? కాలక్రమమున నిది పొక్కకపోదు. అప్పుడు మాగురో త్తమకు నామీఁద నలుక వొడముటయు, నీవఱకు నా యందుఁగల విశ్వాసము, గారవము నశించుటయు, సంభవించును. కావున నిజముపల్కి తప్పు నొప్పుకొని యప్పడంతి పాదములపైఁ బడుట యుచితమని తోఁచెడిని. దీనసంరక్షణమన్న మాగురో త్తమకుఁ జిత్తానందకరముగదా. ఈముసలియనద యసురుల నిలు పుటకు నేనొసర్చిన యీసాహసమునకు నన్ను నామె సైరింపదే. నాయొద్ద నాచెలిడుగొన్నవాఁ డెవ్వఁడో గురుతుపట్టఁజాల, నైన వెన

కెదఁగాక" యని ముందునుండి వెనుకకును వెనుకనుండి ముందుకును రెండుసారు లావేఁదిరిగి వానిం గనుంగొన నేరక నిబిడమగు నెవ్వగచే నిట్టూర్పువిడిచి డైనముపై భారమువైచి యింక నిలుసేరుట మంచిదని తోఁచుచున్నది. ఇది యిటులుండ నాచేతి ముద్దుటుంగరమునుగూర్చి యేమిమూఁడనున్నదో యని జంకుచు యోచనసేయుచు మనమున సంశయించుచు నెట్టెటో తనవు నింటికిఁ జేరవే యఁదొడఁగెను. ఆమె తెరవున నడచుచుండిన నామె మనమ్ము మాత్రి మాపొంగ నిలక పలుతావులఁ దిరుగులాడుచుండుకతన నా యింతి గమ్యస్థానము మఱచి తన యిలుచాటి కూతవేటు దవ్వు రిగి, యచ్చట నిటునటు నలుదెసలు పరికించిచూచి క్రొత్తక్రొత్త మేడలు, వింతవింత గోపురములు దనకంటఁ బడ నయ్యారే చారితప్పి క్రూడని తావులకు వచ్చితిని. ఈయుదయమున నేరిమొగము గను గొంటినో యన్నియు సంకటములవలెఁ దటస్థించుచున్నయవి. ఇది జరాసంధుని యుంపుడుకత్తె కొడుకును రాక్షసాంశమునఁబుట్టిన దుండగీఁడును నగు రణార్జునుని యిల్లని తోఁచుచున్నది. ములుకంపఁ దవులొక్కన్న సన్నచీరెవలె వీని కంటఁబడిన పడుచు సిలుగులఁబడక యూరక నీవలకు రాదు. అదియునుగాక మాగణోత్తమపై గను వేసినాఁడు. ఇటనుండి సత్వరము దాఁటుట కర్జము." అని తలపోసి కదలుటకు యత్నించుచుండ నింతలో వెనుకనుండి యెవ్వఁడో చప్పటలు చఱచుచు భాగవల్లీ భాగవల్లీ, కాదు, కాదు రాగవల్లీ! యిటురా, యిటురా యని పిలువఁ దొడఁగెను.

ఆ నుడుగు పిడుగుపడలెఁ జెవులఁ బడుటయు నామె వానికడ కరుగుటకిష్టములేక ముందునకు సాగిపోవుటకు ధైర్యముగాక కడలక నిలువంబడి యుండెను. అంతలో నొక వికృతాంగుఁడగు పురుషుఁడు విఱవిఱ నవ్వుచువచ్చి ఓసీ! త్యాగవల్లీ! పిలుచుచుండఁగనే బొంతకాకి

వలె నిలిచెదవేమి ? ఇంతమాత్రిము రాగూడదా మాసామి నిన్నుం బిలుచుకొని రమ్మని యానతిచ్చె. ఒక్కమాట వినిపొమ్ము. రాముని యదరుబెదురు గానక, యీపలుకులు ములుకులవలెనాటి స్తంభము తేవనున్న యాయన్నుం గుడిచేయిపట్టుకొని నిన్ను నేను బెండ్లియాడు నపుడు నీ కేలుదమ్మి నిటులే గ్రహింతును జుమీ యని లాగ నాగవల్లి కన్నులనీరు నించుచుఁ దనకు సాయముసేయుమని దారిం బోవువారిఁ జీరుటకునైన సత్తువలేమి నూరకుండెను. అంతట నాసే నకుఁడు కోపముతో సహజముగఁ గాఱువల్లదనమ్ముగల తనమొగ ము బిగఁబట్టి నీవిపుడ రావేని రావణుఁడు దమయంతి నెత్తుకొని చన్నవితమున నిన్నెత్తి మాయజగారు సముఖముగఁ బెట్టగలఁడు జుమీ. జాగ్రత్త. హస్తినాపురమున ధర్మరాజు తమ్ముఁడగు కుంభకర్ణునితోఁ బిన్ననాఁడు జండపట్టులుపట్టి గెలిచిన సర్వవకుర్తిని నన్నె ఱుఁగవు గాఁబోలును. నడు నడు. పాణిశ్వరీ! యని యసందర్భ ములగు పలుకులు పలుకుచు మందలించెను.

మద్యపానముచేతనో బుద్ధిమాంద్యముచేతనో రానిమాటలు, పురాణగాథలు, నాగవల్లి కర్థముగాక వచ్చియురాని చిఱునగవుం దెచ్చి యామె మొగమునకు భయములో నోకవింతశృంగారము గలి గించెను. ఆమొగముకుని యాకార మెంత వికారిముగనుండెనో మాట యంత మోటయై యుండును. ఇంతలో లోపలినుండి వేఱొక సేవకు డరుదెంచి సర్వవకుర్తిని నివారించి కనుచీఁకటిగానున్న యత్తఱి నత్తె సువర నేను నీకుంటఁజూచి నిలుచున్న నాగవల్లిని సంబిటఁబట్టి యె త్తి గరుపుఁడు నాగకన్యనుంబోలె పట్టి "దింపు దిఁపు నేనే యా మెనెత్తికొనివచ్చెద" నని పెరుకకు దిగలాగుచున్న సర్వవకుర్తి మాట సరకుగొనక లోనికింజనియె. ఐంద్రజాలకునిచేతి కీలుబొమ్మ లాఁటి నాగొమ్మ సందిట నిమిషియుండి భయకంపితయై వాని

చేతులలో మూర్ఛనొంది కనుదమ్ములు మూసికొని కాలభుజంగమం బుచాడ్పున వీడివేగిలాడుచు నేలదాక కచభారముతోఁ దన్నెఱుఁగక యుండెను.

నాగవల్లి లోనికిం గొంపోవఁబడుటయు రణార్ణవుఁడు కనుసన్నయొసర్ప నద్దాని కర్థమెఱిఁగి సర్వవశ్యుఁడు తటాలునఁ దలుపు మూసి తమ యనార్యకృత్య మొసలకుఁ దెలియకుండఁ జేయ యత్నించె. మూర్ఛిల్లిన నాగవల్లిని దండవసేవకుఁడు మెల్లమెల్లగ రణార్ణవుని పడకటింటనుండిన యొకమెత్తని సెజ్జఁజేర్చి మూర్ఛదే ఱుపట్లు గాలోచితములగు శైత్యోపచారములు గొన్నిటి నెరపసాగెను. కొన్ననిమిషముల కాబాలిక తెలివిదెచ్చుకొని కనుదమ్ములు విచ్చి చూచునప్పటికి రణార్ణవుని ముఖచంద్రిమండలము కట్టెదుటఁ గానఁబడి యామె నేత్రపద్మముల ముకుళింపఁజేసెను. అంతర మిరువురు సేవకుల నావలకుఁ బొమ్మని యానతిచ్చి రణార్ణవుఁడు నాగవల్లిపక్కఁజేరి తనమూలమునఁ గిమ్మఱుమూర్ఛ నొందునేమో యని భయముకొందుచు నొకమాఱుమీఁదఁ జేయివైచి, 'బాలా! నీ కింత వంతయేల' యని యేమోపలుకయత్నించుచుండ, "అయ్యో! చచ్చితి చచ్చితి" నని బిగ్గరగ నఱచి తన్నీతఁడు తుడమట్టించునని గడగడ వడఁకి పురహర్మ్యార్ధావస్థ నొందెను. అంతట నాహారుఁడు మరల నామెను మూర్ఛదేర్చి యల్లనల్లన నిట్లనియె. "ఓ సుందరీ! నాగవల్లీ! నీకు నేను కీడుచేయఁదలఁచి యిటు రావింపలేదు. నీతోడఁ గొన్ని రహస్యముల ముచ్చటింపఁగోరి చిరకాలమునుండి సమయము నిరీక్షింపుచుండ నేఁటికిశంకరుఁడు నాకుతగునదను గల్పించెను. మక్కువగదురన్ను నేనెట్లుపిలిచినను నావలననెద్దియో భయముదలఁచి నీవు రాకుందువని యిట్లు బలిమిచే నిను రావించితి. మరల సుఖముగ నిన్ను సీదెలియలికఁ కనుచుభారము నాయది. వగవక నాపలుకు

లాలకించి నన్నుఁ గృతకృత్యుఁజేయ వేఁడుచున్నవాఁడ. ఇవిచేతులు కావు కాళ్లుసుమ్మా" యని హస్తపల్లవములు స్పృశించి దైన్యముతో నుఱుమ్ముటయు, నాగవల్లి తన కాతనిదెస భయకారణములేదని కన్నులు తెఱచి యాతనిదిక్కు మొగమై యాతనిమొఱ యాలించునట్లు కనంబడియె. అంతట రణాగ్రవుండు తనకథ నిట్లు చెప్పనారంభించెను.

"పాల సంద్రిముసకు లక్ష్మియు, మంచుగొండకు గౌరియుఁ బలెఁ జంద్రిపాలునకు మున్ను నోఁచిన నోములపంటయై వొడమి యీనాఁటి రాచపుట్టువులనెల్ల గళివళము పాలుసేయు మీనెచ్చిలిం గూర్చి యించుక ముచ్చటించెద. దయార్ద్రిహృదయవై యాలకించి నామోటపలుకుల నాపలుకులుగినె విన్నవింపక నీవే నీదు కులుకు ముద్దుమాటలతో నించుక మేళవించి యామెతో మనవి యొనర్చి నాయెడఁ గరుణ గల్గింపవలయు. చక్కఁదనముంబట్టిచూడ మీగుణోత్తమ కీడువచ్చెడు రాచవాఁ డీజగమునఁ గానరాఁడు. ఆకారణమున నెవ్వనిఁజేకొన్న నొక్కటియేగదా ! కావున నన్నుం జేసికొనినను డప్పులేదుసుమా. నేను మీనడుమనుండఁబట్టి యిట్లు సామాన్యునిగ నన్ను బరిగణింతురు; కాని నావంటి ధైర్యసాహసములు సోయగమునుగల కుతీయుఁడు లేఁడని నీవుమాత్రి మెఱుఁగవే! నాచక్కఁదనమును వేఱ వర్ణించుటకంటెఁ బలువురు రాచకన్నియలు నాచెట్టఁబట్ట దపసులు ధారవోయుచు నాకీడుజోడుగామి నిరాకరింపఁబడి రనుమాట చెప్పిన నే నెట్టివాఁడనోనీవెఱుఁగఁగలవు. నాసాహసమునుగూర్చి యొక్కముక్క నీచెవినివేయవలయు. ఈమధ్య కాలమున మాగధ శ్రీకృష్ణులకు జరగిన కయ్యమున నేను గారణాంతరమున నూరివై పొంటరిగఁ జనుచుండ నన్నుఁ జూచి పిఱికివైపో రువిడిచి పరుగెత్తుచున్నాఁడనియు, రణాగ్రవుఁడు నేతిబీరకాయవలె

లోని సారములేనివాడనియు, గిట్టని వాండ్రు పరిహసింపఁ దలచి నాపై వేసిన చెడువాడుక నీవుచమ్మినఁ జెప్పఁజాలనుగాని యుద్ధము వచ్చినప్పుడు పగవారిఁ బొడుచుటయో, ప్రాణములు విడుచుటయో నాపనిగాని పాతిపోవుట మాయింటి కుక్కయు నెఱుఁగదు. జయసేనుఁడు తెంపరి కళానందుఁడు పోటుమానిసి యని పట్టుపాతమునఁ బాపపులోకులు కాకులట్లు చెప్పుకొని యఱచుచుందురు. నాకు వారెందును సరిరారు. ఇంతయేల? నేను నీవెఱుఁగనివాఁడనుగాను. మీఁగుణోత్తమ నాహృదయము దొంగలించినయది. నాగవల్లీ! నీకడ నేను దాపక నిక్కము నక్కాణించెద. ఈసుందరిపై వలపునిలు పుటమొదలు నోరికిన్ననుఁ గంటికిఁ గునుకు మడికినిండువేడుకయు సున్న. నూసదాశివుని యడుగులాన! చూచిన సౌందర్యతిలకనే, తలచిన సౌందర్యతిలకనే. పలవరించిన సౌందర్యతిలకనే. వేయేల? ఆగఁణోత్తమ యిల్లాలు కాదేని రణార్ణవుని పాణిములు నిర్వ్రేతుక ముగఁ దీసినదోషంబు మీచెలిం జుట్టుకొనును. ఆమెయందు నాని లిపినంత మక్కువ యెవ్వరు నిలుపరు. ఇట్టినన్ను విడిచి కళానందుని, గిళానందుని గేలుపట్టుట కులమునకు వన్నియఁదగ్గించుటకాదా? ఈ వామెపై కారణములు సరసి యామె మదికి వచ్చునట్లు, నితరుల మీఁద ననురాగము లొచ్చుగ నామీఁద ప్రేమహెచ్చుగఁబలికి మీ సమాగమము నివ్వు గూర్పవలయు" అని పలుక సోత్కర్షము పరనింద పరిధానములుగఁ జేయఁబడిన యుపన్యాసమంతయు నా యింతి జాగరూకతతోఁ గొనముట్ట గమనించి చివచివలేచి పానుపుపైఁ గూరుచుండి, తన పర్యస్తావస్థకును రణార్ణవుని యాదరణకు ననువగునట్లు మృదూక్తుల నిట్లనియె.

"అన్నా! నీమనంబిట్లు మీఁగుణోత్తమ కారణముగ నుత్తల వుందుట మున్నెన్నఁడెఱుఁగనైతి. నన్ను బలాత్కారముగ మీ

యింటికిఁ దీసికొనిరానేల ? కాకిచే వర్తమానమంప నేనునీయడు గుడమ్ములఁ సన్నిధికివచ్చి వాఁగిలకుందునే. మాసెచ్చెలి గుట్టుముట్టు నీతోడ మఱవి యొసగవలయునని నెక్కునాళ్ళుగ నామనమునఁ గలంపుగలదు. పరిభవమూర్ఛనుండి తెలివిగలిగినవెనుక నాతలం పులెఱుఁగజేయుట కవసరమునేటికిఁ విసమున వచ్చెఁగదా" యని సంతసించు చుంటిఁగాని బలిమిని నన్నురావించితివని వగచుటలేదు. నీమాటయందలి చమత్కృతియు, నీయధఁగాంభీర్యమును, నీనోట నుండి వినినకొలంది నాకుఁ జెవులువిందగుచున్నది. అహాహా ! నిజముగా నిట్టి మనోజ్ఞములగు దార్ఢ్యపంక్తివంటి తీయనిమాటలు మాచెలి యొకమారు చెవులార వినిన నిన్ను విడువఁగల్గునే. ఛళ్ళఁదిన్న మున్న యెడ సాహసౌదార్యము లుండుటయరిది. ఇది యున్నచోట సిరియు, విద్దియయు నుంట గగనకుసుమము అన్నియు నున్నగుణముకుదిరి నలువురలో మెలఁగి వళీ యనిపించుకొనుటయరిది. అన్నిటందక్కువ లేకయున్న నినఁబోలు ఘృణ్యజననతేంసముకొఱకు నోము లునోఁచిన మాచెలికి వేయిపుట్టువులకయిన లభించునే. అయినను మాచెలి లేనివారియెడల నసూయఁ జూపునదికాదు. మనసునమిముఁ బాణిగ్రహణము నొనర్చుట కిచ్చగించియుఁ బార్థివయగుట నది మానోట వినఁదలంచి యసూయ నప్పుడప్పు డభినయించుచుంట జూచి వివేక నిధియగు నామెయయ్య చండపాలుఁడు బిడ్డయను మోమోట నొకమూలఁదోసి యూమెంగసరి నీకేలువట్టుమని చెని నిల్లుగట్టుకొని పోరుచుండును. దాసినగుటచే నాకంత స్వాతంత్ర్యంబు లేమి నవసరమునుపుడెల్ల నూరకుండక నాశక్తివంచన లేకుండ నా యంత నేనుగలుగఁ జేసికొనుట యుచితముకాదని మాట సాయము చేయుచుందు. కళానందనకు నేను సాయమెట్టిదియుఁ జేయఁజాలఁ జుమీ. నీ వింకఁజెంగఁగొనక మనోధైర్యముఁ జిక్కఁబట్టి యుండుము. ఆ లతకూన నిజమిడిచి యన్యుని గైకొనదు."

ఈ పలుకులు రణార్ణవుని మోహార్ణవమున ముంచి తాండవ నృత్యము చేయించెనని వేరచెప్పనావశ్యకతలేదు. కాని కొత్తగా నంకురించిన యావేశముచే నాతఁడు లేచి నిండువేడుకచే వ్యక్తముకాని మాటలతో నాగవల్లికి మ్రొక్కి, వహవా! వహవా! నాగవల్లీ నాకు నీవు తల్లివనినను దప్పులేదు. నీఋణము నెన్నిపుట్టువులెత్తియుఁ దీర్పనాతరమే. మఱువరానిమేలు నీవునాకొనర్చితివి. ఇంక నొనర్పఁదలఁచుకొంటివి. కళానందునిపై నాయిందువదన కసూయఁ గలిగించుటకు నీవు జతన సేయవలయు. ఆపాపి చెడిబ్రతికినవాఁడు. నేనాగ్నిశ్రీమంతుఁడ. వాఁడు మన నగర మునకున్నమహాశత్రుఁడు, వానుదేవానుచరుఁడు. నేఁడు జరాసంధ పక్షపాతిని. నాకామె నొసంగక కళానందునివంటి మందున కర్పించుట కాకిముక్కునకు దొండపండుఁ గట్టుటకాదే. ఇది యటుండ నిమ్ము. నీవు నాపట్టముదానవగుటచే నీకెఱింగించినను దోసములేదు. పుష్ప కేతుని కుమారుఁడు నజ్రదంతుఁడు మొదలగు నేస్తకాండ్ర సాయమునఁ గొన్నిదినములలోఁ గళానందుని దుడముట్టించెద. చూడు నా దెబ్బ. అంతియకాదాతని మిత్రుఁడగు నుజ్జయినీపతి విక్రమదేవ్రనిపై మగధరాజు దండువెడలి మాళవదేశమునకు నన్ను రాజుగాఁ జేయఁ బ్రయత్నించియున్నాఁడు. ఈపలుకులు నీ హృదయమున నిలుపవలయుఁగాని యేరితో ననఁగూడదు. నీ వీరాతిథ్యమూ యింటనుండి నా యొసంగు నాతిథ్యము నంగీకరింపవలయు" వన నాగవల్లి మొగము వెలవెలఁబోవఁ దన ప్రియసఖి తన నిమిత్తమెదురుచూచుచుండు ననియుఁ చానరుగక తప్పదనియు నెన్నెన్నో నెపములఁ గల్పించి యాతని మనసు గరిగింపఁ ప్రయత్నించియున్నట్లు చేయలేక యాదేయి తనకు రణార్ణవునివలన రాఁదలఁచిన యుపద్రవ సముద్రము నీఁదఁగలఁది యచ్చట్టుఁ గూరుచుండెను.

మగధపుమహారాజగు జరాసంధుఁడు నివసించు మందిరముదక్కఁ గిరివ్రజపురమునందుఁ మందిరము లన్నిటఁ జంద్రశాలుని గృహము నకు సాటివచ్చెడునిల్లు గానఁబడదు. పొడవును నిడివియుఁ గల చుట్టు గోడలును, నాలుగు గోడలనడుమ వసంతుని విడిదియల్లుఁ రాజిల్లుసుం దరోద్యానవనమును, వనమధ్యమునఁ బాలమున్నీటిలోఁజెలిదీవి చా యఁ బుణ్యజనులకన్నులకుఁ బెనువిందుసేయుమేడయు, మేడపై జితిత్రి తములై నానావర్ణములు నింపుగొల్పు సాలభంజికలును, నిరుపమాన మైనసౌందర్యమును గిరివ్రజపురమునకుఁ దెచ్చుచుండెను. ఆ మేడ మూఁడవ యంతస్తుగోడకుం గల గవాక్షములు రాజమార్గమున కభిముఖములై యుంటగృహలక్ష్మి కన్నులుదెఱచి నగరముంజూచుచున్నదో యనితోఁచు. గృహలక్ష్మి విలాసార్థము తనువల్లిం గప్పికొనిన తెల్లని దువ్వలువ చందమయి వెల్ల గనంబడుచుండు. చంద్రశాల యనఁబడు మూఁడవ యంతస్తునందు వ్రాయఁబడిన చిత్తరువులసొగ సుఁజూడ నగరవాసు లనుదినము వచ్చుచుందురు. అచటి యుత్తర భాగము స్ఫటికశిలానిర్మితమయి, గృహలక్ష్మినుఁ జెక్కుటద్దమట్లు వెలయుచుండును. ఆమేడ కలంకారమ్ముందెచ్చుచిత్తరువు కలంకార మొసంగునదియు, గృహలక్ష్మికి నగలువెట్టి వన్నెలు దిద్దునదియు, సౌందర్యతిలకయను నామాంతరముగల గుణోత్తమ యుత్తమోత్తమ యై యందువసియించు. ఏలావణ్యనిధి యుదయమగుట మొత్తముతోఁడి యగు చంద్రశాలునకు నింద్రసమానవైభవులగు మహారాజులుచోతులు మోక్షి చేయుమనవి సనవులు నిరాకరించునంతటి గౌరవము లభి యించె, నేబంగరుబొమ్మ లావణ్యము నృపకుమారకుల హృదయ సముద్రముఁ గలఁచుఁ గవ్వపుఁ గొండయై మోహంబనుఁనమృతంబుద

యమొందు కారణమయ్యె, నేయింతసన్నిధానవర్తినులగుట నాగవల్లి మొదలగు దాసీజనంబురకు రాజాంతఃపురముల నింతింత యనరాని మన్నన సంభవించె, నే మంజువాణి వీణవాయించువేళ దాసీజనం బునువేడి తెలిసికొని రాచకొడుకులు పరిచ్ఛన్నవేషులై సుధారసమొలుకుపాటల నాలకించిధన్యులగుచుందు, రేచక్కనికూతుమొగము కనులనిండఁజూచిన దృష్టిదోషంబు ప్రాపించుననను భయముగదలిడం డ్రులు,నెచ్చెలులు, చుట్టములు మనసారజూడవెఱతురావూబోడి, యూ యెలనాగ యాకనకాంగి యూమేడనునివసించు. నాగవల్లి పూవుల దేరనిలువెడలుట మొదలామెనిమిత్తముగుణోత్తమయుఁ బ్రియసఖి యగురాగలతికయు తృణతృణ మెదురుచూచుచుండిరి. "రోహణకుఁడు పూవుల్లీయక యింతతడవు మనసఖిని నిలిపెనో, యూమెయే మార్గవశమునఁజేరయినఁ గనఁబడిన మాటలాడుచుండెనో, దురాత్ములేరైనఁ జెరగొనిరో" యనిరాగలతిక విషాదమొందుచుగుణోత్తమత్వరపాటు నివారించుచుఁ జీకటిపడుసంతదనుక నెట్టులోప్రియసఖి వియోగము సయిరించెను. కాని సూర్యుఁడు పడమటసముద్రమునంగ్రుంకుటయు, వీరిమనోధైర్యములు జంకసాగెను. చంద్రపాలుఁడు కూతుమనోవేద నఁజూచి నాగవల్లిని వీథులంబడివెదకి తోడ్కొనిరమ్మని మువ్వురు పరిచారకుల ననిచెను. తలవాకిటికి రాగలతిక మాటిమాటికిఁజనిసఖి వచ్చుచున్నదోయని మార్గమునఁబోవునంగలఁ బలుకరించుచు మఱి నావార్తచెలియకు విన్నవించుచు మఱశ్శాంతికొందక కాలుగాలిన పిల్లివలె నట్టిట్టుతిరుగఁదొడఁగెను. హృదయముసకు హృదయమగు ప్రియసఖియెంతకురామి, గుణోత్తమ రాగలతికతో "ఓసీ! యింకమ నము దానిదెస నాసవిడువవచ్చును మనలఁబాసి యదియిన్నినాళ్లుగ నెన్నఁడైననింతతడ వొండొకచోటనుండెనే! కటకటా! అదియొక్కర్తు లేకున్న నెందలోలేనట్లు లీమందిరమెంత చిన్నవోయి కానసయ్యెడు

నోచూచుము. అది యెక్కడజూచిన సక్కడనేయుండి చిలుకలఁ గూ
యించుచుండు గొడమ కోయిలల బెదరించుచుండు మరల సవ్వించు
చుండు నన్ని పనులం జక్కఁబెట్టుచుండు. అది పదుగురుపెట్టుగదమ్మా
అయ్యో ! దాని నింక నెటఁజూతు రాగలతికా ! యని వాపో
వుచు నుత్పుల్ల పుండరీకముల చూడ్పుననున్న కన్నుఁగవనుండి నీళ్లు
దొరఁగ నెజ్జుపై మేనువాల్చెను. రాగలతిక యూరాగము నందుకొని
కొంతయూలాపముసేసి తనచేత నైసంత కన్నీరు సఖనిమిత్తము విడిచి
కొండొక సేపటికి నెచ్చెలి నూఱడించి కన్నీరు చీరిచెఱఁగునఁ దుడిచి
మరలఁ దలవాకిట నిలిచె. అంతటఁ గొన్ని నిమిషములకు రాగలతిక
జూపు దిక్కునుండిగాక యొండొకనైపున్నుండి గమనవేగముసూచిం
చు చెమ్మటతోడ నొకలేమవచ్చి యూమె యెదుట నిలిచెను. రాగల
తిక యూపడఁతి నెమ్మోముఁ గనుంగొని "నాగవల్లీ ! నాగవల్లీ"
యని యఱచి "ఓసీ, నీప్రొద్దవసముతోనున్నావే? నిన్నెన్నఁడో చూచి
నట్టున్నదిసుమీ. నీ నిమిత్తము మనగుంపో త్తమంచిత్తము భ్రాంది
తత్తరము వర్ణింప దరముకాదు. అయ్యో! నన్ను నీవొక్కసారి
బిగ్గఁగౌగిలించుకొని నా మనస్సంతాపము మాన్పవే" యని యూలింగ
నము చేసికొని, దాసిరాక యెఱిఁగి సత్వరమె మేడమీఁదికి రమ్మని
పిలుచు గుణోత్తమనుజూడ, సౌధముమీఁదికిఁ దీసికొనిపోయెను. నాగ
వల్లియు గుణోత్తమం గనుంగొని కంటనీరుపెట్టుకొని "అమ్మామిమ్ము
నందఱఁ జూచుభాగ్యము మరల సంభవించునని నేననుకొన లయితి.
ఈవేళనెట్టిదుశ్శకునమునాకయ్యెనో చచ్చి కృష్ణుఁడు దల్లికడుపునఁ
బుట్టితిఁజుఁడీ" యని యంగలార్చుచుఁజెప్ప నాయిరువురు దద్వృత్తాంత
ము నెఱిఁగింపుమని యడుగుటయు నాగవల్లియుఁ దా నిల్లువెడలి రో
హణకుని భూలయ్యంగడి కరుగుట మొదలుగ నిలునేరవఱకుఁగలకథ
దనవాక్చమత్కృతితో రసభృష్టిచేసి కవి కావ్యమునకు వన్నెవెట్టు

గట్లు దానికండిముదెచ్చి వినువారికి విసువురాకుండఁ జెప్పెను. సౌంద
ర్యతిలకయు రాగలతికయు నా వృత్తాంతము విని కరుణాద్భుత రస
ముల మునిఁగి మనచెలి సాహసమునకు మెచ్చుకొని రణార్ణవునిభారి
నుండి తప్పించుకొన్నందులకు సదృష్టవంతురాలవని దాని సంభావిం
చిరి. అనంతరము నాగవల్లి చేతులుజోడించి యూజవ్వనియెదుట నిలిచి
"నన్ను క్షమియించి మీరు రక్షింపవలసినదని వేఱుచెప్పుకొన సక్క
అలేదు. చిన్ననాఁటి నీవునాకు మక్కువమీఱఁ జటికెనవ్రేల నిడిన
యుంగరము గుదువఁజెట్టి మునలివాని యుసురులు గాపాడితిని. అది
గాక రణార్ణవుని జెండ్లియూహగట్లు నిన్నొడంబఱుతునని వాగ్దానము
చేసినిచ్చిపోని.

పాణిగ్రహీతనాడిన కల్లగావుల క్షమియింపఁబడఁదగినది. అమ్మా!
అరణార్ణవునికి జడిసియుంటిరన్న వానికడనున్న సార్థకనామఁడగు
సర్వవశ్యుఁడను వానికి నా పడిన భయ మింతింతకాదనిది. నాయు
సురు తగిలి రణార్ణవుని వంశ మెన్నఁడు నిర్మూలమగునో! ఒక్క
గడియ నాపడిన మనక్షోభంబె వానికులాంతమునకుంజాలు. వాని
సేవకుఁ "డేమమ్మా! అమవసచీఁకటికన్నఁ గారుసలుపుపాఁపు. ముం
దున కెదిగివచ్చిన మిట్టపండ్లువాఁడు మీఁదుమిక్కిలి మతిలేనివాఁడు.
లోకిబికి వేసంబువాఁడు. మిడిగుడ్లవాఁడు. పగలుచూచిన రాతిరి
కలలోనికివచ్చును. నీవొక్కసారి వాని మోముగన్న నాఱు
మాసము లన్నము రోఁతచే ముట్టవు సుమీ! ఇది యతిశయోక్తి
కాదు. వానిగుణరూపాదులు వర్ణింప నా నేర్చుపలుకులు చాల
కునికిసేనెక్కెటో యిట్లు రవిదీపన్యాయముగ వర్ణించితిని. రణా
ర్ణవుని చర్యలు నాలకించియే యుంటివి. కళానందాదులు మూర్ఖు
లఁట తా నొక్కఁడు సీహృదయేశ్వరుఁడగుట కర్హుఁడట. చెప్పనే
టికి! వానిచేన్న లన్నియు విని తీరవలయు. విడిప నన్నీ రేయి

తనయింట నుండుమని చాల నొక్కిచెప్ప రావణుని లంకనున్న జానకివిధమున నే ముండ్లమీాద నిలిచినట్లుండి వానిని గడు నమ్మించి యాతఁడారగింప లోనికి జనుసప్పుడు నాకడ కావలియున్న మందుఁ డగుసర్వవకుని కెద్దియో పని గల్పించి యావలకుఁ బనిచి చప్పుడు కాకుండ పెరటితలుపుం దెఱచి యావలంబడి మెల్ల మెల్ల నిలు నేరుకొంటి". అని తనచరిత్రము ముగింపఁబోయి మరల నెద్ది యోస్మరణకురా జంకుచు నల్ల నల్లన నిట్లనియె—"అమ్మా! ముద్దుటుంగరము కుదువబెట్టుటకన్న నాడరాని కల్లలాడుటకన్న నెక్కుడు నేరంబు నేఁడు జేసితి. కొంతవెఱచియుఁ గొంతమఱచియు నింతదనుక జానిం జెప్పక యూరకొంటి. రోహణకునొద్దఁ దీసికొని ముసలివాని నిమిత్తమువికొయిఁచిన పూలచెండులో నొక దివ్యకుసు మంబుగలదనియు నద్దాని ధరియించిసవారికి మనోరథసిద్ధి కరతలామ లక మగుననియు నీకు దానినిమ్మనియుఁ బలుమాఱు చెప్పి నా కతఁ డొసఁగెను. ముసలివానిపైఁ బ్రేమంజేసి నీమాటమఱచి యద్దానిని మొగమొఱుఁగనివాని కొకనికి వికొయించి నీకుఁ గడుసపకార మొసర్చితి."

అని నాగినల్లి తనయొసర్చిన తప్పు కప్పుకొని, పూలమా లికకు వగచుచు నరుణచరణ పల్లవములకడ దిగులు దెలుపు ముఖ వైఖరిఁ జూచుచుండె. అపొయములగు నానుడులు చెప్పులఁజొచ్చు టయు, రాగలతిక యదరిపడిలేచి, అయ్యో! నాగవల్లీ! యెంతపని చేసితివి. నీసలిపెన యీాయవివేకపు బనికత్తమున, శాశ్వతమైన యపకారము మనకు మనవారికిఁ బ్రాప్తించెడునని నాకు నడలు వొడముచున్నది. నీకింత యొడలెఱుఁగని శివమేల యొత్తెనే? తన కుమాలిన ధర్మము మొదలు చెడిన బేరము నెరపువెంగలి నిన్నొక దానినిఁ గాంచితి. ఆపాపపుముసలిదియ్య మొక్కఁడ దాఁపురమయ్యెఁ

అయ్యయ్యో! యెన్ని నోములునోచియు నెన్ని జన్మములనె త్తియునెండఱు నుపాసించియు దివ్యపసుమంబు నందుకొన నేరికిందరమగునే? అట్టిది మన పూర్వికృతవిశేషమున స్వయంప్రాప్తముగా సిరిరా మోకా లొడ్డినతీరున చేతులార దానిని గంగపాలు చేసినట్లు పోగొట్టితివి. నీవు తలక్రిందుగఁ దపముచేసి యట్టికనుమ మొకటి కన్నులఱు సంగ్రహింపఁగలవే? నీమది కీయోచన మేలతట్టక పోవలయు? నీకడఁబైకమున్న దానధర్మము ల నిర్వర్తింపఁదగుఁగాని పరుల సొమ్ము వికర్తయించి యసదల రక్షించుట యుచితేతరము. దానివై యొడలుదాఁచుకొనక పనిచేసి పొట్టపోసికొను నీవంటిదా నికిఁ దలకుఁ దగనిబరువులు బూనుకొనుట కేవలము నింద్యముకా దా? యజమానురాలి కార్యము చక్కఁజేయుటకు మాఱు చక్కఁ బడినదానిని భంగముచేసిన నీసాహస మెట్టిదియో నే నూహింపఁ జాల. మఁచ్చు దాసీజనమనుమాట యిఱుకు యజమానుల మను కొంటివో! మనమెంత, మన మనికియెంత, మఁ యునికియెంత! యింతనుండి జాగ్రత్తగ నడుచుకొనుము. ఇది నీమేలునిమిత్తమే నుడివితిఁగాని నాకిమిత్తముగా దలఁపకుమీ, చెలీ, యని నెఱుకలు నడలఁ జేయు శూలమువంటి వాగ్జాలములతోఁ దలవాచునట్లు నాగ వల్లిని జీవాట్లుపెట్టెను. స్వయంకృతాపరాధమున నోరె త్తఁజాలక సిగ్గునఁ దలయె త్తనోపక రాగలతికనోటనుండి వెలువడు వాగ్బాణ ములు బాణములు దీయుచుండ నాగవల్లి తన చెయిదాఁటిన పనికిఁ బశ్చాత్తాపమొందుచు మనోగతదుఃఖమును గన్నీటఁ దెలియఁ జేయసాఁగెను. అట్లు పెనుగినుక నెట్టని మొగముగల యారాగ లతికను బెనుగపున దీనవదనయైన నాగవల్లిని జెంగలువయు, నల్ల గలువయుఁబోలె నలరుఁ దనయొక్కొక్క కంటఁజూచి గుణోత్తమ యలుక మానుమని రాగలతికకుఁ గనసన్నయొనర్చి యెట్టి సమయ

ములనైనఁ గలకల వెన్నెలలుగాయు నాగవల్లిమొగము మితిలేని జాలి గొల్పుటచే మనసుకరిగి యిట్లనియెను.

"ఓసీ! రాగలతికా! నాకడ దానికింగల చనవుబట్టి యో పారమార్థికచింతనో, చేసిన యీనాగనల్లి యవివేకమునకుఁ గనక నేల? ధర్మకార్యము నెఱపువారు తమ్ముఁదామెఱుఁగక సంచరింతురు. నాగనల్లి జాలిగుండెగలయది గావున దానిమనస్సు వృద్ధ సంరక్షణముసుండె నిలిచి పుణ్యచెండుపై, సందిలి దివ్యకుసుమంబు పైసరుగదయ్యె. మఱి పెంతమనీషావంతులకయినను సహజ మట్టిచో బేలయగు మన నాగవల్లికిఁ గల్గుట యేమియక్కజము! మన పూర్వకముగాఁ జేయనలయునని చేసినపనికామి నీతప్పు సైరింపఁ బడఁదగియది. ధర్మకార్యార్థము పుణ్యపురుషులు, స్త్రీలు, సర్వ మహీరాజ్యమును, దారపుత్రాదులను, బతిసుతాదులను, వేయేల యనసరంబగుపుఁ దమ ప్రాణములఁగూడ నిశ్చింతతోఁ నర్పించుచుండ, నొకచిన్న దివ్యకుసుమమును, బరోపకారార్థము వినియోగించి తనకును తనయజమానురాలనగు నాకుఁగూడ మంచిపేరు దెచ్చిన దీని నేమనుటకు నాకు నోరు రాకున్నది. దైవికము లొక్కొకయప్పుడు కొండలవంటి విపత్తులు సంఘటించుచుట్లగపడి తుదకునెంతయు మేలొడఁగూర్చుచుండు. ఇయ్యదియు దైవికముకాన నేమిమేలు కానున్నదో తెలియఁజాలము."

ఈమాటలనియెఁ తేటనీటిసోనలు వెలువడ నాగవల్లిమున్న రాగలతిక పలుకులములుకులఁ జెందిన మనోవైకల్య ముజ్జగనేసి తెలివినొంది తనకీఁక భయము నొందవలసిన కారణము లేదని కినుక జూపిన సహచారిణికిని, గరుణఁజూపిన యజమానురాలికి నిట్లని విన్న వించె. "నాసలిపినది యవివేకపుఁ బనియని నే నెఱుఁగుదు. యజమానురాలి కృపకారంబు దీనఁ బుట్టుననియు నెఱుఁగుదు. ఆదిక్కు-

మాలిన వానిపై నాకా పాడుజాలి యుదయింప విహ్వలచిత్తముతో నేరంతపనిచేసిన యరంతరము నాకాదివ్యకుసుమంబుమూట జ్ఞప్తికి వచ్చె. నాయవివేకము, నాకలుగఁజేసికొన్న లేఁబోని స్వాతంత్ర్యము, మీపెట్టిన చీవాట్లకన్న మిన్నగ నామనసుఁ గాల్చుచున్నయవి. అయినను నాచేతులార నేఁబోఁగొట్టితిఁ గావున దద్విషయమై నాయొసర్చు పశ్చాత్తాపనాలకింపుఁడు అదివ్య కుసుమంబు మనగిరినర్జింబున నెట్టియెట్టి సామంతునిచేతఁ జిక్కఁగ జిక్కనిమ్మ్ము. ఎవ్వరియింట నేయంతిపురమున నేమాఱుమూలనుండిన నుండనిమ్మ్ము. నేనీగడియ మొద లహోరాత్రిములు కన్ననిండ నిదురింపక, కడుపునిండ గుడువక, పురినెల్లమూలలు గాలించి వెదకి యాకుసుమముమఱల నీకు సమర్పించుదానను. ఇట్లు నెఱవేర్చనైతినేని నీమొగము మరలఁజూచుదాననఁగాను. నాకాఱుమాసము లీయుత్కృష్టకార్యమునకుగడువు దయసేయుము. ఈకాలంబున నాయందు నీకరుణనందు నీవెట్టి చరిత్రములఁ గనివినియెదవో నేనిపుడు చెప్పనోప."

అని రోసమునఁబలుక దనచెలికత్తెలిరువురు, గనుమూయక యామెవంకఁ జూచుచు నిదియెంతకయిన సాహసురాలేయని తమలో నవుకొనిరి. అంతగుణోత్తమ యీసలుకులకు సంతసించిసిద్ధదత్తమైన దివ్యకుసుమంబు తప్పక దొరకునని యించుక యూనవోడమ నాగవల్లితో సఖీ! నాకిప్పుడు మనసార యూపిరిపుచ్చుకొన్నట్లు లున్నది. నీమనసు చిన్నవోవునేమోయని నేనింతదనుకఁ గాంతగాం భీర్యముం దెచ్చిపెట్టుకొని యిటులుంటికాని నిజముఁజెప్పనలసినదేని నాహృదయమెంతయు మఱుగుచుండుట యొప్పుకొనకతప్పదు. ఏమహాత్ముఁడు దయాసైకతత్తమున దానినొసఁగెనో యెట్టికార్యములు దానిసాయమున నవలీల సిద్ధింపఁగలవో యెయ్యది యుండిన సాటి రాచకూఁతులలో నేనెంతటిధన్యనగుదునోగదా! అట్టివన్నియు నీశ్వ

రేచ్చ భగ్న మొందినవని నిర్విణ్ణహృదయనై యుండి నీమనసు నొవ్వ నాడఁజాలక యూరకుంటి. నీకింత రోసము ఒకానికయుఁ గల్గినవి గావున నేఁగరమదృష్టవంతురాలని యెన్నుకొనుచుంటి. నీకాఱు నెలల గడువుకాదు. రెండాఱునెలలు గడువైనఁ గొనఁగుదు. కార్యసాఫల్యముఁ జేయవలయు. ఇది ప్రమ్మజులఁ జించునేని నీవు నాకుఁగామకాని నేను నీకాజన్మాంతము పరిచారికనై యుండెదనని చిఱుతగవు నగుచుఁబల్కి మీఁదఁజేయివైచి నిమిరి " యింక నిదురింపఁబొమ్ము. పాపము నీవీదినమునఁ గడుడస్సి చెన్ను చెదరియుంటివి. నేయి చాల గడచుట నాకునిద్రాభారమున నావులింతలుమెండుగ వచ్చుచున్నవి. రాగలతికా నీవుంబన్నుండవే" యని మెల్ల మెల్ల మల్లెపూవుసెజ్జపై మేనువాల్చె. రాగలతికయు జరిగినవృత్తాంతమంతయుఁ దలఁచుకొనుచుఁ గొంతసేపు తదేకధ్యానమున నిదురరాక పాన్పుపైఁబొరలుచుఁ దుదకు నిదురించె. నాగవల్లి తనసెయ్యరాండ్రిరువురు నిదురించువఱకుఁ దానుఁగూడ మంచముపైఁ బఱ్ఱుండి నిద్రనభినయించి వారు గుట్టుపట్టిన వెంటనే నిద్రచాలించి మంచముమీఁదఁగూరుచుండి చెక్కిటఁ జెయిచేర్చి తనలో నిట్లని విచారింపఁజొచ్చె. "ఈదినవ్యకుసుమంబు నేమరల సంపాదింపఁజాలనేని కార్యభంగంబు జేసిన యపనింద నామీఁద నాచంద్రార్కము నిలుచును. అంజేటిరహస్యముఁ లున్నయవియో! ఆయుంశము లన్యజనము లెఱుఁగఁదగినవో కావో! అవి యెఱుఁగఁదగనివేని నాకతమున నెంతలాపదలైనవాటిల్లు. సిద్ధుఁడొనఁగినది సాధారణమైనదయి యుండదుకదా? హా! మాలదైవమా! నాకెంతమనఃక్షోభములఁ దెచ్చిపెట్టితివి. అయిన విచారించినఁ గార్యమేమి? నానెఱుఁగనితనమింతఁ బరులకుఁజూపి యీదివ్యకుసుమము దొంగకు దొంగనై సంగ్రహించెద. ఎవఁడు వానిని మాచెలినిమిత్త మొనఁగె వాని పేరరసి కనుఁగొని యెవ్వఁడు పూలచెం

డులో నిమిడ్చి వానివృత్తాంతముఁ దెలిసి, యెవఁడు నానద్దఁ బువ్వులు గొనియె వానిగుట్టుమట్లు విచారించి యెవనికడ నిప్పుడది యుండు వానియిల్లుకన్విన్వి యండఁబూర్వాపరములఁ జిచ్చువెట్టి కాల్చి యాజరా సంధుని రాజధాని నొకకడకుఁ దెచ్చి విడుతు. నాయంత మదియో, దానియదృష్టము నేనొ కనుఁగొనునాయు. స్వాభావికంబులో దివ్యశక్తులు మనుష్యులవాఁడు నొహాకుండఁగలఁటచే దీనియర్థమాత్రని నవఁగఁ జేటు పడుదు. తరువాత నాతనితో ముచ్చటింపనగు" నని కొండొకసేపు విశ్రమించి మనఃక్షోభముఁ గనఁబడకుండఁ జేయుచంతటి వేగముతో నచ్చుచున్న నిద్రికలోనై కనులుమూసికొని పండుకొనియె.

## పంచమ పరిచ్ఛేదము.

నెనుకటిపరిచ్ఛేదమునందు నర్ణింపఁబడిన యంశములు జరిగిన కొన్నినాళ్లకుఁ దరువాత నొకనాఁడు, సాయంకాలమున, సమూల్యాభరణములు విలువలేని వలువలు మేనఁదాల్చి శుభలక్షణముల ముట్టులుమాటగట్టు పారసీకహయమునెక్కి యొకపురుషుఁడు రాజాంతఃపురముపై పరుగుచుండెను. ఆతనిఁజూచి వీధియరుగులపయిఁగూరుచుండువారందఱు లేచి జోహారొనర్చి వినయము గదుర సెలవుగైకొని పోవుచు నాతఁడు దాఁటి చన్నపిదప "రణార్ణవుఁడు కొటకుఁ జనుచున్నవాఁడు నేఁడెవ్వని యాయువు మూఁడినదోగదా" యని తమలో రహస్యముగఁ జెప్పుకొనసాగిరి.

అబ్బాటనరుగుపౌరు లాయాశ్వికునిఁ గని యొత్తిగిల్లి భయముతో దారియొసంగుచుండ నాతనికెదురైన మంత్రి సామంతాదులగు నుద్యోగులు సామాన్యులట్లు తమతమ యరడములు గుట్టములు దూ

రిమునసనిల్పి యాతఁడు చన్నపిదప సాగిపోవఁదొడఁగిరి. ఇట్లు కొంత దవ్వరిగి రాజాంతఃపుర సమీపమునకుఁ జని క్రొత్తగా నలఁదఁబడిన సుధావిభూతితో నండము మీఁతి యూన్నత్యమున ధావళ్యమున, హిమాలయమును మరిపించు తెనిమేడముందటఁ దనగుఱ్ఱము నాపి మెల్లనదిగి మహారాజదర్శనార్థమరుగ సమయమగునా కాదా యని కావలివాండ్రి విచారింపకయ మేడమీఁదికరుగ మెల్లెక్కఁ దొడఁగెను. రాజభటు లెక్కడవారక్కడఁ దొలఁగి చూరకుండిరి. ఈపు రుషునకు రాజునొద్ద రాజాంతఃపురమునందుఁగల స్వాతంత్ర్యము, చనువు నెల్ల వారెఱిఁగిన జనుట నెవ్వరు నాతనికెదురాడరు. అట్లు మెల్లమెల్ల మెట్లులన్నియు నెక్కి యంతస్తువెనుక నంతస్తుదాటి కడ మేడమీఁద స్ఫటిక శిలావినిర్మితమై తనపరితిబింబము గనఁజేయు నొకచోట నించుకసిలిచి యరమూయఁబడిన తలుపుసందునుండి లోనికిఁ దొంగిచూచి మహారాజు ప్రధానులలో నొకరితో రహస్యము మాటలాడుట యెఱిఁగి యది యదనుగాదని శంకించి తలుపులఁ దోసికొని శుభాలున లోనికింజనియె.

చని సవినయ సంభ్రమ చిత్తంబుతో కరములు మోడ్చికాళ్ళ దుట, నున్నతవీరముపై సుఖాసీనుఁడైయున్న జరాసంధుని చరణరా జీవములకు మ్రొక్కియవి కన్నులనద్దుకొనియెను. పాదములపైనున్న రణార్ణవుని లేవనెత్తి జరాసంధుఁడు దనపక్క నొకపీఠముపైఁ గూ రుచుండ నియమించి యెద్దియో కార్యవిశేషమున నాతఁడువచ్చుట యెఱిఁగి మంత్రికి సత్వరమే సెలవొసంగెను. అనంతరమురణార్ణవునిఁ గుశలమడిగి రాజు పురవార్తల వినఁ గుతూహలము నొందుచున్నట్లు ముఖవైఖరి తెలుపుటయు వారిరువురు నిట్లు ముచ్చటించిరి.

జరా—కుమారా! గిరివ్రజమున జరుగుచిత్రములన్నిటిఁజూ పునటి నిలువుటద్దమువై నీవు నాకడనుండఁబట్టియే యింత నిర్విచార

ముగా నేనీమహీభారమును వహించుచున్నాఁడను. నగరమునఁ గొ
త్తగఁ గొందఱు వానుదేవానుచరులు బయలుదేరుచున్నారు. వారి
నిర్మూలించుట మనకు మొదటిపనిగదా.

రణా—దేవరవారియనుగ్రహము నాపయిఁ గలుగ నేను స్వా
మికార్యమున సఫలుఁడనై యుండి వానుదేవానుచరులపయిఁబచ్చు
అపిషుగులాగునఁబడి కూకటివేళ్లతో వారినంత మొందించెద.

జరా—ఇప్పుడేవయిన వింతలవిన్నవింపవచ్చితివా? యీరాకకు
చూడ నరుదెంచితివా?

రణా—నిమిత్తము లేక యిట్టివేళల రిణార్ణవుఁ డైన్నఁడేని
మిముదర్శింపవచ్చునే? మునుపటివానికన్న నెక్కుడు చిత్రమైనదియు
ముఖ్యమైనదియు, ముందుగా విచారింపఁ దగినదియు, నగునొక
యంశమున్నది. నాకు మూఁడునాళ్ళకిందట మొగలిరేకుపై లిఖిం
పఁబడిన యుత్తరమొకటి చేఁకిక్కినది.

జరా—కుమారా! ముందుగా లేఖ సనుఁజూడనిమ్ము. నామ
నసు తత్తరపడుచున్నది.

రణా—అయ్యా! నేనే యీలేఖను జదువువాఁడ. తామువా
క్యసందర్భములను, దానియందలి యంశములను జక్కఁగాఁబరిశీలింపుఁ
డు. చదువుచున్నా నిదిగో వినుండి,—

"త్రిలోకసుందరీ! నాఁడు గోరువంక నిమిత్తము నిన్నుఁగల
శ్శిగాని నీముఖారవిందము గనుగొనుటమొదలు నాహృదయము నిన్ను
విమువము. నీకును నాపైఁగరుణ యించుక కలదని కర్ణాకర్ణిం బలు
మారు వినియున్నంచున విదేశమునందుండియు మునుముందు నేను
నీకు లేఖనంప సాహసించితి. మనసమాగమము సర్వవిధములు నసం
భావ్యమని తోఁచెను. ఈకార్యసంఘటనమునకుఁ జుమీ యేనిట్లు

వెడలి నామిత్రుఁడును, నీకు సర్వదా మేలుగోరువాఁడు నగు నొక పుణ్యపురుషుని సందర్శింపవచ్చితి"

జరా—ఇది కేవలము కాముకవ్యాపారముగ నున్నది. ఇందు ద్దేశింపఁబడిన యంగన యొకనియిల్లాలో కన్యయో తెలియరాదు.

రణా—దేవా! ముచ్చటయంతయు ముందున్నది. ఉత్తరము సండలి మిగిలినభాగముకూడఁ దమరు చిత్తగింపవలయు.

"భర్త, మరణమునొందు నుపాయము సన్వేషించుటలో నీ దాసుఁడు మెలఁకువగ వర్తించుచున్నాఁడు. మన రాజ్యలక్ష్మికి వైధవ్యమును, మనకుఁగళ్యాణమును నేకముహూర్తమునందె యయ్యెడునని నాకుఁ బొడగట్టుచున్నది. ఊరక బేలవై చింతింపవలదు, సుమీ" అని యుత్తరమందున్నది.

జాబులోనున్న కొదువమాటల వినుసప్పటికిన్న నీకడపటి వాక్యములు వినినప్పుడు జరాసంధుని ముఖము జేవురించి యెల్లప్పుడు చూచు రణార్ణవునికే మది నతిభీతిగొలుపఁ జొచ్చెను.

వజ్రపంజరముచాడ్పున నతిదృఢమై యాయుధదుర్భేద్యమగు తన నెమ్మేను బిట్టలుకఁ గంపింపఁ బటపట పండ్లుగీటుచు "రే రే దురాత్ములారా రాజద్రోహులగు మీకులకాంతలు, వైధవ్యము వహింపకమున్న, మీరందఱు యమగృహమునకు నతిథులుగఁ జనకమున్న సర్వధారుణీచక్రమునఁగలఁ రాజచక్ర మట్టుడికిన ట్టుడుకకమున్న రాచపురు గనుపేరుగూడ నశియింపకమున్న మగధరాజ్యలక్ష్మికి వైధవ్యము ప్రాపించునే! రణార్ణవా! యీకేతకీదళ మేదురాత్మనియింట నెవనిచేత నెన్నండు నీకు లభించెనో ముందుగా నెఱుఁగఁ జేయుము. ఈ నాయలుకచే రాజద్రోహులు మన గిరివ్రజమున నింక నుండరుసుమీ" యని తనమందిరములు, మేడలు, ప్రతినాద ముసేయ గంభీరస్వరముతో నాతఁడు పలికెను. రాజునకుఁ గోపాగ్ని

జ్వాలలుగా మండుచున్నతఱి నందు సమయోచితముగ సమిధలు తగిలించుట రణార్ణవునకు వెన్నతోఁ బెట్టిన విద్యయగుట నదను దాఁటనీయక, నిజానిజములు నిదానమునఁ బరిశీలింపక పాప పుణ్యములకు వెఱువక, తన మందబుద్ధికిఁ దోఁచిన తెఱఁగున నిట్లని యాతఁడు విన్నవించె. "మహారాజా! ఈలేఖ వ్రాసినవాఁడెవ్వఁడో నిర్ణయించుటకుఁ నాకుఁ బ్రస్తుతము తగిన యాధారములు గానరాకున్న వయినను నాయెఱిగిన యంతనట్టుతమకుఁగల యనురాగము. నాచేఁ జెప్పింపకపోదు.

మూఁడునాళ్లికిందట నమఃకాలమున తమ కత్యంత ప్రేమాస్పదుఁడగు విజయసేనుని యింటికి జయసేనుని సందర్శించునిమిత్తము మెల్లమెల్ల సరుగునప్పటికి నాకంటికి జయసేనుఁడగపడఁడయ్యెఁగాని యొకప్రీతముమ్రోఁద నీమొగలిరేకు చిత్రితములైన వర్ణములతోడఁ గానవచ్చెను. అట్టివి కంటికిఁ గానఁగుటయు నాచేఁ జక్కఁటయు నొక్కమారెయగునని తమతో వేరుగ నేను విన్నవింపనక్కఱలేదు. 'రాజకార్యమున దొంగతనమొనర్చినను దాన దోషము వాటిల్లదను దృఢవిశ్వాసముతో దీనిని సంగ్రహించి యేలినవారి కర్పించుటకు నామనసు నామనస్సులో లేదు. ఈయుత్తరము మనపురమున వివాహిత యగునొకకన్యఁగూర్చి యొకతేజోలావణ్యరాశియైన రాజపట్టిచే వ్రాయఁబడినదనియు నాతఁడు ప్రస్తుతము దేశాంతరమున నున్నవాఁడనియుఁ దన హృదయప్రీతమునఁ బాదుకొనియున్న యాయంతి క్షీణబిమ్మని జయసేనుని బంపియుండవచ్చుననియు నాకుఁ దోఁచెడు. మీఁద దేవరచిత్తము.

అనవుఁడు మగధేశ్వరుఁ డాశ్చర్యము నాగ్రహము నేకకాలమునఁ దన్నుఁబురిగొన నాకు బాల్యస్నేహితుఁడగు విజయసేనుని నంటఁ జయసేనుఁడుగూడఁ గుట్రిలోనివాఁడని యనుటకు నాకు

నోరాడకున్నది. హా! జయసేనా, మగధరాజ్యలక్ష్మికి నైదోడవై యుండి వాసుదేవ బలరామప్రముఖుల సంగరమున నిర్జింతువనియెంచితిఁగాని యిట్లు నిర్హేతుకముగ సంబంధములేని కుట్రిలంజొరఁబడి నాకోపాగ్నికి మిడుతవై యకాలమరణము నొందుదువని తలంపలే. అల్పాయుష్మంతుఁడనగు నిన్నుఁదలఁచి నాకిఁ గోపాగ్నిలోఁ జలివోడ ముచున్నది. విజయసేనుఁడు బుద్ధిశోకిమహాదుఃఖమును శాశ్వత మగు నపనిందఁ దెచ్చుశత్రుఁడవెకాని పుత్రుఁడవు కావుసుమ్మా!" అనిపల్కి యాక్షణము జయసేన విజయసేనుల నిరువుర వెంటఁబెట్టు కొనిరమ్మని యిరువురు సేనకులనంపఁదలఁచి మఱల నట్టిపని కాన శ్యకతలేదని, మరునాఁడుదయమునఁ బ్రధానవర్గముతోఁ దగుయో చనసల్పి, విచారింపవచ్చునని రణార్ణవునితోఁ గొంతసేపు ముచ్చ టించి వాని నింటికంపెను.

---

## ఎనిమిదవ పరిచ్ఛేదము.

నాఁడు కేతకీదళ మట్టులశృఙ్గమగుటయు జయసేనుఁడు రా జలేఖమీఁద రాజలేఖకన్నఁ దారామతిమీఁద గట్టియనుమాన మూ ని లేకునిమ్మని దాసినిఁ గొంతతడవడిగి భయకంపితయై యామె నిరుత్తరురాలుకాఁగా నామెనువిడిచి కడుదిగులు గొనియుండెను. సా యంకాలమగునప్పటికి జయసేనుని మొగమంతయుఁ దొంటివికాస ముజ్జగించి, నిట్టూర్పులయావిరిచే వన్నెసడలి మలినమైయుండుటయుఁ దండ్రి, యాతనియెడ నెద్దియో భయము కలుగునని వానివిషయమై యత్యంతము జాగ్రత్త వహించి యారాత్రి మేలుకొని తనసంగతి కుమారుఁ డెరుగకుండ నపరిమత్తుఁడై మెలఁగెను.

అప్పుడు రమారమి రెండుయామములు రాత్రియై యుండ నోపు. అత్తరి మనసునందలి కలతయును మున్నీరు పెల్లుబ్బి పొరలు కతమున రివ్వున జయసేనుడు లేచి యేరినింబిలువక తలుపులం దెఱచి యుద్యోగస్థులీయముగూడ గదిలోన నరలి యిలువిడిచి యొంటరి గఁ జనుచుండెను. ఆనిమిషమున సతని మొలలో నాతఁడు సర్వ కాలసర్వావస్థల ధరియించు కత్తియుఁ దండ్రి కొన్నినాళ్లకిందట ముద్దుగా బ్రేలనిడిన పచ్చలయుంగరము దక్క నితరవస్తువు లెవ్వి యులేవు. విజయసేనుడు కుమారుని చేష్టలఁ గనిపెట్టియుండియుఁ జెవులకించుక వినఁబడి వినఁబడకయున్న తలుపుచప్పు డన్యముగా భావించి, ఒక్కకముచేఁ గదులఁజాలక యించుక సందేహించి మరల నదియేమో చూడవలయునని లేచి కొడుకు నిజస్థానమునం దగపడ కుని కెంతయుఁ దూరిపాటునం గలవాకిటికింజని చూచునప్పటికి వడివడి జయసేనుఁ డెందులకో యరుగుచుండెను. సేవకులను దన సహాయార్థము రమ్మనిపిలున వ్యవధిలేమి విజయసేనుఁడు చానొంటరిగ నలక్షితుఁడై కొడుకువెంట జనుచు నాతని గమ్యస్థానము నెఱుఁగఁ దలఁచెను. నిష్క్రాముఁడై యందఱ విడిచిచను శుకయోగి వెంట నంటి తిరుగు బాదరాయణునివిధమున జయసేనువెంట విజయసేనుఁ డడుగ నరుగఁ గొండొకసేపటికి నెట్టయెదుట వికసించిన కల్వలుగల్గి ముకుళించిన తెలిదమ్ములుగల్గి, యలసి సొలసివచ్చు బాటసారులం బేర్చు తేటనీరుగల్గి నలుకట్లబారుతీర్చిన జోదులపగిదినున్న చెట్లుగల్గి వారిరువురకు మనోవ్యథల మఱపించు నొకసరస్సు గాననయ్యెను. వ్యోమవీథిమార్గమున నది పొడగట్టుటయు, శీతలజలకణములతో విహ్వల్ల వెలుంది పుప్పొడులతో నవఁగి పెనఁగి, దక్షిణ దిశనుండి వెడలెడు మలయమారుతము తండ్రికొడుకుల నానందవార్ధి నోలలాడించెను. ఆనందముఁ బయికిఁదోచనీయక జయసేనుఁడు మూగచాడ్పున శో

రెత్తక ముందుసాగిపోవుచు నాకొలఁకునఁ జొరఁబడి మీఁగాళ్ళు, చీల మండలు, పిక్కలు, మోకాళ్ళు కర్రిమమునఁదడియునట్లు లంతకంతకు లోఁతుగఁ జనుచుండెను.

ఆజలాశయమునఁ జొచ్చి బలనంతముగ ముద్దులపట్టి యాశ్మ హాస్యఁ గావించుకొనునో యనుభయమునఁ, భయముతోఁ దొట్రు పాటునఁ గన్నుఁ బురికొలుప, విజయసేనుఁడు పట్టరానికడుపుదీపిచేఁ గనుగొలకుల వెచ్చనినీరు గాఁగ గొలఁకులోనున్న కొడుకు నుద్దేశించి "నాన్న! నాకులుసాహసమే, నాకులుసాహసమే, అహంపుస్మి అహంపుస్మి" యని గీర్వాణభాష యతని కభిమానభాష యగుట నందు మంగళిం చెను. అమాటలు విని యదరిపడి జయసేనుఁడు నెనకకుఁజూచి తన వైపువచ్చుచున్న యాపురుషునిఁ బొడగని తెరచినకన్ను మూయక వానివైపు పొక్కరీతిగఁ జూడనారంభించెను. అంతలో విజయసేనుఁడు ఒరుగెత్తుకొనినచ్చి కుమారుని చేయిపట్టుకొని "నాన్నా! ఇదియేమి సాహసము. నీకేకకీదళనృత్తాంతమంతయు రాజలేఖ నాకువిన్నవించి నది. తారామతియు దాసియు నిందు నిర్దోషులు. ఆత్మహానిఁ యెన ర్చుకొంట పౌరుషమే? నినమ్ముకొని దినములకై యెదురు చూచు చున్ననన్ను దుఃఖజలధినిముంచి యీజలముల నీవు పడఁదలఁచితే? రా నాయనా" యని తటాకమునుండి బైటికిఁ దీసికొనివచ్చి యసేక ప్రశ్నము లాతని నడిగెను. గాని యందొక్కదానికేనియు నాతఁడు ప్రత్యుత్తరమొసంగక బొమ్మవలె కనులప్పగించి చూచు చుండెను. కూరుచుండు మన్నప్పుడు కూరుచుండుటయు, నిలువుమన్నపుడునిలు చుటయు, సాగి నడువుమన్నప్పుడు నడుచుటయు మొదలగు చర్యలే కాని వానికి నోటిమాటలు లేవయ్యె. ఈవైపరీత్యముఁజూచి కుమా రునకు మనోవైకల్యము కతమున మతిచెడినదని తండ్రినిశ్చయించి తగిన చికిత్సఁజేయింపఁ దలఁచి యెంతవఱకు నిది రహస్యముగ నుం

ఁడగునని ప్రియపత్నిని నొకచాటుగడిలో నుంచి తలుపుమూసి తద్ద్వారమున ఁ దానుఁ గావలియుండి యేరిని లోపలికిఁ జనసీయకుండెను.

అట్లు గణాగ్రణ్యుఁడు జరానంధునకు మొగలియాకుబాబునొసంగి చెప్పులలోఁ గొంచెమను విషముఁబోసి యుగాంతాగ్ని యడిగినపిడప రాజు మునినాఁడె నఖవాక్రలేచి యంతఃపురమునకడుగిడ యుదయ భాస్కర బింబమోయనునట్లు లావణ్యమునఁ బెరయు ముఖవైరిణో నొకచోటఁ గూరుచుండి జయసేన విజయసేనులఁ దోడుకొని రమ్మని యిరువురు యమదూతలనంటి కింకరులనంపెను. అప్పటికి జయసేనునకుఁ జిత్తచాంచల్యముదయించి మూఁడుదినములయ్యె. స్వామియాజ్ఞ యతినేగాని, పిలువనంపిన కారణములం దెలుపక రమ్మని త్వరపెట్టుచు నిరువురు సేవకులునచ్చి నిలుచునప్పటికి విజయసేనునకు నేమికతముననో గుండెలు చెదరిపోయినవి. సేవకులు పెట్టుతొందరఁ జూడ భీతనికటమానము నెమ్మనమున నెంతయుం బొడమి కళవళ మొందఁ జేయ నాతఁ డిట్లని తనలో విచర్కించసాగెను. "అక్కటా! ఈవిధముగానున్న కుమారుని మహారాజుసన్నిధి కెట్లుతీసికొని పోవువాఁడను. ఈసేవకుల వైఖరిఁజూడ నెవ్వరో మామీఁద జేనితోఁ గొండెములు చెప్పి యలుక వొడమించినట్లు కానఁబడుచున్నది. అయినను విజయసేనునకు నాపత్తులలో ధైర్యము మిక్కుటమని జనులు చెప్పుకొనువాక్యము నేఁడు నిజముగావింప యత్నింతు. నాతనయుఁడు వాసుదేవునిపాదరాజీవములు మొదటినుండియు నమ్మినవాఁడుకదా" యని కొడుకుం బిలుచుకొనిపోక తానొక్కఁడ యురదమెక్కి సేవకులతోఁ గాలినడకఁ గోటకుఁ బయనమై యరిగెను. సేవకులు మెల్లమెల్లన వానిం దోడుకొని రాజునెదుటికిం గొంపోయివిడిచిరి. విజయసేనుఁడును దాను బలుమాఱు చనిన యీయంతఃపురమునకుఁ బొంటి

వలె సాహసముతోఁ జనక వెనుకకు లాగుచున్న యంతరాత్మతోఁ దనముందటఁ గడాని గద్దెమీఁద భుజపాక్రికారద్వయము నడుమ మగధ రాజ్యలక్ష్మీయను శుద్ధాంత కన్యక చీఁదులుద్రొక్కనవగువ జగీషిరమువంటి విశాలవక్షస్థలముతోడను, మొగమను నచ్చుపట్టడము నుండి వెలికిఁ బ్రతిబింబించు కోపాగ్ని జ్వాలాకాంతియో యను సందియమొదవించు ముఖవైఖరితోడను, రాక్షసకార్యమును మైత్రి ధర్మమును జంటగా మూర్తిగొనెనో యనిపించు తేజముతోడను గూరుచున్న జేనిఁగాంచి యెదుటనిల్చి జోహారొనర్చెను. రాజసభలో విజయసేనునకు మున్నెంతయు గౌరవం బుండెను. నాఁడు జరాసంధుఁడు విజయసేనునిపైఁ బొడమిన కినుకచే నాతనికిఁ గూరుచుండ పీఠమొసఁగక మునుపటియట్లు చిరునగవు మొగమున సంకురింపఁ బలుకరింపక తొంటిచనువాతని కొసంగక రూక్షవీక్షణములతో నాతని కిట్లనియె. "విజయసేనా! వాసుదేవ ఓక్షపాతియైన నీకూర్మి కొడుకెక్కడ"

విజ—దేవా! ఱుమియింపుము. నాకుమారుఁడు గృహమునఁ గలంతకతమునఁ జిత్తచాంచల్యము నొందియున్నవాఁడు. అందుచే రాలేదు.

జరా—మగధరాజ్యలక్ష్మీకి వైధవ్యము సంఘటించుటలో నీకుమారుఁడు కడుపరిమత్తుఁడైయున్నాఁడుగదా. అతని కీచిత్తచాంచల్యమేల?

విజ—రాజభక్తికి నిధి యగు మాకుటుంబమ్మునపై మహారాజుగారి కట్టియనుమాన ముదయించుట మాదురదృష్టఫలము.

జరా—రాజభక్తికిఁ గాదు. ఇప్పుడు రాజద్రోహమునకు నిధి, భక్తికూట యటుండనిమ్ము ఇప్పుడు ముఖ్యముగా నీకుమారుని నిమిత్తము మేము వార్త నంపితిమి. అతఁడు చిత్తచాం

చల్య మొందినను సరియే, ఏమయినను సరియే వచ్చితీరవలయు, జచ్చితీరవలయు—ఓరీ! సలువురుసేవకులు విజయసేనుని యింటికిఁ జని జయసేను నొకబండిపైఁ గూర్చుండఁబెట్టి సత్వర మిటకుఁ దోడుకొనిరండు.

అని భటుల నంపుచుండ విజయసేనుఁడుచూచుచు నూరకుండి రాజుమాట యర్థముగాక చింతిల్లుచుఁ గుమారునిదెస నాసవిడిచెను. అట్లుకొన్ని నిమిసములు జరాసంధ విజయసేను లొండొరులతోఁ బలుకక మనోగత కోపదుఃఖములకు లోనై యుండుశిష్యటికి వాకిట నెద్దియో యరదము నిల్చిచప్పుడు వినఁబడి విజయసేనకుఁ దనకుమారుని దురవస్థ సమీపించెనని విధి చాటుచున్న చప్పుడు వలెఁ దోఁచె. అంతఁ గొన్ని నిమిసములకు జగము నెఱుఁగక యున్నవాని, వివర్ణవదనుఁడగువాని జయసేనుని సేవకు లిరువురు తోడుకొనివచ్చి రాజముందర నిలువఁబెట్టిరి. మహారాజుకొడ్డ గారవము భయము భక్తియు నెఱపుపుట్టి విజయసేనునికుమారుఁడు నేఁడు రాజందున్నట్లు దలంపనివాఁడువోలె, నిశ్శంకముగ ముఖమెత్తి చూచుచు బెదిరిన యాలబోతువితమున తెఱ్ఱవేయక యూహాగధుని జూడసాగెను. మగధరాజాతని మువ్వైఖరి సవలోకించి విస్మితుఁడై యించుక చూచి "శరీరమున నెట్లున్నది? ఆలాగుస నున్నా వేమి" యని యడిగెను. జయసేనుఁడు యథాప్రకారముగఁ దన్నుఁ గాని యట్లు లూరకుండెను. అంతట శాంతినొందక జరాసంధుఁడు మొగలిరేకు బాబునుఁగూర్చియు, మగధరాజ్యవ్యవహారములఁ గూర్చియుఁ సనేకప్రశ్నలడిగి నిరుత్తరుఁడగు జయసేనునిపై నెంతయు నలుకఁ బూని నిందించి యొక్కొకమాఱతని విలక్షణపుఁ జూపులకు సగుచూ దువకు విసిగి యిట్లనియె. "ఓయీ! విజయసేనుఁడా! మగధ రాజ్యమున కపాయము సూచించు మాటలుగల యొకమొగలిరూకు

బాబు నీకొడుకునొద్ద మాసేవకులలో నొకనికి లభించినది. నీతసయుఁ డిదివఱకే వాసుదేవానుచరుఁడన్న నానుడి జగత్ప్రసిద్ధము గదా ! అందుచే నాపైఁబన్నఁబడిన దుస్తంత్రములో నీపట్టి చేరి పనిచేయు ననుమాట విశ్వాసార్హము. ఇప్పుడీజయసేనునియం చారోపింపఁ బడిన చిత్తచాంచల్యము, కుమారుని పాణిరక్షణార్థము నీవు బోధించినమంత్రమో స్వయముగా నాతఁడే యభ్యసించిన విద్దియయో మాకుఁదెలియకున్నది. అంతనఱకు నీతసయుని శత్రురాజమండలముతోఁ గారాగృహ బద్ధునిగావించెద. నిన్ను నీగృహమున కరుగ నిచ్చు. ఓరీ యెవఁడవురా యక్కడ ! ఈ జయసేనుని జెఱసాలనుం పుఁడీ " యని యాజ్ఞాపించి వీరిముమ్మాదనుఁడిలేచెను. విజయసేనుఁ డు గొడ్డలిదెబ్బల నేలరాలు వృక్షమువలె మూర్ఛిల్లెను. జయసేనుఁడు తొంటియట్లు కంటిచూపెఱుంగని నోటిమాటలేక రమ్మని సేవకులు చెఱసాలకుఁబిలువ గింగిగోవువలె వారివెంటఁ జనియెను.

---

## తొమ్మిదవ ప్రకరణము.

నాగవల్లి యూరేయి కలంతనిద్దురనొంది కోడికూత విసఁబడు నప్పుడు మేలుకాంచి తానొనర్చిన దుస్తరప్రతిజ్ఞలను దలఁచుకొని యట్టికార్యము తాను సాధింపనలవియగునాయని తన యశక్తతకును జేయనలసిన కర్జమునందలి కష్టమునకును వగచుచుఁ బ్రభాతమయిన వెనుకఁ జిత్తము కార్యాయత్తము గావించి దేహము గృహకృత్యములకు నప్పగించెను. అట్లు తనకార్యసాధనతకు నుపాయము వచ్చు నుపాయము వెదకి వానియందుఁ దనకు వాటిల్లు నపాయములను దూరదృష్టిగలిగి యెఱుఁగుచు నాలుగుదినములు రాగలతికతోడను,

గుణోత్తమతోడను బుచ్చి యైదవనాఁడు నిశి భోజనానంతరము నెచ్చెలులకిరువురకు నిట్లనియె. "పూవులచెండుమాట రోహణకు నడిగితిని. అతనిం గాలుకడుపులు బట్టుకొని నేనెంతయుఁ బతిమాలి యీరహస్య మన్యులకు నెఱుఁగఁజేయనని యెన్నో భాసలు చేసి యడుగఁగా నాతఁడు మిగుల కష్టముమీఁద నాతో నిట్లనిచెప్పెఁ:—

"ఓనాగవల్లీ ! దీనివృత్తాంతము కడు రమణీయము. నీకుఁజెందు నేకొనఁగిననాఁటికిఁ బూర్వదినమునఁ గడసంజయగుతఱి భేరగాండ్రతోఁ బూలవిక్రయించుసందడిలో నేనుండ నాచెవులకు "నారాయణ నారాయణ" యనుశబ్దము వినవచ్చెను. వెంటనే భేరగాండ్రనించుక తొలంగుఁడని చూచునప్పటి కొక్కసన్యాసి నాదృష్టిపథమున నిలిచెను. కోరికలన్నెల్ల జయించిన పరివ్రాజకులు, గాముకజనోపభోగ్యములగు నెత్తావి పువ్వులు గొనవత్తురా యని నేను సందేహమొంది లేచి వందనమొనర్చి స్వామీ యిందు వేంచేయుఁడనిపూలబుట్టనిడుకొను ముక్కాలిపీట నాయనఁ సంగికార్యమున్నఁగాని మహాత్ములు నన్నుఁ బోలు సల్పుల ననుగ్రహింపరారని నిశ్చయించి భేరగాండ్రినండఱ వడివడినంపి యాస్వామి యనుగ్రహమునకు నెదురుచూచుచుఁ గట్టెదుట నిల్చితిని. ఆకారము దాల్చినవినయముచాటున నిలువఁబడియున్న నన్నుఁ గూర్చుండుమని యానతిచ్చి యాయతి "నీవా రోహణకుఁడ" వని యడిగెను. దేవరవారుసెలవిచ్చినట్టి యాతమసేనకుఁడే రోహణకుఁడు స్వామీ యని నేనంటిని. అనంతరము మహాత్ముఁడతఁడు నన్ను నఖశిఖపర్యంత మొకమాఱు చూచియంగడిమీఁద నెవ్వరు లేరుగదాయని యడిగి "రోహణకా! నీతోఁ బరమరహస్యమొండు దెలుపవచ్చితి, నాయుపదేశింపఁ బోవునదియు, నీవానర్పలసినదియు నగుకార్యము గైవహితము. దీనిఁదప్పక నెఱవేర్చుశక్తియుఁ గుట్టుదాఁపగలననియుఁబ్రమాణ మొనర్తువేని నావ

చ్చుపని నీకెఱింగించెద" అనవుడు బ్రహ్మతేజముట్టిపడ నెదుటవారి వాగ్బంధనముసేయు నాతని మొగముసూరు నాడెందమునఁ గొత్త బ్తిఁ గల్గించుటచేఁబప్పక యట్లు సలుపువాఁడనని యతీశ్వరుని పాదములంగొట్ట భాసజేసి సిద్ధముగనుంటి. అంతట నాతఁడు కిమం డలములో నెందువేఱ్ఱుజొన్నిపి యొక తెల్లని మొగలిరేకు నీలకు లాగి తన వాపాయవస్త్రముతో, దాని నడియాజాఁదుడిచి నాతో "రోహణకా ! కలదుగదా యీనగగమున సౌందర్యతిలకాభిధాన యగు గుణోత్తమ. ఈయుత్తమ మాపుత్తడిబొమ్మ కెట్టులేనియు నందఁజేయవలయు. మన ప్రసంగ మన్యులచెవులఁ బడఁగూడనట్టు మొగలిరేకు నెవరికంటఁ బడఁగూడదుసుమీ" యని యది నాచేతి కిచ్చి "ఇక్కడ నేఁ డడయరాదు. గౌరీమఠమునండలి సన్యాసులు నానిమిత్త మెదురుచూచు చుందురు. ఈ యమరహితకార్యము నిర్వర్తించు భాగ్య మిందఱు నర్హులలో నీకొక్కని కబ్బినది. జాగ్రత్త" యని చివ్వున నంగడిమీఁదనుండి లేచి నాలుగడుగులు సాగనంపఁబోయిననన్ను రావలదని నిల్పిన తిరస్కరిణీవిద్యచే నదృశ్యుఁడయినమాదరి నెటకోఁ జనియె. అగ్నిహోత్రుని వర్చస్సు వంటి ముఖవర్చస్సుఁగల్గి నిలువెల్లఁ బూయఁబడిన బూదియకాని వేఱొక యైశ్వర్యము నెఱుఁగక, కాషాయవస్త్రముల రక్తిమగాక యొండొక రాగమెఱుఁగక, వేల్పులేరుడించి, వేఁడికన్నడాఁచి, మేనితెల్పు, మెడనల్పు గుట్టుబఱచి, పులితోలు ముమ్మొనవాలు నింటమఱచి, లోకనెలను లేడిపిల్లనువిడిచి, నింపు మగవేషముతో నేలఁగుమ్మఱు శంకరుఁడేమోయని నాకాతనియందు భయము భక్తియుఁ గుదిరినం దున నాతఁడానతిచ్చినభాతి మరునిచేతి చికిలిబాకుఁబోలు నాకేకు చెండునందమర్చి నీకిచ్చితిని. నాగవల్లీ ! ఈవృత్తాంతము పరమ గోప్యముసుమీ. నీవు నోరుజాఱి నెచటనైన దీని నూఁదితివేని ని

హేతుకముగ నేను యతిశాపహతుఁడనగుదునుమీ ! నన్ను మిగుల జాగ్రత్తతో వర్తింపఁజేయవలెనని యాత్రఁడది యమరకార్యమునియెనేకాని యది నిక్కమరసి చూడఁ గాముకవ్యాపారము. ఆ రేకుపై నక్షరములు లిఖియింపఁబడినవి. నేను జదువను వాయను నేరని వర్తకుండనగుట నేమివ్రాయఁబడెనో యెఱుఁగనైతి. మీ గుణోత్తమ యాలేఖఁ "జదువుకొనియెనా " యని రోహణకుఁడుద్భముచగిర్రిము పూనగృచ్చినఁట్లు నాకరమరలేక పెలుపుటయు, నేను నుఁ గొంతగాంభీర్యమునహించి చేఁదోయిఁదని వానిచేపులు వేయక నేనల మబద్ధమాడక వామువానకుండఁ గజ్జువిఱుగకుండఁ బ్రత్యుత్తరము చెప్పనెచ్చిని.

నాగవల్లి చేసిన యుపన్యాసము గుణోత్తమను దత్తఅమొందఁజేసి రాగలతికను విషాదమున ముంచెను. అందు గుణోత్తమ " ఈ చెలులారా ! మనమనుకొన్నదానికన్న మిన్నయగునంశములు నేఁడు నాచేత వినఁబడినవి. ఈయుత్తరము, దేశాంతరమునందుఁ బ్రిస్తుతము కొన్ని కారణములవల్ల నసించుచున్న మనమిత్రుఁడు వ్రాసియుండును. అది యీజరాసంధ పక్షపాతులగుచెనంటులచేతఁ జిక్కునేని చంద్రిపాలుఁడు కూతు కతమునను, మనమిత్రులు మన కతమునను నెంతయు దుఃఖపడుదురుగదా? హా ! యెంతకష్టము. అది క్రిమ్మటి నాకెట్లులభించు, నేమి యుపాయము?"

అనవుడు రాగలతిక మూతి యూనలకుఁ దిప్పిస్వోపమున "మాతాత నాకగపడుటయు నాగవల్లి రేకు మరలఁ దెచ్చుటయు నొక్కనాఁడె నీకన్నీరు దుడుచుటకు నాగవల్లి యల్లినయల్లిబిల్లికల్లలకు నీవూరక యువ్విళ్ళూరెదవు. గుణోత్తమా! నిన్నుఁబోలుబేల నాకేలోకంబునఁ గానఁబడదు. ఏవానిచేత నిది చిక్కుయుండు నాతఁడుండుండు పలుకుల కర్థముగాక చింపిననుఁజింపు. అది. లోహదారు

నిర్మితముకాదు. కావున జరిగి యీపాటికి నామూవశిష్టమైనను గా నొప్పు. నాగవల్లి తన్నుఁ గనుంగొనుదాక చేకు కనిపెట్టుకొని యుం డునా! " యని నిరుత్సాహజనకమగు నిష్ఠురోక్తులు బలుకఁ జొ చ్చెను. అంతట నాగవల్లి మెల్లమెల్ల రాగలతిక కుత్తరముఁ జెప్ప నట్లు గురుశిష్యసచిత్రవైకల్యము గీర్చినట్లుకూడ నుండినయుఁ గి యిట్లనియె. "అమ్మా! నాకల్లలు, పొల్లుపలుకులు, చిన్నతనము నుండియుఁ జెవులు తడకలుకట్టినట్లు విని విసివి యున్నారు. ఇంకఁ గొన్ని నాళ్ళుకూడ నాలకించినఁ దొంటికన్న నెక్కుడుకీడుమీకురాదు. పుట్టినవెనుక యుక్తమూనురాలిమొదలు నాయొద్దిన నేరమిగి యొక్క టియేయని నాయభిప్రాయము. దీనికి నేనొక్క యుపాయముఁబన్నితి. గిరివ్రజపురమునకుఁ గొత్తగా జ్ఞాననిధి యనుపేరుగల యొకపరివ్రా జిక వచ్చి యెచ్చటనో విడిసియున్నదఁట. ఆమె భూతభవిష్యద్వర్త మానవేదిని యనియు నడిగిన సందేహము లున్నవున్నట్లు తూచాత ప్పకుండఁ జెప్పుననియు వాడుకకలదు. ఆమెనిండుజన్వనమున నున్న యంగనయగుట దుశ్శీలురగు పురుషులకంటఁ బడనొల్లకయో యింక నెందునినో పెరమఱుఁగున నుండియె ప్రత్యుత్తరము లొసఁగుఁగాని స్త్రీలకయినఁ గానఁబడదఁట. జగదీశ్వరియగు భవాని ఏ్రసాదమున నాపరివ్రాజిక యిట్టిమహిమలకుఁ బుట్టినిల్లయ్యెనని చెప్పుదురు. నేను రెండుమూఁడు మాసములలో నామె దర్శనముచేసి నానందియ మడిగి తెలిసికొని నీమనోరథమును నెఱవేర్తును."

ఎట్లయినఁ గార్యముసాధించుటయేపూనికగా నేర్పఱచుకొన్న చెలికత్తెను బుల్లవిరుపుమాటలాడి యుల్లము రాయిచేయుట కన్న నామెపూనికకుఁ దోడుపడి యుత్సాహముఁ గొల్పినఁ గార్యము శీ ఘ్రసాధ్యమగునని నిశ్చయించి కార్యవాదమునందె బుద్ధినిల్పి, గుణో త్తమ, యీపల్కులకు సంతసించి యటుసేయ ననుజ్ఞనొసఁగెను. అ

నంతరము కొన్నిదినములకు, నొక్కనాఁడుదయమున గుణోత్తమ విరిసెజ్జనుండి లేచి యప్పాన్పుపైఁ గూరుచుండి యప్పుడప్పుడే నిద్ర మేల్కొను బద్ధకముచే, నావ్రులింతలు మెండుగ వచ్చుచుండఁ గన్నుల దుడుచుకొనుచు, వీడిప్రేలాపు కచభారము జారుముడివైచి నిదాఘ సమయమున నలఁగునని యొకచోనిడిన చంద్రిహారము మరలఁ గంఠమున నుంచుకొని "నాగవల్లీ! అద్దమొకసారిదేవే" యనికేకవేసెను. పిలువఁబడిన నాగవల్లి రెండుమూఁడు పిలుపులక్రైనఁ బ్రత్యుత్తర మొసంగుటయు, నచ్చుటయు జరుగదయ్యె. ఈలోపల రాగలతిక చేత నున్న పనిమాని యాయొకద్దముఁ దెచ్చియిచ్చి "యీదినమునఁ దెల్ల వారుటాదిగ నాగవల్లి నాకగపడలేదు. నేనామెకు గూర్చి మనజంబు కుని తఱచి యడుగ నాతఁడేదో విపరీతమైనకథ చెప్పుచున్నాఁడు. అది నానోటనుండి వినుటకన్న జంబుకునిముఖమున వినుట నీకత్యానందము గల్గించునుగావ నాతనిఁ బిలిచెద" నని యట్లుచేసెను. జంబుకుఁడు చంద్రిపాలుని తండ్రియగు శశిపాలుని కాలమునుండియు నింటనుండుటచే నాతఁడు చేయునది సేవకవృత్తియైనను గారవాస్పదముగనుండెను. అతనినొకచోటఁ గ్రిందఁ గూరుచుండుమని నియోగించి గుణోత్తమ నాగవల్లి పోయిన తెరువునుగూర్చి కొన్నిప్రశ్నములడుగ నాతఁడిట్లనియె. "అమ్మా! తెల్లవారుజామున నాగవల్లి నేనింక మంచమునిమ్మాదనుండి లేవకమున్నె నాకడకువచ్చి నన్ను "జంబుకా! నాయొనర్చిన తెలివిమాలినతనమునఁబట్టి రాగలతిక నన్నుఁ గరము నిందించుచున్నది. దివ్యకుసుమంబుఁ గనుఁగొనఁగలననివట్టిబీరములు పల్కితిఁగాని యదికనుఁగొనుట నాతరముకాదు. అందుచే రాగలతికపోరుపడలేకయు, గుణోత్తమ మొగముఁ జూడలేకయు, నేనీయూరువిడిచి, యొకపల్లియక్కుజని యందు వసియింతు. నాతెక్కలు చల్లగనున్ననాషట్టిడన్నముఁ దెచ్చుకొని నేబ్రదుకఁజాలనే నేనిలు

దాఁటుదాఁక నీరహస్యమేరికిం జెప్పక తెల్లవారినవెనుకఁ జెప్పుము. దయయుంచవలయుఁజుమీ" యని యెచటకోచనియె. ఇంతకుమించి నేనేదియు నెఱుఁగనని జంబుకుఁడూరకుండెను. పరులవశమగుకేతకీ దళము మరల నాగవల్లి తెచ్చునని గంపెడాసతోనున్న గుణోత్తమ యాముసలివానిమాటలకు నిశ్చేష్టయయ్యె. రాగలతిక తనమాటయే పయినున్నదికదాయని పరిహాస మొనర్చి నారంభించెను.

---

## పదియవ ప్రకరణము.

అవనీతలమున వెలసిన వైకుంఠమని భక్తనరులును, దమకోడి మున్నీట నందనందనునిచే నిర్మింపఁబడిన బాగడుదోటని వైరులును దేని నభినందించి హృదయ సంతుష్టి యొనర్చుకొనుచుండి రట్టిద్వారకానగరమున ద్వాపరయుగమున రాచవారు కట్టిన ప్రోలులలో విభవమున మొట్టమొదటిదియుఁ గాలమునఁ గడపటిదియునై తనరెను. ఉపేంద్రునకు రాజధానియగుటనో, దాసజనుల మనోరథ ఫలముల నవలీలనొసఁగు వాసుదేవపారిజాత మందుండుటనో విలాససంపద నిది దానికి దీటుకొనుటనో, సత్యభామ నిమిత్తము మున్ను వేల్పులఁ జేని నందనవనమునుండి యచ్యుతుండు తెచ్చి పెరటిచెట్టుగా నాటిన నిజమయిన పారిజాతవృక్షమందుండుటనో యకూరిక ప్రముఖులందఱు నాద్వారకను రెండన యమరావతీ యని పిలుచుచుందురు. బాగడ్తకుఁ గాక నిజముగ నిరికి నెలవని ఘంటాపథముగఁ బాటఁడిగిన యాద్వారకాపురమున నొకరాచబిడ్డ సంజతవచ్చుచుండోడనున్న సేవకునితో దినమెల్ల శ్రమపడి పయనముఁజేసిన జాడ మొగము చిన్నఁది చెమ్మట తెలుపఁ గొంతేపవ్వు నడచినడచి పుడమి

వెలి యొక చెట్టుక్రింద నాయాస మహనయింపఁ దలఁచి యించుక విడిసి, తనకన్నమున్న దుస్సహమార్గఖేదమున నేలఁ జతికిలఁ బడి యున్న శార్ఙ్గిణునిఁజూచి యిట్లనియె. "శార్ఙ్గిణీ! ఎన్నఁడిల్లువిడిచి యెఱుఁగని నీవు నానిమిత్త మింతింతయనరానిబాధలుకొందుచున్నా వుగదా! పాపము పలుమాఱు నావెంట రావలదని నేనెంత నొక్కి చెప్పినను వినక నాపైఁగల ప్రేమఁబెంపుగవెంటవచ్చి యనుభవించు చున్న సుఖమిదియేకదా! వినను గైవల్యామృత చంద్రికామండలమగు భూలోక వైకుంఠ మల్లదె కనఁదోయి కఱవుదీఱఁ గనఁబడుచున్న ది. కన్నులారాఁజూడ మనమిరువురి యాయాస మొక్కమాఱు పటా పంచలయి నశింపఁగలదు." అనిన శార్ఙ్గిణుంపను యజమానునికిం దనవైనుపయించు నపార కృపకు సంతసించి వినయముగదుర నిట్ల ని ప్రత్యుత్తరం మొసఁగెను.

దేవా! నేవసఁచు జీవనముకాఁగల నేను మీయెొద్దనో మఱి యింక నొకరియొద్దనో దేహాయాసము మనోవ్యథయు నొందుచునే యుందును. నాకయి మీరు వగవఁబనిలేదు. ఆగర్భశ్రీమరితుల రసు దేవరవారు నాకొఱకే విచారింపనోపు. చెట్టునుండి కోయఁ బడిన పూవు చండమున నింటనుండి వెడలిన మెనుక మీరు దినకరక రస్పర్శనమువలనఁ జెన్నుచెఱి పట్టరాని నెంజిలి నాకుఁ గల్గించుచు న్నారు. అని తన నిమిత్తముపొక్కు సేవకుని సమయోచిత శాంత వచనముల నూఱడించి తనవలె సతి దూరపర్యాణమున డస్సి జేవుఱించిన నెమ్మొగంపుఁ గాంతులచేఁ గకుబంతరాళముల శోణము గావించుచుఁ బడమటి కొండపై నెక్కియున్న సూర్యునిఁగని కను దమ్ములమింకఁగ నాతని బింబమునకు జోహా రొనర్చి భగవానుఁడా! లోకబాంధవా! జగత్త్రయనేతవు. సకలచరాచర సంతానము పెరుగుటకు ముఖ్యాధారమవగు నిన్ను నేఁ గొనియాడఁ జాలుదునే!

ధరణీనాటకరంగస్థలమునందు పగలను తెల్ల తెఱయు తేయి యను నల్ల తెఱయు దింపి జంతుసంతానమును జాగ్రత్స్వప్నావస్థల నందించి యాడించుసూత్రధారుఁడవు. ఆహాహా! నీ యారుణ్యమునకు శంకరుని లలాటనయనాగ్ని తేజము సిందూరదరివారణ్యము లోనగు నవియే నీచోపమలగుచుండ లోకమున నితరవస్తువు లెవ్వి దానికి సవతువచ్చును. వేయినోళ్ళ పాపతేఁడు, వేయికన్నులవేల్పుతేఁడును వేవెలుఁగులు గల నీ దేహకాంతిఁ బొగడనేరరిని నావంటి యల్ప జ్ఞుఁడు దెండుకన్నులఁ గని నుతిసేయ సాహసించుట నాపయి నాకుఁ గల యభిమానమునుమీ యని నుతించి కొన్నియడుగుల దవ్వున నిన్నని నల్లికొక్క నల్లని తెటనీటిజిగి నాకసమును విడంబించుచుఁ దెలి దమ్మిల వెలుఁగున నతిశయభ్రమఁజేయుచు నింపుఁ బెంపారు నొక కొలను గని కాలుసేతు లందుఁ గడిగి సాయాహ్నకృత్యములు దీర్చి దోసెఁడు నీరుద్రావి తానును సేవకుఁడును నగరమును బ్రవేశించిరి. పురబహిర్ద్వారమున నడుగు వెట్టినదిమొదలు పట్టణపు టడుగడుగున నవనవచ్చు రామణీయకమును మేడల మిద్దెల సొరును మన సార నీక్షింపఁదలఁచియు నొక్కొకమేడరీవిఁ గనుఁగొనునప్పటికే తద్దయుఁ దడవగుచుంట నెన్నిదినములు దినములనేల యెన్నిసంవత్సరము లిచటనుండి యాయందమునుఁ గనుఁగొన్నఁ దృప్తియుండదనుచు శాశ్వతుఁడు దాను నొండొరులతోఁ జెప్పుకొనుచు వాడలంబడి నడువసాగిరి. అంతలో భాస్కరుండు పడమటి కొండమీఁదనుండి గుభాలున నపరవార్ధిలోని కుఱికిన చండమున నంతర్ధానము నొందెను. రౌద్రరసము నభినయించు పాత్రమై కొంతసేపు గగనరంగమున విహరించి యాకథ వినిపించు ననంతరము శాంతరసమభినయింప వేసము మార్చుకొని కిమ్మలివచ్చిన యాటకాని విధమున నుదయరాగమువీడిన చండమామ జనులకు దృష్టి గోచరుం

డయ్యెను. అయ్యది వసంతసమయమగుట నాసాయంకాలమున నచటి యువతీజనములు మేనులనిండఁ బూలదండలు రతనంపు దొడవులు ముత్తియంపుసరులు పెట్టుకొని వాడలం దిరుగుచు మేడలనిండఁ విహరించుచుఁ జలమొదాల్చు కొమ్మలచాయ నలరుచు నీరాజసంచనుని కమితానందముఁ గొల్పసాగిరి. నాఁటిజోయిఁ గాయు పంపువెన్నెలతోడ యదుకులవీరకుల ముఖచంద్రిమండలముల వెల్లు వియ్యమందుచు నాపాంథు నాశ్చర్యసముద్రమును మేఱమీఱఁజేసెను ఇట్లు కతిపయదినములు సడచి తన మనంబునఁ బెల్లుబ్బిన మోదము చేత మైమఱచి కొంతవడికిఁ దెలివొంది తన నచ్చినపని జ్ఞప్తికిరా. మాధవాంతఃపురమునకుఁ బోవ సమకట్టి "వేయికన్నులదొరమొదలగు జేజేలును బడిగాపులువడియున్న దర్శనము సేకురని దక్కటక్కటా! ఊరుపేరులేని నాకా నందనందనపాదారవిందదర్శనంబు లభించుటెట్లు? పుణ్యవశమున లభియించు ననుము. పాండవం సనంరక్షణమును సుయోధనాది దుష్టశిక్షణమును జేయ ననేకరాజకార్యములఁ జక్కపరుపఁ గంకణముఁ గట్టుకొనిన యామహామహుడు నాయెనర్చు మనవి సనవుల సాకల్యముగ నాలకించుటెట్లు. ఒక వేళ నాలకించుననుము. ఆపుండరీకలోచను నాకుసమకూర్ప నీపుండరీకలోచనుఁ డంతశ్శిద్ధవహించి యట్టి మహత్కార్యమునకుఁ గడఁగునే. అయినను నాకార్యము లోకసామాన్యమైనదికాదు. నాయెఱిగింపఁబోవు సంశమునుగూర్చి భగవంతుఁడగు దేవకీతనయుండు పెద్దకాలమునుండి యోచించుచున్నవాఁడని మధురాపురమున వినుచున్నాఁడను. అని యాయాదవరత్నము దర్శించు నభిలాషతోఁ దన్మందిర ద్వారమునకుఁ జని శార్ఙ్గపాణిని గొండొకచోట నిలిపి ద్వారపాలకులంగని చూగభుండొకఁడు వచ్చి తనతోఁ గొన్ని యంశముల ముచ్చటింపఁ దలఁచుచున్నాఁడని భగవంతునితో

మనవి యొనర్పుమని యూవేత్రిహస్తునితో నుడువుటయు వాఁడును గొత్తమొగమును జక్కఁగాఁ బరీక్షించి వాసుదేవ భూనరులు తమచుట్టములు కొందఱుతోఁ గొన్నిరాజకార్యముల ముచ్చట లాడుచున్నారు. నిన్నిప్పుడు లోనికిఁ జనుదీయరాదని వాకర్రిచ్చుచు నించుక మనోరథ భంగముఁ గలుగఁజేసెను. అంతట నాతఁడు నేయునది యేమని యోచించుచుండఁ నంతలో నొక సేవకుఁడు పరుగు పరుగున వగర్చుచు వచ్చి స్వామివారు సిన్న రమ్మని యానతిచ్చినారు రా రమ్మని పిలిచెను. ఆనాఁటిజోయి యూఁడు వెన్నెలలోఁ జెమ్మటలార్చెడు మలయంపుఁ బిల్లగాడుపులు చెల్లాచెదరుగఁ బరుగులెత్తు నాసమయమున యదుకులచంద్రుఁడు చండమారుతమేడమీఁది గడపటియంతస్తుపైఁ గూర్చుండి సత్యభామయు, మిత్రవిందయుఁ గరారవిందములఁ జామరములఁబూని మంజుకంకణక్వణనము లెసఁగ వీవఁ బాండవమధ్యముం డగుపార్థునితోఁ గొంత మంతనముండి చిఱునగవంకురింప సత్యాప్రతుర్కుమారింబలు కరింపుచు మిత్రవింద నడనారవిందమున నెలకొన్న మందహాసముం గని యుబ్బొంగుచు నర్జునుని మాటల కెడనెడ నుత్తరములంజెప్పుచు రుక్మిణీదేవి చుట్టియిచ్చు తమలపాకుల పుట్టల నందుకొని నమలుచుఁ భారములేని వినోదసముద్రిమునఁ దేలుచుండెను. చిత్తపార వశ్యముఁ గలిగించు నావినోదరత్నాకరమునఁ దేలుచుండియు మాగధుఁడు వచ్చెననుమాట యెవ్వరో నివేదింప సత్వర మాతనిఁ దోడ్కొనిరమ్మని ముదల యొసఁగి సత్యారుక్మిణీమిత్రవిందలమొగములవంకఁజూడ నాతలోడరులు తమతమ పనులఁ జాలించి యంతిపురమునకుం జనిరి. అంత నామాగధుఁడు దౌవారికునిచే మాధవుని సమ్ముఖమునకు దోడ్కొని పోవంబడి రాతిమెట్టులెక్కి యెక్కి బహుద్వారములు గడచికడచి యంతస్తుల దాఁటిదాఁటి దనరూపు

ప్రతిబింబించుచున్న పటికంపు గోడలసారున కచ్చెరునందుచు మెల్ల మెల్ల నడుగులిడుచు వాసుదేవుడు పార్థసహితముగ నున్న నెలవు నకువచ్చి యాయుదుకులజలధికౌస్తుభమగు కౌస్తుభలాంఛనుని కట్టె దుటనిల్చి కనికరము నలుగెలంకుల వెనఁజిమ్ము విశాలపుండరీకలోచ నములును లోచనాంతర్గములు నటను శ్రీకారాములుఁబోలు వీనులును వీనులమీఁదినుండి నునుజెక్కుటద్దములఁ జుందులాడుచుఁ బ్రతిబింబించు మణికుండలద్వయధావళ్యమును నిందీవరీలముల కమ్మలనొప్పును హత్తినమీసంపు నిగనిగయుఁ దొలుకారు మబ్బుతీరున వెలయు కోమలశ్యామలశరీరమును బాలకడలి కూఁతురు సుఖోపవిష్టయగు నింద్ర నీలంపుబీరమనఁదగు విశాలవక్షమును గనుఁగొని తనయంతనుడయించి హృదయవేటిక నాఁగక బయటఁబడు మహాభక్తి నొడలెఱుఁగక వ్యాసశుకపరీక్షిన్ముఖ మహాయోగి వాగమృతధారాశిరోచ్ఛ్రయుఁడును, ప్రహ్లాదనారదాంబరీషాది భక్తజనహృదయనివాసప్రీతుఁడును జరాసంధశిశుపాలాదివైరిపక్ష పరిక్షయాంతకుఁడు సగు యాదవపారిజాతమిత్రుఁడొకడా యని యొకమాఱు కనుదమ్ములు విచ్చి కఱవుదీఱ నవలోకించి, తనివిలోమి మఱలఁజూచి కేలుమొగిచి తనకుఁ దోచిన లాగున నభినందింప యత్నించి యప్రయత్నముగ నీక్రిందిపలుకు నుచ్చరించెను.

---

## పదునొకండవ ప్రకరణము.

---

"శ్లో॥ దామోదరాయ దళితాఖిలదానవాయ
ధారాధరోపమతనుద్యుతిశోభితాయ
దాసావనోత్సవనిరంతరలీనచిత్త
పంకేరుహాయ మహితాయ నమోనమస్తే.

శ్లో॥ యదుకులాంబుధి పూర్ణసుధాకరం
భువనమోహనవిగ్రహధారిణం
సృజసధారణపూరణకారణం
మురసి నంగికిరోని ముపాస్మహే".

అని నందించి "కాళీయుంహిషడగి లనుసంగస్థలముగ జిందులు దొక్కి, మున్ను బలిచక్రవర్తి మాణిక్యఖచితకిరీటముపై గొంత నేపు విడిసి, జగత్పావనహేతువగు నాకాశగంగకుఁ బుట్టినిల్లయిన నీచరణద్వంద్వమున కిదె ప్రణమిల్లెద" నని యంగంబులెనిమిదియునేలఁ దాఁక నమస్కరించి నిలిచెను. అట్లు పరమభాగవతునీలఁ దనయెట్టయెదుటఁ జేతులుమోడ్చి నిలిచిన రాచకొమరుని గన్నులువిచ్చి చూచి, పుండరీకాక్షుండు విస్మయమును, నెనరును, వెలికిఁ దోఁపనీ యుతనమొగ మాతని వైపు త్రిప్పి ఇట్లాతఁడేదో మహాకార్యముపై వచ్చియుండఁబోలునని నిశ్చయించి యొక యుచితాసనమునఁ గూర్చుండ నియమించి యిట్లనియె-

"చిలుకవారువము నిప్పుడే దిగి, చెఱుకువిల్లును బూవుటమ్ములు నెచ్చటనో మఱచివచ్చిన మన్మథునిలాగుననున్న నీ వెవ్వరివాఁడవో యెఱుఁగునంతదాఁక నామనము తత్తరమొందుచున్నది. రాచవాఁడవే యగుదువేని నీవంటివాని పుట్టుకచే రాచకులము నిక్కముగఁ గృతార్థత సందెనని నే నమ్ముచున్నాను. సత్వరమ నీచరిత్రమును, నాతోడ నీకుంగల కర్జము నెఱిఁగించి యీ మన పరిచయము నిక్కపు నెయ్యమగునట్లు హృదయము మఱుఁగుపఱుపక బలికి నాయింట నతిథివి గావలయు" నని సన్మానపురస్సరముగఁ బ్రిత్యుత్తరమొసఁగుటయు ధైర్యముఁ దెచ్చుకొని తన వృత్తాంతమిట్లు వినుపింపఁ దొడఁగెను. "మధుసూధనా! నావసించు నూరుపేరు చెప్పినంతనే నన్ను శత్రుపక్షమునఁ జేరినవానిగా నెంచకుండు వనుదృఢ

విశ్వాసముతో నేను మగధరాజ్యములోనివాఁడ ననియు, గిరివ్రజ పురనివాసుఁడసనియు, జరాసంధమహారాజు పాలనకు లోఁబడినవాఁడ ననియుఁ జెప్ప సాహసించుచున్నాను. సందనందనా! నీకుఁ బగతుఁడగు నాజరాసంధుని యేలుబడినుండుటచేనున్న నీవెఱుఁగవుకాని నేను నిరంతరమును నీచరణారవిందములను సమ్మోహనభక్తగణములోని వాఁడను. అది యిఁకమీఁద నేనెటేఁగిండఁబోవు నాచరితమునబట్టి నీవెఱుఁగఁగలవు. నేనన్యుఁడనుగాను. దేవా! నీజన్మకారణమునభువన పావనతఁగాంచి యేకులంబు మించు నాచందమామకులమె నాకును జన్మకారణము. నన్నుఁ గళానందుఁడని జనులుపిలుతురు. మాతండ్రి విక్రమవర్మ జరాసంధుని మహాసేన కధిపతియై చాలకాలము రాజభక్తి నిండార నాతనిఁగొల్చి, మీకును మగధరాజునకును గొన్ని సంవత్సరములక్రిందట జరిగిన మహాయుద్ధమున నాదురదృష్టవశమునఁ, తను యదృష్టవశమునఁ, గీచేత సంహరింపఁబడియెను. ఆతఁడదృష్టశాలియే కాకున్న దుర్లభమైన నీచేతిమరణ మెట్లు వానికిసిద్ధించును? తండ్రి బ్రతికియున్నకాలమున నాకుఁ జెల్లిన గారామును, నాకు నడచిన ముద్దుముచ్చటలును, నన్ను నేఁబొగడుకొనుట కాదుగాని మాధవా! మీపద్యుమ్ననకైన జరిగియుండనని నానమ్మకము. అశ్వారోహణము, గజారోహణము, విలువిద్దె, యస్త్రశస్త్ర సంధానమోక్షణంబులు, చతుర్వేదములు, నాఱుశాస్త్రములు, కావ్యనాటకాలంకారములు, నాకునిరాఘాటముగఁ బదునెన్మిదేండ్లప్రాయములోఁపుననే నేరిపి యేవిద్యయందును నాకు సమానుఁడుండకుండఁ జేయవలయునని మాయయ్య యెంతయుఁ బాటుపడియె. మందభాగ్యుఁడనగు నాకు నాతండ్రి యెట్లుదక్కును! అట్లు నాతండ్రి నన్ను విడిచి పరలోకమునకుఁ జనుటయు, నాతల్లియు, నేనును నిరాధారగతిఁ గాలముఁ బుచ్చుచుండ నింతలో నీనఁడమ మీతో జరిగిన కయ్యము సంపాప్తమయ్యెను.

నాకు విల్లువంచుటలోఁ గత్తిదిప్పటలోఁ గల నేర్పునబట్టి నేను విల్లెక్కు వెట్టి పోరుననిల్తునేని, మహాత్మా నీవును నీయన్నయగు బలభద్రుఁడును నిలువఁజాలరని మారాజునకును బ్రజలకును గట్టినమ్మకము గలదు. ఇది సోత్ప్రాసమని నాపైఁ గలుగవలదు. ఇది యన్యుల యభిప్రాయముగాన నేరుఁడువనలసివచ్చె. లందుచేత మాతండ్రి తీరిన కొన్ననాళ్లకు జరాసంధుఁడు మాయింటికివచ్చి నన్నుఁ గౌఁగిలించివిత్తృ విమోగదుఃఖము గొంత తనశాంతవచనముల నుపశమింపఁజేసి నాకన్నఁ బెద్దలు, ధనుర్విద్యం గృప పరిచయులు, పెక్కండ్రుండిన, వారి నిరాకరించి సైన్యాధిపత్యమునకు నన్నభిషేకింప సమకట్టెను. ఐనను నాకిది యిష్టము కాకయుండుటచేఁ గొన్ననాళ్ళుకడచినమెనక నట్లభిషేకము గావింపవచ్చునని దీపము జరిపుచు వచ్చితిని. ఇంత మహాపదవి యింత చిన్నతనమున నాకువచ్చి స్వయముగాఁ బైఁబడు చుండ నిరాకరింపవలసినంత యవసరమేమని ఖిన్నుఁడిగిన నడుగవచ్చును. దాని కుత్తరముఁజెప్ప సిద్ధముగా నున్నాఁడను. మాయయ్య జీవించియుండఁగ నించుకించుకయు, నాతఁడు గతించినమెనక నెంతయు నెక్కుడుగను నాకు మాయేలికపై నాశని దుర్గుణములఁబట్టి యాయుపాయ మొంతవారించిన నిబుధకపోడమి తుద కుద్యోదమూనింపుచునంతటి యౌద్ధత్యంబు వహించి, మాతండ్రియుండఁగా నాతనికిజంకి కొంతనాయభిప్రాయమునఁ దాఁచితినిగాని, తనసంతరమున నాయిచ్ఛవచ్చినట్లు వర్తింప స్వారంత్ర్యయము లభింపఁజేయుటం జేసి నేనే కొఱవితోఁదలఁగోకికొంటిని. ఆకడపటి కయ్యమున సైన్యాధిపత్యమునకంగీకరింపకున్నను మాపైఁగత్తికట్టి తక్కినజోదు లతోఁ గలసి పోరుమని నన్ను బలవంతపెట్టి జరాసంధుఁడు స్వయముగా బతిమాలెను. కఠినమైన నామనస్సు వితిగినందున నేనీయకగాన నైతిని. నాఁటనుండియును నాయేలిక నన్ను మిగిలిపోయివలయునని

యున్నాఁడు. ఇది నాచరిత్రముఁ బూర్వభాగము."

ఈకథ లిట్లు కళానందుఁడు వాగమృతధారలుగురియ నుపన్యసించుచుండ శ్రీకృష్ణుఁడునానిమొగముపంక తెప్పవాల్పకచూచుచుఁ బొల్లయినఁ బోకుండ నాలకించుచుండ నర్జునుండునుచాపబలమునఁ విలువిద్దియ నీతఁడు తనకుఁ దుల్యుఁడగుటకు సందియములేదని యనుకొని తనకార్యమున కాతఁడు తోడుపడుటయే సంభవించునేని యది నెఱవేఱుటకు సిద్ధమని నిశ్చయించెను. అనంతర మారాజకుమారత్రియమిట్లు ముచ్చటింపఁ బొచ్చిరి.

కృష్ణుఁడు—కళానందా! నీచరిత్రమునఁ బూర్వభాగముకడు వినసొంపయి యున్నది. నీయుత్తరభాగమునుగూడ వినిపింపవే.

అర్జునుఁడు—ఇప్పుడు వచ్చినపనికూడ నందుఁ దేటపడునను తోఁచెడుఁ.

కళా.—అయ్యా! ఇంకఁ జెప్పఁబోవు పలుకుల స్వపరిభోజనమును బరోపకారచింతయుంగూడఁ గలసియున్నవి. అందునాలాభమెట్టులున్న లోకోపకారార్థము తమకు నాయుధిన సాయమైనఁ జేయుదురని మీయిరువుర వేఁడుకొనుచున్నాను.

కృష్ణు—ఆరెండును గూడ నిర్విఘ్నముగఁ గొనసాగు. నీవు మాచెవులఁబోయు వాగమృతమే యింతవఱకు మోఁచించుచున్న కార్యమునకు జీవమును గల్గించుఁగాక యని దీవించుచున్నాను.

కళా.—చిన్నతనమున విద్దెకఱపునాఁడు మొదలు నాడెంద ము మగధరాజు సేలుపు చెడుగుల సేవగించుచున్నది. ఇప్పు డది వేయిముఁగు లెక్కఁడగుటకుఁ గారణము కల్గినది. చందిపాలుఁడను తీర్థీయకులభూషణుండు గిరివ్రజపురమునఁ గాఁడు. తను జూచినవారి హృదయములనెల్ల నాకర్షింపుచు మోహనయంత్రమువలె నలుపు సౌందర్యతిలకయను కూఁతు రాధన్యునకుఁ గలదు. ఆచం

డ్రిముఖుని గనులార శుకమోగియే నొకమాఱుచూచిన నియమభం గము నిశ్చయముగ నొందునని యూనాఁటివారండఱు వేయినోళ్లఁ బొగడుచుండ నావంటి ప్రాకృతుఁ డా యలరుఁబోఁడిని వలచుట యొకవింతకాదు. ఒకనాఁ డాజవ్వని గోమునఁ బెంచు గొఱువంక యొకటి దాసి చేసిన పొరిబాటుకతమున గూటినుండి యెగిరి మామే డమీఁద వ్రాలి నామెచెలియగు నాగవల్లి వచ్చి దానింబట్టియిమ్మని నన్ను వేఁడుటయు నేర్పున నేను దానింబట్టి స్వయముగ నాయెల నాఁగకడకుం గొంపోయితిని. సౌందర్యతిలకయుఁ డెంపుమీఱిన పయిఁగల కనికరముపెంపున యౌవనవతులను గప్పుసిగ్గుఁ దోఁచి వైచి నాహృదయమును లాగుకొన్నట్లు గొఱువంకను నాచేతనుండి లాగుకొని యనంతరి మెంతయు సిగ్గువడి తన సాహసమునకు నొ చ్చుకొనెను. నాఁడు మాయిరువురకు బ్రిథమదర్శనము. ఆమె నాఁటనుండి నాయందు వలపు నిలిపినట్లు నాగవల్లిముఖముస విని యెంతయు విరాళిఁ జెందుచుంటిని.

ఆ యిందువదన ననుఁ వలచె ననుమాట వినకమున్ను రణార్ణ వుండనువాఁడు జరాసంధుని యుంపుడుకత్తెకొడుకు, దానిపయినెయ్యం బునిలిపి, కొన్నినాళ్ళ కామెచిత్తంబు నాపయి హత్తెనని విని, తండ్రి కాళ్ళపయిఁబడి బలిమిచేఁదనకా ముద్దుగుమ్మ నిప్పింపుమని వేఁడుకొను టయు నా నేలఱేఁడు నాపయిం గోపముసేసి యాలేమతండ్రియగు చంద్రిపాలునిఁ బిలువనంపి రణార్ణవున కాజవ్వని నిమ్మని యడుగ నతఁడు పెండ్లితఱి సంపాప్తించునపుడు చూడవచ్చునని విభునకు బదులు చెప్పి పుత్రికావివాహార్థమై దురంతచింతం గూడియున్న వాఁడు. నిండు జవ్వనంబు పెంపున యువతీజనంబు లొండొరుల పయిఁ దెంపరాని వలపు నిలుపునెడ వారి కలయికలకు నాటంకము లు పొడలుడు వారిహృదయము లెట్లు నిర్విణ్ణతఁ జెందునో, యెంతటి

యాపద వారికి వాటిల్లునో రుక్మిణీకళ్యాణకాలముసకు మున్ను నీ ననుభవించితి. కావున నే వేఱుగఁ జెప్ప నక్కఱలేదు. ఈకార్య మున నీభక్తునకు నీవు తోడుపడవలయును. దీనిఁ బట్టి యాత్మలాభపరాయణుండనయి యిందునచ్చితినని నన్నుఁ దలరపకుము. నేను బ్రత్యేక మీకార్యాధీనయి రాలేదు. నే కొకవేళ సబద్ధమాడి నను సకలలోకాంతర్యామి వగు నీవెఱుఁగకపోవుగదా.

కృష్ణు—నే నొనర్పవలసిన లోకోపకారముఁగూడ వాక్రుచ్చి నీ సందేశము ముగింపుము.

కళా—నేను రాజద్రోహినని నాయందు మీరు దోష మారోపించిరి నారోపింతురుగాక. నావిషయమఁగు మీర లింక నేమనుకొన్న ననుకొందురుగాక. మాయేలిక యగు జరాసంధుని చెపుగుల విన్నవించు తలంపున భరణీభారంబు మాన్పి నవతరించిన మిమ్ముల దర్శింప వచ్చితిని. ఆదోసకారి కతమున రాజమండలము పొఱయుపాటు చూడఁజాలక నాకుఁ గల భూతదయ రాజభక్తిని డెందమునుండి పాఱఁదోలి నన్నిందుఁ దెచ్చినది. మిమ్మతలడండుఁ బోలు సేనతోఁబలుదేశములపయి దాడివిడిసి పురముల నాక్రమించి జయించి పుష్పశరసుకుమారులకు రాచకొమరులం దెచ్చి చెఱసాలను బంధించి యనుదినమును భైరవపూజఁజేసి తన్ని వేడనకు నీరాజులలో నొకరినో యిరువురనో బలియిచ్చుచుండును. ఇందక్రిసమాన పదవిఁబాసి యంతధైర్యమునొందుమూర్ధాభిషిక్తులఁజూడఁజాలకయుఁ దండ్రులకుఁ బాసిన బిడ్డలగోల వినఁజాలకయు మగలకుఁ బాసినపతివ్రతల యార్తనాదముల నాలకింపఁజాలకయుఁ గన్నులు కాయలు గాచి చెవులు చీమలు కట్టుచున్నవి.

"ఈవల సాహసాన్వా రాయణ స్వరూపుండివగు నీవు వేంచేసియుండ, నావల నీకు మేనమఱందియై, మగఁటిమి నీనాఁటి రాచకొల

మునకుఁ దలపూవగు నీయర్జునుండుండ, భీష్మద్రోణాదిమహాయోధులుండ మీకన్నులయెదుట నొక దురాత్ముఁ డింత భూత లోకమునకుఁజేయుచు బ్రతికియుండునా? ఇట్లుదాసీనులై మీరెల్లరు వాని కట్లునేయ సెలవిచ్చుట మీకసిద్ధమేగాని యశస్సంపాదకముకాదు. మూఢవా! నీభక్తజనపాల బిరుదమొడరిగినది? కవ్వడీ, నారాదపాడి యేది! సంజనందనా! నీవు మనసారఁ దలఁచుకొన్న నీచకర్ణాది కాజరాసంధుని యుసురు లెంతపాటివి? ఈవఱకు నీవు కడతేర్చిన రిక్కసుల మూఁకకన్న నీతఁ డొక్కవవాఁడా? ఈతని జంపుటయే చంపుట. వేయేల? జగత్కంటకుండగు నీమనుజాధమునిఁ బిల్కుమార్చి రాజచక్రమున కభయమొసంగివేని, యీరాజభార్యాలయసులు రగులకపోదు. దేవా! భూతదయ పెంపున నిట్లనరానిపాట లంటిని. క్షమింపవలయు" నని యాకళానందుఁడు ముగించుటయు, వాసుదేవుఁడు వానితోఁ దా నాకార్యము దలపెట్టుటకుఁ గాలము సమీపించుచున్నది. భయపడవల" దని పార్థుని మొగమువంకఁజూచి "మన మనుకొను పని కిది శుభసూచకముగానున్నదిసుమా" యని చిఱునగవునగి యప్పటికిం బ్రొద్దాయెనని కళానందునితోఁగూడ విందారగింప లోని కరిగెను.

---

## పండ్రెండవ పరికరణము.

---

ఆరేయి బంధుమిత్రులతోఁ నందకుమారుఁడు విందుల నారగించి; పండువెన్నెలలోఁ బూలసెజ్జవేయించి యద్దానిపైఁ గళానందుని పండుకొన నియమించి, పార్థునకుఁదగు పాన్పు నమర్పం బనిచి యంతిపురమునకుంజని తాను యథేచ్ఛముగఁ బవ్వళించెను. కళానం

దుఁ డామృదుశయ్యపై మేను వాల్చుటయుఁ దనమనసు హరియించిన పూవుఁబోడి జ్ఞప్తికివచ్చి, కంటికిఁ గొంతతడవు కూర్కలేకుండఁ జేసినను నక్షుమనక్షుమ మేచు చందనాచలపుఁ గమ్మతెమ్మెరలు మనస్తాపమును హరింపఁజేసి యించుకనిదార్ఢ్యసౌఖ్యమునుగలుగఁజేసెను. గోవిందుఁ డందఱికన్న ముందుగఁ భార్ధివకాల మంగళతూర్యారావముల మేలుకని, మేలు కాంచియు నిద్దుర బద్ధకమున లేవలేక కనులు మూసికొనియున్న పార్థుని లేపి యాతని వెంటఁ బెట్టుకొని తనయుద్యాననగమునకుం జని పరిభాతవాయువులు గమ్మపుప్పొళ్లుమోఁదఁ జల్ల నొక మాధవీలతాగృహమునఁ గూరుచుండి, పార్థునిఁజూ నిట్లనియె. "అర్జునా ! నీవువచ్చినకార్య మెఱుంగఁ జేయవైతివి. చుట్టఱికము పెంపున మముం గనంగోరి వచ్చితివో, రాజకార్యము మీఁద నాయాలోచనముఁ గైకొనఁనేగుదెంచితివో, విస్పష్టముగ నెఱుఁగఁజెప్పుము. దురాత్ముఁడగు దుర్యోధనహంతకుఁడు మరల నెగ్గేదయిన మీకుఁ దలపెట్టలేదుగదా!", అనవుడు "మధుసూదనా ! దుర్యోధనహతకుఁడు లక్కయింట మమ్ముంచి దానికిం జిచ్చుముట్టించుట మొదలు, మాయభ్యుదయముం జూచియో, తన నింద్యచరిత్రముం దలఁచియో, కడుసిగ్గుపడి సగము చచ్చియున్నట్లు గానవచ్చుచున్నాఁడు. అతనిదెస మాకు రవంతయు భయకారణము లేదు. తక్కిన రాజచక్రిమునకుఁ గృష్ణుఁడు పాండవపక్షపాతియను వాడుకయే పిఱికి మందుగదా? సకలహృదయవర్తియగు నీవు నావచ్చినపని యెఱుఁగవే? నిన్నఁ గళానందుండు జరాసంధ నిర్మూలమునుగూర్చి యుపన్యసింపుచుండ "మన మనుకొనుపని కిది శుభసూచకముగానున్నదిసుమా" యని నీవనలేదా? అదియు నీవ యెఱుంగుదువు. నానోటినుండియే వినఁదలఁతువేని నేనిప్పుడు మనవి యెనర్చెద నాలకింపు" మని పాండవమధ్యముండు సవినయముగఁ బలుకుటయు, నం

దనంజనుండు మందహాసంబు ముఖారవిందమునకువన్నియిడ "బావా నేను గార్యమెఱిగి యటులనలేదు. ఈవఱ కనేక పర్యాయములు నీవును నేనును గలసికొనినప్పుడు జరాసంధ సంహారమునుగూర్చి ముచ్చటించుచుంటిమి. కనుక నట్లంటిని. ధర్మనందనుం డేమి సెప్పమని నాకడకు నిన్నుఁ బుచ్చెంచె. అతనియాజ్ఞ నాపాలింపరియించినిర్వర్తింతు నంపవ" మన గుణప్రకర్షఁ గొండెవ్రేఁ డిట్లనియె. "అచ్యుతా! దయామయుఁడగు మయుఁడు మాకొనంగిన యపూర్వ సభామంటపమున నానా మహారాజకిరీటమణిరాజములు చరణరాజీవములకు నీరాజనమిడుచుండఁ గార్యపరతంత్రులగు మంత్రులుఁ బుట్టములుఁ నెయ్యురుఁ బరిచారకులు సైనికులు మొదలగువారు తన్నుఁగొలువ నిరుకెలఁకుల గదాగాండీవములు కేలమెఱయ, మాభీమసేనుఁడును నేనును నిలువ, గద్దెకుముందు నిలిచి వందనములుసేయు రాచవారల పేరులు దనకు నకులసహదేవులు విన్నవింప, మాయన్న యుధిష్ఠిరుఁ డొకనాఁడు, నిజముగా నాఖండలవిభవముతోఁ గొలువుదీర్చియుండ నారదుఁడు మహతియను వీణ మెల్లమెల్ల మీటి, దాని మ్మ్రోగునాదముతోఁ దనకంఠస్వరము మేళవించి, నీలీలలంగొన్నిఁటిఁ బాడును నాసభామధ్యమునకుఁ గన్నులు మిఱుమిట్లుగొలుపుచట్లువచ్చివిచ్చెను. స్ఫటికముకుభోలు జీహ్వాకాంతితోఁ సభకుఁ గ్రొమ్మెఱుఁగులు పెట్టుచు నామునిచందుర్ఁ డట్లు నిలువ యుధిష్ఠిరుండు మొదలు పరితిహారివఱకు, రచ్చనున్నవారెల్లరును మోమ్ములేఁగిలన నిల్చి మెదలకయుండిరి. అనంతరమున గద్దియడిగ్గి మాయన్న జడదారికిఁ బాదాభివందన మొనర్చి, యర్ఘ్యపాద్యములఁ బూజించి, యుచితాసనమునం గూరుచుండఁజేయఁ బ్రసన్నుండై రాజనీతి యొక్కింత మాకుపదేశించి, యామునివల్లభుండు మాసభను నలుదెసలఁ గనుఁగొని, వర్ణించి యేలికవైపు మొగమై యిట్లనియెం బల్కెను. "యుధిష్ఠిరా! అఖిలక్షత్ర

మ్ములలోఁ దలిదండ్రులసేవ యుత్తమమని ధర్మజ్ఞులు పలుకుదురు. అదియు స్వర్గోత్కృష్టమగుటఁగాదె? ఏల సమస్త పృథివీ సౌఖ్య మ్ములు విడిచి మున్ను రాఘవుఁడు తండ్రి పంపున నన్నవస్త్రములకు భూకుఁడై కారడవుల నడలేవంత నొందుట! సర్వలోక సందర్శన కుతూహలిగగు నేనీకడుము నొకినాఁ డింద్రలోకమునుండి మరలుచు మార్గవశమున యమలోకముం గనుఁగొనఁబోయితిని. రాజా! ఈచెడు వార్త మీకుఁ దెలుపకుండిమన్న నలసిపడదు. తనకంటె నల్పైశ్వర్యవంతులు నల్పబలాఢ్యులునగుమహీపాలురిందిమందిరమునకుఁ బోయి సౌఖ్య మనుభవింపుచుండఁ, బాపము, మీతండ్రి పాండురాజు దీనానసుండై, చూచువారలకు గుండెలు నీరగనట్లు బాలిఁగొలుపుచు, నాయమలోకమున నొకమూల దిక్కులేనివానివలెఁ గూరుచుండెను. భూలోకమునసుండుకాలమున మీయప్పకును నాకును బరిచయముఁ గొంతకలిగెను. కావున యమలోకమంతయును జూచినపిదప, నేను పాండువిభుని సమీపించితిని. నన్నుఁ జూచినతోడనే పంచప్రాణము లు లేచివచ్చినట్లు కడుభక్తి నన్ను సమీపించి, "మునీంద్రా! చూచినారుగదా నాదురవస్థ, ఈపాపాత్ములనడుమ నింక నేనెంత కాలముందును? మీరు శ్రీమయని యోచింపక నాకిమిత్తమొకసారి మర్త్యలోకమునకుఁజని, నాకుమారులగు యుధిష్ఠిరాదులకు, నా దురవస్థఁదెలిపి, వారిచే నెట్లయిన, రాజసూయముఁ జేయింపవలయు. ఆమహాధ్వరము నిరంతరాయముగ ముగియునేని, నే నమరలోకము నం బురందరతుల్యుఁడనై మహాసుఖముల ననుభవింపుచుందును. మాయుధిష్ఠిరుఁడు లోకమునిండ్లవంటివాఁడుకాఁడు, మాభీమార్జును లతిసాహసులు, కుట్టిలగు నకుల సహదేవులు గడుయోగ్యులు, మా వాసుదేవుఁడు నేనన్నఁ బ్రాణముగదా! ఇఁక రాజసూయము నెఱ వేఱుకుండు నెట్లని యముఁడు విసుకుండ నాచెవిలో మెల్లమెల్లనఁ

బలికెను. అజాతశత్రూ ! యెంతభోగ మనుభవించిన నేమి ? ఎంత పరితాపవంతుఁడయిన నేమి ? ఎంతెంతవారలు కుమారులున్న నేమి? ఎవనికైనఁ గర్మమనుభవింపక తీరదుగదా యని యప్పుడు నామనస్సునకుం దోఁచినది. మీరు, కీర్తికిని, దేశాకీర్తి మణమునకును గాదుగాని పితృసంరక్షణార్థము రాజసూయము జేయవలయు" నని చెప్పిరి. వాసుదేవా ! ఈపలుకులు నారదుని నోటినుండి వెలువడుటయు నన్నగారు, గట్టియు మీఁగినే, కో య్యబ్బెపోయిరి. భీమసేనుఁడు చెతినుండి గద తలంతనే జాఱు నొక వీరముపైఁ జతికిలఁబడియెను. నేను యుగిష్ఠిరుని పాదపద్మముల సన్నిధి నున్నవాఁడఁ గూరుచుంటిని. తక్కినవారందఱును నివ్వెఱపడి చూడసాగిరి. సర్వమహీసురసంస్తుతులగు మాఁవంటికొడుకు లేపురుండి దిక్కుమాలిన వానిచందమున ఏమాయయ్య యనులోకమున నుండి వనటఁ జెందునే, తనకొడుకు లన్నిరాజులని పాపము మాయప్ప యెంత మఱుఁగుచున్నవాఁడోగదా ! దుర్యోధనునకుఁబోలె, మాకుఁ గూడఁ దండ్రిజీవించుటయు, నాతని గన్నుల నద్దుకొని పూలఁ బూజించి సుఖించుటయుఁ బ్రాప్తములేదు సరేకదా, పరలోకమునైన జనకునకు సద్గతిగల్గు కర్మములు సేయనైన మేము నోచుకొనమైతిమే" యని యంగలార్చుచుఁ గన్నీరునెట్టకొని దీనాననుండై యున్న పార్థునినై ఖరియు, బేలతనమును, బిన్నభక్తియుఁ గనినగి, మాధవుఁడు, తనమేనమఱుఁదిమాఁదఁ జేయినైచి నిమిరి "పార్థా ! ఈ విషయమున కింత కపుప్పుపగిలి వాపోయెదవేల ? రాజసూయము నేయుటమాట యాలోచింతము. రాజసూయముఁజేయుట చులకన గాదు. అభిమాన ధనులగు సూర్యచంద్రివంశపు రాజులు తమకుఁ దారై మనకు వశులు కారు. జగత్కంటకుఁడగు జరాసంధగంధసింధురుఁడు మనశత్రివ్రుళకు మొనగాఁడై యున్నవాఁడు. అతఁడు

ఉన్నచియున్న యొడల యాగము జరుగుట సున్న, మఱియు శిశుపాల సాళ్వపౌండ్రకులు మహాబలశాలురు, జరాసంధవహ్నికి శిశుపాలవాయువు తోడగునేని యార్వ మనతరముగాదు. శక యవన పుళింద తురుష్క బర్బర సారసీకాదులు మ్లేచ్ఛనాయకులున్నవారు. ఇంద అంతో గత్తిగట్టి పోరి గెల్చికడ యజనము ముగించుట. ఐనను మనవారందఱకుఁ జెడ్డయుఁ బూజనీయుఁడుసగు యుధిష్ఠిరుఁ డిందుల కియ్యకొనియెనో యొఱుఁగించి నీయభిప్రాయమును గూడఁ దెలియఁ బఱుపుము. అనవుఁడు శల్యుఁడు దన్నగారి మత మెఱిఁగించువాఁడై మాళవపుసిజూచి యిట్లనియె. "భావా! మాయన్నగారి సంగతి యెఱుఁగనివానివలెఁ గొత్తగా నడిగెదవేమి? వాసుదేవుని యభిప్రాయ మే నాయభిప్రాయమని భారమంతయు నీపై మోపినాఁడు. కరుణా మృతము వెడజల్ల నీవల్లని కేగ్రంటిచూపులును, నావింటితూపులు సహాయములై యుండెనేని యిట్టిరాజసూయములు వేయిటైనను నవలీలగ నిర్వర్తింపఁబడు. శృంఖలీకృతకృశానుండగు మాళీమసేనుని పరితాపాగ్నిలోఁబడి యీసాళ్వాదిశిలభములు భ్రమ్గిపో! నీవు తలఁపు మాత్రము నిలిపిన రాజసూయము నిర్విఘ్నముగ సఫలంగాన మాకు సహజ్ఞనీయవలయు" ననిచేతులుజోడించి ప్రార్థింప నాతనిమనవి నాల కించి మాళవుండు తలయూఁచి "సరే యుధిష్ఠిరుఁడు మనసున నుత్త లపాటు నొందుచుండును. నీవిఁక నిందప్రస్థపురమున కరుగుము. రాజసూయము సెబవేళకుపాయము వెనకకి గొన్ని నాళ్లలోన నీకు వర్తమానమంపెద. కళానందుఁడు మనపని కుపయోగించుఁగాత" మని హెచ్చరించి, యుత్సాహంబుఁ గల్పించి, యావూఁటి పార్థుని సభహాసూనంబుగ సాదరంబుగ ధర్మనందనునికడకుఁ బుత్తెంచెను. కళానందుఁడు పార్థునియొద్ద నెలవుగైకొని కృష్ణునియింటఁ గొన్నిదిన ములుండి ద్వారకానగరమునందలి విచిత్రములును, వాసుదేవుని లీల

లను, గొడుకులబలగము గావించు వినోదములను, గన్నులారఁగను గొనుచు, హృదయేశ్వరి నిమిత్త మెడనెడ విచారించుచుఁ బ్రొద్దులు పుచ్చుచుండెను.

## పదుమూఁడవ ప్రకరణము.

చ. అరమరలేక నే మొగలి యాకుపయి న్లిఖియించి యంపు ను
త్తరము లతాంగి కందినదొ చానిహరించిరొ త్రోవ దుర్జనుల్
సరసిజనేత్ర యెంతటి వి షాదము నొందెనొ నానిమిత్త మె
క్కరణినిఁబుచ్చుచున్నదొకొ కాలముదుష్టులమధ్యనుండుటన్.

కూఁతును రణార్ణవున కిమ్మని యూ జరాసంధుఁడు బాధించుటఁజేసి ముదుకఁడగు చందిపాలుఁడు రాజున కెదురాడనోపక మెత్తవడి యియ్యకొనెనో, నాహృదయేశ్వరియే నాపై నిరాశఁజెంది, రణార్ణవునో, మరియొకనినో చెట్టఁబట్ట సమ్మతించినదో, దైవమా! ఏమికానున్నదో తెలియదు. తీయవిల్తుఁడు ప్రాణములఁ దీయుచున్నవాఁడు. హా! హృదయేశ్వరీ! పౌరుషవంతమగు రాచకొలమునఁబుట్టిన నీవు తుచ్ఛభోగముల కాశపడి, మున్ను నామీఁద నిలిపిన చిత్తమును మరల నింకొకనిపై నిలుపవను ధైర్యమున నొడలఁ బ్రాణములతో నుంటిఁగాని, మఱియొకలాగునఁ దోఁచునెడ, నేనీపాటికి మాయయ్య కడ నుందునుజుమీ! కళానందునిఁ దక్క నితర రాజనందనుని కేలు బట్టనని మున్ను చెలులతో నీవుచేసిన ప్రతిన నాగవల్లి నాకు వీనుల విందుగా విన్నవించిననాఁటి యూనండము మరల నెన్నఁడును గలుగ గయ్యె

తే. గీ. పంజరమునుండి విడివడి పరుగులెత్తు
చిన్ని గొరవంక బట్టి నీ చేతికిచ్చు
వేళ నామోద బటుపిన వాలుఁజూపు
లించువిలుకానితూపులై ధృతినిఁ దూల్చె.

అని పెక్కువితముల మదనవికారముకొంది కళాసందుఁ డొ
నాటిరేయి విలపించుచు, నించుకయు నిద్దుర లేక మఱునాఁడు కెంప
భాతిన కనుదమ్ములతో మాధవుని యెదుటఁ గూరుచుండ నీత
యవస్థ నాతఁడు గ్రహించి కార్యము సత్వరముగ ముగింపకుస్
నిర్హేతుకముగ నీరాచపటి కృశించితీఱునని మనముసం చలఁచి యా
తసితో నిట్లని ముచ్చటించె.

కృష్ణ—కళానందా! నీయిచ్ఛాప్రకారముగ జరాసంధునిఁబ
మార్చునుపాయ మరసెదఁగాని మాకుఁజేయు సహాయమేమో చెప్ప
ము. ఇందు నీలాభముఁగూడఁ గొంతయున్నది గదా?

కళా—దేవా! సర్వశక్తుఁడవగు నీకు నేను సహాయమేమి
చేయఁగలను? అయినను మీరెద్దిసేయుమనియెద రద్దియ కావిం
నుద్యుక్తుఁడనై యున్నాను.

కృష్ణ—నీవిది నీమనసులోనుంచి ప్రయత్నము సేయవ
యును. దగ్గఱగారమ్ము నీకీరహస్యము నెఱిఁగించెదను.

అని చెవిలో నెద్దియో యొకరహస్యము నూఁది యథాస్థా
మునఁ గ్రమ్మఱఁ గూరుచుండ నియమించి యిట్లనియె.

కృష్ణ—నీవును మీశ్యాలుఁడును గలసి నాసందేశముంగై
కొని యింద్రప్రస్థముననున్న యుధిష్ఠిరునకు నొసంగ వలయును. ధ
ర్మజుఁడు రాజసూయముఁ దలపెట్టినపుడె జరాసంధుని మరణముఁ
దలపెట్టితి. కావున నీవింద్రప్రస్థపురమునకుఁజని కుంతీనందనునితోఁ
భార్థుఁడు తెలిపెడియంశము లిని దాని పూర్వోత్తర సందర్భములఁ

జక్కగ విచారించి రాజసూయము సేయింపఁగృతనిశ్చయుఁడ నైతి ననుము. దానినారంభించుటకుమున్నె వసుంధర జరాసంధ శూన్యము కావలయుననుము. ఆపనిదీర్పఁగలమేటిమగఁడు మనభీమసేనుఁడొక్కఁడు యనుము. ఈనడుమ గిరివ్రజమునఁ బ్రవేశించుటకు జరాసంధునాయువుపఁ జెల్లుఁగుటకు నెన్నియుం బన్నఁగడల నేను బన్నఁచుండుననుము. ఇది శిశుపాల దుర్యోధన ప్రముఖులకుఁ దెలియునేని కడుమోసము వాటిల్లుననుము. నాఁచెప్పినట్లు మెలఁగుదురేని రాజసూయము నొక్కఁ బ్రవేల్మిడిఁ జేయించి యుధిష్ఠిరుని భూలోకదేవేంద్రునిగా నొనర్చుభారము నాయదియనుము. మఱియు నేనక్కడకుఁ గతిపయదినములలో నత్యంగాన నీవండె పాండవులు కతిథినై యుండుము. అదియునుఁగాక శిశుపాల దుర్యోధన జరాసంధుల వేగులవాండ్రు వేషములువేసికొని దేశములు సంచరించుచు మీవంటి భాటసారులకు నమ్మకముఁ బుట్టఁబల్కి గుట్టుమట్టెఱింగి హానిసేయుచుందురుగాన మడునపమత్తుండవై మెలఁగవలయును. ఈయాలోచనలు పరమగోప్యంబులనుమాట నీవ యెఱుంగుదువుగదా" యని సందేశము హితోపదేశముతోఁ గూడఁజెప్పి మఱునాఁడు వానింబంపఁదలఁచుచుండ సంతలో సాత్యకి యరుగుదెంచి యన్నకుం బ్రణమిల్లి నిలిచె. వాసుదేవుఁ డాతనినెమ్మొగమ్మునఁజూచి "తమ్ముఁడా! తొల్లిటుపాటున వచ్చితివేమి? ఎప్పట్టుననైన వింతలు పుట్టెనే" యని పలుకరించెను. సాత్యకియు నలుగడలు బరికించి పరులేరును లేరని తెలిసికొని "అన్నయ్యా! మనవేగులవాండ్రలోఁ గడుఁజుఱుకుఁగలవాఁడగు సారంగుఁడిదె వచ్చియున్నవాఁడు. జరాసంధుఁడదెద్వారకపైఁ దండువిడియఁదలఁచి యీమహాయాత్రకుఁ బెక్కుసైనికులఁ బసులఁ బసులకు మేతల గుట్టములఁ దగినరాతులఁ బోగుసేయుచున్నాఁడట. ఇంతకన్న వింతలేవియుండు" నని విన్నవించె. ఆమాటలు విని దేవకీతనయుఁడు

సారంగుని బిల్చి కొన్ని ప్రశ్నముల నడిగి వానిమూలమున వాడు విన్నమాటలోని నిజమెంతవఱకున్నదో యరసి సాత్యకితో "తమ్ముఁడా! మాగధుఁడు మనపైకింతలో రాఁజాలఁడు. హంసడిభికుల నిరువుర దెగటార్చి తెక్కలులేని పక్షివిధముఁజేసితిమి. సన్నాహమొనర్చి మనపైవచ్చునప్పటి కాఱునెలలకన్న నెక్కుపకాలముపట్టునని తోఁచెడును. నేనొకస్వప్నదర్శనకార్యమిలోపునఁజరగవలయు. అయినను మనము జాగరూకులమై మెలఁగుటకర్తవ్యము. కళానందా! నీవు గోపుగోపకడబయలుదేఱి కార్యనిర్వాహమొనర్పుము. మగధరాజునకు శిశుపాలాదులెవ్వరయిన సాయముసేయ నుద్యమించుదున్నారేమో యరసి నాకువర్తమానంపుమని మూపార్శ్వనితోఁ జెప్పము. అట్టులేరైననున్న మున్నవారి పీచమడఁచి వెనుక మాగధుని నుక్కడంచెద. అని మఱియుఁ గొన్ని రాజనీతులు వానికుపదేశించి మఱునాఁడాతనిం బొమ్మని సెలవొసఁగె. ఉదయమునఁ గళానందుఁడు లేచి పయనమయి వాసుదేవుని చరణారవిందములకుఁ బ్రణమిల్లి తన సౌకుమార్యము, దేహకాంతియుఁ బోరులుచూచి యచ్చెరువడ నాశ్వినునితోఁగూడ పోవుచుండెను.

ఈయిరువురు నిట్లు బయలుదేఱి మార్గమున ననేక పుణ్యనదులఁగాంచి యందు గ్రుంకులిడి, బహు దివ్యక్షేత్రములమెట్టి, యున్నతపర్వత శిఖరముల నెన్నియేనెక్కి, పలుదేశముల గ్రామములు, బట్టణముల వీక్షించి, వారివారి భాషావైచిత్ర్యములకు, నాచారభేదములకు రూపభేదములకు నెంతయు వినోదము నొందుచు మానవస్వభావము నేర్చుకొనుటకుఁ బ్రపంచజ్ఞాన ముపార్జించుటకు దేశాటనమెంతయు మూలంబని తెలిసికొని, యామాచోటులఁ గలవింతలను శ్రావణునకుం దెలియఁజెప్పుచు సుజనవడినచోట విడిదిగాఁజేయుచు గడునుల్లాసముగా నడచుచుండిరి. ఇట్లుప్రొద్దులు జరుగుచుండఁ

నాఁడు కళానందుఁడు శాశ్వతునితోఁగూడ నెద్దియో ముచ్చటించుచు మాటలసందడి దారితప్పి, కొంతదవ్వు చని యొక కుగ్రామముఁ జేరి యందు విడియందలఁప నది మాదిగపల్లియయని యండలి నివాసులు తెల్పిరి. వేదాధ్యయనముఁ జేసిన కర్మిష్టుఁడగు నుత్తమ ద్విజునకు జండాలవాటియందు నోటికన్నము నీరు నెట్లుపోవునని పసువులుఁగోసి యెండవేసిన తోళ్ళకంపున ముక్కుమూసికొని యందు నిలువలేక యక్కడకు దగ్గఱుగాఁగ మెద్దియని యొక మాదిగవానినడిగిమూఁడుకోసులదూరమున నున్న వేఱొక ఛూరికింబోయి నంటజేసికొనఁ నిశ్చయించి సాగిపోవుచుండెను. అనాఁటి మట్టమధ్యాహ్నము చండభానుఁడు తన సహస్రకిరణములతో వసుమతీమండల మంతయుం గాల్పఁజొచ్చెను. గాడ్పులు నిష్ఫలం బెసఁగుచు, మొగిమెత్తినడుచుటకు వీలులేకుండఁజేయ జంతుసంతానములు హాహాకారములఁజెలంగిమహాతాపోపహతములై పానీయములకు నలుదెసలఁ బరువులెత్తఁ నారంభించెను. కారుచిచ్చు వృక్షములరాపిడివలన జనించి రాజుల కలహములవలెనే బహువంశంబుల దహింపుచుండ విస్ఫులింగములు చెదరి యెంతయు దూరమునబండి యుచటి పల్లెలంగూడఁబరశురామప్రీతి నేయఁదొడఁగె. ధూరమున రవులుచున్న కాఱడవులు పొగయై గసి బ్రహ్మాండమంతయుఁ గప్పి కాలపురుషఁడేయ్యు నల్లని తెరచాప్పున నొప్పియుండె. ధూమమునంజేసి కన్నులఁకానక కొన్నియు నాసెగఁదాఁకి కమలికొన్నియును, ప్రాణసంరక్షణార్థమైపఱుగులు నిప్పునంబడి కొన్నియు బహుమృగములు మ్రిగ్గెను. నాల్కలిగిరి షిమిచకట్టుకొనిపోవుచుండుట దాహబాధకోర్వక మృగములు చూపు మేరదవ్వున జలాశయములట్లు గాన్పింప నత్యాశ నందునీరుదానిఁ గోర- సమీపింపునప్పటికది మృగతృష్ణయగుడు నిర్విణ్ణములగు మనస్సులతో నవిడప్పివొడమి యంగలార్చుచుఁ గడుశ్రమనునొందఁజొ

చ్చెను. క్షుత్పిపాసాదులఖలజంతువులకును సమాశ్రయములుగద! మాదిగ వాఁడుచెప్పిన గ్రామమెంతసడచినను సమీపింపకునికియు మట్టమధ్యాహ్న మాకలితోడయు మేరమీఱిన వేసవనుగలుగఁజేయుటయు శ్రావణునితోఁ బలుకనైనఁజాలకఁ గళానందుఁడుగూడ జంతుధర్మమగు క్షుత్పిపాసాబాధకు లోనై యడుగుతీసి యడుగిడలేక దానెట్టులో యోపికపట్టి కొన్నియడుగులు నడచి తుదకునరములబలిమి సడలుటయు వచ్చియు రానిమాటలతో "శ్రీవరా ! యుదక ముదక" మని యొక చెట్టుక్రిందఁ మూర్ఛిల్లెను. తలవంచుకొని వెనుక నడచివచ్చు శ్రావణుఁ డాపతనధ్వని నాలకించి యజమానునివైపు కన్నెత్తిచూచి పరుగుపరుగున నటుపోయి "అయ్యో ! అయ్యో" యని కుయ్యిడసాగెను. కళానందుఁడు మాటలాడ నోరురాక తనకు చాహాము నిమిత్తము నీరుదెమ్మని సన్నఁజేసెను. ఆసన్న నెఱిగి శ్రావణుఁడు చల్లనియుదక మెందు లభ్యమించునని నలుగెలంకులఁ బరికించి, కన్నీరు పెట్టుకొని హా! దైవమా! గంపెడుబలగముఁ గలవాఁడయ్యు సకల సంపదలఁ గొఱంత లేనివాఁడయ్యు, దిక్కుమాలినవాని తీరున నీభూలోక మన్మథుండు పట్టెడన్నము గుక్కెడు నీరునులేక మృతి నొందును గాఁబోలు నని వగచి, తనకన్నీటిధారలంబోలి నేలనంటు నూడలుగల పెనుమట్టిచెట్టు నొక్కదాని నెక్కి పాఱఁజూచు నప్పటికి నరక్రోసుమేర నొక సరోవరము గాన్పించెను.

కాంచి యచ్చోటికి సత్వరము యరుగఁదలఁచి మంగలములోని పేలగింజలవమువున జంతువులను వేఁచుచున్న యాపట్టపగటి యెండలోఁ దలయుఁ జరణములు మాఁచుచున్న సరకుఁగొనక నడుచుచుఁ ద్రోవలోఁ దమనలె పిపాసార్థ మొకపాత్రములో నీరుదీసికొని పోవు బాటసారుల నిరుపురు పురుషులఁ గని యించుక జలమిమ్మని వేఁడెను. కాని వారు వానిమాటలను లెక్కసేయక యరిగిరి. శ్రావ

ణుండు వారి కతినత కచ్చెరువడి యతిత్వరితముగ సరోవర్మమునుజేరి, యచ్చటి శీతల మలయానిలునకుఁ బారవశ్యము నొంది కడుపు పట్టినంతనీరుద్రావి మత్తేభయూథుల దొప్పలుకుట్టి యందుఁగళా నందుని నిమిత్తము కొంత జలమునుబోసి కొమ్మఱ బయలుదేతెను. అంత శ్రమజెంది స్వామిప్రాణరక్షణార్థము నీరుదెచ్చి యాచెట్టు క్రిందికివచ్చి చూచునప్పటి కాస్థలముఁ గళానందుఁ డుండఁడయ్యెను. కాని వెఱపుగొలుపు కొన్నెత్తుటఁ డడసినకత్తియుఁ గళానందుని యుత్తరీయము మాత్రము గాననయ్యెను.

---

## పదునాలుగవ ప్రకరణము.

నెత్తుటఁ జొత్తిల్లిన యుత్తరీయమును గత్తియుఁ గంటఁబడిన తోడనే ప్రాతపగచేతనో, ధనము మ్రుచ్చిలనెత్తిన యాసచేతనో యెవ్వరో నరహంతకులు తనయజమానునిఁ దెగటార్చిరని శ్రావణుండు తలఁచి గుండెపైఁ జేతితో మోదుకొని, హా! కళానందా! నీ పాదసేవకు నొంటరిగ నట్టడవిం దిగవిడిచి పరలోకమునకుఁ జనఁగడఁగినాఁడవే. వివాహమునకు విఘ్నములు వాటిల్లినవని వాని నివారింపఁ దలఁచి ద్వారకకువచ్చి యిట్లగుదువని యెన్నఁడునుకొనలయితిని. నూఱేండ్లునిండి కాటికికాలుచాపుకొని నిరీక్షణమునిరీక్షించు మాయమ్మతో నేనేమని విన్నవింపుదు? అయ్యా! నీమోఁదనే పంచప్రాణములు నిల్పికొనియున్న యాముసలి యవ్వ యీమాట విని గుండెపగిలిచావదే. ఆమెమాట యటుండనిమ్ము. ఱాపున రతియు, విద్యను భారతియునై, యౌవనమున జనించు మోహ సముద్భవమె గళానందుండను తెప్పసాయముఁ జేఁదఁ దఁచిన సౌందర్యతిలక

మాటయేమి? నీయకాలమరణమున మగధరాజ్యమున నెన్నియేనివిం తలు వొడమకపోవు. చిదిమినఁ బాలుగారు నీసోయగపుమేనెంతలో నేలపాలయ్యెనో హా! భూలోకమన్మథా! బ్రతికియున్ననాలుగుదినములు నెంతలెంత లద్భుతకార్యములు సేసిలివి! శ్రీకృష్ణసంతవాని నిరువది యొక్కసారులు పోరులోఁ గెల్చిన మేటిమగఁడగు జరాసంధు సంతతి వానిఁ జీరికిగొనక ప్రతికక్షుబూనఁగల సాహసికుఁ డింక ద్వాపర మున జన్మింపఁడు. అయ్యో! నిన్నుగుమ్మిసకఱకువాలుతో నాఘా తకుఁడు సన్నెలక్రుమ్మఁడయ్యె. ఇట్టిఘోరవార్తఁ నీచుట్టములకెఱిఁ గించువార్తఁ నామొగముసవారిసియుండ నాకేలమరణము సంభవిం చును. నీతోడఁబయనముఁ జేసినన్నాళ్లు నీమాటలనేర్పువలన నీ ద యారసమువల్ల నాకు మార్గాయాసమైనఁ గానఁబడదయ్యె. పెద్ద కాలపువాఁడనగు నాదుముప్పు నీవ గడుపుదువని యాసఁజేసి కొలిచి కారడవులలో నీముప్పు నేనే గడపితినిగాని నాకు నీవు కావైతివి. ఎందఱొని పడుచువారిని దిగమ్రింగకుండ నీశార్దూలము నేనుదొఱఁ గునానాతండ్రి ప్రపంచమునకు నిమ్రప్రయోజనుఁడైన నావంటివాఁడుండి సర్వవిధములను గనకవృష్టిమవగు నీవు కడతేఱుటనాపాపముగాదా! నిన్నెత్తుకొని మోచినకాయలు నాబుజమున మాయనైన లేదు. నాకన్నులముండఱ నీకొకగడియలో రూపుమాసె. ఏమిసేయుదు నయ్యో యని తన దైన్యముంగూర్చి పెక్కువిధములఁ బొక్కుచు వేడికన్నీళ్లు ముసుఱులుపడిన ముసలిచెక్కుల మీఁదనుండి జారి నేల రాలనేమవసాగెను. అట్లు కొండొకతడవు వాపోయి యాపూటకూడు దొరకకుండినికి నాయాసముతన్నలమిసం జేయఁజొ యొకచెట్టునకుఁ జేరఁ బఱి యుస్సురుస్సురనుచుఁ గొంతసేపు వగర్చి కన్నులుమూసి పరవశుఁ డై యుండెను.

ఇట్లలో నాసన్నకీఁగనుకఱకట్టి యించుక నిదురించుచుండ భూ

నుఁడు గుఱింకి యపరజలధిఁ బడి జగముం బెంజీకటుల ముంచెను. పట్టపగటనే సూర్యరశ్మి కానరాని యంధకారడవిలోఁ బొగిడ్దుగ్రుంకిన వెనుక నెట్టు లుండునదియును వర్ణింపనెవ్వరితరము! పొగిడ్దుగుఱింకు నప్పటికి శాల్వనాథుఁడు కునుకుఁ జెందినందున భయంకరమగు చీఁకటి నుండిదొలఁగి యెటకేనియుఁ బాఱఁడయ్యె. చీఁకటిపడినవెనుక మేలు కాంచి చూచుచున్నప్పటికిఁ గళాసందునినిమిత్తము పడుచున్న నెవ్వగ యంతయు నడంగి యపూర్వమగు భీతివొడమి యొడలు వడఁకఁజే సెను. ఎంతవడఁకిన నెంతభీతిలినఁ దన్నుఁదానె యూహ్వాశించుకొన వలయునుగాని యాయరణ్యమునఁ దనకు శరణ్యులగువారు లేనందున నెట్టకేలకు మనము నిబ్బరముచేసికొని యెదుట నెద్దియున్నదియో వెనుక నేదియున్నదియో యెఱుఁగ లేశమైన నవకాశము నొసంగక దిన్నుఁ జుట్టుముట్టిన గాఢాంధకారముచేత మది నేవెరపుఁ దోఁచకునికి మెల్లనానాతఁడు జేరఁబడిన చెట్టుఁకు వీపునానుకొనెను. తోడనే యా తని కర్మవశమునఁ జుటుక్కున నెద్దియో విషజంతువు కుట్టెను. నిప్పు పెట్టి కాల్చినయటుల నెమ్మేను బగ్గునమండుటయు నావృద్ధఘటము తాళఁజాలక యబ్బాయని కుట్టినచోటనఁ జేయివైచి రాచికొనుచు నది నొవ్వఁగుట్టినందున మిక్కిలి బాధపడుచుండెను. ఆయవస్థలో నాదీనుని మనోవ్యాకులత యెట్టులుండునో వ్రాయుటకన్న నూహిం చుట సుకరము. తాను సర్పదష్టుఁడనై తినని యొకమాఱు భయపడు చు మండైన వేయువారు లేమికి వగచుచు, నెట్టులయిన నాకట్టడి మీఱువాసి పరలోకమునకున్న తనయజమానుని గలయుట సంభవిం చునని సంశేషించుచు నేదియుఁ జేయఁజాలక తనపల్కు లరణ్యరోద నముగా విచారపడఁజొచ్చెను.

ఇట్లు రెండుగడియలు మీఱకుమొఱసిన బాధపడుచుఁ జీకటి సముద్రములో మునిఁగియున్న యాముదుసలికిఁ బాపాత్ముని కీశ్వర

సందర్శనము లభియించినట్లు రవంతవెలుఁగున కాఁబడియెను. మొట్ట మొదట శాశ్వణుఁడు దానిఁగనుగొని యది తన మనస్సునఁ జెందు భ్రాంతియో, లేక యరణ్యమునసుండు వింతపురువులమేనికాంతియో యదియును గాదేని కొండలలో విద్యుల్లతలుండునని పెద్దలుచెప్పుదు రు గాన వాని వెలుఁగోయని శంకించి కృిమముగా సూర్యకిరణముల వలె చానికాంతులు వృక్షముల సందునుండి తనచాయ కరుదెంచి వచ్చుటయుఁ జూచి నిజముగా వెలుతురై యుండనోపునని యూహిం చె. అది సమీపించినకొలఁది శాశ్వణునకుఁ నించుకధైర్య ముదయిం చుటకుమాఱు, యట్టి కిన్నర గంధర్వ పిశాచ రాక్షసుల మూఁక లు కాఱడవులఁ గాఱుఁజీఁకటులఁ గుమ్మరుట విందుము. ఈవచ్చు వాఁ డంటెవ్వఁడేని యైయుండి నాబడలిసమేను జనకు సంజకిబళిము గా వినియోగింపఁబోవునని శంకింపుచుండ నంతలో నలుఁగఁగొట్టిన కొఱవిపాలకట్టఁ గాగడాగా వెలిఁగించుకొని దీపపు గిన్నెడతోవియ్య మొంది యచ్చటి కాఱుఁజీఁకటికి వన్నెలు సవరింపఁగలయంత నలుపు దేఱిన మేనిచాయతో బలముగల పొడవువాఁ డొకఁడు శాశ్వణుని కట్టెదుట నిలిచెను. ఆతని కన్నుగొలుకు లెఱుపుఁమీఱి చింతనిప్పుల చొప్పునఁ జూచువారి గుండెలకు భయోత్పాతముఁ గలిగింపఁజొచ్చె ను. ఎడమచేతఁ బాలకట్టయు గుడిభుజమునపై గండ్రగొడ్డలియు నప్పు డప్పుడే పట్టినధించి జరఁగాగ్ని కింధనముఁగాఁ జేసికొన్న కాకెనపో తుకొగ్గినెత్తుటఁ దడసిన కఱుకుమీసములను జూచి యాతఁడు రా క్షసుఁడని యెఱిఁగి శాశ్వణుఁడు తన యంత్యకాలము వచ్చినదని జంకుచు ఖేదపడుచుండెను. అంతట నాకేదిర్మ్మరీఁడు ముసలివాని యవస్థఁజూచి రాక్షసజాతికి విరుద్ధమగుజాలి తన్నుఁబొదువ వానిఁగడ తేర్పక "ఓరీ ఏమిరా నోటనుండి చొంగలుగ్రిక్కుచు నటుబాధపడి యెదవు. నీ కేమిరోగమురా?" యని యడిగెను. ప్రత్యుత్తర మొసఁ

గుట కిష్టములేకున్నను, బదులుచెప్పకున్నను నాతఁడు తన్నొకచఱుపు జఱచి చంపఁగలఁడని శ్యామణుఁడు మెల్ల మెల్లగ "సన్నిట నెద్ది యో కుట్టిసది. చెట్టునకుఁ జేరగిలఁబడినఫ్రుఁ నావీఁపు బగ్గునమండి నది. నాయనా" యని పలికెను. ఈపలుకులువిని వెంటనే వాఁడందు నిలువక వడివడిఁ గొన్నియడుగులదూరమరిగి యందిటునటు నెమకి యెద్దియో గ్రహించి క్రమ్మఱవచ్చి ముసలివానిఁ బలుకరింపకుండ నే రెండురెక్కలుపట్టివానిని లేవనెత్తి యక్కటా! యిదియేమిదైవ మా యని యాతఁడు మొత్తుకొనుచున్నను సరకుఁగొనక గొన్నియా కులు నలిపి యాపసరాతనివీఁపున గట్టిగా రాచెను. ఆమోటుదక్క సుఁడు చేసిన మోటువైద్యముతో ముసలివానివీఁపుమంట రెండుగ డియలలో నుపశమించుటయు నాతఁడు నేడఁదేఱి సంతసించివానితో నిట్లనియె.

శ్రావ—అయ్యా! నన్ను రక్షింపవచ్చిన దైవమువలెఁ దోఁచు నీవెవ్వఁడవు. పాము పూదండయైనట్లు నీవు నాకు మొదట భయము గొల్పి రక్షకుఁడవైతివి.

రెండవవాఁడు—ఓరీ! వినలేదా జ్వాలాజిహ్వుఁడను రాక్షస రాజునేరు? నేనామహాత్ముని సేవకుఁడను. నాపేరు కపాలమాలి. ఈ యరణ్యము మాపభువుగారికి జరాసంధుఁడు శిశుపాలుఁడు బట్టము గట్టి యొసఁగినారు. నేను రాక్షసదండనాధుఁడను. పాండవపక్షులను వాసుదేవానుచరులనుబట్టి శిక్షింపుమని మారాజు నాకానతిచ్చెఁ. నీవు వానిలో నొక్కండవైతివేని యిదిగో నానోటఁబడుము.

అని తన కైడఁదనోరుఁ దెఱచి మేకువంటి పండ్లను జిన్నప లకరాయిఁబోలు తవనాలుకను జూపి శ్యామణునడలఁబెట్టెను. శ్యా మణుఁడామాటలు విని ద్వారకనుండి వచ్చుట వానికిఁదెల్పినఁ దన్న తఁడు నంజుకొనుసని తనరాకఁ మాటుఁజేసి చెప్పఁదలఁచుచుండ నిం

తలో నాపొలసుదిండి "యోరి నీవెవ్వాడవో చెప్పవేమిరా! యని బిగ్గరగా నఱచెను. అంతట శాశ్వణుఁడు మెల్లమెల్లగ నిట్లు విన్న విందుకొనియెను. "కపాలమాలీ! నీకు నేనుబరమాప్తుఁడను సుమా! ఏపురము నీనెచ్చెలియగు జానసంధురకఁ గాపుర మాపురమే మాకుఁ గాఁపురము. నేనజ్ఞయినీపురమునకుఁబోయి యచ్చటనున్న మాచుట్ట ములను జూచి మరలనింటికిఁబోవుచు దారిలప్పి యిటనచ్చితిని. నాకు దారిజూపి కాపాడఁగల భారము నీయదిసుమిమ్మ" యని నోటికివచ్చి నన్ని యబద్ధములుచెప్పి రాకుసుగక సమ్మకము గల్గించెను. అంతట దైత్యుఁడు తలయూచి "సరే యెట్లయిన నీవుమాత్రము మాపురి భువగు జ్వాలాజిహ్వని దర్శముజేసి యాతనియొద్ద నెలవుగైకొనిపోవలయు రమ్మ"ని తొక్కలుపట్టుకొని యాతని లాగఁదొడఁగెను. ఈనడుమఁ గాగడాగా నుపయోగించు పాలకట్టఱియైపోవుట నాతఁడు చంకనున్న రెండవకట్ట నంటించుచు గాలికెదురుగా దిరిగి నోటితో నప్పనియూఁదుచుండ నాసంధెరిఁగి యజమానుని కత్తియు మున్ను గృష్ణుఁడాతనికిచ్చిన లేఖయు నేలఁబడియున్నందున వానిని సంగ్రహించి యుత్తరముదాచి వాలుఁ గేలఁబూని శాశ్వణుఁడు రక్కసునివెంటఁ బయలుదేరెను.

## పదునైదవ పరికరణము

అట్లు కపాలమాలి తనయేలికయగు జ్వాలాజిహ్వనియొద్దకు వృద్ధుఁడగుశాశ్వణుని వెంటఁబెట్టుకొని యరుగుచుండ, బహువిధము లగు పులుఁగులు మెలుఁగులు, భూతుకజంతుసంతతుల యఱపులు, నందు ముఖ్యముగా బెబ్బులుల గండుగాండుగిమను కేకలు దాఁచు ధాములబుసలు శ్వాణుని కమితభయము నాపాదించెను. ఎంతయు

దిగులున నరచేతఁ బ్రాణంబుల నిడికొని యేగుచున్న వాని దుర్దశఁ గైకొన్నమాత్రఁ యో యన్నట్లు వారి కట్టెదుట తఱువాత మొదలు నాహరింప నెట్టిజంతువు లధియింపమిఁ జేసి వేరాకలిచే నకనకఁబడు చుండి మనుష్యదగ్ధశరంబుసు సంతసంబుఁ బ్రాణాలుసలేచినచ్చు నొక వ్యాఘ్రమువారికంటఁబడియె. వెంటనే శ్రావణుకకొడలుకంపమె త్తి నందున "నయ్యో! యేమినేయుదు నేమినేయుదు" నని కపాలమా లినిబిగ్గరగఁగౌఁగిలించుకొనియెను. ముందుశ్రావణుఁడు, వెసుకఁ గపా లమాలియు వచ్చుటఁజేసి యాశార్దూలము మందభాగ్యుఁడగునాసే వకుఁ దుదముట్టింప మీఁదికి వచ్చుచుండ దానినెదుర్కొని కయ్యము సేయుటకుఁ గపాలమాలి సంరంభించుచుండెను. కాని మొఱుకుఁవాఁడ గు ముదుసలి వానిని వీడఁడయ్యె. రక్కసుఁడును బెబ్బులికన్న భ యంకరాకారముఁదాల్చి తన్ను గౌఁగిలించి విడువకున్న యాయనద ను జేతులతో నెత్తి వెనుకపక్కకు విసరివైచి యప్పటి కొక్కయడు గుదూరములోనికి వచ్చిన కోలుపులిపైఁ గవిసెను. అదియుఁ గూ మ్మని యొక్కసారి రక్కసుమీఁదఁ బడుటయు నాబండ తనబాహు బలమున దుండగఁపుఁ బులిని నేలం గూలదొబ్బి తన రెండుచేతుల దానితోకఁబట్టుకొని ముమ్మాఱు భీమసేనుఁడు గదాదండమును దిప్పుచండమునబిఱబిఱఁదిప్పి యొకపాషాణమునపైవైచికొట్టె. కొట్టు టయుఁదల వ్రయ్యలై నెత్తురు గ్రిక్కుచు నది యొక్కయఱపఱచి మృతినొందెను.

కార్యమునందెకాక బాహుబలమునఁగూడ బెబ్బులినిమించి నట్టి రక్కసునిపజ్జకు నరుఁడు తాఁ తాఁ కాలికానందము నందియు వాని చేతినుండి తాను మృత్యుదేవత బారిఁ బడకుండ మరలఁ దనవాని నెన్నఁడేనిచూడఁగల్గునా యని వగచుచుండ నాదుండగీఁడరుదెంచి తలపై నొక్కదెబ్బవైచి "యోరీ పికిఱిగొడ్డా! ఈదినము నీవు చచ్చు

టయెగాక మీఁదుమిక్కిలి ననుఁగూడఁజంపుదువుమీ. అపాయము వచ్చినప్పుడు నాకుఁ దోడగుటకుమాఱు ననుబట్టివిడువనైతివేమిరా! నీనిమిత్తము నేనీవాహనము దెప్పించితి నెక్కుదువు రమ్మని బలిమి చేఁ జేయిఁబట్టుకొని యాసేవకుఁడు వ్యాఘ్రికళేబరము మీఁదఁగూ రుచుండఁబెట్టి "శార్దూలమహారాజుగారు ! మహారణ్య రాజ్యమున కుఁ బట్టముఁ గట్టుకొనుండి" యని పరిహసింపఁజొచ్చెను. ముసలి వాఁడును బుద్ధిలేని యాపాము రక్కసునిచేతఁ దానింక నెన్ని యిము మువఁ గుమనవలసియున్నదోగదా యనియు, యెట్టివాఁడైనఁనేమి ప్రాణదానముఁ జేసిన పుణ్యజుఁడనియు నెంచి యప్పుడుదయ్యము నకు ముచ్చటతీఱునంతదనుక వాని చెప్పినచొప్పున పులిపీనుఁగుపై నాసీనుఁడైయుండ వాఁడు దనచేతి పాలకిట్ట కొఱవిత్రో ముమ్మారు వానిమొగముకడఁ దిప్పి "మహారాజుగారి కారతియిచ్చినాను లెండీ" యని తెక్కుఁగూ డూడివచ్చునట్లు లాగెను. "ఏట్లయిన నాతని వెంట నరుగక తప్పదుగదా" యని శార్దూలుఁడులేచి మెల్లమెల్లన నకుచులికుచు నిస్సత్తువచే నడువలేక తోవలో నిలుచుచుఁ బోవు చుండ రేదిమ్మరి రెండుమూఁకుసారులు వానినిమిత్తము దానుఁగూ డ మెల్లఁగ నడచుచు నతని కిట్లనియెను. "ముసలిదయ్యమా ? నీవు నడపీనుఁగుచాపున నున్నావు. ఇపుడు చాల ప్రొద్దాయెను. మా స్వామి నాయొసర్చిన యాలస్యమునకు నాపైఁ గినుకఁబూను. నీవ డుగిడఁజాలకున్నావు. నిన్ను విడిచి నేఁజనరాదు కావున నీవు నా భుజముపై నెక్కుము. నిన్ను ముహూర్తములోన మాయింటియొ ద్ద డింపివైచెద." ననితన మాట లింక ముగియకమున్నె వానినుప్పొ త్తుగఁ బట్టియెత్తి భుజముపైఁ నిడుకొని నడువసాగెను. ఇప్పుకల్లు చిత్త మెఱుగకుండఁ దాఁకిన వానిమూఁపునఁ గూరుచున్నందుకు శార్దూలునకు మనశ్శాంతి యొకింతయుఁ గానరాక "యింక నీ చింత

లచిత్తుఁ డెందుఁ దన్నాకస్మికముగఁ బాఱవేయునో" యని భయ
మందుచు, వానికంఠమునకుఁ జేతులు పెనవేసికనులుమూసి, భగ
వంతునిపై భారమువేసియుండెను. అట్లు కతిపయదూరమరుగునప్పటికి
వాఁడొక్క మిట్టు నేలనెక్కి నడచుచుండె. మీఁదఁగూరుచున్న శాం
వఁనకుఁ గన్నులముందటఁ బెనుమంటలనెగసెడు నాలుగునెగళ్ళును
వానిచుట్టును గూరుచున్న కాలకింకరులఁబోలు పదుగురి భీకరాకార
ములును, జెవులు పగిల్కలుసేయు వారల యార్పులును గనఁబడి వి
నఁబడి కూరుచున్న ముసలివానిని భుజముమీఁదనే పరవశునిగావించె
ను. ఆపారవశ్యతనుండి, వాఁడు మేల్కనునప్పటికిఁ గపాలమాలి
యాపరిదేశమునకు వానిఁ దోడ్కొనివచ్చి, యొకచోట మూఁటడిం
పినచందమున వానిని గుభాలున నేలఁ బాఱవైచెను. ముసలివాని కి
ముకలన్నియుఁ జూర్ణమగునట్లు దెబ్బలు తగిలెను. కాని విస్మితేక
తత్పణము నిలువఁబడెను. నిలువఁబడి చూచునప్పటికి నక్కడనున్న
మూఁకలలో "మానిసి మానిసి" యని యొకకోలాహలము బయ
లువెడలెను. అంతలో నచటనున్న స్త్రీపురుషులందఱును వచ్చి
వానిచుట్టును మూగి, కపాలమాలి ననేకప్రశ్నపూర్వకముగ వాని
యిక్కయెద్దియనియు నామ మెద్దియనియు నరయఁజొచ్చిరి. కొంతకి
పారవైచిన యెముక్కలు, సెండవైచిన జంతువుల చర్మములుఁ గుళ్ళిన
మాంసఖండములు నేలఁ బరివహించి యెండి యట్టకట్టిక నెత్తురులు
ముక్కుబ్రిద్దలగునట్లు దుర్వాసనఁ గల్గించి శాంవణుఁడు నిలుచుటకు
వీలులేనట్లుచేసెను. వానికిఁదోడై తన్నుఁ జుట్టుకొన్నరక్కసి మూఁక
లఁజేహాములనుండి వెడలు గబ్బు వర్ణింపఁ దరముగాసంతయై యది
యె నరకలోకమై యుండవచ్చునను సందియము శాంవణునకుఁ గలు
గఁజేసెను. కిక్కిరిసిన రక్కసుల నొక్కపిక్క కొత్తిగించి కపాల
మాలి, శాంవణుఁ దనయేలికకుఁజూపు తలంపున వానిని వెంటఁ

పెట్టుకొని వేయొక్కచోట నేలపైఁ జెత్తుగాఁ గట్టిన యొకమం చెపైఁ గూరుచుండి సేవకుఁడు నెగడిలోఁ బేల్చియిచ్చు నేదు బఁదినంజుఁ గుఁ డమకముతో మెసవుచు నెడనెడ హరిణ శాబకముల మాంసముఁ జవిజూచుచుఁ బులివలె నందఱకు భయం కరుఁడై మంటలవెలుఁగున సంపూర్ణముగఁ గనఁబడు చిన్న కొండవంటి మహాకాయము సేవకులకు భీతిఁగొల్పఁ నానందపారవశ్య ముచేత నడుమునడుమ గుండియలు పగుల నఱచుచున్న జ్వాలా జిహ్వనిఁ గని జోహారొనర్చి, యొకమూల నొదిగి నిలచెను.

తనుచ్ఛన నుసుఱు లెగిరిపోయెనో నిల్చెనో యను సందియము గలిగించునట్లు శాశ్వణుఁడు వడఁకుచు వానివెనుకఁ దన యొడలి కొసీఁదయె రాకీ నేశ్వరునకుఁ గనబడునట్లు నిలిచెను. మూఁడేదు బందులు నాఱులేఁపిపిల్లలుఁ గొన్నిపశుల నాహరించి యొకరీతిగా ఱు దాసలముఁ జల్లార్చుకొని యెదుటనున్నవా రడరిపడునట్లు దేన్చి కనులవిచ్చి తలయె త్తి యెదుటనున్న కపాలమాలింగాంచి "యోరీ! నీవింత యాలస్యముగ వచ్చుటకుఁ గారణ మేమి ? నీవెనుక నక్క పోతులాగు నక్కి గుక్కి మిక్కి మనకుండ నగము చచ్చినవాఁడెవఁ డురా:" యని మెల్లగాఁబలికెను. కపాలమాలియుఁ జేతులుజోడించి "యీపాపాత్ముఁడు మనుష్యుండు. మాన్గవశమ్ముగ వీఁడొక చెట్టు క్రిందఁ నీకాఁబడవిలోఁబడి యెటు నరుగఁజాలక సటమటంబడుచుం డ నీతనిం గలసికొని మాగధుండనియు జరాసంధుఁడు మనకాప్తుఁ డు, కావున వీఁడును మనకాప్తుఁడని యెంచితిని. మీఁదఁ దమ చిత్తముదేవా" యని విన్నవించెను. అనవుడు నాదనుజనాయకుఁడు నగి "యీవఁడు మనుజుఁడా ! ఓరీ యిటురారా" యని పలికెను. తోడనే నలువురు రక్కసిజెట్టు లరుగుదెంచి భయమున వడఁకుచు న్న శాశ్వణుఁ బెకక్కలం బట్టుకొని తేనిముంబఱఁ బెట్టిరి. రేదిమ్మ

రితేఁడు వానిం గనుంగొని యీమునులిట్లన్న వాఁడేమిరా?" యని వాని కాలుకీలుపట్టినొక్కి- వీఁడు స్పృశించినమాత్రమునఁ జచ్చునట్లు తోఁచెడును. ఓరీ నీకాపురము మగధరాజ్యమేనా? అని యడుగ వాఁడును సభయముగఁ జిత్తము నేను మాగధుఁడనే యని ప్రత్యుత్తరమిచ్చెను. అంతట రక్కసులసామి యొకచిన్నరక్కసుఁబిలిచి "మనయిందుమతి యీతని నెఱుఁగునేమో యడుగుదమామెనిటు కొనిరమ్మ్ము" అని ముదల యొసఁగ నాసేవకుఁడు లోని కరిగి యొకముహూర్తమున నాయిందుమతిని వెంటఁబెట్టుకొని వచ్చెను. ఇందుమతి యనిపేరు వినఁబడినతోడనే యది రాక్షసాంగనయై యుండనోపుననియుఁ దనమీఁద లేనినేరము లెవ్వి సెప్పునోయనియు శాశ్వణుఁడు జంకిదొడఁగెను. కాని యామె వచ్చునప్పటికి నాతఁడనుకొన్న దన్యథాయయ్యె. ఆవచ్చిన యిందుమతి వికృతవేషిణియగు నొకరక్కసికన్నియగాక దివ్యసుందరి విగ్రహయగు నొక మానవకన్యయైయుండెను. మణిభూషణములు చీనాంబరములు లేకయున్న ననాగరికులనడుమ కాలముబుచ్చుచున్న యామె మేననలంకరించిన ముదుగుచీరెయు, వేనలిని ముడువఁబడిన యడవిపూవులును, బదునెనిమిదియేండ్ల నిండుజవ్వనముచేఁ బరిపూర్ణదశఁ బ్రాపించిన యందమునకు వన్నెయిడుచుండెను. కాఁబడవులఁ జిరకాలము సహవాసముఁజేసి గజరాజునొద్దనుండి నేరిచికొనినగమనవైఖరి నాఁడు పరిదర్శింపఁజేయుచున్నదో యనునటుల మందగజగమనంబుతో ముద్దులు మూటగట్టుచు సింగారముట్టిపడు నదనచంద్రబింబముతో జేరలం గొలువఁజాలిన కనుదామర జేకులతో విచారమును సూచించు నైఖరితో సార్థకనామధేయమగు నిందుమతి వచ్చి నెగళుల వెల్గునఁ దన యంగసౌష్ఠవముఁ గని ముక్కఁడి రక్కసిబాలకులలోపల మదనతాపమొందవచ్చి భ్వాలాజిహ్వుని కట్టెదుట నిలిచెను. రాక్ష

సుఁడాపెనుఁజూచి "బిడ్డా! యీమనుఁజునిది గిరివ్రిజపురమఁట, నీవెఱుఁగుదువే" యన నాపె శ్రావణుని ముఖాంబుజమును దప్పక తెప్పవేయక చూచి "నే నెఱుఁగ" నని పలికెను. "ఔను నీవేమి యెఱుఁగుదువు. అప్పటికి నాతేండ్లదానివేగదా!" యని రక్కసిజేఁ డుత్తరమునెప్పి యామెకు లోనికరుగ నానతిచ్చెను. ఇందుమతియు నెద్దియో యించుక యోచించుచు దెండుమూఁడుసారులు శ్రావణుని నెమ్మొగముఁగాంచి మెల్లమెల్లగ లోనికరిగెను. అనంతరము రాక్షశేశ్వరునకు నిద్రివచ్చుటచే నాతఁడంతఃపురమునకు సెలవొసంగి యామంచెపైఁ గొండవలెఁ బండుకొనెను. కపాలమాలియు శ్రావణునకు బట్టెడన్నముఁ బెట్టించి యాతని నొకచోటఁ బండుకొన నియమించి తానును దక్కిన రక్కసులును గడుపు పట్టినంత యిప్పకిల్లుఁ దారివి దూరముగ నరిగి యఱచుచు నేల దొర్లుచు బహువినోదములం దేలుచుండిరి. శ్రావణుఁడు పంచాగ్ని మధ్యమున నున్నటులున్న తన యవస్థం దలఁచి యించుక వగచి యిట్లని తనలోఁదాను విమర్శించుకొనఁజొచ్చెను. అహహా! తుమ్మచెట్లనడుమఁ గమ్మసంపెంగ మొక్క మొలచుటవిచిత్రముగనున్నది. ఈలావణ్యపయోనిధియగునిందుమతి యీరాక్షసుని పుత్త్రికయైయుండునా? ఇది యసంభవము. ఈమె తప్పక వనుష్యాంగన. కారణాంతరమున నిందుండఁబోలు. నేనిందున్న దినములలో నెట్లయిన నీమెస్థితి నరసి యీమె కేదయిన నుపకారమొనర్చి చెఱబాప యత్నింతు" ననుకొనుచుఁ గన్నులుమూసి నిద్రించెను.

## పదునాఱవ ప్రకరణము.

---

మఱునాఁడు శాంతివనుఁడు రక్కసులకన్న మున్నే మేలుకాంచి యెట్లయిన నిందుమతి చరిత్ర మరయుతలంపున నామె పండుకొన్న చోటికరిగి చేరువైవియున్న తలుపుఁ దెఱచెను. మువ్వురు రాక్షస స్త్రీలనడుమ నిద్రించుచున్న యాయిందుమతిని గనుంగొని యాతఁడు మేలుకొలుపుటకు సంశయించి యెద్దియుఁ దోఁచక నిలిచి యుండ నంతనొక్క రాకాసి యొత్తిగిలినందున నాతఁడడలి వాఁడుగితన్నుఁ గనుఁగొనిచేసిఁ దుత్తునియలు గావించి నంజుకొనఁగలవని గిఱుక్కున వెనుకకు మరలి తనతావునకుఁ జేరెను. రక్కసులందఱు మెల్లమెల్లఁ బొద్దెక్కి లేచినవెనుక జ్వాలాహ్వుఁడు జాముపొద్దెక్కు సప్పటికి మేలుకాంచి సేవకులు పరిచర్యలు సేయఁ గాల్యములఁదీర్చి యంతక మున్నె యాయత్తముసేయఁబడిన కొన్ని మెకముల నంజుళ్ళు మెక్కి రక్కసులతో ముచ్చటలాడుచుండెను. తక్కిన ముక్కడిరక్కసులెల్ల తమతమ పనులందరిగిరి. శాంతివనునకు వారిచర్యలెంతయేవఁ గల్గించు చున్న నెంతత్వరితముగ నిందుండి యతఁడు దాఁటఁదలఁచిన నించు కయు వీలుగలుగదయ్యెను. అది యటులనుండఁ దనప్రాణముఁ గో లుపోయినైన నిందుమతిని గాపాడవలయునని యాతఁడు కృతనిశ్చ యుఁడయి యుండెను. కాని నోరెత్తి యామెను బలుకరించుటకైన నవకాశమతనికిఁ జిక్కకుండుటచేఁ దనమనంబున "దైవమా ! మేలి మి బంగారుబొమ్మబోలు నీమెను రాక్షసుల కప్పగించి నేనెట్లునాయు నుఱుల రక్షించుకొందును ? నేను సకల సుఖదుఃఖముల ననుభవించిన వృద్ధుఁడను. నేనెట్లయిన భయములేదు. ఇందుమతిని మాత్రము చెఱ నుండి విడిపించి తీరవలయు" నని నిశ్చయించుకొని సమయమున కెదురుచూచుచుండెను.

ఇట్లు పదునాఱు దినములు సనియెను. అంత నొక్కనాఁడు రక్కసిమూకలన్నియు మహాసంరంభముతోఁ బరవశములై తిరుగు చుండెను. "అంతటి మహాసంతోషమునకుఁ గారణమేది" యని తన మిత్రుఁడగు కపాలమాలి సభగ నాత్రఁడిట్లనియె- "ఈదినమున మా రాక్షసకులచక్రవర్తి-యగు హిరణ్యాక్షుఁడు భూమి సంతయుఁ జూప గఁ జుట్టినదినము. అందుచేత మాకందఱకుఁ బండువ. నీవునీవేషుక ననుభవింతువుసుమీ" యన శ్రావణుని మొగ మెందుచేతనో సంతస మున వికసించెను. అంతటఁ గొంతసేపటికిఁ గొందఱురాక్షసులువేడు కలకొలఁది నిప్పళల్లుఁ చాఁటికల్లు నీతకల్లుఁ దెచ్చి వరుసగదింపిరి. వే ఱొక్కఁ డందఱు బహుమృగజాలములఁజంపి గుట్టలుగావేసిరి. అంతయు నాయత్తమయినపెనుక నొక ముసలిరక్కసివచ్చి యందఱఁ గూర్చుం డఁబనిచి గంభీరస్వరముతో నిట్లనియె. "ఓరక్కసులారా! యీది నము సుదినము. మనకులమునఁ బెద్దయు, మనకుఁ బూజనీయుఁడును, భగవత్సేవాపుఁడ్డునైన హిరణ్యాక్షులవారు భూమినిజాపగాఁజుట్టిన దినము. ఆపాపపువిష్ణువు వానిఁగడతేర్చెను గాని లేకున్నచో మన యధికారమే యధికారముగానుండి యుండును. దినములు బాగుండిపా పాత్ములయిన దేవతాధములు గెల్చుటయు మన మోడుటయు సంభ వించినది. ఆమహాత్మునిపేరు చెప్పుకొని యీసురను మీరు దప్పిదీఱఁ గ్రోలి నంజుళ్ళు మెక్కి-మెక్కి సుఖించి కులగురువును గౌరవింపుఁడు" అని ముసలిరక్కసి ముదలయొసఁగుటయుఁ దక్కినవాండ్రందఱుఁగడ వలయొద్దఁజేరి తమపని నారంభించిరి. ముంతలతో ముంచి త్రావు వారును గడవలనెత్తి కల్లంతయు నొక్కమాఱె వంచుకొనువారును, జెఱియొకచేతఁ జెఱియొకబాననెత్తి యవలీలఁగ్రోలువారును నైయాయా సురద్వేషులు శ్రావణున కద్భుతముఁగొల్పిరి. త్రావుటకు విసుగుఁ దోఁచిన మాంసమును దినుటయు, పలు భోజనమునకు విసుగుదోఁ

చినఁ గలుద్రావుటయు నను రెండుపనులయందుఁబగిలి వారువఱిఁ
బడొడఁగిరి. ఒకఁడు సురఁగోలి విడిచినకడవఁ గిరీటముగ ధరించి
వికవికనవ్వును. ఒకఁడు, దాని నెగరవైచి తనవీఁపొగ్గి వేయిన్రయ్య
లుగ గుభాలున వీఁపుపైఁబడ నాఁదఁబొందు. ఒకఁడు చెట్టెక్కియొ
డలెఱుఁగక యొక కొమ్మపైఁగూర్చుండి నేలఁబడు. ఒకఁడు మృగ
చర్మములఁ గప్పుకొని కిచకిచలాడును. వేఱొకఁడు మేనుమఱచి దొ
ర్లును. ఇట్లు దనుజులు స్త్రీపురుషులు శిశువులుఁగూడ మద్యమాంసలో
లుగై మహాకోలాహలముచేయుచుండ సాయంకాల మయ్యెను. ఈ
యొడలెఱుఁగని యుంవేశమునఁ దన్ను దనుజులెక్కడ బలియెసర్తురో
యను సాధ్వసమున శ్రావణుఁడు తరులచాటుననక్కి కానఁబడకుండ
జాగ్రత్తపడియెను. ఇందుమతియు వీరివిలక్షణములు గనుఁగొని తన
నిరంతరదుఃఖ మించుకమఱచి మందహాసముచేయుచుండెను. అంతటఁ
గొంతతడవున కంధకార మెల్లదెసలఁగ్రమ్మె. అందఱును మద్యపాన
విహ్వలులగుట నాఁడా యడవి నెగళ్లు వేయువారు లేరైరి. స్త్రీపురు
షులు దానవులెల్ల మత్తున నొడలెఱుంగక వజ్రాయుధముచే నఱికఁ
బడిన కొండలెక్కలచాన్పున నేలఁబడియుండిరి. అంతట శ్రావణుఁడు
తన డాగినచోటునుండి యిందుమతియున్న తావునకు మెల్ల మెల్ల
నరుగఁదలఁచి ముందుగా జచ్చినట్లు పడియున్న సోఁకుమూఁకలనెల్లఁ
బరీక్షించి వారిదెస భయములేదని యూఁకన్నియయున్న గదియొద్ద
కరిగి నిలిచెను. అగదిలో నామెయు నొకచిన్న నెగపువేసికొని యొద్ది
యోతలపోయుచుఁ జెక్కిటఁజేయిఁజేర్చి మంచమ్మునైఁగూరుచుండెను.
శ్రావణుఁడు తలుపుఁదెఱచి లోనికిఁ దొంగిచూచుటయు నామెలేచి
"శ్రావణుఁడా రానచ్చును. అపాయదయ్యము లేవియు లేవులే" యని
ముద్దుముద్దుగాఁ బలికెను. శ్రావణుఁడును ధైర్యముతో లోనికరిగి
యొక వ్యాఘ్రచర్మముమీఁద నాసీనుఁడై యూఁకాక్షోత్సవమును

గూర్చి తనకుఁగలిగిన యబ్బురమంతయు నామెకుఁజెప్పి పరిసంగవశ
మున నిట్లనియె.

"బిడ్డా! నిన్ను గన్నదిమొదలుకన్న వానివిధమున నాహృదయ
ము మితిమీఱి మఱుఁగుచున్నది. నీచక్కదనము, నీజన్మనముఁగా
అడవులసాలు కావలసిపాపమెట్లుసంభవించె? నీనెవ్వరివో, నీతలిదం
డ్రిలెందున్నవాగలో, నీయునికిపట్టెయ్యెదియో. యిందుంటయే నీకి
ష్టమో నాకెఱుంగఁజేయనలయు. ఈఁదాఱు దినములనుండియు నే
నెన్నిమాఱులు నీతో ముచ్చటింపఁగలచిన నదను సంభవించదయ్యె.
నీగుట్టుదాఁపక నాకెఱిగింతువేని నాయోపిన సాయము నీకొనర్చి
నాజన్మము కృతార్థత నొందించుకొందును. బిడ్డా! నన్నన్యునిగాఁ
దలంపకుమీ" యని హెచ్చరించుటయు నించుక యూరకుండి యా
బాల కన్నుదమ్ములనుండి నీరుదెచ్చుకొని వెక్కివెక్కి యేడువసాగెను.
శాశ్వణుఁడును డగ్గతి కన్నీరుదుడిచిభయములేదనిచెప్పి మఱలమఱల
వృత్తాంతమెఱుంగఁజేయుమన నామెయూఱడిల్లి యిట్లని వినిపింపఁదొ
డఁగెను. "అయ్యా! నీవు నాయందతి నిశ్చైతుక కృపఁగల్గి యడుగు
చుండునపుడు నీతో మర్మమువిడిచిచేప్పకతప్పదు. కాఁబట్టి నాచరితి
ము నుడువుమన్నాను వినుము. మాకాపురము జరాసంధపరిపాలిత
మగు మగధరాజ్యములోని పాటలీపురము. నాతండ్రి వసుమిత్రుఁడ
నుక్షత్రియుఁడు. రాజునొద్ద నుద్యోగములెవ్వియుఁజేయక మాతండ్రి
పిత్రార్జితమగు భూమికొంత యుండుటచే దానిపైనచ్చుసొమ్ము దెచ్చు
కొని గౌరవముగాఁ గాలక్షేపము సేయుచుండెడువాఁడు. చిన్నతన
మందు మాయయ్య త్రైవర్ణికుల కనుకూలములగు సాము విలువిద్దెల
నేరుపక విరాగులగు సన్యాసుల వెంటనంటి తిరిగి, దేశాంతరముల సం
చరించి, కాశిమొదలగు సకలదివ్యక్షేత్రములునేవించి నలువదియేండ్ల
వయసువచ్చునప్పటికి, మరల నిలునేరెను. సంసారమున్నపై విరక్తి

తోనున్న యాతని మాచుట్టములండఱును బలవంతముఁజేసి యతఁడు వలదువలదనుచుండ వివాహముఁ జేసికొనుచట్లొడంబఱిచిరఁట. గుణములచేటికయు, లావణ్యసీమయు, సగుణాత్మల్లినతఁడు వివాహమాడి యామెయందు సంతానముఁగనక చిరకాలము వగచుచుండెను. మా యమ్మాయుఁ బెక్కండుగ్రీములనుసేవించి యెన్నియో నోములునోచి పెండ్లియైన యిరువదియేండ్లకు సన్నఁగిలియైను. కటకటా! అవ్వలనేమి చెప్పుదు! ముద్దుముచ్చటలొక కొన్నియైనఁదీఱకమున్న సంతానము గనినవెనుక పట్టుమని పదినాళ్లు సుఖంపకమున్న, నన్నగిన్న యేడవ నాఁడు మాయమ్మ పరలోకమునకుఁ జనియెను. అప్పటినుండియు మాయమ్మవోయిన వెలితి నాకుఁ బాటిలకుండఁ బెంచుచుండ మాకుఁదైనవశమున దరిద్రస్థితివాటిల్లెను. కూటికిఁ బేదయైనను గుల ముఁ గడుఘనుఁడగుటచేత మాయయ్య యొకుల యాచించి, యుద్యోగముఁ జేసియుఁ బొట్టపోసికొనుట కిచ్ఛలేక భూముల నమ్మి కాలముఁ గడపుచుండ మా మేనమామ గిరివ్రజపురనివాసి పాల్కి యశ్శ నీవెఱిఁగియే యుందువు. కీర్తిఁ బొమ్మ మన్నింపుఁ దోడ్కొనిపోయి తనయింట నుంచుకొనియె. ఆబీదతనముఁ దీఱి యూర్జితవ్యాపారతఁ జేసి జెందుచునే లేకలేక కలిగితి ననియుఁ దల్లిలేని పిల్లనని యు నన్ను మాయయ్య చేసిన గారాబమెంతయో వాకొనలేము. గిరివ్రజమున నున్నకాలమున నాదక్కడనము బట్టియు నాసుగుణసంపదం బట్టియుఁ బౌరులలో ననేకులు నందు ముఖ్యము బుష్పకేతుఁడు మొదలగు మంత్రులు, విజయసేనాధులగు దండనాథులుఁ దిల్లోకమల్లుఁడు లోనగురాజబంధువులుఁ దమతమకొమరులకు నన్ను మ్మని పలుమాఱు మాతండ్రినడుగుచురా నతఁడు చూతము లోఁ దరయేమని కడపుచువచ్చెను. ఇట్లుండ నే నాఱవత్సరముల వయసుఁ గలదానినై యుండ మామేనమామ కుమారున కుజ్జయినిలోఁ బరిణ

యమహోత్సవము తటస్థమయ్యెను. మామేనమామమరమ్మని మాయ
య్య నెంతబలవంతముఁజేసిన నతఁడు బయలుదేఱక నన్నుమాత్రిము
ష్ణండ్లి వారితోనంపెను. మేనమామకొడుకులు కూఁతులు నాయిండు
జోడువారు నుంపటచే నాహయనము నాకపరిమితానందముఁ గలుగఁ
జేసెను. మేమందఱమును వడివడి నడచుచు నరదములపైనెక్కి వనాం
తరములు విడియుచు సరోవరములు జుక్కీడలు సేయుచుఁ గడువినో
దముగాఁ బయనము సేయుచు దినమొక్క నిమిసములాగునఁ బుచ్చు
చుంటిమి. ఇట్లుండ నొక్కనాఁటిరాత్రి మహారణ్య మధ్యమునఁ
బయనము సేయుచుండ గాలియు వానయుఁ బ్రచండగతిని మమ్ము
వేధింపఁజొచ్చెను. గుభల్లుభల్లుభల్లని మహావృక్షములు మహావాయు
వుచే నేలఁబడుచుండుట నేవకు లిరువురు చెట్లక్రిందఁబడి చచ్చిరి.
అండజములు వానకుఁదడిసి గజగజ వణఁకుచుంటిమి. మనుష్యులు
కూడ గొట్టుకొని పోవునంతటి జంఝూమారుతము వీచెను. అంతలో
నాటవికులగు దొంగలువచ్చి మాపయిఁబడిరి. అప్పుడు స్త్రీజనముఁబి
ల్లలు సల్పిన యాక్రందనధ్వనియు "దోఁచుకొనుండుదోఁచుకొనుం
డని చోరులువేయు కేకలును బ్రిహ్మాండకర్పరమును భేదించి యుం
డునని నేనెంచితిని. చోరులతోఁగొంతతడవుపోరాడి మామేనమామ
హతుఁడయ్యెను. భయంకరాకారుఁడగునొక కిరాతుఁడుననుబండిలో
నుండిలాగి తనమూఁపురముపై నెక్కించుకొనిపోవఁజూచుచుండ నస
హాయనై కెవ్వున నఱచి మూర్ఛవడితిని. అనంతరము మాగంపెడు
బుగముమాటు యేమైనదో యిప్పటికిని నేనెఱుఁగను. మఱునాఁడు నే
నీరాక్షసులమధ్యనుండుటఁదక్క నెట్లిందువచ్చితినోనీకుఁ జెప్పఁజాలను.
నన్నాచోరుఁడెత్తుకొనిచనుచుండ జ్వాలాజిహ్వుఁడు మార్గమునవాని
కెదురై వానిందెగటార్చి నన్నిందుఁదెచ్చెనని కొన్ని నాళ్ళకు రాక్షసాం
గన యొకస్తనాతోఁ బాటుగఁజెప్పినది. నాటఁగోలె జ్వాలాజిహ్వుఁడు

నాకడ రాక్షసకృత్యముల కెవ్వియుఁ జేయక గడుగోముగఁగోరినదెల్ల నిచ్చి పెంచుచున్నాఁడు. ఈరక్కసుబనడుమ నీపదియేండ్లు నేనెంతజాగరూకతతో మెలంగితినో శ్రీమన్నారాయణుఁడెఱుంగును. ఇంతటిగా రాబము నాకీదానవులు సేయుచున్నను నాక్రియునికికన్న మరణమే మేలనితోఁచెడును. ఈజ్వాలాజిహ్వునకు శిశుపాల జరాసంధులాప్త మిత్రులు. ఒకతూరి చేదిరాజు మృగయాక్రీడకిందువచ్చినన్నుఁగాంచి తనకుఁబెండ్లిసేయుమని రాక్షసునడుగ నాతఁడువల్లెయనియె. నాకు శిశుపాలుఁడు భర్తయగునేని నాచేతి వజ్రిపుటుంగరము నాకు సుఖమిమ్మనుఁజాలును. ఈచెఱనుండి తప్పింప నీవేడయిన నాకు సాయమొనర్తువేని నిన్ను వేయిజన్మాంతరములుదాఁక మఱవను. నీకెంతయుఁ బున్నెముండుఁజుమీ" యని తనదీనచరిత్రమును విన్నవింప శార్ఙ్గిణుఁడు విని యక్కజమొంది "నీకు నేను సహాయమొనర్తును. ఇపుడు రక్కసు లొడలెఱుఁగక పడియున్నారు. ఇదె తగుసమయము. నీవుసిద్ధమై యుండుము. ఈరాత్రి పోవుద"మని పలుక నామెయువల్లెయని తత్ప్రయత్నముఁ జేయసాగెను.

శార్ఙ్గిణుఁడీనడుమఁ దనవిడిసినచోటికింబోయి, మున్నగళా నందుఁడొసఁగిన యుత్తరమును బదీపఱచి యాతనికత్తి దనపాణిసంరక్షణార్థము కేల గ్రహించి, తనగుడ్డలమూటభుజముపై నిడుకొని రక్కసిమూఁకలలో నేరికైన మెలఁకువ వచ్చినదో యని యొకసారి చూడవచ్చెను. ఒక్కొకరక్కసియొద్దకుఁబోయి యొక్కొక్క నిమున ముండి నిదానించిచూచి గాఢనిద్రాసక్తుఁడై యున్నాఁడని నమ్మికము తోఁచినపిదప నొండొకయొద్దకుఁజనుచుఁ గొంతశాలము బుచ్చెను. అంతలో దానవుఁడొకఁడు మేలుకాంచి తల విరియఁబోసికొని యాపెనుచీఁకటి నఱచుచుండ నాతఁడు కార్యవిఘ్నంబుఁజేయనోపునకాయనివగచి వృద్ధుఁడుపాయముఁజెప్పకి యొకముంతెడు కల్లుదెచ్చి యా

తనిచేతికందిచ్చెను. ఎవ్వరిచ్చిరో యూరయకయే యూదైత్యుఁడు సుర గుటగుటఁ గ్రోలి నాలుగు నిముసములలోఁ గ్రిమ్మఱుమత్తుచే నేలకొ ఱిగెను. బరుగుటయు శ్వాసవణుఁ డమితాసండముగొంది యిందుమతి యున్నచెలువున కరుగుదెంచి, "యమ్మానీవు సిద్ధముగ నుంటివా" యనిపలుకరించెను. "ఎన్నఁడీయగ్నిహోత్రి మధ్యముసుండి డాఁటుట యని నేనున్న చానను. సిద్ధముగనుండక నాకేమియాలస్యమున్న"దని యబ్బాల తనకు రాక్షసుఁడొసఁగిన సకలాభరణంబులనటవడలి కట్టు బట్టలతోనీనలకుఁజనుదెంచెను. వృద్ధుఁడాయరణ్యముననున్న కాలమున బట్టపగటనటనుండి డాఁటిపోవుటకు సనువగుమార్గములఁ గనుపెట్టు చు వచ్చుటచేత నాదినమున నాయాసములేకయే యొకిడారితోర్కిక్కి యిందుమతిని వెంటఁబెట్టుకొని నడువసాగెను. కొంతధన్వంధకారము న నడచి రాక్షస సామ్యమును బాయుటతోడన తనచేతనున్న పాఱుకట్టకాగడా వెలిఁగించి శ్వాసఘంటు బాలికకుఁ జీకటివలన వె ఱపుజనింపకుండఁ జేయుచు నెడనెడ మార్గమధ్యంబున నడ్డముగనుం డు ములుగంపలఁదొలఁగించుచు బెబ్బులియెలుంగుల కాలతాంగి య లుకకుండ మీఁదఁజేయివైచి తట్టుచుఁ గడుజాగరూకతతోఁ గొనిపో వుచుండెను. కూర్మిరాక్షసమధ్యమున వసించుటకన్న నెట్టి యాపద పాలైనను నరియేయని కాఁబోలు నాబాల, తన్ను వెంటఁబెట్టుకొనిపో వు నాతఁడు విదేశీయుఁడని శంకింపక వృద్ధుఁడని వెఱవక తన యన హాయత్వమునకుఁ గుందక యెట్లయిన నావలఁబడినజాలునని పోవు చుండెను. అంతటిసుకుమారి యంతటి చక్కఁదనఁపుటిక్కఁ తనవెం ట నొంటరిగఁదన్ను నమ్మి యాచీఁకటినరుదెంచుటఁజూచి శ్వాసఘంటు తనలో "అయ్యో నేఁజూడఁ గడు పెద్దవాఁడను. రాక్షసులు మాఁజా డఁ నెఱిగి తఱిమివచ్చి పట్టుకొన్న నేను వారినెదిర్చి యీయిందువద ననుఁ రక్షింపఁజాలను. అసాధ్యమగు కార్యమునకుఁ దలపెట్టితి. వారిచా

రినుండి బయటఁబడిన యామెకు నాయొద్దనుండి యొకఱుకుఱుకయ్యె నదీసికొనిపోవఁబుగదా. నాకతమున నీమె కెట్టియాపదలు మూఁడను న్నవో. ఏమయినసనాపాణిముల కంరమునసుండనీమెకాపదరానీయ ను. పరోపకారి వ్యాపారమున భాగిణముపోయిననుమంచిదో అని చింతించుచు నామెకు నెడనెడఁ జిత్రములగుకథలుసెప్పి మనోవ్యథ దొలఁగించుచుఁ బయనము సేయుచుండెను.

---

## పదునేడవ ప్రకరణము.

శ్రీకృష్ణునకు మేనత్తకొడుకు, బద్ధవైరుఁడునై యజాతశత్రుఁడగు యుధిష్ఠిరునకుఁ బిన్నతల్లిపట్టియైన చేదిరాజ్యమున కభిషిక్తుఁడై పారాశర్యుఁడు మొదలగు జడదారులచే రాక్షసాంశసంభూతుఁడని యెన్నఁబడుచు శిశుపాలుఁడు చేదిపురమున నత్యంతవిభూతితో బ్ర జాపాలనము జేయుచుండెను. దనుజుని యంశమునఁబుట్టుటచే శిశుపా లునకుఁగోపాలునిపైఁబాలపాడగుట మొదలు సనిష్టముండుట యొ కవింతకాదు. కాని యీచిఱుతయలుక రవ్వలుటకు భేదకారణము దైవవశమున సంభవించెను. త్రిలోకలావణ్యరాశియైనరుక్మిణి,రుక్మి తనకీయ సమకట్ట వావినరుసలయినఁ దలపోయక యిరుగురకుఁగల చు ట్టఱికమైన భాటింపక యాదేవిని వాసుదేవుఁడపహరించి రాక్షసవివా హ మొనర్చుకొన్న నాఁటఁగోలె చేదినాథునకు యాదవునిపైనలుక మున్నడిమై నానాఁటికిఁ బెరుగుటయేకాని తఱుగదయ్యెను. నందనం దనునకు జరాసంధునకు జరుగుపోరాటములలోఁజేదిరాజు మగధరా జుపక్షమై యాతనికి బాసటవచ్చి వాసుదేవునిపైఁగత్తిగట్టి జయాప జయంబులవలనఁగలుగుసుఖదుఃఖములఁ దానుఁగూడమాగధునితోబా

టనుభవింపఁబోచ్చెను. వెనుకటిదటుండ మనకథజరిగెను కాలమందు నందనందన జరాసంధులకు మహాయుద్ధమగునని శిశుపాలుఁ డెఱిఁగి యాజరాసంధునకుఁ దోడుపడ నిశ్చయించి యాత్రనికిఁ దన మనో నిశ్చయవార్తఁ జెప్పి చ్చారకానగరిమునుండి నచ్చు భాటసారులఁబట్టి పరీక్షించి చెఱనిడుచుఁ గృష్ణున కేరాజుతోడను వేగునడుపవసీకుండఁ జేయవలయునని నిశ్చయించెను. సింగంబుపకు బులియుఁ జిచ్చునకు గాలియు సాయమై వచ్చునట్లు మగధరాజునకుఁ జేదిరాజు తోడుపడుటచే బలరామకృష్ణులుదక్క లక్కినయాదవులు జయమునందుసందియము నొందుచు సాధ్యమగు నంతత్వరితముగ జరాసంధ శిశుపాలుర కంతము నాపాదింపఁదలపెట్టిరి.

ఒక్కనాఁడుదయమున జైద్యుడు న్యవహారవేదులగు కొంద ఱుమంత్రులు తన్నుఁ గొలువ వివాహార్థము తన యంతిపురమునంటి యున్న యొక పూవుదోఁట కేగుదెంచి బండిగురివెండతీవ లల్లిబిల్లిగ నల్లుకొని చల్లదనము వెదజల్లు నొకమంటపముక్రింద స్ఫటికపు శిలలతో నిర్మింపఁబడిన యొకవేదికపైఁగూరుచుండి నానావిధ కుసుమసారభములఁ గ్రోలి యాపుప్పొడుల నొడలంటఁ బూసికొని మెల్ల మెల్ల మద్యపానమొనర్చి సగంధమలందుకొనిచను కాముకునివడువున దమపైఁ బ్రసరించు మందమారుతమువలన జనించు నానందపారవశ్యమున నించుక కనుదామరల మోడ్చి బహు దేశములనుండి తెప్పించి నాటించినపూలతీవల సౌరంభముల గుణవిశేషణంబులఁ జేతులు జోడించి నిలుచు మంత్రులకుఁ దెలుపుచు జరాసంధకృష్ణుల ప్రసంగము నడుమనా నద్దండయాత్రం గూర్చి కొంత ముచ్చటింప సాగెను.

అట్లు వినోదించుచున్న సమయంబున శిరమునఁ బెండిడలు వేలాడ మొగమున భస్మోర్ధ్వపుండ్రంబు మెఱయఁ భాదుకలఁ ధా

డిగి నల్లనిమేనిచాయగల యొకరాజకుమారి వచ్చి వారికట్టెదుట నిల్చెను. వెంటనే శిశుపాలుఁడు లేచి చేతులుమోడ్చి నమస్కరించి "దేవా! దేనను యెవ్వరో యెందుండి రాకయో యెఱుఁగఁజేయు దానుఁడు వేఁడుచున్నాఁడను. ఆగతీయనలాయు" నన నాతఁడు పక్కున నగి "ప్రియసంగతి నాకు కనిపెట్టు మంతేకాదు నాయుశంతమంశయు నెఱిఁగించెద" ననిన మంత్రులు జేని యిచ్చ నెఱిఁగి తమకుఁ దాము యచ్చోటువాసి యరిగిరి. అనంతరమున నాజడదారి తేనిపాదములకు మ్రొక్కి " దేవా నన్ను మఱచితిరే, మందప్రజ్ఞుఁడను, నాకు మీ రంజలిఁజేయ నాయమే" యని పలికెను. రాజును వెనుకటి వృత్తాంత మురుజ్ఞప్తికిఁ దెచ్చికొని "యూరా నీవఁబరా. అహహా! నీవునన్నే యింత భ్రమపెట్టితివి. ప్రపంచమునందలి ప్రకృతిజనులకన్నుల నెట్లు దుమ్ముకొట్టెదవో వేఱుగఁజెప్పనేల? నీ వంటి జగద్వంచకుండుండ నాకు లోపమెద్ది వాటిలనేర్చు? నీవేమి కొత్తత్తవింతల మూటఁగట్టు కొని వచ్చితివో సత్వర మెఱుఁగఁజేయు"మని యుత్తరమిచ్చి పాద ములపై నున్నవాని నెత్తినిలువఁబెట్టెను. ఆ జడదారియుఁ గరములు మోడ్చి "యేలినవారికి నాయెఱిఁగినపని మాటలతో విన్నవించుట కన్నఁ బ్రత్యక్షనిదర్శనముఁజూపుట యుచితము. "ఓరీ కుట్టలారా! అండఱు నిటురండురా"యని తన శిష్యులనుద్దేశించి పలుకుటయు నంతదనుక నెందేని చాటుఁబడియున్న యిరుగురుసేవకు లొక్క దివ్యసుందర విగ్రహుఁడగు పడుచువానితోఁగూడఁ బ్రవేశించి వల్లభు నకు బోహారొనర్చిరి. శిశుపాలుఁడును వారి నిరువురనొకసారి కనుపిచ్చి చూచి వెంటనే తనచూపు మారుని తూపుచాపున్నన్న యా లే బ్యాయపు మానిసిపైఁ బఱపి యెంతచూచినఁ దనివోని యాతని మేని సౌకుమార్యచ్ఛాయవఱుచుఁ గొండొకసేపటికి జడదారి కిట్లనియె. "ముకరప్రజ్ఞ! వీని నెందుండి తెచ్చితి వితనిఁబట్టితేర నీ మనసెట్లొప్పి,

నది ? వీని వృత్తాంతమించుక నాకుఁ దెలుపవలయు" నన జడదారి నగుచు "స్వామీ! మేము భవదాజ్ఞచే సకలారణ్యములు సంచరింపు చుండ నొకచెట్టుక్రింద నీ భూలోకమన్మథుఁడు పడఁగొట్టి మూర్ఛ వడియుండి మాకంటఁ బడియె. అతని కించుక నీరుఁ ద్రావనిచ్చి యొడలుతిన్నఁగ నెఱుఁగకయున్న యొకబండిపై వీని నెక్కించు కొని మేము దేవరవారియొద్దకుఁ గొని తెచ్చుచుండ నంతలో నా తనికిఁ దెలివివచ్చుటయుఁ మీ రెవ్వరని మమ్మడిగి పరులమగు మాపై నలిగి తనయిచ్చవచ్చిన తెఱఁగునఁ బోవఁ బలంప నిరాయుధుఁ డగుట నీతనిఁబట్టుకొని పాఱనీక యిటులఁ దెచ్చితిమి. ఎన్నివిధముల నాతనిచరిత్రమడిగిసను మిన్నకుండెనే కాని యుత్తర మీయఁడయ్యె. మీఁద దేవరచిత్తము" అని యూరకుండెను. శిశుపాలుఁడును దచ్చరి త్రము నాకర్ణించి యాతని గుఱ్ఱేశించి కొన్ని ప్రశ్నములు నముగ వా రిరువురు నిట్లుమాటలాడిరి.

శిశు—అయ్యా! చక్కనివాఁడ్రలో మిగుఁబొడ్డనివాఁడవగు నీ వెందుండి వచ్చుచు మా సేవకులచేతఁ జిక్కితివో యెఱుఁగఁజేయ వలయును. కుల గోత్రములు జన్మప్రదేశము నెఱుఁగఁ జేయకున్న మేము నిన్నెచ్చటికిని బోనిచ్చువారము గాము. కావున నిజమును వాక్రుచ్చుము.

పురు—అయ్యా! నేను గిరివ్రజవాసుఁడను.

శిశు—ప్రియమిత్రుఁ డగు జరాసంధుని పాలనమున నుండుట చే మా కాప్తుఁడవే మోయని తోఁచెడును. కాని నీవెందుండివచ్చెదవు?

పురు—ద్వారకానగరమునుండి యొకచోటికిఁ బోవుచు దైవ వశమున మీ భటులకుఁ జిక్కితిని.

శిశు—వాసుదేవహంతకునిపోలికనుండి వచ్చుటచే శత్రుఁడవో యనితోఁచుచున్నది. అయినను నీకొదువచరిత్రమునుగూడఁ జెప్పుము.

పురు—రాజా! నేనేమిపనిమీఁద నెందుకరుగుచున్నవాఁడనో యది గోప్యమగుట మీకుఁ జెప్పనొల్లను. నాపేరు కళానందుఁడం దురు, ఉత్తమకుటుంబీయుఁడను.

శిశు—అవురా! నీవు కులముఁజూడ సాటిరాచబిడ్డవు. ఆకార ముసఁజూడ ద్వాపరయుగమునఁబుట్టిన మగనుఁడవు. జరాసంధుని పాలనముస నుంటుటచే మాకు నన్నివిధములఁ బోరానిచుట్టమవు. కాని దురాత్ముఁడైన శ్రీకృష్ణునియొద్దనుండి యేగుచున్నట్లు నడుపు చున్నావుగాన మాకు విషమరాని పగతుండవేమోయని తోఁచెను. అట్లని విషమరాదు. ఇట్లని విషమసుండరాదు. సోయగముఁగన్న హృదయము గరిగుచున్నది. పూర్వోత్తరముల నారసిన జంకు జనించుచున్నది. కావుఁ నీ నిజచరిత్రము తెలియునంతకు విడిచియు విషమ నట్లానవిధమున నిన్ను జెఱలోనుంచువాఁడను. నిన్ను నిజవృత్తాంత మెఱుఁగఁ జేయుమనియెంత నొక్కియడిగిన నెఱిఁగింపవైతివి. కావున సందలిలోపంబు నా యందుఁ గాసరాదు. మండపర్జిఁడా! నీవును నీ యనుచరులును జని వీనిఁ గారాగృహమున నుంపుఁడు. తక్కిన నీచుల విధమునఁగాక వీనిని సగౌరవముగఁ నాదరింప వలయునని కారా గృహాధికారులతో నావచనముగఁ జెప్పుము.

అని శిశుపాలుఁ డనుమానముగఁ గళానందుని బండిలోనుంప నానతిచ్చి మందిరంబునకుం జనియె.

## పదునెనిమిదవ ప్రకరణము.

ప్రశాంతములగు జడదారుల యాశ్రమములు నిరంతరము నానందనిలయములయి యుండుగదా. జ్వాలాముఖ్వని యరణ్యము సకల గొన్ని యీమహల దూరముస నానందాశ్రమ మనుపేర నొక ఋషివాటిక తనరుచుండు. అందు సాటిలేని తపము పెంపున బ్రహ్మ స్థులనెల్లఁ గేలిసేయఁజాలినవాఁడు కరభుఁడను తపసిరాయఁ డొకరుఁడు నసియించుచుండు. పాలువిపువని పసితనమునాఁడె నారాయణ నామ స్మరణము జనకుని వలన నాతఁడు నేర్చి యైదేఁడుల ప్రాయమువచ్చు తోడనె పాఠిజదుపుల మొదలుపెట్టి మునికులమెల్ల నచ్చెరువడునట్లు పండ్రెండువత్సరముల యీడురాకమున్న నాలుగు వేదము భువనైక పఠిజ్ఞాధురంధరుఁడై యవ్వల వేదాంతశాస్త్రము సభ్యసించి యస మానుఁడై యాత్మతత్వంబును బ్రకృతితత్వంబు నెఱిఁగి చిత్తము పరమ పురుషాయత్త మొనర్చియుండఁ దప్పిదండుగిలు జ్ఞానమార్గమున యోగ బలంబునంజేసి మేనువాసిరి. నాటఁగోలె దారాస్వీకారము మనోవికారకారణమనియు సంతానపాఠిల్తి పున్నామ నరకమునుండి తొలఁగించునదియైనను బహునరకంబు లనుభవింపఁ జేయుననియుఁ బరమేశ్వరుని సాక్షాత్కరింపఁ జేసికొనుటకన్న పురుషార్థమువేఱొండు లేదనియుఁ దెలిసికొని యీమరణమును బ్రహ్మచర్యము నెరప నిశ్చ యించి తమకుఁదారు వలచివచ్చు ఋషికన్యకల సనేకుల నిరాకరించి, ఋష్యశృంగుఁడయిన నెట్టకేలకు మది నిబ్బరము విడినాడిమగువకేలు వట్టెఁగాని యీతఁడుమ-త్రిము మనోవికారమొందఁడని యీనాఁటి మును లందఱనుచుండ నింద్రియ నిరోధముఁ గావించెను. కోపము పచ్చుటయు శపమిచ్చుటయు సనుఁదపి ప్రచ్ఛిష్య లోకాలమునఁగాని యెఱుఁగరని లోకు లెన్నుచుండ గురుఁడగు నతనియుండట్టివి లేవని

యుగ్గడింపనేల? వేయేల? ఆతఁడు వ్రితభంగముగాని విశ్వామిత్రుఁడు? నీచమగు రాజాశ్రిమమున బ్రిదుకని వసిష్ఠుఁడు. కలహాప్రియుఁడు గాని నారదుఁడు. చూవిల్తుని పదును చిగురాకుబాకు లెవ్వనిమీఁద పనిచేయవన్నఁ గరిభునిఁ బేర్కొనవలయును. శుకయోగికి ద్వాపర మున నెవ్వఁడు దీటువచ్చునన్నఁ గరిభునిఁ బేర్కొనవలయును. పిల్లివికాది బ్రిహ్మపర్యంతము సమూస దయాళుఁడెవ్వఁడన్నఁ గర భునిఁ బేర్కొనవలయును. అతని బ్రిహ్మతేజముగనుంగొనియు నతని మహిమలు వినియు వేటతమకముఁగల రాచవారు రిక్కసులు వాని యాశ్రిమముపొంత కిరుగ వెఱతురు.

ఈకరభమునికి మరకథ జరిగినకాలమునాఁటికి నయసుమరలి నృష్ణుఁడగుట లౌకికవ్యాపారములబొత్తుగనడలిపారలౌకికనియమముల యందు డొందంబునిల్పి యాశ్రిమమువెడలి యెటకుంబోవకయుండెను.

ఈతనియాశ్రమమున నొకనాఁడు వేవెలుఁగు వేయు వెలుఁ గులతోడి బ్రహ్మాండకటాహము సంతయుఁ గాల్చుచున్న సమయ మున ముసలివాఁడొకఁడు జవ్వనినోర్తు వెంటఁబెట్టుకొని కరముడస్సి "పుడిసెడునీరును, బట్టెడన్నము దొరకకపోవ్రనే" యని యెంతయు దూరముఁబండినవచ్చెను. వచ్చి వారిరువురు ముసీంద్రునికృపారసములీల నెంతయుఁ జల్లఁదిసమును వెదఁజల్లు నీడలుగలచెట్లను గని తమపున్నె ము పండినవనుచునే యచటఁ బడిపక్వములై చెట్లప్రేలాఁకు పండ్ల గెలలఁ గనుంగొని "రండు దయసేయుఁ" డని తమకు స్వాగతముఁ బలుకు శుకబ్రహ్మచారులఁగని చివురుగుత్తులమెక్కి కోవిదిన భాగ్య వంతులచందమున నొరులలక్ష్యముసేకక్రేలు శుకదంపతులఁగని సత్పు రుషులకుజంకు పాపములతీయనఁ దమ్ముఁగాంచి వెనుకవెనుకకుం బోవు భూతుకిమృగములఁ జూచి, పరస్పరవిరోధములవిడిచి యందు విహరించు జంతుసంతానములఁజూచి యాసయు, ధైర్యము నక్కఁజ

ము సంతసము నొక్కసారితమ్మలమ, నటువులుసేయు సామగానంబు వీనులవిందుసేయఁ, గట్టెదురఁగనఁబడు పర్ణశాలయొద్ద కరుగుచుండిరి. అల్లంతదవ్వుల వీరలం గనుంగొని మునిశిష్యులుకొందఱు పరుగుపరుగునవచ్చి బహువిధోపచారములు నెరపిరి. ఒకఁడు రెండుదర్భాసనములు పఱచి యందు వారినిఁ గూరుచుండఁబనిచె. ఇపుగుపు రెంపు వింజామరలఁగైకొని వారికిఁజెమటలార్చిరి. ఒక్కఁడు తటాకమున కరిగి చల్లనినీరుదెచ్చి వారికిఁ దాగివనిచ్చె. ఇంకనొకఁడు చెట్లుంబడిన తీయనిపండులందెచ్చి వారికి సమర్పింప వానినాఁకిగించి నేదదేటి శ్రీనివాసుఁడును మన యిందుమతియు "అమ్మా యింకబ్రదికితిమి. సాహసించినందులకు, దురాత్ములకంటఁబడకుండఁ జేరవలసినచోటఁ జేరితిమి. దైవమే యింకతోడగుఁగాక" యని తమ్ముఁ దామూఱడించుకొనిరి. అనంతరము చపలత్వమున నపుగులపుగు ప్రశ్నములకు నుత్తరము లిచ్చి శాంతిమతీడు తనవృత్తాంతమునంతయుఁ జెప్పక యిందుమతిచరిత్రమును వారలకుఁ దెలిపెను.

సాయంకాలమునందుఁ దనతపోనియమముచాలించి పర్ణశాలవిడిచి రెండవబ్రహ్మఁబోలు కరభమహామునిభైటికివచ్చి నిరుపమానశైత్య ముతోడ మాంద్యముతోడ సౌరభముతోడ వీచు మలయమారుత ముగ్రోలవచ్చి యొకచోట వ్యాఘ్రిచర్మము వేయఁబడియుండ నందుఁగూరుచుండ నరుగుచుండెను. తెల్లనిజడలు సంతకన్నఁ దెల్లనిగడ్డము నెరసిన కనుబొమలమీఁదివెండ్రుకలు కరభమహామునివయస్సుచెప్పక చెప్పచున్నవి. మాంసహీనములైన ముడతలువడిచర్మ ముతోఁ జేతదండమునఁబట్టి పాదుకలుదొడిగి కాషాయాంబరమునఁగట్టి యెంతమూఢునయిన మొక్క మనసుగలవానిగాఁ జేయున ట్లుట్టిపడుచున్న యాతనిబ్రహ్మతేజమున కచ్చెరువడి మెడనున్న యొంటి జన్నిదమ్ముఁగు బ్రహ్మచర్యముం దెలుపుచుండ నా మహాముని

దార్ఢ్యమునకు మిగుల నాశ్చర్యపడుచు శ్రావణుఁడు, నిందుమతియు నమస్కరించిరి. మూర్తిగైకొన్న ముసలితనమోయన్నట్లుండున్న యాముని మూర్తిగైకొన్న జవ్వనమువలెనున్న యామెయు గని "దీర్ఘసుమంగలీ భవ" యని దీవించి "యాప్సితార్థసిద్ధిర"స్తని శ్రావణుని దీవించి "మీచరిత్రములువిన మాకుఁ జెప్పుటకు మీకిచ్చయేని వినఁగోరెద" నని పలికెను. ఇందుమతి తనకథ మునిపతికి విన్నవింపుమని సన్నచేయ శ్రావణుఁ డాతనితోఁ బూసగ్రుచ్చినట్లం తయు నెఱుఁగఁజెప్పెను. కరభుండు కథనాలకించి యాయబలపై జాలివొడముటయుఁగరుణారసము చిప్పిలుపలుకులనిట్లనియె. "బిడ్డ! నీయిచ్చనచ్చినన్ని దినములు నాయాశ్రమమునన్నుండుము. నీ కేభయంబును వాటిలకుండఁగాఁజేసెదను. నీవు మీ గిరివ్రజపురమునకుం బోవలయునేని మాశిష్యులఁదోడిచ్చి యనిపెదను. ఇది నీపుట్టినయిల్లుగా మెలఁగు"మనియానతిచ్చి హస్తమలంకరించుచుండిన రుద్రాక్షమాలికనుదిగ్రిప్పుచు వ్యాఘ్రచర్మముమీఁద నూరుచుండి ధ్యానము జేసికొనఁ దొడఁగెను. శ్రావణుఁ డది మొదలుకొని యిందుమతివిషయమై వగవఁబనిలేదనియుఁ బెద్దకాలఁపువాఁడగు తానెట్లయిన బాధలేదనియుఁ దనయొద్దనున్న కళానందుని కత్తియును, నందనందనుండిచ్చినజాబు నామెకిచ్చి బాఁచుమనిచెప్పి యా యాశ్రమపాంతముల సంచరింపుచు మునికుమారులవలన వనమునందలి చిత్రముల నరయుచు నెంతయువేడుకతోడ శ్రావణుఁడు పొద్దులుపుచ్చుచుండెను. ఆఁడువాండ్రులేని యాయాశ్రమమున నిందుమతి మతిచెడినట్లుండి కొన్ననాళ్ళపిగప వటువులు తోఁబుట్టువులుగవర్తింప స్వాధ్యాయముఁజెప్పు శుకపికశారికాది శకుంతసందోహముతోఁ గాలము గడపుచు మునికన్యకవలె నుండెను.

ఇట్లు మద్యపానమత్తులైన రక్కసులందఱు నొడళ్ళెఱుఁగక

యాశేయిపొరలిపొరలి మఱునాఁడు పగలుసట్లు వర్ణించి సంజతఱి కించుకమాత్రువిడిచి లేవనేరక వీనింగులచాఁపునఁ జెట్లకు మేనులు చేర్చి కూరుచుండ నింతలో రాకాసియోర్తు నచ్చి "యుదయమతిలే దిందుమతిలే" దని యఱచెను. వెంటనే మఱియొకర్తునచ్చి "శ్రావణుఁడు లేఁ" డని యఱచెను. రక్కసులంగడుమను బడలికమేనులతో డ నిటుకటుఁ బరుగులెత్తి కలనరపాటు నొంకసాగిరి. అంతట జ్వాలాజిహ్వుఁ డావార్తవిని యదిరిపడి "హా! యిన్నినాళ్లుపెంచి తుదకాభాలను గోలుపోయితిని. ఆమెనుచెఱచి శిశుపాలునకుఁ జెఱ్ఱిచేసి నాకు సతనికిఁగల నెయ్యమును బెద్దజేసికొనఁదలంచితిని. దాని కట్టిదుర్బుద్ధి యావృద్ధహంతకుఁడు కిఱుపివెడలఁదీసియుండును. మీరందరును సకలాయుధములువెమకి వానిని గన్గొని శూలికనేమరక యిరుగుర తోడితెండు"ని యానతిచ్చెను. మఱునాఁడు వారినండఱు నానాదిక్కులకంపెను. ఆపొలసుదిండ్లు వెదుకనియడవులు చూడనిగుహలు నెక్కనికొండలుఁ బరీక్షింపనిపల్లెలు నాచుట్టుపక్కలనెందును లేవు. అందుండడనియో కరభుని మహిమకు వెఱచియో వారాతని యాశ్రమమునుజేరఁజాలరి. ఇట్లు వెదకివెదకి వారిఁగానక విసిగి రక్కసు లూరకుండిరి.

అంత నొన్నినాళ్ళకు దైవయోగమున నొక్కనాఁడు శ్రావణుఁడు కుభాశ్రమపర్యంతములఁ గుమ్మరుచు నొంటరిగ నాశ్రమమునకు మఱల నరుగుచుండ నెవ్వఁడో వెనుకనేవచ్చి "హా! వృద్ధహంతకా యెందుఁబోయెదవురా" యని వెన్నుపై నొక్కచఱుపు చఱచెను. శ్రావణుఁడు వెంటనే యబ్బా యని నెత్తురులుగక్కి నేలఁ గూలఁబడెను. అతని మూపుపై నెక్కించుకొని యారాక్షసుఁడు జ్వాలాజిహ్వుని సమ్ముఖమునకేఁగి యప్పటికి మూర్ఛనుండి తెలిని నొందిన శ్రావణుని వానియెదుట నిలిపెను. జ్వాలాజిహ్వుఁడును

"నిందుమతి నెందుంచితి" వని పలుమాఱులు వానిని భయమున నెన్నివిధములు వడిగెను గాని యాతడించుకయేనియుం జెప్పక మొద్దువలె నిలిచెను. రాక్షసరాజు బిట్టులుక నొంది వీనింజంపితిరఁడని తన సేవకులఁ జూచి కొన్నగించెను. శాశ్వతుఁడును దన జన్మము సఫలోపకారముగ సార్థకతఁజెందెదనని సంతసించి, యిందుమతి నిరుపాయముగు నెలువున నుండుటకు మిగులమనముగాని యోచించాము లేక మనమున వాసుదేవప్రార్థనాపరుఁడగుచు నిలిచి యుండగనొక్కనుస్న్న చారపుత్రికుఁడును బార్శ్వ యించుక నగచిరను గార్యము లేని యెఱింగి, గిరివ్రజమునుండి వేఱొకనిమిత్తమున వెడలి రాక్షసులచే మరణమొందనలసినట్లు నియమించిన విధిచెయిడుము కచ్చెరుపడుచు మరణమునకు సిద్ధమైయుండెను. అంతట రాక్షసులువచ్చి వానిఁబట్టి కత్తిచేఁగోసి కొన్నెత్తురుఁద్రాగి మాంసమంతగా లేనివాని వృద్ధ కళేబరము సంతప్తమకముతోఁ గాక కసిగీరున ట్లొకవిధముగ భక్షించిరి.

---

## పంతొమ్మిదవ పరిచ్ఛేదము.

ఇందుమతీ పాణిగ్రహణమునేయ శీఘ్రపాల్పడు చాలకాలము నుండి తీవ్రముగనుత్కంఠతతో నెద్దియుందోచక వలనుపడినంత శీఘ్రముగ నది చేకుఱఁజేయుమని జ్వాలాజిహ్వుని వేఁడుకొనుచు వచ్చెను. అనంతర మీ చిత్రికథ జరిగినదనివిని చేదిరాజు చేతఁజిక్కినపండు బాఱవైచుకొన్నవానిఁబోలెఁగొన నెంతయు నదరుచుండెను.

అట శాశ్వతుఁడు డాసిందాశ్రమమున కెప్పటియట్లు రాత్రికి సంజ్ఞతోడొండ లిందుమతి యెంతయుఁ గలవరపడి మునిశ్రేష్ఠులఁ

జటి వృద్ధునినిమిత్తము వెడకుమని వేఁడుకొనుటయు వారుపలుదెసల కుంభోయి తామెఱిఁగినచోటునెమకి యందతనినిగానక యొక్కరొక్కరుగ నంతశాశ్వమమునఁజేరియిందుమతి కావార్తఁను దెలియఁజేసిరి. మనుగులలో నొక్కఁడు మాంత్రికము మలకికాంతేపు నోసినచ్చి బడలికను మిసఁగదోరుచు నెమ్మొగముఁ జిన్నఁబోవ మనతోడివారు, నిందుమతియును మిగుల ట్లిట్లనియె. "అమ్మా! మున్నా శాశ్వతుఁడు గుమ్మరునెలవులెల్ల వెదకియెందునఁగానకైతి. ఎన్నఁడో యొకకొక్కసుఁడు వృద్ధునొకని తనయాశ్రమకటంబెట్టుకొని పరువెత్తుచుండఁబానుగాంచితిమని యొకయెఱుక నాకుఁ జెప్పెను. ఇఁక శాశ్వతుఁడు మనకు దక్కఁబోరని. అనఁగా ఎలమనుదిఱ్ఱచేఁ గోల్పడుఁడని నా మిమ్ములకిమ్ము" అనిపలుక నిందుమతి మూర్ఛిల్లి నటువ్రులుఒలుకుల, శ్రీశోభాపచారములనించుక సేపటికి "ఓ మాధవనూ! చుట్టములు, నెచ్చెలులఁగన్నవారి నెడబాపుటచాలక యించుక సాయము సేయవచ్చిన యీనిఱుపేద మునులివానినిగూడ మన్నించినిచేవే" పామరూపునిసిరుగు నాకెవ్వరుపకార మొనర్చిన వారికిఁగీడుమూడకున్నె? నానిమిత్తమాత్రఁడే ల చానలయును. ఆదేవ్రఁమనక్కఁ గానిపోరాదా" యని విలపింపఁదొడఁగెను. కరభమహాముని తపోనియమముఁ జాలించిసమాధినుండి లేచియా దురవస్థఁదెలిసికొని తత్క్షోపదేశమున నామెనగపును గొంతతగ్గించెను. అట్లామె మనమున శాశ్వతునిమిత్తము వగచుచు నానందాశ్రమమున వసించుచుండ నొక్కనాఁడనేకులు ఋషులు ఋషికుమారులు నచ్చోటికరుదెంచి కరభునిచేఁ బూజితులై యొకదినమందుండి మఱునాఁడరాణి యిట్లనిరి. "కరభమునీంద్రా! జాబాలియిచ్చటికరతి దూరమున నొకయాశ్రమముఁ గల్పించుకొనియుంట మీరెఱుంగుదురుగద! ఆతఁడిప్పు డొక్కజన్నమును మున్నెవరును జేయనిచానిని జేయఁదల పెట్టినాఁడు. వేదవేదాంగవిదులగు తామచ్చోటికి విజయము

చేసి మునులసదస్సు నలంకరించి జన్మము సఫలముఁ గావించితిన్నని ధన్యుఁడైతిఁరని జాబాలిమిమ్మువేఁడుకొమ్మని మమ్మునుబనిచె. తాము శిష్యసమేతముగనెల్లి పతుర్వహ్నిరావలయును" అని కరభుఁడు ముది మిచే నాశ్రమమువాసి యొండొకక్రోటికి సరుగ ననుపుగాని సమయమయిసను దసయంగలి గౌరవమును జాబాలియంతటి జడదారియన్నివిధములఁ బ్రార్థింపనరుగకుంటయనుచితమని భావనిశ్చయించి యిందుమతికి సాయముగఁ గొందఱు శిష్యులను నిచ్చి కడుభద్రమని చెప్పి నాలుగుదినములలోవత్తుననియిందుమతి నొడంబఱచి చనియెను.

ఆమహాత్ముఁడరిగినరెండవనాఁడు సాయంకాలమాసంబాశ్రమ సమీపమునందు మహాకోలాహల మొకటి వినఁబడ్డది. పఱుచెమ పులులు, పఱువంబాలకి నేలఁగూలు నెలుఁగులు, సాఱునెడఁదమ కొమ్ములు గుల్మములకుం గాఁగలుకొని పరిణతీపఱచులేళ్ళు, హతములగుచు జాలివోడమున ట్రుక్కరించిందించు నితరమృగసముదాయను నాశ్రమవాసులకుఁ గానవచ్చెను. అదియేమని మునికుమారులు భోయల నడుగ తుత్తియపుల భూపాలుఁడగు నొకనృపుని వేటయని చెప్పిరి. అంతఁగొంతతడవునకు రాజసేనకులంబులు నాశ్రమమునఁ బ్రవేశింప దొడఁగెరి. మృగయావినోదముఁ గరుఁడంచి భూపాలుఁడు కరభాశ్రమమున విడియుటయు మునివలన నాతిథ్యమును బడయుటయుఁ బాయికముగఁ గలదుగాన వచ్చినపరిజనమును మంత్రిని సేనాధిపుల ను నటవులు గౌరవించి వారికిబసలొసఁగెరి. అనంతరమామహారాజు మందగమనముతోఁ గరుదెంచు మదప్రభుఁడుగునెక్కి యాశ్రమముఁ జొచ్చి యొకవోదిగి మునివటువులుపఱిచిన వ్యాఘ్రచర్మముపైఁ బరివారముగొలువఁ గూరుచుండి మునులవల్లెల నైచిత్ర్యములనుజూడఁ గోరి యించుక సేపిటునటు విలాసార్థము లీరుగఁజొచ్చెను. అట్లుతిరుగుచుండ నాతనికిఁ బులుకకోళ్లలకుఁ బండ్లు దినిపించుచు వాసికిమాటలు

నేర్పుచున్న యొకజవ్వని త్రిలోకరాజ్యలక్ష్మియట్లు కనంబడి నేత్రి
మునకు విందునొనర్చెను. ఆచిన్నారికన్నులఁబడ నామెయెవ్వఁతెయని
తేఁడు వడుగులనడుగఁ వా రామెకతనంతయు నెఱుఁగ మనియు జ్వా
లాజిహ్వుని యాశ్రమమునుండి యొకవృద్ధుఁడు దెచ్చెనియు నామె
పేరిందుమతి యనియుఁజెప్పిరి. ఆపలుకులు చెవులఁజొరఁబడి నంతనె
నృపుని నెమ్మొగము వికసించె. పట్టరాని యానందము హృదయము
నాక్రమించెను. వెంటనే పరిజనమునుబొమ్మని సెలవొసంగి తానద్దేవి
సన్నిధికరిగి మాటలాడనిశ్చయించి, మునిలేనిసమయమని శంకింపక
కనినాహ్వానమునఁగలుగు సిగ్గముఁబాయక యామెవంకఁజనియెను. చని
యామెవెనకపిక్కను నిలిచి చిలుకపలుకులకు రసపట్టినేయు నామె
పలుకుల నాలకించి పూర్ణచంద్రిమండలమట్ల ధాళధళ్యముఁ జూపు
మొగము తనకు వెనుకినున్నకతనఁ గానఁబడకున్నను దానికాంతి
కన్నెరుపడి మెఱమీఁద ముస్తాయెన చీకటిచాప్పుననున్న ధమ్మిల్లము
నుజూచి, యంగిసౌష్ఠవమునుజూచి యామహీవల్లభుఁడు పువ్వులుతుని
ధాకలకాఁగలేక కిట్టెదుటనిలచెను. నిలుచుటయు నాయెలనాఁగభయ
సంభ్రమములతో నడుగులు తడఁబడఁ బ్రక్కనున్న పర్ణశాలలో
నికిఁజని చలుపుచాటుచేసికొనెను. రాజుసకప్పుడు తానున్న దాశ్రిమ
మనియుఁ బుణ్యదాయకమగుచోట నట్టి కాముకవ్యాపారముఁ దలఁప
నైనఁ దగదనియుఁ దెలియక కామగ్రహపీడచే బరవశుఁడై యా
మెతో లోనికిఁజని యిట్లనియె. "బాలా! దైవము మనఘటనముం
దనుకూలభావము వహించినాఁడనుటకుఁ దప్పిపోయిన నిన్ను మరల
సమకూర్చుటయేనిదర్శనము. రాక్షసరక్షణమునుబాసి యరిగిననాఁడె
నీయెడ నావిముచుకొన్న వాఁడను. అట్టియెడనిన్ను నాకొనఁగూర్చుట
పరమోపకారముగా దే. ఇంతదనుక నిన్నుఁగూర్చివినివిని యూటలూ
రితిఁగాని యెన్నఁడు నింతకనులపండువుగఁ గాంచనైతిని. ఎన్నిదిన

ములు నీనిమి త్తము కామాయత్తుడనై వేడినిట్టూర్పులు విడిచితిని! ఎన్నివసంత రాత్రులు కూర్చు లేక నీధ్యానమును సేయుచు జాగరిము గావించితిని. ఎందఱు జ్యోతిశ్శాస్త్రవిదుల నాకునుసీకునుసమాగమము కాగలదోయని యరసితిని. అంతయు నేటికిసఫలమయ్యెను. ఏరాజు నీపైఁగల మోహాసముద్రిమునఁబడి యూనయను నుడుపముచే నిన్ని నాళ్లు మేన నుసురులునిల్పెనో, యేరాజు జ్వాలాజిహ్వాని యొద్దనుండి తనకు నిన్నాసంగునట్లు వాగ్దానమును గ్రహించెనో యేరాజు నీ దాసుఁడై రాజ్యలక్ష్మిని నీకిర్పింపఁదలఁచియున్నవాఁడో యూశీశుపా లుఁడనుజమానేను. పుట్టుకచే రాచకన్నెయై కారణాంతరమునఁ దా పసకన్యకయైన శకుంతలను దుష్యంతుఁడువోలె నిన్ను నేఁగేలుపట్టుట ధర్మేతరముగాదు. నాఁడు కణ్వుఁడింటలేఁడు. నేఁడుగరభుఁడింటలేఁడు. ఇది సర్వవిధముల శోభాకరము. నాతోడఁ జేదిపురమునకు రారమ్మని సరసోక్తులచేఁ దనయటమటంచెలుపుటయు నాఁడి తుక సిగ్గునఁ గొంతతడ వెద్దియుఁ బలుకనోక మందమందమృదూక్తుల నిట్లనియె. రాజేంద్రా, నామనమున నిక్కముదాఁపక తెలిపెదను. నీపై ననురాగ మించు కంతయును నాకులేదు. నీవు రాజువు, ధర్మాధర్మముల నన్నియునెఱింగియు మునినిలయమునఁనున్న నన్నిట్లాడుట యుచితేతర ము. పాడిదొఱంగి వత్సంచిసవాఁడు భూలోకదేవేంద్రుఁడయినను నీచుఁడుగా నెన్నఁబడుఁగదా? అన రోసమును నీసును డెందమున సందడింప శిశుపాలుఁడు స్త్రీలోలుఁడై "అన్నన్నా! నీజవ్వనము కార డవులపాలు గావలసినదే! చెట్టునంబుట్టి యెవ్వరికిని ననుభవయోగ్య ముగాక తనంతనపండి యడవినిరాలి నశించుపండువోలె నీసోయగ ము నీతోనశించునదియే! నీనారచీరలకు మా చీనిచీనాంబరములుదగ వో! నీదర్భశయ్యలకు మాహంసతూలికాతల్పములు దీటురావో! నీ యూశలములకు మాశలమాస్నములుఁ బిండివంటలుసరిగావో! యేల

నీకింతమోటుతనము? ఎంతబేలవో, నీమేలునీవెఱుంగవు. సౌందర్యము సందలి పాశిశ్న్యము నెన్నఁడెఱుఁగని యీకటికిజడదారి వేదాధ్యయన మెసర్చి పశుపాల్యుఁడగుకొక మోటబ్రహ్మచారి కిచ్చి నిను బెండ్లిసేయును. అపుడు నీవెంతయేని వగతువు. కాఁబట్టి నావెంటరా రమ్ము" అనిన నామె యలుకచే. మొగము జేవుర్పింప "దురాత్మా! నాశాంతము నీకుమఱింత బొగిరుఁ బురికొల్పెడినో! ఛీ! నాయెదుట నిలువకుమ"ని యింకనెద్దియో యనుచుండ రా జారాజబింబాస్య హస్తముంబట్టుకొనియెను. ఇందుమతియుఁ"గరభమునీంద్రా"యనియఱచి గుభాలున మూర్ఛిల్లెను. రాజంచుకయు జంకకయదియ యడరని యిరుగురు సేవకులంబిలిచి పసిండి చిఱుగంటలు మొఱయుజయధ్వజముగలఁ తనయరదమునాయత్తముచేసియందానెలంతుక నునుపుమని వారికానతిచ్చెను. మునికిమారు లాయిందుమతి యాకర్ణింపనధ్వని విని పరుగుపరుగునవచ్చి రాజున కెదురాడవెఱచియుఁబరమవైదికులు ఛాందసులునగుట సమయోచితముగఁ బల్కనెఱుఁగక రాజును గొంతడడివు వేఁడి బతిమాలి యతఁడియ్యకొనమిని నోరు నెత్తిమోఁదుగొని జన్నిదములఁదెర్పించుకొని యంగలార్పసాగిరి. ఆయరదమునఁ దాను గూర్చుండి శిశుపాలుఁడు స్కంధావారమెల్ల బయలుదేఱవలయుననియానతిచ్చి తేరుసాగఁదోలుకొని పోయెను. సేనలన్నియు నారాత్రి యానందాశ్రమముఁ బాసియరిగెను.

అంతట నాఁలుగవనాటి సాయంకాలముసకు జాబాలికృతమగు జన్నమునుండి కరభుఁడు వచ్చునప్పటికి, గురువు తన్నేమనునో యను భయమున నొకఁడు దేశాంతరము పాఱిపోయెను. రెండవవాఁడు పాణిములఱచేతనిడుకొని కరభునిఁ గాంచినతోడనె బారుమనియేడ్చి యచ్చట జరిగిన వృత్తాంతమంతయు సవిస్తరముగ నివేదించెను. మునిపుంగవుఁడు శిష్యులభోగతనమునకు వగచి రాజుమోఁచుప్రసము

నకలిగి, బాలికయబలభానమున కించుక దుఃఖించి తనలో నిట్లని వితర్కించె. "కటకట! పరిశాంతములుఁ బవిత్రములునగు తాపసాశ్రమములె యబలలగు స్త్రీలకు క్షేమము నొసఁగికున్న నిఁక నరక్షితులగునేమమెందుండును? రాజధర్మముండలి పెద్దలు పురుషులవారిం పసమర్థులు. ఈ నాశంకణముఁ బొచ్చి నా పాణిబంధుని భాలను రక్షింప నేరని నాజన్మమేల. ఇది కలిద్వాపర సంధియగుట రాఁగలకలివురుషునిచ్ఛాయం బర్వుటచే న్యాయపరిపాలకులగు రాజులకుఁగూడ దుర్బుద్ధులు పుట్టుచున్నయవి. ఇపుడు నేనలిగితినా చేదిపురము భస్మమగునట్లు, శిశుపాలుఁడు నిర్మూలమగునట్లు, జగతినిరాచపురుగులేకుండ నట్లు శిశుయింప నోపుదును. ఆ యుగసంధిపోవ్యయము సేయుదేల. అదిగాక శిశుపాలుఁడేవానిచేత నిహతుఁడగునట్లు మున్నశరీరవాణిపలికె. అచిరకాలమున నదియుఁజేకూఁరును. హా! శిశుపాల! నీ యాయువు తీయనుచుచేతనేమురులకుఁగూడ నెగ్గులు దలపెట్టుచున్నావనుమా" అని యొక శిష్యునిఁబిలిచి నత్సా! నీవు చేదిపురికిని బోయి శిశుపాలుంగాంచి నాపలుకులుగా నిటులుచెప్పుము. "రాజా నీ సాహసము నీకుమేలు నాపాదింపదు. ఇందుమూలని నీవుబలిమిచేనింటికిఁ గొనిపోవుట మృత్యుదేవతను నీగృహమునకుఁ బిలుచుటజుమీ. ఆమెనన్ను నమ్మి మాయాశ్రమముంజేరినది. శ్రేయఃకాముఁడవేనిజలిపిన దుష్కృతమునకుఁ బశ్చాత్తప్తుఁడవై శివేనిఁగొంతకాలము బ్రతుకఁదలఁచితివేని నాసమ్మతియు నామెసమ్మతియును లేక నీవాభాలఁ బెండ్లియాడఁ దలపెట్టకుము. మునులతోడి పగలు త్వరలతోడి సగసములుసుమీ! కరభనిమాట లన్యములుగాఁ దలఁపకుము" అని మఱునాఁడుదయమున నావసుగుఁబొంచి పరిత్యుత్తరమున కెదురు చూచుచుండెను.

## ఇరువదవ పరిచ్ఛేదము.

అట గిరినిర్జనమున నాగవల్లి యిల్లువెడలి యేరికింగానరాక యెందేనిఁ జనుటయు సిగ్గగ్నిశ్మశానసమంబుగాఁ దలఁచి యిల్లాలికుం దెలియకుండుటయు జగాగంధుఁడు దన్ను వరించినవనిత్వమని జనకుని బలుమాఱు బీసించుటయుఁగలంచి యాగ్నిహోత్రమయశాలారాత్రిములు హోమము నిర్వియుక్తంబుగాఁ జిక్కి-శల్యమై చూచువారికిఁ గార్యమునకు భయమొందుచున్నుండెను. రాగలతిక యెన్నివిధములు నూహార్చిన నామె యించుకయు ధైర్యమూనఁజాలదయ్యె. గిరిశోత్తమ కళానందునిపై వలపునిలిపెనని చెలులనుడుగ విని చంద్రికాలుఁడు కళానందునినిమిత్తమరయుమ రాజులలఁ దనకుఁగీడుమూఁడుగని యాతఁడు దేశాంతరమునకేగుటకుఁ దనాలకించిరాఁడనియుఁ గూతురుదక్కదనియు నిశ్చయించి భారము దైవముపైఁ బోపి దినములు గడుపుచుండెను.

ఒక్కనాఁడురాత్రి యింటనంతఃపురాధిష్ఠానమున నిద్రించుచుండ సౌందర్యతిలక నిద్దురలోనుండి యులికిపడి లేచి "యక్కటా! రాగలతిక ఏమిసేయుదునే. ఇంకను మేలుకొనవైతివే" యని యెలుఁగెత్తి పిలిచి వెక్కి-వెక్కి- యేడ్పున నారంభించెను. రాగలతికయు నదరిపడి లేచి రోదనముఁజేయఁ గారణముదెలియమి వీఁపుపైఁ జేయివైచి చఱచి భయపడవలదని సందిటఁజేర్చియనేకభంగుల దుఃఖకారణముందెలుపుమని వేఁడుకొనియెను. ఆశాంతవచనములఁ గొంత యూరడిల్లి యబ్బాలిక మెల్లమెల్ల నిట్లనియె "ఓసీ! రాగలతికా! యేమనిచెప్పుదును. నేఁడు పాడుకలఁగంటిని. హృదయేశ్వరుఁడు కళానందుఁడు భువనమనోహరమగు తనతోంటియాకృతిఁ గోలుపోయి కడుమాసిన పాతచీరలుగట్టి నాయెదుటనిల్చి యుచితాసనమునఁ గూరుచుండు

మని నేనెంత వేడుకొనిన నామనవి నిరాకరించి దూరముపందుండి నన్నుద్దేశించి యిట్లనియె. "ఓ సౌందర్యతిలకా! నీవునాహృదయేశ్వరివి కావు. నీకు నాకు ఋణముతీరినది. నేనుపరరాజులచేతం బిక్కినాడను. ఏల్లియో నేడో వారునన్ను యనుప్రయత్నము కిడ్నాగావించుదురు చున్నారు. కడసారి నిన్నొక్క జూడగోరి యిటనచ్చితిని. నా చేయుయుపకారము" అనిచెప్పి నడివసి నడచి మరలవెనుకకువచ్చి నాపై నీకుగల యభిమానము ప్రతిహీనయగు మాముదుసలిత్తల్లిపై నిల్పి యా మెంగనిపెట్టుచుండుమని నాపార్థనయనుచుఁ జెప్పెక నచ్చోటు వీడా సెను. అయ్యో! నన్నుబిగ్గరగౌగిలించుకొనవే. పిడుగులఁబోలు నాను డువులిస్పోటికిని నాగెవిందబడుమన్నట్లియున్నవి. ఆభయంకరాకార మిప్పుడు నాకన్నులఁగట్టినట్లియున్నది. ఓసీ! నామాటనమ్మవుగాని మునుపటి కథానందుఁడేగాఁడే.ఆమధ్యపులోకమున్మధునికంత మాయమోపెట్టునచ్చినదే! హా! నాపుణ్యమెంతలో మటికియొకలాగైనదే! అని వెండియు సంగలార్చుటయు రాగలతిక కన్నీరు తనకొంగున దుడిచి వీడినకొప్పుసవరించికట్టి బాలా! నీవాకబేలవు. కలనిజమగునా! స్వప్న వృత్తాంతము లొకప్పుడు మున్నుమనమెన్నఁడుఁ గనివిని యెఱుంగని విగానుండును. ఒకప్పుడు పూర్వదృష్టములుగ నుండును. ఎట్లయిన సవి నిజములనివగచుట యెండమావులలోని నీరు నెట్లుతానమాడుదు నని వగచుటగాదె! యన నాగుణోత్తమ యిట్లనియె. ఓసీ! కలలు సాధారణముగ సబద్ధములని నేనెఱుంగుదును. కాని యిందేదియో నిక్కమున్నదని నాకుభయముకలుగుచున్నది. కొన్నిపాపకలలువచ్చి నల్లెవచ్చి యన్నంతపనిఁజేసితీరును. ఇఁకనా కానారాయణుఁడేదిక్కు. నాకా యదుటింకనుబోలేదు. నేనిదురించువఱకు నాపైఁజేయివైచి కొని యుండుమని యామె యించుక కన్నుమూసి తెరుగ భయంపడి లేచి మరలఁబండుకొని యెట్టకేలకు నిద్రించెను. రాగలతికయు నామెం కుఁ గునుకుపట్టిన వెనుక మేనువాల్చెను.

మఱునాఁడుదయించు రవితనిద్దురచేతఁ గల్గిన బడలికచే సౌందర్యతిలక మేలుకాంచునప్పటి కించుక పొద్దువోయెను. ఆమె లేచి నిలువుటద్దములోఁ దనమోమ్ము జూచుకొని వేణీసవరించుకొనుచుండ రాగలతిక పరుగునుపుగ వచ్చి "అమ్మా! ధారుణీదేవిగారు మిమ్ములఁ జూడఁగోరుచున్నారు. అప్పగారితోఁగూడ నామెయిల్లనచ్చుచున్నది." అనినిలికెను. గుణోత్తమ తిరిగి చూచునప్పటికిఁదండ్రియు ధారుణిని వెంటఁబెట్టుకొని మెల్లఁగ మేడమెట్లెక్కుచుండెను. వారు నెమ్మదిగ లోనికరుదెంచుటయు, సౌందర్యతిలక యెదురుగాఁజని యా దేవిపాదారవిందములకు వందన మొసర్చెను. ఆమెయు గద్గదకంఠయై యనురూపరమణునిఁ జేబట్టుమనిదీవించె. అనంతరము రాగలతిక వేసిన పీఠములపైఁ జందిపాలుఁపును ధారుణియుఁ గూరుచుండిరి. తరువాత వాఁడిట్లు మాటలాడిరి.

ధారు—బిడ్డా! సౌందర్యతిలకా! నిన్న నేను చూచి చాల దిమ్మలయినది. ఈ గుణము నెన్నఁడు నాకన్నులు నిన్నుఁగాంచి యూసందించుటకు సమయమబ్బునయ్యె. ఎల్లప్పుడును నిన్నుఁజూచుకొను భాగ్యమిఁక లభ్యమేలేదు.

చంద్రి—అమ్మా! మిమ్మునచ్చిన ఒసిదోమి? ఆయుష్మంతుఁడగు మనకి ళానందునిజాడ యేమైనఁ దెలిసినదా?

ధారు—నాయనా! అంతటిభాగ్య మీమందభాగ్యురాలి కెట్లుకలుగును. మీకేమయినఁ దెలియవచ్చిననాయని యడుగుటకే యిటువచ్చితి. తెలిసెనేని నాకించుక యెఱుఁగఁ జెప్పుము తండ్రీ!

చంద్రి—అమ్మా! నీకుమారునిసంగతిగూడ నేనునెఱుఁగను.

ధారు—హం కుమారి! ఎన్నఁడిల్లువిడిచి యెఱుఁగవు.ఎండక న్నెఱుఁగని సుకుమారుఁడవు. అఁకలి దప్పికల కెటులోర్చుచుంటివో. వేళకుఁ బట్టెఁడోగిరము నించుక దాహవనీరునిచ్చి నిన్నాదరించువారె

వ్వరు? ఏయడవులలో నేచెట్టుపుట్టలకిందఁబడి మూర్ఛిల్లిలివో, ఏద య్యమునీకుఁ గీడుసలుపునోగదా! ఎన్నఁడుఁ జలుమనవ్వెఱుఁగఁడు నీ మొగమింకఁ గాంచు పున్నె మీఘటమునకుఁ గల్లనే. ఏదుఃఖమొఁ గకపోయిన మీయయ్యయే పుణ్యాత్ముఁడు.

చంద్ర—అమ్మ! అట్లువాపోనకుము. అతఁడు కుశలియైరాఁ గలఁడు. అయినం బోవుచపు డెందుకొఱకు బయనమై యతఁడు న నియెనో నాకెఱింగింపుము. అక్కడికిఁ సేనకునిబంపి వెదకించెదను.

ధాత్రి—అయ్యా! ఈదేశాయాత్రికుమున్న గొన్నిదినములు మానత్స పరాయత్తచిత్తముతో నేరన్నమాటలు వినిపించికొనక తానన్నమాటఁ గ్రిమ్మరిఅనఁడు నొకవిధముగా నుండెఁడు. దానింబ ట్టియది సమయావనారంభ మగుటచే నెన్నఁడెయో మోహాంపు విచ్ఛిన ముల హృదయక్షేత్రిముఁ జల్లినపని యెంచుకొని యడుగుట యు చితము గాదని యూరకయుంటి. ఆంతఁ గొన్నిదినములు గడవ నొక్కనాఁడు మాయయ్య నిదురించుచుండుటయు నేఁ జేర్కనియుం టయు సంభవించినది. అప్పుడు మానత్సనిద్దురలో "సౌందర్యతిలకా గొరువంకయిదుగో" యని పలవరించెను. అది యాధారముగ నాతని చిత్తమిముద్దుగుమ్మయందుఁ బడిలెనిన సంతసించుచు ధన్యురాలన నుకొని నీతోడవియ్యమొందుకాల మెన్నఁడువచ్చుననియు, నుభయకు లపవిత్రియు రూపునగొనుమున సనమానయసగు సీమె నాకుఁ గోడ లైయిలుమెట్టు లెప్పుడనియుఁ జలుకయుఁ గొరువంకయులాగునఁ గొడుకుం గోడలును ముద్దుముచ్చటలతోఁగాపురముసేయఁగన్నులార ఱూచుకొని వారిల్లుదిద్ది నాకుపచారముజేయ సుఖంచుకాల మెన్న డు గల్గుననియు నెదుట చూచుచుండ సంతలో నొకవైపరీత్యము సంభవించెను.

చంద్ర—అంతట వచ్చిన వైపరీత్యమేమి?

ధారు.—అయ్యా! యంతలో సౌందర్యతిలకను జరాసంధుడు రణార్ణవుపకిప్పింప దలచినాడని యొకవార్త నగరిలోఁబొక్కెను. అదివిని మావాడు నిర్విణ్ణహృదయుడై దానికిఁ బ్రతికియసేయఁ గాఁబోలు, నుజ్జయినికిం బోయినట్లు నహమ్మా! యొకనెలకు వత్తునని నన్నొడఁబఱిచి చని యిప్పటి కాఱునెలలయ్యెఁ. ప్రపాపథగడియలో నిల్లువెడలెనో గాని మరల నిలుసేరలేదు. నాకుఁ గాలము సమీపించి నది. ఆయొక్కరుమారునిచేతిమీఁదుగాఁ గడతేఱుయోగము నాకు లేదు. అయ్యా! మీరెన్నఁడైనఁ వానివార్తవిన్న నాకు సర్వస్వముగ నెఱిఁగింతురుగాక.

చండి—అహమ్మా! అందులకు సందియమేమి? అతనిరాక నాకుఁగూడ నపేక్షితమేగద! కిళానందుఁడు చండిపాలున కన్యుఁడుగాఁడు.

ధారు—ఆవాత్సల్యము వానిపైనుంచుము. వాఁడుచండిపాలైన పిల్లవాఁడు. ఇఁక నేనింటి కరిగెదఁ. నాకుసెలవిమ్ము.

అనిలేచుటయు సౌందర్యతిలక యామెకు నెండియు సమస్కరించి యాశీర్వచనములఁబడసి యామెను వీడ్కొనియెను. చండిపాలుఁడాపెకు సాగనంపి యామెకుఁ దనకుఁదటపడిన సంభాషణముంగూర్చిచపలలోఁదానుఁ వితర్కించుకొనుచుండెను. అవ్వల గురూత్తమ చాగలతీకంజూచి యోసీ! పాపము! ఆకర్ణవిని మనకే యింతజాలిగనున్నది. గల్లిపాణిమెట్లున్నదోగదా! ఆహాహా! నెచ్చెలీ! నానిమిత్త మామనుమారుఁడెంత కష్టమునొందుచున్నాఁడే! ఈమహాదేవికిం గోడలనై యాతనిచెట్టఁబట్టినట్టి యదృష్టము నావంటిదానికిఁ గల్గుటరిది. కొఅనోములునోచి యొక్కఁడు ఫలములు గోరఁదగునా! యనివేడి కన్నీరుదారగ వగవసాగెను. అనంతరము రాగిలతిక సమయోచితములగు వచనరచనల నూరార్చి భోజనంబునకుఁ దోడ్కొనిపోయెను.

## ఇరువదియొకటవ ప్రకరణము.

రణార్ణవుఁడు మొగిలియాకుజాబుఁ దిసకుఁజూపిన నాటఁగోలె జరాసంధుఁడాగ్రింధక ర్తవరెఱుఁగఁగోరి యెన్నఁగోని జతనము లుసేయఁదొడఁగెను. మొట్టమొదట ననుమూసము జయసేనుఁడా కుట్రిలోనివాఁడని యూహనినెమ్మది నుదయించెను. గాని యూరాకూ మరుని మతిభ్రమణము నొందుటవిన్నపడిన మగధరాజు నిరపరాధిని జెఱసాలనుంచితిఁగాబోలు ప్రైవసహాయని యప్పుడిప్పుడు చింతిలుచుం డెనువాఁడు. లదియునుం గాక జయసేనునియిల్లాలు భర్తదురవస్థ కు బెంగిఁగొని పరిణావశిష్టయైయున్నది సేవకులవలనవిని యూపర మపతివ్రిత నంత మనస్తోభంబుపాలు చేసినందు కాయుసుఱు తస కుం దనవారికిఁ గలుగకున్నేయని మొగిప్పుడు వగచుచుండును. ఇది యిట్లుండ రణార్ణవుఁడు సౌందర్యతిలక నిప్పించి పెండ్లిసేయింపఁ దలంచుటచే నదియెట్లు నెఱవేఱునని రాజునిరంతరము నుపాయమున న్వేషింపుచుఁ జందిసాలుని మనసు నొవ్వకుండ రణార్ణవుని భోక్తృభంగముగాకుండ మెలఁకవతో వర్తింపవలయునని నిశ్చయించెను. కాని సౌందర్యతిలక చిత్తము కళానందాయత్తమైనట్లు కర్ణాకర్ణినాలకించి యూకన్నియ నన్యునకిప్పించుటచే నాతనిమనసు చివుకుమను ననికొంత తలఁచుచుండెను. ఈతలపులన్నియు ముప్పిరిగొని నెమ్మనము నమ్మలికమ్మున ముంప నొక్కనాఁడు మగధరాజు తామరాకులోని నీరు చందమున డెందము కుదురుపఱ్ఱెఱుఁగక సంచరింపఁ డనయంతఃపురమునఁ గూరుచుండి మగధరాజ్యలక్ష్మీ భావిదశం గూర్చి యోచింపుచుండ సర్వస్వతంత్రుఁడగుటచే రణార్ణవుఁడు తలుపులందెఱచి లోనఁబ్రవేశించి జేనియెదుటఁ జేదోయి మోడ్చి నిలువం బడియెను. జరాసంధుఁ డెప్పటివాత్సల్యముతో వానిఁగనుఁగొని

"కుమారా! యిటురమ్ము. కేతకీదళమున లిఖించిన మహాపాతకునిజాడయేమైన దొరకినదా" యని పలుకరించెను. రణార్ణవుఁడును వాని ప్రక్కనున్న యొకపీఠముపైఁ గూరుచుండి దేవా! యెన్నిభంగుల నాతపమంతయు ధారవోసి నేఁగనుంగొనుచున్నను నాకావంతయు బాడ కాసఁబడదయ్యె. ఐనను నేఁడు దాని కొక్క నిరపాయమైన యుపాయము నూహించినాఁడ. వినుండు, ఈగిరిన్రజపురమునఁగొన్ని దినములనుండి యొకవింత జరుగుచున్నది. సార్వతీదేవి యనతారమని పౌరులచేత మితిమీఱుచుట్లు కొనియాడఁ బడుచున్న యొకయోగిని మనపురముఁ జొచ్చినది. అదిమొదలు మనసగర మట్టుడికిన ట్లుడుగుచున్నది. ఎట్టిప్రశ్నలు నెవ్వరడిగిన వారికెల్లఁ దగినయు త్తరములు నొసఁగునఁట. ఒక్కప్రశ్నమునకేని తప్పుఁ జెప్పియెఱుఁగఁదట! గిరివ్రజపురవాసిగాక మగధదేశము వసించువా రనేకులు కపుమార్గాయాసముల కోర్చినచ్చి తమమనోరథము నామె నడిగి సంతుష్టహృదయులై చనుచుందురు. రాత్రులయందెకాని పగటివేళనాపె యేప్రశ్నమున కుత్తరము నొసంగదు. రేలయిన నేరికంటఁ బడక యొకగదిలోఁ దలుపు మూసుకొనియుండి యావలనుండి యడుగువారికుత్తరము లొసంగునఁట. అది యేమిమహిమమో నేనెఱుఁగనుగాని యామె గుమ్మముముందిసుక వేసిన రాలకుండునట్లు జనులు గుంపుగూడి యుందురు. ఇమ్మొగిలిరేకు నామెకుం జూపి దీనికర్తయెవ్వఁడని యడిగిచూచెద. దాన నంతయుందేలునని రణార్ణవుఁడు పలుకుటయు రాజు చిఱునగవు నగి నీయిచ్చనచ్చిన తెఱంగునఁ బ్రవర్తింపుము. ఎట్టులైన దానిఁగినుగొనుటయె మాకావశ్యకము. అందు సఫలీకృత మనోరథుఁడ వయ్యెదవేని నికోరినమేలు నీ కొనర్చెద" నని తాత్పర్యము జేసెను. నిరాశయను గ్రీష్మమున నెండిన రణార్ణవుని హృదయలతిక యీవాక్యామృత వర్షమున వెండియుఁ బ్రపుల్లత

నాతఁ డత్యానందముతో నిట్లనియె. తండ్రీ నాకు నీవొనర్పఁ దగిన దియు నేను నీవలన నపేక్షింపఁ దగినదియు నగు మేలు సౌందర్యతిలక కేలువట్టించుట గాక వేఱొకటిలేదు. అక్కన్య కళానందునిపాలగునని శోఁచెదను. చంద్రికాలుఁ బెలుచనంటి నీగోనెట్లయిన వియ్యమందునట్లొడంబఱుపుము. ఈకార్యమునకునాకాశాభంగము వాటిల్లెనేని నీపాదావలంబులపైఁబడి ప్రాణములు విడుతువాఁడను. ఇంక వేఱుగతిలేదు. కావున నీవు యుక్తిచ్ఛక్తిని వినియోగించి నామనోరథసిద్ధిఁ జేయవలయును. ఇంక నేఁదరిగి నాపనియత్నము నుండువాఁడ" నని ముకలఁగొని నాతఁ డడుగులటయు జరాసంధుఁడు రెండు నిమిషములు వానిపోయినవలనుఁజూచి తన నెమ్మనమున నిట్లువితర్కింపఁజొచ్చెను. "ఏసితనమునుండియు వీనిం బెనిచినకతమున నీతనిముద్దులన్నియుఁ జెల్లింపకతీరదు. ఈతనినిమిత్తము చంద్రికాలునికోమొగముఁ జెంపకొని ముచ్చటింపవలయును. అతనికూఁతురు సౌందర్యతిలక కళానందుని వలచినదగునట నిశ్చయించితిమి. ఆమె రణార్ణవుని మెచ్చదు. చంద్రికాలుఁ డాయలరుఁబోఁడిని రణార్ణవునకు మనఃపూర్వకముగ నొసంగఁడు. తల పెట్టుక వెనుక బలిమినైనఁ గపటోపాయమునైన నామించుఁబోఁడిని హరించి పెండ్లిసేయకి నేరుమానను. సాపరాధియో నిరపరాధియో యెఱుఁగక జయసేనునిఁ జెఱసాలనుంచినందులకు విజయసేనునికుటుంబమును, సంపూర్ణముగ నొండొరుల డెందములు నాటుకొనినమోహలతఁ దెగింపి సిద్ధమైన పెండ్లి విఘ్నముగావించినందునఁ గళానందునికుటుంబమును, గతినోక్కలచే నొప్పించి తనకూఁతు నపహరించి రణార్ణవునికి వివాహముఁజేయుటకుఁ జంద్రికాలుని కుటుంబమును, నాఁడు బగతురకొలములోఁజేరుటనిశ్చయము. మఱియు వారింబట్టి వారిచుట్టములుఁ బక్కములు సెయ్యి రాప్తులు బిచ్చయులును మాపైఁగత్తికట్టుట తప్పనిపని. రాజధానిలో స్వపైక్ష

న్యాకలహాము గలుగుటకనకాశమొసంగుట పగితురకుఁ దనలోతుఁ
దెలియఁజేయుట యని రాజనీతిశారదులు వాకుచ్చుటయెఱిగియు
విధివశమునఁ బుత్రివాత్సల్యముఁనో యిందుఁ బ్రవేశించితిని. కాని
సంధసంధనుఁ డీగట్టు హేలియకుండ బాగ్రహ్మపట్టవలయుఁ. అగా
సంధుఁడు రాజనామాత్యమునలెనె యింత లాతులకు జంకునే యని
మీసముపైఁ జేయినైచి తలయూచిలేచి యిట్టట్టుఁజూచి నేనకు
నొక్క నింబీలిచి చండిపాలుందోడుకొని రమ్మని యాజాపతిచ్చె. రాజు
మరస్సుకన్న నెక్కుడు వేగముగఁ జండిపాలునిగృహమున కానే
వకుఁడు పఱచి తనస్వామికూపఱిం దెలుపుపుటయు నతఁడు పరమున
నొక్కించుక శంకించి కాండ్రకనేపఱికి ధైర్యముదెచ్చుకొని దైవిక
ములు మరమురందు మానికిముగాదోచి పిదప శ్లోకపరిణామము
లగునని నిశ్చయించి యూనేవకునితో బయలుదేరనచ్చెను. నిమ్నశ్రే
ణిగు వంశమునఁబుట్టియు సుప్రసిద్ధమగు సచ్చరితఁబట్టియుఁ జండి
పాలుఁడు రాజుచే నెల్లపుడు గౌరవింపఁబడుచుండెడువాఁడు. కావునఁ
దనకు మున్ను నడచిన మర్యాద నడచునోలేకో యని చూతఁడు భ
యపడెను. కాని మగధరాజాతనిం దొంటికన్న మిన్నగఁగావించి
కూరుచుండఁబెట్టి యథోచితములుగు కుశలప్రశ్నములఁజేసి మగధ
రాజ్యవిషయము నెంతయుముచ్చటించి ప్రసంగవశమున నిట్లనియె.
నెచ్చెలీ! చిన్ననాఁటఁగోలె నీవు రాజ్యతంత్రములయందు సైరోము
లాగునఁ దోడుపడుచుండ నీశోడఁగల నెయ్యమునకుం దనివోక చు
ట్టరికము నేయవలయునని కోరుచున్నాఁడ. కలదుగదా భువనైక
సుందరియగు సౌందర్యతిలక నీకూఁతురు. ఆముద్దుగుమ్మసోయగము
బుద్ధినేర్పు విసుటచే నాకుఁ గోడలుగ నబ్బాలిక నొనర్చుకొనుట కెం
తయు నభిలాషపొడమెను. అయిందిచిత్తము కళానందునిపైఁ దవు
ల్గొనినదని వినినాఁడ. చక్కఁదనమున, బాహుబలమున నాతని

కీడువచ్చువాని వేఱొకనిఁగానవా? తన గరువంపుఁజేష్టలచే రెండు మూఁడు సారులు నాకలుక వొడమించుట నీవెఱుంగుదువు. మీకుఁ గడుంగూర్చువాఁడు సర్వవిధములఁ బూజనీయుఁడునాకాశ్మీజుఁడుగాఁ బ్రణాళివుఁడు నీకభ్యుఁడుగానోపు. నాదిదాంపత్య మనుకొల్మను సౌఁగు. నీకుఁ జీవియ్యము నాకుం బరమాన్నము. మిత్రమా! నావచనంబు లన్యంబులుగాఁ దలంపక నీకుఁ బ్రణాళివునకుఁ గానంగుము". అనినొక్కి చెప్పుటయుఁ జంద్రపాలుఁడు భయమును మోమోటమును దన్ను మాఱువలుకనీకుంటచే గార్యనిశ్చయము సేయనోపక నాలుగుదినములలో మీకుత్తరముఁ జెప్పెద. నాకుఁ బ్రస్తుతము సెలవొసంగుడని బ్రతిమాలి యాతని యనుజ్ఞవడసి యంతిపురిఁ బోసి బయలుదేఱి యిలుసేరెను.

## ఇరువదిరెండవ ప్రకరణము.

అట్లు ప్రణాళివుఁడు మాగధునియొద్ద సెలవుగైకొని మున్ను జయసేనునియింటనుండి తాను సంగ్రహించుకొనివచ్చిన మొగలి యాకుజాబుఁజేకొని గిరివ్రజపౌరులచే నత్యంతమును గొనియాడఁబడుచుఁ దిగ్గనవేదియని పేరుగన్న యోగిని యున్నమఠమునకుం జనియెను. చనునప్పటికి సాయంకాల మగుటయు యోగినిమఠము ముందు జనులు వేనవేలు గుంపులుగూడిచొచ్చుట కెడమునొసంగి ప్రణాళివుఁడు యసమయమనియు నట్టికార్యకార్యములురహస్యముగఁ బ్రవర్తిలుట యుచితమనియుఁ దనమనమునఁ దలపోసి వెనుకకు మఱలిపోయెను. యోగినియు నిజతపోమహిమచేఁ దన్నుఁ బ్రశ్నములడుగవచ్చినవారికందఱి కుచితములగు నుత్తరములు నొసంగి సం

తృప్తమనస్కులఁజేసి యనిపి మరల స్నానమాడి భవానీచరణరాజీవములఁ గుంకుమతోఁబూజనేయుచుండెను. అప్పటికి రెండుజాముల రాత్రియగుటచే రాజవీథులు నిశ్శ్మానష్యములయ్యెను. చండశాసనుండగు జరాసంధునిభయమున మూగ్గురుగైకొన్నదో యన్నట్లు రాజభటులును వేగులవాండ్రును నగరమంతయుఁ దిరుగుచు నారాత్రి జరగునసంగతులను స్వామికి నివేదింపఁజూచుచుండిరి. అంతలో రణార్ణవుఁడు జరాసంధుఁడుం దనకు గారాము పెంపున నొసంగిన మనోభూషణములనన్నింటిందాల్చి విలువయెన్నరాని నలువలుగట్టి కుడిచేతఁ బదునుశాకు నెడమచేత మొగలితేకుంబూరి హెల్లనిగుఱ్ఱముపైనెక్కి యోగినీమరియున కరుగుచుండెను. రాజభటులచే నివారింపఁబడక వేగులవాండ్రిచే బరీక్షింపఁబడక మిరియున కరుగుచుండఁగనప్పటికి యోగినియొద్దనుండు పరిచారిక యరుగుపైనిలువనడచి యీపురుషుని జూచి విషయముతో నొకసీరిమునైచి వానిచేరసి యోగినితోమనవి యొనర్ప లోనికిఁజనియెను. పరిచారికతోనామెయించుకమచ్చటించి మరలనామె నీవల కంప నదినచ్చి "దేవా! మీరువచ్చినపనియేమో యడుగు"మని యోగిని నాకానతిచ్చినది. చాలప్రొద్దాయె సత్వరమె సెలవొసంగుదురేని మాదేవి నిట్రికుంజనియెడు" నన రణార్ణవుఁడిట్లు లనియె. మగధమహారాజు జరాసంధుఁ డీమెయొద్దకు సన్నతిరహస్య మగురాజకార్యముమీఁదనంప నేనిందునచ్చితిని. మీదేవి నాతోడఁ బ్రత్యక్షముగ సంభాషింప సనునగునేని యటుసేయుట యుత్తమోత్తమము" అని యింకనెద్దియో యనఁబోవుచుండఁ బరిచారిక వాని మాటకడ్డమువచ్చి "చాలుచాలు! ఆదేవి కొమ్మలదిరిగినవారితోడనే మాటాడదు. రాగాదుల జయించిన మునీంద్రులకైన వసుంధరయంతయుఁ బాలించు చక్రివర్తులకైన దర్శనంబొసంగదు. నీబోఁటి సామాన్యనకా" యని మండలించెను. చోటుగానిచోటఁ గానిపట్ల

బట్టుట కార్యభంగమునకు హేతువని జంక యెప్పటివలె నీముఖము ననే యుత్తరపరిత్యుత్తరముల జరిగనిమ్మని యూరడుతరపని నిట్లని విన్నవించుకొనెను.

"మగధరాజున కపాయముజేయుచిలుచి కొందలు కుటిలాత్ములు దుస్తంత్రములు పన్నుచున్నారు. వారికుట్రలపైపైయుం బోలె మాకు వారిజాబొకటిపంపిరి. కాని యెవ్వరాలేఖను లిఖియించియుందురో యెఱుగజాలకున్నాఁడము. ఈయదియే యూమొగలియాకుఁగాబు. దీనినామూలాగ్రముగ మీరుచిత్తగించి వ్రాసినదురాత్మునిపేరు మాకుందెల్పి మగధరాజ్యమును మహారాజును రక్షింపవలయును." అని పరిచారికచే నామొగలియాకునలోనికంపెను. యోగిని దీపమును భాగుచేసి దానిమొదటినాఁబుంజదువుకొని యందలి పరిత్యక్షరమునకును మితిమీఱిన యూనందముకొందుచుఁ జదువుటముగియఁగనె మరల రెండుమూఁడు సారులు చదివి కొండొకవడికిట్లని మెల్లమెల్లలోనినుండి పరిత్యుత్తరమిచ్చెను. "ఈజాబున కింత కలవరమొందవలసివచ్చెనేమి? మీరుంగిట్టనివాఁడు, విదేశమునన్నవాఁడు యువతీమోహమునఁ దవ్వుల్కొన్నవాఁడు దీనిని వ్రాసియుండనోపునని విస్పష్టముగాఁ దెలియుచుండ మీరింతమూర్ఖులై యోచింపనేరకుంట నాకక్కజముగనున్నది. అయినను మీయూహా నిజమగునో కల్లయగునో యనుసందియము మీకున్నదిగావున మూఁడునాళ్ళలో వానిపేరును వానియున్న తావును మీకెఱిఁగించెదను. ఒకవేళ నీనిజ్ఞ యుఁగి నాకు సాధ్యముకాదేని నాకుఁగల యద్భుతదివ్యశక్తిచే గైలాసమున కరిగి శాంకరీముఖమున నదియెఱిఁగివచ్చిమీకుఁదెలిపెద. జరాసంధుఁడు భైరవపూజాధురంధరుఁడగుటచే మహాకాళికిని మహేశ్వరునకును వానియందుఁ బుత్రీవాత్సల్యము. నేను గైలాసమునకరిగినపుడెల్ల భవాని యీతనిమాటయె చెప్పుచుండును. భవానింబట్టినాకు

మగధరాజ్యమన్న నింతింతయనరానిపట్టము. అయిసను మాకిందొక్క సంశయమున్నది. జరాసంధుని రహస్యముల నీవెఱుఁగఁదగిన చుట్టమవో, టక్కరితనమున నాతనిరహస్యముల నెఱుఁగ నీవంకఁబెట్టుకొనివచ్చిన పగతుఁడవో నాకు నిజము దెలియకున్నది. కావున నీకారహస్యములఁ దెలుపవచ్చునని నామనంబునకుఁదృఢ విశ్వాసము గలుగునట్లు జరాసంధుని వ్రేలియుంగరము నాచేవాలుగఁ దెమ్ము. ఆవల సంతయు శుభమగును."

ఆపలుకులు చెవినిబడ రణార్ణవుఁ డామెమహిమ కచ్చెరువడి యీవలనుండియె వందనమాచరించి యెట్టులైన నాయుంగరమును మఱునాఁడుదయమునఁదెచ్చియిచ్చుటకొప్పుకొని సంతుష్టహృదయుఁడై యింటికిఁజనియెను. అనంతర మాయోగిని యాలేఖను మరలమరలఁ జదివి తలయూఁచి "హుఁదురాత్మా! నేటికిఁ జిక్కితివిరా! పాపాత్మ డెన్నఁటికైన నఁ జిక్కకపోవఁడుగదా." యని చానిం బువ్వలసెజ్జలోనుంచి పరిచారికయుఁ దానును నాఁటిసంగతులు ముచ్చటించుకొనుచు నిద్రించిరి.

పొద్దుపోయి నిద్రించుటచేఁ బాలినంతనిద్దురయుండమి రణార్ణవుఁడు కన్నులు నులిమికొనుచు బద్ధకముచే నొడలువిఱుచుకొనుచు నావులించుచులేచి చీఁకటి వీడకమున్న రాజగృహమునకరిగెను. రణార్ణవుని సందేశమేగతిఫలించినదోయెఱుఁగఁగోరి పెందలకడమేలుకాంచి జరాసంధుఁడు వీనికొఱకెదురుచూచుచుండ నింతలోరణార్ణవుఁడువచ్చి నమస్కరించి యెదుటనిల్చె. జరాసంధుఁడు యథోచితముగవాని నాదరించి యోగినీవృత్తాంతమంతయు వినఁగోరనాతఁడుపూసగ్రుచ్చినట్లు జరిగినకథయెల్ల తూచాతప్పకుండ విన్నవించి యామెమహిమలు వేయినోళ్ళఁబొగడి, యుమామహేశ్వరులకుమగధరాజ్యముపైఁగల యభిమానమునవక్కాణించి తమకార్యము నిరభ్యంతరముగనెఱవేఱునని

ధైర్యముతో నుండెను. జరాసంధుఁ డాసంభాషణమంతయు నాలకించి యించుకసేపువానితోఁబలుకకయోజించి యెట్టకేలకు "కుమారా మనకుఁ గిట్టనివాఁడు దేశాంతరమునున్నవాఁడు, యువతీమోహముఁ జిక్కినవాఁడు, నెవ్వఁడైయుండవచ్చును? ఈయర్థమునకుం దోఁచకున్నది. కళానందుఁ డూరనున్నాడా? ఈనడుమజాడలేదేమి?" యని యడిగెను. రణార్ణవుఁడును వెంటనే "కొంతకాలమునుండి యూరలేఁడుసుఁడీ" యనియుత్తరముసెప్పి తనలోనిట్లని వితర్కింపసాగెను. "కళానందునిపైఁ రాజునకే యనుమానముతగిలినది. సౌందర్యతిలకకాకళానందహతకుఁడు మనోహరుఁడగుటచే నెట్టులైననాతనిఁ గడతేర్చిన పట్టమున నాయిందువదన డెందము నాపైనిలుపును. కాంచన మంత్రికుమారులు నేనునుంగలసి యాదురాత్ముని నిదివఱకేరహస్యముగఁ దుదముట్టింపఁ గుట్రిలు పన్నినారముగాని యాతఁడపుడూరలేమి నది సాగదయ్యె. ఈలేఖనితఁడే వ్రాసియుండు. వ్రాయకున్నవేమి? రాజునకాతనిమీఁదనలుకయొడమించితి. వాఁడు మరలనగరముఁబ్రవేశించినతోడనే వధియింపఁబడును. కాని తేనితోఁ గాలానుగుణముగ ముచ్చటించి మనోభీష్టముం దీర్చుకొందును. ఏడపాయముచేతనైన శత్రునాశనముచితముగదా!" అనియెద్దియోమాటలాడఁబోవునప్పటికి రాజంతలో రణార్ణవా! పలుకవేమియని హెచ్చరించెను. అది సందుగా రణార్ణవుఁడుతన క్రోధమహానలయుచేఁ గళానందవంశోద్యానమును మసిఁజేయనిశ్చయించి యిట్టులనియె " దేవా! ఈసరికిఁగొన్ని మాసములనుండి కళానందుఁ డూరలేఁడు. ఆతనిజాడలెవ్వరు నెఱుఁగరు. ఇది యాతనిపనియై యుండుననియోగినీవచనముంబట్టి తోచుచున్నది. ఎట్టులైననాతనిఁబట్టి తెచ్చినగాని మనకు నేమముండదు, ఇదె నామనవి " యనుటయు మగధరా జామాటలువిని యెద్దియో స్ఫురణకువచ్చినవాఁడువోలె హా! తెలిసినది! ఆపాపాత్ముఁడు

వాసుదేవునిశోఁ గుట్టిలుబన్నుట కరిగియుండు రానిమ్ము. హాదురా త్మ! కళానంద! వాసుదేవబలరామసమేతముగ నిన్ను భూతబలి యిచ్చెదనుగాక! కుమారా! అయినను మనతలఁపు నిక్కువమోక్షల్ల యో మూఁడునాళ్ళలో యోగిని మనకువిఘ్నవింపకపోదు. ఒకవేళ న తఁ డాలేఖను వ్రాసియుండకపోయినను మనము నమ్మినఁదగినవాఁడు గాఁడు. కావున వాఁడు పురము విడిచియుంట శ్రేయస్కరముకాదు. సత్వరమ పట్టితెప్పించుట యెల్లవిధముల నుత్తమము. కటకటా! మగధరాజ్యలక్ష్మికిం జేటు మూడియుండనోపు. హా! హింసపడిచికు లార! దురాత్ముఁడగు వాసుదేవుని కౌటిల్యమున మీరొండొరులగతి దెలియకుండ నిధనముకొంది నన్నే కాకినిఁ జేసితిరికదా! ఇట్టిసమయం బున రెండుతెక్కలులాగున మీరలుండిన నేనాయాపవులకు జంకు వాఁడనే? ఇప్పటికైన నాకేమిభయము. అయ్యో! ఆలస్యమేల! పు ష్పకేతునియొద్దకుంబోయి మనవేగులవాండ్రికు మాఱువేసములువేసి ద్వారకకంపి యచట వాసుదేవుని యాలోచనలును గళానందునిజా డలును దెలిసికొనిరమ్మని పనుపుమనుము. అదియునుఁగాక సేనాధిపతు లలో నిట్లని నావచనముచొఁ దెలియఁజేయుము. వాసుదేవుఁడు తన వేగులవాండ్రిచుగూడ బహురూపవేషములతో మనపోరికంపును. వారిం గనుఁగొనుటలో మెలఁకువ యెంతయుఁ జూపవలయును. బిచ్చగాండ్రిని జాలినొండక మునులని బెదరక స్త్రీలని గౌరవింపక రోగులని సంది యమొండక మనపురమునఁ గొత్తమొగము కనఁబడఁగనె మాయె దుటికిఁ దోడ్కొనిరండు. అటుచేయనివారు ప్రాణమునకుం బాసిన వారని యెఱుఁగవలయునని చెప్పి యోగినికిమ్మని యామెకోరిన ప్ర కారము తనవ్రేలియుంగరముదీసి రణార్ణవునకిచ్చియనుప నతఁడేగి యోగిని కాయంగుళీయకము నర్పించెను.

## ఇరువదిమూఁడవ పరిచ్ఛేదము.

కూఁతురు రణార్ణవుఁడిమ్మని తనయేలికఁ మోమోటువడిచి తన్నడుగుటచేఁ జండిపాలుఁడు మిగులఁజింతాక్రాంతుఁడై యామాట యేటికిందెలుపక దీనాననుండై "రాజుతోఁ నేమని మనవి యొనర్చువాఁడ. దైవమా! గడుపు సమీపించుచున్నది. రణార్ణవునిపేరు మాఁగుటోత్తమ యేవగించు. ఈదుహితావివాహముకతమున నాకు మరణము సంభవించునని తోఁచెడును. అయినఁ గాదలంచినది కాకపోదు. ఈయన్యాయపుఁ నోక్కసారి యీనాఁడునన్నడిగి యీమెకిష్టమగునేని రణార్ణవుని కేలుపట్టుమని ప్రార్థించెఁ. ఇష్టములేకున్న నాకులాంతమైనను సరియకాని బిడ్డసుఖమున కడ్డువెట్టనని కొండొకనేపు తలపోసి కూఁతుతోడ్తికుఁ బోవసమకట్టి రెండడుగులు నడచి "సీ! నాజన్మమేల? ఎంతకఠినహృదయుఁడనోకద,కళానందునియందు డెందము వత్సకు నాటియున్నదని యెఱిఁగియు సర్వవిధముల నయోగ్యుఁడగు పురుషార్థమునిఁ వరియింపుమనియడుగ నాకునోరెట్లులాడు? మున్ను గళానందుని వేనోళ్లనుబొగడి నేఁ డేమొగముబెట్టుఁ? నిరణార్ణవుని విషయమై పరిసంగింతు. అక్కటా! బిడ్డయొద్దకుఁ బోవమానుదునా? కాదు కాదు. పోయిచెప్పెదను. అనినిశ్చయించి మెలమెల్లన మేడమెట్లెక్కుచుండెను.

కడచిన రెండుదినములనుండియుఁ దండ్రిమొగము దైన్యమును సూచించుటచే సౌందర్యతిలకయు నది తనవిషయమైన విచారముగ నుండనోపునని నిశ్చయించి తనమూలమున జనసీజనకులకుఁ గలిగెడు మనోవ్యాధికిం బొక్కుచు నందులకుఁ బ్రతిక్రియ నరయుచు నెంతయువ్యాకులము చానుఁగూడఁ నొంటిసాగెను. నాఁటియుద

యమున రాగలతికయు సౌందర్యతిలకయు మేడపై నొకచోటఁగూ
రుచుండి నిర్గమ్యము నాలోచించుకొనుచుండఁగా నింతలో సోపాన
ములమీఁద నడుగులచప్పుడు వినంబడియెను. వచ్చువార లెవ్వరో
చూతమని రాగలతిక యించుక తొంగిచూచుసరికిని మెట్లుదాటి
చందర్వీపాలుఁడు కొంతదూరమునచ్చెను. తోడనే యిరుపురును లేచి
నమస్కారముఁజేసి దీననలఁబడసి నిలువఁబడియుండ నాతఁడు తా
నొకపీఠముపైఁ గూరుచుండి బిడ్డలారా! కూరుచుండుఁడీ యని యాస
తియిచ్చి చేయిపట్టుకొని కూఁతు నొకపీఠముపై సమీపమునఁ గూరు
చుండఁబెట్టెను. సౌందర్యతిలక సిగ్గునఁ దలవంచి పెడమొగమై
యుండెను. రాగలతికయుఁ గొంతతడ వూరకుండి చనవు పెంపున
నిట్లనియె. "కెంపుదినములనుండి మీరు తొంటియట్టులుంటలేదు! మీ
స్థితిఁజూచి మాచెలియుఁ దదనుగుణముగనున్నది. మీమనోవేదన
బిడ్డల కెఱుఁగఁజేయఁ దగినవాడైన మేము వినఁగోరుచున్నారము." అన
వుడుఁ జందర్వీపాలుఁడు చిఱునగవుఁ దెచ్చుకొని యమ్మా! నేనుండ
నాయలమట తీరునదికాదు. మీరడిగిరికావున నామనోవేదనము నం
తయుం జెప్పెద నాలకింపుఁడు. మగధరాజ్యమున వసించుట పాపుల
పుట్టలోఁ గాఁపురముసేయుట. మొన్న జరాసంధుఁడు నన్ను బిలువ
నంపి బిడ్డను రణాఙ్గణమునకుఁ బెండ్లిసేయింపుమని నాతోడనొక్కఁ చె
ప్పెను ఇంతకన్న నాకు దుఃఖకారణమేది? అతనికీయవలసిన యుత్తర
మీవఱకే యొసఁగుదునుగాని వత్సతో ముచ్చటించి యవ్వలఁగార్య
నిశ్చయముఁ జేయదలఁచితిని. అమ్మా! నీమత మెఱింగింపుము.
రాజుమతమునకు వ్యతిరిక్తముగ నరిగినంతనె నాకుఁగల్గు పాట్లు నీవె
ఱుఁగుదువు. కళానందుని విడిచిన నీవేమగుదువో నేనెఱుంగుదును.
కావున నీవన్నియు నరసి నీయభిప్రాయము నాకెఱిఁగింపుము. కూఁతు
వైనను గొడుకైనను నాకు నీవకాన ప్రాణాంతమయినను సరియ. కు

లాంటిమైనను సరియు. నేను నీమనోభీష్టము నెఱవేర్చెదనుచియున్న వాడ. నాయెదుటజంకక మోమోటువిడిచి హృదయమునన్నదున్న ట్లు పలుకుము. నాకు నీకన్నఁ గూర్చుపదార్థ మన్య మొకటిలేదు గదా యని తనయున్మాలికమును నచ్చిసపనియు వెల్లడించిన భయ సంభ్రమముఁజేసి సౌందర్యమాలిక మేను చెమ్మటనరదలతో నిరిడసా గెను. రాగలతిక చంద్రిపాలునిమాట లన్నిటినిఁ జక్కఁగఁ బూర్వో త్తర సందర్భములతో నాలకించినదగుటఁ దనచెలిభయభ్రాంతయైన కతనఁ దండ్రికిఁ దగిసయుక్తర మాయఁజాలదని తానె యోర్చని కభి ముఖియై యిట్లనియె. "అప్పా! మీరునచ్చఁబెట్టికి నేనును మోసెలి యు నీయుంశమును గూర్చియే ముచ్చటించుకొనుచుంటిమి. ఆమెమన సంతయు నాకెఱుఁగఁజెప్పటచే నాభాలికయభిసాయము మీకు వి స్పష్టవింపఁగలను. ఇవి వాపలుకులుగ గ్రహింపక వత్సపలుకులుగ గ్ర హింపఁబ్రార్థించెదను. కళానందుని విడిచి రణార్ణవునిఁజేపట్టుట, యిం దగ్రసీలముఁబాఱవైచి మసిబొగ్గుఁగైకొనుట. కళానందునిపైనను రాగ లత నాటికొని వేళ్లుపాతి చాలకాలమైనది కావున దానిఁద్రెంపుటకు పురల నాప్రేమము రణార్ణవునిపై నిమిటకు వేయోండ్లు తలకిందు గాఁ దపముఁజేసినను నాతరముగాదు. ఉత్తమకులజుఁడు మర్త్యము లోకమన్మథుఁడునగు కళానందున్వదలచి నీచకులజుఁడుఁ గురూపి యునగు రణార్ణవునిఁ దలఁపనైనరాదు. డెంద మాత్రనివైపుకలలో నైన ముచ్చటకైన నొకమాఱుకూడ నరుగదు. గాఢానురాగ సక్త ములగు కామకజన హృదయములు రాజాజ్ఞలకు లోఁబడిచెప్పినట్లు వినువిధావని జరాసంధునితో నామాటలుగా విన్నవింపుము. వివా హములు దేహసంబంధములుకావు. హృదయసంబంధములు. కళా నందునకు డెందమింతకుముక్కు యర్పింపఁబడుటచే నేనాతని కిల్లాలను. అడెంద మన్యులకొసరిగుట పతివ్రిత లక్షణముగాదు. తండ్రి! తుక

తమున నీకుఁగూడ నాదురాత్మనివలన నపాయము వాటిల్లునుగాన, మ్మనసుగలియనివరునికేలు పట్టుటకన్నఁ గన్యాత్వమునఁ గాలముబు చ్చుదాన నని మావస్స వినాహామునే యజ్ఞగించి బ్రహ్మచర్యవ్రత మామరణము నిర్వర్తింపఁ దలఁచెనని రాజుతో మనవియొనర్చుమని గొంకులేక యుపన్యసించుటయు రాగలతిక మొగముఁజూచి చందన పాలుఁడు మిగుల నక్కజముగొంది బిడ్డపైఁగడు జాలిపడి యమ్మాట కు సంతసించి కూఁతున్దేశించి యెట్టకేల కిట్టులనియె. "అమ్మా! నాపత్తినవినుము, పదునెనిమిదేండ్లు నిన్ను గారాబముఁజేసి తుద కు రాజునకలుకపొడమునను భయముచే నేరు బ్రతికియుండి నాక న్నులయెదుట నీచేత బ్రహ్మచర్యవ్రతముఁ జేయించుచుఁ జూచి యూరకుండుటకు నాహృదయమొప్పునే? రాజునకుఁ బగతుఁడనైన నాదునుగాక. ఏమివాటిలిన వాటిలుఁగాక! నేను నీయిచ్చవచ్చిన తె ఱంగున వివాహమునెఱపెదను. బిడ్డా నాదెస భయపడకుము. నీకుఁ గానియెడ నాతనువు కాల్పనే" యని యూఱడించి యచ్చోటువాసి కిందికిం జనియెను.

తండ్రియరిగినవెనుక సౌందర్యతిలక తనమొగమెత్తిరాగలతిక యిచ్చినయుత్తరముచేఁ దనకత్యానందముం గల్పించిన నామెను గొనిలించుకొనీ యోసీ! నాహృదయ మున్నదున్నట్లు, నామనసు వచ్చునట్లు, మాయయ్యమవసు సేరునట్లు, నాగౌరవమునకుఁ దగు నట్లుత్తరముఁ జెప్పితివే! నీపజ్ఞ నేమనికొనియాపుదు! మనమెంత దృఢనిశ్చయులమైనను నేమి లావణ్యరాశిజాడ తెలియదుకదా! ఓసీ! అన్నట్లు, నాకుజ్ఞాపకమువచ్చినది. ఈనగరికివచ్చిన యోగిని యడిగి నప్రశ్నముల న్నిటినిఁ జక్కఁగాఁ జెప్పునఁట. కళానందుని యు న్నతావుఁగూర్చియు నాకాతనిపొందు లభించుటంగూర్చియు నామేన డిగివత్తువా? దానఁజేసి హృదయము కొంతయూరటఁజెందునేమో!

అనిపలికెను. అమాటకేదిమో మాఱువలుకఁడలంచి చెలికత్తెయు
ద్యమించుచుండ సింతలోఁ దలవాఁకిటనుండి రాగలతికా రాగలతికా
యని పిలుపు వినంబడెను. రాగలతిక మేడగిదినచ్చి గుమ్మముజగ్గఱ
నొక ముసలిదానింజూచి నీవెవ్వ రేమికతమున వచ్చితివనియడిగెను.
ఆమెయు నాయూరుపేరు నీకేల? నీకొఁడ వియ్యమందఁదలఁచినపుడు
చెప్పెదనుగాని ముందిది యూలకింపుము. నాఁడొకసన్యాసి సౌందర్య
తిలక కెటులైన సంజీవయుమని పూలనర్తకునిచేతి కిచ్చిన దివ్యకుసు
మం బిదిగో. యోగిని మీకుసంజీవయుమని నన్నంపినది. ఇంకనన్ను
నీప్రశ్నలతో బాధింపకుము. నేనరిగెదను. అని యొక గుడ్డమూట
నిచ్చి రాగలతిక యేదో యడుగఁదలంచి యెన్ని పిలిచినం బలుకక
వడివడి నడచిపోయెను. ఆయద్భుతప్రసంగముచే రాగలతిక మా
న్పడి కొంతసేపు వెఱ్ఱిచూపులుజూచి తుదకు మేడమీఁదికిం జని యా
వృత్తాంతము దనచెలికిం దెలుపఁ నామెయు నమ్మలేకనమ్మి రాగల
తిక చేతినుండి మూటలాగికొని పట్టరానిసంభ్రమముతో దానినివిప్పి
యంగలత గడగిడవడఁక జెమ్మటలుగ్రమ్మి నలిగియున్న మొగలి
యాకు టుత్తరమును దనలోఁదాను చదువుకొనసాగెను. రాగలతిక
యు నింతకన్న నెక్కుడగు నాశ్చర్యముతో దానిం జూడఁగోరెను.
కాని చెలి యేమనునో యని సందియ మొంది యూరకుండెను. గుణో
త్తమ తత్తరమున నుత్తరమెల్లఁజదువుకొని కనుదమ్ములనుండి యా
నందబాష్పములు ముత్యాలచేరునట్లు చెక్కుటద్దములనుండి దిగజాఱ
"రాగలతికా! ధన్యురాలను. ధన్యురాలను. నన్నుఁబట్టుకొనవే!
అయ్యో! రావే యనిపిలిచి యదిరాకమున్న సెజ్జపై వ్రాలి "హా! ఇది
యామహాపురుషుని యొద్దనుండియే వచ్చినది. ఇదిమనమనుకొనినటుల
సిద్ధకుసుమముకాదు. మొగలియాకు. ఇదిగో చూడుమని రాగలతిక
పైఁబాఱవైచెను. రాగలతిక దానిఁజదువుకొనుచుండ గుణోత్తమ

నడుము దానింబిలచి "మోసీ! ఆయత్తురములపొంకమేమే! అసందర్భ శుద్ధియేమే! వచనరచనఁ జూడుము. హా! పాణిశ్వరా!" ఈమంద భాగ్యురాలికతమున నిలువిడిచి దేశాంతరములపాలై పోతివిగదా! యనుచు నిట్టూర్పు నిగుడ్పసాగెను. రాగలతికయు గమొము మందహాసచందిక్రికలచే వికసింప "చెలీ! నీవుకావుగాని మేముధన్యులమైతిమి. పాపము! సుతసించుటకు నాగవల్లి లేదయ్యె. పాపమిది దొరకడను నిరాశచే నదియెందేనియరిగినది. ప్రాణసఖీ! దీనింబట్టి కళానందుఁడు సుఖియై యున్నవాఁడని తోఁచెడును. నీవింక వగఁగూలవలసిన పని లేదుసుమీ!" అని హెచ్చరించి యాలేఖ కిమ్మనిఱు నాకొకిచ్చెను. కమ్మనురలఁగైకొని యింకొకసారి చదివిచూచి రాగలతిక తనచేష్టలఁజూచి నవ్వుచున్నను సరకుఁగొనక మొగలియాకను ముద్దుపెట్టుకొని కన్నులనద్దుకొని చేతులుమోక్కి మొక్కి చెలింగనుంగొని యిట్లనియె. ప్రియసఖీ! ఇందలి సువర్ణములు సువర్ణములు కుప్పలోసినట్లున్నవి చూచితే. ఈలేఖ పలువురిచేతులం దిరిగివచ్చుటచే గమలినవడయ్యెఁ జఱుతమబ్బులచాటుననుండు లేతచందురులాగున శోభలీనుచున్నదిసుమీ! అంతదూరమున నున్నను హృదయమునామోదనే నిలిపియున్న యారాజకుమారున కేమి ప్రత్యుపకారముఁగావింపనోపుదునే! ఈలేఖలో వాసుదేవుమాటఁ దలపెట్టుటచే నీతఁడు ద్వారకానగరిమం దున్నవాఁడని తోఁచెడును. అతనిందోడితెచ్చుట కేదినయిన సంపుమని మాయప్పతోఁజెప్పవే" అని కేతకీదళిము నుద్దేశించి "మోడళమా! ఎన్నినాళ్ళు నినిమిత్తము నిద్రాహారములు లేక పలవరించితిని! ఎన్నిప్రయత్నములు చేయించితిని! నీ వచేతనపడిన ర్థమవయ్యు నెంతకాలము నాకగపడకుండఁ దడవుచేసి నన్నలమట నొందించితివే! ఎంతజాగొనర్చినఁ బాణిశ్వరుని కుశలవార్తఁ దెలిపితివి. కాప్రస నీవు వంటియురాలవే యగుదువు. ఇదె నాయంజలింగై

కొనుము. ఆసుకుమారుని హస్తపద్మమునందుండుటకు నీవెంతపున్నె ముఁజేసితివోకదా! యని పరిపరివిధములఁ గాముకజనసామాన్యమగు చిత్రసంభాషణము నలుపుచుండెను. ఇంతలో భోజనమునకు రమ్మని పరిచారిక లరుదెంచుటయు; చిత్రసంగమునూని యాలేఖను భద్రముగా దాఁచుమని రాగలతికకు నొక్కఁచెప్పి యిచ్చి లోనికి వికసించిన ముఖారవిందముతోఁజూలుకనైన హృదయముతోఁ నానందముం దెలుపుచూపులతోఁ గొంతకాలమునుండి యెన్నఁడులేని యొయ్యారముతోఁ బాదసంబు కిరిగుచుండ సేవకులెల్ల నామె తోంటివగపువిడుచుటకు నెద్దియేని కారణముండునలయసని యూహించిరి. భోజనము చేయుచు యోగిని తనకుఁజేసిన మహోపకారమును దనపైనామెకుఁ గలనిర్హేతుక జాయ మాకృపయుం దలంచి మనమున నామెకనేక వందనములఁ జేయసాగెను. భోజనానంతరమున రాగలతికయొద్దకు వచ్చి మఱునాఁడుదయమున యోగినికిఁ దనవందనము సమర్పింపుమని యాపతిచ్చి యాదినమున వీణాగానముతోడను జత్తురువు వాయటతోడను నాట్యముతోడను గిడువిలాసముగాఁ బుచ్చెను.

మఱునాఁడుదయమున రాగలతిక యోగినిం దర్శించుటకుఁ బోవసమకట్టి తలవాకిటికి వచ్చునప్పటికిఁ బురజనులుకొందఱు బాటం బోవుచు "యోగినినిన్న చేయి శ్రీపార్వతీదేవి నారాధింపఁ గైలాసమున కరిగినదఁట. ఆహాహా! ఆమెమహిమము నెన్న నెనరితరమగు" నని తమలోఁ జెప్పుకొనుచుండఁగని చెలి కావాత్తఁదెలిపి పయనము మానుకొనెను. రణార్ణవుఁడుఁగూడ నావృత్తాంతము విని తనతోఁ నామే మున్ను వాకుర్చినట్లు చేసియుండునని యోగినిరాక నిరీక్షించుచు దినములు గడుపసాగెను.

మొదటిభాగము-సమాప్తము.

# సౌందర్యతిలక.

## ద్వితీయ భాగము.

### మొదటి పరిచ్ఛేదము.

పాండవులపాలికిఁ దనసందేశముఁ గైకొనిచనిన కళానందుం డెన్ని నాళ్ళకును ద్వారకా నగరమునకు మరలిరాఁగా వాసుదేవుఁడు తద్దయుఁజింతించి యాతని నమ్మకమును గూర్చి యించుక సంశయ మంది మరల నతఁడట్టివాఁడుగాఁడని నిశ్చయించి యుధిష్ఠిరుఁడు వాని నంపక జాగొనరించెనో మార్గమధ్యమున నాతఁడు దైవవశమునశిశు పాలాదులగు జరాసంధ పక్షపాతులచేతం జిక్కెనో యని తనవేగుల వాండ్ర నలుగెలంకులకంపి యరయుచుండెను. ఎంతయూరసిన నాతని జాడ రవంతయేనిఁ జిక్కకునికి విసిగి యసురాంతకుఁ డొక్కనాఁడు తన కనుకూలవర్తనుఁడగు నకూరునిఁ జేరఁబిల్చి కూరుచుండ నియ మించి యిట్లనియె. " అకూరా! ఎఱుఁగుదువుగదా నాఁడిక్కడకు వచ్చిన కళానందుని! కార్యాంతరముమీఁద నాతనిఁ బాండు నందనులపాలి కనిపినాఁడను. ఎన్నినాళ్ళకు నా రాజ కుమారుఁడు రాఁడయ్యె. నీవొక్కసారి యింద్రప్రస్థమునకుంజని జాగునకుఁ గార ణము దెలిసికొని పాకముడప్పినఁ గార్యముసెడునని యుధిష్ఠిరునితో ధృఢముగాఁ బలికి కళానందుని వెంటఁబెట్టుకొనిరమ్మ్ము. జరాసంధ సంహారముగాక రాజసూయము సెఱవేఱుట యసాధ్యమని యా రాజు

తో నా పలుకులుగా విన్నవించి కార్యసాధనము గావించుకొని సత్వరము రావలయుఁజుమీ. అనవుడు నకూరిరుఁడు వల్లెయని యెద్దియో పలుకఁజూచుచుండఁగనే ప్రతీహారినిచ్చి శోహోరొనర్చి చేవా! నలుగురు శిష్యులతో నెన్నఁడును మనము కని విని యెఱుఁగని యొకముదుసలి జడదారి కరభుండనువాఁడు దేనకతోఁ గొన్నియంశములు ముచ్చటింపఁ గోరుచున్నాఁడు. ముదలయయ్యెనేని తోడుకొనివత్తునని మనవి సలుపుటయు నందనందనఁడు త్వరితముగ వారిందోడితెమ్మని యానతిచ్చి యుచితాసనములు వేయఁబనిచి మునిరాజ కెదురుచూచుచు నిలువంబడియెను. మూర్తిఁగైకొన్న నాలుగువేదములనడుపుఁ గంఠములెత్తి స్వస్తిపనసలు చదువుచు నలువురు శిష్యులు వెంటరా వేదపురుషునట్లు కరభుఁడు బహుద్వారములుదాటి మూఁడవుకడ కరుదెంచుచుండ నల్లంతదూరమునఁ గాంచి యాదవుఁడు మానిబ్రహ్మతేజమునకును శాంతమునకు నచ్చెరువనడి భక్తియినుమడింపఁ గేలు మొగిచి యెదురుపచ్చి చనుదెంచి కరవిందముల కెఱిగి పీఠమునఁగూర్చుండఁ బెట్టి యర్ఘ్యపాద్యముల సమర్పించి సుఖోపవిష్టుఁడైన యాతనితో నిట్లనియె. దేవా! మీరు ద్వారకానగరమును మా గృహమును భావనము సేయఁదలఁచి యరుదెంచిన మహేశ్వరులని తోఁచుచున్నది. సాటిలేని మహిమగలవారనియుఁ గోపమెఱుఁగని సుశీలురనియు బాల్యమునుండి వీరులవిందుఁగావిందుగాని కన్నాఱఁగన్న భాగ్యము లేదు. నేటికిఁగదా మాకన్నులకఱవుదీరినది. ఇప్పుడుగదా మానోఁచివనోములు పండినవి, మా చేత నేకార్యముచేయించి తక్కిన రాజలోకములో ననెక్కువగా గౌరవింపఁదలఁచినచ్చిరో యానతి యానతిచ్చి నన్ను ధన్యునిఁజేయవేఁడెడ.

అనవుడు కరభుండు వాసుదేవుని నెమ్మొగముఁజూచి మెల్ల మెల్ల నిట్లనియె. దేవా! జగమునఁగల వంగనములలోనెల్ల రాచకొ

.లము పాపభూయిష్టమైనది. పరిజనపరిపాలన మొనర్తుమను వంకబెట్టు
కొని పడతులఁ జెఱబట్టుటయు జనులం బీడించుటయు మునుల ధిక్క-
రించుటయుఁగానివేఱొకటికానరాదు. క్షత్రియకర్తవ్యములపైనాకింత
కినుక వొడముటకుఁగల కారణమేమనినఁ జెప్పెద నాలకింపుము. జ్వా
లాజిహ్వుఁడను మున్నికడిపిక్కసునిచేతఁ జిక్కి సున్నికుచు నిందు
మతియను నొకరాచపట్టి యదృష్టవశమున నందుండి తప్పించుకొని
వచ్చి నాయాశ్రిమముం బ్రవేశించి నాశరణముఁజేరి సుఖంబున నుం
డె. అంతఁ గొన్ని నాళ్ళకు వేటతమకంబున శిఖిపాలుఁడు మదీయా
శ్రిమము నేనింటలేనితఱిఁ బ్రవేశించి యిచ్చనచ్చినట్లు పరివారసమే
తుఁడై మెల్లగి కట్టడితనమున నెట్టకేలకు నిందుమతింబట్టి బలిమిచేఁ
దనపురమునకుం గొనిపోయెను. కటకటా! తన కభయప్రదానముగ
నుండుమని నానెలవుచేరినయీయిందుమతిని నేనుసంరక్షింపలేనయితిని.
ఆయింతి యెంతభాగులుచున్నదో! నారాయణా! నాటఁగోలె నామె
నిమిత్తమునాచిత్తమొందుచిత్తలపాటు చెప్పఁదరముకాదు. నాకలుక
సంపూర్ణముగఁబొడమిన బ్రహ్మాండములను గడగడవడంకఁజేసి శిఖి
పాలుని నిర్మూలింపలేనె? ఆదురాత్ముని సాహసముఁ జిత్తగింపుము.
నాయాశ్రిమమున నున్నదనియైన నాపడతిని విడువక యెత్తుకొని
పోయెను. తెలియనివానిపై నలుకఁజూపరాదని నేను ధర్మమార్గించి
తముగ నాతనికి నాశిష్యులవలన సందేశమంపి కన్యను నాయొద్దకుఁ
బుత్తెంచుమని వేఁడుకొంటిని. దానికిఁ బ్రత్యుత్తరముగ నాపాపా
త్ముఁడంపినసందేశము నాలకింపుము. "యువయువతీజనముల పరస్ప
రానురాగములును, జిగురుబోండ్ల వాలుచూపులవాడిమియు, మోడు
చెట్లవలె నామరణబ్రహ్మచారులగు నిరాబారు లెఱ్ఱెఱుఁగుదురు.
మీకుఁదెలియని యంశములలో సంబంధము గలుగఁజేసికొని యు
న్నగౌరవ మేలచెడఁగొట్టుకొందురు? అదియటుండ నాపడఁతుక య

వివాహితకావునొకరిసొత్తుకాదు. దీనినపహరించిన దోషంబులేదు. ప్రజల యర్థము, ప్రాణము, శరీరము, సర్వమును రాజుదేయని ధర్మశాస్త్రము ముద్ఘోషించుచున్నది. ఈముదిత నాదేశమున నుండుటచే నాయిచ్ఛవచ్చినట్లు చేయుట ధర్మేశ్వరముకాదు. పరిపక్వమైన ఫలం బుచెట్టునైనగాదఁబడిన రాచిలుక దానిస్పృశించుటకి పంటలొక్కి రసమూని యనుభవింపక విడుచునె! కన్యాత్వము శాశ్వతనిధియనుభ్రాంతి కసఁబడుట రాజ్ఞుచేసిన నేమియనుచితము? 'ఈధర్మములు మీకుఁ దెలియవుగాన కొన్ని నాళ్ళు శుశ్రూషజేసి నేర్చికొనుండు' అని మాధవా! నందేశమిచి అని కోపావేశమున నించుక యూరకుండెను.

వాసుదేవుఁడును జరిగినచిత్రికధకను శిశుపాలుని సాహసమునకు నచ్చెరువడి యదియు నించుకమంచిదేయని మనమున హర్షించి సైద్యునకంత్యకాల మాసన్నమగుట నిశ్చయించెను. ఇంతలో సంధ్యాకాలము సమీపించుటఁజేసి మౌనియు శిష్యులును నారాయణుఁడును నియమితార్ఘ్యపరిదానము నొనఁగఁజనిరి. అనుష్ఠానములు ముగిసినవెనుక యతి సతిప్రీతియై లోనికింగొంపోయి వాసుదేవుఁడు కందమూలములు ఫలములు నావుపాలుపిండివంటలతో విందారగింపఁజేసి సంతుష్టహృదయునిఁజేసి కృతార్థుఁడనైతినని పలుమఱుగ్గడించెను. తరువాత వెనుకటి కథాసందర్భమందుకొనుటకుమౌనియత్నించుచుండ నింతలోఁ బ్రతీహారియరుదెంచి చేతులుజోడించి, దేవా! దివ్యపురుషునియటుల నున్నాఁడు. ఊరుపేరుజెప్పుమన్నఁ జెప్పఁడఁట. ఒకనిమేషమయిన జాగుసేయక మీతోఁ మాటలాడవలయునఁట. సెలవేమియని యెదుట నిలువంబడియెను. అంతటిత్వరితమున వచ్చినవాఁడు రాజకార్యముమీఁదఁగానిరాడన లోనికివేగముగరమ్మన యానతిచ్చెను. ప్రతీహారియు నావలకుఁజన యాపురుషుని మాధవుపాలికంపెను.

మునియును, శిష్యులు ముకుందుఁడును దివ్యసుందర విగ్రహమువాని, నతిచాకచక్యముగలవాని, మీసకట్టుబొత్తుగారానివానినిరువదియేండ్ల వయసుఁగలవాని నారాచకొండుకుంగాంచి యీతఁడెందుండివచ్చెనో యని చింతించుచుండిరి. అతఁడు సమీపించుటయు వాసుదేవుఁడు చేసన్నచే నొకప్రీతమునఁ గూర్చుండుమని చెప్పెను. ఆవచ్చినపురుషుఁడు వాసుదేవునిసన్నిధింగని యాతనికిం జోహారొనర్చి యెదుటనిలచియిట్లనియెను. నాకుఁగల కార్యపువేగిరము నన్నుఁగూర్చుండనీయదు. సందసందనా నీమాట కడ్డుపలికితిని కోపింపకి యొక్కసారి యొకగదిలోనికి వచ్చితివేని నాకులగోత్రములు నాపేరు నాయున్నయునికియు నావచ్చినపని నీకు విన్నవించెదను. అనవుడు సందకుమారుఁడు మునిపురందరునన్నజ్ఞవడసి యంపురుషుని లోనికిఁదీసికొనిపోయి, రెండుగడియలసేపు ముచ్చటించిరి. వారిసంభాషణ మెట్టిదో యెవ్వరు నెఱిఁగినవారులేరు. మునికిఁగాని శిష్యులకుఁగాని వచ్చినపురుషుని పేరైనఁ దెలియరాకుండ సుపుష్పోత్తమము ఢాగనితో నలయుసంగమున్నయు బ్రశంసించి యెట్టకేలకు వానితో గిడనుండి పైటకువచ్చి నాని నామునిసన్నిధానమునఁ గొండొకసేపుండుమని కూరుచుండఁబెట్టి యే కారణముననో మరి యచ్చటికి వచ్చినపని యంతయు నాతనికిం దెలియఁజేసెను. తనపని కొరిత్తవానికి నఁడసందనుండు తెలియఁబలుకుటచే నాతఁడెవ్వఁడో యెఱుఁగఁగోరి కరభుఁడు శాంతవచనములతో నిట్లనియెను. చూధవా! ఈపురుషుఁడెవ్వఁడు? ఈతఁడు మనకార్యమునకుఁ దోడగునే యనిన వాసుదేవుఁడు పురుషునివంకఁజూచెను. చూచుటయు నాపురుషుండు చిరునగవు మొగముస నంకరింప మునీంద్రా! నేను గిరివ్రజపురమునుండివచ్చితి. నాపేరు జాతవేదుఁడు. నేనొకరికి మిత్రుఁడగా నొకరికి శత్రుఁడనగాను. మీసంకల్పము జనార్దనుండు నాకెఱుఁగఁజేసినాఁడు. నాయొప్పగలసాయమున్న నే నొనర్చెద.

కాని నాకొక్కమాటఁ దెలుపవలయు. నాపోవుకార్యమున నాకుజయ ముసిద్ధించునట్లు మీరాశీర్వచన మొనరించితిమనుటయే యనిపలికెను. కరభుఁడు వానిమాటలకలరి "యాప్నిహార్థసిద్ధిరస్తు"ని దీవించి యట నుండి పోవసమకట్టి వాసుదేవునితో నిట్లనియె. "నేనింక నాయాశ్రమముంగూర్చి పోవలయును. నీవు నిష్పక్షపాతమతివి. చుట్టముకడనేర మున్న నూరకుండవు. సామోపాయయుక్తినో డండోపాయశక్తినో మాయచేతనో శిశుపాలుని శిక్షించి యిందుమతిని నాకర్పింపవలయు ను. అనంతరము నీయిచ్చవచ్చినవానికా మచ్చెకంటినిచ్చి పెండ్లిసే యుము. నఁసాసంబంధములు త్రెంపుకొన్నమాకును దైవవశమున ననురాగగుణములు సంభవించినవి. చేదినగరవృత్తాంతములు నీవేమై న నెఱుఁగఁగోరితివేని యిదె నాశిష్యుఁడు చారాయణుఁ డక్కడ నుండి వచ్చినవాఁడు. వానినడుగనచ్చునని పలుకుటయు వాసుదేవుఁ డు చారాయణుంజూచి యిప్పుడుశిశుపాలుండెందులకైన బయనమై యున్నవాఁడా? ఆతనినగరమున నూతనపురుషుఁడెవ్వఁడైన బంధీ కృతుఁడై యున్నవాఁడా? ఇప్పటికిందుమతి నింకను బెండ్లి చేసికొన లేదా! యని యడిగెను. ఆచ్చారాయణుఁడును నారాయణునంకవడం కుచుఁజూచి "దేవా నేను చేదిపురినుండి బయలుదేఱునప్పటికి శిశు పాలుఁడు మగధరాజసందర్శనార్థమై యరుగఁదలఁచి ప్రయాసమునకు బ్రతనముసేయించుచున్నాఁడు. ఇఁక నాలుగైదుదినములలోఁ బోవ చ్చును. మఱియుఁ గొత్తపురుషుఁడొక్కఁడు వానిపేరెవ్వరో నే నెఱుఁగనుగాని యతిసుందరుఁడు మార్గవశమున నొంటరిగఁబడియుండఁ జూరులచేఁబట్టుబడి చెఱలోనున్నవాఁడు. ఏకారణముచేతనో యింత వఱకు నిందుమతిని రాజు పాణిగ్రహణము చేసికొనలేదు. నేనింతక న్న నేమియు నెఱుఁగనుజుఁడీ"యని విన్నవించెను.

అనంతరము కరభమునితన్నడిగినమాటలకుఁ దానొసర్పవల

సిన సాయమునకుఁ దగునట్లు గోవిందుఁడు వానికి వీనులవిందుగా ని ట్లనియె. మునివర్యా ! శిశుపాలుండు జన్మప్రభృతిఁ గడుదుర్వర్తనుం డై యున్నవాఁడు. కాలాగ్ని తుల్యుఁడగు జరాసంధున కీతఁడు దండి నాధుఁడై యాతని యండనుండి నన్ను సరకుగొనక నాతోడిచుట్టతిక ము మానుకొనియున్నవాఁడు. ఆదు నాత్మబలిరువురు జగత్కంటకులై యున్నవారు. అందు శిశుపాలుని ముందుగా శిక్షింపవలనుపడదు. జరాసంధుని గడతేర్చిన యనంతరమునఁ గోటలూడినపామును మో దినట్లు చులకనఁగా శిశుపాలు నేలపాలుజేతు. వాఁడు నాచేతఁగాని చావఁడని మున్ను వాఁడుపుట్టినయప్పు డశరీరవాణిపలికినది. నాబుద్ధి బలమునకుఁ బాండవేయుల బాహుబలమునకు మీయాశీర్వచనబలం బుతోడుపడునేని యాజగిత్కంటకులవీడ తోలంగి యనతికాలమున వసుమతి సుఖింపఁగలదు. తమరాశ్రిమమునకుఁ బోవఁ ద్వరపడుచు న్నారు. కావున నేను తమసెలవున కాటంకముఁ జెప్పువాఁడనుగాను. అన్నిటికన్నమున్న మీయిందుమతి మీయాశ్రిమమున కనతికాల మున వచ్చును. దీనికి సందియములేదు. మీరిలింక నరుగవచ్చును. అని దండప్రణామము చేసి దీవెనలవడసి పయనమైనమునిని గొంత దవ్వు సాగనంపి మరలవచ్చి జాతవేదునితోఁ గొన్నిరహస్యములను ముచ్చటింపఁదొడఁగెను.

జాతవేదుఁడును శ్రీకృష్ణుఁడుఁ గాండొకనేళ్ళు మాగధునిచర్య జెప్పుకొని సంతసించి శిశుపాలుని జరాసంధునితోఁగలియకుండఁజేయ వలయునని తలపోసి యుపాయము వెదకుచుండిరి. అంతలో వాసుదే వుని మనమున కెద్దియో తోఁచుటంజేసి యాతఁడు జాతవేదుని చెవి లో నొకరహస్యముపదేశించి తనవేగులవాఁడయిన కుశీలవుని వానికి సాయముగ నుండుమనిచెప్పి పొద్దుగుటచే నిదింప నరుగఁదలఁచు చుండ నంతలోఁ బ్రతీహారి మరల కై వారము సలిపి "దేవా ! పాండ

వులపాలినుండి సూతకుమారుఁడు పాంచాలిగామివచ్చి దేవరచరణారవిందముల దర్శింపనున్నాఁడని విన్నవించెఁ. వాసుదేవుఁ డామాటలు విని చిఱునగవునగి "యేమి! యీదినమున రాజకార్యములనేకములు వితర్కింపవలసినచ్చె. ఇది కడుసుదినముగద!"యని వాని సత్వరము రానిమ్మని పరీతీహరికానతిచ్చెఁ. అంతటఁ గొన్నినిమిషములలో సూతులకుచితమగు వేషముతోఁ దనపొడుగు విగ్రహమునీడయే దనరా కఁదెలియఁజేయఁ బాంచాలిగామిమందిరముఁజొచ్చి దేవకీతనయుని చరణసరసీరుహములకుం బ్రణమిల్లి చేతులు మొగిడ్చి నిలిచెను. చిరునగవుతోఁ నాతనిదీవించి వాసుదేవుఁడు పాండవుల యంతఃకుశలము వేఱువేఱుగనడిగి యాతనిఁ గూరుచుండఁబనిచి నందేశమెఱిఁగింపుమన వాఁడిట్లని విన్నవింపఁదొడఁగెను. "స్వామీ! నాఁడర్జునుఁడు దేవరసాన్నిధ్యమునుండి యిందప్రస్థమున కరుదెంచి తమరు పంపుదుమని సెలవిచ్చిన వర్తమానమున కెదురుచూచుచుండెను. ఏనాఁటికిని మీఁదొడ్డనుండి యేమాటయుం దెలియకనికి యుధిష్ఠిరార్జునులు మనమున నెంతయుఁ జింతిలుచున్నవారు. నారాయణా! యర్జునునకును నీకును మేనులు రెండుగాని యాత్మయొక్కటి యగుటచే నీయొద్దనుండి రాఁదగిన వర్తమానము రానందుల కాతఁడొందు పరితాపమింతయని చెప్పరాదు. రాజసూయమహాధ్వరముం గూర్చి యుధిష్ఠిరుఁడు మీరనిశ్చితాభిప్రాయ మెఱిఁగిరమ్మని నన్నుబుత్తెంచె" అనవుడు యాదవకుంజరుఁడు ముక్కున వ్రేలుపెట్టుకొని యక్కజపడి "కళానందుఁడక్కడికిఁ జేరనేలేదా! హా! ఏమివిధికృతము! అట్లయినఁ జారాయణుఁడు చేదిపురమునఁ జూచినవాఁడాతఁడై యుండునా!" యని వగచి పాంచాలిగామిఁగనుంగొని యధ్వరముంగూర్చియుఁ దక్కిన రాజకార్యములఁగూర్చియు నేనే కొన్నాళ్ళలోవచ్చి ముచ్చటింతునని యుధిష్ఠిరార్జునులతో నుడువవలయు. నీవుజతముగ నింద్రప్రస్థపురము

నకు మరల నరుగవచ్చునని చెలువిచ్చి జాతవేదునకుఁ గొన్నిసంగతు లుపదేశించి యారాత్రి యిరువురును నిద్రించిరి. మఱునాఁడు జాత వేదుఁడు లేచి తనదారినిఁ బయనమై యెందులకో యరిగెను.

---

## రెండవ ప్రకరణము.

కరభాశ్వినుమునుండి యిందుమతి శిశుపాలునివలన బలిమిచే నిజపురమునకుం గొనిపోవంబడినదిమొదలు బెంగఁగొని యాయంగన యున్మాదినియుంబోలె న్యనహరిణిఁ బోచ్చెను. నాలుగైదు దినము లాగతి మతిచెడియుండి యవధరగ మలవాటుపడి తనపై నాపడఁతి నలపు తప్పక నిబుపునను నమ్మకముతోఁ జేదినాథుఁడుదానియాకృం దన ధ్వనులను రోదనమును సరకుఁగొనఁడయ్యెను. కాని యెన్నినా ళ్ళకు నాయింతి యొక్కమచ్చికనే చచ్చినదియుంబోలె నెవరుపలుక రించినం బలుకక, యేమియిచ్చిన మెచ్చక విరియఁబోసికొనిన కచ భారముతో, డస్సినమేనితో శిశుపాలుని కులనిహ్నాలముఁ గావించు మహారాజసియోయన భయంకరాకారమైయుండె. పురజనులందఱుఁ జేదిరాజవంశమునకుఁ గీడుమూడుకాలము సమీపించుటచేతనే శిశు పాలున కట్టివిపరీతబుద్ధులుత్పన్నములైనవని చెప్పుకొని భయపడసాగి రి. పౌరులమాటలొక లెక్కలోనికింగొనక తనకు హితము నాలో చించి చెప్పునా స్తమంత్రుల యుపదేశము వినినిడక శిశుపాలుఁ డా యిందుమతిపై డెందమునిలిపి యామెకోష్టమున్నను లేకున్నను సెట్టుల యినఁ బెండ్లియాడ నిశ్చయించుకొని తనభోగకామినులఁ గొందఱ నామెకడ నియోగించి తనపైననురాగ ముదయించునట్లు చేయుమ నెను. తనశక్తికొలందిని వారునుమాటిమాటికి నిందుమతికి ధైర్యము

దెలిపి శిశుపాలుగుణములు స్తవముజేయుచుఁ బ్రయత్నము నేయుఁ దొడఁగిరి.

కళానందుఁడు చేదిసగరమున శిశుపాలునిచేత నొకవిధముగాఁ జెఱనుంచఁబడియుఁ దనమాటల చమత్కృతిచేతను, భాండిత్యాకర్షణ చేతను రాజమనమున కానందము గలిగించుచు, బాధింపఁబడిన వానియట్లకాక స్వేచ్ఛగా నున్నవానిచందమున మెలఁగుచుఁ దనకులగోత్రములునామధేయముమాత్రముజెప్పక యప్పటికప్పు డెద్దియోనంక జెప్పుచు సౌందర్యతిలకపై హృదయము నిలిపి వాసుదేవపాదరాజీవములపై మనస్సునుంచి యాతనికృపచే నీవిచారసముద్రము దాటవచ్చునన్నానాసతో మేను నిలిపి కాలముబుచ్చుచుండెను. కళానందుని చక్కఁదనమునకును, దెలివికిని శిల్పములయందుఁగల విన్నాణమునకును శిశుపాలుండు మెచ్చి యచ్చెఱువడి యతనిం దనదేశమునకుం చుకొని వెడ్దియో యున్నతమగు నుద్యోగము నొసఁగవలయునని పలుమాఱు తలఁచుచుండెను. ఇందుమతిని మహారాజు చేదిపురమున కుఁదోడుకొనివచ్చుటయు, నామెనిరంతరసంతాపమున స్రుక్కుటయు, నామె ననునయింప భోగకామినుల దాసీజనుల నాతఁడు నియోగించుటయుఁ, గరభశిష్యుఁడగు చారాయణుఁడు సందేశముఁ దెచ్చుటయు, మునివాక్యముల రాజు నిరాకరించుటయు విని కళానందుఁడు దిక్కులేనియానెలంతుకపూర్వవృత్తాంత మెఱుంగఁగోరి సమయమున కెదురుచూచుచుండెను. అట్లుండ నొకనాఁడు శిశుపాలుండు వేఁట తమకమున నెందేనియరుగుటయుఁ గళానందుఁడిందుమతీసమీపమున నెల్లప్పుడుంబు నొక్కచాసిం బిలిచి చమత్కారవచనముల ద్వాని నవ్వించి దానిచిత్తవృత్తి యెఱిఁగి మెలఁకువతో బుజ్జగించి తనమాట లెవ్వరితోఁ జెప్పకుండునట్లు దానిచే నొట్టుపెట్టించుకొని యిట్లని యెను. "ఓసీ! ఇందుమతిజన్మాదికవృత్తాంత మడిగి తెలిసి నాకెఱిఁ

గింపవలయును. నాకీపనిఁ జేసితివేని నీబ్రుణముదీర్చుకొందును. ఇక్క-
డివారందఱిలో నీవు గౌరవయోగ్యురాలవుగఁ గనఁబడుచున్నావు. ఎవ్వ
రు లేనిసమయమున నామెనడిగి యభ్యసమయమునకే నాకుఁ దెలుపఁ
గలఁజుమీ!" యని పలికెను. అదియు నాపలుకుల కిరి యిట్లనియె. "దేవా! యీమాత్రపుఁబని నేకొనర్పలేనే! యింతియగా దీ
యిందుమతిచెఱ విడిపింప ప్రయత్నమేదయిన మీ కొనరింతుఁగాని
నా చేతనైన సాయమును నేను జరపుదును. ఇది మా యంతిపురికి
వచ్చిననాఁటఁగోలె నామనస్సు విచారాగ్నిచే సంతప్తముగుచున్నది.
నాశిశుపాలుని కొలువుసనుండ నిచ్చలేదు. నిరంతరము మద్యపానా
సక్తుఁడై సుందరియగు పరాంగన తన కంటఁబడువేగమే దానిం
దనకుఁ గూర్పుమని మమ్ము శ్రమపెట్టుచుండును. వీనిపెట్టు నిక్కట్టు
లు పడఁజాలక యేదేశాంతరమైనఁ బోవఁజూచుచున్నాను. తమ రీ
చెఱనుండి విముక్తులగుటతోడనే నన్ను మీయొద్దనుంచుకొనవలయునని
వేఁడుకొనుచున్నాను. అదిగో నావల నెవ్వరో వచ్చుచున్నారు. మీ
చెప్పినపనియం దపరిమిత్తముతో నతిక్లేద." అని సాగిపోయెను.
తాను శత్రుమండలమధ్యమున నుంటచేఁ దనహృదయ మొకింత
వెలికిఁబొక్కినఁ దనకుం దానురక్షింపఁ దలఁచినవారికింగూడ చేటు
వాటిల్లునని మెలకువతో వతిఁపఁ బ్రయత్నించి కళానందుఁడు
కృషి చేయసాగెను. తరువాత మూఁడునాళ్లు గడచుటయు నాఁటి
సాయంకాలమున దాసిమెల్లమెల్లనవచ్చి కనుచీఁకటి నొకమల్లెపందిరి
యొద్ద నెద్దియో చింతించుచుఁ గూరుచున్న కళానందునిఁగాంచి చెవి
లో నిట్లనియె. "అయ్యా! యీదినమున నంతఃపురకాంతలు మద్య
పానముజేసి విలాసముతో నాట్యమాడుదురు. నా కాయుత్సవమున
కరుగనిచ్చలేదు. నీవు రెండుజాములరాత్రి యగునప్పటికి కిందుమతి
యున్న గదిలోనికివత్తువేని యామెచారిత్రము నీవువినునట్లు పలికిం

చెడ. నీగుణములు నీచక్కదనము నీకామెమ్మీఁ గలిగిన నిర్హేతుకకృప యు నేనామెకు విన్నవింప నెంతయు నామె సంతసించి నిన్నుఁజూడఁ గోరెను. వత్తువే" యనవుడు నాతఁడు వల్లెయని చెప్పినకాలమునకు సిద్ధముగనుండెను. దాసివచ్చి యాసమయమున కాతని నాగదిలోనికిఁ దీసికొనిపోయి యామెమెదుట నొకపీఠము'పైఁ గూర్చుండఁబెట్టెను. వెంటనే యిందుమతి సిగ్గునలేచి తలుపుచాటుసకుంజని మున్ను తన్నలమియున్న నెవ్వగయంతయు నెందోయరుగ దాసింబిలిచి యేమియో గుసగుసలాడెను. కళానందుఁడు దాసికిం గనుసన్న యొసఁగుటయు నది యిందుమతికి సంజ్ఞచేయ నామె తన చారిత్ర్యమునంత యు మున్ను శ్రావణునకుఁ జెప్పినచందమునవిన్నవించి శ్రావణుఁడు దన్ను రాక్షసమధ్యమునుండి బ్రతికించి తననిమిత్తము మేనుదొఱఁగెనని చెప్పెను. తోడనే కళానందుఁడు వేడికన్నీరు కొలఁకుల పెడలి చెక్కలదిగజాఱి "హా! శ్రావణా! కడతేఱితే" యని మూర్ఛిల్లెను. ఇందుమతియు దాసియు నిదియేమని యక్కజపడి శైత్యోపచారముల నాత్రనికిందెలివిఁగలుగఁజేసిరి. "హా శ్రావణా! నేవకుఁడనను పేరే కాని తండ్రిలాగున ననుబెంచితివి. పెద్దకాలములో సుఖముగా నింట గాలముబుచ్చనలసిన నిన్ను నిర్దయాత్ముఁడనై కాఱడవులనడుమను మహాశైలములమీఁదను దిప్పినీకు మరణముఁ గలిగించితిని. హాకళానందుఁడా! మోహసముద్రమునఁదగిలి సమ్మినసేవకుని ప్రాణములు పుచ్చుకొంటివే! అయ్యో! శ్రావణా! మరణసమయమున నేమనుకొంటివో! ఎంతనీప్రాణముకొచ్చెనో! కఠినాత్ముఁడైన కళానందుఁడు నను విడిచినాఁడని తలంచితలంచి పొక్కితివికాఁబోలును. నామీఁదఁ బ్రేమచేత నను వెంబడించితివి. మార్గమున నొక్కనాఁడైన విడకుండ గాపాడిన నిన్నెట్లు మఱుతునని వాపోవఁజొచ్చెను. విలాపముబట్టి శ్రావణుఁడు కళానందుని సేవకుఁడని యిందుమతియు దాసియునెఱిఁగి

వాని నూరార్చిరి. తనకథయంతయు ముగిసిన వెనుక నిందుమతి కంట నీరుబెట్టుకొనుచు రాజనందనునితో నిట్లనియె. "రాజకుమారా! మాతృగర్భమునుండి ధాత్రిపైబడిన దాదిగా నింతవఱకు నీయాపదలపాలైతిని. పుణ్యశీలుఁడగు శాల్వమహీపతిరాజసులభారినుండి రక్షించినాఁడని సంతసించుచు నేనుండ నింతలో సంతకిన్న నెక్కుడు చెఱ నాకు సంపాప్తమైనది. ఏనాఁటికిని నా దుఃఖములకంతములేదు. పాపపుర్దైవము నాకాయువుపోసి చిరకాలజీవినిగాఁజేసెను. నాకంత్యకాలము రారాదా! అగస్త్యా! నీయందు దయయుంచి నాదురవస్థ మున్నుట కెద్దియోసీసాయముజేయ వేడెదనని రోదనముఁ జేయసాగెను. కళాసందుఁడు దీనసంరక్షణముఁ జాస్తిగలవాఁడగుట నామె కిభయహస్తమిచ్చి గిరివ్రజవాసిని గాపుర నధిమాసము హెచ్చి యెటులైన నామెకు సాయమొనర్పఁ నిశ్చయించుకొని యాగదివిడిచి తన తావునకరిగి నిద్రించెను. ఇందుమతియు ధైర్యముఁదెచ్చుకొని చూసి మాటయుఁ దనమాటయునొక్కటిగ నడవందలంచి యారాత్రినిద్రించెను. ఇట్టులొక కొన్ననాళ్ళుచనెను. మఱునాఁడు శిశుపాలుఁడువేటనుండి వచ్చెను.

అట్లుండఁ గొండొకనాఁడు గిరివ్రజమునుండి జరాసంధునివేగులవాండ్రిలో నొకఁడగు తురంగికుఁడు తనస్వామిసూనతి నెద్దియో ఏనిగిలిగి బహుదేశికులు సందర్శింపుచుఁ జేదినగరమును బ్రవేశించి మహారాజు శిశుపాలుని దర్శనముజేసి యతని యిచ్చకొప్పునగొన్ని నాళ్ళందుండి యొక్కనాఁడు కళాసందునిఁజూచి యక్కజమొంది "హృదయమా! ఇంక గుదురుపఱుము. స్వామి మనోరథమును నాపుణ్యమును బండినవి" యని తనలో సంతసించి బాగుసేయరాదని తేని యొద్దకుంజనియె. చని యాతని నొక్కచాటుచోటునకుంబిలిచిచెవిలో రహస్యముగ "మహాప్రభూ! యీకళాసందుఁడు పరమదుర్మార్గుఁడు,

మగధరాజ్యలక్ష్మీకృపాయము నాపాదింపఁ బ్రియత్నించి దేశమునుం చి పాఱివచ్చినాఁడు. జరాసంధుఁ డీతనిఁ బట్టితెచ్చినవారికిఁ భారి తోషికము నిత్తునని వేగులవాండ్రినెల్ల నానాదేశములకుఁ బంపియు న్నాఁడు. వీనిని స్వేచ్ఛగా విడుతువేని మనలను భంగపఱచిపాఱిపోవు ను. చిక్కకిక్కక చేఁజిక్కిన యిక్కపటిని విడచిన మనపైఁ జరా సంధునకుఁ దీని యలుక వోఁడము కాపున విచ్చుకత్తులు గలభటు లఁజుట్టునిల్పి వీనిని కారాగృహమున బంధింపవలయును. ఈతఁడు దొరికినాఁడనవార్త మగధరాజునకుఁ దక్షణము నేరిగి విన్నవించి బహుసూత్రము నందికొందును. నాకు సెలవొసంగుఁ డని కొండె ములు సెప్పి ధనము దొరికుననియు రాజునకు దయగలుగుననియు మహాసంతోషమున మగధకుం జనియెను. శిశుపాలుఁ డాపలుకులు విని కథానందునిపైఁగల యధికాపమెల్లనశింప సతికతనమునఁ గారా గృహముననుంచి చేయఁబవళ్ళు వానిపై నొక్కకన్నుఁ బెట్టి జాగ రూకతతో వసి యుండఁజొచ్చెను.

---

## మూఁడవ పరిచ్ఛేదము.

---

వాసుదేవునివలనఁ దనకు సామమంపఁబడిన కుశీలవుండను వేగులవాఁడు దనవెంటరా జాతవేదుఁడు కొన్నిదినములు పయన మొనర్చి యెట్టకేలకుఁ జేదినగరమును బ్రాపించెను. పరిమాణముచేసి నన్నినాళ్ళుఁ గుశీలవుఁడు కడుమాటనేర్పుతోఁ రుక్మిణిసాధుభావమును సత్యభామ పోడితనమును లక్షణ శృంగారలక్షణములును మిత్రవింద యందమును వారిసవతులకయ్యములను, వాసుదేవుని తగవులుదీర్చు నేర్పరితనమును మొదలగు ద్వారకానగరవిశేషములు చెప్పి జాతవే దునకు హస్తాగ్రసూత్రము సివారణచేయుమండెను. చేదిపురమును బ్ర

వేశించుటకు మున్నూరుబైట జాతవేదుఁడుమార్గమధ్యమునఁదాల్చు కొనిన పాత్రతవలువలువిడచి మంచిదువ్వలువలుదొడికొని చూపరులు తనవేషమునుజూచి భళీయను నట్లొప్పి కుశీలవుంజూచి యిట్లనియెను. "ఓయీ! నేను నీకొకిక్క పరమరహస్యము నెఱిఁగించెద నాల కింపుము. నీకాపురము ద్వారకాపురమని యెవ్వరికిని దెలియనీయకుము. శిశుపాలుఁడు పన్నగవాసులు సిన్నపుఁబుదేని గిరివ్రజమునుండి నచ్చువాఁడసని నీవు వాకుచ్చివ్వవలయును. నేనెడనెడఁ బ్రయోగించు టక్కరితనములకెల్ల నీవు తలయూఁచి యూరకుండవలయునే కాని యిదియేమని నన్నడుగరాదు. సరిగదా నానుడివిన తెఱఁగున నీవువర్తింతువేని జరిగెడు చిత్రములను జూపుమనుటయుఁ గుశీలవుఁడు పక్కనవ్వి "దేవా! యెంతమాట! కార్యసాధక నిమిత్తము మీరుచేయు నిందిగ్రాలములకు నేను భంగము వాటిలఁజేయుదునే? నేనుమాత్రము వేగులవాఁడనుగానా? తాతకు దిగులు నేర్పవలెనే" యని యతనితోఁ బయలుదేరి చేదిపురముం బ్రవేశించెను. నగరము నందలి గుట్టుమట్టంతయుఁ దెలియకమున్న రాజమందిరముఁజొచ్చుట యపాయకరమని చింతించి యొక వేదబ్రాహ్మణుసలిదానియింట బస యుండి జాతవేదుఁడు మెల్లమెల్ల నాయమ్మకుఁ గొంతవిత్తమొసఁగి కోటలోఁజరగు వృత్తాంతములఁ దెలిసికొనియెను. జాతవేదుఁ డావృద్ధ యువతిని బలుమారు గళాసందుఁడను రాచకొడుకు కారాగృహావాసియై యున్నవాఁడాయని యడుగుచురా నామె యెఱుఁగనని చెప్పి యనంతరము గ్రామమునఁ గనుఁగొని కళాసందుఁ డాతనిఁబెరగునో కాదో కాని యొక దివ్యమంగళ విగ్రహముఁగల సుందరపురుషుఁడు బందీకృతుఁడై యున్నవాఁడని తెలియఁజెప్పెను. ఆపలుకులాలకించి యాపురుషుండు తప్పక కళాసందుండకా దలంచి యాతండు తలపం కించి యూనాఁటిరేయి శిశుపాలుని యంతిపురమునకరిగి ద్వారపాలకు

నొక్కనిం జేరి జరాసంధమహారాజునొద్దనుండి సందేశము గైకొని యొక మిత్రుఁడు వచ్చినాఁడని శిశుపాలునకు వర్తమాన మంపెను. శిశుపాలుఁడు తత్సమయమున నొకపూలసెజ్జపై మేను జేర్చి యిందుమతిపై డెందము గూర్చి మరునికాఁకలపాలై బేలయై యంగలార్చుచు రెండుమూఁడుసారులు సేవకుఁడు గొప్పత్తవారిరాక విన్నవించినఁ జెవినిడక యెట్టకేలకువానిమాటలువిని చివాలునఁ బాన్పునుండిలేచి "యేము రావచ్చినవారు? లోనికిం దోడుకొనిరమ్ము పొమ్మని యానతిచ్చి తానొకపీఠమునపైఁ గూరుచుండెను. ప్రతీహారియు సంతఃపురమున నామనుజద్వయంబును రాజసమ్ముళమ్ముసకుఁదోడుకొనివచ్చి తానాసలకుం బోవుటయు వారివారి సర్వాసనములపైఁ గూరుచుండఁబనిచి మీవృత్తాంత మంతయునాకుఁదెలియఁబఱుపవలయునని యడిగెను. మార్గాయాసముచేఁజెన్న చెప్పరినవాఁడువోలె జాతవేదుఁడు దుస్సురస్సురనుచు నాలుగునిమిషములసట సభిసయించి తేనికిట్టులనియెను. మహారాజా! మున్నెన్నఁడేలినవారి దర్శనము నొనర్చినవాఁడను గాకున్నను మీకాప్తుఁడగుమగధేశ్వరునిపాదములు గనిపెట్టికొనియున్నవాఁడనగుట నేనించుక చనవుగైకొనిమాటలాడి జరాసంధునిసందేశ మెఱిఁగించెద. సావధానులై యాలకింప వలయు ననిఁ జేదిరాజు బద్ధకమునెల్ల దూరమునకుఁ బాఱఁదోలి, యిందుమతిపైనున్న మతిని జేరఁబిలచి ధైర్యము జిక్కఁబట్టి సావధానుఁడై యుండెను.

అంతట జాతవేదుఁడు "దేవా! కొన్నికారణములనబట్టి మగధమహీపాలకుఁడు పరిస్తుతము వాసుదేవునిపై దండువిడియఁడు. మీరు గిరివ్రజపురమునకు దయచేయఁదలపోయుచున్నవారని యెట్లో మగధేశ్వరుఁడాకర్ణించి మిమ్మాప్తాంతములకింతలో రావలదనినొక్కఁ చెప్పుమనియెను. మీరిచ్చటనేయుండి వాసుదేవుని వ్యూహాములు కుట్ర వేషములనఁ యరసి తనకెప్పటికప్పుడు వర్తమాన మంపఁగలు

యునని మఱిమఱి నాచెవి నిల్లుకట్టుకొని పోరినాఁడు. ఇట్టిసమయము న మీరిల్లువిడిచి వత్తురేని మాగధునికి మనపైఁ గడుసులుక వొడము గలదు. అదియునుఁగాక మగధరాజ్యమున కెంతయు ద్రోహముగావిం పఁ దలంచుచున్న కళానందుఁడను పరమపాతకుఁడొక్కఁడు మీచే తఁజిక్కినట్లు తెలిసి మనమహారాజు పొందెడునానంద మింతింతయని నేను నణఁపఁజాలను. ఆమరాత్మని సత్వరమ తనతావునకుం దో డుకొని రమ్మనిసన్నబుత్తెంచె. ఆయుధపాణులైన కొందఱు రక్షక భటులనిచ్చి యామరుప్యాధముని మనస్వామికడ కంపకున్న మనకు నూటపక్కఁదు. కావున తద్విషయపర్యాలోచనము నొనర్పవలయుఁ జు మీ" యని యుపన్యసించుటయు జాతవేదునినెమ్మొగమునంకఁగొన్ని నిమిసములు తెప్పివాల్పుకచూచి రాఁట్లనియెను. నేను గిరివ్రజము నకు రావలచుటయుఁ గళానందుఁడు నాచేఁ జిక్కుటయు నిక్కు వము. అందు మొగటికార్యము నేను పూర్తిగలవాఁడ. కాని నినుసమ్మి కళానందుని విడిచిపుచ్చుటకునాకుమనసు తాళకున్నయది. ఏనెవ్వరివాఁడవో సమగ్రముగ నేనెఱుఁగకమున్ను జరాసంధునియా నతిచొప్పున వర్తింపనొప్పదుగదా! అన జాతవేదుఁడుమందహాసము తోఁ మోమునదమ్మి వికసింప రాజేంద్రా! అగువారెవ్వరో కానివారె వ్వరో తెలియవైతివి. జరాసంధునకు నాయందుఁగల దృఢవిశ్వాస మింక నేరియందును లేదు. నీకింతయనుమానము దోచినపిమ్మట నాకు జరాసంధమహీనల్లభుం డిట్టియవసరము నుపయుక్తం బగునం చు నొసఁగిన జాళువాపసిడియుంగర మిదిగో. ఈయానవాలైనఁగాం చిన మీకుఁ దగునంతనమ్మకము నాయందుఁ బొడమకపోదు." అని యుత్తరీయపుకొంగునఁ గట్టిన యంగుళీయకము విప్పి యప్పుడమితోని చేతం బెట్టెను.

రా జాయుంగరమెంతోగారవమునఁ జేకొని మగధరాజముద్ర

యందున్నదో లేదోయని దీపికదేరఁబనిచి పరీక్షించి తనలో "నిది నిజముగా మనమహారాజు పంపినసందేశమే కానియెడల నీయుంగర మెట్లితనికినచ్చు? ఈతనివాక్యములు విశ్వాసార్హములు. నేనీరనిచె ప్పినచొప్పున నతఁడంపఁడగునని యుంగరము దనయొద్దనుండు కొని "యోయీ! నీమాటలు మాకు విశ్వాసనీయముగ నిప్పుడుతోఁ చెడిని మగధరాజ్యముసకుం బోవసమకట్టి యున్నారముగాని యిఁక మానుకొందుము. కళానందుఁ డింతకుత్సితుఁడని యెన్నఁడెఱుఁగక వానికెంతయుఁజనవొసంగి మన్ననఁగావించినాఁడ. ఐనను వానినింక జరాసంధునియొద్ద కనిపివైతును. నీవికనేమైన నాతోముచ్చటింపవల సిన యంశములున్నవే?" యని యాశిశుపాలుఁడు పలుకుటయు జాత వేదుఁడు మోడముతో నిట్లనియెను. మహాత్మా! మీరిందుమతీయ ను మదవతిపైఁ జిత్తముహర్తంబుజేసినానరనియుఁ దద్విషయమైయెం తయుఁ బరితాపమొందుచున్నవారనియునాయింతియెంతయు గయ్యా ళితనమున మీపార్థనల కీయకొనలేదనియుఁగూడనేనువినియుంటిని. ఆకార్యమునందు వలయుపనినొనర్చి యూయెలనాఁగపొత్తు మీకొన ర్పఁగలననుఁ ధైర్యమునాకుఁగలదు. క్రిమక్రమముగా నున్నకొలఁదిని గాని నాసంగతి మీరలెఱుఁగఁజాలరు. అని మరియు నెద్దియోయనఁ బోవుచుండ శిశుపాలుఁడు మహానందముతోఁ దుళ్ళిపడి లేచిశరీరము పరవశముగా మిత్రుఁడా! నీవేరెవ్వరో యెఱుఁగనుగాని నీమాటలు వినినంతనె నాకుఁబంచప్రాణములు లేచివచ్చినవి. ఎత్తెఱఁగునఁగార్య ము సమాయత్తముచేసి నాచిత్తమునఁగల యుత్తలపాటు హరియిం చెదవో చెప్పఁగదేయని మీరఁజేయివైచి తట్టుచునడిగెను. జాతవే దుఁడును జిఱునగవుతో దేవా! నీవంటిపుణ్యజనునకు మేలుసేయుట మాజన్మముపవిత్రముజేసికొనుట. ఇక్కడికి మూఁడుకోసులు దూర మున మీయేలుబడికిలోనైనగ్రామము మహిళావతియనునది కలదు.

అందు మాచెలియలున్నది ఆమెపేరు హేమావతి నాపేరుమీరడిగి నారు ముందుగాఁ జెప్పమఱచితిని, నను జాతవేదుఁడందురు. చిన్న నాఁటనుండియు మా హేమావతి వయోచమత్కృతికిని, శతువులనైన గపటమాటలపొందికిచే నశేముఁజేసికొనుచేప్పకుకు గపటవేరుమోసిన ది. దానిందోడుకొనిచ్చి యీయింటిమతిశ్రీ నొక్కమాటు మాట లాడించితిమేని యీమె దారికివచ్చి మీయిచ్చనచ్చినట్ల తెఱఁగున మసలనంగీకరించు. నాకన్నజ్ఞ నొసంగుదురేని నేను సత్వరము రేపు రేపకడ దానింబంపెద దాని మగపనిని నాకు మఱఁదియు నగు హేమవిశారదుఁడొకవేళ నన్ను బంధుభావముచే నప్పట నిలిపినను నిలుపుంగాక బక్కల్లకిలో హేమావతిం గూర్చుండఁబెట్టి కుశీలవుని సాయమిచ్చి యిచ్చోటునకనిపెద. ఇందుమతిని దానిస్వాధీనముఁజేయుము. అంతయుఁ జక్కఁబడఁగలదు. నాకు ననుజ్ఞ దయచేయుదురేని యిప్పుడు మహిళావతికిం బోవువాఁడనని ప్రేమ యుట్టిపడునట్లు బలికెను. అమృతనిష్యందము గురిసినట్లు తద్వాక్య ములు చెవులంబడుటయు శిశుపాలుఁడు తననోఁచినమోములపంటమూ తీఁ భవించినదని వానింగొనియాడి జాతవేదా! నేఁడు నీవాఁడ. నా ప్రాణములునీయవి. నీమేలుమఱువఁజాల,ననుగ్రహింపవలయును. సత్వ రము రావలయుఁజుమీయని కౌగలించుకొని వానినంపి నిద్రింపనరి గెను. జాతవేదుఁడుఁ గుశీలవసమేతుండై యంతఃపురముఁజొసి యెందేని జనియె. ఆరాత్రియంతయుఁ జేదినాథుఁడు హేమావతివచ్చినట్లు తన సెజ్జమీఁది కిందుమతిం జేర్చినట్లు కలలు పెక్కులుగాంచుచు మెలఁ కువవచ్చినప్పుడెల్ల నిందుమతి యేఁడని పొరపాటుచే వెదకికొని యంత లో నది స్వప్నమని సిగ్గుపడి నిరాశచే నిట్టూర్పునిగుడ్చి మఱల నిద్రించుచుండెను.

## నాలుగవ పరిచ్ఛేదము.

"కలుగుటే నాకు మహానందదాయకము నిందుమతి బిగిచూ
రులాగిలిచ్చెనే! దొరకనేయెన్నడైన మృదుహాసతూలికాశయ్య నా
మొనెమ్మనితో నామేనదాకిన బవళించి సౌఖ్యవారాశినోలలాడుట!
లభియించునో ననుబోటియదృష్టహీనునకు మధ్యమలోకరంభయగు
నాయిందువదనను బట్టపురాణిగా నొనర్చి రాజపథమున నెక్కుడు
గారవముగాంచుట! అట్టిసుఖము నాకేల కలుగును." అని వగచుచు
శిశుపాలుడు మహిళావతీపురమునుండి యూహామావతి వచ్చుచున్న
దేమో కనుగొనిరమ్మని సేవకులనంపి వేకువనె మేలుకాంచి చలచి
త్తుడై యుండెను. ఆక్షణ మెంతచింతాక్రాంతుడయ్యెనో జాతవేదు
నిచెల్లిలిరాక యాతనికంతదూర మయ్యెను. ఉదయముగటతోడనే
చైద్యుడు మహాగ్నిపరిశ్రమతో జాతవేదుడు మోసగాడనియు
మాటలయదనమేకాని చేతలు ఘాతలని వాని నిందించుచుఁ బ్రిభా
కరుని యెండతెఱుణ్యము మొచ్చుకొలఁదిని దనతాపాగ్నియుఁ గోపా
గ్నియుఁ బ్రిజ్వరిం నోడలుదెలియక పిచ్చివాఁడువోలె భయంకరాకా
రుఁడై యుండెను. రెండుగడియల పొద్దువేళ నెట్టెటో యాతఁడొక
మా ఉద్యానవనమునకుంబోయి చందనికాంతవేదికపై బూలసెజ్జ
మేనుజేర్చి యుస్సురుస్సురనుచు నిందుమతీవిరహాగ్నిఁబారలుచుండనం
త సతిత్వరితముగఁ గుశీలవుఁడరుదెంచి జోహారొనర్చి "పరాకు మహా
రాజా! పరాకు! హేమావతి యింకనొకగడియలో దేవరమందిరము
నకువచ్చును. ఆమెభర్త జాతవేదునిరానీయక నిలిపినాఁడు. కావునఁ
దన్ను హుమియింపుమని జాతవేదుఁడు మఱిమఱియేలినవారిం బ్రార్థిం
చితినని మనవిజేయుమనియె ననివిన్నవించెను. మెంటనే ముక్కు
మూలుచు లేవ సతువలేకయుండు నారాజు చప్పనభానుపునుండిలేచి

చకచకనడచి మందిరముజేరియుండుసప్పటికిఁ జండభానుండుచేదిరాజు శాసనమునసే త్తెత్తుణ్యముదించి యెల్లరకు దర్శనీయుడై యపరవారి నిధింజొచ్చె. శిశుపాలుని మనసునంగ్రమ్ముకొన్న కామాంధకారము భాతి నలుదెసలం గాఁబుచీఁకటులు గ్రిమ్మియుండెను. అంత నోంకార నాదములతో బోయలచే మోయంబడుపల్లకి యొక్కటి కోటగుమ్మ ముకడఁ గానఁబడుటయు శిశుపాలుఁడు మేడదిగి వచ్చి యాపల్లకిని మెల్లమెల్ల నిందుమతియున్న గదికిం దిసికొని పొమ్మని యానతిచ్చె. కుశీలవుండు జేరంబిలిచి నేనా హేమావతి నొక్కమాఱు చూడవచ్చునే యని యడిగెను. కుశీలవుండు నవ్వుచు "దేవా! యీమె పరపురుషుల కెన్నఁడును గానంబడదు. పరమసాధ్వి. మహారాజులు సోదర సహోదరులగుటచే మీకంటఁబడుటకు మీపశ్నములకు జాబొసంగుటకు నీయఁగొనియె. అదియైన నొక్కమారేకాని దినదినమును మీవంటివారి కగుపడుటకు సిగ్గుపడును. కానలసిన నిప్పుడే యొక్కసారి మీరు ముచ్చటింపవచ్చును." అని యుత్తరమిచ్చెను. హేమావతి పల్లకిడిగ్గి యిందుమతియొద్దనున్న దాసియొక్కర్తు తనకా గదిలోనికిం దారిజూప నందుఁ బ్రివేశించి యొకపీఠముపైనఁ గూరుచుండెను. అతిథియైవచ్చిన యాసుందరాంగిని గడుమన్నన సేయుమని రాజానతిచ్చుటచే దాసియు చానితో నిందుమతియు నామెను గారవించి శేకాని యామె యెన్నఁడో యేలవచ్చినదో వాకొఱుఁగరు. హేమావతికూరుచున్న కొన్ననిమిషములకుఁ గుశీలవుఁ డరుదెంచి "యమ్మా మహారాజుగారు తమసందర్శనముఁ జేయఁగోరుచున్నవారు. వారు మీకు సోదరప్రాయులగుటచేఁ దమరు సంశయింపఁ బనిలేకసుఁడీ" యని పలికెను. హేమావతి సిగ్గునఁ దలనంచుకొని చూరకుండుటచేఁ గుశీలవుం డది యంగీకారసూచకమే యనినిశ్చయించి మహారాజుకు దోడుకొనివచ్చెను.

మహీకాంతునిఁగాంచి కాంతలెల్ల దిగ్గునలేచి నిలిచిరి. కుశీల వుఁడు రాజుకు కొకప్రీతమునైవ నాతండందుఁ గూర్చుండెను. అంతఁ గొంతసేపు వారెవ్వరు నోరెత్తక నిశ్శబ్దముగ నిలిచియుండ, రాజు హేమావతింజూచి యిట్లులనియె. అమ్మా! నీవు పుట్టినింటికి వచ్చిన ట్టు భావింపవలయునుగాని యన్యథా యెంచవలదు. జాతవేదుఁడు నేఁడును నీకుసోదరుఁడే మే. నీయిచ్చనచ్చినన్ని దినంబులు నీయిచ్చవచ్చి నట్లు లిచ్చటనుండి యసంతరము నీగృహముఁ కరుగవచ్చు, మీయ న్నగారు నీశోకంతయు నామూలాగ్రముగఁ జెప్పియుండవచ్చునని నేఁదిలంచెదను. అనపుడు హేమావతి సిగ్గుఁ గొంచెముసే పూర కుండి మొగమిఁకొకైపునకుఁ ద్రిప్పి రాజుఁద్దేశించి యిట్లనియెను. దేవా! పూయన్నగారు నన్ను బలవంతమున నిటకంపి. సోదరుని మాటఁ దోసివేయఁజాలకయు సోదరిపిల్లలఁగారాజుగారిమీఁట యు పేక్షణీయముగానియు నాపాణేశ్వరునెట్లో రెయొడంబఱచి యిట వచ్చితిని. పుట్టి బుద్ధియెఱిఁగిన తరువాతఁ బరపురుషులతో నేను సం భాషించి యెఱుఁగను సరియేకదా వారిమొగములు పొరిబాటునైన జూచియుండలేదు. అందుచే నాకిపుడిక్క యేలినవాఁడు మరలదర్శ న మీయవలదని నేఁడు మదివి చేసికొందును. అంతియకాదు. నాగిది లోనికి నేనుండునంతకాలము సన్యపురుషులు స్త్రీలు రావలనుఁబడదు. ఇందులకు మీరంగీకరించి యంపిఱుఁగతినమైపయుత్తగువొసంగుదు రేని యిందులపుచూడఁ. గానిచో...నని యింక నేమో చెప్పఁబోవు చుండఁగా శిశుపాలుఁడు మాట కిడ్డమువచ్చి "నీయిచ్చవచ్చినట్లు లుంపుము. స్త్రీలయిం నీవు వనియించు నాగారముపరికి రాకుండఁ జేసెద. శిశుపాలుఁడు చండశాసనుండనుట నీవెఱుంగవే! ఇఁక నే భోజనమునకరిదఁగె. ఈవాసి నీవడిగినపదార్థములెల్ల నీకిచ్చు. ఇదికాక మీకుఁగీవు ఁ మీఁ న్నవాఁడగుదా! యని చెప్పి లోనికింజని

యెను. శిశుపాలుఁ డున్నంతసేపు నిందుమతిగుండెలు దడదడఁగొట్టు కొనసాగెను. లతఁడు గదివిడచినసపిదపఁ గుదుటఁబడుటయునామె యాకాంక్షత్తజవ్వనియేలవచ్చెనని తలపోఁతలకుంజొచ్చెను. దాసియంత టబంగరుపళ్ళెరములతో నారగింపఁ బంచభక్ష్యపరమాన్నములు దెచ్చి నివేదింప నిందుమతి యేదోదైన్యముతో నారంగించెను. హేమావతి చింతయేమియులేక భుక్తించెను.

భోజనానంతరముఁ గొంతవఱకు శిశుపాలునిచర్యలు. లోక న్యనహరిములు మొగలగుసవి చెప్పకొని కాలముంబుచ్చిరి. మాటల సందడిలో నొకమా ఱిందుమతి హేమావతిఁజూచి "యమ్మా! మిరాదెవ్వరో యేలయిచ్చటకరుదెంచిరో నాకెఱిఁగింపఁగలరా" యనెను. అసవుడు నామె ముహూర్తమాత్రముసేపు యోచించి యెట్టకే ల కీచంగమునఁబలుకఁదొడఁగెను. అమ్మా! నాజన్మవృత్తాంతమా తయు నీకేల? నాపేరు హేమావతి. నాతవేదుఁడను నాయన్నగారు జరాసంధునయొద్దనుండి శిశుపాలున యొద్దకువచ్చినాఁడు. కళానందు డు మగధరాజ్యమునకు దోహమూ జేయఁదలఁచుచు దైవవశమునఁబడ్డాఁడు. ఈతనిని మగధరాజునొద్దకుం దోడుకొని మాయన్న యరుగు ననినందుమతి మొగము వెలవెలఁబాఱి శరీరముగాలితాఁ కునంగడలు తీవచాడ్పున వడఁకఁ గన్నుల నీరుగ్రమ్మ నోటమాట లేకయుండెను. హేమావతియు దాసియు నామెనుబట్టియూరార్చిరి. ఆదుఃఖకారణ మెఱ్ఱియని హేమావతి పలుమాఱు నొక్కి యడుగ గద్గదకంఠయై యిందుమతి యిట్లనియె! హా! దైవమా! ఏనాటికా నాఁడె నాకోర్కులు భంగముజేసి నన్నఁడచివేయుచుంటివి? నన్ను జెఱనుండి విముక్తురాలను జేయుదునన్నందులకుఁ గాఁబోలు కళానం దునకుఁ గూడ నిందు మహాపద మూఁడదలఁచియున్నది! ఈమంద భాగ్యరాలిని రక్షింపడలఁపకున్న నాకళానందుఁడైన బ్రిదుకుఁగదా!

కటకటా! జరాసంధునిచేతఁ గళానందుఁడు చిక్కుట పులినోట మేక పిల్లపడుటఁగాదె! ఇంక నాతనికి బ్రిదు కెక్కఁడిది! అమ్మా! నీసో దరుఁడెంతభూత యొసర్చునమ్మా! అయ్యయ్యో! ఇదిరాజకార్యము కదా! ఆయసలోపమేమున్నది. హా! కళానందా! నన్నీపరమదుర్మార్గుల మధ్యమునఁబాఱవైచి నీవరిగెదవే! అయ్యో! అమ్మకడుపునఁ బుట్టినదిమొదలు పట్టుమని యొక్కనాఁడైన హాయిగానిదురింపనైతి. దినదినగండము వేయియేండ్లాయు వన్నట్లు మొండినైజీవించుచున్నాను. హేమావతి తల్లీ! నాకేమయిన గతిచెప్పుమమ్మా!" యని యామెపాదములపైఁబడి వెక్కివెక్కి యేఁడువనారంభించెను. హేమావతియు నామె నూఱడించి ధైర్యముఁజెప్పి చూసి నావలకుంజనుమని "యిందుమతీ! నిన్ను దనకుఁగూర్చుమని శిశుపాలుఁడు ననురావించినాఁడు. నీకొక్కయాలోచనము నెఱిఁగించెదవినుము. అని యెద్దియో యొకజాముసే పామె కుపదేశించెను. అతిశ్రద్ధతో నాయుపన్యాసమంతయు నాలకించి యిందుమతి మీరహస్యపుమాటలు తన కమితధైర్యముంబురికొల్పఁ "హేమావతీ! నీవు నాతల్లివి. మాయమ్మ మును జచ్చి నీరూపముఁ ననతరించెనని తోఁచెను." అని దాసింబిలిచి "యోసీ! మహారాజుగారికి త్వరమువాయివలయు నొకకలమును దీసికొనిర" మ్మని చెప్పెను. అదివఱకు శిశుపాలునిపేరువిన్న నేవగించుకొను నిందుమతి యీతనికి త్వరము వాయిమందలఁచుట యెంత యేని యాశ్చర్యముగా నెంచుకొని కలముదెచ్చియిచ్చెను. ఇందుమతి యొకజాబువ్రాసి దివ్వెవెలుఁగున హేమావతికిందూపి యామెయు నది చక్కగా నున్నదనిన నెనుక మడఁచి యొకచో దాఁచి యెంత యుసంతసించెను. హేమావతియుఁ గొంతసేపటికి గుఱ్ఱుపట్టినిద్రించెను. దాసి మాత్రము కలవరపడి యీమాయకు నచ్చెరువడి నిద్రపట్టక పక్కమీఁదఁ బొరల నారంభించెను.

## ఐదవ ప్రకరణము.

"హృషీకేశ్వరా! తమరసికకథయు నాయండలి గాఢానురాగమును దెలియఁజాలక యింతకాలము బేలనై మీచారిత్రములకుఁ బెడచెవియొగ్గితి. చేదిపురమునకువచ్చిన నాఁటఁగొలె దేవరవారి గుణములు చెప్పులారవినుటఁబట్టియుఁ, దమచర్యలు కన్నులారఁ గాంచుటంబట్టియు, మీపైనాచిత్తము హత్తియుండి యెద్దియుందోఁచకున్నది. చూడఁ జూడ నీవ పుణ్యజనాగ్రగణ్యుఁడవనియు, నీవ యోగ్యుఁడవనియు, నీవ రసికుఁడవనియు నామదికి దృఢముగాసచ్చినయది. మీకు శాశ్వతసౌఖ్యము గలుగఁజేయఁ దనమున సంకల్పించియున్నదాన. మీకేలువట్టుటకన్న నాకు నెక్కుడు భాగ్యమున్నదే. ఇన మాచుట్టపక్కముల సందఱుం బిలుననఁపి వారువచ్చినవెనుక వివాహము జరిగించుకొనుఁడని వేఁడుకొనుచున్నాను. నాకింక నిమిస మొక్కమహాయుగముగఁ దోఁచుచున్నది. తాళఁజాలఁ. కావున నత్తణము నాకీయనుండి మిమ్ముఁగలుగఁజేయఁ గోరుచున్నదాన. శిశుపాలమహారాజు నాధనము. ఇందుమతి శిశుపాలునిధనము. ఇంతకాలము నాయెనర్చిన యవివేకవతనమును మన్నింపవలయు"నని యున్న యొకజాబుఁ జదువుకొనుచు శిశుపాలుం డుదయముఁ దన యంతిపురమున నొకచోఁ గూరుచుండెను ఆకమ్మఁ దెచ్చియిచ్చిన దాసితోడనే యక్కడనుండి తన నెలవునకుం బోయె. మహారాజు జాబు మొదటనుండి తుదవఱకు నత్యంతానందముతోఁ జదువుకొని యామాటల తియ్యఁదనముచే నాజాబు విడువఁజాలక పదిసారులు చదివి యండలి పరిత్యక్తరసౌష్ఠవమునకును, బ్రతిపదమార్దవమునకును దనలోఁ దాన ముతీయుచు నానంద పారావారమున నోలలాడఁదొడఁగెను. ఇంక జాబు కన్నులనద్దుకొని హాయి

హాయియని యొక్కమాఱును, హృదయమా! నీవింక శాంతినొందు మని యొక్కమాఱును, కామదేవా! నీవునాపై విక్రియించి యధికారముచేయు కాముగడచినదినుమీయని యొక్కమాఱును, హా! యిందుముఖీ! నా మనసు నీట్లనాలాగున నిన్నెఱగి కాముడు నిట్లు లపాలు చేసితివిటుల నిజము సెలుకిడమీరాడ దెలియకపోదుసుమీ యని యొక్కమాఱును, కరిభమహామును నాపైనడిగినకై వడమిన నేమి, వ్రతముసెడిన ఫలమునక్కిట్టు నాహృదయేశ్వరి, యిందుమతి నా పాలఁబడినదని యొక్కమాఱును దలపోయుచు తుణతుణముఁ జిత్తభ్రమకులోనై "అయ్యో! చుట్టములు నచ్చుదాఁక నన్నాగుమన్నది. ఈ విరహమునైనఁ గిశోరపాలుని నశమా? యిప్పుడేనెలపోయి యాయెలనాగ బిగియూగుకొనగిలిఁ జేరరాదు! రాదురాదు. కాముకులు వేగిరమునఁ బ్రణయిజనమునకునులుకఁబడమించినచోఁ గార్యము చెడునని పరిపరివిధములఁ జింతించుచుండెను" ఇట్లిందుమతియందుఁ దగిలినజెంద ముఖుఁ డాతఁడు భోజనంబు మఱచి ప్రొద్దగుదాఁక మహోన్నతముసకుం జనకునికి సేవగలువచ్చి మధ్యాహ్నమైనదని విన్నవించి యెట్టెటో లోనికిం దీసుకొనిపోయి యారగింపఁజేసిరి.

భోజనానంతరమునందు మహారాజు కాంతశాంతమునొంది తనకిట్టి మహోపకారముఁ గావించిన హేమావతిం జూడఁదలఁచుకొను చుండ నింతలో దాసి డాసి "దేవా! హేమావతి యింటికింజనుటకు సెలవువేఁడుచున్నయది. అత్తవారింటఁ గాఁపురము సేయుచున్నదగుట సిటఁడడవుచేసిన నెగ్గగునని మనవిచేయుచున్నది. దేవరవారి సెల వెప్పుడైన నప్పుడ కిమ్మనవత్తునని చెప్పుచున్నది. ఆనెలఁతను నిలుపుట మనకును శ్రేయముకా" దని విన్నవింప నించుక మోఁచించి యది యట్టిదికాఁదలఁచి ప్రయాణమునకు సమ్మతించి పల్లకిబోయల నాయత్తముచేయుమని సేవకుల కాసతిచ్చెను. దాసియు హేమావతి

తో రాజుగారియుత్తరువుఁజెప్పి పయనమైయుండుమనియె. అంతలోఁ బల్లకి బోయలు మోసికొనివచ్చి యాగదిముందరదింపిరి. కతిపయ దినముల మైత్రియైనను హేమావతికిం దనకు మనసుకలియుటచేనిందుమతి యామెనెడఁబాయఁజాలక బెంగగొని కంటఁ దడిపెట్టుకొనుచు నిలిచెను. హేమావతి పల్లకిలోఁ గూరుచుండఁ జనుచు నిందుమతిని బుజ్జగించి తన చెప్పినచారి దొక్కిన సకలసౌఖ్యములు సేకుఱునని నొక్కిచెప్పెను. అంతలో మహారాజవోటికరుదెంచి హేమావతి నుద్దేశించి "అమ్మా! నీవు నా సమిష్టముడిన శిక్షకు నీకు నేను బ్రత్యుపకార మెట్లుసేయుదు. అయిన నా మనంబు సంతసించునట్లు నీ వీపసరనము లగ్రహింపవలయు"నని కొన్నినగలు, సన్నని వలువలు కుశీలవునిచేతికిచ్చి యామె కిమ్మనెను. హేమావతి యాభూషణంబులందుకొని పల్లకిలోఁ గూరుచుండ రాజు కుశీలవుని జూచి "నీవీమెతో నరిగి యామె నింటికడ సప్పగించి జాతవేదునిఁ జూడ కనికి నాకెద్దియుం దోఁచుటలేదనియు సత్వరము రమ్మనియుంజెప్పి వారి నంపెను. బోయలు పల్లకి మోసికొనిపోవుచు క్షణకాలమున నచ్చటి వారి దృష్టిపథమునుండి దాఁటి చనిరి. అమ్మె చనిన కొంతసేపుదనుక నిందుమతి వగచి దాసితో హేమావతి కలికిక్షుతనమును, వచో చమత్కృతియుఁ గార్యసాధకతయందలి నేర్పరితనమును వేయినోళ్ళఁ బొగడుచు నామెసహవాసము లేందునకుఁ గుందసాగెను. శీఘ్ర పాలుని మతి యిందుమతీవివాహమునందు లీనమైయుండి లోకవ్యవహారమునుఱచి జాతవేదునకై నిరీక్షించుచున్నది.

తను పన్నినపన్నుగడ కొంతవఱకు సాగినఁదలుకముదమందుచు జాతవేదుఁడు కుశీలవునితోఁ గూడ మఱునాఁడు సంజవేళఁ జేది నగరమునకుఁజని మహారాజును సందర్శించెను. జాతవేదునిఁ దర్శనము మహారాజునకుఁ గుతూహలజనకమగనుండుటచే నాతని గ్రాం

చుటయు దిగ్గునలేచి "మిత్రిరత్నమా! యరుదెంచితే! ఈరెండుదిన ములుదుర్దినములట్లు నాకుఁదోచినవి. మిత్రిగర్శనము లేకున్నమాము ఖాంభోజములు వికాసముడప్పియుంచుటయొక్కయ చ్చెరువే. రమ్మిటఁ గూర్చుండు"మని పీఠముంజూపెను. జాతవేదుఁడు నందుగూరుచుండి మెల్లమెల్ల రాజుతో "దేవా! మాచెల్లెలు తమయానతి చొప్పున వర్తించినదికదా"యని యడిగెను. ఆపలుకులకు జోడు చిఱునగ వునగి "సరిసరి వర్తించినదికదా యని మెల్లఁగ నడుగుచున్నావా? మీచెలియలినేర్పరితనమును దానివాగ్విచనయు నెట్టివియో నేనెఱుఁగను గాని నాపేరువినిసప్పుడు గజగజ వడఁకుసట్టి యిందుమతి నాపై వలపు నిలిపి నాకుత్తరమువ్రాసినది. ఆహా! ఏమి హేమావతి! నీసో దరియైన యామె నేర్పరితనమునఁ గొదువగనుండి నేర్చునే? ఆమె మాటలకే కాక రూపమునకుఁగూడ సచ్చముగ నిన్నఁ బోలి నీకుఁ జెలియలనఁగియున్నది. ఇందుమతి వివాహమగుదాఁక నా దగ్గఱ నుండవలయు జుమీ నెచ్చెలీ!" యని శ్లాఘించి వేడుకొనెను. ఆమాటలలోఁ గడిపటిది తన కిష్టముగాకున్నను రాజునకలుక వొడము ననుసందియముతో వల్లెయని మాటలచే నాసంగతి మఱి పించి జాతవేదుఁ డిట్లనియె. "దేవా! నేనువచ్చినకార్యము దేవరవారు మన్నించినాము. గిరివ్రజమునకు మీరింతలో రానక్కఱలే దనియుఁ కళానందుని నాతోడ నంపుమని మగధరాజుమీకు సందేశ మంపి నందున నేనిందులకు వచ్చితిని. నాయిచ్చవచ్చినట్లు నేనిందుఁ దడవు మసలితిఁ జండశాసనుఁడగు మగధనాయకుఁడు మన యిరుగుర పై సలుగు. అతని కలుక వొడమించుట గాఱుచిచ్చున నఱి కుట, మీకు సంధియము నాయెడఁదోచనేరాదు. తోచిన నీయుం గిరముంగనుఁగొని నాసందేశము మాగధునిదిగా నిశ్చయించినఁ జనుఁ గదా! కళానందుని గిరివ్రజమున విడిచిచ్చుచ్చి యిందుమతి చుట్టము

లఁబక్కములు నెచ్చెలులుఁ దోడఁదీసికొని యొకమాసముసకు నేనిట క రుదెంచి యిందుమతీవివాహము కనులారఁ గాంచి యాఁతండింతు. కావున నాకు తేపు ముసలు దయసేయువలయు. రాజుగారలి సతికిచ్చి మించి వర్తింపవెఱచి యిట్లు దేవరవారి కెపురాడవలసినందులు కెం తయు సిగ్గుపడుచున్నవాఁడ. నన్ను తీమియించి సెలవొసంగుఁడు.' అని జాతవేదుఁడు వేఁడుకొనుటయు శిశుపాలుండొకించుక యోఁచించి దాను బలిమిచే జాతవేదు నాప్తుఁ మగధేశ్వరుని కకారణము యలుక పుట్టించుట యుచితమని నాతఁడు నిశ్చయముగ మగధరాజుచే నంపఁబడిన యాప్తుఁడనియు నమ్మియూతనితో నిట్లనియె. "మిత్రుఁడా నీన్ను జరాసంధుఁడే నాయొద్దకుఁబొంచెనుమాట నిశ్చయము. కళానందుని సత్వరము గిరివ్రజమునకుఁపుచున్న నామహారాజు మ నలపై నలుగుట సత్యమేకాని నిజఁబూచిరది మొనలు నినుమిముక మనసురాకున్నది. అఘటనఘటనాసమర్థుఁడ వగు నీవపరపరమేష్ఠివని తోఁచుచున్నది. ఇందుమతి బందుఁలనెల్లఁ వెంటఁబెట్టుకొనివత్తునని నీవునామీఁదఁ నోట్టుబెట్టుకొందువేని నినుబంపెద. అని జాతవేదుఁ డు నగి "దేవా! ఎంతమాట! మీతోఁ వాగ్దానముఁజేసి మరల రా కుండుటకు నామనసు నిలుచునె! మీతోడు. నేను తప్పక వచ్చు వాఁడ" నని యొట్టుబెట్టుకొనెను. తరువాత శిశుపాలుఁడు వారిపయ నము మఱునాఁ డుదయమునసే యని నిశ్చయించి భోజనమునకుం జని జాతవేదునితోఁగూడ సంతోషముతో విందారగించెను. భోజ నానంతరమున నాతఁడుకళానందుని బిలువనంపి యాతనితోనిట్లనియె "ఓయీ! కళానందా నాటిరాచవాఁడవనియుఁ గళావిదుఁడవనియు నిన్నెంతయుఁగారవించితిని. నాకుఁబ్రత్యుపకారమున వపకారముసేయకున్న మాకుం బూజనీయుఁడగు జరాసంధున కెగ్గుదలపెట్టిన కారణమున నీవుమాకుఁ బగతుఁడవు. మగధరాజ్యమునకు వినాశముఁ దలపెట్టుట

స్వవినాశముఁగోరి తెచ్చుకొనుట. గిరివ్రజమునఁబుట్టి పరిగి యీమహీపాలునిచే సనేకములగు నుపకారములఁబడసి తుదకాతనికి హానిచేయ యత్నించుట సీకుఁదగినదికాని మఱియొకనికిం దగదు. అయిఁదీతు వాకసమునిలుపఁ గాలు పైకిఁజాపినట్లు నీవంటియపరిమోజకుఁడుమగధరాజ్యమున కేమిమేలుగావింపఁగలఁడు? నీచక్కఁదనము నీపసుచుప్రాయము నీవిద్యావైభవముఁజూడ నేమనుటకు నేమిసేయుటకు నాకుమనసురాదు. నీవు నాతావుననుండ జరాసంధుఁడెట్లొగి నిన్నందోపుతెమ్మని యీజాతవేదునంపె. వీనితో నీకు తోపుదయమునసేపయనము. నీయాయుష్కాలము ముగియుటచేతనే నీకింత చెడుబుద్ధిపుట్టినది." అని శిశుపాలుఁడు మందలించుటయుఁ గిళాసంచుఁడుపద్వచశ్శిక్షణమున మొగము రక్తవిహీనమై చిన్నబోఁడ నసయంత్యకాలము సమీపించినదని నిశ్చయించుకొని సౌందర్యతిలక తనపైనిలిపిన యనురాగము తుడిచెండమునఁ బరిమార్జించినదనియుఁ దన ముసలితల్లి యీమాటవినినపక్షమునఁ దఱుణమగుండియలుపగిలి చచ్చుననియు వగచి దైవికమునకుఁ బ్రతిక్రియ మనుష్యయత్నమున లేదనియెఱిగి శిశుపాలుని మాటలకుఁ బ్రత్యుత్తరమునెప్పక నిలిచియుండెను. అనంతరమిరుగురుసేవకులఁ బిలిచి రాజు కళానందుని యథాస్థానమునకుం గొంపోవుఁడని యానతిచ్చెను.

అత్తఁ డన్వలకరిగినవెనుకఁ జేదిరాజు జాతవేదుని నెమ్మొగముఁ గనుంగొని యిట్లనియె. "మిత్రుఁడా! నామనసు సహజకఠినమైనదయ్యు నీతనియవస్థకు మిగులంజాలినొందుచున్నది. ఈతనిఁగాంచిన నాటఁగోలె వీనియందు నాకతిస్నేహమైనది. ఇందులకుఁ గారణముఱయఁజాల. చక్కఁదనముకా భూలోకజయంతుఁడు, చదువుళకా పుంభావసరస్వతి, చేసినదా రాజద్రోహము. అట్లని హానిసేయ మనస్సు రాదు. ఇట్లనియూరకుండరాదు. వీనినెట్లైనఁదరిమించి నాకడ్డనిలుప

వలయుననికోరుచున్నాఁడ. దీనికినీవేమందువు? అనవుడు వెడనవ్వుమొ గమునవెలయ జాతవేదుఁడు రాజుతో "మహారాజ! రాజద్రోహము సకలపాతకములలో నెక్కుఁడు. అపృతము మొదలగు పాతకముల నొనరించినమనుజుఁడు తానె చెడు. కాని రాజద్రోహముసేయువాఁడు దేశమునకంతకును హానిదెచ్చును. మీరు వీనివిషయమైపాపముదలఁ పరాదు. ఈకళానందుఁడు శిక్షార్హుఁడు. ఈతఁడు చక్కఁదనమున మనసునట్టులొప్పియుండి కార్యము నతిద్రోహబుద్ధి పూనియున్న వాఁడు. కాఁబట్టి యీతనిఁ దక్షణము జరాసంధునొద్ద కనుప్రుట యుక్తకరము. ఇదిగాక యిఁకొకరహస్యమున్నది. ఇందుమతి యీతని సోయగ మొక్కమాఱు పొసఁగాటునఁగాంచిన నీయందుమా త్తినడెంద మాతనిపై నిలుప్రుటనిశ్చయము. మీరెఱుఁగని దేమున్నది. ఆఁడువాండ్రచిత్తములు చంచలములగుట జగత్ప్రసిద్ధముకదా. ఆమె హృదయమటుతిరిగెనా యిటుత్రిప్పట కేరితరమునుగాదుసుమీ!" యని యీతనికి నమ్మకముద్రోచునట్లు బలికెను. పూర్వోదాహృతములగు కారణములలోఁ గడపటిది శిశుపాలుని మనసునకు గాటముగనాటుటఁజేసి మఱునాఁడుసభయమునఁ గళానందుని ప్రయాణమునిశ్చయించి జాతవేదుఁడొక్కఁడు వానింగొనిపోవ నోపండని రత్నఖేటుఁడును నొక దండనాథుని మఱేనలుగురువీరభటుల సాయమిచ్చి తోపకడఁ జనుమని యానతిచ్చెను.

కళానందుని పయనమునుగూర్చి యాయిందుమతి దాసివలన విని ముఖపటియట్టు లంతఁగాఁ బైకివాపోవఁజయ్యె. హేమావతివచ్చిన ప్రాది యిందుమతియవస్థలో నెంతయు మార్పుగలుగుటకుదాసియక్ష్జమంది కారణమునిజస్థితియు నెఱుంగక కలవరపడసాగెను. కళానందుఁడు మృత్యుముఖమునకరుగుచున్నాఁడని మున్నుదుఃఖించినదయ్యె నేఁడూరకుండెనేకాని యేకారణముచేతనో రాత్రి యామెకంటికి నిదు

రణాక మనఃక్షోభ మొందసాగెను. మఱునాఁ డుదయమున జాతవే దుఁడు పెంగలకడలేచి రత్నఖేటప్రముఖులఁ బిలిచి కళానందునివెంటఁ బెట్టుగొని శిఖిపాలునియొద్ద సెలవుదీసికొని బయలుదేఱెను.

---

## ఆజ్ఞా పరిగ్రహణము.

"అట్లాయోగిని ముద్దుబంగరమునగైకొని కైలాసంబునకరిగివత్తుననిచెప్పి చాలకాలమైనది. లోకమాతయగు గిరికన్య మా విషయమై యేమనినదో యెఱుఁగనైతి. నిశ్చయముగ నామె యోగిని యో మమువంచింపఁదలఁచి యొరులచేనంపఁబడినరాక్షసాంగనయో నాకుఁ దెలియకున్నది. మామహారాజు పెక్కుచిక్కులలోఁదగులొక్కనియున్నవాఁడు. మున్నాప్తులైన రాకొమరులనేకులు నేఁడు కారణాంతరమునఁ బగఱయై కత్తిగట్ట నుంకించుచున్నవారు. నాకతమునఁ జంద్రపాలుఁడుకూడ మహారాజునకు శత్రిపక్షములోనివాఁ డగును గాఁబోలు. నాపాడుహృదయము సౌందర్యతిలకపైఁ నేల హత్తుకొన వలయు? చంద్రపాలుఁడాపూఁబోడినినాకొనఁగనేఁ? అంతటిభాగ్యమా నాకు? ఈదినమునఁ జంద్రపాలుఁడు తన యభిప్రాయమును జరాసంధునకు విన్నవించునఁట. నేనిప్పుడక్కడకరిగెదఁగాక." అని తనలోఁ దాను శంకించుకొనుచు రణార్ణవుఁడు గృహమువెడలి రాజమందిరమునకరిగెను. ఇంతలో మహారాజునొద్దకు చంద్రపాలుఁడు రాఁదలఁచుకొని సింగమువసియించు గుహకుం జనుమేకపోతువలె బెదరసాగెను. తనకూఁతును రణార్ణవున కిచ్చుట వలనుపడదని కూరకర్మనిరతుఁడగు మహారాజుతోఁ జెప్పువిన్నవింతునని చంద్రపాలుఁడును, తనకతమునఁ దండ్రికింతవందురుట చేకురెనని గుణోత్తమయు నాదినమున

రాజు వృద్ధుఁడగు చందిపాలునిపై నలిగి యేమిచేయునో యని యం
డఱును డెందము రాయివడినట్లు చింతాక్రాంతులైరి. చంద్రపాలు
డాదినమున నుదయమునసనే మేలుకాంచి యిలువేల్పులకు మ్రొక్కి-
యప్పుడప్పుడే యుదయశైలము నలంకరించిన భగవంతుఁడగు ప్రభా
కరునకు నంజలియొసర్చి యొక్కయరడమ్మునెక్కి రాజగృహమున
కరిగెను. జరాసంధునొద్దకరుగుచున్న జనకునిగాంచి కూఁతురు కంట
నీరుడెచ్చుకొని రాగలతికతో "నోసీ! మాయయ్య మరల నాకన్న
లకుఁ గానఁబడునే. అకటా! నానిమిత్తమున మా యప్ప కిప్పు డెట్టికీడు
మూఁడనున్నదో" యని యంగలార్చుచుండ రాగలతికయుఁ దనకుఁ
గల భయమునదియే యగుట నించుక శంకించి తాఁనవగచిన గుణో
త్తమ బొత్తుగ నాఁగఁజాలదని ధైర్యముచెప్పి దుఃఖోపశమనముఁగా
వించెను. బాలికయు నాపూఁట చలిది యూరగింపక తండ్రివచ్చిన
వెనుక నాతనితోఁగూడ భుఁజింతునని యూరకుండెను.

అటఁ జందిపాలుఁడరుగకమున్న రణార్ణవుఁడు పరుగుపరుగున
నప్పుడప్పుడే లేచి కాలకృత్యములుదీర్చుకొని కూరుచుండిన కృపా
లునిపాలికిఁజని నమస్కరము లుగావించి విసయమొసఁగనొకచోఁ గూరు
చుండెను.

అత్తఱి మహారాజుమొగము విచారసూచకమై యత్యంతమ
నఃక్షోభమునుదెలుపుచుండెను. కొండొకతడ వొండొరులతోఁబలుక
క వాహారకయుండ నెట్టకేలకుజరాసంధుఁడిట్లనియె. ఉంగరముంగేత
కీతడళమునుంగూడఁ గైకొనియోగినియెంతకాలమయ్యెనిచ్చటనుండి
చనె? ఇంకనామెవచ్చునను నమ్మకమునీకుఁగలదే? అనవుడురణార్ణవుం
డుభయమున వెలవెలఁబోవుమొగముతో నిట్లనియె. "దేవా! ఆమెకై లా
సమునకుఁబోయి శర్వాణితోఁ బ్రసంగించి తప్పకవచ్చునను నమ్మ
కముకలదు. వేగిరపడినంగార్యము చెడునుగదా!" అనిమఱియునేమో

యనఁబోవునప్పటికిఁ బ్రతీహారికవ్రేదుఁబనిచిచి "దేవా! చంద్రపాలుఁడు వచ్చి దేవరదర్శనము గోరుచున్నవాఁడు. ముహూర్తమయ్యేనేని తోడు కొనివచ్చెద" నని విన్నపముగావింప వానిం దోడుకొనిరమ్మని యూ నతిచ్చి రాజు రణార్ణవునితో "వత్సా! ఈదినమునసే చంద్రపాలుఁ డు తనకూఁతును నీకొసంగునదియు లేనిదియుఁ దెలియఁ జెప్పవచ్చె నీవిచ్చటనుండరాదు. ఆవిక్కడిలోనికిం జనుఁ" మని యనిపెను. ఇంతలోఁ జంద్రపాలుఁడును మెల్లమెల్లఁ సౌంధాతఁరముంజొచ్చి జేని సన్నిధికిం జని యభివందన మాచరించి యాతని యెట్టయెదుట నొక యుచితాసనమునఁ గూర్చుండెను. మగధదేశవ్యవహారము లొకకొ న్ని యాతనితోఁ ముచ్చటించి భూమిపాలుఁడు చంద్రపాలునితోనిట్ల నియె. "అయుష్మంతుఁడైన సౌందర్యతిలకవివాహమునూట యేమి చేసితివి? మారణార్ణవునకిచ్చి నాతోడ వియ్యమొంది నాముద్దు చె ల్లించి రాజబంధువుఁడవై గౌరవమొందుదువుగాక యనినాతలంపు. నీ యభిప్రాయము నేమియుండాఁపక నాకడ వెల్లడి చేయుమది." యని యానతిచ్చుటయుఁ జంద్రపాలుఁడు తనయవస్థ మిగుల నపాయకరమై నదని యెఱిఁగియు గుమారికి యభిమతముం దెలుపనిర్ణయించిజేని కళ్ళిముఖ్ముడై చేతులు బోడించి యిట్లని విన్నవించె. "రాజేంద్రా! రాజులకు న్యాయపరిపాలనము నిసర్గమగుట నాకున్యాయమే జరగున ను ధైర్యము కలదు. మీయడిగినయర్థము నాపడుమనోవ్యాకుల మిట్టిదనియు నింతయనియుఁ జెప్పఁజాల. వెనుకకువచ్చిన నూయియు ముందుకువచ్చినగోయియుఁగానున్నది. నాయాపదనార్చువారుఁ దీర్చు వారు మీరుదక్క యన్యులులేరు. సన్నుఁగూర్చి మీరుజాలివముదుర ను దృఢవిశ్వాసముతో మనసులోనున్నదంతయు వెడలఁగక్కి నిట వచ్చితి. నాకుమారిక వివాహముచేయువాఁడను నేనుగాని వివాహమా మునది నాకూఁతురేకదా. ఆమెకు మారణార్ణవునిపేరువిన్న నెంతయుద్ధ

యము నేవయుం గలవు. చానిచిత్తము కళానందునిపై హత్తియున్న
ది. లేక లేకకలిగినయాకూరిమిబిడ్డను దానికిష్టములేనివాటికెంగట్టిపెట్టి
గొంతుకోయఁజాల. దేవరివారెఱ్ఱితలఁచినవసరే. ఎట్లునన్ను శిక్షించిన
నుసరే. నేను నాకన్నకూఁతుచిత్తముకు వ్యతిరేకముగఁ జేయఁజాల.
అది యసౌఖ్యము నొందుచుండఁ జూడనాతరమగునె? ఇదియనాయభి
ప్రాయము. మీఁద దేవరచిత్తము" అనినిలువంబడియుండెను. అతని
మాటలు జరాసంధునకెంత యప్రియములుగనుండెనో యిందు వా
ర్య నాకుశక్యముకాదు. చండ్రిపాలుసంభాషణ ముగియువఱకును మ
గధరాజునకు వానిపైఁగల యనురాగము ముగిసెను. చండ్రిపాలుని
పలుకులు వినివిని రాజు తలయూఁచియూఁచి తనయెదుటనంతకుము
న్నతఁడెన్నఁడు నెదురాడనోపువాఁడు నేఁడంత ధైర్యసాహసముల
తోఁ బలుకఁ గలిగెనందుఁ గచ్చెరువందుచుఁ దుదకిట్లనియె.

"చండ్రపాలా! మగధరాజుతోఁబ్రతికతఁబూనఁదలఁచిననీన్నఁ
జూడ మిగుల జాలిపడుచున్నవాఁడ. ఏమేమి! నీకూఁతు మనసున కె
దురుచేయఁజాలవా! ఏమైనసరేకాని నీచిఱ్ఱను గళానందునకిచ్చెదవే?
అహాహా ద్వాపరహరిశ్చంద్రుఁడవు! అయిన నీపంతమెట్టిదినోకనఁ
గొనువాఁడ. ఓరోరి పాపాత్మ! ఇంతకాలము కళానందు నెందోదా
చియాతనిచే రాజద్రోహములఁ జేయించుచు, నట్లుచేసినందులకు
బారితోఁపకముగా సాలంకృతకన్యాదానముచేయఁదలఁచితివిగాచూతఁ
ము నీకూఁతు రణాఙ్గణవునకెట్లు పెండ్లిచేయవో? ఇదేనాప్రతిజ్ఞ వి
ను. నాకంరమునఁ బ్రాణమిండ హరిహరబ్రహ్మలునచ్చినముజ్జగ
ములుతలకిందైన సౌందర్యలలిక కళానందునిబెండ్లియాడదు. రణాఙ్గ
వునకేలువట్టుట నిక్కువము. అదియటుండ రాజద్రోహము సేయఁద
లఁచినమహాపాతకునితోఁజుట్టరికములుపఁదలపోయుచున్న వాఁడవు.
కావున నీపై మగధరాజనకుఁగల నమ్మకముచెడినది. నీవాతనితోడి

బాంధవ్యమునూనకొనుసంతకుఁ గారాగృహంబుననుండుము. బాల్య స్నేహితుఁడవనియునృద్ధుఁడవనియు నేమూరికుంటినిగాని వేఱొకఁడైన నింతకు నసుఱుబుదీయకుందునే. చీ! యింకనాయెదుటనిలువఁదగవు. ఓరీ భటులారా! ఈపరమపాతకుని జెరసాలలోనికిందీసికొనిపొండు. అని తనపీఠమునుండిలేచి యాగ్రహావేశముఁ జేవ్వరించిన నెమ్మొగము తోడనశుద్ధాంతసైరంధ్రికలు తన్నుఁజూచినంతనవెఱపుగొని పరుగువాఁ సంతిపురమున కతికోపముఁజనియెను. జరాసంధుని నోటనుండి కారాగృహవాసమునకుఁ దన్నుఁ గొనిపోవుమని యానతివెడలుటతోడనె చండిపాలుఁడు నిశ్చేష్టుండై తన యవస్థందలంచియుఁ దనకింతఘాత చేసినరాజు తనకూఁతునేమిసేయునోయని యామెయవస్థం దలంచియు నోకమారువగచి సేవకులతోనాతఁడు చెఱసాలకుంజనియెను. ఈమాటలింటికడఁ దెలిపినప్పుడు గుణోత్తమమూర్ఛిల్లెను. రాగలతిక నిశ్చేష్టయయ్యెను. ఇంటనుండినయు మహాదుఃఖసముద్రమునమునిఁగియుండిరి.

## ఏడవ ప్రకరణము.

కళానందుని పెంటఁబెట్టుకొని పదిలముగా రత్నఖేటుఁడు వానివెనుకను జాతవేదుఁడు ముందు నడచుచు నిరుగెలకులనాయుధపాణులైన బోదుల నిలిపి వారు పయనమొనర్చుచుండిరి. గాఢసంతాపమున బయలువెడలు వెచ్చని నిట్టూర్పులచే సుందరవదనారవిందము కలుషమైయుండ నడువనోపికలేకకళానందుఁడెట్టెటో సాగివచ్చుచుసూర్యోదయములఁ దనపై మాగధునకత్యాగ్రహోదయమగుననియుఁదనస్తమయములఁ దనకస్తమయశాంతిఁబొందుచున్నదనియుఁదలఁచుచు [illegible]

లతోఁ జెప్పుచుఁబయనమగుచుండెను. కళానందునివిషయముస రత్న ఖేటుఁడు లోకవిధముగఁ గరుణార్ద్రచిత్తుఁడై యుండిరికాని జాతవేదుఁ డుమాత్ర మేకారణమునఁనో కడుకఠినముగవర్తింపఁదొడఁగె. దారి నుండి యొక్కఁడుగైనఁ దొలఁగనీక, యిటునటుఁజూడనీక, యొంటరిగ నెందుఁజననీక, యితరులతో మాటలాడనీయక యూరాచకొమరునిజా తవేదుఁడు పెక్కువిధములఁదెలబెట్టుచు హరిశ్చంద్రనక్షత్రకులన్యా యముజ్ఞప్తికిం దెచ్చుచుజాతవేదుఁడు "రాజదోహిఁగూడనంతదనవుఁ నోసంగుచున్నావా" రని రత్నఖేటప్రముఖులనిందింపనారంభించెను. ర త్నఖేటుఁడును, జాతవేదుఁడున్నంతవఱకు రాచకొమరుఁడు తప్పించుకొ నిపాఱిపోవంజాలఁడనియుఁ దానెంతయజాగ్రత్తగానున్నను భయములే దనియు లేలహాయిగనిదురింపసాగెను. జాతవేదుఁడుదనశరీరముంగప్పు నిలువుటంగియుశిరోవేష్టనమునెన్నఁడుభోజనసమయమునకైన విడువ కుండుటయుమాసినమఁగులవిడుచునెడఁగడురహస్యముగ నెండ్రింబవి ళ్ళొత్తలునలుదొడుగుటయుఁ గొలమునుగోత్రిమునునెన్ని సాకు లొడ్డిగ నందెలుపకుండుటయుఁ గాంచిరత్నఖేటుఁడీతఁడెవ్వఁడై యుండునా యని నిరంతరముయోచించుచుమీసకట్టులేశమునురామి పేడివానిమొ క మెట్లు జరాసంధుఁడు జూడనోపెననిసందియమొందుచునంతయుఁగ తిపయదినములలో వినవచ్చునని మనశ్శాంతి కలిగి యూరకుండెను.

ఇట్లు కొన్నిదినములు చేదిప్రకముకుండిపయనముచేసియొకనాఁ డుసంధ్యాకాలమున కొకయరణ్యమునేరిదాపునమాఱుపల్లెలుగానఁబ డకమ్ము దారితప్పితిమోయని వారలందఱు నిమిషముయోచించి మఱి కొంతదవ్వరిగి భూతమని యింకను నడచి నడచి పసుల యుగుల జాడలు, మనుజులయలుకుఁడు, గోడికూత యెందును లేకనికితుఁకది మహారణ్యముగా నిశ్చయించి యందే యారాత్రి నిద్రింపఁదలఁచిచెట్ట క్కతానేలుచు తూర్పుముఖులైనుత్తరీయములుంబఱచిరి. నడుమఁగళానందునిబండుకో

నఁజేసినాలుగుపక్కలనలువుగు సేవకులఁబండుకొనఁజేసి, రెండుజాము లుదయించుసరికి రెండుజాములు జాతవేదుఁడుమరుక్షకుఁడుగా నుండనిర్ణయించుకొనిరి. జాతవేదునినిదురింపుమనిరత్నఖేటుఁడుమొదటి రెండుజాములుఁదానుగాఁపుండి తనవంతుదీరుటయువానిలేపి తాను నిదురఁబోయెను. నిద్దురబద్ధకముచేఁ గన్నులనులిమికొనుచును జాతవేదుఁడు వాలుఁగేలఁబూని నాలుగుగడియ లిటునటుఁ దిరుగునప్పటికి బద్ధకమెల్లఁబోయెను. పిమ్మట నాతఁడు కళానందునిదురవస్థయుఁ జంద్రికాపాలనంబనయాసయుఁ దలఁచి దైవనైపరీత్యమున కచ్చెరువుపడుచుండ నేదియోధ్వని వానిచెవులకు వినఁబడినట్లయ్యెను. వినినతోడన నాతఁడు కళానందునిమీఁదఁ జేయివైచి లేపి మరల నాధ్వనియగుచు నతనిని వినుమని వానికివిపించి యిరుపురును జెబ్బులిధ్వనియని నిశ్చయించిరి. అంతట జాతవేదుఁడు కంఠమెత్తి "అయ్యా వ్యాఘ్రిము! వ్యాఘ్రిము!! లెండు లెండు" డని యఱచెను. ఆమహానాదము నిదురించుచున్న యాయేనుగ నొకమాఱు మేలుకొలిపె. అప్పుడువారందఱును లేచి భయాతురులై కళానందుఁడు జాతవేదుఁడు నున్నచోపునకరుగక దారితెలియక, యొకరిమాట యొకరువినక యాక్రందనధ్వనులతోఁ జెల్లాచెదరై నలుదెసలకుఁ బరువెత్తిరి. జాతవేదుఁడు భయకంపితుఁడై గడగడ వడఁకుచుఁ గళానందునిచేయి గట్టిగఁబట్టుకొని "భయములేదు నిలునిలు" మని యాతఁ డెంతధైర్యముఁ జెప్పుచున్న నదిచెవిఁబెట్టక రాజకుమారుఁ డీడ్చుకొని పాఱిపోవసాగెను. జాతవేదకళానందులొకవైపునకుఁ దక్కినవారంద ఱొకవైపునకుఁజనిరి. కొంతదూరము పరుగెత్తి రత్నఖేటుని సేవకుల నెలుఁగెత్తి పిలిచి పిలిచి వారు మారువలుకకుని కెంతయు కళానందునితోఁ గూడ నడువసాగెను. అట్లిరువురుఁ గొంతదవ్వారుగ నప్పటికి జల్లునఁ దెల్లవాఱెను. అప్పుడు మహాన్నతమగు వృక్షములచాటునుండి యుద

య మొందుచున్న యంశుమంతునిబింబ మించుకించుక వారికిఁగానఁ బడఁజొచ్చెను. కొన్ని నిమిషములలో నాతెరువరు లిరువురును నాగ హనముదాఁటి బయలుసేరిరి. అంతట భానుమంతుని యరుణకిరణసహ స్రములెకాక వారికనుగమ్మలకు నమితానందజనకముగ ననేకగో పురములు బహువిజయపతాకములుఁ బెక్కుమేడలుఁ, గాననయ్యెను. అంతకంతకు సమీపమునఁగుంజనుచు సిరులకుఁగాపురమగు నాపురమె య్యడిదైయె యుండుననఁ గళానందుఁడు యోచించుచుండ వింతలో నం తరిక్షమును దాఁకునట్లు గరుడధ్వజము గాఁబడెను. దానఁజేసి య య్యది ద్వారకానగరిముగ భావించి కళానందుఁడు మహానందభరి తుఁడై నెమ్మనమున "హహా! దైవము నాయందు మిగులఁగరుణక లవాఁడు, జాతవేదుఁడు నన్ను గిరినిర్జముసకుం గొంపోదలఁచియుం డ భగవంతుఁడు ద్వారకకుందెచ్చె. మూఁడునాళ్ళకిందట వీరుదారిత ప్పిరి, దైవసహాయమున్నచో నిఁక నెవరెట్లుగావించిన భయములేదు గదా! యని సంతసించుచుండెను. జాతవేదుఁడుదానదివ్వారకయని తెలిసికొని చింతాక్రాంతుఁడుగాక సంతసించి వాఁడుపోలేఁ గానఁబ డెను. ఇద్దఱును నగరముం బ్రవేశించి యాపూఁటి మాధవు నంతిపు రమునకుం జనక యొక తొడ్తగృహమునందు బసచేసియుండిరి.

భోజనాంతరమునందు రాత్రి వీర లిద్దఱును వాసుదేవునిమం దిరమునకుంజని తమరాక యతనికిందెలియఁజేసిరి. యదుపుంగవుఁడు ప్రతీహారి నంపి వారిందోడ్కొనిరమ్మన నాతఁడట్లుచేయుటయు వా రు నందకుమారుమోలనిలిచి సాష్టాంగదండప్రణామంబుఁ జేసిరి. వారలదీవించి కృష్ణుఁ డుచితపీఠము లాసీనులుగాఁజేసి కళానందుని రాకకు సంతసించి "కళానందా! ఎంతకాలమయ్యెనిన్నుంగనుంగొని. నీవింద్రప్రస్థపురప్రముఖులకుంజనలేవా! నాసందేశము ధర్మనందనున కె ఱింగించితివనుకొంటిని. పాపము నీకు నాగంతుకముగఁ బెద్దయిబ్బము

లు రానోపు" నని పలుకరించెను. వాసుదేవుని చల్లని ప్రేగంటిచూ పులును, జెవులపండువుసేయు పలుకులును గళానందుని నెమ్మనమున నాటిన యుమ్మలికముఁ గొంతశాంతింపఁజేయ నాతఁడిట్లనియె. "నా రాయణా! నీకడ నెలవుగైకొన్న చాదిగి నాపడినయిడుములు నేమని చెప్పుకొందు. మూర్ఖమధ్యమునఁ విధివశమునఁ జేదిరాజు భటులచేఁ జిక్కి-యక్కడ నిన్నాళ్ళు జెఱలోనుంటి. అంతకన్ననిప్పుడునెక్కు డు కీడు మూడనున్నది. కీడనేల? మరణమె నాదుఃఖము లంతమొం దింపనున్నది. ఈజాతవేదుఁడు నన్ను జరాసంధునిచొద్దకుం గొనిపోవ నున్నాఁడు. కతిపయదినములలోఁ బరలోకమునకుం జనఁగన్న నాకు నీచరణారవిందము సందర్శనమయ్యె నింక ముక్తిలభియించు" నని బిట్టనగవుచే నంతకన్న మాటలాడఁజాలక దీనావనఁడై యున్నయా రాచపట్టిదెసఁజూచి నందకుమారుఁడు జాలినొంది మీఁదఁజేయినై చి తట్టి "వత్సా! వెఱవకు. వాసుదేవుఁడు నిన్నారక జరాసంధునిచేతులఁ బెట్టునే! నీకు సకలకళ్యాణములు నేకూఱు" నని ధైర్యముంజెప్పివాని వంత కొంతబాపెను. అనంతరము వాసుదేవుఁడు జాతవేదుని మొగ ముపంకఁజూచి కొన్నిరహస్యములు ముచ్చటింపఁదలఁపుగలుగుటవా నిముఖుఁడై ఖరింబట్టి తెలిసికొని లోనికిరమ్మని వానింబిలిసి యొకచో గూరుచుండి వానితో ననేక విషయములు ప్రశంసించెను. శ్రీకృష్ణుని వేరువిన్న మండిపడునట్టి, శిశుపాలున కాప్తుఁడై, వాసుదేవునకు బద్ధశ త్రుఁడగుజరాసంధునకంతకన్నఁగూరిమిచుట్టమైన యీజాతవేదుఁడు కృష్ణునికిఁగూడ నాప్తుఁడై రహస్యములుమాటలాడుచుండుటఁ జూచి కళానందుఁ డత్యాశ్చర్యమునొంది "యీతఁడెవ్వఁడోయేరికిందెలియ దు. వీనిచరిత్రము విచిత్రము. వీనినెచ్చెలులెవ్వరో పగతు లెవ్వరో కూడఁ దెలియదు. వీడు నాకుపకారముసేయునో యపకారముసేయు నో కిమ్మనబట్టి చెప్పవలయునుగాఁ. వీనిమనమిట్టిదియని నిర్ణయింప

నెవ్వరితరముగాదు. అయిననను వాసుదేవునికడ నున్నవాఁడనుగదా యనుకొనుచుండెను. ఇంతలోఁ బ్రమనిస్సింధసంభాషణముఁ ముగియుటయు జాతవేదుని వెంటఁబెట్టుకొని వాసుదేవుఁ డీవలకువచ్చి కూరుచుండెను.

కళానందుఁ డంతట వాసుదేవునితోఁ "దేవా! నామనవియొక్కటియున్నయది. శిశుపాలుని మందిరమున నిందుమతియనునొకసుందరియున్నది. ఆరాజవడిన నారాజుబలిమిచేఁ గేలువట్టఁదలఁచుచున్నాఁడు. నేఁజేదిపురమునకనుండ నాయిందుమతి తనకించుకసాయము జేయుమని వేఁడుకొనుటచే నేనటులఁ జేయుదునని వాగ్దానముఁజేసితిని. నాయవస్థ యటులుండ నేనామెకుఁగావించుసాయమేమున్నది? మాధవా! నేనింక పరలోకప్రయాణోన్ముఖుఁడ నగుటచే నొకమనవియొనర్చుకొనియెద. ఆయిందుమతి నెట్లయిన వానిబారినుండి రక్షింపవలయు" నని వేఁడికోలు సలుపుటయు యాదవుఁడుచిఱునగవుతగిలి "యామెకు నీకుఁగూడ భయములేదు. ఇందుమతినిగూర్చి జాతవేదుఁడు తగుయత్నములఁజేసి యున్నవాఁడని జాతవేదునినావలకుఁజనుఁ" మని కనుసన్నజేసి కళానందునితోఁ నిట్టులనియె. "రాజకుమారా! నీకు మహోపకారముజేయఁదలఁచితిని. జాతవేదునకిష్టములేకున్నను నిన్నునే విడిచిపుచ్చెద. నీవు గిరివ్రజపురమున కరిగి నీహృదయేశ్వరియగు సౌందర్యతిలకయొద్దనుండి రహస్యముగ నాచెప్పినచొప్పున వర్తింపుచుండుము. ధర్మనందనుఁడు నన్ను రమ్మని పలుమాఱు వేఁడుచున్నాఁడు. నేనింద్రప్రస్థపురమునకుంబోయి యుధిష్ఠిరునకు రాజసూయయాగము నేయుమని నొక్కి చెప్పి యల్పకాలమున జరాసంధసంహారముఁగావించెద. ఏద్వారమున గిరివ్రజపురముఁ బ్రవేశింపఁదగు, నెట్టికాలమున వానింబంధింపఁదగు నేవిధమున మందిరముఁ బ్రవేశింపనుచితమగునవియెల్ల నరసి పూలవర్తకులవేరులుఁ గొందఱు సేనకులవేరులు మా

కుఁదెలియఁజేయుము. మాకుఁదోపనియంశము లావశ్యకములగునని నీకుఁదోఁచినవియెల్లఁ గాలానుసారముగ నెఱిఁగింపుచుండుము. నీవు మాకు వ్రాయునుత్తరములలో నీపేరువ్రాయక "దేవభూతి" యని వ్రాయుచేయుము. నేను నీకు వ్రాయనలసినంత యావశ్యకత యుండదుగాని యున్నపక్షమున గుణభూతి యనివ్రాయుచుందు. అదినాపేరుగా నీవుగ్రహింపు. నాయొద్దనున్న వేగులవాండ్రిలో మిగులనేర్పరులున్నవారు. మూఁగవానివేషమువేసికొనియక్కృతములుసేయఁగలవాఁడు కోరకుఁడు; గుడ్డివానివేషము వేసికొని యెంతెంతో పనులు చేయువాఁడు కాణభూతి. టక్కరితనములు మాయలు వీరల జయించినవారెవ్వరును లేరు. కావున వీరలఁ దోడుకొని నీవు గిరివ్రజమునకేగుము. నేను చేపింపఁబ్రస్థుతమున కరిగెద." అని తన హృదయస్థిత మగు రహస్యములనెల్ల వాసుదేవుఁడు గళానందునితోఁ జెప్పనాతఁడు తన బంధవిముక్తికి, జరాసంధుని మరణము సమీపించినందులకు సత్కారసందము నొంది యాయుపకారము జేసినందులకు వాసుదేవునకుఁ బునఃపునఃప్రణామంబుజేసి మఱునాఁడుపయనమని నిశ్చయించుకొని పండుకొనియెను. పిదప జాతవేదునితోఁ గొంతదనుక ముచ్చటించి వాసుదేవుఁడు నిదురించెను. కళానందుఁడు పండుకొని నిదురరామిఁ బరకాలముక్రిందటఁ గనులపండువుగఁ గాంచిన సౌందర్యతిలక ముఖచంద్రిమాండలము మరలఁ గాంచు భాగ్యము కలిగినదిగదా యని యొడలెఱుఁగని యానందమున నోలలాడుచుఁ బ్రియురాలి ముఖారవిందము తలఁచుకొని భావిసౌఖ్యమునుగూర్చి యువ్విళ్ళూరుచుండెను. జాతవేదుఁడు కొంతసేపు మేలుకొని నిదురించెను.

మఱునాఁడు కోరకకాణభూతులతోఁ గళానందుఁడు ద్వారకానగరము విడిచి చుట్టములం బక్కములఁ జూచువేడుకఁ బయన

ముచేసెను. వాసుదేవుడు తనయుద్యమమెవ్వరికిండెలుపక కార్యాం తరమున నిందరిపరిష్ఠమునకుం బోవుదునని బలరామప్రముఖులగు యదువీరులతో విన్నవించి రుక్మిణీ సత్యభామాదులగు నష్టమహిషీ మండలముకొద్దసెలవ్రుగైకొని సాత్యకిని దనవెంటఁ గొనిపోవ నిశ్చ యించి పరియాణోచిత మగు వేషముండాల్చి సిద్ధముగనుండెను. అం తలో సారథి గరుడధ్వజలాంఛితమై నానావిధరత్న శోభితమై విజయ పతిదమై యలరునరదమునకు గోవిందునికీర్తి మూర్తులంగైకొనినవో యనినట్లు కాంచనధవళితురంగములను బూన్చి యాయుత్తము సేయఁ బురుషోత్తముఁ డందు సాత్యకిసమేతుఁడై పరివేశించెను. ఆజానేయ తురంగములు నంచనంచనుఁ డధిష్ఠించినతోడనే యుదధి లాగి చం గుచంగునఁ బరుగెత్తుచుఁ బయనము సేయుచుండెను.

---

## ఏనిమిదవ ప్రకరణము.

పార్థుఁడు మున్ను దనయెడఁ గృపాంతరంగిత మానస్కుఁడై యొనర్చిన మహోపకారమునకుఁ బ్రత్యుపకారము సేయుతలంపుర దానవవిశ్వకర్మ యగు మయుఁడు పాండవేయులకు ముజ్జగము లా నికేమలేని సభామండపము నొక్కదాని నిర్మించి యొసంగె. అందుఁ జెక్కఁబడినరతనములఁ గాంచిన వారలందఱు నింక రత్నాకరము యందుఁగాని భూగర్భమునఁగాని రత్నములుండునేయని శంకింపఁజొ చ్చిరి. మహేంద్రుని కొలువుకూటము దీనికి నన్నివిధములఁ దీసిపోవు నని నారదాదిమునులు నిష్పక్షపాతబుద్ధితో ననుచుండ మహీమండ లమునఁగల రాచవారి కొలువుకూటములు దీనితోఁ బోల్చుట దాని నగౌరవించుటయని తోఁచెమను. పాండవకౌరవమహానైరమున కంకు

రమై పాండుసందనఖ్యాతికి మూలకారణమై, యానాటి మేటిరాజు మనులకు భయాపాహకమై సాగసుదీవియై, వింతలతావునై, ముద్దుమాటమై, రతనాలపేటియై, చూపరకుఁ గన్నులపండువనై రాజులు సమ్మహాసభ పాండుసందనుల యస్మృష్టవశమున వారికి లభియించెఁ గాని యన్యులకెట్లది లభియించు. నిర్మలసరోవరములట్లు కన్నులకు భక్తిమగలిగించు నింద్రనీలమాణిక్యస్థగిత ప్రదేశములను మనుజాలోకఁడు నడుచుచుఁడు డిరుగురునడుమ చున్నట్టుతోఁపజేసి నడుచువారికి నడలుగలిగించు పైనసన్నంపు పలకలను నెట్టిచిన్న గొంతుతోడి బలికినఁ దద్ధ్వనియెంతో బ్రతిధ్వనియొసఁగు మేడలును గూరుచున్న జనముఁకనుష్టతాపములేఁకుండ మంద మారుతము లోనికరుదెంచుటకనువగు ననేక వాతాయనములుసభామంటపమున కపూర్వాలంకారమును దెచ్చుటఁ జదివ్వారపరముగ చిత్రములలో నొకటియని యెంచఁబడియె. ఈ విధమున సొగసులకుప్పయై యొప్పు సమ్మహాసభామంటపమునం దొక్కనాఁడు భరతకుల ప్రదీపకుఁడు కుంతీగర్భశుక్తి ముక్తాఫలమును ధర్మావతారుఁడును సగు యుధిష్ఠిరుఁడు తమ్ములు నలువురు పార్శ్వమున, రాజమండలముచుట్టును గూరుచుండి కొలువ మంత్రులు సామంతులు డండనాయకులు వీరభటులు రాయభారులుఁ జుట్టములు నెచ్చెలులుఁ బురోహితులుఁదమతమ యుచితప్రదేశముల నాసీనులై యుండఁ గొలువుదీఱి యుండెను. అత్తఱి ధౌమ్యుఁడు మున్ను రాజసూయాశ్వమేధములుగావించి యశముఁగన్న రాజన్యులచరిత్రములను విన్నవించుకు సందర్భవశమున నిట్లనియె. "యశోదాకిశోరమనియు దేవకీతనూజుఁడనియు నందనందనుఁడనియు, వాసుదేవుఁడనియుఁ బేరులుగాంచి మనుజలోకము భావసముగావించుచున్న యీమాధవుఁడే మున్ను త్రేతాయుగమున దశరథరాజకుమారుఁడై శ్రీరామాఖ్య నవతారము దాల్చి యశ్వమేధ

మొదలించి జగద్విఖ్యాతుఁడయ్యెఁ. అట్టిమహారాజులింక సనేకులున్న వారు" అని మఱియు నెద్ది మోయఁగ బోవుచుండఁగనింతలోఁ బ్రతీహారి వచ్చి "దేవా సాత్యకిసమేతుఁడై వాసుదేవుఁడువచ్చియున్న వాఁడని విన్నవించెను. విన్నవించుటయుసభయెల్ల విస్మయసంభరితమయ్యెను. అర్ఘ్యపాద్యములఁ దెమ్మని సేవకులకానతిచ్చి యుధిష్ఠిరుఁడు లేచె. ఆతనితోఁ గలువురుతమ్ములును లేచిరి. తమ్ములతోఁ రాజమండలమెల్ల లేచె. రాజమండలముతోఁ బరివారమెల్ల లేచె. అందఱితోఁ ధర్మరాజు సభాద్వారమునకుఁ జని యప్పుడే యరుదెంచు డిగిన యాతుదుకుంచరద్వయమును విలోకించి పులకిత శరీరుఁడై వికసితముఖారవిందుఁడై యెదుగమ్యమానసోదీరుఁడై యెదుఁగెఁగెను. వాసుదేవుఁడనుజన సమేతుఁడై యుధిష్ఠిరునకుమ్రొక్కి సతీడుపస్థపాండవులపైనున్నవారిని లేవనెత్తి దీవించెను. పిమ్మట యాదవసింహము తనకుఁ బాదాభివందన మొనర్చిన భీమార్జునమాద్రేయులఁ దీవించి వారి నేమ మడిగి బంధుసామంత పరివారము నేయు బోహరు లందుకొని యండఱితోఁ సభామంటపమునకుంజనియె. తనగద్దియకు దాపున నవరత్నఖచిత మగుపీఠమొండు వేయఁబనిచి యందతని నాసీనుఁజేసి యనంతరము దానును దక్కుఁగల పరివారమును గూరుచుండిరి. యదువృద్ధుల సేమము భగతపీరులును గురువృద్ధులసేమము యదుపీరులును గనుగొనిరి. మాధవుఁడు సభనున్నవారినందఱను బేరులెత్తి వేఱువేఱఁ బలుకరించి సేమమరసి యుల్లాసమువలంపుచేసెను. సాత్యకియు భీమార్జునులకు సడుమఁగూరుచుండి భావమఱఁదుల కుచితములగు సరససల్లాపముల మునిఁగి తేలుచుండెను. అంతట యుధిష్ఠిరుఁడు భక్తి విషయములుగదుర దేవకీనందనుని మోమువంకఁజూచి యిట్టులనియె "దేవా! పిపీలికాది బ్రహ్మపర్యంతరము భూతకోటియందు సమదృష్టినిలుపు నీకు మాయందింత యాదరము గౌరవము ప్రీతియు

జనియించుట మాభాగ్యమిగాని వేఱుకాదు. ద్వాపరంబున దేవకీ వసుదేవుల కుగ్గవించి దుష్టదానవసూనవకోటులఁ బరిమార్చి వసుమతీభారము నడఁపవచ్చితీవని తెలిసినవారలండఱు నందుఱుగాని నాకు మేనమఱఁదనై కొంగుబంగారమనై నాయశము మహీమండల ముసందు వెలయింపు మాపేరునఁ గాపాడవచ్చితీవని నేనూహించెద. గాంధారేయులు విషభోజనంబిడినను లక్క్షయింటఁ బడ్డనిచిచ్చు వెట్టినను మాకపాయము వాటిలకుంట ని కటాక్షమునఁగాదె! మాధవా! నారాయణా! జనార్దనా! నన్నుఁ గొనియాడ నాకుఁ దరమే? అని విన్నవింప గోపకుమారుఁడు మందహాసముతో నిందు కుల శేఖరుం గనుంగొని "యోరాజా! సజ్జనులకు దుర్మార్గులు కీడుసేయఁగడఁగుదురేని భగవంతుఁడు వారలందోడుపడి మూడఁ దలంచిన కీడుఁ దొలగింపఁజే! సత్పథసంచారివైన నిన్నుఁబోలు రా జెందుగలఁడు! చల్లని నీపరిపాలనమునందుండి యాదవులగు మేమండఱము నేబాధయు నెఱుంగక హాయిగా సుఖించుచున్నారము. భీమపార్థమాద్రేయులచేత సురక్షితమగు నీరాజ్యలక్ష్మి నీకీర్తికాంతతోడంగలిసి యనేక నూతన దేశములు విహరింపనున్నది. అన్నట్లడుగమఱచినాను. కళానందుఁడు మీకడకు రానేలేదా?" యని ప్రశ్నవేసెను. అంతట యుధిష్ఠిరుఁడు "కళానందుఁడను పేరు వినుట యేకాని వానిం జూచియెఱుంగము. అతనిచేత నీవు నాకనిపిన సందేశార్థము లెవ్వియో వినవలతు" ననుటయు జనార్దనుం డిట్లనియె. "రాజా! ఎఱుంగనివాఁడువోలె నీవిట్లనెదవేమి? అర్జునా! అదియెట్టిది యోనీవుమాయన్నకు విన్నవింపవైలీవా! మాయన్నదమ్ముల గడుసు దనము లిట్టివియేకదా! ఎఱిగియున్న యంశముల నెఱుఁగనట్లు లక్షిన యంచి యెదుటివానినోటఁ బలికింతురు. కడుఘ్రలోనన్న వెల్లఁబలుకు టకు మీతమ్ముఁడు వెఱివానుదేఱుఁగఁడుగదా?" అని పరిహాసోక్తి

లంబలికి వెండియు నిట్లనియె. "రాజా! నీయనుజులకండఱకునందు ముఖ్యముగా గిరీటికి నీచేత రాజసూయమహాధ్వరము చేయింపవలయునని మనమున గట్టిసంకల్పమున్నయది. అది నాతోడ నాలోచించుటకు నీతఁడానడుమ ద్వారకకరుదెంచె. అప్పుడే జరాసంధునకు జంకి నాశరణము వేఁడివచ్చిన కల్మాసందుఁ డందుండినవాఁడు. అప్పుడు రాజసూయమునుగూర్చి నాయభిప్రాయము దెలుపుమని పార్థుఁడు నన్ను నొక్కియడిగెను. కాని నేను గొన్ననాళ్లు చనినవెనుక నామతమును దెలుపుదునని వాకొచ్చి మీసమ్మనఁపితి. నాఁటగోలె నేఁటివఱకు నీయంశమునందుఁ బూర్వోత్తర సందర్భములఁ జక్కఁగా బరిశీలించి లాభనష్టములు వితర్కించి స్వపక్షపరపక్షంబుల బలాబలంబులఁ బూర్వపక్షసిద్ధాంతముగఁ దఱచిమించిచెడ్డలనరసితిదక్షనయజ్ఞధ్వరము సీవొనర్చుటయె కర్తవ్యమని నిశ్చయించి నామతము నితరులనోటనుండి నీకుఁదెలుపుటకన్న నాముఖముననే తెలుపుటయుచితమనియెఱిగింపవచ్చితి" అనునప్పటికిసభాసదులందఱుఁబల్లవితముఖులైరి. "వహావాబావా! ఔత్తరిమునిలిపితివిసుమీ" యనిభీమసేనుఁడనియె. భగవంతునిచే భరతకులమనుగ్రహింపఁబడినదని యర్జునుఁడును "వాసుదేవుఁడన్యథా సేయఁడని నేనెఱుంగుదు"నని నకులుఁడును, "బాండురాజునకు గొఱంతతీఱిన"దని సహదేవుఁడు ననిరి. సన్నున్న తక్కుంగల జనము యథోచితముగ నామాటలను మెచ్చుకొనిరి. శ్రీకృష్ణుఁడు తన వాగమృతధారావర్షముచేత యుధిష్ఠిరు మనము మెత్తవడఁజేయవలయునని తలఁచి మఱలఁ జనయుపన్యాసమందుకొని యిట్లనియెను. "రాజా! యీయాగమువలన నిహాముంబరముఁగూడ నున్నది. ఇహమున రాజరాజవై భూమండలాఖండలుండవై నేలయంతయు నేలుట, పరమున యమలోకమున వసియించి ఖేదపడుచున్న మీయయ్య యిందర్శిలోకవాసియగుట. అవియటుండ మనకుఁ బెద్దకాలమునుండి

పగతురై జగత్కంటకులైన కౌరవాధములు నిధనమొందుట. ఇది రాజనీతి కనుకూలమగుయోచన. ఇన్నివిధముల నుపయుక్తమగు నీశాశ్వతమగు నీవు వీరికి విపరీతులు నిర్వహింపనోపగు. కాఱుచిచ్చుల వెఱగుపడ జేయగలసమర్థులగు భీమార్జునులు గదాగాండీవకోటితపాణులై కవలు కృపాణాలంకృతులై దిగ్విజయార్థము దిగంతరములవఱకు సరుగునప్పుడు వారినెదిరింపజాలి కట్టెదుట నిలుచువాఁ డెవఁడు? మొనలుదీర్చి నీయనుజన్మ్మ లాలమున నిలువ వికర్తనుండియున్నతఱి వారి గన్నెత్తి చూడఁగలవాఁడను విల్లెత్తి వారినేయఁగలవాఁడను ధ్వజమెత్తి వారిపై నడువఁగలవాఁడను రాజకోటింగలఁడే? అన్నియు నెటేగి యిట్లనెవరేల? మాభీమసేనుఁడు కసితోఁడగునేఁడు బ్రళయకాలరుద్రుఁడు. ధనుర్ధరులలో నగ్రగణ్యులు శంకరప్రసాదభృగుసదృశములు. వారింబోరొక్కనివానెక నియనుజు శ్వేతవాహనుం బోరుకొన వలయునుగాని వేలుమడచి యిఁకొకనిఁ జెప్పఁదగదుగదా! కత్తిపట్టిన నకులసహదేవుల కీడెవ్వరుఁదురు? నివురుగప్పిన నిప్పులచొప్పున నీయెదుర వినయసభయములతో సంచరించు నీతమ్ముల భాహు వికర్తనములు నీవెఱుంగవుగాని లోకు లనుకొనుమాటలు విఁటివేని యీరాజసూయమునకు నీకు సంధియమొదువదు. అంతటి సైదోషుల మగఁటిమియేమి? యింతటి బంధుసుల బలఁగమేమి? ఈవలఁ దోషునీడలాగు నీకనువర్తనుండనగు నేనేమి? సామాన్యరాజలోకంబుచాడ్పున రాజసూయమొనర్ప నీవు వెదరులేమి? చతుస్సముద్రమధ్యవర్తి మహీమండలంబుసంగల నృపనందనులందఱు నీసేనలదాఁకికోడి కప్పములు కానుకలు సీకర్పించి చేతులుజోడించి నీయెదుటనిలువ వారిపై జల్లనికటాక్షనిరీక్షణములఁ బ్రసరింపఁజేసి కన్నుసన్నల వారినానన ములం గూరుచుండ నానతిచ్చుచు శ్యాహ్మణాశీర్వచనఘోషము రత్నాకరధ్వానమువోఁ ద్రుపదరాజనందనతో రాజసూయమహా

ధ్వర మొనర్చి వైరోలగమున సకలభూనాయక పరివృతుఁడవై యుండ నినుఁజూచి కన్నులకఱుపుదీర నానందింపవలయునని నీతమ్ములు నేను నవ్విభులూహించున్నారము. నీవియాగము నారంభింపవేని రాజకులమునకెల్ల నగౌరవమువాటిల్లు. మాకెల్లఁ దలనంపులగును. నీకీర్తి నాచంద్రితారార్కము వెలయఁజేయుటకు భరతకులమునకు వన్నె దెచ్చుటకు లోకముద్ధరించుటకు నిదే సమయము. పితృవాక్యపరిపాలకుఁడవేని భరతకులాభివృద్ధినిఁ గోరెదవేని రాచపాడి తప్పనివాఁడవేని పౌరుషంబుగలదేని, యధిమానసంపన్నుఁడవేని, నీయనుజులదోర్దివ్వ మెఱుఁగుపుఁజేని నామాటయందు రవంతగౌరవము నమ్మకమును నిలుపుదేని యగోగతిపాలైన తండ్రిసద్గతిఁ గలుఁగుపుగలదేని రాజసూయముఁ గన్నక నీవు చేయసమకట్టవలయును. నీనినుమంతువేని తక్కినయది నేనును భీమార్జునులును జక్కఁజేసెదము." అని యుగ్గడించి యుక్కిక్కించి పలుకుటయు యుధిష్ఠిరుఁడు మహాయశస్సంపాదనమునకుఁ గారణమైన యీయాజ్ఞము నొసర్చుట యుచితమని యెఱిఁగియు రాజచక్రమున కనిష్టముగ నుండునని సందియమొంది వారినడఁపఁ దగినలావు తనదమ్ములయొద్దనుంటఁ దెలియక వాసుదేవుని మాటల కెదురాడనోపక యుయ్యెలలూగు మనముతోఁ సందకుమారున కిట్లనియె. "జనార్దనా! నీచెప్పినట్లు రాజసూయయాగము భరతవంశమున కుఁ గడువన్నియఁదెచ్చుననుట నిశ్చయము. యుధిష్ఠిరుఁడు సార్వభౌముఁడై మూర్ధాభిషిక్తుల నరిగాపులఁజేయుననుట నిస్సంశయము. కాని కురుదేశమునకుఁ జుట్టునున్న కడిదిమగలగు పగతురఁదలంప నాగుండియ జల్లుమనుచున్నది. ఆనల చండశాసనుఁడగు జరాసంధుఁడుండ, నీవల మనకు బద్ధశత్రులగు శిశుపాలదంతవక్త్రులుండఁ నింకఁ బోతరించి కన్నుగానని పొండ్రిక వాసుదేవ పరిమళులును బుళిందబర్బర యవనవల్లభులుండనేనా రాజసూయయాగము జలపెట్టినెరవేర్చుట!కుట్ట

లగు నాత్మము లెంతబలవంతులైన వారిమీఁది కనుపఁజాల. ఒకవేళ నేనది సేయసమకట్టినను నిన్నజూచుకొని నేనట్లు చేయవలయును. గానసహోదరులంగాంచికాదు. నాదొరతనమునబటికాదు. ఈకార్య మెత్తెఱఁగుననైన దీర్చి పితృఋణముందీర్వఁ దలఁచుచుంటి" అనవుడు చిఱునగవునగుచు వాసుదేవుండిట్లనియె "రాజా! పగతురబలిమినిదలంచి వగవఁబనిలేదు. నీయనుజుల విపులదోర్బలమునకు నాబుద్ధిబలము తోడుపడునేనియీయశ్వరమునిర్విఘ్నముగ నెఱవేఱుఁ.శిశుపాలపౌండ్రక వాసుదేవాదులొక్కలెక్కలోనివారుకారు.శత్రుపక్షమునకెల్లశిరోభూషణమై జరాసంధుఁడున్నవాఁడు. భీమార్జునులను నాకుందోడుపంపెదవేని జరాసంధుని నిమిషమున యమలోకమునకినిపెదను. వాఁడు పిల్కమాలినఁ దక్కినవారుకుఁదక్కి కోఅలుప్రోన పాములచందమునఁ గూలఁబఱుచును. జరాసంధుఁడైన నిప్పుడుహఁసడిచికలుతేమి తెక్కలు తెగిన పక్షివలెఁ బడియున్నాఁడు. ఈవిషయమున సందియమొందక మాకనుజ్ఞయిమ్ము. ఆమగధేశ్వరుని గుట్టుమట్టు నాయెఱింగినంతవట్టు నీకుఁ దెలిపెదను విను" మని యూతేని జన్మవృత్తాంతము గిరివ్రజపురముఁ జొచ్చునుపాయము గళానందుఁడొనర్చు సాయమునుజెప్పె. ధర్మరాజు నవియెల్లవిని యెట్టులో యజనమునకు సమ్మతించెను. సుముహూర్తము నిశ్చయించి భీమార్జున సమేతుఁడై శ్రీకృష్ణుఁడు గిరివ్రజపురమునకు జరాసంధసంహారముకొఱకుఁ బోవ నిశ్చయించెను. అంతట సాయంకాల మగుడు కొలువు చాలించి యుధిష్ఠిరుఁడు మందిరముంజేరెను.

---

"నెచ్చెలీ! అనుదినమును రేయును బవలు నను భేదము లేక యిట్లు నీవు కన్నీరువిడుచుచు వాపోయెదవేని యీమహాక్షత్రియుని పూబుపూవులవలెనె కంటఁ బువ్వులుగాడమి దృష్టికి భంగము గలిగించును. మహారాజు మీతండ్రిని జెఱఁ బెట్టినాఁ డన్నంతమాత్రమున నీవు నిరాశనొందవలసినపనిలేదు. భక్తవత్సలుఁడగు పరమేశ్వరుఁడు తన్ను బెద్దయు నమ్ముకొనిన మనుజుని పంచుకయుపకార మొనర్చుంగానియుపేక్షింపఁడు. నీవన్న పానీయమునను నిదురను రోసి కడుఁదూలి చెన్నుచెదరి చిక్కి సగమైతివి. నిన్నుంగని మీయమ్మ యొడలు నూపిరిలేకయున్నది. నీకుఁ దండ్రిపైఁ గల కూఁమి యలోకసామాన్యమని నేనెఱుంగుదును. అయినను నీవిట్లు దుఃఖించినమాత్రమున జరాసంధుఁ డాయనను విడుచునా! కావున భగవంతునిపై భారమువైచి యుండము. నామాట విని శాంతింపవమ్మా!" అని రాగలతిక యెంతయు వదరుచున్న సౌందర్యతిలక నూఱడించి, కన్నీరుదుడిచి యామె యన్నమక్కఁ దలేదనియనుచున్నను బతిమాలి యెట్టెటో భోజనమునకుంగొంపోయెను. ఆగుణోత్తమయు రెండుమెతుకులుకతికి తనకాదినమునఁబట్టరానిబిట్టలమట కలుగుటచే దాని నాఁపఁజాలక రాగలతికను సంతోషపెట్టుటకై భోజన మయినదనిపించి మగుడ మేడమీఁదికింజని సెజ్జపైఁ గూరుచుండి పెద్దపీటున నేర్చి రాగలతికం గౌగిలించుకొని "యోసీ! ఇంక నాబొందిని బ్రాణములుండఁజాలవు. మాయయ్య మొగముఁ జూపుము. హా! తండ్రీ! నేను నిన్నువిడిచి యెట్లుజీవింపఁగలుగుదును? ఇంచుకయేని యలమట నేకొందఁ జూడఁజాలవు. నేఁడింత పెనువగపాలు సేయుట ధర్మమే? హా దురాత్మా! జరాసంధుఁడా! ఎంతటికైనను మరణము సంపాద్య

ప్తమైనదిగాని సకలరాజకులమునకు, మహీమండలమునకు నెగ్గుసేయు చున్న నీకుమాత్రిము చావురాకున్నదితండ్రీ! నిన్ను నాకూర్చినడు భైరవదేవుడకు బలిగా నొసంగక విడిచిపుచ్చునే? మరల మాయప్ప యెప్పటియట్ల నాకంటఁబడునె? ఇంతటి మండభాగ్యురాలికా యంతటి యదృష్టము? మగధరాజుచేతఁ జిక్కినచుట్టములు దక్కుట యెంతటి యదృష్టవంతులకు? ఛీ! నాసాడుపెండ్లి మాయప్పమృతికిఁ గాఁబోలు సంభవించినది" అని నానావిధములు విలపింపఁజొచ్చెను. అబాలిక యాసనము గాంచి రాగలతికయడలి యాత్మగతమున "దైవమా! దీనికిని నాకును బుణముదీఱినట్లున్నది. ఇంతదుఃఖముతో నీపె జీవించు సను నమ్మకము నాకులేదు. ఈయతివమరసుఁ డండిమీఁదనుండి తప్పించుట కుపాయమొండుదోఁచిన బాగుండును. అప్పుడుకాని యీమె మాకు దక్కదుగదా!" యని వితర్కించుచుండెను. ఇట్లుకొన్ని దినములు గతించె. కాలముగతించుకొలఁది నెవ్వరికైన దుఃఖము వెనుకపట్టునుగాని యాబాలికకు దుఃఖము చెట్టువలె వేళ్లుపాఱి నాటుకొనియెను.

ఎడతెగని పితృవియోగముచేత నాయిందువదన యిట్టు లగ్గలమగు నుమ్మలికమునొందుచు నానాఁటికి నెక్కుడుకార్శ్యతనొంది తల్లికి, నెచ్చెలులకుఁ, బుట్టములకు నత్యంతభయావహమగు ననస్థనుండ నొక్కనాఁ డుదయమున వారండఱుఁ గూడుకొని యామె ననుస యించుచుండిరి. అప్పుడు నడివయస్సునన్న యొకమనుష్యుఁడు వీథి వెంబడిఁబోవుచు నాలుగైదు గుమ్మములెక్కి యియ్యది చందిరపాలునియిల్లనిచే యని యడుగఁజొచ్చెను. మేడమీఁదినుండి రాగలతిక యప్పురుషుని గనుంగొని క్రిందికి దిగివచ్చి తమయిల్లుఁగానక యిటటుదిరుగుచున్న యాపురుషుండఁరి "యిదియే చందిరపాలుని గృహం" మనిచెప్పి లోనికి నిమ్మనిపిలిచి మేడమీఁదికిం గొనిపోయెను.

అతనిం గాంచి యచ్చటివారెల్లఁ గూరుచుండుమని యాసీనుఁ జేసి వానివృత్తాంత మడిగిరి. అడుగుటయు నాతఁ డిట్లనియె. "నావృత్తాంతమున కేమికాని మీకొక్క మేలునార్త నెఱిఁగింప వచ్చితిని. చంద్రిపాలుఁడుగా నెందున్నవారోనాకుఁ జూపవలయు" నన వారందఱుఁ గన్నుల నీరొలుక నూరకుండిరి. ఈమనుష్యుఁ డాయూలూప ములఁబట్టి "పూజ్యుఁడయిన చంద్రిపాలుఁడు మఱియొకలాగయ్యెనా! పాపము వాని గాదిలిపుత్రియైన సౌందర్యతిలకయేది" యని యడిగెను. రాగలతిక వానికుత్తరముగా నిట్లనియె. "అయ్యా! ఆయనమఱియొక లాగు గాలేదు. జరాసంధమహారాజు వారిం గారణాంతరమునఁ జెఱ నుంచె. ఈమెయె యాతని ముద్దుకూఁతురగు సౌందర్యతిలక" యను పలుకుల కాశ్చర్యముఁ జెంది చింతించి "యిక్కడనున్న వారందఱు మన కాప్తులేకదా! పరులెవ్వరును లేరుగదా!" యని యడిగి యందఱు ఘనకాప్తులే యని రాగలతిక ప్రత్యుత్తర మొసంగిన యనంతర మిట్లనియె. "ఈసౌందర్యతిలక ప్రాణములకుఁ బ్రాణమయిన కళా నందుఁడు నారాయణుని కృపవలన నెట్టెటో చేదిరాజుచెఱనుండి దాఁటి బైటఁబడి యిచ్చటికి వచ్చియున్నవాఁడు. మీకు సమ్మతియ య్యేనేని నాతనినిందుఁదోడ్కొనివచ్చెదను. అతనిరాకయు మునికియు మీరు గడురహస్యముగా నుంచవలయును" అని యూరకుండెను. ఆపలుకులువిని రాగలతిక "యమ్మయ్య! యిఁక బ్రిచికినాముగదా" యని కేకవైచెను. అచ్చటివారెల్లరును సంతసించిరి. శశివర్ణానందము గావించిన యావచనామృతధారలకు సౌందర్యతిలక యుబ్బి యంత దనుకఁ బానుపుపై మేనుజేర్చి పలుకఁజాలకుండియు నపుడుచివాలున లేచి "యేమి! హృదయేశ్వరుఁడు నిశ్చయముగ నీగ్రామమునం దున్నవాఁడా! రాగలతికా! యీతని కేదయినఁ బారితోషికముగా నీయవే" యని కన్నులనుండి యానందాశ్రువులు రాలఁ బరవశయై యుండెను.

చిరకాలముండి ప్రియవియోగముచేతను విస్మయవియోగము చేతను విన్నయ్యై దైన్యతందెలుపు నామెముఖారవిందము కళాసందు ని రాకచే విచ్చి తెలివొంది యొక వికాసమొందెను. తల్లియు నింటఁ గలకొండఱుపెద్దలు నాతనిం దోడుకొని వచ్చిన జరాసంధునినలన నెద్దియేని కీడుమూఁపునోయని యెంచి తలఁచియు నాతనిరాకచే బాలికయైనం బ్రీదుకఁగాంచునని యాతని దీసికొనిరమ్మనిరి. రాగలతికయు నదియుక్తమని శ్లాఘించెను. అమహాసూరశిఖామణి మానాయనగారిని గారాగృహమునుండి విముక్తని జేయఁగల బిరుదుమగఁడుగదా!" యని యబ్బాలిక పలికెను. వచ్చిన యాకొత్తవాఁడు వారితో " బగటివేళ నాతఁడువచ్చినఁ గమఁజేటువాటిల్లు. ఈ రేయి రెండుజాములగునప్పటికి మేము నచ్చువారము. మీరు జాగరూకతతో మేలుకొని యుండనలయును." అని యిచ్చనచ్చిన పోఁగునఁ బోయెను. బాలికయు రాగలతికయు మాత్రిము సౌధముమీఁద నుండిరి. రక్కసవారు కిందికి దిగి యధోచితకృత్యముల నిర్వర్తించుచుండిరి. ఆయెలనాఁగ రాగలతికమోమువంక చూపు నిలిపి రాగభరితమైన తనయంతఃకరణమును జెలిమికత్తెకు నెఱిఁగింపఁదలఁచి యిట్లనియె. "ఓసీ! నిశ్చయముగ నామానవలోకమన్మథుఁడీదినమున నిచ్చటికి వచ్చెనేని నాయుమ్ములికముఁ దీటినదని యనవచ్చును. అతని వదననుధాకరమండలమును దర్శించుభాగ్య మబ్బెనేని యాతని వచనామృతధారావర్షమునం దడియునంతటి పుణ్యముఁ జేసికొంటినేని కొఱంతలెల్ల నడుగంట భూలోకస్వర్గ మనుభవింపనా! ఆయనపేరు వినినంతనే మంత్రాక్షరములచేత నళించునట్లు నాయలమటయంతయు నెందోయడఁగినది. ఆమోమునండము, నామేనిసొబగు, నావాలుచూపులు, నాయెలనవ్వు, నానడలసొంపులు, నామాటలతీయఁదనము నొక్కసారి మనకుఁదేటపడ నామహాత్ముఁడు

వచ్చి మనమధ్యమున నిలిచినపట్టున నింక్రిష్ణులని చేతి కీలుబొ మ్మవలె నేను విశ్వమునంతయు మఱచి యూరంబవార్ధి నోలలాడ నే ? అబ్బా భగవంతుఁడగు సూర్యుఁ డెంతకుం గుంకఁడేమి? అ య్యో చెలీ ! యీరాత్రము సూర్యుఁడు స్తమించుట యుండునే ? " యని కాముకజనము కచితకపగు నాలాపములఁ జేయుచుండ రా గలతిక సవ్వుచు "నెచ్చెలీ ! నిజముగ నాతనిరాకచే నీ వట్టులుండి మ మ్మండఱి మఱతువు. పొద్దెప్పటియట్ల తిరుగు చున్నది. నీవేగిర పాటున నీవిట్లు పరితపించెదవు సుమీ !" యని యుత్తరమిచ్చెను. ఎట్లనో యాదినముముగియఁ గళానందుఁడిట్లె యీరేయి చంద్రికాలుని సౌధంబుఁ బ్రివేశించుటని యెఱింగించు టకోయనఁ బ్రిభాకరుఁ డపరవారినిధియందుఁ గ్రుంకెను. కళానంద సౌందర్యతిలకల హృదయములఁ గ్రందుకొనియున్న మోహాంధకా రము తెఱఁగున మహాంధకారము దిక్కులఁ గ్రమ్ముకొనియె. ప్రి యులనిమిత్తము తలుపుచాటుననుండి మొగము లించుక యగపడఁ దొంగిచొంగిచూచు సంగనామణుల చాపున నక్షత్రములు మి నుకుమినుకుమని కాసఁబడఁ బొచ్చెను. క్రమక్రమమున నగరమున నున్న జనులు వ్యాపారములు మాని నిదురింపనేగిరి.

ఆకాలమున జరాసంధ శ్రీకృష్ణులకు మిక్కుటమగు పగయుం డుటచే ద్వారకానగరమునుండి వేగులవాండ్రు వేలు మాఱువేసము లతోవచ్చి గిరివ్రిజమునఁగల్గు గుట్టు నెఱిఁగి పోదురను ననుమానము తో మగధరాజు భాటసారులఁ జక్కఁగ బరీక్షింపవలయుననియు వా రిచర్యలు మాటలు ననుమానాస్పదములుగ నుండునేని వారిం బోనీ యక యారాత్రి నిలుపవలయుననియు నారక్షకభటులకుఁ గఠినమైన యుత్తరువుల నిచ్చియుండె. అందుచే ముఖ్యముగా రాత్రిలందుఁ బయనము సేయుభాటసారులను రాజభటులుపట్టి బాధింపక విడుచుట

లేదు. టక్కరితనములయందు మహాసముద్రులగు కోరకకాణభూతు లనునిరువుర వెంటఁబెట్టుకొని కళానందుఁడు ద్వారకానగరమును బాసి నిరంతరప్రియాగ్రామము గిరివ్రజమునుజేరి యేరికిం గానఁబడుట కిష్టములేక యూరనండఱుఁ దన్నెఱిగినవారగుట రాత్రి పురముఁ బ్రవేశించి కొత్తగా నక్కడకు వచ్చియుండి తన్నెఱుఁగనియొక బ్రాహ్మణునియింట దిగి మఱునాఁడు సగలు కోరకునిచే సౌందర్యతిలకకు దనరాకఁ జెప్పఁబుత్తెంచెను. ఆసందేశము యిదినఱకు మీరలు వినియున్నారు. నాఁటిరాత్రి కళానందుఁడు తత్సేవకద్వయముతోడఁ జందనపాలునిగృహము జేరఁ బయనమై యొక్క యెద్దుబండినెక్కి రాజభటులచేతఁ బరీక్షింపఁబడకుండఁ బోవలయునని యోచించుచు నందుఁ బండుకొనియెను. బండివెనుక కోరకకాణభూతులు వచ్చుచుండిరి. బండివానికి గమ్యస్థానముఁ దెలియఁజెప్పకయే వారు శకటముం దోలించుకొని పోవసాగిరి. అట్లరుగుచుండఁ గొండొకయెడ రాజభటులాబండిని దూరమునఁ గాంచి తమవైపు వచ్చుచుండుటఁ జూచి కాణభూతి కళానందులతో "అయ్యా! మీరు మాటలాడవలదు. రాజభటు లిటవచ్చుచున్నారు. దీనికుపాయము నేఁడను గోరకుఁడును బన్నువార"ని మెల్లగా వినులోపల రాజభటులు సత్వరమునవచ్చిరి. అంతకుమున్న కాణభూతి "హతండీ! మాగతి యేమి చెప్పితి" వని కన్నీరు దుడిచికొనుచు నేడ్వసాగెను. కోరకుఁడు హా దైవమా! యెంతపనిచేసితివి" అని మొత్తుకొనసాగెను. రాజభటులువచ్చి పొదివి బండినిలిపి "యెవరు మీరెందేగుచున్నా" రని యడుగ బండివాఁడు నిర్వెరపడి చూచుచుండెను. సేవకులిరువురు బెద్దపెట్టున నేఁడవఁజొచ్చిరి. భటులత్యాశ్చర్యముతో వానికిఁ గారణము నడుగ వెక్కి వెక్కి యేడ్చుచుఁ గాణభూతి యిట్లనియె. "అయ్యా! మీతఁడు మాతండ్రి, కడునృద్ధుడు, వీని నొకగడియ

కిందటఁ బురుగుముట్టుకొన్నది. నోటమాటలేదు. చికిత్సనిమిత్తము విష్ణవైద్యుని యింటికింగొనిపోయెదను." అనినేలమీఁదఁబడి యిరుగురును దొర్లి రోదనముసేసిరి. రాజభటులు లది నిశ్చయముకా వగచి పొమ్మని సెలవిచ్చిరి.

---

## పదియవ ప్రకరణము.

ప్రొద్దు గ్రుంకినదిమొదలు రాగలతిక తనచెలి వసియించు మందిరము నెంతయు నలంకరింపఁదలఁచి పెక్కుదీపములు పెట్టించి పటములు బొమ్మలు మొదలగువాని నుంచి యింక ననేకములగుచి త్రములఁ దేరఁబంచి తనచెలి హృదయమునుండి నెవ్వగను బాపిన చందమున మందిరమునకుండి మాలిన్యమునుదుడిచి పాఱవైచి యా మె మొగముచందమున మందిరమునూడఁ గడువిలాసవంతముగ నగపడఁజేసెను. అంతలోనిలువక సౌందర్యతిలకకుఁ గమ్మనసంపంగి నూనెతోఁ దలదువ్వి జాళువాపసిడినగలు విలువకెక్కు రతనాలసొమ్ములు వెట్టి కైసేసి మొంతటినియమమ్మఁగైకొన్న విరాగిమనసునై నఁగలంపఁజాలి కామునిచేతి బాకుచాయనున్న తన చెలిసోయగముఁ జూచి తానుయక్కజమంది దృష్టిదోషము దగులునను భయమునఁ బలుమాఱు లాచాయంజూడ మానెను. భోజనాంతరమునఁ గొంత సేపు గూరుచుండి తల్లియు నితరబంధువులును మేలుకొనఁ జాలక లోనికరిగి నిదురించిరి. సౌందర్యతిలకయు రాగలతికయు నిదుర యనుదాని నెఱుఁగక యెప్పువాల్పకయుండిరి. చీమచిటుక్కుమన్నఁ బిల్లియుఁడరుఁదెంచినాఁడుగదాయని కలవరమొందుచు నట్టిధ్వనికిఁ గారణమునకసి రమ్మని రాగలతిక నంపుచు నిమిస మొకసంవత్సరముగఁ

గడపుచుఁ దీవ్రమైనయుత్కంఠతో నాయిందుముఖి యెద్దియుందోఁ పక కాముకజనము కనుభవైకవేద్యమయిన మనశ్చాంచల్యము నకు లోనై యుండెను. బామురాత్రియైనది మొదలుగ రాగలతిక చం ద్రశాలనుండిదిగి కవాటమునొద్దఁగూరుచుండి, మార్గమున నెవ్వరు పోవుచున్నఁ దలుపుఁ దెఱచి కనుఁగొనుచు నెంతయేని మెలఁకువతో నావలియుండెను. ఇంతలో నొకశకటము దడదడఁ బరుగెత్తికొని వ చ్చి తమయింటి ముందర నిలుచుటయు, నందుండి యొకపురుషరత్న ము వెడలి వచ్చుటయు, వానివెంట నిరువురుసేవకు లుండుటయు, వా రు బండివానికిఁ గొంతసొమ్మిచ్చి వానినంపి, పిమ్మటలోనికి రాఁబో వుటయుం గాంచి రాగలతిక తలుపుదెఱచెను. వారుమువ్వురును మా టలాడకయే లోనంజొచ్చిరి. ఆరాగలతికయుఁ బలుకకుండఁ గవాట ము బంధించెను.

రాగలతిక కళానందుని గుర్తుపట్టి "అయ్యా ! జ్ఞాపకమున్న దా !" యని యడిగిన నాతఁడు లేనగవు మొగమునఁ దోఁప "నా కేల జ్ఞాపకముండకపోవు" నని యుత్తరమిచ్చెను. పిమ్మట కోరకకా ణభూతుల కిరువురకుఁ బండుకొను నిమిత్తము చెఱియొక పక్క చూ పించి యందు విశ్రమింపుఁడని వారితోఁ జెప్పి కళానందుని జూచి, దే వరవారు మేడమీఁదికి వేఁచేయవలయునని చిఱునగవుతో మెల్లన ననియెను. తాను ముందునడువ నారంభింపఁ గళానందుఁడు వెంటఁ బోవుచుండ శకటము తమ వాకిట నిలుచుటయు లోనగుసందడి యె ఱింగి సౌందర్యతిలక యెన్నఁడరముగాని యానందముతో మేడమీ దనుండి యామహాత్మునకుఁ దెప్పుడుతనకనులకఱవు దీర్చునని యువ్విళ్ళూ రుచుండె. రాజనందనుఁడు సోపానములు మెల్ల మెల్లగ నెక్కి మీఁదికి వచ్చుచున్న ధ్వని నాలకించుటతోడనే తీవ్రమైన యుత్కం ఠచే నీసుంద రాంగికి గుండియలు కొట్టుకొనసాగెను. అంత నారాజకు

మారుఁడు మహానంద భరిత హృదయుఁడై తానంతదనుక నొక్క టొక్కటిగ దాఁటివచ్చిన పెక్కుచిక్కుల చాప్పున మెల్లదాటివచ్చి కట్టెదుటఁ దనపై జరాసంధున కషాయ మొ డముటకుఁ గారణంబై చిరకాలము నుండి హృదయ స్థితమై నేఁడు తనమనోరథము ఫలించిన చాప్పునఁ బ్రీత్యుత్సుమై దీపికామ ధ్యమున నిరుపమానదీధితులు వెడలఁజిమ్మించు జగన్మోహనావతార మో యని భ్రమింపఁగలుగఁ జేయు నామందరయానం గనుంగొనియె. కనుఁగొని లావణ్యామృతము స్రవించు నదనసుధాకరమండలము ను, సిగ్గు నృత్యముచేయుచున్న విశాలపుండరీకలోచనములును, విర హావ్యథాగ్ని జ్వాలలఁ గ్రుళ్ళించి వన్నియఁదేరిన నెమ్మోసిబంగారుచాయ యు, నిచ్చవచ్చిన తెఱఁగున ననుభవింపుమని రెండుకన్నుల నొప్పిం చి తాను నివ్వెఱపడి నిలువఁబడియె. అబ్బాలికయు రాకొమరుఁడు లోనికి వచ్చుచుండ మొగమునిండము కొంతసేపు సోగకన్నులమునిపెమూ గొంతసేపు వెడఁదఱొమ్మునేర్పుఁ గొంతసేపు దీర్ఘబాహులపొలుపుఁ గొంతసేపు తనివితీరియుఁ దీరనట్లు గనుంగొని యాతం డు డగ్గఱినతోడనె సిగ్గుపెంపునఁ దలవాంచి మేలుతూపులఁ బోలు వాలుచూపుల కందినంతవఱకు నాసృపకుమారుని లావణ్య మనుభ వించుచుండెను. రాజకుమారుఁడు నివ్వెఱపాటు తన్ను విడిచిపోవుట యు రాగలతికతో నెద్దియో మాటలాడ నుంకించు చుండ నింతలో నొకపీఠమువైచి నామె వాని సంభాసీనుఁగమ్మని ప్రార్థించెను. ఆ వేడికోలు నంగీకరించి కళానందుఁడు వీరముపైఁ గూర్చుండి యేరి తో నపు డేమనుటకుఁ దోఁపకునికి నూరకుండెను. పరస్పరాలోకన ములు నెంతయుఁ దనివిదీర్చుకొనుచున్న యాపజుచువాండ్రి నిరువుర ను జూచి యామెకన్న నాతఁడె చక్కనివాఁడో వానికన్న నాయమ చక్కనిదియో నిశ్చయింపఁజాలక యట్టియసమానరూపసమేళములఁ

వారిశరీరములు పార్వతీపరమేశ్వరులలాగున నెన్నండేని దాంపత్యవిధిచే గలసికొనుభాగ్యమబ్బునే యనుకొనుచు నింతటి చక్కదనము విధాత సంఘటింపఁ బాలెనో యని యక్కజ మొందుచుండెను. అంతఁ గొంతసే పంజలు నూరకున్నఁ గళానందుఁడు రాగలతికను ద్రోశించి "మీచెలి సుఖముగానున్నదా? పాపము పూజ్యులైన చందర్పిపాలునకు నేనుకొనిన క్లేశ కష్టము సంభవించినది. అయిననుమీరు వగవఁబనిలేదు. స్వల్పకాలమున మీయప్ప మఱల మీకగపడఁగలఁడు" అని పలెక్కను. పిమ్మట మూఁడుదినంచుచుండ నాయెలనాగకుఁ దండ్రివృత్తాంతము జ్ఞాపకివచ్చెను. కనుగొలఁకులనుండి వెచ్చనినిట్టూర్పము లురల నామించుఁబోడి యించుక దుఃఖింప నప్పటికి హృదయముకరఁగి కళానందుఁడు నిజప్రియమునుండి లేచి యాచివురుఁబోడి దగ్గరకుంజని కన్నీరుత్తరీయాంచలముఁ దుడిచి వగవవలదని బుజ్జగించి చల్లఁదనమునకు తావగు నామెపాణిపద్మముం గేలఁబట్టి తన సమీపమునం దొక పీఠమ్మునై గూర్చుండఁ బెట్టుకొనియెను. ఆకరస్పర్శసుఖముచేత వారిపువుపును హాయిహాయి యని యానందమునవెల్లువనుమునింగిరి. అంతకు మున్నెవ్వ రెట్టిభంగుల నూఱడించినను బిత్రవిరహాగ్ని దుఃఖముకుండి తేరని యాయబల దాక్షిపంపులఁబోలుఁ బిత్రయనచోరిచనలచే నాశ్వాసింపఁబడి నెవ్వగమాని తత్కరస్పర్శనము సలమట యెటకేనియుం బోవ సంతోషాయత్తచిత్తమున నుండెను. రాజనందనుఁడు సలిపిన యా యాదరణముచేఁ గొండొకపరిచయము జనవుఁ గాంచి యాకలికెమిన్నమునుకన్నలమిన సిగ్గుపెంపును బిడిచి తలయెత్తి యాతఁ డడిగినమాటల కొకవిధముగా నుత్తరమొసఁగుచు మరల నొక్కయెడ లజ్జించుచు ననేకావస్థలకు లోనయుండి నడుమ నొకసారి యిట్లనియె. "రాగలతికా! ఈమహోత్సవసమయమునఁ బాసినది మొదలు నింతదనుక నెందెం

దునసియించె నేమేమియొకర్చె నదియెల్ల నీవు వినుట కున్నహితువ
ని డలంచెద." అనవుడు రాగలతిక తచ్చరిత్రము నెఱుఁగఁ జెప్ప
మని వేఁడుకొనియెను.

ప్రియురాలి నోటనుండి యంతమాత్రిపుమాట వెలువడునా
యని కనిపెట్టుకొనియున్న పిమ్మట డామెయాకతిని శిరసానహించి
యిట్లనియెను. "కరుణాద్భుతరసమున కినికిపట్టగునాచరిత్రము నం
తయు మీకుఁదెలిపెదఁగాన ముదుసలియైనను నామీఁదనే తవ గూ
సలెల్లనిలిపి నాకయి కంటికి నేలకు నేకధారగా నేడ్చునూయమ్మ
జీవముతో నున్నదా! పుత్రిశోకకపీడితయైమంగభాగ్యశాలను నామె
నిరాశచే నెంగవెట్టుకొని మాతండ్రిం గలసికొన్నదా! ఆవార్త
ముందుగా నెఱిఁగించి నాసందియము శాపనలయును." అని దీనాన
నుండైన యమగుటయు రాగలతికాగుణో త్తమ లైకకర్యముగ ధా
రుణిదేవిగారు కుశలముగానున్నారు. "పటియుదయమున మీకామె
దర్శనము రహస్యముగ నగునట్లుజేసెద" మని యుత్తరమిచ్చిరి.
ఆపలుకులు విని సంతోషితాంతరంగుఁడైన యాకుమారపుంగవుఁడు
తనయుదంత మెఱిఁగింపఁదలఁచి యిట్లనియె.

"కళ్యాణీ! నాపాలి పెన్నిధియు నానోఁచిన నోములపంటయు నాయదృష్టదేవతయు నగు నిన్ను జరాసంధుఁడు రణాంగణమున కిప్పింపఁదలఁచినవార్త నాచెవింబడియె. అయ్యాదివిని నేను శ్రీకృష్ణ సహాయమున నామనోరథసిద్ధి నొందఁగలనని ద్వారకానగరమునకుఁ బోవనమకట్టి యాదవుప్రయనము మాయమ్మవినిన నప్పుడ మృతి నొందునని పాటలీపురమునకుంబోయి వచ్చువాఁడని యామె సె లవుగైకొని ద్వారక కరిగి నందనందన చరణారవిందముల సంజర్శిం చితిని. అతఁడు నాకభయహస్తమొసంగెను. అందుచేతనే కాదె య చ్చటనుండి నీకు మొగలియాకుత్తరమువ్రాసి యొక కన్యాసికిచ్చి

పూలవర్తకునకి" మ్మనియనిపితిని. అది మీకందెనేమో నేనెఱుగ నాఁడు గోరువంఁగను నేనుదెచ్చి నీకిచ్చినపుడ నాచిత్తము నీయందుఁ దవులొక్కాని యెంతమరల్చినమరలదయ్యె ఆప్రథమదర్శనమునకానిరేం డవమాఱు మనముకలసి ముచ్చటింప నవకాశమొదవదయ్యె. కాని నాగవల్లి రెండుమూఁడుసారులు నాకడ కరుదెంచి నీడెందము కళా నందునిపై హత్తియున్నదని శ్రీవణానందముగఁ జెప్పి నన్ను గృత కృత్యునిఁ జేసినది. అట్లు నాగవల్లిముఖమున నీమనసు జాడకట్టియే కాదే నేనుత్తరమ్మువ్రాయ సాహసించితి నని నుడివి యనంతరము తాను ద్వారకనుండి బయలువెడలుటయుఁ గృష్ణసందేశము నింక పరిస్ఫుటమునఁ బొండవాగ్రిజునకు విన్నవించుటకుఁ దానరుగుచుం డ మార్గమధ్యమున శ్రీవణుఁడు మృతినొందుటయుఁ గన్ను జేది రాజసేవకులు చెఱఁబట్టుటయుఁ దానక్కడఁ బెక్కుసిలుగులఁ బడు టయుఁ గొన్ననాళ్ళకు జరాసంధునిపాలినుండి జాతవేదుఁడువచ్చి త న్ను వెంటఁబెట్టుకొని వచ్చుటయు మార్గమధ్యమునఁ దాముదారి తప్పి ద్వారకకుఁ బోవుటయు నచ్చట నందకుమారుఁడు దన్నువిడిచి పుచ్చుటయుఁ దాను గోరకకారణభూతులతో నచ్చుటయు లోనగు చరిత్రమెల్ల యిందుమతీదరిత్రాద్యుపాఖ్యానములతో రసస్ఫుష్టిచేసి చెప్పి గుణోత్తమకు రాగలతికకు నాశ్చర్యమును శోకమును గలిగించి కట్టకడపట నంతకుమున్ను మాయాసముద్రిములగు గోరకకారణభూ తులు తన్ను బండిలోఁ బరుండఁబెట్టి రాజభటులకుఁ దెలియకుండఁ జేయ వారు పన్ననయుక్తినుగ్గడించి కడుఫలులు పగులునట్లు వారిని నవ్వించెను. ఆనవ్వులయిన వెనుక మరలఁ గళానందుఁడు సౌందర్య తిలక మొగముఁవంకఁ దనమొగముఁ ద్రిప్పి యిట్లనియె. " ఓ మంజువాణీ ! మండువేసవియం దాములేనుఁగుచల్లనినీరుఁదెచ్చి జలర మునందు నిలువయుంచుకొని తాప మెక్కుడయినతఱి నానీరు నాసా

నాళములను బీల్చి పయిన జల్లుకొనిసుఖించునట్లు మన తొలికలయి కనాడు నీవు నాపైఁ బ్రసరింపఁజేసిన వాలుఁజూపులు, లేతనగ వులు, సిగ్గుపెంపులు, గారాబుమక్కువలును జ్ఞప్తికిఁదెచ్చుకొనియే నుమీ సంతాపము నొందినపుడెల్ల నేకూఅటనొంది యిన్నినాళ్ళు ప్రాణములు మేనిలోనుంచుట శిశుపాలునివీట నాపడినయలమటయు మాగధమధ్యమున నన్నలయించిన మనఃక్షోభము జరాసంధునిక తనంగల్గినే యలజడియు నేఁడుగదా నీముఖారవిందసందర్శనమున ను నయనారవిందకటాక్షవీక్షణమునను గరారవిందసంస్పర్శనమున నుదీరి తాపత్రయశూన్యుఁడగు ముక్తునిచందమున హాయిగానున్న వాఁడను." అనిచెప్పి యూరకున్న కళానందునితో మెల్లమెల్ల రాగ లతిక తానంపిన మొగలియాకుజాబు సన్యాసి పూలవర్తకున కొ సఁగుటయు నాతఁడు నాగనల్లి కిచ్చుటయు నది ప్రేగముసలివాని ని మిత్త మొరలకు దానినెఱుఁగ వికృయించుటయు దానికి తాను నెవ్వగఁ బొందుటయు నాగవల్లి యిల్లువిడిచి భయంబున నెందేనిఁ జ నుటయు నెట్టకేలకు దొరిగిని దానిం దమకుఁ బంపుటయు నాదిగాఁగ ల వృత్తాంతమువిపెప్పి యిట్లనియె. "నేఁడు మాచెలి మిమ్మునుఁగాం చినకతన బ్రదికినది. ఇది మీయది. మీనిమిత్తముకాదేయట్టి తండ్రి చెఱలోనుండుటకయిన సంగీకరించినది. ఇంక మీరెందు న రుగవలదు. పూజ్యుఁడయిన చందిపాలుఁడు కృష్ణాపు వచ్చి మీవి వాహము సేయునంతదనుక రహస్యముగ మీరిందుండవచ్చు. మి మ్మువిడిచి మాచెలి క్షణమేనియు మేన నసుఱులు నిలుపనోపదు" అని చెప్పిన సౌందర్యతిలక తలవంచి నాచెలి నాహృదయమునం దు న్నదానికన్న వ్యతిరేకమేదియుం జెప్పలేదు. చెఱనుండి మాతండ్రి ని, మనోవ్యథనుండి నన్నును విముక్తులను జేయుటయె యార్యపుత్రు ని పనులని నాకుందోఁచుచున్నది" అని పలికెను.

పాణిశేశ్వరిహృదయము తనకుఁ దెల్లమైనందులకు మహానం దభరితుఁడై కళానందుఁడును, బాణినాయకుమనము తెలిసినదను సంతసముచేతఁ గుతూహలాయత్తచిత్తమై సౌందర్యతిలకయు సం తప్తమనస్కులై చాలపొద్దాయెనని యారాత్రి నిదురింపఁగలఁచి రి. అంతట హంసతూలికాతల్పముమీఁదఁ గళానందుఁడు పవ్వళించి గుండియపైఁ జేయివైచికొని నిద్రించెను. సౌందర్యతిలకయురాగలతి కయు వేఱొకపాన్పుపై నిద్రిబోయిరి. మఱునాఁడుజేపకడ రాగలతి క పడకవిడిచి ధారుణీదేవియొద్దకుఁ బోయి కడురహస్యముగఁ గొ డుకురాకఁజెప్పి యామెందోడుకొనినచ్చి చిరకాలవియోగవ్యథచేఁ బీడితులగు తల్లిని కొడుకును గలిపెను. వారొండొరులఁ గౌగిలించు కొని కన్నీరువెట్టుకొని యింకను దుఃఖించి కొంతవడికూఱడిల్లి యొం డొరుల కష్టసుఖములను జెప్పుకొనుచుఁ గూరుచుండిరి. చంద్రిపాలు నిభార్యలోనగువారు కళానందునిఁగాంచి సంతసించి వానితల్లినిగూ డ నందె యుండుమని ప్రార్థించిరి. ధారుణీదేవియు సందు కియ్య కొనియె.

ఇట్లు చాలకాలమునకైన వారికలయిక సార్థకమగునట్లు ప లుపిండివంటలుగల విందులచేతను, వాసనాపానములచేతను, లీలో ద్యానవిహారములచేతను, శాస్త్రీయవీణాగానముచేతను, వివిధ కథాప్ర సంగములచేతను, చమత్కార వచోరచనలచేతను, పరస్పరవిలోక న కుతూహలముచేతను, సాగటాలు మొదలగు నాటలచేతను, జిత్త రువులు మొదలగు విన్నాణములచేతను దినమొక్క నిమిషముగఁ బొద్దులుపుచ్చుచు సకలమనోవ్యథలుమఱచి తెమ్మెదామె మఱచి ప్రపంచమే మఱచి యాజవరాలును రాకొమరుఁడును వేడుకల వెల్లి ని మునిఁగి తేలుచుండిరి.

## పదునొకండవ పరికరణము.

గిరివ్రజపురమున జనులందఱు నొకనాఁడు మిగుల నద్భుత రసమున మునిఁగియుండిరి. ఇది కరమాశ్చర్యమనువారు నిట్లు లెన్నఁ డేయుగముసఁ గనివినమరువారును, నిది మాంత్రయనువారును, మా యయైన నిన్ననాళ్ళు దాఁగునేయనువారు, నీసారితో నిజమంతయుఁదె లియుననువారుఁ దేలుటకేమున్న దిట్టివానియందుఁ దమకు విశ్వా సము లేదనువారునై పరిజలు గుంపులుగుంపులుగాఁ గూడి ముచ్చట లాడఁజొచ్చిరి. శిర్వాణీ పరిసాదముస నాగతానాగతముల నెల్లనె ఱిగి తన్నుఁగవచ్చిన జనులకుఁ దెల్పి దివ్యమైన తనప్రజ్ఞ లోక మునఁబాటి కొండొకకాలముకీర్తింపఁ బ నంతర్ధానమునొందిన యోగిని కిర్మ్మఱుఁ దత్పురమునఁ బ్రవేశించుటయే యీకలవరమునకుఁగారణ మని చదువరులూహింపవలయును. చాలకాలముకీర్తింపఁబడఁ దనయొద్ద నుండి మహారాజుగారి ముద్దుబుంగరమును, దన కపరియత్నముగ లభించిన మొగలీయాకుబాబును గైకొని కైలాసమునకుఁ బోయివచ్చి దసని చెప్పి యరిగినయోగిని వెండియుఁ దమనిమిత్తము వచ్చినదని విని రణార్ణవుఁడు తనవిశ్వాసము ముమ్మడిగా నాశుభవర్తమానము ను జరాసంధునకు విన్నవించి యాజ్ఞేనియనుమతిం బొంది మఱునాఁ టిరాత్రి తద్దర్శనార్థమేగెను. యోగినియు మున్ను దాను వసియిం చిన చోటనె బసచేసియుండి తనశుశ్రూషనిమిత్తము వెనుకఁ దన్ను సేవించినదానినేరావించి తన్నుఁ బ్రశ్నములఁబఱు వారలకుఁ గానఁ బడకుండ నెప్పటియట్ల యవనికచాటున నుండియె యుత్తరములు చె ప్పుచుండెను. ఆమహానుభావురాలు తన్నగరమునకు వేంచేసిన నాఁటి రాత్రియుఁ, మరునాఁటిరాత్రియుఁ దమభావిశుభాశుభములఁ దెలియఁ గోరి బహుజనులునచ్చి యామెనడిగి తృప్తినొందిన యంతరంగములు

తో నరిగిరి. అందఱుఁ జనినపెనుక రణార్ణవుఁడు కడుసొగసు మిగులు వేషముతో నరుదెంచి పరిచారికచేత సన్మానింపఁబఱి యొకపీఠముపైఁ గూరుచుండి యొకగడియసే పూరకుండి యనంతరము వినయనయభయచేతస్కుండై చేతులు జోడించి యిట్లు లనియె. "ఓ మహాదేవి! నీవుసాక్షాత్పార్వతీమహాదేవివి. నీచరణారవిందములను గన్నులపండువుగఁ గనుఁగొన్నవారికి మరల జన్మదుఃఖములుండవు. కొందఱు మొఱకులగుజనులు నీవు రాక్షసాంగన వనియు మమ్మువంచించి పోతివనియును వచింపరాని దుష్ప్రలాపములాడి దోసమునూటగట్టుకొనిరి. ఇంతటిపరిజ్ఞానిధి మహిమాఢ్యమైన నిన్నట్లు లనుటకు వారినో నెట్టులాడెనో తెలియదు. నీవు కైలాసముననుండఁగా నచ్చట నేమిజరిగినదో మావిషయమై యేమివచ్చినఁదో తెల్లముగ నెఱిఁగింప వలయునని దీనముగఁ బ్రార్థించెను.

భయమును భక్తియు విశ్వాసమునుగల యాపార్థన చెవిఁబడుటయు యోగిని తెరచాటుననుండి రణార్ణవున కగపడకయే కెవ్వున నఱచి పండ్లు పటపటఁ గొఱికి మహాగ్రహాయత్తచిత్తయై యిట్లుల నియె. "హా దురాత్ములారా! పౌరజానపదహంతకులారా! మందభాగ్యులరగు మీరందఱు నామహాగ్రహమునంజేసి హంతాసులైతిరా! ఏమేమి! మేమువంచనార్థమై వేంచేసితిమనియు రాక్షసాంశమున జనియించితిమనియుఁ గొందఱు దురాత్ములు కాఱులఱచిరా! అపాపాత్ములెవ్వరో యెఱిఁగింపుము. ఆదుష్టకష్టజనంబుల నీక్షణమే మదీయదారుణశాపోపహతులఁ జేసెద. చెప్పవేని నిదెచూడుపురాంతక మురాంతక బలాంతకు లడ్డువచ్చిననసరే యీమగధరాజ్యమును మహారణ్యము గావించెదను. ఈగిరివ్రజపురము భస్మీభూతము గావించెదను. ఈజనమెల్ల మనోనరకకూపములఁ బడునట్లు మదీయయోగసంపాదితమగు మహామహిమావిశేషమున శపియించెద. అట్లాపగి

జలు ప్రేలుచుండ నీవు నీరాజు నేమైరిరా! మీ రాజు పశువా? నీవు పశువువా! వారినివారించి శిక్షాభాజకులను జేయలేదా! ఇదె చూపు సకలజగన్నిర్మూలనమున్నకై సంకల్పించెదను" అని మహానాదము గల యొకగంట గణగణవాయించి "ఓం భైరవాయనమః, చండీశ్వరాయనమః, రుద్రాయనమః, మహాకాళేశ్వరాయనమః, త్రిపురాంతకాయనమః" యను రుద్రినామస్మరణ జేయునప్పటికి రణార్ణవుడు మహాభయావేశమునఁ బెదవులెండిపోయి మాటరాక యుండ మేనెల్లఁ జెమ్మట గ్రిమ్మ గడగడవడఁకుచుఁ జేష్టలుడక్కి యుండెను. పరిచారిక యింతలో లోని కరిగి "అమ్మా! పాపమీతఁడు మీకు గడుభక్తుఁడు. వీనినెట్లయిన సైరింపవలయును. కడుదీనుఁడై చేష్టలు దక్కి యున్నవాఁడు సుఁడీ!" యని మనవిచేసి యీనలకు వచ్చి రణార్ణవునితో "నోయీ యీమెపాదములపైఁ బడి శాపోపహతుల రుగాకుండ నిన్నున నీరాజుకు రక్షించుకొనుఁ" మనియెను. అతఁడు నులేచి యుత్తరీయము మెడకుఁజుట్టుకొని యీమెయడుగులు తెరకీవల నుంపుమని ప్రార్థించి యీమె యట్టనేయ నాచరణంబులంబట్టుకొని భయమున వడఁకి యేడ్చి తుమించితినని యోగిని యనునంతకును విడువకుండెను. యోగినియు వానిని తుమించి ప్రసన్నయై యనంతరము వానితో నిట్లనియె. "ఓయీ! నా కలుకవొడమించిన వారక్కరక్కురాఁపు. నాదయకుఁ బాత్రులగువారు మహదైశ్వర్యముల ననుభవింతురు. నేఁ మీరాజ్యమున కత్యంతహితము నాపాదింపఁ దలఁచుచుంటిని. నేనుగైలాసమునకుఁ బోయినపు డచ్చట జరిగిన చిత్రములు వినుము. భక్తవత్సలుఁడగు శంకరుఁడు భవానీసమేతుఁడై యొకనాఁడు కైలాసముమీఁదఁ బ్రమథగణములు, వేలుపులు, నింద్రాదిదిక్పాలకులు, నారద వసిష్ఠ జామదగ్ని మార్కండేయ ప్రముఖులగు జడదారులు పరివేష్టింపఁ గొలువుదీర్చియుండె. అప్పుడు వీర

యనయభయసంభ్రమములతో నేను నాసభామధ్యమునకుఁజని ముం
దుమామహేశ్వరులకు నవలఁ దక్కినవారలకు జోహారొనర్చి నిలిచి
యుండ శంకరుఁడు నన్నుగూర్చుచుండుమనియె. పార్వతియునామహా
మ మెఱుఁగుటచేతఁగాఁబోలు నన్ను ప్రత్యేకముగాఁ దనయొద్దకు
రమ్మని యొకపీఠమువేయించి కూర్చుండఁజేసి నన్ను వేయివిధముల
నగ్గడించె. ఆపలుకులువిని దిక్పాలురు దమకెన్నఁడును జరగనిగౌరవ
ము లభియించుటఁజేసి యండఱు నక్కజమునొందిరి. ఆగొడవలేటికి
మనవిషయమ్మునకు వచ్చెద నాలకింపుము. మేమందఱు మచ్చటనుండ
భవాని మహేశ్వరు నుద్దేశించి "దేవా! కృష్ణజరాసంధులబలతారత
మ్యముల సీనఱకుఁ గొంతసెలవిచ్చితిరి. వారిలో నెలుపోటము లెట్లు
సెకుఱునో యానతీయరే" యని యడుగఁ గరుణాంతరంగితే హృద
యుఁడై దేవదేవుఁడు ఇదవివిఱిచియిట్టులనియె! "దేవీ! జరాసంధుఁడు
మహాబలసంపన్నుఁడు. కృష్ణునకు బాహుబల మంతగా లేదు. కాని
బుద్ధిబలమెక్కుఁడు. అందుచేత నిదివఱకు మగధరాజుచే నిరువదియొ
క్కసారులోడెను. ఈపర్యాయము మాగధవాసుదేవులకు ఘోరయు
ద్ధము వాటిల్లు. పాప మందుఁ గృష్ణుఁడోడు. యాదవకులము నాశన
మొందును. ఇది భూలోకమునందుఁ దెలియరాదు. మునులారా!
మీరెవ్వరెందు నిది నోఱుజాఱి యనవలదుసుఁడీ!" అనిపలికెను. అం
దఱు నాశ్చర్యరసమగ్నులైరి. కొందఱు దుఃఖితాత్ములైరి. తరువా
తఁ గొన్నిపసంగములు నెఱపి మహేశ్వరుఁడు నాటికిఁ గొలువుచా
లించెను. నేనక్కడనేయుండి మగధరాజు నన్నునిపినాడనిఁ యుంగర
మానవాలుచూపి యామొగలియాకు టుత్తరము వ్రాసినవానిపేరడిగి
యింకను గొన్నిరహస్యములనడిగి తెలిసివచ్చితి. అవియెల్ల వెంటనే
చెప్పరాదు. ఇక్కడనే యుండి కొన్నిదినములుజరగుటయు నంతయు
మీరాజుతోడనే స్వయముగఁ జెప్పెదను. ఇంక మగధేశ్వరుఁడు

హాయిగా నుండవచ్చును. తనయల్లుఁడైన కంసునిసంహరించిన మహాపాతకుని వధించి యత్యంతానందము నొందఁగలఁడు. కృష్ణుఁడింక హతాసుఁడైనాఁడని నమ్ముము.

అని కర్ణరంజనముగ నామెపలుక రణార్ణవుఁడబ్బి తెలివొందిన మొగముతో "నమ్మా! కళానందుండెన్ని దినములలోఁబట్టుబడును? సౌందర్యతిలకమొందు నాకు లభింపఁగలదా? ఆమె యింటికి హటమునఁబోయి యూహాలికను బలిమిమై రాజాంతఃపురమునకుఁ దెప్పించుకొనవలయునని మహారాజు యత్నించుచున్నవాఁడు. అది నిర్విఘ్నముగ నెఱవేఱునా? శ్రీకృష్ణుని వేగులవాండ్రిలో గుర్తిడ్డివానివేసము వేసికొని జగమును వంచించువాఁ డొకఁడున్నాఁడఁట. వాఁడుమన నగరమునకేనచ్చియున్నవాఁడేమో సెలవీయనలయును. ఉంగరమును మొగలియాకు జాబును నాకుమాల నిచ్చుటకిష్టమున్న నతఁగ్రహింపవలయునని వేఁడుచున్నాఁడను" అని మనవి యొనర్చుకొని యామెయలిగి యేమిచేయునోయని వడఁకుచుండెను. అనఁడువ్రాలించి యించుక చింతించి యోగిని యిట్లనియె. "కళానందుఁడు బహుశుశ్రూషకుఁ జక్కఁడు. నీకాకన్నియ తప్పక భార్యయగును. మీరామెను బట్టుకొని రాజాంతఃపురమునకునిర్విఘ్నముగఁ గొనిపోఁగలరు. కృష్ణుని చారులలో గుర్తిడ్డివేసము వేసికొనువాఁడు ముసలివానివలెఁ గానఁబడుచు నీపురవీథుల బిచ్చ మెత్తుకొనుచు మిమువంచించుచున్నవాఁడు. వానిని సత్వరము బంధింపుఁడు. ఉంగరమును మొగలియాకును నీకుఁగొన్ని నాళ్ళలో నిచ్చెదను. నీవింక పొమ్ము." అని యోగిని ముకలయిచ్చుటయు రణార్ణవుఁడు మహానందముతో నాచేయి దనకుఁ జందర్పాలనంచన చేకూరినట్లు మురియుచుఁ బరివారుఁడై యిల్లుచేరెను. ఆరాత్రి నిదురించి మఱునాఁడు మహారాజును దర్శించి యోగినికడ నడచిన సకల ప్రసంగముఁ బూ

నగుచ్చిచ్చినట్లు చెప్పి యామెమహత్త్వ ముగ్గడించి కృష్ణునిపరాజయ
ము నిక్కువమని చెప్పెను. మహారా జాపలుకుల కెంతయు సంతసిల్లి
యోగిని భవానీదేవియంశమునఁ బుట్టిన దని నిశ్చయించి కృష్ణుని
వేగులవానిం బట్టింపఁదలఁచి యోగినీదర్శనము దానుఁజేయందలఁచి
కృష్ణసంహారము దాను సేయఁగలుగుట కనేక విఘ్నములఁ బరమేశ్వ
రుఁ బరిశంసించి యాదినము మొదలు భైరవపూజఁ దొలుతటికన్న
నెక్కుడుగఁ జేయఁదలఁచెను.

ఇది కడచిన రెండుదినములకుఁ గళానందుఁడు, రాగలతికయు,
సౌందర్యతిలకయును మేడమీఁద గూరుచుండి సరసల్లాపవినోద
ములఁ దేలుచుండ నాబాలిక చెలితోడ యోగిని మరల నిక్కడ
కు వచ్చినదఁట. ఈమె కరుణచేతనేకాదె యీమహాత్ముఁడు వ్రాసి
నలేఖ మరకందినది. ఈమె సర్వవేదియగుట నీమెను రెండుపశ్నా
ము లడుగవలయును. మాయప్ప చెఱనుండి యెప్పుడు విముక్తుఁడగు
దునియును అని రెండవది చెప్పక సిగ్గునఁదలవంచి యూరకుండెను.
కళానందుఁడు డాళ్ఖావము నెఱిఁగి చిఱుసగవుసగియె. రాగలతికయు
నెలనవ్వుతో "చెలీ! రెండవపశ్నమునాకుఁ దెలిసినదిలే. నీవివాహ
హామెప్పుడగునని వేగిరపడుచున్నదానవు. ఆమాట కనుఁగొనుమని
కదా! అట్లె యీరాత్రి నేనందుఁబోయి నీమనోరథమును నెఱవేర్చె
దను." అని ప్రియసఖికి సంతోషముగా బలికెను.

ఆరాత్రి రాగలతిక జామయినవెనుక మెల్లమెల్లన యోగినీద
ర్శనమునకుఁబోయి యామె స్త్రీలకుఁగూడ దర్శన మీయక తెర
చాటుననుండ నీవలఁగూరుచుండి యోగినికిఁ దనరాకఁ జెప్పిపుచ్చె
ను. పరివారికతోఁ బరిచారిక రాగలతికరాకఁ జెప్పుటయు నామె
మాటలాడక పశ్నములు పరిచారికాముఖముననే విని దానితోడ
నే యుత్తరము నంపి నిశ్చయించెను. రాగలతిక తనపశ్నములు

రెండును బరిచారికకుఁజెప్పె. ఆమె యోగినికి విన్నవించి యుత్తర ముఁ దెచ్చి యిట్లుసెప్పె. "సౌందర్యతిలక కళానందునిఁబెండ్లియా డుటనుగూర్చి నేఁజెప్పను. తండ్రి చెఱసఁడి స్వల్పకాలమున విము క్తుఁడగు. కాని కళానందునకు గొప్పయాపద రానున్నది. ఆతఁడు మీయింటనున్నటులనాదివ్యదృష్టివలననేనెఱిఁగితి. ఈరాత్రియాతనిని మీయింటనుండి యెందేనిఁ జనుమని యాతనితోఁ జెప్పవలయు. కా కున్న హానివాటిల్లు. తుదకంతయు శుభముగాఁ బరిణమించును. ఈ పలుకు లాచెలికిఁ దెలియనీయవలదు. నీవింక బాగుసేయక పొమ్ము" అను నీమాటలు విని రాగలతిక విషణ్ణహృదయయైె విచారముతో నొక్కయడుగైన నడువఁజాలక యేదియుందోఁచక యోగిని తమకు హితమునాచరించుచనియు నామెపలుకులంబట్టి నడచుట కర్తవ్యమ నియు నిశ్చయించి యింటికివచ్చి చెలియప్పటికి నిదురపోవుటచేనామె తో మాటలాడక కళానందునిబిలిచి,యావృత్తాంతమంతయువిన్నవిం చి తక్షణమె వెడలుమని కన్నీరువెట్టుకొనుచుఁజెప్పెను. కళానఁదుఁ డు పిడుగడిచినట్టులు నిశ్చేష్టుఁడై కొంతసేపటికిఁ దెలివితెచ్చుకొని కోరకకాణభూతులనులేపి వారికాసంగతి నెఱుఁగఁజెప్పి బయలుదే రుమని నిద్రించుచున్న ప్రియురాలిచేయి తనగుండియపై నొక్కమా ఱు చేర్చుకొని చెప్పఁజాలక యిల్లువెడలి సేవకులతోఁ బోవఁదలఁచి పయనమయ్యెను.

---

## పండ్రెండవ ప్రకరణము.

పూర్వమొకనాఁడు గిరివ్రజపురమునందు బిచ్చ మెత్తుకొను చుఁ గనులు కానక చెవులు వినరాక యాఁకలికి నకనకలాడుచు

మంత్రికుమారునిబండికిందఁ బడి కాలు విఱుగుటచేఁ గడుబాధప
డుచుండ నాగవల్లి కనికరము పెంపుసఁ దనచేతి పూలదండను, జెం
డు నమ్మి వానికి సాయముఁజేసి పుండుమాన్పుటకు మంగలియింట
విడుచుట మీరెల్లఁ జదివియున్నారు. ఆమెచేత సంరక్షితుఁడయి
న యానిరుపేదముదుకఁడు సుఖముగా నుండెను కాని వానిరక్షించి
నయూసాధుశీల, పూలచెండు వికీయించిన కతమునఁ జిన చెలియింటి
కిఁ గడుదూరమై యేదేశాంతరములకోచనిమరుఁగనబడదయ్యె.ఆదీ
నుఁడు మంగలివాని సాయముఁ గాలిమ్మాదిపుండు మాన్పుకొనియె
ప్పటియట్ల కట్టయు మూఁకుడును జేతఁబట్టుకొని వాడలంబడి యన్న
మడుగుకొని తినుచుఁ దనకేభారమైన యీజీవితము నెట్లో గడుపు
చుండెను. అట్లుండి యొకనాఁడు వాఁ డుదయమున రాజవీథిలో
నొక యింటిముంజఱ నిలుచుండి వాగ్గేయకముచేవంగిన తనసడుము ని
లుపఁ దనకట్టి నూఁతగొని యింటివారు లేదుపొమ్మనినను విసరా
మినో ధైర్యముపెంపుననో యచ్చోటు వాసి పోవక యింటివారిచేఁ
దిట్లుదినుచు "నయ్యో నిలువఁజాల. కాళ్ళు లాగుచున్నవి. ఇంచుక
వార్పు నాకిచ్చి పాణములునిలుపుఁడి" యనివేఁడుకొనసాగెను.వారె
న్నిసారులు లేవనిసను వాఁడు తొలఁగకునికి నాగృహయజమానుఁ
డొకపెద్దకట్టుదీసికొనివచ్చి "యెంతిముండకొడుకా ! నీనిత్తమై తెల్ల
వారకముందే యెవరు వార్చి సిద్ధముచేసినారురా !! " యని దాని
తో వానిని మోఁదెను. తోడనె వాఁడు హా ! చచ్చితి ! చచ్చితి !!
నని నేలఁబడి యేడ్వసాగెను. చుట్టుపక్కలనున్న వారందఱును జేరి
యాదురాత్ముని నిందించుచు నీదినుని లేవనెత్తుచుండ నింతలో రాజ
భటులు పలువురు వడివడి నడిచివచ్చి "తొలఁగుఁడు. దారియొసఁ
గుఁడు." అని త్వరలో నాజనమధ్యమున బ్రవేశించిరి. అనిఱువేఁ
వానిని రక్షించి వానింగొట్టినందుల కాగృహయజమానుని శిక్షిం

చుటకు రాజభటులు వచ్చియుండురని తలఁచుచుండ వారిలో నొక భటుఁడు ముందటకువచ్చి యిట్లనియెను. "అయ్యా! ఈముసలివాఁడు మీరందఱు అనుకొనునట్లు ముదుకఁడుఁగాఁడు. వీఁడు శ్రీకృష్ణునిఁ వేగులవాండ్రిలో నొకఁడు. గడినవ్రజమునందలి రహస్యములు ద్వారకకుఁ గొనిపోవ దానుఁ బహుచు వాఁడయ్యును కృష్ణమహిమచే నృద్ధునిలాగునఁగానఁబడి యందఱకును జాలిగలుగునటులఁ బ్రవర్తించి లోకమును వంచించుచున్నాఁడు వీనివంటిపాపాత్ముఁడు లేఁడు. వీనింబట్టి చెఱలోనుంచుఁడని మహారాజుగారు మాకానతిచ్చినారు. తొలఁగి యావలకుఁజనుఁడు" అని కఠినస్వరముతోఁ బలుకు రాజభటుని జూచి పౌరులు వెఱచి యొక్కరొక్కరుగఁ దొలఁగిరి. రాజసేవకులు వెంటనే యాముసలివానింబట్టుకొని రాఁ బ్రమ్మని లాగిన నాఁడు వాఁగెవ్వరో కఱుగొనఁజాలక యొక్కఁడికొక్కఁడు కని యడిగెను. ఆమాటకుఁ బ్రత్యుత్తరమీయకయె వానిని గెంటుకొని పోవుచునుండ వాఁడు గోడనముఁజేయుచు "నయ్యో! యయ్యో! యెవ్వరో నన్నెత్తుకొని పోవుచున్నారు. రక్షింపుఁడు రక్షింపుఁడు. దైవమా! వీండ్రెవ్వరో తెక్కలు నొప్పియెత్తుచున్నట్లు నిర్ణయాత్ములైనను గెంటి లాగుచున్నారు. తండ్రిరారా!" యని యార్చుచున్న రాజు నాతనికి వెఱచి నోరెత్తఁ జాలక యెవ్వరును దొంగిచూడక పోయితిరి. ఆదీనునట్లుచేయుటకుఁ గారణమేమని యెవ్వరేని యడిగిన మున్ను చెప్పిన యుత్తరమె చెప్పుచు వారు వానిం దోడుకొని కారాగృహమునకుం బోయి చంటిపిల్లవానిచందమున నొక్కఁపెట్టున నేడ్చు వానిని జెఱలోఁ బెట్టిరి. పౌరులందఱు గంపులుసూసి "కటకటా! వీఁడు కృష్ణుని వేగులవాఁడుకాఁడు. మొదటనుండియు నీపురమునందుండి తిరిపమెత్తుకొని బ్రతుకుచున్నవాఁడు. ఇంతకన్న నన్యాయమే మున్నది. చీ చీ! జరాసంధమహారాజు పరిపాలన కరము ఘోరము

గనున్నది. ఆముదుకనిజూఁడఁ గడుపు చెఱువగుచున్నదే! ఈదిక్కు మాలినవానివలన రాజ్యముఁకు హాని కలుగునా" యని పలువిధముల వగచువారలైరికాని రాజభటులకును రాజసకును దమయెఱిఁగి సదంతయు విన్నవించుసాహసికులు లేఁగిరి.

అట్లు కళానందుఁడు రాత్రి కోరకకాణభూతులతో నిలువెడ లిపోవుటయు మఱునాఁడు సౌందర్యతిలక మేపకడ మేలుకాంచి మనో నాయకు నందుఁ గానక రాగలతికనులేపి యాతనివార్తలడుగ నదియు నించుక సంశయించి "అమ్మా! రాజకార్యములఁ గొన్నిఁటిని నీసేమము నిమిత్తము ముచ్చటించఁదలఁచి పిత్రుస్నేహితునియింటికిఁ బోయి యున్నవాఁడు. ఈదినముఁ డిప్పకవచ్చునులే" యని యుత్తరమిచ్చెను. ఆపలుకులు వినిన గుండె జల్లుమనుటయు నాయెల నాఁగ "యది యెద్దియో మిషయనియు నిజముగా రాజకార్యమున్న యెడలఁ దనకుఁ జెప్పక హటమున నింటినుండి రాత్రి లేచిపోవుట సంభవింపదనియు నెద్దియో యాతనికిందనకుఁ గీడు రానున్నదని వి చారించి యాకారణ మెఱిఁగింప " మని రాగలతికను బహువిధము ల వేఁడుకొనియెను. ఎంతబ్రతిమాలినను రాగలతిక తనకుఁ దెలియ దనియు నాతఁడు కిమ్మ్నఅవచ్చుననియు నాశ్వాసించుటయె కాని యోగినీవచనములఁ జెప్పదయ్యె. యోగిని యేమన్నదని యామె నొక్కియడుగ శీఘ్రికాలమున మీయిరువురకు వివాహమగునని యామె యానతిచ్చెనని పలికెను. ఈపలుకు లెల్ల సౌందర్యతిలకచిత్తమున కాశ్చర్యము గొలుపఁజొచ్చెను. ఉత్సాహమంతయుఁ గళానందు నిత్తోడనె పోయెనో యనునట్లు బాలికయెప్పటియట్ల దీనాననయైమునుపటికన్న నెక్కుడగు బెంగగొని యాపూట సరిగ నన్నముదినక జాలిగొలుపుచూపులతో రాగలతిక హృదయమున కత్యంతదుఃఖమును గలిగిఁపఁజొచ్చెను. ఆనాఁడు బాలిక తలదువ్వించుకొనక పుష్ప

దోఁటయందుఁ దిరుగక వీణవాయింపక చిలుకలకుఁ బండ్లుపెట్టక నన్యసించిన శృంగారదేవతలవలెనుండి సాయంకాలమునఁ బ్రియుఁడరుదెంచు సను నూహతో నెప్పుడు పొద్దుకుంకునో యని కనిపెట్టుకొని యుండెను. అట్లుండ నాలుగుగడియల పొద్దువేళఁ బుష్పకేతుఁడను మంత్రి పదుగురు రాజభటులతోఁడను నలుగురు చారసీజనులతోఁడను జందప్రపాలుని గృహమునకు వచ్చి నిలిచెను. రాగలతిక కిందనే యుండుటచే నాతని నుచితాసనము వేసి కూరుచుండ వేఁడుకొని చంద్రప్రపాలునిభార్య కతనిరాక యెఱిగించెను. ఆమెయుఁ బనిభర్తకుఁ బ్రాణమిత్రుఁడైన యాగంతుని సందర్శించిగ్రిక్క నీరుగ్రిక్కుకొనఁజొచ్చెను. పుష్పకేతుఁడామెనుజూచి కంటసీరువెట్టుకొని యమ్మా యి యెక్కడినున్నదని యడిగెను. అప్పుడందఱును మేడమీఁదికిం జనిరి. నృద్ధుఁడైన పుష్పకేతుని గని లేచి సౌందర్యతిలక యొకవోనిలువఁ బుష్పకేతుఁడు బిడ్డా! కూరుచుండుమని యామె నొకపీఠమ్మీఁద నాసీనురాలినిగాఁజేసి కన్నీరుతుడుచుకొంటో నిట్లనియె. "అమ్మా మీతండ్రిగారిదురవస్థకు మీరెట్లు వగచు చున్నారో నేనునట్లె వగచుచుండెదను గాని దురాత్ముఁడనైన నేను మీకంతకన్న నెక్కుడుకీడు నేయనిందుషచ్చితిని. రణార్ణవునకు సౌందర్యతిలకనిచ్చి పెండ్లిచేయుటకు నిశ్చయించి రాజుగారు నిన్నంతిపురమునకుఁ దోడుకొనిరమ్మని నన్ను—" అని చెప్పు వాక్యము ముగియకమున్నె సౌందర్యతిలక కన్నీరు కాల్వలైపాఱ హాతండ్రియని నేలఁబడి మూర్ఛిల్లెను. బిడ్డయనన్నను జూచి తల్లియు మూర్ఛిల్లెను. రాగలతిక నేలఁజదికిలఁబడి వెక్కివెక్కి యేడువసాగెను. పుష్పకేతుఁడును నానంతటి ఘోరకృత్యమునుఁ జేయవలసివచ్చినందులకుఁ జింతాక్రాంతమనస్కుఁడై వారియవస్థలఁజూచి మొగమున నుత్తరీయము వైచికొనియేడ్చెను. ఇంతలో నాతఁడు సౌందర్యతిలక తెప్పిఱిలి "హాతండ్రి! హాతల్లీ! నా

గతి యిటుచేసితిరా" యని యేడ్చి మరల మూర్ఛిల్లెను. పుష్పకేతుడు సేవకులంబిలిచి పల్లకిఁ దెమ్మని యానతిచ్చిన వారు నదివలకే తెచ్చి దూరమునందించివచ్చిన యాపల్యంకికిను గొనితెచ్చి వాకిట నునిచిరి. కూడవచ్చిన యాఁడువాండ్రిసలువురు మేడమీఁదికిరాఁగా దాసీజనముతోఁ బుష్పకేతుఁడు మెల్లగా "నీబాలికను బురుషులంటరాదు. మీరెత్తుకొనియాపల్లకిలో మేను నొవ్వకుండఁ బెట్టుఁడి" యని గద్గదస్వరముతో నానతిచ్చెను. అప్పుడే రెండవ మూర్ఛనుండి తెలివియించుక కాంచినయాబాలిక యాపలుకులువిని పునర్మూర్ఛావస్థకొంది నిశ్చేష్టయైయుండె. నలుగురు దాసీజనులామె యొద్దకుంజని నిలుచునప్పుడు తల్లిచూచినోరునెత్తి మోఁదుకొని గుండెలఁబాఁదుకొని ప్రతీకయొద్దకుఁ బోయి యామెపైఁబడి "హాకుమారీ! నాతల్లీ! యిన్నిదినములుఁ బెంచి నిన్ను మృత్యుదేవత కప్పగించినాను. అయ్యో! నీవులేని యీయింటిలో నేనెట్లుండఁగలనే! అమ్మా మీతండ్రిగారట్లయినను నిన్నుఁజూచుకొని కాలము గడుపుచున్నదాన. నాకెవ్వరుదిక్కుతల్లీ. మాభాగ్యరాశీ! మాయింటి మహాలక్ష్మీ! రణార్ణవుని పెండ్లిమాట విన్నతక్షణమే నీప్రాణము పోవును. ఓట్టిబంగారుబొమ్మ నాకెట్లుదక్కునే! నీసౌకుమార్యము, నీయందము, నేర్పాలుగానలసినయోగ్యత యున్నది కాఁబోలును. హా జగన్నాథమహారాజా! నీపాపమునకు మేఱలేకయున్నది కదా! హా పాడుదైవమా! నాకెంతహాని గలిగించితివి" అని యందఱి హృదయములు కరఁగినట్లుఁ గరుణరసము పొంగివచ్చునట్లు బెక్కువిధములు విలపించెను. అమెను వారించి దాసీజనము బాలికను స్పృశించి పుష్పకేతునితో "నయ్యా! ఈమె నిశ్చేష్ట యైనది. ఎత్తివల్యంకికలోనంపవచ్చునా!" యని యడిగి యాతఁడు ప్రత్యుత్తర మీయఁగాక రెయ్యూపఁ నది సన్నగా వారుఁ బాష్పాకులలోచన

లయి యామెనె త్తిరి. తల్లి యూ శృంగారకృత్యముఁజూచి మూర్ఛిల్లెను. రాగలతికయుఁ గొయ్యబాటిపోయెను. తల్లికిఁ దెలివిరాకుండ దీసి కొనిపోయిన భాగుండునని మెల్లమెల్లగా సర్వచేష్టలుండక్కడయున్న దానిం గొంపోయి పాలకియందుంచి పుష్పకేతునితోఁగూడ రాజమందిరమునకుంజనిరి. తల్లియు రాగలతికయు స్పృహగలిగినవెనక నొండొరులఁ గౌగిలించుకొని పెద్దపెట్టున రోదనముచేసి బాలికవాయిం చువీణ చదువు పుస్తకములు నాడుకొను బొమ్మలుఁ బవ్వళించు పాన్పుఁ బెంచు చిలుక మొదలగువానిం జూచిచూచి తలఁచి తలఁచి చుట్టుపక్కలవా రెందఱువచ్చి యామెఁజూడించినను నూరడక వాపోవఁజొచ్చిరి.

---

## పదుమూఁడవ ప్రకరణము.

కళానందుఁడు నాఁటిరేయి రాగలతికపలుకులు విని చంద్రపాలుని గృహమునెడలి కోరకకాణభూతులు తన్ను వెంబడింపఁ దన్నొరులుకాంచి గుర్తింపకుండ మొగమునిండ ముసుఁగువైచికొని తనస్వగృహమునకుఁ బోయెను. తనతల్లి చంద్రపాలునియింటనే యుండుటయు నింటఁ జిన్ననాఁటనుండియుఁ దన్ను బెంచిన ముదునలి దాసి యోర్తుదక్క నన్యులులేమిని మెల్లన దానిఁబిలిచి తనరాక చాటుగనుంచుమని వేమఱు నొక్కిచెప్పి లోపలఁబవేశించి కొండొకవడి విశ్రమించియోగవ్యథచేఁ గుంది యొకమగదిలో నిదురపోయెను. ధారుణీదేవియు సౌందర్యతిలక రాజగృహమునకుఁ గొంపోవఁబడుటయుఁ దనకుమారుఁ డెందేని మరలనేగుటయుఁ దలఁచి శోకించిచంద్రపాలుని యింటియొద్ద సెలవుగైకొని స్వగృహముంజొచ్చిపించి యు

దుదాగియున్న నిజకుమారునిగాంచి సంతసించి గట్టుపడులకు దెలియకుండఁ గాపాడ నిశ్చయించుకొనెను. తన ప్రాణనాయిక చంద్రపాలనందన బలిమిచే రణార్ణవునకుఁ బెండ్లి చేయఁబడునని వగచి యాతఁ డాకార్యము జరుగకమున్ను జనార్దనునియొద్దకుఁ గోరకునంపఁ దలఁచి యతఁ డానతిచ్చినట్లు పూలవర్తకులు కొండఱతోఁ బరిచయముచేసికొన నిశ్చయించి వారిలోఁ జాపభీతిగలవాఁడురు ద్వైవభక్తియుతుఁడు నగు రోహణకుని మంచివానిగానెంచి వానితోఁ నెయ్యముచేయుఁడని కోరకకాణభూతులనఁ బనిచెను. కోరకుఁ డంధునియట్లున టించుచుఁ దన్నూతకోలతోఁ దీసికొనిపోవుటకుఁగాణభూతుని నియోగింప వాఁడును మూఁగవాఁడయి యెవ్వరు పిలిచిన వినబడని వాని యట్లు పలుకక యెవ్వరుమాటలాడవచ్చిన నవ్యక్తములగు ధ్వనులేకాని మాటలాడక, సంజ్ఞలచే తనభావమును దెలియఁ జేయుచుఁ గోరకుని వీథులవెంబడిం ద్రిప్పసాగెను. అట్లు వారిరువురు బిచ్చగాండ్రై యింటినింటఁదిరుగుచు రోహణకునియిల్లు సేరునప్పుడెల్ల నెంతయుఁ దడవందు నిలుచుచుందురు. కోరకుఁడు తన సేర్చినఘాటలచే రోహణకుని మెప్పించుచు నాతనిచే సంతృప్తుఁడగుచుఁ గాణభూతిని మితముగ నగరమునంగల వార్తలన్నియు గ్రహించుచు రాత్రియో పవలోవచ్చి వానినెల్లఁ గళానందునకు విన్నవించుచుండిరి. ఇట్లుండఁ గొండొకనాఁడు రోహణకుఁడు కోరకుని పాటలకు మెచ్చి వానిపయిం గనికరముప్పతిల్ల "నోయీ! నీకన్నులెందుచేతఁ బోయిన వని యడిగెను. కోరకుఁ డాపలుకుల నాలకించి యిట్లనియెను. "అయ్యా! నాచరిత్ర మించుకజెప్పెద వినుండు. పూర్వము నాకు స్వప్నములయందు నమ్మకములేదు. అట్టులుండ నొకనాఁడు నాశల లో నొకయోగివచ్చి "యెల్లి మాధవుఁడు బ్రాహ్మణవేషమున నీయింటికివచ్చు. వాని నఖలసత్కారములఁ దనుపవలె" నని పాకు

చ్చి యంతర్ధానమాయెను. నాకును మెలకువ వచ్చినది. కలయన నాకు విశ్వాసములేదు. గావున నిర్విచారమున నుంటిని. మఱునాఁడు మధ్యాహ్నమున నొక ముసలిబ్రాహ్మణుఁ డరుగుదెంచి తనకుఁబో మము నిమిత్తము నేయి యిమ్మని నన్నెంతయుఁ బీడించెను. భ్రమచే నేనాబ్రాహ్మణుని కోరికదీర్పకపోవుటయేగాక వాని నొకక ఱ్ఱతో మొత్తి వానికి బుద్ధిచెప్పితిని. విఱ్ఱిగిడు చిన్నమొగముతోవచ్చి నతోవనేపోయి మరలఁగానబడడయ్యె. ఆసాయంకాలమున మొదలు నాకన్నులు గానఁబడవు. ఆమహాదోషముగొట్టి నాకింతగతి వట్టినది. అంతకుమున్ను నేనుఁ గొంతపాటి భాగ్యవంతుఁడను. పిల్లలుగల వాఁడను. నాఁడుమొదలునాసంసారము చితికిపోవ నాకు లేమినచ్చె. బిడ్డలు చచ్చిరి. ఆలు పరలోకమునకుం జనియె. తుదకుబిచ్చగాఁడనై మీవంటివారిని బీడింపనుంటి" నని చెప్ప నాచరిత్రము విన రోహణకుఁడు జాలినొందెను. అనంతరము కోరకుఁ డిట్లనియెను. నాఁడు మొదలు నాకువచ్చిన కలలెల్ల నిక్కములయ్యెను. ఇపు డొకచిత్రము నీకుఁ దెలుపవచ్చితి. నిన్నటిరాత్రి నాకొకస్వప్నము మాధవుండిందులకు వచ్చినట్లు మీయింట బసచేసినట్లు నచ్చినది. నాయట్లుప చారలోపము సేయకుమా నాతండ్రి!" యనిన రోహణకుఁ డక్కజ మొంది "యయ్యో! దేవదేవున కపచారమొనర్తునా! అతఁడువచ్చు భాగ్యము నాకుఁ గలుగవలయు" నని వారినంపెను. వారును బో యి రాత్రి కళాపందునత్తో రోహణకుని దమవానిగాఁ జేసికొన్న వార్తఁ దెలిగించిరి. ఇట్లు కృష్ణచారులగు కోరక కాణభూతులు శ క్తిపురమున నిరాఘాటముగు విహారము మాయావేషము వేసికొని చేయుచుండిరి. రణార్ణవుని పాణిమిత్రుఁడు తారకుఁడను వాఁడు తూదుగిడు గలఁడు. వాఁడు తొగిబోతు, జూదరియునగుట వాని యన్నదమ్ములు వానినిల్లువెడలనడిపిరి. నాఁటగోలె రణార్ణవు నాళ్ళి

యించియుండ రాజుతోడఁజెప్పి యొకయుద్యోగముజెప్పించి జీవసంబు
న కాధారముఁగల్పించె. పగతురవేగులవాం డెన్నివ్వగైన వచ్చి గిరి
వ్రజమునఁ జరించుచుండిరోయనియరసి కనుంగొని యట్టివారినిఁబట్టి
బంధింపుమని జరాసంధుఁ డాతని నియోగించె. అదిపనిగా వాఁడు రే
లనక పవలనక యెండయనక వానయనక నగరమంతయుఁ గు
మ్మరుచుండు. ఒకనాఁడు తారకుఁడు నిజసేవకసమేతుఁడై వీథులం
గుమ్మరువాఁడు తనముందటఁ దిరిపమెత్తుకొనుచున్న కోరక కాణభూ
తులంగాంచి సేవకులతోఁ నిట్లనియె "వీండ్రు దొంగలవలెఁ గానఁ
బడుచున్నారు. వీరితెఱఁగరసి బంధింపఁగదే" యనిన నామాటలు
నిరంతరము జాగరూకుఁడగు కోరకుని చెవ్వులంబడియెను. పడుటయు
వాఁ డవివిననివాఁడువోలెఁ తారకుఁడున్న యెడకుంజనఁదెంచి చేతులు
తడవుకొనుచు నొకమూల నిలుచుండి "అయ్యా! తారకులెందు
న్నవారో నాకగపడరు. వారితోఁ నేనొకరహస్యము ముచ్చటింప వ
లయు ననియె. అనుటయు నాతఁడు దిగ్గునలేచి కోరకుని వైపునకు
వచ్చి నాతోఁ నేమిరహస్యమున్నయదిరా" యని యడిగెను. కోర
కుఁ "డిండెవ్వరు నన్యులు లేరుగదా" యని యిట్లనియె. ఈనగర
మునకుఁ గళానందుఁడు వచ్చియున్నవాఁడు. వాఁడున్నచోటు మీ
కు నేనెఱిఁగించెద. ఈరాత్రి మీరొంటిగ నూరువెలుపల నుత్తర
దిక్కునన్న పెరుమట్టి చెట్టుకడకు రావలయును. అనినఁ దార
కుఁడు తారాపథము నంటునట్లు మహానందభరితుఁడై యీకార్యము
చేత జరాసంధునిదయకుఁ బాత్రుఁడనగు వాఁడనగుదుననియుఁ గో
రక కాణభూతులు నిజముగ గ్రుడ్డియు మూగయు ననియు వారు
మోసగాండ్రు గారనియు నిశ్చయించి సాయంకాల మెప్పుడగునని
వేగిరపడుచుండెను. కోరకకాణభూతులు బిచ్చమెత్తుకొని సంజతఱి
నాపెరుమట్టికడకుం బోయిరి.

మాగధులయజ్ఞాన తిమిరముఁబోలె గాఢాంధకారము నగర మతయుం గ్రిమ్మెను. తారకుఁడు గళానందుని బట్టఁదలంచి యుత్తర పుదిశనున్న మట్టియొద్దకుఁ బోవుచుండెను. అత డాఁగ్రిదేశముఁ జేరు నప్పటికి జాములాత్రికస్న నెక్కుడగుటఁ గోరక కాణభూతులు ప్రొయిమంటఁ బెట్టి యస్నము వంపుకొనుచుండిరి. తారకుఁడు వారిం బ్రాపించి గ్రుడ్డివానిం బలుకరించెను. వాఁడును వినయవిధేయుండై తారకునితో "స్వామీ! ఆవల పదియడుగులదూరమునఁ దమ నిమిత్త మొకచాపవేయించితి నందు దేవరవిశ్రమించునప్పటికిమా వంటకము ముగియును." అని చాఁపబూపుమని మూఁగివానికి స న్నజేయ నాతఁడును బాతకునిసమీపించి కేకలువేయుచు రమ్మని చేసన్న యెనరించి వెంటఁబెట్టు;'నిపోయి యాచాఁపఁబూపి తానీవలని లచెను. ఆచిమ్మచీఁకటిలోఁ దారకుఁ డాచాఁప యెందున్నదో తెలి యఁ జాలక కాలితోఁ దడవి కనుఁగొని దానిమీఁదికి నడచి రెండ డుగు లిడునప్పటికిఁ బాపమాతఁడును బాపయు గుభాలున నొకపా డునూతంబడియె. దుర్వాయువులతో నిండి పలుదుర్గంధములు గలి గి కండచీమలుపుట్టలు, తేళ్ళగుట్టలు బుసకొట్టు బ్రాచుపాములును గలిగి భయంకరమైన యాలోతునూతిలోఁబడి యాపాటుచేతను దల పగిలి నెత్తురు లురుల భీతిచేత శరీరము పరవశమునొంది గఱచెడుపా ములుఁ గుట్టెడు తేళ్ళుఁ బీఁకెడుచీమలు భారీకెడుపురుగులును గంప మొందింప వాఁడు బ్రిహ్మాండముపగుల నార్చుచు రక్షింపరే యని యేడువఁజొచ్చెను. చుట్టుపక్కల గుడిసెలలోఁ గాపురముండువా రంధఱును నీమహోగ్రనాదమేమని పరువులెత్తుచు వచ్చుచుంటఁజూ చిశార్యముతప్పినదనికోరక కాణభూతులు పెద్దపెట్టున రోదనము జేయుచు నఱచుచు గుండెలుమోదుకొనుచు వచ్చువారికెదురుగ పరుగెత్తిరి. వాండ్రికోరకునిజూచి "ఏమిది? మీ రిటుపరువులెత్తి యుఱుకవనేల? ఆ మహోగ్ర నాద మెవ్వరిది?" యని యడుగ వ

గర్భుకొనుచు నోటమాట రాక తుదకు కోరకుఁ డిట్లనియె "అయ్యా! ఈపాడునూత నొకమహారాక్షసి పరివేశించినది. అది మనుష్యమాంసమును మెక్కవలయునను కోరికతో బావిపరివేశించి తానొకమనుష్యుఁడ ననియుఁ దన్నందెవ్వరో పడద్రోసిరనియు బైట కుందీయవలయుననియు వేఁడుకొనుచుండును. అజ్ఞానులెవరైన నూఁ తకోలనొనఁగియో తాళ్ళువేసియో తన్ను వెలువరింపఁ జూతురేని వారిని గ్రిందికి దిగలాగి భక్షించుచుండును. మాబిచ్చగాండ్రు మువ్వురినీవఱకు దిగలాగి విఱిచికొని తినియె. కన్నులులేమినినేనుబ్రతికి పోతిని. అయ్యలారా? మీరైన నీరాక్షసిచేతఁ బడి చావక బ్రతికి పొండు. దీని మీరందఱు మీఁద తాళ్ళువైచి చంపుదురేని నత్వఱ మె మీకు శ్రేమముగలదు. లేకున్న మిమ్ముల మీబిడ్డపాపలఁ గడ దేర్చి మెక్కఁజాలును" అనవుడు వారందఱు నదినిజమనియు నాపని లెస్సయనియు నూతియొద్దకుఁ జని యందున్న వానిని నిందించి మీఁ దరాళ్ళుఱువ్వ నారంభించిరి. వాఁడు ఁనేను తారకుఁడను. రాజసేవ కుఁడనని యెంతయఱచిన నీజనుల కోలాహలము నడుమ నది యే రికిని వినబడదయ్యె. పెద్దశిలలు దొర్లించి యాపూతను వారు వేయ నదివఱకే తలపగిలియున్న యానిర్భాగ్యుఁ డేశిలాపాతముచేతనో యే ఫణివిషముచేతనో లోకాంతరమునకు విజయముచేసెను.

వేగులవాండ్రి పాలిటికి యముఁడగు తారకుని మడియించి కోరక కాణభూతులు సంతోషహృదయులయి యాజనులందఱుఁదమ తమయిండ్లకుఁ బోయిన వెనుక మెల్లఁమెల్లఁగ గళానందుని గృహ మునకుఁ బోయి యాతనికావార్త నెఱిఁగించిరి. కళానందు డత్యా శ్చర్యముతో వారిమాయలు మెచ్చుకొని కోరకునుద్దేశించి "ఓహో యీ నీవింక మాధవునిపాలికిఁ బొమ్ము. వానికి నేనొకకమ్మవ్రాసి యిచ్చెద. ఇప్పటికి మనకీనగరమునందుఁ దెలియఁదగు నంశములు

తెలిసినవి. జనార్దనఁ డేదియరయుండని మీరును నాకు నాదేశం చెనో యదియెల్ల నెఱపితిమిగదా!" యని యొకకమ్మవాల్చి యందు జనార్దనున కానశ్యకములగు సంశయములనువాల్చి యూతఁ డెట్లువాల్చు చేయుమని మున్న సెప్పె నట్లు చేవ్రాలుచేసి వానికిచ్చిభామ్మనియూ నతిచ్చెను. గోరకుఁ డాజ్ఞబును గ్రహించి మాధవుఁడరుదెంచునఱ కు మిక్కిలి జాగరూకతతో నుండుమని కాణభూతితోఁ బలుమాఱు నొక్కిచెప్పి యూనాఁడు తెల్లవారుజామున బయలుదేఱిద్వారకానగర మునకుఁ బోయెను. కాణభూతియు వానిని సాగనంపి తానెప్పటియ ట్ల మూఁగవానివేసము వేసికొని నగరమంతయుఁ దిరుగుచు బిచ్చ మెత్తుకొనుచుండెను. ఆరాత్రితారకుఁడు బలవన్మరణము నొందుట వానిమిత్రులెవ్వరు నెఱుఁగక మఱునాఁడు వాఁడు కానఁబడమి న గరమంతయు వెదకిరిగాని వానిజాడ యొకింతయుఁ గానరాదయ్యె. అట్లాకస్మికముగఁ దనపిత్రమిత్రుఁడు మాయమగుటకు వగచుచు రణార్ణవుఁడు వానితెఱఁగునెఱుఁగక సకలప్రయత్నములను జేసియు నేమియుం గార్యము లేమి విచారమనస్కుఁడై యూరకుండెను.

అంతఁ గతిపయదినములుగతియింపఁ గళానందుఁ డొక్కనాఁ డు, పిత్రుదాలికిఁ దనకుఁగలిగిన వియోగముఁ దలఁచితలఁచి మా ధవుని యూలస్యమునకు వగచివగచి చాలపొద్దయిన వెనుక నిద్రిం చెను. ఆయూరఁ దారకునియనుచరులలో నొకఁడగు మండూకుండు జీవింపనెద్దియు వృత్తిగానక దొంగతనము జేయమొదలుపెట్టి యూ పనులందాఱితోఁ యించుక ధనమార్జించి జీవనము చేయుచుండె ను. ఆనాఁటిరేయి కళానందుని యింటికిఁ గన్నముత్రివ్వి లోనున్న వి త్తమపహరింప వలయునని నిశ్చయించెను. కళానందుఁడు నగరము న లేకుగదాయనియునాఁడుదియు వృద్ధయునగు ధారుణీదేవికి మె లకువరాదనియు వచ్చెనేని నోరునొక్కి యున్నంతయర్థముగ్రహిం

పగలుగుదురనియు నాసచేసి వాఁడానాఁటియర్ధరాత్రిమున గళావం
దుఁడు పన్వళించినగదికిఁ గన్నముపేసెను. కన్నములోనుండిలోనికిఁ
దలపెట్టి యంగడు నిద్రించుచున్నవారో లేరో యనిచూచి ప్రవే
శించి గంటవలెనున్నదీపము నార్పఁబోయి దానియెదుట దివ్యప్రభా
భాసితుఁడై నిద్రించు కళానందుని గాంచి "యహహా! యీశఁడు
రహస్యముగ నిండేయున్నవాఁడు గాఁబోలు! ఏమీ! యీతని లావ
ణ్యము. ఇందుచేతనే చంద్రిపాలసందన వీనిని వరియింపఁగోరె. ఈత
నికి మెలకువవచ్చిన నాకొక చిల్లపెంకయిన దొరకదు. కావున స
త్వరమ యింటనుండి పాఱిపోవలయునని దీపిక నార్పివైచియూహింప
లోనున్న యాముపము తనబోడితలకు శరీరమునకుఁ బులిమికొని
పట్టుకొన యత్నించువారిచేయి జాఱునట్లుండి కళానందుని మెడలోను
న్న ముత్యాలహారము నూడఁగీసికొన నిశ్చయించి పరుగెత్తుటకు
ముందు తలుపు లన్నియుఁ దెఱచి నిర్భయుఁడై కళానందునిమెడలోఁ
జేయివెట్టి హారముపట్టియెత్తి యదితలదూఁకరాముఁ బుటుకునఁదెగిం
పి జలజలరాలిన ముత్తియము లేఱుచుండ నింతలోఁ గళానందునకు
మెలకువవచ్చెను. వచ్చుటయు నాతఁడు కన్నులు దెఱచి యెవఁడు
రా యని వానిచేయి గట్టిగాఁ బట్టుకొని వాఁ డెంత పెనఁగులాడిన
ను విడువఁడయ్యె. మండూకుఁడు పట్టువిడిపించుకొనుటకుఁ గళానం
దుని గఱచె. కళానందుఁడు వానినోటిపట్టు వదిలించుకొనుటకుఁజెళ్ళు
న వానిచెంప పగులఁగొట్టెను. నోటిపట్టు వదలి మండూకుఁ డేయుపా
యమును దోఁపమి నెడమచేతిలో నున్న కన్నపుఁగత్తితోఁ గళానం
దుని చేయి నఱికెను. ఆయేటుతో రాచకొమరుఁడు కడుకొచ్చి
యెడమచేతితోఁ సిగ నొడిచిపట్టుకొందమని యీచేయివిడిచి యీచే
యి చాపునంతలో దొంగ పలాయితుఁడయ్యెను. తనరహస్యవ్రత్తాన
మొరులకుఁ దెలియునని వానివెన్నంటి పఱువఁడయ్యె. తరువాత, త

ల్లిని దాసిని లేపి కళానందుఁడు గాయమునకుఁ గట్టుగట్టుకొని, వగ చుతల్లి నూరార్చి శేషించినరాత్రి నిదురింపఁడయ్యె. మండూకుఁడు తనకు రెండుమూఁడు ముత్తియములుదక్కఁ దక్కినవి చిక్కకునికి వగచి మృత్యుముఖమునుండి బైటఁ బడితినని సంతసించి కళానందుఁ డింటనున్నవార్త రణాగ్రవున కెఱిఁగించెను. ఆతఁడును వానికిఁ బారితోషికమిచ్చి మహాసంతోషముగో తేనికడకుఁ బోయి యీ వార్త నెఱుఁగఁజెప్పి సైనికులను సేనానాయకులను గొండఱిని దో డుచేసికొని జాముపొద్దెక్కునప్పటికిఁ గళానందునిగృహమువద్ద నిలి చి తలుపు దీయుమని కేకలువైచె. ఎఱుఁగక వృద్ధయగు దాసి వెం టనే తలుపుఁ దీయుటయు బిలబిలలాడుచు నండఱుఁ లోనఁ బ్రివేశిం చిరి. కళానందుఁ డప్పుడే స్నానముచేసి భోజనమునకు సిద్ధముగనుం డ వీ రెల్లరు వానికట్టెదుట నిలిచిరి. విస్మితుఁడై యూరాజకుమా రుఁడు చూచుచుండఁ గొండఱు సేవకులు హస్తములు పట్టుకొనిరి. ఒకఁడు చేతులకు సంకెలలు వేసెను. ఒకఁడు పడపడ మని త్వరపె ట్టెను. రణాగ్రవుఁడు పకపకనవ్వి "యోరీ! నీవాసుదేవుఁ డడ్డు రాఁడేమి" యని యడిగెను. ధారుణీదేవి యూదురవస్థజూచి కడు దుఃఖించి యన్నము దినినవెనుకనైనఁదీసికొనిపొమ్మని వేఁడుకొనెను. ఆముదుసలిమాటలు వినువారెవ్వరు నందులేరైరి. సహవుమని వారు త్వరపెట్టుచుండఁ గళానందుఁ డదియె తనకంత్యకాలమని నిశ్చయిం చి తల్లితో నేమనుటకు నోరాడక యిలు వెడలి రణాగ్రవునివెంటఁ బోయెను. తల్లి మూర్ఛిల్లె. కళానందుని దుస్థితికిఁ బౌరులందఱు గ డుజాలి నొందిరి. అట్లు చిరకాలమునుండి రణార్ణవ జరాసంధులకు హృదయకంటకుఁడగు కళానందుఁడు చిక్కుటయు వారు వానిని రా జునొద్దకుం గొనిపోయి యెదుట నిలిపిరి. ఆమహారాజును బండ్లుగీటు చు వానిదర్శనమునఁ గోపాగ్ని పరిజ్వరిల్ల నోడి లెఱుఁగక గడ్డమున

నెత్తి యేయఁబోవుచుండ రణార్ణవుఁ డడ్డముసొచ్చి "దేవా! భైరవదే వున కర్పింపక యిటుసేయుదురే" యనియె. ఆమాటలు విని జరా సంధుఁడు వెనుకకుఁ దగ్గి "హాఁదురాత్మా! మగధరాజ్యలక్ష్మికైవే ధవ్యము నాపాదించెదవుగా! నీకుఁ గళ్యాణము జరుగునా? నీవింకను జేదిరాజుకిడ నంటివని చారులవలన నేఁ వినిసంతసించితి. అతని భంగిష్టి యిటులఁజేసి మాయలఁ బన్నఁడలఁచితే? శత్రుపక్షము లో వాఁడొల్లఁ డొక్కఁడు. ఇఁక నిర్భయులమయి యుండవచ్చును. వీని నిఁక గారాగృహమున నుంపుఁడీ" యన వారినంపి రణార్ణవునకు వివాహము సేయ యత్నముల మరుఁ నిశ్చయించెను. కాణభూతి యదిని విగినఁ దొడఁగెను.

## పదునాల్గవ పరిచ్ఛేదము

సహదేవుఁడు జరాసంధపుత్రమాత్రవల్లభునకు ముద్దులకుమారుఁడై గిరివ్రజనివాసులకుఁ గనులచందమామయై సకల విద్యావిశారదుఁడై బంధులలోకసంరక్షకుఁడై పరాక్రమనిధియై శాంతస్వభావుఁడై యలరుచుండు. గుణములలోఁ దండ్రికిఁ గొడుకునకును గల వ్యత్యాస మును గనుంగొని బుధజనములు కొడుకు దేవతాంశసంభూతుఁడై మ హాపురుషుఁడై యుద్భవించెనని భావించుచుందురు. రాజలోకమును దండ్రి బంధించి భైరవపూజకు దినమొక్కరుని వధియించుటఁగాంచి కుమారుఁడు మిక్కిలి యక్కటికమునంబడి చేయునది యేమియును లేక తన కట్టిపని కిట్టకనియు నట్టియొప్పనిపని పరిక్షితజనుల కసూ యగావించుననియుఁ గూరికకర్మనిరతుఁ డగు రాజునైశ్వర్యము చి

రకాలము నిలువదనియు మంత్రిలచేఁ బలుమాఱు చెప్పియుంపె. తండ్రి యమ్మాటలు సరకుఁగొనక తేజోవిహీనులయిన కొండఱు పౌరులమాటలు విని కొడుకట్లు పలుకఁ జొచ్చెనని నవ్వుకొనుచు నూరకొనుచు వచ్చె. జయసేనునిఁ జెఱఁ బెట్టిన నాటఁగాలె నీసహదేవుఁడు నెమ్మనమునకుఁ దీఱని యుమ్మలికము బైలువొడమ నెచ్చెలు లంపిఱు నివారింప నెంతయత్నము చేసెనను వారింపఁబడఁడయ్యె. సహదేవుఁడు యువరాజయ్యు రాజ్యవికి లాఘవమగు ననియెన్నక యప్పుడప్పుడు ప్రకృతిజనుల యభిప్రాయము లెఱుఁగుటకు వారితోఁ గలసిమెలసి వర్తించుచుండును. కావున వానితండ్రి కొన్యము మొదలగు గుణములు చెప్పుకొనిభయమునొంది కొండఱన్యరాష్ట్రములకుఁ బాఱి యందుల నివసించుదలఁచుట వినిన యుమ్మలిక మిగుమిగిలై నెయ్యురలితోనైన మాటలాడక నిరంతరవిచారాధీనమానసుఁడై యుండఁజొచ్చెను. పువ్వుతోటలో విహరించుటమాని యువరాజొనర్పవలసిన రాజతంత్రములజోలికిఁ జనక ప్రియమిత్రులతో సల్లాపములు సలుపక విదూషకాదుల హాస్యములకు మందహాసమైనఁ జేయక, గజాశ్వరథముల నధిరోహింపక యంతిపురమునకుఁబోయి ప్రియురాలితో ముచ్చటింపక దీనాననుండై యున్నకుమారుని వైఖరినంతయు సేవకులవలన విని జరాసంధుఁడు తత్కారణముల నరయవలయునని యాతఁడున్న తావునకుం బోయె. మహారాజుగారి రాక విని యువరాజు దిగ్గునలేచి పాదాభివందనమాచరించి వినయమును సూచించు నెమ్మొగముతోఁ బ్రక్కను నిలిచెకాని యామొగమునఁ దండ్రికి నేత్రానందకరమైన తొల్లిటి వికాసము గానంబడదయ్యె. జరాసంధుఁడు ప్రియపుత్రుని బిగియాఁ కవుఁగిలించుకొని శిరము మూర్కొని తానొక యాసనముపైఁ గూర్చుండి చెంత నొక్కపీఠముపైఁ గుమారుఁ గూరుచుండఁ బనిచి

మీఁదఁ జేయివైచి తట్టి యిట్లనియెను. "వత్సా! నీకింతనెవ్వగ కుఁ గారణంబేమి? భారతవర్షమునంగల రాజులు నందఱు నిర్జించి వారిని బాదాక్రాంతులుగఁ జేసి తదీయైశ్వర్యము లపహరించి యగారములు నింపితి. అమాత్యసుహృత్కోశాదిసప్తాంగపరిపుష్టిత మయిన రాజ్యలక్ష్మి నేమమున నున్నయది. ఎంతలెంతలు శత్రువులు నారాజ్యలక్ష్మిని నన్నును దేఱిచూడఁ జాలరు. నీనానాప్రాణము, నామనోరథము, నాజీవము, సేవ్యులు నీపన్నుపుచేయరా! మంత్రులు దండనాయకులు నినియోగము నడుపరా? పరరాజులు నీకు వశవర్తులుగారో, యంతిపురిగల యేసుందరిగాని నీమనోరథము ననుసరించి మెలఁగదో, యెవ్వరెట్టియవినయమును నీదెసఁజూపిరో యెఱిఁగింపుము. భయంకరశాసనుండగు నీతండ్రి వారిని గఠినశిక్షకుఁ బాలుచేసి నీయలుక మోనవడచు. కుమారా! నీమహామందిరములు, నీకొలువుకూటములు, నీపూవుదోఁటలు, నీయపారధనసంచయంబు నీయనర్ఘమణిపుంజము, నీయాజానేయపారసీకతురంగములు, నీభద్రజాతిగజములు, నీమహాయుధములు, నీసేనలు, నీలేఁబ్రాయపుసుందరులు, నీకింపుబెంపఁజాలకున్న నాకివియన్నియు నేల? నీవు వగచుచుండ నాకీరాజ్యలక్ష్మిసుఖముఁ గొల్పునే? ఈధనము నాకాసండమును గల్గించునే? ఇవి యన్నియు నీసిమిత్తముగాక నాకొఱకా? నిన్ను యౌవరాజ్యమున కభిషిక్తుంజేసితి. కొలఁది కాలమున నీరాజ్య మశేషము నభిషేకించి యేను దపోవనమునకరుగఁ జూచుచున్నాఁడ. ఇంత మహాదైశ్వర్యమధ్యమున నుండ నీకింత వగపునకుఁ గారణ మేమి? నారదాదిమునులు ముల్లోకములఁ గ్రిమ్మరివచ్చి నాదైశ్వర్యముం గాంచి దీనికిఁ దులయగునది యేయుగమున నేజగమున లేదని నుతియించు చుందురు. నాతండ్రి! నీమనోగత మగువ్యథ యేది యో తెలిపి నన్నుం గృతార్థుంజేయవే యని గడ్డము పటు

గొనియెను. ఈవేడికోలును విని సహదేవుఁడు తండ్రికిఁ దనపైఁ గల కూరిమికిఁ దగిన తెఱఁగున దానును మృదుమధుర వచనములఁ నిట్లనియె. "తండ్రీ! అకుంఠితమైన దేవరపరాక్రమ మెఱుఁగుదు. దిక్పాలకుల సంపదలను మించిన యీమహాద్వైశ్వర్యమునఁనుభవించుచున్నవాఁడ. చండశాసనుఁడవగు నీయాఁప నతిక్రమింప నెవరితరము? నాపనుఁపు లందఱుఁ గపటవినయభయములు గిడుర సేయుచుందురు. నాకెందునను లోపములేదు. కాని యీభోగములనలన జనించు సౌఖ్యములనెల్లఁ గప్పిపుచ్చు నొకమహాసంతాపము నాహృదయముఁ గాల్చుచున్నది. నాపై నలుగకుండ నదియెల్ల వినుము. నీయొనర్చు కూరకర్మములంబట్టి ప్రకృతిజనులకు మనపై నసూయ వొడముచున్నది. నిపరాధుఁడైన జయసేనుని గారాగృహమునఁ బెట్టించితివి. వృద్ధుఁడును బాపులకు హితుఁడు నగు నాతని తండ్రి విజయసేనుఁడు పుత్రవియోగముచేఁ గృశించి మరణావశిష్టుఁడయి యున్నవాఁడని వినుచుంటి. విజయసేనునియిల్లాలు మహాపతివ్రత, తారావతి చిక్కి శల్యమైనదఁట. ఒకమనుజుఁ డుసురుపడెనేని, యొక్క పతివ్రత క్షోభపడిన రాజ్యము నాశనము నొందుట యేటివింత! ఆ లుబిడ్డలను మగని నెడఁబాటుఁజేయుట దోసముగాదే! నేరములున్న శిక్షించుట రాజధర్మము; లేకున్న విడుచుట యుచితము. ఎంత కాలము విచారణలేక యాతఁడు చెఱలో నుంచుట? అపనింద తన మీఁద వేసినకతమున నాతనిమతి చెడియె. ఈపాపములు మనలఁ గొట్టుట యటుండనిమ్ము. చంద్రిపాలుఁడు రాజభక్తికిఁ బెట్టినది పేరు. అతఁడు మనకుఁజేసిన యపరాధ మే నెఱింగినంతవఱకు నెన్నఁడును లేదు. నీకతఁడు బాల్యస్నేహితుఁడు. అతనికిఁ బుత్రసంతాన ములేదు. లేక లేక గలిగిన యీ సౌందర్యతిలకను దన కిచ్చువచ్చిన వానికిఁ దవకూఁతురు వలచినవానికి నిచ్చి పెండ్లిచేయఁ దలంచుట

వానిన్ వల్పగునే? జనులు చేసికొను సంబంధ బాంధవ్యములలో [illegible] శౌర్యము గలుగఁ జేసి కొందు గేని యది యసర్థము గలుగఁజేక మానదు. రణార్ణవుని గుణములు సౌందర్యతిలక మెచ్చదుగా అబల యనక సుకుమారి యనక నాపువ్వు బోడిని గూడ బంధించితివి. ఇందులకు జనులు ని న్నెట్లు నిందించు చుండిరో నీవెఱుంగవు, నీకు జడిసి నీయనుచరులు నీముందట నీసలుపుపనులు నుతియించి యూనల నిన్ను బుజ్వ్వదిట్టుమందురు. ఇంకఁ దల్లిదండ్రులకుఁ గూతుల వివాహముల విషయమై స్వాతంత్ర్యము గలదని జనులు చెప్పుకొనుటవిని నాకుఁ గడుకష్టముగనున్నది. ఆసౌందర్యతిలక యన్నము ముట్టలేదు. నీరుత్రాగుటలేదు. నీవు రణార్ణవున కీబాలిక నీయ నిశ్చయించితివేని వజ్రిపుంబొడి మిగింగి మృతినొంద నామె నిశ్చయించుచున్నయది. పురజనుల కాబాలికపైఁ బ్రేమ మెండు అదిగాక కళానందుని బట్టి తెప్పించి చెఱఁబెట్టించితివి. అతఁడు సౌందర్యతిలకపైఁ బ్రాణము నిలిపియున్నవాఁడు. ఆమెను రణార్ణవునకీయ నీవు యత్నించుటమొదలు రాజద్రోహముసకు యత్నము సలిపెనేగాని యంతకుమున్ను మనశ్శాంతిగలసి వాసుదేవునిపైఁ గత్తి గట్టఁడే? అతఁడు బలవంతుఁడు. మతిమంతుఁడు. గుణవంతుఁడు. వానిని మనమెట్లో స్వజనములోఁ గలిపికొనుట రాజ్యలక్ష్మికి శ్రేయము. కళానందునకు సౌందర్యతిలక నిచ్చి పెండ్లిసేయుటయుఁ, చంద్రపాలుని విడిచిపుచ్చుటయు, జయసేనుని విముక్తుఁ జేయుటయు నక్ష్మకృత్యములు. వెండియు నిరపరాధులగు రాజులఁబెక్కండ్రిబంధించి దినమొక్కని మహాభైరవున కర్పించుట యతికూరము గాదె? తోడిమానవులనందును మహారాజులు బసులుమేకలట్లు దెగనరికి యీశ్వరతృప్తి జేయుట హేయభాజనము. సమస్తజనములకు నీయందసూయకలుగుట కిదే కారణము. ఆరాజులను విడుచుట యుచితము.

మతీయు వాసుదేవుఁడు విష్వక్సేనుఁడుగ్రహింపఁ యదుకులోత్తమున బుట్టెనని ముని లనుచుందురు. స్వజనములకు మహత్తై నిపుణ పెద్ద యసూయ గలిగి యున్నది. ఇది యటనుగ వాసుదేవుఁడు మనల నెద్దినేఁ జేయునని భయముగుచున్నది. నాకును బాయంబకును మా చెలియుండ్రిగు కింసభార్యలకును దుస్వప్నములు దుర్నిమిత్తములుఁ బెక్కులు గలుగుచున్నవి, అమ్మాయఁ దోఁబుట్టువులును గంటికి నేఁ కు నేకధారగ నేడ్చుచున్నవారు. మగవాఁడఁగుట నేనించుక ధైర్యము చిక్కఁబట్టియుంటిని. నాయుమ్మలికమునకు నామనోవేదనకు నిదియే కారణము. మొగలియాకులోని మాటలు "మగధరాజ్య లక్ష్మికి వైధవ్య" మనుచుఁది హృదయశల్యములనలె నన్నుఁ బీడించు చున్నయవి. తండ్రి! నాచెప్పినొప్పున వర్తించి నీకపాయము వాటిలకుండఁ జేసికొని వంశము రక్షింపవే" యని పాదములపైఁబడి కన్నీరొలుక దుఃఖించి యచటనుండి లేవఁడయ్యెను.

అటుగులపైఁబడియున్న కొడుకును లేవనెత్తి మగధరాజొక చోట వానిని గూర్చుండఁబెట్టి యాతనికిఁ దనపైఁగల నింపుపేమ కు మెచ్చి యాతని బేలతనమునకుఁ జాలినొంది యాతనపలుకులకుఁ గినిసి యిట్లులనియె. "కుమారా! ఆఁడువారగుట మీయమ్మయుఁ దోఁబుట్టువులు ఒగచిన వగతుకుగాక! మగవాఁడవై యున్నయుఁ గన్నులఁ జూచుచున్న నీవిట్లు కుందఁ జెప్పెడిదేమి? జయసేనుని యందు దోషముగలదని నేనఁ లేము. అనుమానముచే నాతనిబంధించితి. మతిచెడిన నాతనికర్మము నేనేమి జేయుదును? తండ్రి బెంగఁ గొనినాఁడనియు నిల్లాలు వగచుచున్నదనియు నపరాధుల విడిచితిమేని యీక రాజ్యతంత్రము జరుగు పెట్లు? అట్లుసురు తగులుటకు జంకితిమేని ధరాపరిపాలనము మాని యడవుల మునివృత్తినుంట మేలు. జయసేనుని కొలఁది దినములలో విడిచిపుచ్చెద. కళానందుఁడు పాపా

తమ్ముఁడు. వాఁడుచేసినచేత లెఱిఁగియు వ్రాసినవారితలు చూచియు వానిని విడిచిపుచ్చుకొని పలుకుటకు సిగ్గు లేదా? నాకోపాగ్నివశమునఁ జేసిక్క వానిని విడువుమను నుడువులు కొనుకువ గు నీనోటనుండి నచ్చెనుగాని వేఱొకఁడు పుచ్చరించిన నీనఱ శాసనని యమలోకమునకుఁ బంపియుందును. సింహపరాక్రమముగల నాకడు పున మేకపిల్లచాపున్నఁ దేజోవిహీనుఁడనైన నీవుదయించితినని తద్ద యుఁ గుందుచున్నవాఁడ. ఆదురాత్ముని రక్తధారలు గురియకున్న నాకోపాగ్ని చల్లార్చుటయెట్లు? చండీపాలుఁడునాపలుకులునిరాకరిం చినందుల కట్టుబంధించితిని. వానిపొగరడఁచి చేసినది. కళాసంపన్న కుఁగాని కూతునీయఁడట. చండీపాలుఁడు సౌందర్యతిలకయు జూ చుచుండఁ గళాసంపదని శిరముసఱికి భైరవదేవునకుఁ బ్రాణాభిషేకముగా వించి యర్చించి యాదినమునసె యాభాలికనుఁ బ్రాణార్పణనకిచ్చిపెం డ్లిచేసెదను. ఈరెండింటికి ముహూర్తమొక్కనాఁడ యేర్పఱుపనల యును. అవియన్నియు సటుండనిమ్ము ఆవాసుదేవుని కింతయడలెద వేమి? వాఁడు కులహీనుఁడు. మానహీనుఁడు జారుఁడు, చోరుఁడు, నీచుఁడు, బసులఁగాచికొని జీవించువాఁడు. వాఁడా నన్ను నిర్జించుట లు. ఈవఱకు నాచేఁవాఁడొకటి రెండుసారులు కాదుగదా యిరువది యొక్కసారి పరాజితుఁడై నాధాటికాగఁజాలక పితృపితామహుల నాటఁగోలెనివాసమైన మధురాపురము విడిచి సముద్రమధ్యమున ద్వారకానగరముఁ గట్టుకొనియెను. ఆదొంగ, యాపాపి, తూయుధ ముఁడు శ్రీమన్నారాయణుని యవతారమని యడవులఁ జరియించుఁ మృగపాయులగు మునులు, నీచులగు పాండవులు వానికాళ్ళు పట్టు కొందురు. కాని నేనాపలుకులు విశ్వసింపను. ఈయభాగ్యుఁ డేమి విష్ణువవతారమేమి? నాకొడుకువై నీవెట్లు నమ్మితివి? రాజులందెచ్చి నేను భగవంతుఁడైన భైరవదేవుని మెప్పించుచుంటి నది కూర్చికొక

ర్మమైనను సరే మటి యేమైననుసరే యెవ్వరుజెప్పినను మానువాఁ డనుగాను. స్వప్నశకునములు కాకతాళీయముగ సగుచుండును. వాని విశ్వసించి వగచినంగాదు. నాకేమియు భయములేదు. మీరు వగవకుండు డంతియ చాలు. నీవింక లోనికిఁ బొమ్ము." అని పలికి తాను గొలువుకూటమునకుం జని కళానందుని బట్టించిన మండూకునకు బహుమానము లిచ్చి సౌందర్యతిలకారణాగ్రవ్వు వివాహమునకును గళానందుని మరణమునకును నొక్కముహూర్తము నిశ్చయింపుఁడని సిద్ధాంతులఁ బంపించి నియోగించి గొలువుచాలించెను.

---

## పదునేనవ ప్రకరణము.

---

అట శిశుపాలుఁడు తనమనోనాయిక యగు నిందుమతి బందుఁగులెన్నఁడు వత్తురో, యెన్నఁడు మనోన్యథయశేషము హరియింపఁబడ నిందుమతీపాణిగ్రహణము చేయఁగల్గునో యని గిరివ్రజమునుండి యెవ్వరేనివచ్చిన వారింబిలువనంపి జాతవేదుని వృత్తాంత మేదియేని తెలియవచ్చెనే యని యరయుచు దినమొక్క యుగముగా గడపఁజొచ్చెను. ఇందుమతికి నామెకడనున్న దాసికి మైత్రి నానాఁటఁ బరిపుష్టముగ నాటుకొనుటచే దనతో మును పేమావతి చెప్పిన రహస్యములన్నెల్ల దాని కెఱిఁగించి యదియుఁ దాను నొక తాటిమ్రాఁ డడచుసట్లు కలసి మెలసి యుండిరి. దాసియు శిశుపాలుని యమ్ముడిగమువాని వేఱొక రాజాంతఃపురమున వసియింపఁబడ లఁచి కాలమున కెదురుచూచుచుండెను. కృష్ణునిచారుఁడు కుశీలవుఁడు తనజాణతనమునఁ బేదినగరమున నిలిచి శిశుపాలుని మనసు మె

ప్పించి యాతనికిఁ దనయందు విశ్వాసముఁ గలిగించుచు జాతవేదుఁ డు తన్నిందుమతి సేమమునిమిత్తమ మచ్చటవిడుచుటచే నామెకేయపా యము రాకుండ మెలఁకువతో వర్తించసాగెను. శిశుపాలుఁ డప్పుడ పు డిందుమతియుండు మందిరమునకువచ్చి యామెతో సరససల్లాపము లకుఁ జొచ్చి కపుఁ బ్రీతుఁడయియుండు. ఇట్టులొండొరు లనువుమె అసియుండి నొక్కనాఁడిందుమతి మహారాజుద్దేశించి వినయముగదు రమొగమునఁ జిఱునగవు వెన్నెలలుగాయ నిట్లనియె. "దేవా! నా కొక్క కోరికయున్నది. హేమావతిని గాంచి చాలదినము లయ్యె. దాని నింకొకమాఱు చూచి కొన్నిపొద్దిడుచ్చటఁ బుడ్డవలయునని మనమున నభిలాషము వొడముచున్నది. నాయీమనోరథము సఫ లముఁజేయ దేవరవారి చరణారవిందముల వేఁడుకొనుచు మన్నదాన. మరల సతిశీఘ్రముగ మీకడ నుండువానిఁ జని యమృతరసమొలుకు నట్లు పలుకుచుండు ప్రియురాలి వచనములు విని తన్నతిధన్యునిగా భా వించి చేదిరాజు మెల్లమెల్ల నాపల్లవపాణితో నిట్లనియె. "హృదయే శ్వరీ! నీమనోరథముఁ దీర్చుట నామనోరథముఁ దీర్చుకొంటగాదె! నీకుంగలయీకోరికఁదీర్పనేని నేనేలనారాజ్యమేల? ఎల్లినీవుచందనపుర ముకుంజని నీకును నాకును సంగమకారణదూతికయగు హేమావతిం జూచి మూఁడుదినములలోఁ గిమ్మనుమమ్ము. నీవులేనిదినము నీమం దిరము చంద్రుఁడులేనిరాత్రివలెఁ గళావిహీనమైయుండు. నిన్నెడఁబాసి యీవెనములు ప్రాణము లెట్లు నిలుపఁగలనో నాకుఁ గడుసందియము గుచున్నది. నీముఖలావణ్యముఁ గన్నులకఱవుదీఱఁ గ్రోలఁగలుగుట లభింపదేని యీవెనము దుర్దినమకాని సుదినముకామ. నీతోడ మన కుశీలవుని నీకుఁ గడుగూర్చు నాదాసిని దోడుకొని పల్లకియెక్కి వేగ టియుపియమునఁ బయనమై పొమ్ము. హేమావతిని నేను చాలనడిగి తిననియుఁ దనమేలు మరువఁజాలననియు నాకృతజ్ఞతను దెలుపుము.

వివాహమునకుఁ దప్పక రావలయుననుము. వైశ్యమ రాకపోయెదవు సుమీ. నను జంపుకొన్నచ్చె" యని యొట్టుపెట్టుకొని తద్వియోగ మును భరింపనోపక పెక్కువిధములు సంగలార్చి మఱునాఁడె చంద నపురమునకుఁబోవ నిందుమతి కొక్కపల్లకియు దాసి కొక్కబండియు సిద్ధముచేయించి వెంటఁ గుశీలవునిఁ బొమ్మని యానతిచ్చి రాజునిజా తఃపురమున కరిగె.

తనసంకల్పము సిద్ధించినదని యిందుమతి యత్యానందభరిత యై మఱునాఁడుదయమునఁ బల్లకినెక్కి కుశీలవుఁడు పాదచారియై వెంటరా శకట్టారోహణమొసర్చి దాసి వెంబడింప బయలుదేఱి చం దనపురమునకుం బోయెను. ఆమె చనినచోటునెంతకు నెడఁబాయ రాని నెచ్చెలులుండుటంజేసి కాఁబోలు నాయిందువదన రాజుతో వాగ్దానముచేసినట్లు మూఁడుదినములనాఁటికి రాఁజాలదయ్యె. ఆయెల నాఁగ యన్ననాఁటికి రాకునికి శిశుపాలుఁడు వర్ణింపసలవికాని యల మటనొందఁజొచ్చెను. ఆమూఁడుదినములు ప్రాణములు బిగబట్టియుం డి దినత్రయమగుటయు నెంతయుఁ గలవరమొందసాగె. అదియటు లుండ నాలుగవనాఁటి రేయి యిందుమతీవియోగవ్యథచే పాన్పుపైఁ బొర్లుచు నమ్మలికము నొందుచు రాజుండ మున్ను గళానందుని వెం టనంపఁబడిన సేవకులలో నొక్కరుఁడువచ్చి వాకిటనిల్చి తనరాక మ హీవల్లభునకు విన్నవించెను. ఱేఁడు వానిని లోనికి రమ్మని వానిము ఖమై ఖరీ జూచి సందియమొంది యోరీ, కళానందుఁడు సురక్షితముగ గిరివ్రజముచేరెనా లేదా యని యడిగెను. సేవకుఁడు భయమున వడ కుచు గద్గదకంఠుఁడయి యిట్లనియె. "దేవా! మే మొక నిర్జన ప్రదేశమున సిదురించుచుండఁ బెబ్బులి యొండు మాపైఁ గవియ వచ్చె. అందరమును భయభ్రాంతులమయి తలయొకదారిగఁ బరువెత్తితి మి. మీరల నేటికి నొండొరులఁ గాంచఁ జాలమయితిమి. స్వామిభక్తి

చేత నేనాఁటనైనఁ గళానందాదులు దృష్టి గోచరులగు రేదుమో యని కడుఁ బ్రయాసబడి పలుదేశములు చరియించితిని. ఎందును జాడయేని గానక విసికి దేవరపాదములసన్నిధికిఁ జేరుకొంటిని."అన శిశుపాలుఁ డదరిపడి దిగ్గునలేచి కోపారుణితలోచనుండయి "హా దురాత్ములారా ! ఎంతపని జేసితిరిరా! ఇఁక మగధరాజు మొగము నెట్లు చూతును! అతని రాజ్యమున్నాశాయము జేయఁజూచిన దురాత్ముఁడు చేతఁజిక్కియు నిట్లు పలాయితుఁడయ్యెనే ! జరాసంధునకు దండనాథుఁడనైయుండి యింతపాటిమే లామహాత్మునకుఁ జేయఁ బాలనైతి. నాపాదసేవ జేయుచున్న మీరందఱు నాకింత ద్రోహముజేసి తలవంపులుదెత్తురే! ఓరీ! సేవకులారా ! ఈయధమజాతి మనుష్యుని వధియింపుఁడు. స్వామిభక్తిలేక రాజద్రోహిని విడిచినపాతకుని మొగముఁ జూడరాదు. వీని నతిత్వరితముగ మర్దింపఁజేయుఁడ" యని యానతిచ్చినఁ గింకరులు వానిం గొనిపోయి వధించిరి. ఉరిసిన పుండుమీఁద నిప్పుపెట్టినట్లు పిత్రుమరాలి విద్రోహముచేతనే వసటఁ బొందుచున్న యాకుమారుఁడు కళానందుని పలాయనమువిని గట్టుమీఱిన కోపప్రవాహమున నా నిరపరాధింజంపించి, రాత్రి యంతయు నీరెండుకారణములచేతఁ గంటికిఁ గూర్కురాక బిట్టలమట నొందుచుఁ జైద్యుఁడు భూలోకమునసే నరకబాధ ననుభవించుచుండెను. పిత్రుమరాలు రేపువచ్చును మాపువచ్చునని యాఱుదినములు చూచి తుదకామె కెద్దియో బాధగలుగుటచే రాఁజాలదయ్యెనని నిశ్చయించి కుశీలవుఁడయినఁ దనకామెవార్త నేలవిన్నవింపఁ డయ్యెనని వానిపై నలిగి హేమావతి కింత తెలివిమాలినతన[illegible]మేలయుండఁబలయుననిఁ యామె యాఁడుది, ఏమిచేయఁ గలదని తుదకామె సేమ పుష్కరు దలఁచి యిరువురు సేవకులఁబిలచి చందనపురమునకుఁ బోయి హేమావతి యింటనున్న యిందుమతిం దోడి తెండనియె. పిత్రుమరాన

తిరసావహించి యిరువురు సేవకులును జని యాగ్రామమం దంతట హేమావతియింటి కా సి యెన్నఁ డిది యని చెలుపమి మగల వచ్చి యావార్త స్వామికి నివేదించిరి. ఆసలుకులు విని చేదినాథుఁడు మహాకోపమున మండిపడి యూరిలోనికరిగి యందుఁ గాపురము న్న జనులబస దెలిసికొనఁజాలని మంత్రిపుత్రులు నాకడ నున్నవాఁడు గదా! ఈహీనుల నుద్యోగములనుండి తొలఁగింపరాదేయని వారి నట్లుచేసి తానే స్వయముగఁ జండసప్తుఁడికిఁబోయి సిరియురాలిని వెంట బెట్టుకొని రాఁగలఁచెను. మఱునాఁడు సూర్యోదయమునకు మున్న మేల్కాంచి యనుష్ఠానములఁ గావించుకొని సకలభూషణభూషితుండయి పవనజనకుఁగల పాగసీకహాయములఁబన్నిన యనదమునెక్కి పదుగురాశ్వికులు నూర్వ్వఱుపదాతులుఁ దన్నుఁబలిసి కొలువనై భవము తో నాతఁడు చండసప్తుమునకుఁ జనియెను. ఇతనిరాకవిని పౌరులందఱు నతిథ్క్రియుక్తులై యూరుబైటవచ్చి నిలిచి రాజుంగాంచి స త్కారములందనిపి తగుమందిరమున విడియించిరి. భోజనానంతరము న శిశుపాలుఁడు గ్రామమునందలి పెద్దలఁ గొందఱఁగాంచి హేమా వతి యిల్లెక్కడనని యడిగెను. వార లొండొరులమొగంబులఁ జూచుకొనుచు వెలవెలఁబాఱుచు నామె యిల్లెఱుఁగమనిరి. అట్టిభువనై కసుందరి సుప్రసిద్ధురాలుగదా యామెయిల్లెఱుగనివార లుందురే! ఇది చిత్రముగానున్నది యని యూరిలోని జనులనఱఁ బిలిచి యడుగ వారును నల్లె తమయజ్ఞానమును వెల్లడిసేసిరి. రాజాశ్చర్యమహా గ్రహములు తన్నుఁబీడింప హేమావతియిల్లెఱిఁగినవారున్న వచ్చి చూపుఁడనిచాటించెను. చాటుటయే గాని దానిఫలము తొలుతక న్నఁ గెక్కడేనియుఁ గానఁబడమి రాజువిచారమునొంది చేడిపురము నుండి ముమ్మ హేమావతిని జాతవేదుని నిటీవల నింటుమతినిశ్రోది చెచ్చెవ బోయల్బటిలువ నంపెను. బోయలువచ్చి కట్టెదుటనిల్చియు

న్నంజూచి వాగలతో కోరీ జాతవేదుని హేమావతిని మొన్ననిందు మతిని మీరేగృహముర దిసిరో చూపుడని పారిని వెంటనిపుకొని పరిజనముతోడ బోవ వాహారికట్టకడకుంజని యట పాపుపడి నిజకు మయిన యొక పార్శ్వమ్ములుజూపి వాందఱు నిందువిడిసి పమ్మురే బొమ్మని యూరతిచ్చుచు వచ్చిరి. అంతకన్నఁ దారెద్దియు నెఱుఁగ మని యూరకుండిరి. ఆపలుకులు విని రాజు విస్మితుఁడై యిదియంత యు మాయగాఁ దనవదికిందోప హేమావతిని దినపిశాచురాలిని మొఱుకులెవ్వరుఱఁ దమయింట దాఁచియుందురని గ్రామమునఁబ వేశించి యందున్న యంగనల సంగతి జూచి శోధించి యందుహే మావతియు నిందుమతియు లేకపోవుట యెఱింగి దుఃఖసాగెను. పు రజనులు రాజునెదుటకు వచ్చుటకు సిగ్గుపడి కడుమనోవ్యథ కొందిరి. పురమెల్లఁ జందోత్సవ ఘూర్ణామానసాగరమువలెనుండె. ఆబాలగోపాలము నిట్టిరాజునకు మరణమెన్నఁడు సంభవించుచు దై వమా యని బ్రివ్వఁదిట్టిరి. అనంతర మాపుహోరాజు మహోదుఃఖము నాగ్రహము మల్లడిగొన యొడలెఱుంగక స్యందనారూఢుఁడై నిజ పురమునికుంజని తల్పమునఁ బవ్వళించి రాజ్యవ్యాపారము విడిచి మి త్రులతో మాటలాడక పట్టపుదేవి రా మొగమేనియుం గనుంగొనక యనుజుల మాటలకు త్తరముల్ీయక యాహారనిద్రలుమాని దుఃఖా ర్ణవమగ్నుఁడై యుండి యాత్మగతమున "హా యిందుమతీ ! పా ర్శ్వేశ్వరీ! భువనైకసుందరీ ! యెందుఁబోయితే నన్నెడఁ బాయుటకు నీమనసెట్టులొప్పె! నేను నీదాసుఁడ. నీకు విధేయుఁడనంటి ! ఇట్టినీ నుని భంగపెట్టి దూరదేశమున కరుగుట [illegible]వితమే ? [illegible]మి త్తము కరభమహామునిశాపముల పాలైతి. కటకటా! జాతవేదుఁడు కడుస్నే హితనముతో వంచించె. నే నాఁడుదానిచేత వంచింపఁబడితిఁ. జాతవే దుఁడు కృష్ణునిపనుపున నన్ను వంచింప వచ్చిన టక్కరిగాకుండునే ?

హేమావతి యాత్రనిచేత గల్పింపబడిన మాయాంగన. అదియె యిందుమతి నింతశాలము నాకడనమ్మించినట్లు నిలిపి దుద కిట్లనం చింపుమని యిందుమతి కపదేశించనోపు. ఆమెపన్నడ నిర్వహించు టకుఁ గుశీలవుఁడింతచేసె. ఓహ! జాగవేదా! ఎంతగడుసుదనముగాఁ బ్రవర్తించితివిరా! జరాసంధుని వ్రేలియుంగరమెట్లో కపటముగ నపహరించి నాకుంజూపి కళానందుని నాచెఱనుండి విముక్తునిఁ జేసిన పాతకుఁడాజాతవేదుఁడేయై యుండనోపునని నాకు దోఁచుచున్నది. ఆజాతవేదునిమొగమును హేమావతిమొగమును నచ్చుగుద్దినట్టులోలి యుండు. వాఁడే హేమావతివేసమువేసి నన్ను భంగపెట్టలేదుగదా! అదియే నిజమని తోఁచెడు. ఇందుమతికిఁ జుట్టములు గిరిన్నిజమున నుండరు. అదియును వానిమాయయే. అయ్యో! ఆలతకూన నాకెట్లుజేకూఱు. నేనింకజీవింపను. అయిన దానింగూరిచి యరసి కను గొండము. ప్రయత్నలోపమేటికిఁ జేయవలయు" నని విచారించి సలు వురు సేవకులంబిలిచి మీరలు గిరివ్రజమున కరిగి కళానందుఁడందు రాజుచేత జిక్కెనోలేదో యిందుమతిచుట్టము లందున్నవారా లేరా కనుఁగొనిరండనిపంపెను. మఱియు గూఢసంచారులగు చారులంబంచి చేదివిషయమునకుఁ జుట్టుపక్కలనున్న సకలదేశములకంపి యిందు మతి జాడల నరయవలయునని యానతిచ్చి తద్విరహతాపమునఁ దాను గృశించి కడువందురుచుండె.

---

## పదునేనవ ప్రకరణము.

కళానందుఁడు నిర్హేతుకముగ మగధరాజుచేఁ బట్టునడియెనని కాణభూతి పెద్దయు వగచుచుఁ గోరకుండు లేమి నింతపుట్టెనని చే

యునదిలేక మూఁగవానివేసముతోఁ నగరమునం దిరుగుచుండెను. యోగిని జరిగినచర్య లన్నియు విని జరాసంధుని నిశ్చయమెఱింగి యచ్చటనుండి యన్నిపనులు సంపూర్ణముగ జరగిన పిదపనే యచ్చటనుండి చనవచ్చునని నిరంతరసంతాపహృదయయై యుండెఁ. రణార్ణవుఁడును జనకోర్కెలన్నియుఁ దలఁచినవి తలఁచినట్లు కొనసాగెనని యమితానందభరితుండయి చెలిమికాండ్రింగూడి మనసుదీఱ భక్ష్యములమెక్కి మద్యపానములఁ జొక్కి వెలయాండ్రి యాటపాటలం దనిసి భూలోకపుణ్య సౌఖ్యమనుభవించు చుండెను. జయసేనుఁడు కారాగృహనివాసమున కలవడి చెడినతనమతి కర్మకర్మముగఁ దనయంతఁదాన చక్కఁబడి యథాస్థితికిరా నించుక పాపించిక్కజ్ఞానము మరలఁ దెచ్చికొని తననిరపరాధతకును జరాసంధుని యరయమికిని వగచి తారావతియు, రాగవతియు, రాజసేనుఁడు విజయసేనుఁడు సురక్షితులై యున్నవారేయని కోటలోపలి సేవకుల నగపితెలిసికొన్నచు నొకవిధముగఁ గాలము గడపుచుండెను. తనకుమారుని కెన్నటికిఁ జెఱనుండి విముక్తిగలుగునయ్యెనని యాఅనిదుఃఖముపాలై విజయసేనుఁడు చిక్కి మంచమెక్కి తనకన్న దురిపిల్లుతారావతి యే మగునోయని బెంగగొని పండువలెనుండువట్టి సంసార మింతవఱకుఁ దెచ్చితె డైవమా యని మనస్థిమితము గానకుండెను. బురమున వాడలంబడి బిచ్చమెత్తుకొను గుడ్డిముసలివానిని గృష్ణుని చారునిగాఁ బలుచి కారాగృహమున రాజు బంధింపఁ జేసిననాఁటఁగోలె వాఁడు రుగ్మతకులోనై తగుచికిత్సలేమిఁ దుదకు [illegible] సన్నిపాతజ్వరపీడితుఁడై మున్నె చెడినమతి మఱింత చెడి మరణావస్థుఁడై తనభారము పురజనుల భారమున నడఁగునట్లు బరలోకయాణముసిద్ధముగ నుండెను. పురజనులు వానిచేత మిని యింతఘోరమొరయమును గనివిని యెఱుంగమనిరి. చండపాలుఁడు తావిట్లగుటకు నగచివ

దానికన్న గూఁతురు మగధరాజు నంతిపురమున నుంటయు నామె మనోహరుఁ డాదురవస్థలో నుంటయు, మగధనిభుఁడాయెలనాఁగను రణాగ్రణ్యునకుఁ బెండ్లియసేయఁ గృతనిశ్చయుఁడగుటయుఁ గూఁతురా ఘోరకార్యము జరుగకమున్నో వెనకనో తప్పక యుసురులఁ బాయు ననితలఁచి తలఁచి యప్పుఁడు శోకించి యాదుర్వార్త తన చెవిని బడకమున్నె తానె ముందుగా మరణమొందుట లెస్సగా నుండుననియు నది యెట్లు చేకుఱుననియు యోజనఁ జేయఁదొడఁగెను. సౌందర్యలీలకొన్ని నాళ్ళు ప్రియజనకునిదుర్గతిఁ దలచి చింతించి యనంతరము తనకుఁ వాటిలిన తలపరాని కష్టమునుగూర్చి కొండొకవగచి నేఁడు హృదయేశ్వరుఁడగు కళానందునివంతు వచ్చినందుల కెంతయుఁ బొగులఁజొచ్చెను. జరాసంధుని కూఁతురు సంతోషపురాంగనలు దాసీజనములు నెంతధైర్యము సెప్పిన రణార్ణవుని ప్రజ్ఞాదికము నెంతపొగడిన నాయింతి పెడచెవులం బెట్టి యూహరింపక నిదురింపక నిరంతరబాష్ప పూరితలోచనయై తలవిరియఁబోసుకొని జరాసంధనిసూనులనముఁ జేయఁ దలఁచి కోటలోఁ బ్రవేశించిన రాక్షసియట్లు చూపఱకు వెఱపుపుట్టియింపఁ జేయఁజొచ్చెను.

కళానందుని భైరవదేవు కర్పింపను దన్ను రణార్ణవుని కిచ్చి పెండ్లి సేయను మూఁకతము నిశ్చయింపఁబడెనని విని యాసుందరి మూర్ఛిల్లిదాసీజనములుసల్పు శైత్యోపచారములఁ దెలివొంది వేడినిట్టూర్పులు విడిచి వారియెదుట జరాసంధునిందూఱి తన చేతివజ్రపుటుంగరముం బెటికి యావజ్రము నూరుకొని తొలివి మనోవ్యధ కంకముగలుగఁ జేసికొనయత్నించె. అదియెఱిఁగి పరిచారికలు బాలిక యఁ బట్టుకొని యాయంగుళీయకము నూడలాగుకొనిరి. రోసము దన్ను మైమఱచునట్లుజేయ యావిరిబోడి కొండొకవగచి నయనం దిట్టి సేయునదలేమి సెజ్జసై బవ్వళించి రోదనముచేసి

కొంతసేపటికి నిదురించెను. అపు డంజఱు దలుపులుమూసి యా వలకుంజనిరి. అంతలో నామెయు మెలకువ గాంచి యామంచిర మ్మున నేరును లేమికి సంతసించి సెజ్జవిడిచి లేచి గది నలుదెసలం బరికించిచూచె. అట్లు వెదకవెదక నొకగూటిలో చిన్న మొలకత్తి యొం డామెకనులంబడి పెనపంపువునేసె. అయ్యది మహోసంబమున గ్రహించి దాని మొన వాడిగలిగియుంపుట మఱియు సంతసించి యప్పుడే తనపాణిముబు దానిచేసంతమొందింప వలయునని యా కత్తిం గుత్తుకపైఁ బెట్టుకొని యంతలోఁ గళానందుఁడనిమాట జ్ఞప్తికి రా నాస్మగతమున " సయ్యా ! ఆమహోత్సుఁడింక జీవముతో నుండి నాసాహసమేల? ఏవేల్పుగృపచేనైన నెద్దియేని మేలు మా కిరువురకుఁ గలుగఁ గూడదే! ఆహా ! శరీర మున్నంతవఱకును నీ యాశాపిశాచము ననుంబట్టి విడువకున్నయది. అయిన నీయాయుధ మావశ్యక మగునప్పటికి దాఁచుదాననినితగుచాటుచోటు గనఁడ మిఁ బాన్పుజేరి యాదూఁదలో నాయాయుధమును గప్పి పుచ్చియెప్పటి యట్లు పాన్పుపైఁ బవ్వళించె. కళానందుఁడు తాను బట్టువడక మున్న తనపియురాలినెన్నటికైన విముక్తయగుననియుఁ దానారసి కురాలిపొం దనుభవించు సమయము సమకూఁడుగ క యనియు నువ్విళ్లు లూరుచుండెను. తనకు బంధము సంభవించిన గడియ మొదలు తనమరణము నిశ్చయించి తనకును జనబహిఃపాణమైన సౌందర్యతిలకకు నింక శాశ్వతమైనయెడబాటు సంభవించెనని వగ చిఁ గార్యములేదని రాఁబోవు నిజఘోరమరణము జ్ఞప్తికివచ్చినపు డెల్లఁ మేనువడఁక నులికిపడుచు సరిత్తుకులకు రక్షకుఁడు రాజీవాక్షుఁడ యని నిరంతర నారాయణస్మరణము సేయుదాఁకఁగొను. రేలఁ గ మాత్రమే పడుటలేదు. ఒకవేళఁపడిన్నొకమాఱు తన్ను భైర వదేవ్రనకర్పింపఁగొనిపోయినట్లు మెడమీఁదఁ గత్తినిలిపి నఱుకువచ్చి

నట్లు నొకమాఱు హృదయేశ్వరి తన్నుఁ గవుఁగిలించుకొని "ప్రాణ నాయకా నన్ను విడిచిపోయెదే? " యని వాపోయినట్లును వేఱొక సారి తల్లి తనదురవస్థఁగాంచి మృతినొందినట్లు పాడుకలలుఁ గనుచు నతిభారమైన యాటీవనముకన్న మరణమే యుక్తమని దానికెదురు చూచుచుండెను. ఇట్లు దురంత చింతాక్రాంతుఁడయిన యారా జకుమారునొద్ద కొఁ భటుఁడువచ్చి దీనవదనుఁడై యిట్లనియె [redacted] య్యా! ఈజరుగుచున్న మహాసంభ్రమముంబట్టి సౌందర్యలతా రత్నాణ్ణపురమకు వివాహమగునని నీవే యెఱుంగుదువు. రేపురాత్రి యావివాహము జాముపొద్దుపోయిన వెనుక సగు. కళ్యాణానంతర మున మగధరాజు నిన్ను శ్రీభైరవదేవున కర్పించు. ఈవార్త నీకెఱుఁగఁజెప్పుమని రాజు నన్ను నియోగింప నే వచ్చితిని. దుర్వార్త చెప్పితినని నాపై నలుగకుమయ్యా" యని నిలిచియుండెను. తా నటుజరుగునని యెఱిఁగియున్నను దుర్వార్త యెన్నఁడో వచ్చునని తన్నిమిత్త మెదురుచూచు చున్నను సేవకునిదారుణవచనములు శ్రవణగోచరములగుటయుఁ గళానందుని మనస్సున నాకసముపై మే ఱుప్రభాజీసచందనమున నొకమాఱు వికారముప్పతిల్ల శరీరముఁ గడగడ వడఁకఁజేసి నోటమాటరానీయదయ్యె. ఎట్టకేలకు ధైర్యముఁ దెచ్చుకొని సేవకునితోఁ నిట్లనియె. "నీవు చేయునదేమి? స్వామి యానతి నెఱవేఱకున్న నాయవస్థ నీకును సంఘటిల్లు. చచ్చెడువా నికి జగము తృణప్రాయముసుమా! మీరాజు నన్నింతకన్న నెక్కు డుశిక్షాపాలుజేయఁజాలునే! కావున నావచనములుగ నిట్లు జరాసంధు నితోఁ వచియింపుము. ఓరీ జరాసంధహంతకా! నీవు సలిపిన మ హాపాతకములలో నిదియొకటి. నీయదృష్టము పెంపుననను నాభా ధమిన భాగ్యలోపమునను నేను నీచేతఁ జిక్కువలసివచ్చెఁ గావున నీవు న న్నంతమొందింపఁగలవు కాని కొలఁది దినములలో వాసుదేవుఁడు

నీపాణములను హరింపకపోడు. నేడా రేపా యను విషయమొక్కటియేగాని నీకును గాల మాసన్నమైనది. బంధింపఁబడిన యీ రాజుల భాగ్యప్రభంట పండినది. నీవును నేనును బరలోకమున నతిశీఘ్రకాలములోనే కలియఁగలముసుమీ! మగధరాజ్యలక్ష్మికి వైధవ్యము గలుగు సవసర మిదియే. నిరపరాధులు నబలలు ననదలు ననే కులుక్కోభపడినఁగాని నీపాపము పండదు. ఇపు డంతయు సమాప్తమైనది. ఓయీ సేవకా! జంకక గొంకక యీవచనములు నేననినవని నట్లు తెలియఁజెప్పుము పొమ్మని. అని వాఁడును వల్లెయని యుద్యోగించుటు వాసిపోయె. ఆదినమునసె సౌందర్యతిలకను బెండ్లికూఁతును జేయుమని రణాంగణమున బెండ్లికొమరునిఁ గావింపుమనియుజరాసంధుఁడానతిచ్చె. నాఁడంతఃపురాంగనలు సంపంగినూనెఁ దెచ్చి యీ బొలికకుఁదలయంటవచ్చినపు డాపడఁతుక యన్నెలఁతుకలఁ జెంత రానీయక మహాగ్రహముతోఁ గాంతతడవు వారలందూర వారంద ఱునువచ్చి తన్నలమి బలిమిం బట్టుకొని తలయంటఁజూచినపుడు చేయున్నది లేక మనసున నెద్దియో నిశ్చయించుకొని కొయ్యబొమ్మవడువున నుండె. అంగన లిచ్చవచ్చినట్లు తలయంటి నలుఁగిడి పన్నీటఁ జలకమాడించి కురులార్చి విలువలేని చీనిచీనాంబరములఁ గట్టించి జలుఁగుపై కానంపు అయికఁదొడిగించి మగధరాజు సంతఃపుర మున నున్న యింతుల యాభరణము లన్నియుఁ బెట్టి తెలిసోగకనులఁ గాటుక దిద్ది యధరమునకు లాక్షయొత్తి పచ్చికస్తూరితో వదనచంద్రికుండలమునకుఁ గనంకపు బీవిం డెచ్చునట్లు తిలకము దిద్ది సాంకవము గండసీమ నలఁది యుగరు పన్నీరు మొదకిన మంచిగంధము మేనబూసి మల్లెపూదండలు మెండనున్న రత్నహారములతో వియ్యమందఁగఁజేసి సర్వవిధముల రతీదేవిని మించునట్లుదీసి రోమె సోయగమునకు వారె యచ్చెరువందిరి. "జరాసంధునీ యంగనలు దాని

సౌరుంగనుఁగొన యాఁడువారికే మనసు కరఁగుచున్నదనిరి. మగధ రాజు దూరమునుండి యాయెలనాఁగం జూచి "యిది త్రైలోక్యరాజ్యలక్ష్మి. ఇదియెందున్న నది సకల సంపదలతోఁ దులఁదూగదే! ఇంతటి యపూర్వలావణ్యమును బ్రహ్మ యెట్లుసృజింపఁగల్గె?" నని యచ్చెరువొందుచుండ ముదసలి వేరిటాండ్రిం బుగోహితులు సౌందర్యతిలకం జందర్పాలుసకు మొర్రిక్కింపుమనిరి. సుంద రాంగులాయంగనను మెల్లనఁదోడ్కొని చంద్రపాలుఁడున్న నెలవ్ బోయిరి. వచ్చుచున్న బిడ్డంజూచి తండ్రి సంతోషబాష్పములకు మీ ఱు దుఃఖబాష్పములువిడిచె. కూఁతురు కన్నీరుతోవచ్చితండ్రింగౌఁగిలించుకొనియె. కుమారికయుఁదండ్రియునొండొరులనాలింగనముఁజేసి కొని పెద్దపెట్టున నేడ్చిరి. కొంతెనగచి చందర్పాలుఁడు బిడ్డంజూచి "నీకావివాహము కాకపోవుఁగాక! కళాసందుఁడె నిన్నువరియించుఁగాక!" యని దీవించెను. మగువ లాపల్కులు విని యెట్టెటో చిఱునగవుదోఁప బలికిచే జరకుని మోములనుండి యీనలకుం దెచ్చిరి. అనంతరి మింతిని జరాసంధునకు మొర్రిక్కింప వలసినదని బాహ్మణులు సెలవొసంగ నంగన లామెను మహారాజు మందిరమున కుం గొంపోయి కనకపీఠముపైఁ గూర్చున్న తేనికిఁ బాదాభివందన మొనర్చుమనిరి. తనప్రియజనకునిఁ గారాగృహమున నునిపిన వానిఁ దన మనోహరుఁ గళాసందుఁ గడతేర్పపిద్ధముగా నున్నవానిఁ దనఘ నోరథము భగ్నముచేయుఁగలంచినవాని నారాజుం గాంచునప్పటికి బాలికకు వశముగాని యాగ్రహము వొడమె. అంతట నశ్రుజల కనుగొలఁకులు ముడిపడి నేత్రంబులు కెంపుమీఱ మొగ మలుకచే జేవురింప నిలువెల్లఁ బూడసూపిన ఫులకాంకురముల కోపానలధూమ శిఖలు ధగధగ మెఱయు రతనాలదీధితులుఁ గోపాగ్ని పజ్వరిల వె డలుమంటలుగాఁగ గంభసింధురముపైఁ గవియు నాఁడుసింగమువో

లె మహిషాసురునిపై నుంకించు శర్వాణీయుఁబోలె నరకుని నటుక నరుగు సత్యభామయుంబోలె బంధు గీటుము జరాసంధుఁడంతటివానికే భయజనకమైతోఁచఁ గొఁకులనున్న చేడియలకు వెఱపుదోఁచెననఁగ లఁ అటునిల్పి వైరలుకచే మృదూక్తులు తడఁబడ నిట్లనియె. "క్రూర చిత్తా! జరాసంధహంతకా! నేను నీకుఁ బ్రాదాభివందన మాచరింపను. పవిత్రమైన నామేము బహుళిపాపభూయిష్టమైన నిమేషు సోకనిచ్చు దాననే? నన్ను నీవు నీయంపుడుకత్తెకొడుకునకుఁ గులగోత్రములు లేనివానికి నీవంటి నీచునకిచ్చి పెండ్లిచేసెదవే గాని నామనసువాని మనసుతో నామేము వానిమేనితోఁ గలుపఁ నీతిముగాదు నేను రాచదానను. నాపలుకు వినము. అటు సూక్ష్మ డిటు పొడిచి నను నీ మనోరథము సిద్ధింపదు. వివాహము ముగిసిన మఱు నాఁడు సకలాద్భుతములు నీకన్నులతో నీవుచూచెదవు. ఈపాపపు మందిరకాలమున ననుభవింతువుగాక! నేను త్మమమగు నిల్లాలిబిడ్డనై తినేని భార్వతీచరణములు నమ్మితినేని నాశాపము నీకుం దగులకపోదు" అని మొగముఁ ద్రిప్పి యచ్చటనుండి మఱలి నఖువ నంగన లు భయమునవడఁకుచుఁగదలఁజాలైరి. రాజు దానిపలుకులువిని మీ నముపైఁ జేయివైచి తలయూఁచి యిప్పుడు దీని నేమనుటకును సమ యముకాదు. వివాహమైన వెనుక దీని పొగరడఁగును. మీరును వెంటఁబోండు. లేపు కళ్యాణము జరుగునని యానతిచ్చి వారలనం పి పందిళ్ళు వేయించి తోరణములు గట్టించి, కలయంపులు చల్లించి బంధుమిత్రుల రావించి సిద్ధమెయుండెను.

## పదునేడవ ప్రకరణము

అంతట లోకభాంధవుడగు పద్మభాంధవుఁ డస్తమించి జ
రాసంధు నంతిపురమున నున్న సేవకులు లోనగు పెండ్లివారికి మహా
నందమును గళానందుఁడు లోనగువారికి విచారమును గలుగఁ జేసె
ను. రణార్ణవుఁడు విరహతాపమునఁజేసి తెల్లవాఱుచెప్పుడు వివాహ
మగు చెప్పుడని పొగలుచుఁ దామరతూఁడులపాన్పుపైఁ బవ్వళించి
చందన మొడలునిండ నలరి సుందరాంగుఁబు తాళవృంతముల విసర
నిట్టూర్పులు విడుచుచు విశ్రాంతిలోకి యుండెను. కళానందుఁడు చీఁ
కటిపటలు మొదలు తనకష్టమింక నొక్కనాటికోఁ గడచిపోవుస
ని నిశ్చయించుకొని ధైర్యమొక్కటియే తనకుసాయముగ నుండద
గినదని దానిని విడువఁడయ్యె. ఆరేయి యెంతయైనను గళానందు
నకు నిద్రరాదయ్యెను. రెండుజాములరాత్రియగుడు నొక్కమాఱు
వానికిఁ దనముదుసలి తల్లియు సౌందర్యతిలకయుఁదనదురవస్థయు
జ్ఞప్తిరానతివిషణ్ణహృదయుఁడై ధైర్యము విడిచి యిట్లు విచారింపఁజొ
చ్చెను. "హా సుందరీ! నాకతమునఁగదా నీవింతకష్టములుపడుట!
ఎంతకాలమునుండి వర్ధిల్లిన యనురాగలతయెంతలో నెట్టులయ్యె?
నీనిమిత్తమెకాదె యిట్లువెడలి ద్వారకానగరము జేరి నందనందనపా
దరాజీనముల నాశ్రయించి యిటురాఁబురికొల్పితి. చేదిరాజు సేవ
కులచేఁ బట్టువడి యెన్నెన్నో సిలుగులఁబడి యెట్టకేలకు జాతవేదుని
కృపచే మరల ద్వారకఁజేరితిని. ద్వారకనుండి కొండంత యాసతో
బయలుదేఱి నిరుఁగాంచి మునువడిన చిక్కులన్నియు మఱచితివి. పట్టు
మని యొక నెలయైనను మనసుదీఱ నిరుగలిసియుండలేదు. ఇంతలోనే
పాపపుదైవమునకు మనమైత్రి కన్నులుకుట్టె. హా! నావంటి మంద
భాగ్యునకు నీవంటి మహారసికురాలిపొందు లభించునే! ఈదురాత్మఁ

డగు జరాసంధునకు నేఁగావించిన యెగ్గేమియులేదు. అయ్యో! సుందరీ! అనుక్షణము నీకుదాసుఁడనై యుండి నీకనుగొఁకులసన్న మెఱఁగు నన్నువిడిచి నీవెట్లు ప్రాణములు నిలిపితివో! దైవమా! ఎంతలో నంతటికోర్కులు భగ్నముజేసి నాయవస్థ నింతవఱకుఁ దెచ్చితి! భువనైక సుందరియగు నామందయూరను గూడి భూలోకస్వర్గము ననుభవింతుననుకొంటిఁగాని యింత చిన్నతనముఁదె దారుణముగ భైరవదేవునకు జరాసంధునిచేత సర్పింపఁబడి యకాలమరణ మొందుదునని యెన్నఁడు ననుకొనలేదు. వాసుదేవా! నీచరణారవిందములు నమ్ముకొనియుంటి నాఁడెనత్తువని రావైతివి. నన్నీపాపి తుదముట్టించిన వెనుక నీవువచ్చిన నేమి రాకున్న నేమి? మిత్రులెవ్వరైన నాకుసాయముజేతురే మోయని వెదకి చూచిన నట్టివాఁడొకఁడును గానఁబడఁడు. నాకాప్తుఁడగు నుజ్జయినీరాజుగూడ జరాసంధునిచేఁ జిక్కి నాయవస్థనె యనుభవించుచున్నాఁడు. హాతల్లీ! వీరమాతనని నిన్ను జనులు నన్ను తిఁజేసినపుడెల్ల నీగరువంపుఁ గొడుకునుఁ దలఁచిఁ యెంతయు సంతసించెదుదానవు. ఇంక నేమగుదువు? అయ్యో కొడుకును జగన్మోహనయగు కోడలు గాఁపురము చేయఁ జూల యానందింపవలయునని గంపెడుకోరికతో నున్నదానవు. కడకు నీముప్పైన నాచేతఁ గడవదయ్యె." అనివగచి యంతలో మరల ధైర్యముఁ దెచ్చుకొని ఛీ! నాకేటికివగపు? చాలుఁజాలు నీని సర్వపరిపంచవ్యవహారసన్యాసముఁ జేసి యిహపరసాధనమని నారాయణ నామస్మరణముఁ జేయుచుఁ దెల్లవారుటకు నిరీక్షించుచుండెను.

సౌందర్యతిలకయుఁదాను వివాహోచితమైనమంగానగళాలంకారములఁ దాల్చియు నానందవార్ధిమునుఁగుటకుమాఱు దుఃఖవారిధిని మునిఁగి నాలుగుజాములు జెప్పవాల్పక రాఁదలఁచిన యీదారుణావస్థ నెట్లు తప్పించుకొన నగునని యోచింపఁ దొడఁగెను. అంత

ఱను గుట్టుపట్టి నిద్దురవోయి దేహములు మఱచియుండ నీబాలిక పాన్పుపై లేచి కూరుచుండి యీసును రోషము, వగపు, గోపము నొక్కసారి పొదివి తన్ననేకభంగుల నాడింపఁ బ్రియునిఁ దనయవస్థ ను దలఁచి యిట్లని విచారింపఁదొడఁగెను. "హా హృదయేశ్వరా ! అయ్యయ్యో! హృదయేశ్వరుఁడు గానివాని నేనట్లు పిలుచుకొంట వ్యర్థముగాదే నిన్ను గాంచిన గడియమొదలు భర్తగాఁ బడయు తలంపున నెందఱుదేవతలఁ బూజించితి. నెన్నినోములు పరమభక్తి తో నోఁచితిని. ఎందఱు బ్రాహ్మణులకు దానము లొనర్చితి. నా నోఁచిన నోము లిట్లుపండె. ఆవిప్రుల దీవనలిట్లు ఫలించె. నాబ్రిదు కింతయూఱడివోవునని యెన్నఁడు ననుకొనానైతి. హా కళానందా ! నీవునాకుఁ దప్పక దక్కుదువని జరాసంధునంతవానితోఁ బగసాధించితి. తండ్రి చెఱలోనున్నను రాజుని కలుకవొడమినను నిన్ను నమ్ముకొనికాదె మనోధైర్యములు జిక్కఁబట్టి యుంటి. నీమనస్సు మెప్పింపవలయుననికాదెయెన్నెన్నో దోషములలోనుండి దినసుచీరలు దెప్పించుకొంటిని. నీమనస్సు హాయియని యానందించుట కేఁచా వీణపై నపూర్వరాగముల నలవరించుట. అట్టినీవు నాకు దూరమైపోవ నింక జగమేల? నే నేల? కళానందున కర్పించిన యీమేన రణార్ణవుని పిక్కఁటాడునే? వివాహము ముగిసిన నెనుక వధూవరుల నేకాంతగృహమున కంపుటయు నీయాయుధముతో నాదురాత్మనియుసురుఁ గొని నన్ను నేఁబోడిచికొని శయనాగారము రక్తాలంక్రతమై పీనుఁగులపెంటయై యుండఁజేసి జరాసంధాదివీరు లచ్చెరువడి నాసాహసముమెచ్చ నగర మట్టుడికినట్లుడుకఁ జంద్రికాలుఁడు బళీయని వినుతించియేడ్వ నత్యుత్సాహముతోఁ బ్రవర్తించెద. రాబ పుట్టువునకుఁ జావన్న భయమగునా? పాణిసంరక్షణముకన్న మానసంరక్షణ మెక్కుడుగదా! ఈహేయజీవనముకన్న మరణము శ్లా

ఘనీయము. అయ్యో! అంతదారుణమేల నేఁ జేయవలయు ? ఈస మయమున నందకుమారుఁడు రారాదే. వచ్చి దీనికి విఘ్నముఁ జేసి నాదు మనోరథసిద్ధి చేయరాదే. అట్లు మాత్రి మదృష్టవంతులయిన వారు లేరే! రుక్మిణికి మున్ను గట్టగడఁగదా మనోరథము నెఱవేఱి నది. అంతటిభాగ్య మింతటి యదృష్టహీనులకా? హా పార్వతీ! హా మాధవా! హా మిమ్ము నిశ్చయముగ నమ్మియుంటి. పాలముంచిన నీళ్లముంచిన మీరకారే. మీపుగాకున్న నీశరీరము విడిచిపోవుట నిశ్చ యము. లోకములో నాపాటు లెంతబీదకన్నియకును గలుగవు. మీకుఁ జాలి యింకనైనఁ గలుగదే?" అని పరిపరివిధములఁ బలవరిం చుచుండ నంతలోఁ బెల్లవాయెను.

ఆదినమందేవివాహమహోత్సవముగుఱఁబెండ్లికుమారునిమహా వైభవముతో నూరేగింపుమనియు, రాజదోహముసల్పి వధాహుఁడై న కళానందుని హీనదశ దెలియునట్లు రణార్ణవు నూరేగింపుచో నెనుకం దోడుకొని పోవలయుననియు మహారాజానతిచ్చె. కావున ప్రభాకరుఁ డుదయమొందినపిదప మంత్రులు సామంతులు దండనా యకులు పరిచారకులు మొనసి యామహోత్సవము వెంటరా సిద్ధము గనుండిరి. మునుముందు పురజనులును బురజనులనెనుక నేనూఱాశ్వి కులును నాశ్వీకులపిమ్మటఁ గన్నూఱు భద్రగజములపై నధిరోహించి న మహావీరశతమును, దద్గజబృందమధ్యమున సకలకాంచన రత్న భూషణములతో గన్నులు మిఱుమిట్లుగొలుపు నొక మహోదంతావళ ముపైనెక్కి రణార్ణవుఁడును వెడలిరి. ఆగజావళివెనుక నొక ముసలి యేనుఁగుపైనలంకారశూన్యుఁడై దీనాననుఁడై విచార విన్రమవదనుఁ డైకళావంతుఁడు బలిమిచే గూరుచుండఁజేయఁబడెను. ఆయేనిక కను లుఁగాఁక యిట్టట్టు మార్గమునకుఁ దొలఁగుచు నెన్నఁడు దానినె వ్వరు నిరుపయోగమఁటఁ స్నానముఁజేయింపని సహింపరానిదుర్గం

ధభూయిష్ఠమై వాధికముగ నడుగులు తడబడ మెల్లగ నడచుచుం డె. తనశత్రువైన రణాగ్రవునికి జరుగు మహోత్సవమునందే తనని ట్లుచేయుట కేవలము జరాసంధుడు తన్నవమానము నొందఁజేయ వలయుననియె యని కళానందుఁడెఱిఁగి పరమనీచమన కట్టి మహాగౌర వము నెఱయుచుండఁ దనకంతచారుణపరాభవమునేకుఱినందులకు బి ట్టువగచి తన్ను మున్నెఱింగిన మిత్రిభాంధవుల మొగము లావేస ముతో జూడఁనోపక వంచినతల యెత్తఁడయ్యె. యోగిని యీమ హోత్సవముఁ జూడఁ నోపక బహుదీనవదనయై కన్నుల నశ్రుజలము లు గాఱ వదలఁజాలక నొకచోఁ జతికిలఁబడి పశ్నముఱుగ వచ్చిన వారి నూరక యంపసాగెను. ధారుణీదేవి కుమారుని దుస్థితియు ని శ్చయమయిన దుర్మరణమును విని కంఠమున కొకతాటితో నురిబె ట్టుకొనియె. అంతలో నది చాసిగాంచి యురిదీసివేసి మరణమును ద ప్పించెనుగాని యీముదుసలి మతిచెడి యసంబంధప్రలాపము లాడఁ జొచ్చెను. చంద్రపాలునిభార్య నాఁటిదినమున వీథిమొగముఁ జూడ క లోనఁబడుకొని నిరాహారయై మొగమువాయఁ నేడువసాగెను. కాణభూతియు నామహోత్సవ మధ్యమునందుండి మూఁగకేకలువే యుచు నింతయు భంగము సేయుట కుపాయము గానఁబడదయ్యెనీ శ్వరా యని విలపించుచుండె. రణాగ్రవుఁడు మహానందవికసితము ఖుఁడై యీమదగజేంద్రిముపై సమర్పఁబడిన హౌదాలోఁ బచ్చప ట్టుపరుపుపయింగూరుచుండి తెల్లపట్టు మెత్తలక త్తమిల్లి, మస్తకమం దు రతనాల కుళ్ళాయి వివిధదీధితులుచిమ్మ మేన విలువలేని తొడవు ల మేలిరవలు చూచినవాండ్ర కత్యద్భుతమొందింప విరహతాపము నభినయించుచు సాయంకాల మగుటకు సుముహూర్తసమయమునకో నెదురుచూచుచుండెను. తనవివాహమునకు మదిఁ బొంగుటకన్నఁ గళానందుని పరాభవమున కెక్కుడు మురియుచుండెను.

సర్వావకుఁడు తనయజమానుని విషయమునకు సంతోషించి యాదినముఁ జరకాలమునుండి తనమేను నాశ్రయించియున్న ముతికి యొకకొంతపోవునట్లు తానమాడి యజమానుఁడు విడిచిన వలువలు కొన్నికట్టుకొని కాఱుమేనికిఁ జందనము మెత్తి తాంబూలమునమలుచు వారకామినుల యాటపాటలకు మిట్టపండ్లు తెఱచి నగుచు నానందమతిశయించునపుడు కేకలువేసి పరువులెత్తుచుఁ గిష్కింధాపురవాసులగు రామసైనికుల జ్ఞప్తికిఁ దెచ్చుచుండి యండఱ నవ్వించుచుండెను. నిరుపమానవైభవముతో మధ్యాహ్నమూరేగింపు మహోత్సవము జరుగుటయు నందఱును రాజనగరుఁజొచ్చి మాధ్యాహ్నికము లందీర్చి జరాసంధసమేతులై పంచభక్ష్యపరమాన్నముల నారగించిరి. భోజనానంతరమున సంగీతగోష్ఠి కొంతతడవు నిర్వర్తించిరి. రణార్ణవుఁడు జాముప్రొద్దువేళ నశ్వారూఢుఁడై యోగిని బసకుం బోయి తెరచాటుననుండి తనపరిణయమున కామెను రమ్మని పాఱిపఁచెను. అతని వేఁడికోలునకు సమ్మతించి దీపములు పెట్టినవెనుక వత్తునని యుఁ దనకొక రహస్యమగుగది సిద్ధము చేయుమనియు నానతిచ్చి వానినంపె. అప్పుడప్పుడు యోగినికడకు కాణభూతివచ్చి యాలోచించు వాడుకయున్నందున నానాఁడు వాఁడు లోనికింబోయి యోగినితోఁ గొంతసేపుప్రసంగించి యచ్చోటువాసి యెందేనిఁజని సాయంకాల మగునప్పటికి వివాహమునుజూడ నగరునకుఁ బోయె. యోగినియు నొకపల్లకిలోఁ గూరుచుండి మహారాజాంతఃపురమునకేగి యొకగదిలోవిడిసె. అంతటి మహోత్సవాలు కోటకుఁ జనుదెంచినపుడు నగరునఁ గలవారందఱు మహావినయసంభ్రమచిత్తులయి యామె పనుపు సేయుచుండిరి. జరాసంధుఁడామెదర్శనము మఱునాఁడుదయమునఁ కృతార్థత నొందఁదలఁచెను. అంతట నంశుమంతుఁ డస్తగిరిఁ గ్రుంకఁ గళానంద సౌందర్యతిలకల ముఖాంభోజములు వికాసహీన

ములయ్యె. తక్కినపెండ్లివారిమొగములు వికసించె. కోటలో మహా కోలాహలము జరగు చుండెను. అప్పుడు సంజచీఁకటి బయలువెడ లిన సేవకులు దీపములు వెలిఁగించుచుండిరి. జరాసంధుఁ డాకళ్యాణ ము నిమిత్తము కడువిశాలమయిన యొక పెద్దపందిరి నిర్మింపఁజేసి యందు విచిత్రములగు చిత్తరువులు వ్రాయించి యలంకరింపఁజేసి శృంగారలక్ష్మి తాండవమాడునట్లు చూపరులాశ్చర్యమొందునట్లు సిద్ధముచేయించె. ఆసందెచీఁకటివేళ నామహాకళ్యాణ మంటపమునం దొకమూలఁ జిచ్చంటుకొనియె. అది ముందెవ్వరుఁ గన్గొనమి నంత కంతకుఁ బెరిగి పెనుమంటలు బ్రహ్మాండము ముట్టి పొగలు ద్వార ములఁ గ్రమ్మి జనులరానీయకుండుట నండఱుఁజూచి పరుగులెత్తిరి. జరాసంధుఁడు మేడపై నిల్చి మహాకంఠధ్వనితోఁ బౌరుల సేవకులఁ బిలిచి నీరువోసి యార్పుమనుచుండె. అందఱును బావులు చెఱువు లు నిర్జలమగునట్లు కడవలతో నీరుఁదెచ్చి చిచ్చార్పుచుండిరి. ఎం దఱెన్నికడవలనీరుఁ దెమ్మనిచిన నాయగ్ని చల్లాఱక పచ్చనిపండె ళ్ళనెల్ల భస్మీభూతము సేయఁదొడఁగె. మేడలు మిద్దెలు నంతఃపుర ములు నంటుకొను ననుభయమున భ్రుద్ధాంతకాంతాజను లాకర్ణింపన ధ్వనిసేయ నింగి పరితిధ్వనియొసంగె. లక్షలకొలఁదిజనులు గుంపులు గూడి బ్రహ్మాండకర్పరము పగుల నార్చుచుండిరి. ఆసమయమున నయ్యో సౌందర్యతిలక యీనిష్పనం బడియె నని మహాశబ్ద మొం డుపుట్టెను. ఆపలుకులు విని రణార్ణవుఁడు చిచ్చులో నుఱికి నలుదె సల నామెయున్న చోటరయుచుండ నెట్టగఁగాలినదూల మొక్కటియూ తనిభుజముపై వెడిగిపడినది. అందఱును రణార్ణవుఁడు చచ్చెచచ్చె నని యఱచిరి. సేవకులు గొందఱుఱికి వానినీవలికీడ్చి తెచ్చిచూడ వానివీఁపును మూఁపును గాలె. ఆగాయము లంతయపాయకరములు గావను యండఱనిరి. సౌందర్యతిలక యింటనే యున్నదని పరిచారకు

లువచ్చిచెప్పి యదియెవ్వరో గొంటితనముచ కనిపని నిశ్చయించిరి. కళ్యాణమంటపమును భస్మీభూతము జేసిమంటలుచల్లారె. జరాసంధుఁడు వివాహామునకునాఁడు జరుగునని యెల్లవారికిం జెప్పిపుచ్చెఁ. ఇంత యమంగళముతో నారంభమైన యీవివాహ మెట్లుజరుగునో చూడఁ బౌరులు ముచ్చటపడుచుండిరి.

పదునెనిమిదవ పరిచ్ఛేదము.

జగన్నాటకమునందు నాకాశమను రంగస్థలమునఁ బగలను సూర్యచంద్రులను రాత్రియను సూత్రధారిణి సూర్యచంద్రులను బ్రదర్శింపఁబడు చుండుతఱిఁ బ్రథమాంకమున సౌదర్యరసమభినయించి పద్మినీరాజు బ్రవేశించి తనకథ నెంతయుఁ జక్కఁగా వినిపించి నిష్క్రమించె. అంతట సంధ్యయను శుద్ధవిష్కంభమునందు జీఁకటియను రాక్షసి ప్రవేసించి యతిభయంకరవృత్తిఁదన వ్యాప్తిఁజూపి సకలజంతువులకు భీతిగొలిపి కొంతతడవునకు నిష్క్రమింపఁ ద్వితీయాంకమునందు శృంగారరస మభినయింపఁదలఁచిన రాజు ప్రవేశించె. ఆరాజు బహుక భావంతుఁడై చూపఱ కానందముఁ గలిగించి తన కరాదివిన్యాసము ల నేర్పుచే నెల్లవారల మెప్పునడయఁ జొచ్చెను. ఆసమయంబున గిరివ్రజపురమునందు బహుకోలాహలము జరుగుచుండెను. వివాహమునకు సమస్తప్రయత్నములును సిద్ధమయ్యెను. క్రిందటిదినమునఁ దగులఁబడిన పందిళ్ళు మఱల వేయించి మహారాజు సకలబాంధవులఁ బిలుపనంపి మహాభైరవపూజకుఁ జానుసిద్ధముగనుండెను. సౌందర్యతిలకయుఁ గాదలఁచిన యావివాహమునుగూర్చి భగవంతునిపై భార

ముంచి శరీరముమాత్రము జరాసంధుని పనికత్తెల కొప్పగించి చూ
రకుండె. కళానందుఁడు గుండెరాయిచేసికొని తనదారుణమరణము
నకుఁ బ్రియురాలి వివాహమునకు నీశ్వరఘటన మిట్టులుండఁబోలు
నని వాసుదేవుని పాదరాజీవములపయిఁ జిత్తము హత్తజేసి వర్ణింప
రాని మనోవేదనపాలై యుండె. జరాసంధునిసేవకులు వానికాదిన
మునఁ దలయంటి రక్తాంబరము గట్టించి కంఠమున బాహుమాల్య
ములవైచి భైరవదేవుని కర్పింపఁ దగినస్థితిలో నునిచిరి. రణాంగణ
వుఁడును బెండ్లికుమారుఁడై యానందమున మిన్నంటి తన పూర్వశత్రు
వైన కళానందుని జూడవచ్చి దురవస్థకు సంతసించి వానింబరిహసిం
పఁదలఁచి "యోసఖా! పెండ్లికుమారుఁడు కాఁబోలుదు. సౌందర్య
తిలకపుఁ దొక్కజాములోఁ గలుగఁగలదు. వాసుదేవుని నమ్మితి
విగా! అతఁడు నిన్ను రక్షించునులే" యని యుల్లసమాడి మరలి
పోయెను.

మహీమండలమంతయు సంధ్యాకారము గప్పినతోడనే గిరివ్రజ
మున కభిముఖులై ముప్పురు బ్రాహ్మణోత్తములు వచ్చుచుండిరి.
సంధ్యాసమయమున వారు తమకాలకృత్యముల నొకసరోవరముచం
దుఁదీర్చి పయనముసాగించి గిరివ్రజపురము చుట్టునున్న కొండలలో
నొకదానికడకువచ్చి నిల్చిరి. అందొకఁడు కాంభోజులఁబోలు న
ల్లని మేనిచాయయుఁ బుండరీకములవంటి యాకర్ణాంతవిశాలనేత్రము
లును లక్ష్మీనివాసయోగ్యమగు వక్షమును నాజానుబాహుఁడును జ
గన్మోహన విగ్రహుఁడై చూచువారలకుఁ బురుషోత్తముఁ డితఁడని
తోఁచునట్లుండె. రెండవవాఁడు మహాకాయుఁడు. మహాభుజ
దండ మండితుఁడు, వీరరసప్రధానుఁడు చూడ మహాబలావతారమ
నుటకుం దగినవాఁడు. అతని యాకృతియు బొమముడియు నున్నతని
తలయుఁ గమనవైఖరిం గన్నవారి కాతని బలదర్పములంగూర్చి య

క్కజము పొడమకపోదు. మూఁడవవాఁడు లలితసుకుమారశరీరుఁడు నెగుభుజంబులవాఁడు. శాంతరసమును సౌజన్యము నట్టిపడునట్టి మోమువాఁడు. నిరంతరధనుర్వ్యాపారమువలనఁ గాయలుగాచిన వానిభుజములం గనుఁగొనువారి కీతఁడె శౌర్యరాశియనియు మహారణముల లబ్ధవిజయుఁడనియు స్ఫురింపకపోదు. మూఁడు కాలములలీల మూఁడు చిచ్చుల యచ్చున మూఁడు మూర్తులభాతిని నాభ్రాహ్మణత్రియము నిశాపరివేశమునఁ బొలిమేరఁ బ్రవేశించి యామహాగిరులయున్నతి కచ్చెరువందుచుండ నందానీలవర్ణుఁడైన జన్నిగట్టు తక్కిన యిరుగుపొరుగును మెల్లమెల్లఁ నొక్కఁకొండ నెక్కించెను. అందఱు నాశ్శైలమెక్కి నిక్కిచూచునప్పటికి నపుడపుడే చీఁకటులు విరిసిచండ మామయించుకించుకతోఁచి కానంబడుచుండుటచేఁ మహాసౌధగోపురాది సమేతమై పురముదారి దృష్టిగోచరమయ్యె. ద్వారకకన్న నెక్కుడు ద్వారములు హస్తిపురమకన్న నెక్కుడుగోపురములు నింద్రపరిస్థముకన్న నెక్కుడుమేడలు గల యాపురము సిరికిఁ గాపురమని తలఁచి కొన్నినిముసములు దానివైశాల్యము జూచిచూచి జనసంకుల మునఁ బొడమురొద నాలకించి యక్కజపడ నానీలవర్ణ బ్రాహ్మణుఁడిట్లనియె. "మీరీనగరమెన్నఁడును గాంచియెఱుంగరు. ఈనగరము నకు నైదుకొండలు పెట్టనిప్రాకారమై కాచుచుండును. మనుష్యమాత్రుని కీపురము జొరశక్యముగాదు. చొచ్చెనేని చచ్చెనని నమ్ముఁడు మనమెక్కిన యీకొండ గోరథమనంబరఁగు. చైత్రికాద్రియను నింక నొక్కశైలము గలదు. అక్కడినుండి యాహోలికి రెండవద్వారము గలదు. అందు మూఁడుదివ్యశ్వేరులున్నవి. జరాసంధశత్రువులు నగరముఁబ్రవేశింతురేనియవి తమంత్రమోఁగు. మనము రాజద్వారమునఁ బోవలదు. నావెంట రండు. ఇంకనాలస్యమొనర్పనేల; కళానందుని సౌందర్యతిలకను రక్షించి యాదురాత్ముని

చి భూభారము నడంపవలయు"నని వారిందోడ్కొని చైత్రికాద్రికరి గె. ఇంతలో దూరమునుండి వారిసేవకుఁడొక్కఁడు మేను ముచ్చె మటలుగ్రిమ్మఁ బరుగుపరుగునవచ్చి "యయ్యలారా! ఆలస్యము సేయవలదు. ఆకోలాహలము పండ్లియేసుఁడీ! కళాసందుఁడు భైర వుని కర్పింపఁ బడునఁట త్వరపడుఁడీ" యని వగర్చుచు వారి తోఁజెప్పెను. నల్లనిబ్రాహ్మణుఁడామాటలువిని భయము లేఁదని చైత్రికపర్వతమెక్కి యచ్చటనున్న భేరులం బగులఁగొట్టుదమని తన సంగడికాండ్రికుం జెప్ప వారు సమ్మతించిరి. అంతట నాముప్వురు నామూఁడుభేరులను ముక్కలుముక్కలుగ ఛేదించి యందుఁ గాపుండి యెదిరింపవచ్చిన సేవకుల నిరుగుర నడఁచి పురముబ్రివేశించిరి. అంత సేవకుఁడు ముండఅకువచ్చి వారికి మార్గపరిభర్శకుఁడై యెటకు బోవుదుమని యడుగ వారు మూలకరుల గృహములకుం గొనిపోవు మనిరి. అతఁడును వారిముప్వుర రోహణకుని యింటికిం దోడుకొని పోయి రణాణఁవునకుఁ గళ్యాణసమయమున మెడలో వేయుటకొక సంపంగిపూలదండయు భైరదేవునకుఁ బూజాసమయమున సమర్పిం చుటకు నొక జాజిపూలదండయు నాతఁడప్పుడే సిద్ధముచేసి భోజన మునకు బోవ సమకట్టుచుండ నీవిపత్రియము దద్గృహముఁ బ్రివే శించె. సేవకుఁడు రోహణకుని చెవిలో నెద్దియో గుసగుసలాడెను. రోహణకుఁ డాతనిపలుకుల నాలకించి భయము భక్తియుఁ దన్నుఁబు రికొల్ప వారలకు నమస్కరించి "యయ్యా! నాయర్థము నాశరీర ము నాప్రాణములు మీయవి. మిమ్ముఁ దనియఁ జేయుట ము ల్లోకములఁ దనియఁ జేయుటకడ! ఈకుసుమమాలికలు ధరియించి నాయింట విందారగించి నన్నుఁ గృతకృత్యుం జేయవేఁడెద. ఇంకనా జన్మము సఫలమగు కాలమువచ్చె" నని కేలుదోయి ముకుళించి ప్రార్థించె. వేడికోలు నంగీకరించి రాజునాతఁచే నిర్మింపఁబడిన

యారెండుదండలు మఱికొన్ని మాలికలు ధరియించి యాత్రిమూర్తులు వానియింట విందారగించిరి. నీలవర్ణుడు కొండొకతడవు రోహణకునితోఁ బాటున మాటలాడి తనసంగడీఁడు"తో వానియిల్లు వెడలి రాజమార్గమున బ్రివేశించెను. ఆసుముహూర్త సమయమునకు నెదురుచూచుచుఁ బురజనము మహానందకల్లోలినియం దోలలాడుచుండి వర్ణింపరాని దశలోనుండిరి. పీథి కిరుగెలఁకుల నున్న మేడలన్నియు బహుదీపకళికలతో విరాజిల్లి పట్టపగలను సందేహమును గలిగింపఁజొచ్చె. యువయువతీ జనములు మద్యపానమునుజేయువారుఁ జేసి ప్రియజనముపై సోలువారు, సోలినవారింబ్రిఁగౌఁగిలించువారును, నవ్యక్తాలాపములం దేలువారు. మృదంగధ్వానములఁ జేయువారు, పదనుగుణముగ ధింథిమితకయని తాళము వేయువారు, దాళపులయ దప్పకుండ నాట్యము సేయువారు, విన్నాణమేర్పడవీణలవాయించువారు, దన్నాదములతో సవతువచ్చుసట్లు కోకిలకంఠమెత్తిపాడువారు, బహువిధపుష్పమాల్యములు వింతతొడవులు విలువమడుపులు దాల్చువారు నయి నగరమునకు మహాశోభ ఘటించిరి.

గిరివ్రజమునందలి నాఁటివైభవముఁగాంచి నాగరికులయ్యువారుమువ్వురు నత్యాశ్చర్యముగొంది యిందివైభవము జరాసంధుని వైభవమునకన్న మిన్నయనుటకుఁ దగుకారణములు లేవనుకొనిరి. అల్లి జనసంకులములగు బహువీథులు దాఁటిదాఁటి కొండొకయెడకుం జని యచ్చట గంధముఁ బూలదండలు విక్రయించు బాలికలఁ గాంచి తమకు వానినొసంగుమని వారడుగ వారలు మహారాజు నంతిపురమునకుం గొనిపోవుచుంటిమి. ఈదినమున నగరునఁ గళ్యాణముగూడ జరుగును. ఇవి యన్యులకొసఁగ రానివి." అనిప్రత్యుత్తరమిచ్చి చనుచుండ మువ్వురు వారలచేతులలోనున్న గంధమాల్యాంబరములు బలాత్కారముగలాగికొని గంధము దమమేనులకలఁదుకొని పూ

లదండలు కంఠముల ధరియించిరి. పుష్పలావికలు వారిమోటుతన మునకు సాహసమునకుఁ గోపించి వీరరసముఁగన్న కొడుకులట్లు భ యంకరాకారులగు వారి నేమియు ననఁజాలక తెలతెలఁబోవు మొ గములతో వచ్చియు రాని కోపపుమాటలతో సాగియుసాగని నడకల తోఁ దొలంగిచనిరి. అంతలోసేవకులరుదెంచి జరాసంధునితో గడ గడవడఁకుచు నిట్లనిరి. "దేవా ముగ్గురు బ్రాహ్మణులు మన భేరులు వ్రయ్యలు చేసినారు. పుష్పలావికల యొద్దనుండి బలాత్కారముగ గంధమాల్యములు గ్రహించిరి. వారు సామాన్యబ్రాహ్మణు లట్లు గాన్పింప"రని విన్నవించిరి. జరాసంధుఁడత్యాశ్చర్యమునొంది చతు రంగబలసమంచితులగు మూర్ధాభిషిక్తులకయిన నాపురముఁజొర నశ క్యము. బీదపాఱులకింత సాహస ముండునే? వారిం దోడుకొని" రం డని యానతిచ్చెను.

---

## పందొమ్మిదవ ప్రకరణము.

అప్పటికి రాత్రి జామయ్యెను. వివాహమునకు సర్వమును సి ద్ధమైనందున సుమూర్తము సమీపించుచున్నదని వధూవరులకు మంగళస్నానములు చేయింపనగునని పురోహితుఁడు మహారాజునకు వర్తమానము లంపఁదొడఁగిరి. పెండ్లికొడుకు, వాని చుట్టములు, నె చ్చెలులు, మగధరాజుమంత్రులు మొదలగు నియోగివర్గము కళ్యా ణమంటపమునధివసించి జరాసంధునిమిత్త మెదురుచూచుచుండిరి. ఆర్తజనరక్షకుఁడగు నందనందనుఁ డింకనుఁ రాఁడయ్యె. ఈవివాహ ము జరుగుటకు విధినియోగము కలదుకాఁబోలు నని సౌందర్య దీక్షతన కర్మమునకు దూరుచు వివాహానంతరమున నాత్మనాశనము నకుఁ గృతనిశ్చయయయ్యె. కళానందుఁడును దనమరణకాలము స

మాపించినదని యాసలన్నియు స్మరణము సేయుచుండె. కృష్ణుడు వచ్చి వారలయార్తి దీర్చుననియనుకొన్న యోగినియుఁ గాణభూతి యువాసుదేవునిరాక గగనకుసుమమని నిశ్చయించి దీపములు పెట్టి నది మొదలు గుర్జిల్లనీరుఁ గ్రుక్కుకొనుచు నేడువసాగిరి.

మహారాజు తమ్ముఁ దోడితెమ్మని యంపినసేవకులు తమకడ కు రాకమున్ను బ్రాహ్మణులు ముగ్గురు జరాసంధునగరుజొచ్చితమ రాక తెనికిం దెలియఁబంపిరి. మహారాజు నర్ఘ్యపాద్యములఁ గూడఁ దేరఁబనిచి విప్రుల కెదురువచ్చి వారికి వినయవినమిత దేహుఁడయి విధ్యుక్తముగ నమస్కరించి యున్నతపీఠములు నాసీనులఁజేసి వారల కిట్టులనియె. "వేదత్రయముఁబోలు మిమ్ముఁజూడ నాజన్మపావ నంబయ్యె. నాయొనర్చు సపర్యల నంగీకరించి యీమధుపర్కముల గ్రహింపఁ బ్రార్థించుచున్నవాఁడ" నస వారుమువ్వురు మధుపర్కాదిసపర్యలు గైకొనమని నిరాకరించిరి. అందులకు రాజు ఖిన్నుఁడై తన మనమున నెద్దియో యనుమానము గాటముగఁ దవులొక్కనదు రలనిట్లనియె. "మీరలు సద్బ్రాహ్మణులరేని నేజరపిన మధుపర్కాది సత్కారముల నేలఁగైకొనరైతిరి! బలిమిని జందనమాల్యములగ్రహిం చుట పాడియే! సింహద్వారమునఁ బురము సొరక ముచ్చుల య చ్చున వెనుకటి దారిని రానగునె! మీరు బ్రాహ్మణోత్తములో వేషధారులో యని నాకు సందియ మగుచున్నది." యని వారి మొగములు జూచుచున్న మాగధునికి నీలవర్ణుఁ డిట్లనియె. "రాజా మేము ముత్తమజాతి ద్విజులము. గంధమాల్యములయందు లక్ష్మివసించు టంజేసి బలాత్కారముగా లక్ష్మిం గైకొంటిమి. శత్రుగృహము సింహద్వారమునఁ జొరరాదు. కావున నితరద్వారమునఁజొచ్చితిమి. మేము, ధనయాచకులముకాము గాన నీమధుపర్కముగ్రహింపమైతిమి. మన మొండొరుల కెన్నఁడెగ్గులొనర్చుకొనలేదెటు శత్రులమై

తి మందువో యది వినము—నీవును నేను జరాకాల శత్రివులము. "ఆత్మవ త్సర్వభూతాని" యనుమాటం బట్టి లోకములు కెల్లను జర పువాఁడు మాకెల్లను జరపువాఁడు. లోకములకుమేలు కావించువాఁడు మాకు మేలు కావించువాఁడు, నీవు పాపకర్మ్మఁడవు నిర్దయాత్మ్మఁడ వు. క్రూరస్వాంతుఁడవు. పరమపుణ్యచరిత్రులగు మూర్ధాభిషిక్తుల నిష్కారణముగ బంధించి పశుపతికి బలిపెట్టుచుందువు. భక్తవత్స లుండును, బరమపురుషుండు నగు శంకరుఁడు నిరపరాధులగు రాజ న్యుల వధవలసంగాని ప్రీతుఁడుకాఁడే? మేము జగదుపకారార్థము స కలరాజమోక్షణమును, దుష్టరాజశిక్షణముఁగావింప నిందువచ్చితిమి. ఇప్పటి కేనియు వివేకముం దెచ్చుకొని తోటినరపాలురనంపఁవిడిచి పుచ్చుము. అట్లు విడువకొల్లవేని నీయుసుఱు లపహరించి రాజుల పి డిపింపక మరలువారముకాము. మేము నీవలన యుద్ధము యాచిం పనచ్చిన ద్విజులము. లోకోపకారార్థము సమకట్టిన మాకు సర్వ దేవతలుఁ దోడుపడుదురు. ఇంక దాపనేల? మూరహస్యముఁజెప్పి ద నాలకింపుము. నేను నీపాణిపగతుఁడసగు కృష్ణుఁడ. ఈతఁడు మహాబలనందనుఁడును, గౌరవవంశ సింహమునగు భీమసేనుఁడు. ఈ తఁడు ఖాండవదహనమును గావించిన మహాధన్వి యర్జనుఁడు. రాజ లోకమును విడిచి పుచ్చవేని బాణములనైన విడిచెదవుగాక యని కఠినముగఁబల్కి భీమార్జునుల మొగముల జూచుచుండె. ఆపలు కులకు జరాసంధుఁడు కినిసి భయంకరాకారుఁడయి వాసుదేవుని మొ గముపైన జూడ్కి నిలిపియిట్లనియె. "ఓయీ! వాసుదేవా! నీబిభీ షికలకుఁ బెదరి నిన్ను వేఁడుకొంటకు బుద్ధిలేని భీష్మ్మఁడనుగాను నిన్నె దేవుఁడని నమ్మ్మటకు మతిమాలిననారదుఁడనుగాను. పరాక్ర మములేని యుధిష్ఠిరుఁడనుగాను. ఎఱుక లేనివారి మోసల నీవుడం బములు కొట్టినదగును గాని నాచేతిచుఱుకు చక్కగా రుచి యెఱిఁ

గిన నీవు నాయెదుట నింత సాహసముతోఁ బలికిన నేను వెఱతునే? ఒక్కసారిగాదు రెండుసారులుగా దినవదియొక్కసారి నాతోఁ గయ్య మొనర్చి పరాజయమొంది సిగ్గువిడిచి బ్రితుకుటయేచాలు మీఁదు మిక్కిలి మరల నామొగ మెట్లు చూడవచ్చితివి. నీకు మానాభిమాన ములుశూన్యము. నీతిలేనివాఁడవు. జారుఁడవు. చోరుఁడవు. నీకకా దు నీజాతికిఁగూడ సిగ్గుబిడియములు లేవు. అంతంత పరాభవములు నాటినమీఁదట నీవు శరీరముతోఁ జావక నిలిచియుంటివి. కానిమా నుషవంతుఁ డింతకాలము జీవింపఁడు. నీవు తేజోహీనుఁడవు. కష్టజను నికన్నఁ గష్టజనుఁడవు. భగవంతుని యవతార మని పేరుబెట్టుకొని సకలపాపములుఁజేయుచుందువు. నీవు సలుపనిపాతక మేదైనఁగలదే? గోవుంజంపితివి. ఆఁడుదాని మ్రింగించితివి. మేనమామఁ బూలియించి తివి. మేనత్తం బట్టితివి. ఇవియు నీశ్వరలక్షణములే? నే నీమొగముఁ జూడరాదు. ద్వారకానగరమున గోపికాలోలుఁడవై మద్యపానముఁ జేసిభోగములం దేలుటకు నీయంతవాఁడు లేఁడు. రాచవారిలో నొండొరులకుఁ బగ లుదయింపఁజేయు మన్న నీబుద్ధికుశలత యస మానముగాఁ బాదరసమట్లు పాఱును. మాయోపాయమున బల్లిదు లగు పగరఁ దెగటార్చుటకుఁ బెట్టినది పేరు. ఎంతతరిచి చూచిన న వలక్షణములె కాని శుభలక్షణ మొక్కటియేని నీయందు నాకుఁబొ డకట్టదు. నీవు నాయండలి పగచే నన్నుఁ దెగటార్పవచ్చితివి కాని రాజలోకముపైఁ గల కృపఁచేగాదు.. భూతదయ నీయందు గోసిన ను లేదు. రాజలోకమును బశుపతి కర్పింపకుండ నుద్ధరింప వచ్చితి వా? మీమువ్వురును భైరవదేవున కర్పించెదను జూఁడు. ఈశ్వరా రాధనము నిమిత్తము పట్టిదెచ్చిన రాజచక్రమును, నీ మాటలకు జంకి విడుతునే! ముజ్జగములె త్తివచ్చిన నాకంతమునఁ బ్రాణములతో డ రాజుల విడిచిపుచ్చ. మీరు పోరితమనకుఁ గృతనిశ్చయు లైతిరే

ని నేనును సిద్ధముగానే యున్నాఁడను గాని నీకు సిగ్గులేకున్న నాకైన నించుక లజ్జకలదు. నాచేఁ బలుమాఱులు పరాజితుఁడవై యాఁడు దానికన్న నధమఁడవై పలాయనము కొందిన నీతోఁ గయ్యమొన ర్పంజాల. ఈయగ్గునుఁడు కొండికవాఁడు. వీనితోఁ రణమొనర్చుట కు సాంగ్రామికశాస్త్రధర్మము లొప్పవు. కావున నేయుద్ధమయి న మహాసత్త్వుఁడును, భుననవినుతపరాక్రమిముఁడును మల్లయుద్ధవిశార దుఁడును నాకునచ్చిన మగఁటిమి గలవాఁడు నాచేతిపోటున కాఁగ గలాఁడు నగు వృకోదరునితోఁడనని యొరగ్చెదను. నీ! నీబ్రితుకుగా ల్పనే! భీమార్జునులచేత నన్ను జంపింపఁ దలఁచితివి కాని నన్ను జె నక నీకు బలములేదుకదా! కపటోపాయమున నాసంగడీఁడుల హిం సఁజిచికులఁ జంపుటయనకొంటినో. కాని భీమసేనా! యుద్ధమున కా యితము కమ్ము." అని సేవకుం జూచి "ఓరీ! మాకుమారుని సహదేవుని దోడితెమ్ము. గణాగ్రణ్యుని వివాహ మిూయుద్ధము ముగి యువఱకు నిలుపుసేయుమని మంత్రిసుతో నానవసములుగఁ బలు కు" మని పంచి తాను మల్లయుద్ధమునకు సన్నద్ధుఁడాయెను.

ఇంతలో సేవకులవలన సందేశ మెఱిఁగి, తండ్రికడకు, సహ దేవుఁడు దీర్ఘవిచారము సూచించు మొగముతో వచ్చి విధేయు లైన భీమార్జునవాసుదేవులకు, నారికట్టెదుట నున్న జరాసంధుని గాంచి తండ్రికి మ్రొక్కి నిలిచెను. అంత మాగధుఁడు కొడుకును జేరఁబిలి శిరముపైఁ జేయివైచి వత్సా! కౌరవునితో మల్లయుద్ధము ను గావించెదను. నిన్ను మగధరాజ్యమున కభిషిక్తుంజేసెదను. నా యవస్థకు వగవక వంశక్రమాగతమైన యీరాజ్యభారమునువహిం చి ప్రకృతిజనరంజకముగ నేలయేలుము. మల్లయుద్ధమునఁ గెలుతు నేని తపోవనమున కరుగువాఁడ. భీమసేనునిచేత వాసుదేవుని యో గమున మడియుట కల్లనేని వీరస్వర్గముఁ జూఱగొందును. అప్పుడలు

నీతోడంబుట్టువులు నగుకంసభార్యల నెంతయు గారవమున నాదరిం
పుము. ముదుసలియగు నీతల్లిమాట కెదురాడకుము. ఈవాసుదేవుఁ
డు కపటోపాయకుశలుఁడు. నాకుఁ గల యంతమగంటిమి సాహస
ము నీకడ లేవు గావున నీవు వాసుదేవునితోఁ బద్ధసఖ్యుఁడవై యుంట
లగ్గు. వాని వైరము నీబోంటులకుఁ దగదు. అని సమీపమున నున్న
వారలచే నించుక పుణ్యజలముఁ దెప్పించి కుమారునకు మగధరా
జ్యాభిషేకము గావించె. సహదేవుఁడు గనుదమ్ములనుండి వేడినీరొ
లుక నభిషేకమున కియ్యకొనియె. బ్రాహ్మణు లాశీర్వచనము లొ
నర్చిరి. మఱునాఁటి యుదయమున మల్లయుద్ధము నిర్ణయింపఁ బడి
యె. యాదవ పాండవుల రాకయు వారి సంకల్పమును గళ్యాణ మం
డపమునఁ దెలియుటతోడనే యచ్చటివా రందఱు విషాదసంచలిత
మనస్కులైరి. పౌరులనేకవిధములఁ దమలోఁ దాము ముచ్చటించు
కొనుచు నిజగృహములం గూర్చి పోయిరి. మంత్రులు వాసుదేవుని
రాజనీతి తంత్రమునందలి మర్మములు దెలియుటకు యోచనములు
జేయుచు రాజ సమ్మేళమునకుం బోయిరి. దండనాథులు సేనలఁగూ
ర్చ నావశ్యకము లేని మల్లయుద్ధ మేల నిర్ణయింపఁ బడియె. ఇది
యుపద్రవ హేతువే యని నగవఁ బొచ్చిరి. సహదేవుఁడు వాసుదే
వునితోఁ సంధి యొసర్పుమనియు రాజుల బంధముక్తులఁ జేయుమని
యు జనకుని వేడికొని సఫల మనోరథుఁడు కాఁడయ్యెను. అంతఃపు
రాంగనలు రాజునకు వినాశకాలము ప్రాప్తించెనని యుల్లములు త
ల్లడిల్ల నేడువసాగిరి. హంసడిభకులు లేనిలోపమునఁ దనబీరముమొ
క్కవోవునని జరాసంధుఁడు జయమునందు నిశ్చయములేక తల్లడిల్లు
చు శేషించిన రాత్రి నిదురపోఁడయ్యె. బంధింపఁబడిన రాజుల కంద
ఱకు, ముఖ్యముగాఁగళానంద చంద్రపాలజయసేనాదులకు హృదయ
ములు చల్లనయ్యె. ముఖారవిందములు వికసించె. సౌందర్యతిలక

తనభాగ్యము పండెనని పాండవుని జయమును యాదవుని మనోరథ సిద్ధియు నగునట్లు దన యిలువేలుపుల వేఁడుకొనఁజొచ్చె. కోరకుఁ డు కాణభూతిం గలిసికొని మద్యపాన మొసర్చి గంతులు వేయసా గెను. యోగినియుఁ దనపన్నుగడ కడముట్ట నెఱవేఱు నవసరము వ చ్చెనని సంతసించి యెప్పటియట్లు జరాసంధ పక్షము మాటలాడుచు సంతఃపురమున నున్న స్త్రీలకు జరాసంధ విభుఁడె విజయమొందు నని ధైర్యముం జెప్పుచుండెను. రణార్ణవుఁడు గుండెలు పగిలి కటకటా! పీటలమీఁదిపెండ్లి చెడిపోయె. ఇంక వాసుదేవుఁ డాకన్నెను నాకుఁ దక్కనిచ్చునే! నాపాపము పండినది. హా నాతండ్రి! జరాసంధ యని పెద్దపెట్టున నేడువఁ దొడఁగెను. నగరమంతయు ఘూర్ణమా నమహాసముద్రము భంగి మహాక్షోభము నొందె. అంతటఁ బ్రభా తం బగుటయుఁ గాల్యకృత్యములు నిర్వర్తించి భీమసేన జరాసంధు లు మల్లయుద్ధమునకు సిద్ధపడి సభాంగమున కెదురుగినున్న చదున గు తలమునకు వచ్చిరి. మాగధుని మంత్రులు సామంతులు దండనా యకులు నాప్తులు నుచితాసనములఁ గూరుచుండి కృష్ణార్జునులకుం దగుపీఠములు వేయించిరి. అప్పుడప్పుడే ప్రభాకరుఁ డీమల్లయుద్ధము మొదటినుండిఁగూఁ జూడఁ దలంచువాఁడుంబోలె మెల్లమెల్ల నుదయ గిరిశృంగ మెక్కి తొంగిచూడ నారంభించె. భీమజరాసంధులు రంగ స్థలముఁ గొండొరుల కభిముఖులై నిలిచిరి. ఇరుగురును గట్టిన పుట్ట ములు విడిచికట్టిరి. ఇరుగురును కేశపాశములఁ గట్టిరి. ఇరువురును భుజకుటిస్ఫురణంబున దుర్నిరీక్షకులైరి. ఇరుగురు భుజాస్ఫాలనంబున బ్రహ్మాండము ప్రతినాదము జేయఁ జేసిరి. ఇరువురు సింహనాదము న సభ్యులఁ గంపింపఁజేసిరి. అప్పుడు మహోపేతులగు మాగధపాండవు లు పరస్పర జయాభిలాషులై యొకరినొకరు కొడిసిపట్టి పంకించి యట్ట హాసము గావించి యూపుకఱచి తొడచఱచి చేతుల్గానలు కలిపికొని

వలయాకారములుగ భ్రమించి యొండొరులు చిక్కుటకి వీలర
యుచు నెట్టకేలకు శాస్త్రాలద్వయంబు చండంబున గజేంద్రియుగ
శిముభాతి మృగేంద్రిద్వయమట్లు పరిశ్రమసమయఘూర్ణి మానసా
గరయమశిమునోజ నెండు కొండల వడువున దాకి భీకరమల్ల
యుద్ధము నెఱపిరి. అట్లు కాలీక శుద్ధమున బాడ్యమినాడు కయ్య
మారంభ మై పదునాలుగు దినములు పరివర్తిల్లె. జరాసంధుడు
నానాటికిఁ బరిభ్రాంతుఁడయ్యె. ఒకనాఁ డెమ్ములు చూర్ణమయ్యె.
మఱునాఁడు కాయమునఁ గాయములు తోఁచె. మూఁడవనాఁడు నె
త్తురు దోరఁగె. ఇట్లు జరాసంధుఁడు క్రమక్రమముగా క్షీణబలుఁ
డగుటయు భీమసేనుఁడు చెక్కుచెదరక నిలుచుటయుఁ జూచి సహా
దేవుఁడు దివ్యౌషధులును దుఃఖించిరి. కృష్ణార్జునులు వికసితముఖు
లై భీమసేనున కుత్సాహము గలిగించుచుండిరి. చతుర్దశినాఁటి
రాత్రి మహాశ్రాంతుఁడయిన జరాసంధుని భీమసేనుఁడు వాసుదేవుని
యోగమునఁ బట్టి వెన్నెముక పెటుక్కున విఱిచి నోట ముక్కు
న రక్తము గాలువలుగట్ట జగద్భయంకరముగ వధియించె.

---

ఇరువటియవ పరిచ్ఛేదము.

లక్షేరంగున భువన పరిథితపరితిపక్షగజేంద్రి సింహ స్వప్నా
యమానుఁడు సకలక్షితీయ పరిచయతేజోరాశి, వాసుదేవునకుఁ
బెద్దకాలపుఁ బగతుఁడును నగు జరాసంధుని భీమసేనుఁ డవలీలమ్మిం
దించి నిజవిజయంబుఁ బౌరులకుఁ బ్రకటించు తలఁపునఁ గాఁబోలు
వాని మహాకళేబరము నెత్తుకొనివచ్చి పురద్వారమునఁ బాఱవైచి
సింహానాదముచేసి విజయశంఖంబు పూరించి తన్ను బహూకరించు

కృష్ణార్జునులం గౌఁగిలించుకొని మహాసంరంభమున మేను మఱచి మృగేంద్రచందమున రాణించి నిలచె. అంతఃపురకాంతాధ్వానము లుఁ జుట్టము, హాహాకారములును సేవకుల యాక్రందనరావములు ను బౌరుల దీర్ఘనిశ్వాసనినదంబులును బండెనన్న రాజుల యా నందసూచక జయజయధ్వనులును మేదురములై యొకరిపలుకు లొ కరికి వినరానియట్లు చేసె. పౌరు లాబాలగోపాలము సచ్చటికి నచ్చి పడియున్న రాజుం గాంచి యేడ్చువారుఁ బిక్క నిలిచి న భీమసేను మిగిఁటిమి మెచ్చువారు, హా! యెంతవాని కెంత కలిగె ననువారు గద్దదకింపులై నిట్టూర్పు విడుచువారుఁ గన్నీరు చే లాంచలములఁ దుడిచికొనువారు, రాజుగుణములఁ దలఁచువారు వా నికొల్కిరత వానింగొట్టిన దనువారుఁ, గృష్ణుఁ డన్యాయము చేసెనను వారు వాసుదేవుఁడు జగద్రక్షణార్థమై న్యాయమే చేసె ననువారు రాజుల బంధించిన నీతని కేమి యనువారున్నై పలువితములఁ బ్ర సంగించుచుఁబోవువారలకుఁ దొలఁగుచు వచ్చువారికి దారియిచ్చు చు నిసుక చల్లిన రాలనట్లు గుంపులు కూడిరి.

అంతట సహదేవుఁడు బాష్పాకులితలోచనుఁడై వజ్రిరా తుఁడు, రత్నఖోఁటిపు ననుమంత్రులు తమ్ము బట్టి నడిపింప దుఃఖవ శమున నడుగు కదలపంజాలక యెట్టెటో యచ్చోటికి వచ్చి చిర కాల రాజ్యభారము వాయుటకోయన నేలంబడి పెద్దనిద్దురవోవుచు న్న తండ్రికళేబరముం గని దుఃఖముపట్టఁజాలక యాపీనుంగుపైఁ బడి కన్నీటిసోనలచే నాతని రక్తసిక్తమగు మేను దడుపుచు నిట్లని విలపించె. "హాతండ్రి! మహారాజాధిరాజ! త్రిలోకైకభయంకర! ఎంతలేసి మూర్ధాభిషిక్తులను నీయాన దాట వెఱతురుగదా? సక లపృథివీచంబు నీపేరువిన్న గడగడ వడఁకుచుండును. అంతటిదుర్ని రీక్ష్య ప్రభావంతుఁడ వగు నీవు నేఁ డతిదీనముగ ధూళిదూసరమైన

కటికినేల బవ్వళించితివి. అయ్యో! నావంటి యదృష్టహీనునకు ని న్నుఁబోలు బంగారుకొండవంటి తండ్రిదక్కునే! తండ్రీ! రాజ్యాంగ సదుపక్షణ జూడవేమి? వీఁడె వజ్రిరాతుఁడను మంత్రి వచ్చియు న్నాఁడు. కనువిచ్చి చూడవేమి? మాచెలియండ్రి కేమి దిక్కు చెప్పితివి? అనాథయైన రాజ్యలక్ష్మి నాకేల? నీవులేని జగమంత యులేనియట్ల తోఁచుచున్నది. కటకటా! నేనింక శతుర్వీడనైతినే? ఆతేజము నామహాసత్వము నారాజనీతి యెందుబోయె? కృష్ణు న నేకపర్యాయములు పరాజయము నొందించిన యీపక్షిణహస్త మిటు ధూళిఁబడనిచ్చుట న్యాయమే? హా! కేతకీదళమా! మగ ధరాజ్యలక్ష్మికి వైధవ్యము కలుగునని నీవు తెచ్చినవార్త నిక్కువ మయ్యె. హా! యెంతపాపపువేళ నాలేఖవచ్చెనో! తండ్రీ, నీయసమ యమున నాకంధకారము కన్నులఁ గప్పినది. నేను నీతోంటివైభవ మును నేఁటి దురవస్థయుఁ జూచి భరియింపఁజాల" నని బిట్టున వగ చి నేలమూర్ఛిల్లె. వానియాలాపములు విని వజ్రిరాతాదులు దుఃఖిం చిరి. కృష్ణార్జును లిరువుర నేత్రిములనుండి బాష్పబిందువులు గిరిగిరఁ దిరుగఁదొడఁగె. ఇంతలో నేవకు లరుదెంచి మూర్ఛిల్లిన సహాదేవు నకు శైత్యోపచారములు నడిపి వానిం దేర్చిరి. కరుణాసముద్భిడైన వాసుదేవుఁడు కనికరమునఁ జేసి తనమనసు కరఁగి నీరైపోవ వడి నడి సహాదేవుని కడకుఁబోయి వాని దనవిశాలబాహువులఁ నెత్తికవుఁ గలించుకొని సమాశ్వాస వచనములతో నిట్లనియె. "కుమారా! నాకతమున నీవు తండ్రిలేనిబిడ్డవైతివి. అతనింగూర్చి నీవంటిపాజ్ఞుఁడు వగవంబనిలేదు. నీతండ్రి మహావైభవమునఁ జిరకాలము మహీతల మును బాలించి యసంఖ్యాత విక్రమమున ధాత్రీశ్వరులగెల్చి జయ లక్ష్మిఁజేపట్టి యనేకాధ్వరములు నేసి వేలుపులం దనిపి మగటిమిఁ జూపి తుదకు వీరపురుషోచిత మైన పదవి నొందినాఁడు. దుష్కృత

తీవ్రసమును కూర్చిరతయు నుండుటంబట్టి నేనాతని శాసింపవలసె. నామేనమామనే నేను జంపుకొనలేదే! నీజనకుని నిశ్చల మొందించితి నని నన్ను నీశత్రునిగా భావింపకుము. కడసుంజరి యుగ్గిసేనుం జేపట్టితి. నీవు పనాగ్గుడ వగుటచే నాకాప్తుండవు. తనజనకుం జంపెనను కోపిష్ఠంబుం బోదోసి తొల్లి యంగదుడు రాముని చెలిమిం జేసినట్లు నీవును నాసఖ్యమును నెఱపుము. నీకు భయములేదు. నేను నీవాడను. నీతండ్రికి నగ్నిసంస్కారము చేసి పారలౌకిక క్రియలు నిర్వర్తించి పుత్రశబ్దము సార్థకము జేయుము" అనియా దరింప సహదేవుడు [illegible] తండ్రికగ్ని సంస్కారముం గావించె. శవముతోఁ గృష్ణభీమార్జునులుఁ బౌరులును మంత్రులును జని జరాసంధునిఁ గథావశేషుని గావించి వచ్చిరి. ఉత్తరక్రియలు నెఱపి శుచియై పితృఋణము దీర్చిన పిదప వాసుదేవుఁడు సహదేవునితోఁ దండ్రిచే బంధితులైన రాజుల విడువుమని యానతిచ్చె. ఇచ్చిన నాతఁడు తత్క్షణము కళానంద చంద్రపాల జయసేన పృథుక్షులను నుజ్జయనీశ్వర పృథుక్షులగు నన్యరాజన్యులను బంధమోక్షితులను జేసి జగదానందము జేసి వాసుదేవుని దయకుఁ బాత్రుఁడయ్యెను.

పాములవాండ్రి పెట్టెలలోఁ బడిన మహాసర్పములట్లు కత్తెర బోనులం బడిన బెబ్బులులయట్లు బంజరములఁ జిక్కిన పక్షులట్లు నింతకాలము చెఱలోనుండి కృశించి వివర్ణవదనులై యసహాయులై పసనడలి తేజమెడలి కన్నులలోఁ బ్రాణములు నిల్పుకొనియున్న రాజకుమారులు బంధనముల నుండి మోక్షితులై వచ్చి యొక్కరొక్కరుగ వాసుదేవుని చరణారవిందములకు వినయ మెసంగి నమస్కరించి భక్తి మనముల సందడింపఁ జేతులు జోడించి జయజయధ్వానములు సెలఁగ నార్చుచు దమపాణిదాత యగు నాపురుషోత్తమునిట్లని నుతించిరి. "నారాయణా! అచ్యుతా! ముకుందా! మహీ

భారము డీలుపడఁజేయు తలంపున యాదవాన్వయ పయోధిచందుఁడై యుదయించిన వైకుంఠనాయకుండవు. సనకసనందన సనత్కుమారాది నిత్యముక్తులకు నెన్నఁదరముకాని నీమహిమము మే మొనియాడనేర్తుమే? కరుణారసము వెల్లిగొలుపు కేగంటి చూపులు చల్లడన మొట్టిపడు నీవడిన చందికిమండలము మాతాపత్రియములఁబాపె. బంధమోక్షణము భవబంధమోక్షణము నీకుణము మాకయ్యె. తపములు దానములు యజనములు పుణ్యకర్మములుగావించియు వేయిజన్మనుల కయిన నెవ్వని నెంతధన్యులు గాంచఁజాలరట్టిభగవంతుఁడు నారాయణుఁడు మాకయాచితముగదర్శనంబిచ్చె. తల్లులకై మఱుగుబిడ్డలు బిడ్డలకై పగిచు తల్లులు సతులకైకందు పతులు పతులకైసొక్కు సతులు నేడుగదా కలసికొని సుఖించు భాగ్యము నీకటాక్షమున నబ్బె. హిరణ్యాక్షహిరణ్యకశిపరావణ కుంభకర్ణ పరిముఖులఁ దెగటార్చిన నీకోప వహ్ని జరాసంధ మహారణ్యమును భీమునిదేశముసంజేసి కాల్చె. మం కు జరాసంధునిచేత ఘోరమరణము నిప్పించి ప్రాణము లొసంగిన దేవా నమస్కార" మని నుతియించి నిల్చిరి. నుతించిన రాజులందఱం గనుంగొని కృష్ణుఁడు వారి వారి పేరు లరసి దేశములనెఱిఁగి తెలిసికొని యాదరించి కూరుచుండఁ బనిచి గౌరవించి కళానందుఁ జేరఁబిల్చి దగ్గఱఁ గూరుచుండఁ బెట్టుకొని నెమ్మోము నిమిరి "వత్సా! మగధరాజ్యలక్ష్మికి నైధవ్యము, నీకుఁ గళ్యాణము నేకకాలమునఁ గదా జరుగవలయును. అందొక్కటితీఱె. రెండవది చేయించి యిటనుండి యరిగెద" నని చంద్రికాలుం జూచి, పూజ్యుఁడయిన నీవు నీకూఁ తురుపెండ్లి యిచ్చవచ్చినట్లు చేసికొనవచ్చుఁగదా! యని జయసేనుఁ గుశల మడిగి మోక్షీతులగురాజులఁ గళానందునివివాహ మగువఱ కచ్చటనుండఁ బనిచె. చంద్రి

పాలుఁడు తనకూఁతుఁ జూడఁబోయి కౌఁగిలించుకొని యించుకసేపు వగచి యామెందోడుకొని యింటికరిగెను. కళానందుఁడు తల్లికడకుఁ బోయె. జయసేనుఁ డింటికిఁజని మంచము పట్టిన తండ్రికి జీవితాశఁ గల్గించె. తారావతియానంద మేమని వర్ణింతును. అనంతరము వాసుదేవుఁడు కళానందునివివాహ మాపందిళ్ళలోనె జరుపనలతు ననిసహదేవునితోఁ జెప్ప సతఁడు నట్లేయని ప్రయత్నములు చేయుంపఁ దొడఁగెను.

---

## ఇరువదియొకటవ పరికరణము.

వాసుదేవుఁడు గిరినిజప్రకారము బ్రివేశించిన గడియ మొదలు రజూర్ణవునకు శరీరముఁ దొకవిధంబైన కంప ముదయించె. అందు చేతఁ గృష్ణుఁడు తన్నుఁ జూచినమాత్రమునఁ దనపై ఋణములఁ బుచ్చు కొనునని భయంపడి యాతని కంటఁబడక యొదిగియొదిగి తిరుగుచు నాతఁడు దూరమున నగపడినతోడనే భ్రాహ్మణుని గన్నట్టుండాలు నిభంగి నెంతయు దవ్వరుగుచుఁ దనతండ్రి మరణమునకు, సంతక న్నఁ దనవివాహవిఘ్నమునకుఁ జాటుచాటున గుళ్ళిపోయెచ్చుచుండెను. జరాసంధున కగ్గి సంస్కారములు జరుగునాఁడు వెంటఁ జన్నవారం దఱు కూర్చుండినచోటఁ గూరుచుండక వాసుదేవునివలని భయమునఁ దనమిత్రబృందముతో వెలివానివలె దూరమున నొకచెట్టునీడం గూరుచుండి కాలగతి యంత యద్భుతముగ మాఁతినందులకు సంతయుఁ బొక్కఁ జొచ్చెను. సౌందర్యతిలకపేరు తలఁపునఁ బాతినఫు డు మహామోహమును, జరాసంధునినామము మనికిఁ దివిలినతఱి మహాదుఃఖమును, యాదవునిఁ గబళింపున నిలిపినయెడ మహాభయము

ను బొడమి మూఁడును మూఁడుదయ్యములై వానిని బీడింపఁజొచ్చె
ను. కృష్ణునివలని భయముమాట యటుండ వానికిం గొత్త యా
పద యిఁకొక్కటి సంభవించె. మున్ను జరాసంధుఁడుజీవించియున్న
వాఁడు, తనమాటయే శాసనముగఁ జెల్లినదినములలో నిరపరాధు
లపై నేరములు గొండెములుచెప్పి పెక్కుగొంపలుదీసి యనేకుల
ప్రాణములు తీయించినవాఁడగుట నట్టివాండ్రిండ్లు మున్ను రాజు
నకోడి నోరెత్తలేక నేఁడు తమప్రాతపగలు రవులఁజేసి, కసి దీర్చు
కొనఁ దలఁచి రణార్ణవుఁ డొంటరిగాఁ జిక్కునేని తుదముట్టింతమని
ప్రతినలు గైకొనిరి. ఆశపథములు విని రణార్ణవుఁడు భయమ్ము
మున్మ్రుంగలుగాఁగ నిలు వెడలక, లోననెవ్వర్నైన బలాత్కారము
నఁ బ్రవేశించి చంపుదురోయని రాత్రులు నిదురింపక యన్నము
హితవుగఁ దినక వెనుక నొనర్చిన పాపముల ఫలముగ మనసు చిం
త యను నిప్పులు బొర్లుచుండ నొకవిధమైన భూలోకనరక మనుభ
వించు చుండెను. మునుపటిరాజు జీవించియున్నపుడు వానికి జడిసి
రణార్ణవునికి సర్వసమ్మానములు నెఱపి గావించిన మంత్రిసామంత
దండనాయకాదులు, పౌరులు నేఁడు వాడువచ్చి యెంతసేపువేచియు
న్న దర్శనంబీయక, యిచ్చిరేని మాటలాడక, యూడిరేనిఁ దత్క్షణమ
వాని సవల కంపి తమకుఁ గలతిరస్కారభావముం బ్రకటింపసాగిరి.

తండ్రి కుత్తరలక్రియలు దీర్చి సహదేవుఁడు శుచియైనవెనుక
రణార్ణవుఁ డాతనిజూడఁబోయి రాజమృతికి వగచి పరినంగవశ
మున వానితో నిట్లనియె. "అయ్యా! మనమిరుగురము నన్నదమ్ము
లము. నీతండ్రిగారు నాకర్ధరాజ్య మొసఁగుదుమని వాకుర్చినాఁడు.
నాసాయము నీకుండుట నీరాజ్యమునకు శ్రేయస్కరము. నాకుమం
త్రిపదము దయసేయుము. అది యటుండఁ దండ్రి తలపెట్టినపని
గొడుకున్నిర్వర్తించుట పితృభక్తి గలవానికి ధర్మముగదా! నావి

వాహము మీయప్ప తలపెట్టి యదిముగియకమున్న నాభాగ్యలోప మున వాసుదేవునిమాయఁ బడిపోయె. కావున నీవు సౌందర్యతిలక ను నాకిప్పించి పెండ్లిసేయింపవలయునని ప్రార్థించెదఁ" నని యిం క నేమోమో చెప్పఁబోవుచుండ నాపలుకు సహింపక సహాదేవుఁడు కోపోద్దీపితవదనుఁడై "యోరిమూర్ఖుఁడా! కులహీనుఁడవు నీవు నా తమ్ముఁడవా? నీకర్ధరాజ్యము మాతండ్రియిచ్చునుగా! నీకోరిక లింత దూర మున్నవని యెన్నఁడెఱుఁగ. నీకు మంత్రిపదము కావలయు నా! నిన్నుమంత్రిం జేసికొనుట పూగొంతుఁ గోసికొనుట. నీసాయ మపేక్షించుట కొరవితోఁ దలఁగోకుకొనుట. సత్యములేని నీనాలుక కతమునఁ గాదె సత్పురుషులు బండెలఁబడిరి. నీకతమునఁగాదె మా కు మావారికిఁ బలుసిలుగులు సంభవించె. నిన్నుఁ జేశమునుండివెడల నడుపక నిలుపుటయే మహోపకారము నీప్రాణము తీయకుండుటయే నీకుఁ గళ్యాణము పోలక పొమ్మ్ము చాలుచాలు" అనవుడు రణా ర్ణవుఁడు భయంపడి చిన్నవోయిన మొగముతోఁ గనుదోయినుం డి బాష్పములురాల నేడ్చుచు మాఱుమాటాడక యింటికింజనియె. కళానందుఁడు తల్లిఁ గలిసికొని, సౌందర్యతిలక తల్లిదండ్రులంగలిసి కొని తమవివాహముహూర్త మెప్పుడెప్పుడని తమముచ్చటలు మనసులోఁదలఁచుకొనుచు నవ్విళ్ళులూరుచు గడియ యేఁడుగాదినము యుగముగాఁ గడపుచుండిరి.

జరాసంధుఁడు మృతినొందిన నాఁటిరాత్రియె మోగిని యం తిపురముఁబాసి యదృశ్యమయ్యె. కోరకకాణభూతులు తమతమగు డ్డియు మూఁగయుఁ దమ్ముఁవిడిచిపోవ యథేచ్ఛముగా నగరమంతయుఁ దిరుగసాగిరి. పౌరులు కొండఱు వారిం బిలిచి మీయంగవైకల్యమె ట్లుపోయెనని యడుగ వారు భగవంతుఁడగు వాసుదేవుఁడు మాపై న్యముఁజూచి మావైకల్యము దొలఁగునట్లు వరమిచ్చెననీ యుత్తర

ముచెప్పిరి. జయసేనుఁడు బంధనిర్ముక్తుఁడై మనోవైకల్యవిముక్తుఁడై యిఁటికరిగెనేకాని తారావతింగూర్చిన యనుమానము వాని మనసునుండి పాయకయ్యె. జయసేనుఁడు కళానందుఁడు మిత్రులగుటంజేసి బంధముక్తులై సమ్మునాఁడు కలిసికొని తమతమ కష్టసుఖముల కుఁ గారణములు చెప్పుకొనుచుండఁ బ్రసంగవశమున జయసేను డిట్లనియె. "మిత్రుఁడా! ఏవిధమునఁనో నే నెఱుఁగను గాని మా యిఁటికి మొగలియాకుఁ బూకటి రాజలేఖ తెచ్చె. దానిని నాకడ నుండి దొంగలించి యెవ్వరో రాజునకిచ్చిరి. నే నాకుట్రలో నున్న వాఁడ నని రాజు నన్ను బంధించె. అందు జరాసంధమరణము సూచింపఁబడుటచే నాతని కలుక వోడమి యట్లు చేసె." అని సవ్వడి చుఁ గిళానందు డిట్లనియె. "మిత్రమా! ఆజాబు సౌందర్యతిలక నిమిత్తము నేనే వ్రాసితిని. పూలవర్తకుఁడైన రోహణకున కిమ్మని యొకసన్నాసి కిచ్చితిని. అతఁడు రోహణకునకిచ్చె. వాఁడు చానిని బూలచెండులోనిమిడ్చి సౌందర్యతిలకదాసియగు నాగవల్లి కిచ్చె. అదిదాని సెవ్వనినో విక్రయించినపటఁట. కొనినవాఁడుదానిని మీదాసి కీయఁబోలు. అది రణార్ణవుఁడు మాయింటనుండిదొంగిలించుకొనిపోయి రాజున కీయనోపు. ఇదియెల్ల నిక్కమని నాకుఁదోఁచెడు" నని చెప్ప జయసేనుఁడు సంతసించి తెలివొందిన మొగముతో మిత్రుని వీడ్కొని గృహమునకుఁ జని తారావతింబిలిచి "సుందరీ చిరకాలమునుండి నామనసునఁ బీడించుచున్న యనుమానము తీఱె. అకలంక చరిత్రవైన నిన్ననినమాటలకు నన్ను సైరింపుము. మొగలియాకు చరిత్రమంతయుఁ దెలిసినది సుమీ" యని కుమారు రాజసేను నెత్తి ముద్దాడి రాజలేఖ నూరార్చి కడుసుఖముగ నుండెను. కృష్ణుఁడు సహదేవుఁడుఁ గూరుచుండి యానాఁడు రాత్రి మాటలాడుచుండఁగ నెవ్వఁడో యొక సేవకుఁడు కడువేగమున వచ్చి

వారియెదుట నిల్చెఁ. దీపముల వెలుఁగునఁ వాసుదేవుఁడాతని నానవా లుపట్టి "యోరీ! కుశీలవా! యెప్పుడు వచ్చితివి? పాప మాయిందు మతి వార్త లేమి? దురాత్ముఁడైన శిశుపాలుఁడామెను బలాత్కార మునఁ బెండ్లియాడెనా?" అని యడిగెఁ. అమ్మగుటయు వాఁడు వినయ మునఁ జేతులుజోడించి యిట్లనియె. "దేవా! దేవరవారి వేగులవాఁడు కుశీలవుఁడు బ్రదికియుండ నంతమాట పుట్టునే? సోమావతిం జూడ వలయునని వంకబెట్టి చందనపురమున కామెయు నేనును బోతిమి. అది నిజముకా వగచి శిశుపాలుఁడు మమ్మునిపె. మేము చందనపుర మునకుఁ బోక ద్వారకానగరమున కరిగితిమి. అట దేవరవారులేరని యింద్రప్రస్థమున కరుగ నచ్చటను మీరు లేకనికి నేనిందువచ్చితిని. ఇందుమతిని యుధిష్ఠిరు మహారాజుగారు సగౌరవముగ నందు నిలిపి కడు జాగరూకతతోఁ జూడవలయునని ద్రౌపదీదేవిగారి కప్పగించిరి, ఆమె యటఁ గుశలియై యున్నది." అని విన్నవించుకొన్న కుశీలవు నించూచి నందకుమారుఁడు చిఱునగవువెలయ "నవురా! నీవెంతకయి నం దగుదువురా! మంచిపని చేసితివి. నీవీశుభవర్తమానము కరభ మహాముసీంద్రునకుఁ దదాశ్రమమునకుం బోయి విన్నవించి యట నుండి యింద్రప్రస్థపురమునకుఁబొమ్ము." అని యానతిచ్చెను. కుశీ లవుఁడు రెండడుగులు సాగిపోయి మరలవచ్చి "దేవా! చెప్పమఱచి తిని. ఆయిందుమతి ద్వారకలోఁ నున్నపుడు మీకు దగ్గఱచుట్టము బ్రిద్యుమ్ననకుంభాల్యన్నే హితుఁడునగు మన యశోధరునిపై జిత్త ము నిల్పినది. అతఁడు నీమెం జూచిన దాదిగ మదనబాణపీడితుఁడై యున్నవాఁడు. మీఁద దేవరచిత్త" మని మునివియొనర్చుకొని తనదా రింబోయె. అంతలోఁ గారాగృహాధికారివచ్చి సహదేవుని కంజలి యొ నర్చి నిల్చియిట్లనియె. "మహారాజా! తండ్రిగారు కొన్ని నాళ్లక్రిందట నిర్హేతుకముగ భిక్షుఁజేసుకొను ముసలివాని నొక్కని వాసుదేవు చా

రులలో నొక్కఁడనితలంచి బాధించిరి. చెఱసాలలోనికివచ్చినదాదిగ వాఁడు రోగపీడితుఁడై యొక్కముహూర్తము కిందట మరణము నొందినాఁడు. సెలవయ్యెనేని యగ్నిసంస్కారముఁ గావించెద" మని చెప్పి సహదేవుఁ డించుక విచారించి దిక్కుమాలినవానిఁగూడ మాతండ్రి బంధించి చంపెఁగా! వాఁడు మతిలేనివాఁడు. నిరపరాధుఁడు. పాపమని జాలినొంది వానిదహనమునకు సెలవిచ్చెఁ. పౌరులామరణవార్త విని యాబాలగోపాలము వగచిరి.

మఱునాఁడు చంద్రపాలుఁడు మహూహూర్తికులఁ బిలిపించి కుమార్తె వివాహముహూర్తము పెట్టించి ప్రయత్నము సేయందొడఁగెఁ. రణార్ణవునకు సౌందర్యతిలకకు మున్ను జరాసంధుఁ డెచ్చటఁబెండ్లి సేయనిశ్చయించె నాచోటనెకళాసందని వివాహముగూడనెఱపుమని వాసుదేవుఁడు చంద్రపాలున కానతిచ్చెఁ. అతఁ డందుకు సమ్మతించె. సౌందర్యతిలక సర్వవిధముల సంతోషితస్వాంతయైయుండి తనచెలిమికత్తెయగు నాగవల్లి తలఁపునకు వచ్చుటంజేసి రాగలతికతో నాలత కూన యిట్లనియె. "ఓసీ! ఈసమయమున నాగవల్లియున్న నెంతబాగుండునె! మొదటినుండియు మూయిరువుర సమీపము నదియెంత మనసుపడి కోరెనో యంతదవ్వయి పోయె. మొగలియాకు దొరికెంగాని దానికై పోయిన నాగవల్లి రాదయ్యె" నని యించుక గంటఁదడి వెట్టి తమచెలిమి కారణము, నాగవల్లి మాటలసొంపు, దానిచమత్కృతిఁ దలంచి వగవసాగెను. ఆమెంజూచి రాగలతికయు వగచి యూరకుండుమని యూరార్చి కన్నీరు గొంగఁదుడిచెను.

ముహూర్తము సమీపించుచుండఁ గళానందుఁ డానందసాగరమునఁ దేలె. రణార్ణవుఁడు దుఃఖార్ణవమున మునింగె. పౌరులందఱు మహోవందభరితులైరి. వివాహమునకుఁ బూర్వమునఁ జంద్రపాలుఁడు కూఁతుఁ బెండ్లికూఁతుంజేసి చుట్టముల నెచ్చెలుల నావ్తులఁ

బిలిచి విందొనర్చె. నాటిరాత్రి సౌందర్యతిలకయు రాగలతికయు మేడపైఁగూర్చుండి పెండ్లిముచ్చట లాడుకొనుచుండ వడినడి మేడమెట్లు లెక్కివచ్చి యొకపడఁతుక వారి కట్టెదుటనిల్చె. ఆనెలంత లాపడఁతుకఁజూచి నాగవల్లి నాగవల్లియని పిలిచి యిరువ్రుసును లేచి యొకమాఱె దానిం గౌఁగిలించుకొనిరి. అద్భుతానంద రసములనలన నుదయించిన పారవశ్యత యొకయింత తమ్ము విడిచిరపిదప శరీరములు తెలియుటయు బ్రీతికి ప్రాణములతోఁ వచ్చితివేయని రాగలతికయు, నింతకాల మెందుంటి వేమి పాటుపడితివి, నాకతమున నీకెన్నిచిక్కులు సంభవించెనోగదాయని సౌందర్యతిలకయుఁ బలుకరించిరి. నాగవల్లి వారినిద్దఱఁ గూర్చుండఁ బనిచి నేను సుఖముగ నున్నదాన, కష్టము లంతగాఁ బడలేదు. పడినవన్నియు సార్థకములయ్యె. ఇంతకును మొగలియాకు ద్వారకెనో లేదో యని యడిగెను. ఆమాటకు రాగలతిక యిట్లనియె. "పాప మాయోగిని కటాక్షమున మొగలియాకులభించె. ఎవ్వఁడో జాతవేదుఁడను నాతని సహాయముఁ బనకళానందుఁడు బ్రతికెనఁట! వారిరిద్దఱుఁ బెండ్లికి వచ్చిన సంతోషముగ నుండును." అనుటయు నాగవల్లి యిట్లనియె. "ఆయోగిని మీకుఁ బరమోపకారమొనర్చె. జరాసంధునియొద్దనుండి మాయోపాయమున మొగలియాకును ముద్దుటుగ్గిముఁ దెప్పించి రణార్ణవుని భంగపుచ్చి యాకుమీకుఁ బంపి యుంగరము జాతవేదునకిచ్చి పంపె. వాఁడది గైకొని శిశుపాలునికిం జూపి జరాసంధుఁడు కళానందుఁ దోడితెమ్మనెనని బొంకి యాయంగుళీయక మానవాలుచెప్పి నీప్రాణవల్లభు నీవలకుం దెచ్చికూడ శిశుపాలుఁడు పంపిన సేవకులనండఱ నర్ధరాత్రమునఁ బులిపులియని భయపెట్టి పలాయితులంజేసి కళానందుని ద్వారకకుంగొనిపోయి మరల నిటకుంబంపె. అచ్చట నిందుమతియను కన్యకకుఁగూడ హాని లేకుండ జాతవేదుఁడు హేమావతీవ్యాజమున శిశుపాలునికంట దుమ్ము

గొప్పది. అయిందుమతి యిప్పుడిందర్పిస్తమున నున్నదట" అనియూ మె చరిత్రముకూడ వారలకుం జెప్పెను. ఆచరిత్రములకు వారాశ్చర్య మొందుచుండ నాగవల్లి మరలనిట్లనియె. ఈవిషయమున యోగినికి జాతవేదునకు నందనందనుఁడు సాయమై వేగులవాండ్రిగు కోరక కాణభూతులను యోగినికిని, గుఱిలవుని జాతవేదునకు సాహాయ్యము గానంపె. యోగిని నీకుఁ గేతకీదళమిచ్చుటయే కాక మఱియొక మహోపకారము గాఁచెఁ. మొఱటి దినమున నిన్ను రణాగ్రవుని కిచ్చి పెండ్లిసేయ సర్వప్రయత్నములు జరగెఁగదా! ఆనాఁడు కళ్యాణమంటపముఁ దగులఁ బెట్టించి వివాహమాపినది యోగినిగాక యె వ్వరను గొంటివి? అడియొక టసనేల? ఇంక వేయిపనులు నామె చేసెను. ఓవియెల్ల నింతకుమున్ను కిళాసంపని కెఱిగించి యాతని నానంద సముద్రిమున ఁ దేలించితిని. జాతవేదుని దలంచి యాతఁడు సమస్కరించి తలపాగిణయిఁ నాతని కీయ సిద్ధముగ నున్నవాఁడు సుఁడీ" యని చెప్ప సౌందర్యతిలక యద్భుతమునొంది మనసున భక్తియు విశ్వాసమును బెల్లుబ్బి పైకిరా జేతులు జోడించి యిట్లనియె. "అమ్మా! భగవతీ! యోగినీ! నీవు మాతల్లివి. నీఋణము నా శరీరము కోసియొసఁగినఁ దీఱునే? ఎంతలెంతకష్టములు నానిమిత్తమై పడితివి. అహహా! జాతవేదా! నాకు నిజముగ సోదరుఁడవునీవె. నీవను తెప్పమూలముసఁ గదా పాణిశేశ్వరుఁడు శిశుపాలుఁ డను సముద్రిమును దాటుట. నాపాలి దైవములు గదా వారిరువురు. ! నాగవల్లి! ఇంత కాలము నీ వెందుంటివే" యని పలికి యూరకుండె. రాగలతికయు నదియేమిచెప్పునో యని చెవి యొగ్గి శ్రద్ధతో వినుచుండ నాగవల్లి యిట్లనియె "ఇంక నిజము దాపనేటికి మీకుఁ దెలియఁజేయకుండవున్న - సంతోషము పొంగి తనంత హృదయముపట్టక వెలికివచ్చుచున్నది. అంతంత యద్భు

తములుజేసిన యోగినినినేనె. కళానందుని విడిపించిన జాతవేదుడ నునేనె. ఇందుమతిని గట్టెక్కించిన హేమావతిని నేనె. ఇపుడు మరలవచ్చిన నాగవల్లిని నేనె. నేను నేనే యుని చెప్పి తలవంచుకొని కూర్చుండెను. రాగలతికయు సౌందర్యతిలకయు నామె పలుకులు సమ్మతములయునో లేనో యెఱుఁగక నిశ్చేష్టులయి యుండిరి. నాగవల్లి వారి నైఖరింజూచి "అమ్మా! నాఁడు నేను నీ యెదుటఁ బ్రతిజ్ఞచేయలేదా? ప్రతినలో నున్నదానికన్న నెక్కుడు కార్యములు నివర్తించి కృష్ణునితో నాలోచనము సల్పి, శిశుపాలుని భంగపెట్టి, రణార్ణవుని మోసపుచ్చి, నీప్రాణములు దక్కించి నీహృదయేశ్వరునుసుఖులు రక్షించి కేతకీగళము నీకిచ్చి కృతార్థురాలనైతి. ఇది గో జరాసంధుని ముష్టుటుంగరము చూడుఁడీ" యనిమ్రోదవైవ వారదియెత్తిచూచి కథయంతయు నిజమని నమ్మిరి. సౌందర్యతిలక తన నెచ్చెలిపై యింతింత యనరాని మక్కువయు విశ్వాసమును జూప దానిం బిగ్గఁ గౌఁగలించుకొని "చెలీ! నానిమిత్తము నీకెన్ని కష్టములు గలిగినవి. నిజముగ నీకు వేయిసంవత్సరములుపనుక దానినయ్యుఁ దీర్పఁజాల. మగవారలయిన నిర్వహింపరాని దుర్ఘటకార్యముల సవలీల నిర్వహించితివి. నాప్రాణము నీయది. యర్థము నీయది. నీవ నాదైవము" వని నుతించియూరడించె. అనంతర మందఱు బహుసల్లాపములు జరపి నిద్రించిరి.

---

## ఇరువదిరెండవ ప్రకరణము.

అంతట సకలజనానందకరముగఁ బ్రభాతమయ్యె. సహదేవ మహారాజు తానొకపల్లకిపుచ్చుకొనఁగను సకలాలంకారములు చేయించి

బంగరుటంబారి వేయించియుండుఁ బట్టుపరుపులు పఱపించికళానందు నందెక్కమనియె. మున్ను దుర్గంధభూయిష్టమయిన ముసలియేనిక్కపై నెక్కిదీనాననుఁడయి తిరిగినపీథులలోనె విలాసవంతుఁడయి సుంద రాననుఁడయి పెండ్లికొడుకయి దివిథోఁ బారులు వెంటరా నూఁదేగి కల్యాణమంటపమునకు నచ్చెఁ. అందు సహదేవమహారాజును, యా దవ పాండవ సింహములును సకలమంత్రులు, సామంతులు, దండనాయ కులు, పరిచారకులు, దాసదాసీజనములు, బ్రాహ్మణ క్షత్రియ వై శ్య శూద్రాచారకులు, విద్వాంసులు, వైణికులు, గాయకులు, నటు లు, చుట్టములు, నెచ్చెలులు, నాప్తులు, సండఱుఁ దత్తదుచితాసన ములఁ గూరుచుండి వివాహ మహోత్సనముఁ జూచుచుండిరి. రాగ లతిక నాగవల్లి మొదలగు చెలిమికత్తెలు, వేరంటాండ్రు ముత్తయి దువులు వెంటరా సౌందర్యతిలక సిగ్గునఁ దలనంచుకొని సకలభూష ణశోభితుఁడై సాక్షాన్మన్మథుని వడువున భాసిల్లు మగనిసోయగము గ్రేగంటిచూపులఁజూచి తనియుచు వివాహమంటపముం బ్రవేశించె ను. కళానందుని చూచుక్కలు, మనసు, ప్రియురాలివశముగా మీను మన్మథవశముగా హస్తములు పురోహితుని చేతికిచ్చి కీలుబొమ్మలా గున నాతఁడు చేయించుచ్చై వారాధనలు చేసె. అందఱియెదుటఁ జంద్రపాలుఁడు పసిఁడి పళ్ళెరమందుఁ గళానందుని పాదారవిందము లుంచి తనభార్య కనకకలశముతో నిర్మలోదకము బోయఁ గడిగి సాలంకృతకన్యాదానముఁజేసి ధన్యుఁడయ్యెను. కళానందుఁడు సౌంద ర్యతిలక పాణిగ్రహణముచేసి యన్యోన్యకరస్పర్శనమువలన నానం దపారవశ్యము నొందిరి. అనంతరము ధారుణీదేవియుఁ జంద్రపాలుఁ డు నానందభాష్పములు విడువ వారిరువురు ముత్యాలతలబ్రా లొం డొరులమీఁద నొకరినిమించి యొకరు పోసిపోసి రూపలావణ్యముల వయోవిభవములఁ విద్యాగుణములఁ బరస్పరానురాగముల నొకరిపొ

కరు తగియున్నకతనఁ గొడుకుం గోడలింజూచి ధారుణీదేవియుఁ గూఁ
తునల్లునిజూచి చంద్రిపాలుఁడు నట్టివియ్యములంజూచి సకలపౌరజన
ములు, వారింజూచి కృష్ణభీమార్జునులును ండడుంజూచి సహదేవ
మహారాజును సంతసించిరి. ఆమ్మెదుదినము లు వచ్చినవారెల్లరు
నాటలు, పాటలు, నృత్యములు, వాద్యములు చూచి విని సంతసించి
విందు లారగించి వధూవరుల దీవించిరి. అనంతర మాదంపతులకు
సంధానమహోత్సవము జరిగె. మదనారాతికైనఁ గోరిక లుడయిం
పఁజేయునట్లు సింగారించి. యంతిపురముమేడపై గదిలోనం బ్రవే
శించి యాదంపతులు పూవుసెజ్జల మేనులుచేర్చి చిరమన్మథాగ్ని చ
ల్లబడునట్లు పన్నీరు మంచిగంధము మేనులంజల్లి పూసికొని మనస్సు
వచ్చినట్లు కన్నులకఱవుదీఱ నొండొరులఁజూపములం జూచికొని చి
రకాలవియోగజనితకంపమువోవ బిగియాఱుకౌగిళ్ళ ననఁగిపెనఁగి
యెడలేని ముద్దులం దనిసితనిసి మహాభోగసౌఖ్యములం దేలి మదన
సామ్రాజ్య మనుభవింపఁ దొడంగిరి. ఆగాటంపుమక్కువ లాతని
వోనికోర్కు లాకారణములేని యలుక లానిలుకడలేనిపట్టుదల లా
సింగారపుంబండెము లాచిత్రిపిసంగము లాహాయలులు వర్ణింప
సమకట్టుటకన్న ననుభవింపుఁడని వారి నొంటరిగ విడిచి యూహిం
చుకొమ్మని చదువరుల విడిచి యనంతరకథాకథనమునకుఁ బోవు
టుచితము.

మఱునాఁడు వాసుదేవుఁడు భీమార్జునులతోఁగూడ ఒయనమై
తేన్నునప వచ్చిన సర్వజనమును వీడ్కొని కళానందునిచేయి స
హదేవునిచేతికిచ్చి యప్పగించి చంద్రిపాలుని సన్మానించి సహదే
వుం గవుంగిలించుకొని రాజనీతి నేర్పి ప్రజనుల నప్పయిచ్చి రా
జభక్తిబోధించి, భీమార్జునసహదేవులకు సభ్య ముండన నొక్కొ
చెప్పి జరాసంధు రత్నకాంచనమయమైన తేరుపై నెక్కి వెడలెబం

ధర్మోత్సాహితులైన రాజులు వారివెంటఁజనిరి. అట్లు బయలుదేఱి గోపాలుఁడు భూపాలక పరివారముతో నింద్రప్రస్థముఁజేరి తమరాక మున్నె యుధిష్ఠిరునకుఁ దెలుపుమని కోరకకాణాభృతుల సంపె. యుధిష్ఠిరుఁడును మహానందమున మఱుఁదినిదమ్మునిని నెదురొక్కాని వారలదీవించికవ్వఁగలించుకొనిజరాసంధసింధురముందెగటార్చినయాద వసింహబుద్ధిబలమును భాండవసింహభాహుబలమును, సగ్గించిగిరివ్రజ పురవిశేషములంజెప్పుకొనుచునాదినముం గడపిరి.మఱునాఁడుయదుకుం జరముయుధిష్ఠిరుఁజూచియిట్లనియె. "రాజేంద్రా!చేయఁదగినపనిఁజేసి తిని. ఈజగత్కంటకుఁడు తీరుటచే నిఁకశేషపాలాది శత్రివ్రులు నాచేతిలోనివారు. నీవింక రాజసూయము నారంభింపుము. నీ సలువురు తమ్ములనలుదిక్కులకు దిగ్విజయార్థమంపుము.జరాసంధబంధితులైన రాజులు మానవలన ముక్తులయిరి. వీరల వీరిదేశముల కనిపి రాజసూయమునకు రమ్మని యానతిమ్ము. యజ్ఞమునకుం దగుచోటు లరసి శాలలు నిర్మించి సంభారముల సమకూర్చి బ్రాహ్మణులను జుట్టములఁ బిలువనంపి సిద్ధముగ నుండుము. ఇందుమతిని నాతోడం దీసికొని పోయెదను. మేమందరము మరలనచిరకాలమున నచ్చెదము మాకు సెలవొంగు"మని వీడుకొని ద్వారకానగరమునకుం జని పుర జనులెదురొక్కానిగారవింప నగరుజొచ్చి రుక్మిణిం బిలిచి యిందుమతిం జూపి "దేవీ! ఈబాలిక కొన్ననాళ్ళ క్రిందట నిటకువచ్చియున్నపు డామె చరిత్రము నీవు వినియె యుందువు. ఈమెకాఁపుతము గిరివ్ర ఒము కాని యిచ్చట నే నరసినంతవఱకు నీమెచుట్టములే లేరు. కా పున నీమెను మఱబలఁగముల్లోఁ గలిపికొనవలయును. మనయశోధరు చిత్తము దీనియందు హత్తినదట. వీరలకు వివాహమొచ్చుటఁ జేయ నలయు" అని యిందుమతిం జూచి "బిడ్డా! నీకు వగవకుము. నా చుట్టము వైతివి. నీకు రుక్మిణితల్లి, నేను జనకుఁడను. " అని యూఱ

ర మొలుకుపలుకుల నామె కభయ మొసఁగి మఱునాఁడు కార్తాం తికులరావించి సుముహూర్తము నిర్ణయించె. అనంతర మొక్క పుణ్యదినమున నిందుమతీయశోధరుల వివాహమువైభవముతో వాసుదేవుని నగరుననే వర్తిల్లె. యదుభోజవృశ్ణులు రాజబాంధవ మేతులై మహోసంతోషముతో నాదినములు గడపిరి. కరభమహా ముని యుద్వాహమునకువచ్చి యిందుమతికిఁ గలిగిన కష్టము లకు వగచి యామె నాలింగనముజేసికొని దీవించి యాపెండ్లిదినము లందుండి మరల నాశ్రమమునకుఁ జనియె.

అటులయుధిష్ఠిరుఁడు బంధుమోక్షితులై న రాజులందఱతమ దేశము లనిపి భీమార్జునసహదేవులు దిగ్విజయముజేసి రాజు లగెల్చి ధనరాసులం దెమ్మని పంచె. ఆవీరచతుష్టయము చతు స్సాగరములనడుమనున్న సకలదేశములకు సేనానాయకులై యరిగి మూర్ధాభిషిక్తులనోడించి కప్పములందగ్రహించి ధనసంచయముం గూ ర్చుకొనివచ్చి ధర్మజుపాదారవిందము లర్చించి కృతకృత్యులైరి. అనంతరము యాగము నిమిత్తముగచ్చు సకలసామంతమహీపాలు రకు నివాసయోగ్యములగు ననేకగృహములకు బసులకు గుట్టము లకు నరదములకుఁ దగు పందిళ్ళను, సేవకులకు దాసదాసీజనములకు ననుకూలములగు నిలయములను, జుట్టములకు నెచ్చెలులకు సౌఖ్య దాయకములైన మందిరములకును, నాటపాటలకు వేడుకలకుఁ దగు తావులను, బ్రాహ్మణోత్తము ల స్నానపానజపహోమాదుల కను కూలములగు పవిత్రపరిదేశములను. యాగము నిర్వర్తింపఁబడుట కు శాస్త్రోక్తపరికరము బహువిధాగారములును, సైన్యములు వసి యించుటకు విశాలపటకుటీరములును, బ్రాహ్మణభోజనములకు వం టలకు విరివిగాఁగల పర్ణశాలలును నిర్మింపఁబనిచి యుధిష్ఠిరుఁడు చుట్ట ములు, స్నేహితులు బ్రాహ్మణులఁ దక్కిన రాజలోకంబులఁ బిలువ

నంపె. వేదములవతఁంచినట్లు షడంగములు మూర్తులు గైకొ
న్నట్లు శాస్త్రము లాకారములు దాల్చినటుల వసుమతీచక్రమునఁ
గల బ్రాహ్మణులు యాగము నిర్వర్తించుటకు ఋత్విజులు సధ్వ
ర్యులు నుద్గాతలు నుపద్రష్టలు హోతలు మొదలగువారు నరుదెంచి
రాజుచే సన్మానింపఁ బడిరి. శిఖండిద్రుష్టద్యుమ్న ప్రముఖ కుమా
రులతో ద్రుపదుఁడు రాఁ బాంచాలదేశము వారెల్లరు తరలివచ్చిరి.
ఉగ్రసేన వసుదేవ బలదేవ సాత్యకి సంకర్ష ణాకూరప్రముఖు
లగు వృష్ణులను సాంబప్రద్యుమ్నాది కుమారులను యశోధరాదిబం
ధువులను, రుక్మిణి, సత్యభామ, జాంబవతి, మిత్రవింద మున్నగువా
రును వారిలో నిందుమతియు వెంటరా వాసుదేవుఁడు బయలుదేఱిన
వారితో, ద్వారకానగరిమంతయు వచ్చె. భీష్మబాహ్లీక సోమదత్త
భూరిశ్రవాదులగు కురువృద్ధజనులతోడను, గృపద్రోణాశ్వత్థామల
తోడను, దుర్యోధన దుశ్శాసనాదికుమారసంతతితోడను, కర్ణాది
యాప్తవర్గముతోడను సింధుగాంధారరాజప్రముఖులగు చుట్టముల
తోడను ధృతరాష్ట్రుఁడు వెడల హస్తినపురిమంతయు వెడలివచ్చె. క
ళానందాదులతో సహదేవ మహారాజును, జరాసంధమరణమునకు
నిందుమతి వివాహమునకుఁ జంతించుచు శిశుపాలుఁడును సకలమహీ
మండలమును వచ్చి యింద్రప్రస్థపురముఁజేరి యుధిష్ఠిరునిచే సన్మా
నమునొందిరి.

వచ్చినచుట్టములను స్నేహితులను నాయాకార్యములందు ని
యోగించి ధర్మరాజు రాజసూయము జేయుటకు ద్రుపదరాజకన్య
తో దీక్షవహించె. బహువిధాద్యహోమము స్వేలుపులం దనియిం
చి, షడ్రసోపేతాన్నముల భూసురులం దృప్తినొందించి సన్మానము
లరాజుల నర్మదితాంతరంగులం గావించి దానముల. నేలవేల్పులదరి
ద్రదశ బాపి బహుమానముల మిత్రుల్లఁ జుట్టముల సంతోషింపఁ

జేసి, యామహారాజు జన్నము నేయుచుండె. పవిత్రమంత్రవాద ములు, బాహ్మణాశీర్వాద నినాదములు బహుజనులమాటలరొద లు, వందిమాగధవై తాళికుల యభివాదములు బ్రహ్మండములునిం డె. ఆసమయమున, లోఁబడిన సామంతులు, నటకురాని రాజులు, న రివెట్టని ధారుణీశ్వరులు, మొక్కనిభూపాలురుఁ దనియనిబీదలు, దా నములొందని భూసురులు, సంతసింపనివారుఁ గానరారైరి. ఆయజా తశతుర్థీ ఘాసమయమున దీపకళికలంబోలె ధగధగవెలయు బహు రత్నయుక్తాలంకారకిరీటము మస్తకమునలంకరింప హారకేయూరాది భూషితుఁడయి నిజకీర్తియుఁబోలె భాసిల్లుదువ్వలువలఁ దాల్చి యి రుగడల భీమార్జునులు ధవళచామరములిడ నకులసహదేవులు ఛ త్రిములనిడ సాత్యకిధృష్టద్యుమ్నులు సమస్తమూర్ధాభిషిక్తుల నామ ధేయకీర్తనములతో మొక్కింప వారికిరీటమాణిక్యకాంతులు తన యకుగుఁ కెందామరిలయపుణకాంతులనినుమడించి సీరాజసమొసంగ వివిధదేశాగతులు వినయసంభరితులై యర్పించుకానుకలు, కట్నము లు, రతనములు, ధనసంచయము శిరఃకంపములఁ గ్రేకంటిచూపుల మన్నించుచు సర్వబంధుజనము మహాసంతోషమొంద స్నేహితులు ప్పొంగఁ బొంచాలుఁడు కూతునల్లుండుఁజూచి సంతసింపఁ గొడుకుల యాన్నత్యమునకుఁ గంతి యానందబాష్పములు విడువఁ గురుకుల ము మహాన్నత్యదశంబాపించెనని భీష్మబాహ్లీకులు ముదితులుగా, శిష్యులపరితాపములకుఁ గృపదోణులహృదయములు జల్లఁబడ ని ర్విశేషిత శతుర్థిమండలుఁడై నిరుపమానపరితాపుఁడై వ్యాసనారద పరాశర మార్కండేయ ప్రముఖులగు మునిగణము, కౌరవులు యా దవులు పాంచాలురు మాగధులు చైద్యులుఁదక్కినరాజులుఁగొలువ, పెక్కుగట్టులనడుమఁ బొల్చు మేరువట్లు తారకామధ్యమున వెలయు చంద్రునివలెఁ బ్రమథగణ సమేతుఁడయిన శంకరుచందమున దిక్పా లకులనడుమఁబొల్చు మహేంద్రునట్లు భూలోకదేవేంద్రుఁడయి వీర నారాయణుఁడై నల హరిశ్చంద్రుల మఱపించుచు. రాజతేజముబ్రి తేజముగుమికొనినట్లు మహావిభవమునఁ గొలువుదీర్చియుండె. య

జ్ఞాంతమున సఘుర్ఘ్యమెవ్వరికీయఁదగునని యుధిష్ఠిరుఁడు భీష్మునడ
గనాతఁడు వాసుదేవుఁడఘర్ఘ్యమందుకొన సహుర్ఘ్యుఁడని పలికె. ఆ
ఘుసుసకలరాజలోకము వీక్షింప సహదేవుఁడు కృష్ణుని కఘర్ఘ్యమొ
సఁగె. సహజవైరమున శిశుపాలుఁ డదియోర్వక మహాకోపమున
యుధిష్ఠిరు నాక్షేపించి గంగానందను నిందించి గోపాలదేవుండిట్టి
యుద్ధసన్నద్ధుఁడయ్యె. చక్రిఘరుఁడు మహాక్రోధమున రాజచక్ర
ము చూచుచుండ శిశుపాలశిరచ్ఛేదము చేసె. రాజులు గిడగిడవడఁకి
జయజయధ్వనుల నందకుమారుం బొగడిరి. రాజసూయము, పరిశా
తవిఘ్నమై, కురుకుల క్షేమకరమై, సర్వజనానందకరమై, భూత
ప్రీతిదాయకమై, పరివర్తిల్ల యుధిష్ఠిరుఁడు ద్రౌపదీమహా దేవియు
నవభృథస్నాన మాచరించి వచ్చినచుట్టము రాజు వారివారి దేశ
ములకనిపిరి. మాగధసహదేవుఁబు కళానందునిచే గిరివ్రజమునకుఁ
బోయి సుఖముగనుండిరి. యశోధరునితో వాసుదేవుఁడు ద్వారకాన
గరముజేరె. కళానందునిరాజభక్తికి విద్యావైభవమునకు బాహు
బలమునకుమెచ్చి సహదేవుఁడు వానిం దనమంత్రిగాఁ జేసికొనియె.
కళానందసౌందర్యతిలక లత్యంతసౌఖ్యమున నొండొరులపైఁ బూర్వ
లు నానాటికి హెచ్చి హాయిగ నుండిరి. వాసుదేవుని యనుగ్రహ
మువలన నిందుమతియు యశోధరుఁడును నేకొఱంతయు లేకుండ సు
ఖించిరి. రణాగ్రమునఁ డొకనాఁ డొంటరిగ నెందో పోవుచుండ వాని
పాతకపగతుఁడెవ్వఁడో వానింజంపిపగదీర్చుకొనియె. యుధిష్ఠిరమహా
రాజు వాసుదేవుని బుద్ధిబలము తనకు మంత్రియైయుండ సలువురిత
మ్ములభాహువిక్రమములు తనకుఁ బెట్టని నాలుగుకోటలుగాఁగఁ బ్ర
కృతిజనానురంజనముగఁ గురువృద్ధజన సమ్మతముగఁ గువలయానం
దకరముగఁ బ్రజాపాలనము సేయుచు సుఖముగనుండెను.

సమాప్తము.




## మొదటి ప్రకరణము.

మహారాష్ట్రదేశమునకు గస్తురితిలకమునలె నలరుశ్రీపుణ్యనగరము భయంకరశాసనుండగు శ్రీకృష్ణామాధవరాయనిపాలనమునందుండుటచేఁ జోరకిరాతభీతి లేక తన్నగరవాసులందఱు హాయిగా గుండియలపైఁ జేతులువైచికొని నిద్రించుచుండిరి.

అహాహా! రాత్రి సకలజంతుసంతతికి నపారనిద్రాసుఖమునొసంగుమహోపకారి యయ్యు మదనప్రేరితులకును, విచారవిషణ్ణులకును, బాపకర్ములకును గంటికిఁ గూర్కు రానీయక నాలుగుజాములకాలమును నపకారియై యుండునుగదా! అయినను సర్వరహస్యములను దనకడుపున నిముకొని కన్నతల్లివలెఁ గాపాడునట్టిది రాత్రియే; గనుక దుర్వారులకే గాక మానధనులకుఁ గూడ సది యుపకారి యగు. అనాఁటిరాత్రి నగరమంతయుఁ గాలపురుషుఁడు వైచినమోహనాస్త్రములచేత బద్ధమై పరవశత్వంబు నొందెనేమో యనునట్లు పౌరజనంబులు భరమేశ్వరునకును, నర్థంబులు రాజసేవకులకును, సంరక్షణార్థమప్పగించి నిద్రించుచుండిరి. వేయికన్నులతో సర్వేశ్వరుండు రక్షింపఁ డమహిని యేమున్నదనియో, నియమితకార్యంబులు శూన్యములు చియో, యవిలంఘనీయమగునిద్రాదేవి కెదురాడనేరక్కయో, రాజభటులుఁ గూడ నెక్కడివారక్కడ నిద్రించుచుండిరి. తమ్ముఁడనియుం

దత్యంతశ్రద్ధాళువులు కొండఱువీరులు గస్తీ తిరుగుచు నడుమనడుమ నిద్రివచ్చునప్పుడు స్తంభమునకో గోడకోచేరఁబడి కునికిపాట్లుపడుచు నట్టిట్టు బనిచేయుచుండిరి. నగరమునందలి దీపము లన్నియు నొకటి తరువాత నొకటి క్రిమముగ నాఱిపోయెను. ఆరాత్రి యొక బాలిక దీపములు పెట్టినదిమొదలు పలుమాఱు తమపెరటితలుపుఁదెఱచుచు మూయుచు మాటిమాటికిఁ దనముద్దుమొగమ్ము బాటసారుల కగపడు నట్లు తొంగితొంగి చూచు చుండెను. జామురాత్రి యైనతరువాత నొకమా ఱట్లు చూచి వీథిలోనికి రావలె నని గుమ్మములో నడు గిడ నిద్దఱుబాటసారు లాదారినేగుచుండిరి. అందుచేత నామెచెంగున లోనికింజని తలుపు మూసెను. మఱికొంతసేపు లట్లు గృహమువెడ లిపోవఁ బ్రయత్నించుచుండ నొకమాఱు తల్లి మేల్కొని యామెస్థితి నిఁగూర్చి పరీక్షించి యామెను బండుకొనఁ జేసెను. రెండవమాఱు తనచిన్నతమ్ముఁడు నిద్రలో దుస్స్వప్నముం గని యేడ్చుటచే నాతని నూఱడింపవలసివచ్చెను. రెండుజాములరాత్రియైన వెనుక ద్వారము వెడలి యాసుందరివచ్చునప్పటికిఁ దనకెదురుగ నరుగుపై నిద్రించు కాజభటుఁడు "పోకుపోకు జాగ్రత్త" యని పలువరించెను. రహస్య కృత్యములఁ జేయువారు పరిపంచమునందలియన్నియంశములుఁదమ విషయమే యనుకొందురుగాన నీమె యామాటలకు వెఱచి యిలు వెడల సాహసింప దయ్యెను. తుద కీ కన్య లేయియంతయు నిదుర లేకయే నిష్కారణముగ భ్రమపడి యింకఁ దనకుఁ దగుసమయము లభింప దనకొనుచుండ జాముకోడి 'కొక్కొరో' యని కూసి యా మెకు మఱింతవిచారమును గలిగించెను. అయినను నామెం తనప్రయ త్నమును మానక కడపటిసారి తలుపుందెఱచిచూడ వీథి నిర్మానుష్య మైయుండెను. ఇంటనందఱుఁ దెల్లవాటుజామున వీచుమందమారుత ములు తమ్ము సోఁకుటచే గాఢనిద్రం దేలుచుండిరి. అదితగినయవసరమని

మదినెఱిఁగి యాసుందరిమార్గమెఱుఁగుటకుఁ దనరెండుకన్నులందక్క దక్కినశరీరాంగములనెల్లఁగప్పు మేలిముసుంగుధరించుకొని గృహావరణముదాఁటి యీవలఁబడి తనకోరిక ప్రకేళ్లుసాటుచుండినట్లై తనగమనంబును నతివేగమై యుండునట్లు నడచి తాను నిర్ణయించుకొనిన స్థానమునకుం జనుచుండెను. అప్పుడు చీకటి పూర్ణముగ నున్నను నాకాశ మను పాలవెల్లిని విలాసార్థము గట్టిన పాడరసపుబుడ్డివలెఁ దోఁచినవేగుఁజుక్క మినుకుమినుకు మని వెలుతురు నిచ్చుటచేతను ధాళిధళ్యమగు మేలిముసుఁగు తనయొంట నుండుటచేతను నామె కితరులు, నితరుఁ డామెయు నగపడు చుండిరి. ఇట్లు కొంతదూరమాయింతి నడచినడచి యెవ్వరో మనుష్య లాత్రోవను వచ్చుచుండుటచేఁ గొంతతడ వొక యరుగుపైఁ గూరుచుండి మరలఁ దనపర్యాణము సాగింపఁ గొంత నడచి నాలుగుసందులమొగదగ్గఱ దనగమ్యస్థానమునకు దారి యెఱుఁగక నిలుచుండెను. అప్పుడు తనము దిరువదిరెండు సంవత్సరములయీడుగల మనుష్యుఁడు నడచిపోవుటఁజూచి యెంటరిగ దీర్ఘాలోచన మొనర్చుచు శిరమున వెల్లపాగయు, వెల్ల దేహమునఁ దెల్లయంగరకాయు ధరించి మెల్లఁగాఁ బోవుచొక్కలేఁబ్రాయపువానిఁ గనుఁగొని చకచక వానినైపునకు నడచి చల్లఁగ వాని వీపునఁ జేయివైచెను. అదివఱకు నిర్మానుష్య మగువీథిని బోవు నీపురుషుఁ డీచల్లనిహస్తస్పర్శముచే నులికిపడి తిరిగి చూచి యెదుట మబ్బుమఱుంగున మసలుమెఱుంగు తెఱంగున ముసుంగుమఱుంగున మెలంగునంగనం జూచి యాశ్చర్యపడి యామెతో మెల్లఁగ, "నీ వెవ్వరిదానవు? నాతో నేమిపనియున్నది?" యని యడిగెను. ఆమెయు మృదూక్తులతో, "నాపేరెందుకు? భవానీదేవిదేవాలయమునకుదారి నీవెఱిఁగినచోఁ జెప్పుము. నేనటకుఁ బోవలయు" నని ప్రత్యుత్తర మొసఁగఁ నాతఁడు, "నీయెదుట నాచెట్లచాటున నొకమేడయున్నది.

ఆమెడ కావలిదే భవానీదేవాలయ"మని చెప్పి యట్టిసమయంబునఁ జీకటి యనిఁగింపక, దురాచారులకు వెఱవక, కావలివాండ్రికు జంకక యతిసాహసముతో నొంటరిగఁ బయనము సేయు చున్న యామె తెగువకు మెచ్చుకొనుచు నామెపైఁ గన్నులు నిగిడ్చి నిలువఁ బడెను. అమాటలు వినఁబడినతోడనే యన్నెలంత యాదేవళమువంక కరుగు చుండెను. ఆసుందరి యాలయముసం దెవ్వరినిమిత్త మేపని కయి చనుచున్నదో తెలియఁగోరి మనతెరువరి యామె వెనువెంటఁ దగిలి యామెచేఁ గను గొనఁబడకుండ నడచు చుండెను. ఆమె యాలయముఁజేరి మూసియున్నకవాటములు గుభాలునఁ దోసి లోనికిఁజని దేవియున్న గుడితలుపులయొద్దకుంబోయి నిలిచెను. గర్భా లయపుతలుపులు మూయఁబడినందున నామె ముహూర్తమాత్రము మోదించి గుడియెదుట నేల సాష్టాంగ నమస్కార మొసర్చి తన మొగ మాఁడిగడపపై మోపి కొంచెముసేపు వెక్కి-వెక్కి యేడువ సాగెను. ఈనడుమ వెంటవచ్చినయబ్బాలుఁడును బాలికస్థితికిఁదొంటి కంటె నక్కజపడుచు తెప్పవాల్పక యామెనుజూచుచు నొకమూల నామెచే లక్ష్యంబుగానట్లు కూరుచుండెను. ఊరడించువారులేనం దున దుఃఖము వెంటనే యుపశమిల్లెను. బాలిక తేలికయగుహృదయ ముతో నచ్చటినుండి యిట్లనెను. "అమ్మా! భవానీ! జగన్మాత! తండ్రిలేనిబిడ్డను నన్నిటుచేయుట నీకు ధర్మమా? ఇపుడు నామన స్సున కీప్సము లేనియీకార్యముఁ జేయుటకంటె నన్ను జంపినైవ రాదా? ఈకార్యమునుండి తొలంగు మని యాయమ్మకు నేల తోఁచునట్లుచేయవు? తల్లీ! నామనోరథము నెఱవేఱు దేని నాకు విషమేగతి. ఆమాట నీకే దక్కఁగలదు. నాసాహసము నీకెఱుఁగ నిది కాదుకదా!" యని పరిపరివిధముల నమ్మహాదేవిని ప్రార్థించి తల్లివాఁకు చూడుటచేఁ దన్నెవ్వరైనఁ గన్గొందు రేమోయని

మరల గృహమునకుఁబనివారు మేల్కొనకమున్నరుగఁబలఁచిలేచెను లేచు చుండఁగా, "నీమనోరథము నెఱవేఱును భయపడకు" మని యొక యమానుషవచన మామెచెవులకు వినవచ్చినట్లయ్యెను. అం దుచే సఫలీకృతమనోరథ నయ్యెదనని యామె సంపూర్ణోత్సాహము గలిగి గుడి నెడలి పదిబారలు వచ్చునప్పటి కావల నాలయమున నక్కినయక్కమాయఁదు సుందరం గలిసికొని వచ్చుట కారంభించెను. తనరహస్యములు నాతఁ డాలకించె నేమో యని యామెదిగులుగొని యాతని నసూయతోఁ జూచుచుండ నావయసుకొఁడు పరవశుఁడై యామెహస్తము బట్టుకొని, "సౌందర్యమంతయు సంపూర్ణముగ నీసొమ్మయినది. ఇఁక నేమినరములకై దేవినిబ్రార్థించుచున్నావు? నావంటివానిపై దయ యుంచు" మని యామెచేయి మద్దుబెట్టు కొన యత్నించు చుండ నామె సహజముగ బలము గలదగుటచే స్త్రీసామాన్యమగు నధైర్యమును విడిచి చేయి విడలించుకొని కను లెఱ్ఱజేసి కోపముతోఁ నాతనిఁగసరఁ బోయెను. కాని యాతఁడామెను మరలఁ బట్టుకొని, "నాతో రా, నీ వెక్కడి కరుగఁ గలవు. రా! " యని లాగఁ దొడఁగెన. పడుచుకన్నియ యగుతాను నిశాసమయ మున నొంటరిగా వచ్చినందుకు విచారించి, విచారించినఁ గార్యము లేదని యరక్షితరక్షణి యగు నాభవానీమాతం దలంచి హా! జగ న్మాతా! యని గద్గదస్వరముతో నఱచెను. ఆయఱపు గుడియరుగు పై నిద్రించుచు నప్పుడె మెలఁకువఁ గాంచిన యొకసన్యాసి విని "దురాత్మా! యెవండవురా! నీ" వని దగ్గఱకు వచ్చెను. వెంటనే యద్దురాత్ముండు పిక్కబలముఁజూపి యదృశ్యుఁ డయ్యెను. సన్యాసి యామె నూఱార్చి యిట్లొంటరిగా రాఁగూడ దని చెప్పి యింటి వనుక సాయము జనియెను. ఆమె యిల్లుచేరి తనవారెఱుఁగ కుండ మెల్లన మందమునై బవ్వళించెను.

## రెండవ ప్రకరణము.

హోల్కారురాజ్యమునకు రాజధానియగు నిందూరునగరము నకు నేఁకోసులదూరమున మాహూ యనుపట్టణము కలదు. నిత్య కళ్యాణప్రదమగు పచ్చనియడవినడుమ నాపురముండుటచే నుద్యాన వనమండలిమేడలాగు ముద్దులు మూఁటఁగట్టుచు నుండుటయే కాక వ్యాధిగ్రస్తులకు నిరామయత నొసంగు నారోగ్యస్థానమై యలరు చుండును. దానికి మూఁకోసులదూరమున వింధ్యపర్వతసంబంధ ములగు కొండలచే నావరింపఁబడి యొకగూడెము కోటనడుమనున్న పల్లెవలె సురక్షితమై యుండెను. ఆపల్లె కులవృత్తివలన జీవించు గొల్లలకు నివాసస్థానమై వారికిఁ గామితసౌఖ్యప్రదాయిని యయి యుండెను. ఆగొల్లలచే భగవదవతార మని పూజింపఁ బడుచు మాహూనగరవాసులచే నాగతానాగతవేది యగు మహర్షి యని యెన్నఁబడునొకవృద్ధుఁ డుండెను. ముడుతలువడిన మొగమును, నాకు లన్నియుఁ బండి రాలినవెనుక మ్రోడగుచెట్టువలె నున్ననయి వెండ్రు కలులేకయున్న శిరస్సును, నాతఁడు కాలము దీటినవాఁడని వేనోళ్ళఁ జాటుచున్నను నాతని యద్భుతదార్ఢ్యమును దంతపటిమయుఁ జెవుడు రామియు, గమనవేగమును, నతఁ డంత యీడుగలవాఁడా యని సందియము గొలుపును. కొంచెము రేఁజీకటి తప్ప నేత్రరోగముఁ గూడఁ బగటివేళ నెద్దియులేదు. కనులయెదుట బంధుగణ మెల్ల నశించుటయుఁ దనకుఁ జిరాయువు గలుగుటయుఁ జూచి యావృద్ధుఁడు తన మొప్పెట్లు గడచునని చింతించు టప్పుడప్పుడు కలదు గాని మూఢభక్తిగల గొల్లలు మహానుభావుఁ డని వాని కళలోపచార ములు చేయుచుందురు. దిక్కులేనివారికి దేవుఁ డేదిక్కునై నఁ జూపునుగదా! గొల్లలందఱు మహర్షులు వసియింపఁదగు పర్ణశాల

వలె నొకకుటీరమును నిర్మించి యం దాతని నుంచిరి. శతవత్సర పూర్ణ డయినను మనోబలము చెడనివాఁ డగుటచే రాజకార్యములు యందుఁ గూడ నతనియాలోచన మమోఘము. పూర్వకాలఘనసంగతుల నెఱుఁగఁ గోరినవారును, గొప్ప తప్పులం దలపెట్టి యవి నెర వేఱునో లేదో యనుసందేహము గలవారును నీవృద్ధు నడిగి వాని యిచ్ఛాపరికారము వర్తింతురు. ఒకనాఁడు సాయంకాలమున గడి యరాత్రి యైన తరువాత నొకపడుచువాఁడు సత్యఋషియని ప్రసిద్ధి కెక్కిన వృద్ధునియొద్దకుఁ బాదచారియై వచ్చుచుండెను. వంపులు తిరిగి తుమ్మెదతెక్కలతో నెకసక్కెము సేయు మీసములసొరను, వెడఁదనుదురుసోయగమును, జెవులస్పృశించుకొనలు గలకనలతీరును జక్కనివారిలోఁ జక్కనివాఁ డని యతనికి బిరుదునామము గలుగుటకుఁ గారణము లయ్యెను. యౌవన మంగసౌష్ఠవమును బరిపూర్ణము సేయు విద్య గుణసౌష్ఠవమును బూర్ణముఁ జేసెను. చిన్ననాఁటనుండియు సాముకసరతులు చేయుటచే దండలు తిరిగిన భుజములును, విశాలవక్షమును, మూర్తినిస్తోత్రపాత్రముగఁ జేసినట్టులె విద్యవలనఁ గలిగినశాంతము, సువర్తనముఁ గీర్తిని సుజనస్తోత్రపాత్రముగఁ జేసెను. బలమునకుఁ గార్యములయందలిచలనము వానికి నన్నెఁ దెచ్చెను. చుట్టుజరీ గలయెఱ్ఱతలపాగాయుఁ బచ్చపట్టంగరకాయుఁ, దెల్లనిమడుపుదోవతియు, వల్లెవాటుగ నిడ్డయుత్తరీయమును వానియలంకారమునుసమాప్తము చేసెను. ఆవన్నెకాఁడుసత్యఋషికుటీరమును బ్రాపించితలుపుం దోసి ప్రత్యుత్తరము రానందున నచట నిలువఁబడి యుండెను. వృద్ధుఁడు లోన నెవరితోడనో గుసగుసలాడు చున్నట్లు శబ్దము వినవచ్చెను. ఆమాటలు వినఁబడకమున్నే శ్యామసుందరదత్తు మఱల తలుపుఁ దోయుటచే ఋషి తననిమిత్త మెవ్వరో వచ్చినారనిలోపల నున్న మనుష్యుని వెడలిపొమ్మని యానతిచ్చి తలుపుదీసెను. అంతట

వృద్ధుఁడు శ్యామసుందరుని రమ్మని పిలువ నాతఁడు కుటీరమువెడలి ముసుఁగువైచికొని చనుచున్న యతిదీర్ఘకాయుని మహాసత్వుని దేఖి చూచుచు వెంటనే లోపలికిం జఱ డయ్యెను. ఆపురుషుఁ డెవ్వండయి యుండునా యని యోచించి శ్యామసుందరుఁడు లోనికింజని లెక్కకుమించిన చినుఁగులతో నేలవైవఁబడియున్న పాతకళేబరము పై వృద్ధుఁ డొసంగిన యాతిథ్యమునకు సంతసించి కూచుండినతరు వాత వా రొకరితో నొకరిట్లు మాట్లాడిరి.

ఋషి—నాయనా! నీవెవ్వరిచే నడఁబడి నానిమిత్తమునచ్చి నావు? నీవేరు శ్యామసుందరుడవు కదా?

శ్యామ—ఔను! రాధాకాంతరావుగారు మీదర్శనముచేసి యాయన మొన్న మనవిచేసినయంశమును గూర్చి మీరాలోచించితి రేమోయని తెలిసికొని వచ్చితిని.

ఋషి—(తలయూఁచి) ఆ! నేనావిషయమై యోచించినాను. తుదనెగ్గుట కష్టసాధ్యము.

శ్యామ—కష్టమునకునేమి? వారి ధనము దినుచు మేమువారి పక్షమునఁ గష్టపడుదుము. శ్రీమ కేమియు సంశయింపము.

ఋషి—మీరెంతకృతజ్ఞతతోఁ బనిచేసినను నామె స్త్రీకదా. పురుషులపైఁ గక్షవహియించి తుదనెగ్గుట యసాధ్యము. నేనిట్లు లెన్ని చూచినాను! ఆమె జస్వంతరావు చెప్పినట్లు వినుట మంచిది.

అని యాతఁడు తనయభిప్రాయ మెఱిఁగింప నత్తునకు ముఖవికాసము రవ్వంత మండమగుటఁ గనిపెట్టి ఋషి యాతనికి ధైర్యము కలుగునట్లు మరల "నయినను దైవము మనపక్షమున నున్నాఁడు. హోల్కారువంశమును మొదటనుండియు నెఱిఁగినవేను మనరాణిగెలు చునట్లు నాశీర్వచన మొసంగెద" నని హెచ్చరించెను.

శ్యామ—అయ్యా! మీరు రాణిగారిపూర్వుల నెఱుఁగుదురా? మీవయ సెంత?

బుపే—నావయ సెంతయున్నదో నేసెఱుంగను. సంగతులను బట్టి తెలిసికొనుము

శ్యామ—మీరు శివాజీమహారాజు సెఱుఁగుదురా?

బు—సరి. సరి. నాకర్మముకాల. నేను శివాజి సెఱుఁగక పోవలెనా? ఆతఁడు మృతికొందినప్పటికి నేను బండ్రెండేండ్లవాఁడను

శ్యా—శంభాజీ సాహూమహారాజులను జక్కగ సెఱుఁగుదురని నే దలంచుచున్నాను.

బు—బాగున్నది. శాహజు మొన్నటివాఁడు కాఁడటయ్యా నాకనులముండఱబుట్టి నాకనులముండఱు మృతికొందినవాఁడు.

శ్యామ—ఔరంగజీబును మీరు స్వయముగా నెన్నఁడైనఁ జూచినారా?

బు—అలంఘీరును జూచినారా యని యడుగఁచున్నావా? అలంఘీరునేనలతో యుద్ధముచేసినవా రెవరు? నేనుగానా?

శ్యామ—పీష్వాబాలాజీ విశ్వనాథులఁ గూర్చి మి మ్మడుగఁ సక్కఁ అలేదు. వారందఱు మీకు లెక్క లేదు.

బు—నిన్నటివాండ్రి సంగతి నన్నడిగెద వేమి? పూర్వాంశములు నేమయిన నడుగవలసినయెడల నడుగుము.

శ్యామ—మలహారురావుసూబేల్కాఁపిగారి శాఖ్యము మీరు చక్కఁగా సెఱుఁగుదురుకాఁబోలు.

బు—మలహారురావు గాదు. ఆయనతండ్రియు నేనును మిగుల స్నేహితులము.

శ్యా—అట్లయిన నూఱుసంవత్సరములయీమధ్య మీరెఱుఁగని యంశములు లేవు. మీరు జాంబవంతునికన్న నేపూర్తిగా చెమ్మ పెద్దగా గనుపించుచున్నారు.

బు—ఎన్ని యెఱుఁగనిన నేమి? ఎంతవయస్సున్న నేమి? తా

మెకు సాహాయ్య మొనర్పఁ గలిగితినేని నాజన్మము ధన్యతఁ గాంచును. కృతజ్ఞు లామెచుట్టును లేరు గనుక యామె నిరపాయమయిన స్థితిలో లేదు.

శ్యామ—(తొందరతో) ఎవరు కృతజ్ఞులు కారు?

ఋ—ఎవరును గారు. రాణోజి, దౌలతురావు, గోమోజీ దక్కఁదక్కినవా రెవ్వరును గృతజ్ఞులుగారు. రాఘూకాంతరావుగూడ మంచివాఁడని చెప్పనచ్చును.

రాఘూకాంతరావు విషయములో ఋషి పలికిన సందిగ్ధవచనములు శ్యామసుందరుని మనసునకుఁ గొంతవ్యాకులపాటు గలిగింప నదివఱకు దానుగన్నులారఁ జూచుచుండినదానికి నేఁడుచెవులార విన్న దానికిఁ గలన్యత్యాసమునకుఁ గారణ మూహించుచుండెను. మార్పు నొందినవానిముఖమై ఖరి నవలోకించి ఋషి యేమో మరలఁ బలుకఁ బ్రయత్నించుచుఁ దనపెదవులఁ గదుపుచుండు నంతలోఁ గుటీరపు వాకిట "అయ్యో! అయ్యో! నిష్కారణ మిద్దఱును జచ్చిపోవుచున్నారు. రక్షింపుఁడు రక్షింపుఁడు. కటకటా! ఆఁడుదికూడ దారుణ మగునాపదపా లగుచున్నది. రండి రండి" యని యెవఁడో యంగలార్చుచుఁ బఱుగెత్తసాగెను. కరుణార్ద్రహృదయుఁ డగుశ్యామసుందరుఁడు యోగితో సంభాషణము మాన్పి యోగియింట గోడపైనున్న ఓలుకకొయ్యకుఁ దగుల్పఁబడినవిల్లును నమ్ములంగొని మొలలోనున్న చిన్నకైజారు నూడఁబెఱికి యాస్థలమువంకఁ జనెను. ఋషి యార్తనాదముసేయు నాపురుషునిబిలిచి యాపదనొందినవా రెవ్వరని యడిగెను గాని వాఁడు పేరు జెప్పకయే దత్తును వెంబడించి పోయెను. అపుడు ఋషి తనలో "నీదినమునకో చేపో యాతఁడు వచ్చునని తెలిసినది. ఈయదృష్టహీనుఁడు వాఁడై యుండఁడు గద" యని విత్కరించుకొని యెద్దియుందోఁపమి నిటు లటు దిరుగులాడుచు నెందుచేతనో

యాస్థానమునకుమాత్రి మరుగక తామరాకులోనినీరుతీరునఁ దటతట బరితపించుచుండెను.

---

## మూఁడవపరికరణము

రాశోజీహోల్కారున కప్పటికి నేబదివత్సరములకంటె నొకటి రెండెక్కువ యుండునేకాని తక్కువలేవు. చిన్నతనమందు మలహారు రావుహోల్కారునకుఁ దమలపాకు చుట్టలు దుస్తు లందించు నీచసేవకకోటిలోనివాఁడై యాప్రభువు సన్నగ్రహమునకుఁ బాత్రుఁడై సైన్యమున నొకసరిదా రయ్యెను. తెలివితేటలు గలమహారాష్ట్రుఁడగుటచే నతిత్వరితముగా రాజ్యమున నున్న ముఖ్యోద్యోగస్థులలో నొక్కఁడై మలహారురావు చనిపోవుసప్పటికిఁ బ్రథానవర్గములలోనొక్కఁడయ్యెను. ఈతఁడు సత్కులీనుఁడును సదాచారుఁడును గాకుండిన ను మిగుల పరిజ్ఞగలవాఁడు. అందుయుక్తులకుఁ బెట్టినదిక్కేరు. మోస మున నితనిఁజెప్పి మఱియొకరిని జెప్పనలయును. అతఁడు సౌందర్యము లేనినల్లని మోటుమనుజుఁ డని చెప్పుటకంటె వానియాకారము వర్ణింపనక్కఱ లేదు. ప్రథమకళత్రము వియోగ మొందుటచే మరల వివాహమాడఁ బ్రియుత్నించి తన ప్రియమిత్రుఁడగు హరిహర పాండ్యాజీసహాయమున సౌందర్యరాశి యగు నొకకన్యంజేకొని మఱి కొన్ని రాజకార్యవిషయములగు నుత్తరములు సంగ్రహించుకొనియిం దూరునగరమునకు వచ్చుచుండెను. ఆరాత్రి యెట్లయిన మహాపుర ముఁ జేరవలయు నని నిశ్చయించి పొద్దు వోయిన వెనుకఁ గూడ బయన మొనర్చుచుఁ దాము పచ్చునప్పటికి వంటకముఁ జేయించి

సిద్ధముగ నుండు మని దుండిరావు నంపెను. పల్లకియందుఁ బదునెని మిదివత్సరముల వయస్సు గలసుందరి యైన్ను గూర్చుండితలుపు లించుక తెఱచి చుట్టునున్నకొండలను మహావృక్షములను నిష్కలుష మైనయాకాశమును జూచుచుండెను. ఓంకారనాదములతో బోయలు పల్లకి మోయుచుఁ దనవెంట రాఁగా రాఘోజీవల్కారు గడియగడి యకు సకిలించుచు నలసి మోయలేక తన్ను మోయుచున్న గుఱ్ఱము నెక్కియిరుపక్కల నిరువు రాయుధపాణు లగుభటులు గొల్వఁ బడలికతోఁ బయన మొనర్చుచుండెను. మార్గశ్రమచే జెన్ను చెదరి విసిగియున్న యాసుందరిపల్లకికి సరిగా మధ్యమధ్య నొకమాఱు తన గుఱ్ఱమును నడిపించుచుఁ "గమలా! నీవుమిగుల శ్రమపడినట్లున్నావు. వచ్చినంతదూరము రానక్కఱలేదు. కావలసినయెడల నాదగ్గఱ నున్న రొట్టెలు నాల్గు తిను" మని యోదార్పుమాటలు పలుకుచు వడిగ నడుగులు వైవుఁడని బోయలనుహెచ్చరించుచు రాఘోజీరెండు గడియలరాత్రికి ఋషి వసియించుపరిదేశమునకు సమీపముగావచ్చెను. అదికృష్ణపక్షమున కారంభమగుటచే నాపాడ్యమినాఁడు ప్రొద్దో దయము రెండుగడియల కగుచుండెను. తూర్పునఁ దెల్లదువ్వలువఁబఱచినట్లు రేఖలు గానఁబడెను.

అట్లు పయనముచేయు నామనుష్యులయెదుటఁ జెవులు బ్రిద్ద లగునట్లు మోరయెత్తి ఘుణిల్లు ఘుణిల్లు మని అంకెవైచుచు నొక వృషభము కాలికొక్కఱతో నేలఁ దవ్వి దుమ్ము రేపుచు భయంకరాకారముతో దారికడ్డముగానిలిచి యుండెను. మార్గమునుండి యాయెద్దు మొగ్గువలెఁ దొలఁగనందునఁ దాము పోవుటకు నెద్దును బెదరింపుమని రాఘోజీ తనసేవకులలో నొకని నాజ్ఞాపించెను. ముంద బుద్ధియు మోముచొఱవయుఁ గలనాసేవకుఁడు ద్విపాదపశువు గమక నాపశువు బెదరఁగొట్టుట కుపాయము మెఱయు లేక తనపైఁ బడునున్న

యెట్టగుడ్డ విప్పి హూత్తు హూత్తని యాగుడ్డ దానిపై వైవఁబో
యెను. ఆపశు వదివఱ కొకకాఱుదున్నపోతుతోఁ బోరాడి దానిచే
గాయములు తగుల నొచ్చి కడుఁగోపముతో నుండెను. అంతలో
గుఱ్ఱ మొకసారి సకిలించెను. బోయ లోంకార మెక్కువ చేసిరి.
ఎట్టగుడ్డఁ జూపుటచే బెదరి బోయల యోంకారములచేఁ గలవలపడి
గుఱ్ఱపుసకిలింపుల సహింపనోఁపకనాలపోతు మార్గస్థులగుండెలు వ్రక్క
లగునట్లు అంకెవైచి రభసంబున వారిపైఁబడెను. దీనికంతకుఁగారణుఁ
డైనమూర్ఖసేవకుఁడు దానిబారినుండి తప్పించుకొని యావలఁబడెను.
ఆమనుష్యుని వెనుకనే వచ్చుచున్న రాజోజ్జీపై నాజంతువు
దుమికి మునుముందు నడువలేక సగము చచ్చినయశ్వముపైఁ
బడి దానిని నేలఁ గూలఁ దోర్చియ సాహసముతోఁ గూడ నాతఁడును
నేలఁగూలెను. కూలినతోడనే యాతఁడు లేవఁ బ్రయత్నించు
చుండు నంతలో గుఱ్ఱముమీఁదనుండి యాతనిమీఁదికి దుమికి య
ప్పాపప్పఁబశువు దేహ మెఱుఁగక సూదిమొనవలె వాఁడిగనున్న కొ
మ్ములతో నాతని గుండెలమీఁదను డొక్కలోను వెడమకణతమీఁద
ను గుమ్మి తనయిచ్చవచ్చినట్లు గాయములుచేసి వెడలు కొర్నెత్తు
రుతోఁ దనకొమ్ముల నలంకరించుకొనెను. సేవకులిపువురును భయ
కంపితులై యాయుధములు తమంతటఁ దామె వారిచేతులనుండి నేల
జాఱ వెనుకకుఁదిరిగి చూడక పఱుగెత్తిరి. బోయలు మోయుపల్లకి
నచ్చట విడిచి చల్లాచెదరై నలుదెసలకుఁ బలాయితులైరి. ఒక నిమే
షమున నచ్చటఁ గ్రిందఁబడిన నాయకుఁడును, బల్లకిలోనున్న సుంద
రియుఁ దక్క నెవ్వరు లేరైరి. పాతిపోయినసేవకులలో నొకఁడు తన
స్వామిపై జాలిగలిగి ఋషికుటీరము దగ్గఱకువచ్చి యాఘోరవాత్త-
నచటివారికిఁ దెలుపుటయు శ్యామసుందరదత్తు సహాయార్థముబయలు
దేఱుటయు మీరండఱు నెఱుఁగుదురు గదా.

శ్యామసుందరుడు కడువేగమున నడచివచ్చెను. ఈలోన నా స్త్రీ పడియున్న రాణోజీని తనయసహాయస్థితినిజూచి కదలిమెదలిపో వుటకు సంగములాడక కొయ్యయయ్యెను. బోయలు పల్లకి దింపు టయు రాణోజీపై నెద్దు పడుటయు నామెయెఱుగునుగాని తరువాత నేమిజరిగెనో యెఱుగదు. పంపుకొన్న దేహము పండుకొన్న ట్లెయుం డెను. చూచెడుకన్నులు చూచిన ట్లుండెను. ఇట్లామె మహాభీతితో నుండ నాయెద్దు కోపాగ్ని చల్లారకపోవుటచే గాఁబోలు చెంగున నా పల్లకిమీఁదఁబడి కొమ్ములతో గుభిల్లు గుభిల్లు మని యాపల్లకింబొడు చుచు తనమహాబలముచే దాని నడ్డముగాఁ బడఁద్రోసిదానిపై నెక్కి తన్ని పగులఁ గొట్టుచుండెను. ఆనారీమణి స్మారకమెఱుఁగక మొదట మాత్రిమొక కేకవైచి మూర్ఛిల్లి యందుఁబడి యుండెను. దత్తు తత్తరపడుచు నసతిదూరమున నామె కేక విని యతిత్వరితమునవచ్చి మనోధైర్యమును జక్కఁబట్టి విల్లుపయోగింపనెంచి యం దసమాన ప్రజ్ఞ గలమహారాష్ట్రీ డగుటచే వరుసగా రెండుబాణములు దాని మొగమున నాటనేసెను. వెంటనే యది రోసముచే బెబడ నుం కింప సతఁడు మఱి రెండు బాణములను రెండుకన్నులమీఁద గీలింప యంబా యని నేలఁబడెను. వెంటనే యాసేవకుఁడు వచ్చి తనకత్తితో దానిని నఱికి తనయసహాయశూరతఁ జూపెను. అపుడు దత్తు పల్లకి యథాపరికారముగాఁ బెట్టించి తలుపుఁడెఱచి యందు మాటలాడనే రనిపోతపసిఁడిబొమ్మయై నిలుకఁడఁ గన్న మెఱుపుఁదీగయై మన్మథ రాజ్యలక్ష్మియై పడుచువాండ్రి బాధించు హృదయశల్యమై నిశ్చేష్టు రాలగునయ్యతివం జూచి యామెను లెమ్మని పిలువ నామె వలుక దయ్యె. ఆమెను లేవఁదీయుటకుఁ దనకు సహాయముచేయుమని సేవకు నడుగ "నిద్రిపోయెడుదానిని లేపెద వేమి? ఆమెను బండుకొననిమ్ము. నీవిటురా"యని వాఁడు మందలించెను. కొంచెము చల్లనీరు తెమ్మని

సేవకు నంపి తానె యమ్మగువను సందిటఁబట్టి కూరుచుండఁబెట్టి పడ కుండ నామెను దాను గూడఁ బట్టుకొనియుండెను. ఆమె జీవచ్ఛవమై మాటయుఁ గదలికయు లేక యెటులుంచిన నటులుండెను. మేనెల్ల జిఱుచెమ్మటలు గ్రిమ్మి కణములుగాఁ బరిణమించి మొగమున ముత్యాలు వెట్టినట్లు వింతవిన్నాణము నొసంగెను. విలాసార్థ మామెకొప్పున గ్రుచ్చిన సమల్లెపువ్వులు నలుదెసలు జాఱి యామెవలెవసివాడియుండెను. నట్టివు లయి పెద్దవగుపిఱుఁదుల స్పృశియించి నిడుదవెండ్రుకలు మొగమ్మునంతయుఁ గ్రిమ్మునట్లు చీకాకుపఱుచే నామెవడన ము భుజచ్ఛాయతోఁగూడి గ్రిహణకాలచంద్రునివలె నుండెను. చెనుటలచేఁగరఁగి మొగమంతయువ్యాపించిన కుంకుమబొట్టు ముఖారవిందమున కొక్కయాగుణ్యమును దెచ్చి సంధ్యారాగములో నున్న చంద్రిమండలములాగు వన్నె పెట్టెను. బెదరిన లేడికన్నులవలెఁ జలించు నేత్రిములును భయమున వడఁకు గాత్రిమును నందకత్తియ లగరువ మడంచుతీవియు దొండపండునకు బంధువగు మోవియు నామెయందమునకు వింతయందము నీయ నొడలెఱుంగని స్థితియందుండియు నామె మోహినీదేవివలె నుండెను. సుందరాంగు లెట్టియవస్థలోనున్నను స్తోత్రిపాత్రిలేకఁడ! శ్యామసుందరదత్తు కమలాభాయి మొగమువంకఁ గోరికలూరఁ గన్నులకఱవుఁ దీఱ నూహ లెంతదూరమోపాఱఁ బలుమాఱు తెప్పవాల్పక చూచి యామెకు సముచితోపచారములఁ జేసెను. ఇంతలో సేవకుఁడు నీరుఁ దెచ్చుటయుఁ జల్లని యాజల మామె మొగమునఁగొట్ట నామె కొంతసేపఁదేఱి కొంచెము నీరు దాగివి మఱల సామ్మసిలి తిరిగి కొంతయుదకము గ్రోలి కను విచ్చెఁ. కను విచ్చి యాసుందరి భువనసుందరవిగ్రిహుఁడగు శ్యామసుందరుఁ గనుఁగొని సిగ్గునఁ దల వంచి పరపురుషునియెదుటఁ గూరుచుండుట కిష్టములేక మెల్లగా లేచి యావలకుఁ జరిగి కిందఁబఱచిన

యుత్తరీయము మేలిముసుఁగుగా నైచికొని యాతఁ డెవ్వఁ డని యాలోచించుచుఁ బ్రిభు వెట్లుండె నని సేవకు నడిగెను. ఈనడుమ శ్యామసుందరుఁడు రాణోజీయొద్దకుఁబోయి శరీరమునిండగాయములఁ జూచి యాతఁడు జవించుట యసాధ్యమని యెంచియుఁ దగుచికిత్సఁ జేయఁ దలఁచి మెల్లగఁ దానును సేవకుఁడును వానినెత్తి పల్లకిలోఁ బరుండఁ బెట్టిరి. అప్పుడు రాణోజీ నాభార్యనాభార్యయని మెల్లఁగా నన "నీభార్యసురక్షితముగానున్నది. భయములేదని దత్తుప్రత్యుత్తర మొసంగి రెండుగుడ్డలు మసిచేసి యీగాయములకుఁ గట్లుకట్టెను. ఆరెండుమాటలుగాక యెన్నిసారులుపిలిచినను రాణోజీపలుకకతనలో దాను పలుమాఱు పలువరింపఁదొడంగె. సేవకునివలనఁ దనపతిభవింకను సురక్షితుఁ డని యెఱిఁగి కమలాబాయి "యింకను జీవించియున్నాఁడా! దైవమునకు నాపై నింత కోపముండ నాకు సుగతియెట్లగును! ఎట్టు నాకుఁ బూర్ణముగ నుపకారము చేయలేదు. నన్నుఁజంపినను మేలుగానుండు" నని తనలో విచారించెను. ఇంతలోబోయలు తిరిగివచ్చుటచే రాణోజీని బల్లకిలో మోయించి గూడెముననుండి బండితెప్పించి కమలనందుఁగూర్చుండఁబెట్టి వారిసందడిని మాహూనగరమునకు శ్యామసుందరదత్తు తీసుకొని పోయెను.

---

## నాల్గవపరికరణము

మహూనగరమున మురళీధరదాసను నొకమనుష్యుఁడు సుందరియు గుణవతియు నగుసానందాబాయి యను భార్యతోఁ గాపురమునేయు చుండెను. అతఁడు పిల్లలుగలవాఁడును బీదవాఁడునైనను గొంతయు వ్యాతనేర్చినవాఁ డగుటచే హజారుమల్లను మాధవాభీష్టత-

కునియొద్ద లెక్కలు వ్రాయుచు స్వల్పజీతముచే గ్రహించుచుండుగుల గౌరవము కలిగి కాలక్షేపము సేయుచుండెను. ఆనందభాయి యిప్పటికి ముప్పదివత్సరములు వయస్సుగలదై మగనికంటె మూడుసంవత్సరములు చిన్నదై యుండెను. మురళీధరదాసు పోషకుడగ నుండును గాని బక్కపలుచనిపసిఁడివన్నె గలశరీరముతో నంచగాఁ డని పే రొందినవాఁడే. రమారమి జామురాత్రియగునప్పటికి శరీర మెఱుఁగక పడియున్న రాణోజీని దిక్కులేక భయవివశురాలైన కమలాబాయిని వెంటఁబెట్టుకొని శ్యామసుందరదత్తు మాహూనగరము బ్రవేశించి మురళీధరదాసుగృహమునకు రమ్మని బోయల కానతిచ్చి తాను ముందుగా నాగృహమువైపు జనెను. భోజనముచేసి భాగవతము చదువుకొనుచున్న మురళీధరునియెదుట శ్యామసుందరుఁడు నిలువ నతఁడమితానందము నొంది భార్యను బిలచి "మనదత్తువచ్చినాఁడు. మనసత్తనియఱచెను. ఆనందభాయి చాలకాలముకిందటఁ జూచుటచే దత్తును చేర రమ్మని "యేమినాయనా! యింతకాలము జాగుచేసినా" నని తలపైఁ జేయువై చిమిరెను. "అక్కయ్యా! నాకాక కేమి గాని శ్రీరాణి యహల్యాబాయిగారికొలువులో గొప్పయుద్యోగి యగురాణోజీ చచ్చుటకుసిద్ధముగానున్నాఁడు. అతనితో భార్యకూడవచ్చినది. వారివిషయమై మన మతిజాగ్రత్త పుచ్చుకొనవలె" నని జరిగినవృత్తాంతమునంతయుఁదనభావకునుసోదరికినిదెలియఁబఱచెను. అంతలో మనకమల యొక్కనబండియుఁ బల్లకియు వచ్చినందుననిస్పృహుండగు రాణోజీని మెల్లమెల్లగఁ జేతులుమోఁద వైచికొని లోపలికిఁ దెచ్చి యొకగదిలో నొకపఱుపుమీఁదఁ బండుకొనఁబెట్టఁ బాపము రాణోజీ మూలుగుటయె కాని బాధ యిది యని చెప్పనేరక పిలిచినఁబలుకక పక్కపైఁ గొట్టుకొనసాగెను. వా రారాతి యొక వర్ణవైద్యుని రప్పించి యాతనిఁ జూపఁగా నతఁడు పెదవి విఱిచి. "రోగి బ్రతుకుట

హుర్లభ్* మని చెప్పెను. ఆనందబాయి కమలాబాయిని మిగుల గౌర
వముగ లోనికిఁ దెచ్చి కొంచె మెంగిలిపఱచి దుఃఖభారమున నాత్మ
హత్యఁ జేసికొను నేమో యని కడు మెలఁకువతోఁ గాపాడుచు నా
మె నొకనిమిషమును వదలక నడుమనడుమ నామెయంచమున కార్శ్చ
ర్యము నందుచు కాకిముక్కునకు దొండపండు గట్టినట్లు ముదివాని
కిచ్చిన్నదానిని దల్లిదండ్రు లెట్లిచ్చిరో కదా? ఆముసలివానితోఁ
నైన నింతపసుపుఁ గుంకుమబెట్టుకొని పతికాలముపాటు గాపురముఁజేయ
నీయక దైవ మామెకు ఘోరవైపరీత్యముఁ దెచ్చిపెట్టును గాఁబో
లును. ఈరూప మడవిఁగాచినవెన్నెలయగునా?" యని విచారపడుచు
నామెపైఁ జేయి వైచి పండుకొనెను. రాణీభక్తిఁజూచి మురళీధరు
డాతనితమ్ముఁ డగుదొతలరావునకు నొకమనుష్యునిచే వర్తమాన
మంపెను. ముందు రాణీకి వంటజేయుటకుఁ బంపఁబడినదుండిరావు
గంజాయిమకాణమున దిట్టముగగంజాయిఁద్రాగి మెలఁకువలేక పండు
కొని యుండ మార్గమున నెద్దునుబెదరించినలక్ష్మణుఁడు దుకాణ
మునకు గంజాయికిఁ బోయి దుండిని లేపి జరిగినవృత్తాంతమును జెప్పి
పంపెను. దుండిరా వచ్చుటికి వచ్చి తనయజమానునకు సహాయ మె
ద్దియు నొనర్పఁజాలక యాతని నాధారముగఁ జేసికొని తానబన్నిన
పన్నుగడ లన్నియు వ్యర్థము లయ్యె నని చింతించుచు నిజ్ఞా నాఁప
లేక రెండుకునుకులు కునికెను. ఈనడుమ నానందబాయి కొంచెము
కన్ను మూసినందున పలువిధము లగుతలంపులు మనసున మల్లడిఁగొ
నుటచే తెప్పపాటు లేక నిట్టూర్పు విడుచుచుఁ గమల లేచికూర్చుండి
కన్నులనిండ ముక్తాఫలములవలెఁ గ్రమ్ముకొనియున్న బాష్పములుమూ
టికొనకిఁ దుడిచికొనుచు మిగుల దుఃఖించుచు,"అమ్మా! నీవెంతకఁ
ఠినురాలవు. నీవు నాకుఁ జేసినయీద్రోహమున నేనీజన్మమునకు మఱల
[redacted]డగ్గఱకు రాను.. అంత మీఁదుమిక్కిలి వచ్చిన విచ్చటనే శరీర

సమాప్తముఁ జేసెదను. దైవమా! నాకేల మరణముఁగలుగఁ జేయ వు? ఆయెద్దు నన్నేల క్రుమ్మకపోవలె? ఈయనపని యెట్లయినను నేను దురదృష్టవంతురాలనే" యని వగచు చుండెను. అంతలో నానం దబాయి మేలుకొని పక్కలో నామెలేకుండుటకుఁ గలవలపడి లేచి దూరమునఁగూర్చుండిన యాకన్నియంజూచితనయజాగర్తనలన సహా య మప్పటికి రానందుకు సంతోషించెనుగాన యప్పుడప్పుడెతోందర తో దనకన్నీళ్లగపడకుండఁ గిమ్మ తుడుచుకొనెను నామెదుఃఖం చు చున్నట్లు లానంద తెలిసికొని మితిమీఱిన జాలిచే నామెదగ్గఱఁగ జని స్త్రీయగుటచే స్వాభావికలక్షణము పోకుండఁ దానుగూడఁగంట దడివెట్టుకొని, "అమ్మా! యేల వాపోవుదు? నీముఖసౌందర్యమును నీవిలాసమును జూడఁగా మఱియొకయుపద్రవము జరుగఁ గూడి దని నాకుఁ దోఁచుచున్నది. అయిన ను విలపించినఁ గార్యమేమి? నీభర్త ప్రాణములవిషయమై కాక మఱి యేవిషయమైనను నాతమ్ముఁడు నీకుఁ గావలసిన సాయముఁ జేయును. అతఁడు మంచివాఁడనియూహిం డించెను. కమల యప్పుడు తనవెనుకటియవస్థ యెల్లమనసునఁ దట్టు టచే నొకమా ఱామె యొడిలోఁ దల పెట్టుకొని గట్టిగ రోదన మొనర్చి, "అమ్మా! నీవు మాతల్లివంటిదానవు. నీతమ్ముఁడు మిగుల మంచివాఁడు అన్నివిధముల సంతటివానిఁ జూచి యెఱుఁగను. ప్రాణ ములు నిలిపినమహాత్ముఁడు కాదా? ఏన్నటికైన నాకతఁడే దిక్కని నమ్ముకొనియుంటి" నని పలికెను. ఇంతలో శ్యామసుందర దత్తు తలుపుఁ దెఱచి గడిలోని కరుదెంచుటచే వారిసంభాషణముముగి సెను. కమల యాతనిఁ జూచి చటుక్కున లేచి గోడకుఁ జేరి నిలిచి సిగ్గునఁ దలవంచి పదాంగుళిమీతో నేల రాయుచుండెను. ఆమె వైపు చూడ్కి నిగిడించి దత్తుతనసోదరితో, "అక్కయ్యా! రాత్రి బేగారికి రవ్వంత నిలబాటు చేసిన దనితోఁచుచున్నయది. కుదుటి

వచ్చునని నాకాశకలుదని తనరాకచే వారిసంభాషణ యాగిన దనియుఁ గమల సిగ్గున నిలువవలసివచ్చిన దనియుఁ దానాగది విడిచి వీథిలోనికిం జని యేమియుఁ దోఁచక యిటు నటు పచారు చేయు చుండెను.

అప్పుడు రెండుఁగాములరాత్రికంటె నధికముగఁబ్రొద్దు వోవు టచే వీథులలో నెవరును లేరైరి. పిండియారఁబోసినటుల వెన్నెల ధవళధవళమై వ్యాపించి యుండ నున్నతసౌధములయొక్కయుఁ దమ యింటికావల నున్న దేవాలయముయొక్కయు నీడలు వీథిలోనికివ్యా పించి యసహనమైరసౌందర్యము నొలికించు చుండెను. ఆవెన్నెల కిరటములలో మునిగి యూనండుము నొందుచు శ్యామసుందరుఁ డాసాయంకాలము ప్రసన్నహృదయము నపహరించినదొంగను బలు మాఱు దలఁచుకొని మరస్తాపము నొందసాగెను. "ఆహాహా! ఏమి యాశమలసోయగము! ఆమెసౌర్థకనామము నిజముగ లక్ష్మియె. వేయిజన్మములకైన నేసేమెను మరువఁ జాలను. ఈమె నాయది. ఎంతవెట్టివాఁడను. పరధనమ్మెయాశించు నాసాత్తనటకంటె వెట్టి యేమున్నది? ఈరాత్రిఁ జావక బ్రదుకునా? ఛీఛీ! మోహపాశ మునఁదగిలి పాప మనక ఫుట్టెడుదుఃఖములో నున్నయామెభర్తమర ణము గోరు చున్ననాహృదయము వజ్రమా యేమి! ఆతండు బ్రదిం పకపోయినచోత్రిమును నాకామె లభించుట యెట్లు? ఆమె పతివ్రత గదా! అయినను సర్వేశ్వరుం డటులసటులనాసమర్థుఁడుగదా" యని మెల్లన లోనికిం జనెను. అక్కడికిఁ బదునాల్లు మైళ్ళపూరమున నున్నయిమాయనగరమునకు మనుష్యుఁడుపోయి దౌలతరావునువెంట బెట్టుకొని తెల్లవారుసప్పటికి వచ్చెను. దౌలతరావు శవమువలెఁ బడి యున్నసోదరుని జూచి విలపించి యాతనిఁ బొరుగూర నుండనీయఁ జన దని కమలఁ జేహాళీరుంబ్రియాణముజేసి పల్లకిలో వానినుంచి

చుండిరావును సేవకులు వెంట రా బయలుదేఱెను. కమలహృదయ మానందభాయియొద్దనుండి బయలుదేఱి నెప్పటియట్ల చింతిల్లు చుం డెను. శ్యామసుందరుఁ డామెను సాగిసంపుటకుఁ గొఱుదూర మరిగి, కమలావియోగమున వివర్ణముఖుఁడై దాతలరావును వీడ్కొని యింటికిఁజనెను. కొంతదూర మిట్లు పయనము సాగినతరువాత రాణోజీ మిగుల నాయాసమొందఁ బల్లకిఁ జెట్టుక్రింద దింపిరి. దాతల రావు గుండెలు బాదుకొని యేడ్వనారంభించెను. కమల నిశ్చేష్ట యయ్యెను. పల్లకిలో నున్న రాణోజీ పల్లకిలోనే మృతినొందెను.

## అయిదవ ప్రకరణము.

రాణోజీవల్కారునకు దాలతరావు తమ్ముఁడు. వయసునఁనీతఁ డు రాణోజీకిఁ దమ్ముఁడైనను గుణములయం దతనికి దాతలరా వన్న యనియు రూపమున నచ్చముగ నన్నగారినోటనుండి యూడి పడి నటు లుండెనునియుఁ జెప్పఁబడును. అభిమానముచేత నతనిభార్య యుఁ బతివ్రాతముచేత నతనిస్నేహితులును, నీలమేఘశ్యాముఁ డని వర్ణింతురు గాని యతఁడు నిజముగ మూలకాకివలె నల్లనై యుండ మనుమాట్లయైన లేనివికారాకారుఁడు. దుబ్బులవలెఁ దెగ పెరిగినమీసమునలుఫునకు వానిమొగముయొక్కనలుపునకు, రవం తయు భేది ముండదు. అతనిచక్కఁదన మంతటితో సమాప్తము నొందకయెఱిగినబొట్టుకడుపుతోడను, శరీరముయొక్కవిపరీతపులావు తోడను, గొంచెము దీర్ఘమగుముక్కుతోడను, జూచువారికి నవ్వు బుట్టించు చుండును. అన్నకుఁగుయుక్తులలో సహాయమైయిరువురును గొప్పయుద్యోగములు సంపాదించి, హల్కారుసంస్థానమున మంచి

వారని పేరు సంపాదింపకపోయినను దేశమున దుర్మార్గమున , కయినను బేరు వహించిరి. అట్లుండియు నంతవఱకుఁ దమ యేలికవిషయమేదో హామును దలఁచినట్లు లేదు.

ఇట్లు రాఘోజి తనపాలిటిమృత్యుదేవత మైవచ్చిన యెద్దుచే గాయములు దగిలినందునఁ బల్లకియందు మృతినొంద దౌలతరావు శవము నందెయుంచి జామునొ ద్దెక్కువఱకు కమలాబాయితో నందూరునగరముఁ బ్రవేశించెను. శవమును దనగృహమునకుఁ గొనిపోక స్మశానమున కాచారిని దీసికొనిపోయి కమల నింటి కంపి తనభార్య కప్పగింపు మని దుండిరావు నంపి బంధుజనులను రుద్రభూమికిరమ్మని వర్తమాన మంపి వారు వచ్చినతరువాత తనసోదరునకు యథావిధిగ నగ్నిసంస్కారముఁ జేసెను. లక్కడకువచ్చినకులస్థులందఱును, "మనుష్యులు కాలము తప్పినతరువాత వివాహ మూఁడఁగూడదనియు దైవవశమునకు నెవ్వరేమి చేయఁగలరనియు నంతసుందరికి వివాహమైన నెలకీ వైధవ్యము వచ్చుట యన్యాయ మనియుఁ నామె కీదురవస్థకే యీశ్వరుఁ డీపెండ్లి సంకల్పించె" ననియు బహువిధములఁ జాలినొందిరి. దౌలతరావుభార్య యగుదుర్గాబాయి పెద్దపెట్టున నేడ్చుచు వీధిగుమ్మముదగ్గఱ కెదురుగ వచ్చి తోడికోడలిని, గౌఁగలించుకొనిరోదనముచేసి, "అమ్మా! తోడికోడండ్రిమని పట్టుమని మనమిద్దఱము నొకనెల మైనను గాపురము సేయ మైతిమి. నీ వెంతదురదృష్టవంతురాలవో, యేభోగ మనుభవింపకముందె పసుపుకుంకుమనైన మనసు దీఱఁ బెట్టుకొనకముందె యొకముద్దుముచ్చట దీరకముందె పెండ్లి మైననెలకె యీలాగై తివిగదా! అమ్మా! మొదటిపర్యాయమే నిన్నీ హ్వీతలోఁ జూడవలసివచ్చెఁగదా తల్లీ! నీవింకను వచ్చినతరువాత నిద్దఱమును గాఁపురము సేతువలె ననుకొన్నాను గాని యింతవఱకు వచ్చునని యెఱుఁగను తల్లీ" యని పరిపరిభంగుల నంగ లార్చి కమ

లయుఁ గొంచెము దుఃఖింప నామె నోదార్చి తానూరకుండెను. కమల యెందుచేతనో ధైర్యము జిక్కఁబట్టి యంతవిస్తారముగాఁ బొగ లుట మాని గుండె రాయి చేసికొనెను. అగ్నిసంస్కారాదులఁజేసి దొలతరావు కర్మనారంభించి రెండుదినములు గడచినవెనుక దుండిరావును బిల్చి, కమలనుగూర్చికొన్నిసంగతు లడుగఁదలఁచి యిట్లనియె.

దొల—ఓరీ! దుండీ! మాయింటి కెంతదుర్దశవచ్చినది? నాకుఁ గుడిహస్తము పడిపోయినది గదా, యింక నాబ్రతుకేల?

దుండి—అవును. దైవనశమున కేమిచేయఁగలము? మీకేమి మూఁడేండ్లదామె మీవదినగారిమాట దలఁచిన నాగుండెలు తాళుట లేదు.

దొల—ఆహాహా! ఏమి యీమెయందము! దైవము మిక్కిలి యయోగ్యపుఁబని చేసినాఁడు. ఇంతటియందగత్తెను నే నెందుఁ జూచి యెఱుఁగను. ఇటువంటికన్య యెంతయదృష్టనంతునకు భార్యయగును.

దుండి—(కొంచెమాలోచించి సందేహముతో) ఆమెయెక్కడి కరుగఁగలదు. పాపము! ఇఁక నీవే దిక్కు. నిన్ను గనిపెట్టుకొని యుండును గనక నీ వామెసుఖముఁ జూడుము.

దొల—మతే. ఆమె నాదగ్గఱ నుండునా? పుట్టినింటి కరుగు నేమో. అయితే యీమెను మాయన్నగారు వివాహ మాడినారా?

దుండి—వివాహమైనప్పుడు నే నక్కడలేనుగాని పెండ్లి యైన దని మీయన్నగారు నాతోఁ జెప్పినారు. తోఁటివలోఁ దన్నడిగినవా రందఱితోడ నీమె తనభార్య యనియే చెప్పెను. పెండ్లి యగుటకు సందేహములేదు.

దొల—అయినదా? నేను కాలేదనుకొన్నాను. సరే, ఇఁక విచారమే లేదు.

దుండి—విచారమెందుకు? నాడగ్గఱ దాచక నీమనసున నున్నది చెప్పు. నీ కేమైన నాశ కలనా? మనకు లాభించునెడలఁ బెండ్లి కాలేదని చెప్పుదము.

దౌల—మిత్రుఁడా! నీవు నాకేమయిన సహాయముఁ జేసెదేని యీకమలను మాయన్న పెండ్లి యాడలేదని నేను వివాహ మాడ వలయునని యున్నది. నీవు నన్ను మఱిగొకలా గెంచవద్దు.

దుండి—నీకుఁ బ్రియము సేయుటకంటె నాకుఁ గర్తవ్య మేమున్నది? ఆమెను సయమునభయమునలొంగదీసి నీకు వివాహముఁ జేయింతు. ఈపదిదినములకర్మ ముగిసినదాక నోరెత్తఁబోకు.

అని వారుమాటలాడుకొనుచుండ దుర్గాబాయి లోపలినుండి వచ్చి కమలాబాయిదురవస్థకుఁ గొంచెమువిచారించి, యామెతల్లికిని, దమ్మునకును నత్తమానము సంపు మని భర్తతోఁ జెప్పెను. సాధారణముగ నేమికారణముచేతనో కాని దుండిరావునకు దుర్గ యనిన చో నొకవిధమైన భయము గలదు. అందుచే నామె వచ్చినతోడనే లేచి యతఁడు మెల్లఁగా జాఱెను. తరువాత దౌలతరావు కమలపుట్టినింటికి నత్తమానము సంపుటకు సమ్మతించి తనమనోరథమును భార్యకు నెఱిఁగింపఁగోరి యామెయొద్ద భయముగలవాఁడగుటచే రవంత సంశయించి యూరకుండెను. దుర్గాబాయి సద్వంశమునఁ బుట్టి సద్గుణములు గల యొకసుందరి. సదాచారుఁడు కానిభర్త సద్గుణపుంజమగుభార్యకు జడియుట స్వభావమే యగుటచేత దౌలతరావున కామె పితికిమం డయినను నీమూర్ఖుఁడు చీవాట్లకు వెఱవక యప్పుడప్పుడు తనమనోరథముల నామెకుం దెలిపి యామెచే మందలింపఁబడువాఁడుక గూడ కలదు. దౌలతరావు దుర్గను జూచి సంశయ మెల్ల విడిచి యిట్లనియె.

దౌల—పిల్లలు లేనివారిబ్రితుకు వ్యర్థము కదా! మాయన్నకు

బిడ్డలు లేకపోవుటచేత నేనే కర్త చేయనలసివచ్చినది. నాకుఁ బిల్లలు లేరు. ఈవల్కారువంశ మింతటితోఁ నాశనమే కాఁబోలును.

దుర్గ—(ఈమాటలు విని సిగ్గుపడఁ దలవంచుకొని) "మీ కానని నైనఁ బెంచుకొనుఁడు" డని ప్రత్యుత్తర మిచ్చెను.

దొర—పెంచుకొనినవారికి ముప్పు గడచుట యరుదు. అంత కన్నఁ దెగించి మఱియొకదానిని బెండ్లియాడుట యుత్తమము. నీ కిష్ట మయిన దోసట్లు చేసెద.

దుర్గ—నాకిష్ట మయినది కాని మీ వియ్యపురాఁ బిల్ల నిచ్చు వాఁడెవరు?

దొర—ఇచ్చెదువాఁడెవరు? పిల్ల సిద్ధముగనే యున్నది. నీవియ్యమండిన—నది—

ఈమాట లతనినోటినుండి వాఁగఁగానే దుర్గ వెలవెలఁబోయిచూడ సాగి, యెవరి పిల్ల యెవరని యడిగెను. అప్పుడు దొరతరావు లేచి భార్యచేతులు రెండును బట్టుకొని, "నే నొకమాట చప్పెదను. కోప పడక వినుము. కమలను నాకిచ్చి వివాహము చేయు" మని యిఁక నేమో చెప్పఁబోవుచుండ దెబ్బఁ దిన్న పామువలె బుస్సని లేచి దుర్గ కోపావేశముచేఁ బెదవులు తడఁబడ నిట్లనెను. "ఛీ ఛీ! నీవంటి కఠిన చిత్తుని భాపకర్మని నేనెందుం గనలేదు. అన్న గారిచితి తిన్న గఁజల్లాన లేదు. అప్పుడే పుట్టెడుదుఃఖములో నున్న యాయనభార్య నో దార్చుటకుమా టాడెను బెండ్లియాడెద ననిచెప్పుటకు నో రెట్లు వచ్చెను. విధవయని సందేహము లేదు. అన్న పెండ్లాము తల్లివంటిది గదా యని గౌరవము లేదు. నీముఖముఁ జూచినవారికి పంచమహా పాతకములు జుట్టుకొనును." అని యామె నింద నేయుచుండ దొరతరావు మెల్లఁగ నామెతో "ఆమె నిజముగ విధవ యైనచో నాది తప్పే. మాయన్న యామెను బెండ్లి యాడలే దఁట" యనెను.

దుర్గ.—"ఈమాయమాట లెవరు నీతోఁ జెప్పినారు? దుండి రావా యేమి? వానియమ్మకడుపు మాడ. వానికి మరణము రాదు. ఆకాళికాదేవికి వానిమీఁద దయ. ఆదిక్కుమాలినవాఁడే నాకొంపఁ దీయుచున్నది. ఊరిలో నాటివారు విన్న నేమందురు? ఆమెకుఁబెండ్లి గాకున్న వైధవ్య మనుభవించుట కామెకు ముచ్చటా?"

అని పలుక దాలతరావు భార్యను గోపింపవలదని బ్రతిమాలి, నీకు సవతి వచ్చు ననురోషముచే నిట్లను చున్నావు. కోపపడక నాముద్దు చెల్లించు" మని వేఁడెను. అప్పలుకులు దుర్గ కలుక రెట్టింప "నాతో మీరు నూటలాడనద్దు. నాపనిమీఁద నేనుబోయెద" నని చేయివిదలించుకొని లోపలికింబోయెను. తనకు సవతి వచ్చు ననుసీర్ష్య చేతనో విధవను వరించుటచేఁ గలుగునపత్రిష్ఠను భరింప లేకయొ దుర్గ మిగులఁ గోపము విచారము నొంది తనభర్తకుం దనకుఁ జరిగిన ప్రసంగ మంతయుఁ బూసగుచ్చినట్లు కమలకుం దెలిపి జాగ్రత్తగ నుండు మని చెప్పి యామెకు నేసహాయము గావలసినఁ దాను జేసెద నని వాగ్దానముఁ జేసి యంతలోఁ దృష్టిగలుగమిఁ దమయింటిపోరు గుననున్న రాధాకాంత రావుభార్యయగురోహిణీబాయియొద్దకుఁబోయి యీవార్త యామెకుఁ జెప్పి, రాధాకాంతునితోఁ జెప్పి సాయముఁ జేయుమని కట్టుదిట్టము చేసి వచ్చెను. దుర్గాబాయి దాలతరావు యొక్కదురుద్దేశముల నెఱిఁగించినమెనుక కమల మిగులభయపడుచుఁ దోడేలునోటనుండి విడిపింపఁబడి పులినోటఁబడితినిగదాయనిదుఃఖింప నారంభించెను. మఱునాఁడు రాధాకాంతరాయలు భార్యచే విని తీనురాలగుస్త్రీకి మానహాని రాకుండఁ గాపాఁడవలె నని నిశ్చయించి "కమలతో మాటలాడి ర"మ్మని రోహిణి నంపెను. రోహిణియు దుర్గయు నెన్నివిధములనో తరచితరచి యామెవివాహమును గూర్చి యు స్థితినిగూర్చియుఁ దెలియఁగోరి యనేకప్రశ్న లడిగిరిగాని యామె

తిన్నగాఁ బ్రత్యుత్తర మీయక, "నాకర్మము నేననుభవింపక తప్పదు. జలమరణమొ, యగ్నిమరణమొ నామొగమున వ్రాసి యున్నది. నాకు మానహాని కలుగకుండ మీయుమాత్రము చూచుచుండుఁ"డని యుత్తరముచెప్పెను. ఆమాటలఁబట్టి యామెకుమృతుఁడైనభర్తపై గాఢానురాగము గల దనియు, నందుచే నామె ప్రాణత్యాగముఁ జేసికొను ననియు నిశ్చించి రోహిణి మిగుల బాగరూకతతోనుండు మని దుర్గకు బోధ చేసి మానహాని సంభవించునెడలఁ దనయింటి కామె సంపు మని నొక్కిపలుమాఱు చెప్పి యింటి కరిగెను. ఆవేళమధ్యాహ్నము రాధాకాంతరావు దొలతరావునకు నట్టి దుష్కార్యముఁ జేయ వలదని హితోపదేశము చేసెను. ఆహిత మతనికి విషప్రయోగ మగుటచేత దొలతరావు మండిపడి వృద్ధుఁడగు రాధాకాంతుని ననరానిమాట లనెను. రాధాకాంతుఁడు వానిమాటలకుఁ దల పంకించి యావిషయమున నెంతపని యైనఁ జేయనిశ్చయించెను. దొలతరావామెను దప్పక వివాహమాడుటకు నిశ్చయించెను. కమల మానహాని సంభవించునని మృతినొంద నిశ్చయించుకొనెను.

## ఆఱవ పరికరణము.

మహారాష్ట్రప్రభువులలో హోల్కారుకటుంబము మిగుల గౌరవమునకుం బాత్రమైనది. ఈహోల్కారువంశమును స్థాపనము జేసినమొరుఁడు మలహారురావుహోల్కారు. ఈతఁడు క్రీ. శ. 1693వ సంవత్సరమున జనియించి, మొదట పీష్వాలయొద్ద సిపాయిగ బాహు బలాతిశయముచేత వాసికెక్కిన యోధవరుఁడై తనప్రభువులకు ననుగ్రహపాత్రుఁడయ్యెను. అందుచే పీష్వాయను బాలాజీరా వితనికి

మాళవదేశమున జాగీరు లిచ్చి తనకు లోఁబడి యుండున ట్లొకచిన్న రాజుగ నొనర్చెను. తరువాత మలహారురావు మఱికొంతరాజ్యము సంపాదించి మాళవదేశమునకున్న యిందూరుసగరమును రాజధాని గఁ జేసికొని వేరుసకుమాత్రము వీష్వాకు లోఁబడినట్లుండి మాటల చేతను, సప్పుడప్పు డంపుస్వల్పబహుమానములచేతను, దమలోంగు భాటును దెలియఁజేయుచు, నిజముగ సర్వతంత్రిస్వతంత్రుఁడై యథేచ్ఛగ రాజ్యముఁ జేయుచుండెను. కులమున నీచుఁ డగుగొల్లవాఁడయ్యు బాహుబుద్ధిబలము గొప్పవాఁడై మలహారురావు కాలఁదికాలమున నొకసామంతరా జగుటయె కాక యెల్లవిధముల నైశ్వర్యశాలి యయ్యెను. కాని యీతని యుత్సాహనృత్తమునకు మూలము వచలించినట్లు భగవంతుఁ డాయనకుమారరత్న మగుఖండేరావును స్వర్గలోకమున కెత్తుకొని పోయెను. ఖండేరావు మృతినొందునప్పటికి, కితవృద్ధుఁడై కాటికిఁగాళ్లుచాపుకొని యున్నతండ్రియు మాలిరానను నొకమగశిశువును, గుణవతియు విద్యావతియు నగుననహల్యాబాయి యనభార్యయు, గుణముక్తాభరణ యగుముక్తాబాయి యనుకూఁతురు నుండిరి. మలహారురావు మనుమని మనుమరాలిని జూచికొని పుత్రుని మరచి నిండుజవ్వనమున భర్తృహీన యయ్యుఁ బాతివ్రత్యమే ప్రధానము చేసికొని యెంటిపూఁటభుజించుచు, నేలఁబండుకొనుచుఁ బుణ్యకార్యములఁ జేయుటచేఁ గాలము బుచ్చుచు వివేకురాలగుకోడలిం జూచుకొని దుఃఖము దిగమ్రింగి యెట్టెటో రాజ్యభారము గొంతకాలము మోసెను. తదనంతరముఁ గొన్ని దినములకు మలహారరావు కాలధర్మము నొంద మనుమఁడగు మాలిరావునకు మంత్రి లంచములఁ బట్టము గట్టిరి. కాని యదిరకాలంబుననే వానికిఁ గాల మాసన్న మగుటచే నతఁడును దండ్రితాతల దర్శింపఁ బోయి హల్కారివంశమునసంతతికిఁ బోనస్తమించునట్లు మగపురుఁగులేకుండ

జేసెను. భర్తయు, మామయుఁ గుమారుఁడు నించుమించుగ నొక మాసు కాలధర్మము నొందుటయు హోల్కారువంశమునశించుటయు నిందూరురాజ్యలక్ష్మీలతనవలె సనాథయగుటయు జనులు రాజహీనులై యుంటయుఁజూచి యహల్యా యబలయయ్యు దుఃఖసముద్రమునము నింగియు విధిలేక ప్రజారక్షణార్థమై రాజ్యముఁ బూనెను. ఇది యా మెమంత్రులలో ననేకుల కిష్టము లేదు. ఇష్టము లేకున్నను, దేశ మరాజమై పరరాజులపాలగుటఁ గన్నులారఁ జూడలేక యహల్యా బాయి యంతటిసాహసముఁ బూనవలసి వచ్చెను.

రాఘోబావల్కారు మృతినొందినవార్తనువాఁడు మహాపురము నుండి శ్యామసుందరదత్తు రాధాకాంతరాపుగృహమునకు వచ్చిబుషి కిం దనకు జరిగినముచ్చటలను రాఘోబామరణవిధమును దననసహాయము ను దల్పెను. శ్యామసుందరదత్తుయొక్కతండ్రియగు పరమేశ్వరదత్తు రాధాకాంతరాయునకుఁ దనకుఁ బ్రాణమిత్రుఁడైనందుఁ దనమిత్రుని కుమారుని భాగుచేయవలెనని రాధాకాంతుఁడు శ్యామసుందరున కప్పటికి స్వల్పకాలముకిందట నెలకు ముప్పదిరూకలజీతము గలయు ద్యోగమును జెప్పించి, యతనికి నెవ్వరు బందువు లచ్చటలేమిఁ దన యింటనె భోజన మిడుచు వాని నభివృద్ధికి దెచ్చుచుండెను. రాధా కాంతరావు చనిపోయిమలహారురావునకు గుండెకాయ యనియు బహిఃప్రాణ మనియుఁ బ్రజలు చెప్పుకొనుటకాకయె వారతనియం దమితగౌరవ ముంచి యతని యాజ్ఞానువర్తులై యుండిరి. రాధా కాంతుఁడు డెబ్బదిసంవత్సరములకన్న నెక్కువవయసు కలవాఁడు. అ యినను దేహపటుత్వము చెడక దార్ఢ్యము కలిగి యుండెను. జీవించి యున్నప్పుడు మలహారురావునకును, నతఁడును మాలిరావును మృతి నొందినవెనుక నహల్యాబాయికిని రాధాకాంతుఁడు తనప్రాణములు గూడ ధారబోయునంతటిభక్తిగలిగి నిమ్నపటియై వర్తించెను.

శ్యామసుందరదత్తు రాధాకాంతునియెడలనుంతకృతజ్ఞతను జూపుచు రాణియందు నట్టిభావముంచి పనిచేయసాగెను.

వచ్చిననాఁటిరాత్రి రాధాకాంతరావు శ్యామసుందరుని వెంట బెట్టుకొని శ్రీయహల్యాబాయిరాణీగారిని దర్శించుటకుఁ బోయి వాకిట నిల్చి తమరాక .నెఱుంగఁజేయుమని లోనికిఁ బ్రతిహారి సంపెను. లోపలికి రమ్మని రాణీగారి సెలవైనదని సేవకుఁడు వచ్చి తెలుప సంతఃపురమున నొకగదిలోనికి వారిం గొనిపోయెను. ఆగదిలో ముత్యాలజాలరువలె నడుమ వేయంబడి తెల్ల తెఱచాటున నల్లని బక్కపలుచని యంగనయు నామెకుఁ గొంతవెనుకగఁ బదునాఱువత్సరములయీడుగల జవ్వని యొక్క తెయుఁ గుర్చీలపైఁ గూర్చుండిరి. రాధాకాంతరావును శ్యామసుందరుఁడును తెరసమీపమునకుఁ జని యా నల్లనిస్త్రీకి నమస్కారము గావించి తమకై వైవంబడిన పీఠములపై సుఖోపవిష్టులైరి. దత్తదివఱకెన్నఁడు నహల్యాబాయిని జూచి యెఱుఁగఁడు. కాఁబట్టి సౌందర్యవతిగాక నల్లనిశరీరకాంతి గలిగి సామాన్యస్త్రీవలె సాధారణవస్త్రములు గట్టుకొని యాభరణములైన దాల్పక కృశించియున్న యాయంగనను దనయేలికయగు రాణిగఁ గొంత సేపటివఱకుఁ దలంపక రాణి యెంతోవైభవముతో నుండునని యు నిఁకముందు వచ్చుననియు నెమరు చూడసాగెను. అట్లు వీరిరువురు లోని కరిగి కూర్చుండినవెనుకఁ గొత్తవాఁడగుదత్తునిఁ జూచి పడుచుకన్నెయగు ముక్తాబాయి దగ్గఱనున్నగదిలోనికిఁ జనెను. అప్పుడహల్యాబాయి తెరదీయించి దత్తును రాధాకాంతుని దేఱిపాఱఁజూచి, "నీవు మాతోమాటలాడిన దీభాలుని విషయమేనా" యని యడిగెను.

రాధా—చిత్తము ఈకుఱ్ఱవాఁడే. ఏలినవారు సాయంబెట్టిభావముంచినారో యీబాలునియందుఁ గూడ నట్టిభావ ముంచఁదగును.

అని రాధాకాంతరాయలు మెల్లగ నుడువుచుండ రాశికను లక్ష్మీలక్కులనుండివేఁడికన్నీళ్ళబిందువులు జారనారంభించెను. అంతయూ కస్మికదుఃఖమునకుఁ గారణ మేమని వీరాలోచించుచుఁ గొంతసేపటికి గద్గదస్వరముతో రాధాకాంతరా విట్లనియె. "అమ్మా! యేమిది? ఇట్లు మీరుండుటకుఁ గారణ మున్నను ధైర్య మూనక విధిలేదు"

అహల్యాబాయియు నామాటలు విని యూరట లేక యీ భాలునిమొగ మచ్చముగ నాతనినలె నున్నది. హా! మాలిరావు నాయనా! నీమరణముచేతనేకదా నే నీవిశ్వాసహీనులగు మంత్రిప శువుల నాశ్రయించుట? హా! తండ్రీ! న న్నేకాకిగాఁ జేసిపోతివా?" యని యామె విచారించుచుండ లోపలిగదిలోనుండి ముక్తా మణులవలె భాష్పములు చెక్కులమీఁదినుండి జార ముక్తాబాయి బేలయై రోదనము జేయసాగెను. రాధాకాంతుఁడు వారివిలాపముచే హృదయము గరఁగ రవ్వంతవంతఁ దానుఁగూడనొంది యనుచితమగు నాకార్యము మానుట పురుషలక్షణ మని కన్నీరు దుడుచుకొని, "అమ్మా యేలినవారు విలపింపధైర్యము జెప్పువా రెవరు? మాలి రావు మీగర్భమునఁ బిచ్చుపెట్టిపోయెను. ఇది యాజన్మాంతమును బోవునదియు మఱల వచ్చునదియుఁగాదు. ధైర్యముఁ దెచ్చుకొన్నను మీరే దుఃఖించినను మీరే ప్రజలు మీబిడ్డలు. ఆకుమారుఁడు పోయిన మే మున్నవార" మని యూరార్పు రాశి కొంత సేపఁ దేరెను. తరువార వా రిట్లు మాటాడిరి.

అహల్య—నేను నీవుచెప్పినట్లు ప్రజలనే బిడ్డలుగనమ్ముకొంటి నిగాని వారు నాయందు విశ్వాసములేక రాజ్యమునకు శత్రువులుగఁ దొరిద ఱున్నారు.

రాధా—అమ్మా! అంత పాపకర్ములు, నదృష్టహీను లెవ్వరు?

అహ—నేను నీయందును గంగాధరజస్వంతరావునందు నా యాసలన్నియు నిల్పియుంటిని కాని నాయాస—

రాధా—(స్వగతము) అమ్మా! నావిషయమై మీకు నం దేహమేల? ఇదిగో మీపాదములు సాక్షి నేను నాపాణముకన్నను లెక్కసేయను. నావిశ్వాసము మీకు విశదము.

అహ—నేను నీవిషయము చెప్పలేదు. గంగాధరజస్వంతరా వునుగూర్చి నిన్న సత్కారము నాగగ్రహమునచ్చి కుమారుని బెంచుకొమ్మని నాకనేకవిధముల నుపదేశ మొసర్చి నేను రాజ్యము పరిపాలించుట ప్రజల కిష్టములేదని కఠినముగా బలికెను. పురోహితుడును మం తియు నాకుపకారము సేయునని తలంచితిని గాని యిట్లగునని యెన్నడెంచలేదు. ఈమాటలు చెవిబడ ముక్తాబాయికి మనస్సు మనస్సులో లేక, "జస్వంతరావునకు మాయమ్మగారికిని వివాదము లేక యుండవలె ననినాకోరిక. దైవమా! నీవువీనికి సఖ్యము గలు గజేయు" మని తన మనస్సునం బ్రార్థినజేసెను. రాధాకాంతరావు గంగాధరునివిషయమై మొదటినుండియు సందేహము నొందుచుండు టచే నతని యనుమానము రాణి తెలిపినసంగతులచే ధృవపఱుపఁబ డెను. దత్తురాణీమాటలకు నర్థము స్పష్టముగా నెఱుఁగక, సర్వనత్ర నమునకు నధివలెఁ గనఁబడుచుండు జస్వంతరావు దుర్మార్గమునకు నొడఁబడునా యని వితర్కింపసాగెను. తరువాత నీకిందిసంభాషణ జరిగెను.

అహల్య—ఇంకను విశేషములేమి? రాత్రోజ్, పాపము పోయి నాఁడఁట. దొలతరావునకుఁ జాలకష్టము సంభవించినది.

రాధా—అతనికేకాదు. చచ్చెడివాఁడు చచ్చుచు నతఁడొక పిల్లగొంతుక గోసినాఁడు. వివాహమాడి యిప్పటికి నెలకాలేదు. పాప మాభార్యగూడ నిక్కడికివచ్చినది. ఆమె యతి సౌందర్యవంతురాలు.

దత్తు—అతిదుర్మార్గుఁడగుదొలతరావు పాప మామెను బాధించు చున్నాఁడఁట!

అహ—ఏమీ! నాపాలనారంభమందుఁ బతివ్రతలకు బాధ కలుగునా? అట్లయిన నామీఁద నతని కాగ్రహముపచ్చినను వచ్చుఁ గాక. దొలతరావును నేను మందలించి యామెకష్టమునుమాన్పెదను. ఆకష్ట మెట్టిదో నాకుఁ దెలియఁజేయుఁడు.

రాధా—వదినెగారిని దాను బెండ్లియాడుదునఁట. ఇది మంచిది గాదని మావంటివారు తెలుప నామెకు వివాహము కాలేదని చెప్పు ను. ఆమె వివాహ మైనది. వైధవ్య మనుభవింప సిద్ధముగనున్న ది. అయినను దమరిందు జోక్యము గలుగఁజేసికొనవద్దు. అతఁడు దుష్టుఁ డు. అతఁడు శత్రుగణములోఁ జేరిన మనకు నష్టముకలదు.

అహ—అతఁడు శత్రుపక్షమునఁ జేరినను సరే, నారాజ్యము పోయినను సరే. ఇంతపాపకర్ముని నేను జూచుచు సైరింపఁ జాలను. సాధుబాధ నివారింపకున్న నారాజ్య మెందుకు?

దత్తు—(తనలో) అహాహా యేమి యీమెధర్మగుణము! ధర్మ దేవత యీమెగా నవతరించియుండును. దేవుఁడీమెను రక్షించుఁగాక.

రాధా—అమ్మా! అట్లయిన జస్వంతరావుమొదలగువారిలో నెవ్వరు చేరినారు? ఏమిపరితిక్రియ మనము చేయవలయును?

అహ—జస్వంతరావుతో దొలతరావు చేరును. ఇంక నెవరు చేరుదురో తెలియదు. మీరు నాయందు గాఢానురాగ లగుదురేని నేను గెలువఁగలను. నేను శౌర్యముపరిథారముగా గలమహారాష్ట్ర స్త్రీనని నమ్ముఁడు.

రాధా—అమ్మా! మీపాదములుసాక్షులుగా శ్రీవిశ్వేశ్వరుఁ డు సాక్షిగ, నేను నాజన్మాంతముదాక, మీయెడ విశ్వాసముఁ గల్గి యుండెద. అబ్బాయీ! దత్తూ నీవుఁగూడఁ బ్రతిజ్ఞఁజేయుము.

దత్తు—అఖిలదేవతలు సాక్షులుగ నేను మీయాజ్ఞ నెఱవేర్తు నని, యట్లు పరిమాణము చేయుచున్నాను.

ఇట్లు వారు పలుక నహల్య సంతోషించి వారి నారాత్రికి వీడ్కొల్పిన దయ్యెను.

---

## పదనపరిక్రమము.

గంగాధరజస్వంతరావునలుబదియేండ్లలోపువయస్సుగలవాఁడు బుద్ధిచేతను, శౌర్యబలము చేతను నతఁడు తలంచినకార్యము లెల్ల నిర్వహింపఁ గలసమర్థుఁడు. మలహారురావు హోల్కారుకాల మునుండియు నతఁడు పురోహితుఁడును మంత్రియునై వైదికలౌకిక కార్యముల నమోఘముగ నిర్వహించుచు రాజమందిరమునకు మూలస్తంభమైయుండి, యాతఁడు మృతినొందినతరువాత నధికారమునంతను దనచేతనుంచుకొనవలె వని దురాశ జనియించినందున రాజ్యము నహల్యాబాయి వహించినఁ దనయాటలు సాగవని యామెను గుమారస్వీకారము జేసి; మ్మని బలవంతపెట్టసాగెను. కుమారుని బెంచుకొన్న యెడలనతఁడుయుక్తవయస్కుఁడగువఱకు రాజ్యము మంత్రులచేతులలో నుండుననియు, నందుచే దురాశాపీడితులగు వారిమూలమున దేశమునకుఁ గీడు రాఁగల దనియు, విశేషించి తనకు ముద్దులు మూటగట్టుకుమాతృ యుండఁగా నామెకు రాజ్యమొసఁగక పరుని నెవనినో తెచ్చి వాని కీరాజ్యమును గట్టిపెట్టుట యనుచితమనియు నెంచి యామె పెంచుకొనఁదలచ్చెను. అందుచే గంగాధరుఁ డాగ్రహించి తనలో నింకఁ గొండఱిని జేర్చుకొని రాణి పైఁ గయ్యవహించెను.

వెనుకటిప్రకరణమునఁ జెప్పఁబడినసంగతులు జరిగిన మఱు నాఁడురాత్రి గంగాధరజస్వంతరావుభోజనముచేసి తనమిత్రులనిమిత్త మెదురు చూచుచుండెను. అంతలో హరిహరపాండ్యాజీ యనుబ్రాహ్మణుఁడు తనయెట్టనిస్థూలదేహము దీపపువెలుతురులోఁ బెద్దసీడను వ్యాపింపఁజేయవచ్చి, "అయ్యా! గోవోజీరావు దొలతరావుమొదలగువారు సిద్ధముగ నున్నారు. వారి నిక్కడికి రమ్మని నేను జెప్పి నాఁడను. వారు త్వరలో రాఁ గలరు. మీభోజన మైనదా?" యని యడిగెను "ఆహా! నేను సిద్ధముగ నుంటిని. కాని రఘునాథరావేమనుచున్నాఁడు? నేను జెప్పినట్లు నీవు చెప్పినావా?" అని పాండ్యాజీతోఁ బ్రత్యుత్తరమిచ్చి కొన్నిప్రశ్నలు వైచెను.

హరి—ఈకార్యము రఘునాథరావున కిష్టమే. నీ వెపుడు రమ్మనిన నపుడె దండెత్తినచ్చి యహల్యాబాయిని సింహాసనము నుండి లాగును.

జస్వం—నిజముగా నాతఁడటు వాగ్దానము జేసినాఁడా?

హరి—అతనికి నేను గుండెకాయను. నాతో నిజము పలుకునుగాని యబద్ధము పలుకఁడు. నీవు కొంతరాజ్యము వాని కిచ్చుటకు సమ్మతింతువేని నిన్నే హోల్కారుగఁ జేయునట్లుకూడ నేను జక్కఁజేసినాను.

జస్వం—ఆహాహా! నాకు నీకంటెఁ బరమమిత్రుఁడు లేఁడు. నన్ను హోల్కారుగఁ జేసినపక్షమున నే నతనికి సగమురాజ్యము నిచ్చుట యాశ్చర్యమా కష్టమా? కాని నేను హోల్కారును గావలె ననుపట్టింపులేదు. ఈయాఁడుదానిపాలనలో నుండకపోయినఁ జాలును. అహల్యను జూడ నాయొడలు మండుచుగాని ముక్తాబాయిని గనుఁగొన్న నాహృదయము జాలినొందును.

అని జస్వంతరావును హరిహరపాండ్యాజీయును ముచ్చటించు

సమయమున సేవకసమేతుడై గోమోజీరావు గుమ్మముచాటి వచ్చెను. అంతట జస్వంతరావు మాటలాడవలదని పరమవైదికుడగుహరిహరునకుఁ గనుసన్న జేసిముందుగా "ఓహో! కొత్వాలుగారు కాఁబోలును. మముఁ జెఱసాలలో నుంచుటకువచ్చినారా యేమి! ఆయనయెవ్వ" రని పరిహాసముగఁబలికెను. గోమోజీరావుసవ్వుచు "మీరు రాణిసైన్యపుటల్లరులు గావింపుచుండ వారిసొమ్ము దినువారము మే మూరకుందుమా? అయితే దాలతరావు రాలేదా? ఈతఁడు నాస్నేహితుఁడు. ఈతనికార్యభారము వాసియూగ్రామము. మనకార్య ములు కనుకూలుఁడు. ఇతనిపేరు సకారామని చెప్పునంతలో ద్వా పరసమేతుఁడగుకలివలె దాలతరావు దుండిరావుతోఁ గూడ గృహము ప్రవేశించెను. జస్వంతరావు వారిని గూడ సన్మానించి యండతిని మేడమీఁదికిఁ గొనిపోయెను. అందఱు నొకరినొక రెఱిఁగినవారేకాని సకారాము నెవ్వరు నెఱుఁగరు. అతఁడు వచ్చి గోమో జీకిఁగుడిపక్కను గూర్చుండెను. అతనియెదుటఁజదువరహస్యములను మాటలాడుకొన సందఱు సందేహించిరి. కాని గోమోజీరాయని పోర్తిత్సాహముచే నివారితసంశయులై మూటగట్టుకొని వచ్చినరహ స్యములను విప్పిరి. అప్పుడు వారందఱు నీక్రిందివిధమునమాటలాడిరి.

జస్వ—స్నేహితులారా! మనమిచ్చటఁజేరిన దెందునిమిత్త మో మీరెఱుఁగుదురు. మనస్వామియైన మలహారురావుగారుచని పోవుటయు వారికిఁ గుమారులు మనమలును లేకపోవుటయు మన కింతటిపరిచారమును శ్రీమను గలిగించినవి. అది యటుండ వంశనా శనమయ్యెనని విచారముగలిగి మనరాణిగారికిఁ బుత్రస్వీకారముఁ జేయవలెనని నేను బ్రయత్నము సేయుచుండ మనరాణి—రాణి యనఁటకు నో రాఁటలేదు—అహల్యాబాయి మనపై నధికా రముఁ జేయవలెనని పెంచుకొనెనని స్పష్టముగఁ జెప్పినది. అదిగాక

నన్ను నడ్డమైనమాట లాడినది.

గోమో.—ఆహాహా! ఎంతదుష్కార్యము. ఆఁడుది రాజ్యము చేయుటకూడ వచ్చినది.

దౌల—ఆమెకు మామగారిచావు కుట్టగుంటచావు పంపుగ దైనది. ఎంతకఠినురాలు గాకున్నఁ గుమారుఁడు కడతేఱి మూఁడు మాసములు కాలేదు. ఇంతలోనే రాజ్య మేలఁ దలంచునా?

జస్వం—కొమకు చచ్చెనని విచారము గాని, ప్రజలు తన్నే మందురో యనులజ్జగాని యామెను బాధించుటలేదు. రాజ్యకాంక్ష దుఃఖమును లజ్జను గూడ మటుపించునుగదా!

దుండి—కర్తవ్యాంశమును వేగమె వితర్కించుట మంచిది.

జస్వం—ఇపుడు నేఁ జెప్పఁదలఁచిన దేమన్న మనమందఱము పరువు గలమహారాష్ట్రులము. శివాజీకాలమునుండియు మనవారు ప్రాణములకంటె మాన మెక్కువగ నెంచినమాట నేను వర్ణింప నక్కఱలేదు. ఇంతంతబలవంతుల మై యింతంతబుద్ధిమంతుల మై కటకటా! తుదకు పనికిమాలినయాఁడుదానిచేతఁ బరిపాలింపఁబడవల సినంతటిదురదృష్టవంతులమైతిమి. ఈయాఁడుదానిప్రభుత్వమున మన కున్నగౌరవము నిలుచునా? మీ రీమెచే నేలఁబడుట కిచ్చగలవారా? మీకు మీసము లేదా? శూరులు కారా? మహారాష్ట్రులకుఁ బుట్టలేదా? మీరు మహారాష్ట్రు లగుదు రేని యామెను రాజ్య విహీనురాలుగఁజేసి ప్రతివిషయమున నామెయత్నమునకు విఘ్నము గావింపుఁడు. ఇది మీకు సమ్మతమేనా?

దౌల—సమ్మతమా యని యడుగుచున్నావా? ఆఁడుదాని పాలనములో రెండుమూఁడునెల లున్నందుకే సిగ్గుపడి తల పొట్టలోఁ బెట్టుకొనుచున్నాను. నీవెట్లుచెప్పిన నట్లు చేసెదను. ఈమెప్రయత్నము భగ్నము చేయుటకు దేశమున నున్నభిల్లులను సహాయము

జేసికొని మనము దేశము కొల్లగొందము. అప్పుడామె లొంగును.

జస్వం—ఆమెమీఁదఁ గోపముచే నిష్కారణముగనిరపరాధులగుజ్జిజలను క్షోభపెట్టుట మంచిదికాదు. మన మెంతకొట్టుకొన్నను దేశమున కరిష్టమురాఁగూడదు. ప్రజలసుఖము చెడరాదు.

గోమో—నేనిదివఱకే దీనినిగూర్చి కొంచెమాలోచించినాను. ఉదయపురమహారాణిగారికి వత్ర్తమాన మంపి మనదేశముపై దండెత్తుమని ప్రోత్సాహపెట్టి యతనికిఁ దగుసహాయము జేయుట యుక్తము. భేతాళసింగుతో నే నిదివఱ కామాట తలపెట్టినాను.

జస్వం—రాజపుత్రులసాహ్యులు. తీసికొని వచ్చుటమె కాని మనల వదిల్చుకొనుట మనకాతతరము గాదు. అందుచే వారిని బిలువ వలదు. ఒకరిని బిలుచుటయే యుక్తమైన శ్రీరఘునాథరావును రమ్మందము.

దౌల—కొంచెమది బాగున్నది. (అనిదుండిరావు చెవిలో) ఈజస్వంతరావు మెల్లగ రఘునాథరావునుఁరప్పించి తనమనోరథసిద్ధికై ప్రయత్నించుచున్నాఁడు. మనము భిల్లులను వదలఁ గూడదు.

దుండి—అయ్యా! యింకొకసంగతి. మనోరహస్యములనెఱుఁగుటకు రాధాకాంతుఁడును, వానితోనున్న శ్యామసుందరదత్తును, దమతపస్సు ధారిపోయుచున్నారఁట. వారు మనలనుబట్టికొందురఁట జాగ్రత్త.

దౌల—చెప్పుట మఱచితిని. ఆకుఱ్ఱవాఁడుశ్యామసుందరుఁడు తెగనీలుగుచున్నవాఁడఁట. ఓయీ! గోమోజీ! యేదోవంకబెట్టి వానిని గడతేర్చు నుపాయముఁ జూడుము. నీవు కొత్వాలువు గదా యేపనినైనఁ జేయఁగలవు.

గోమో—వాఁ డక్కడ నన్నుఁగూర్చి పేలుచున్నాఁడట. వానివిషయమై యెపనిఁ జేయుమన్నను జేయుదును. ఇఁక మన మరుగుదము లెండు.

జస్వం—మీరు నాపలుకుల కియ్యకొనిరి. గనుక నే నామెతో బ్రిత్యక్షుకము వహించెద. ఆమెదగ్గఱ నాకుద్యోగము వద్దనియుఁ గొడుకును బెంచుకొనకయున్న నామెకు మీకు సంబంధములేదనియు నామెకు నేనుత్తరము వ్రాసెద.

గోమో.—నామాట నీవందువ్రాయకము. నేనీకొత్వాలు పనిలోనుండియే నీకు సమస్తసహాయములుఁ జేసెదను. ముందుగా నుద్యోగము మాను కెందుకు?

జస్వం—ఇంతటిధైర్యమేనా నీది? ఓయీ దొలతరావు! నీవు మీయన్న భార్యను వివాహమాడెడవని విన్నాను. ఆపనిమాత్రిము వద్దు. అట్లుయిన మనపైఁ బ్రిజలకు సమ్మకముండదు.

దొల—దాని కేమిలే యెట్లో సొసాయించవచ్చును. అప్పుడే యైనదా. మనమందఱు మిండ్లకుఁ బోదము రండు.

అని యందఱును లేచి యుచితప్రికారము సెలవు గైకొని పోయిరి. సకారాము దేవళములోవిగ్రహమునలెఁ గూర్చుండెనే కాని యొకమాటయు మాటాడలేదని జస్వంతరావు సందియ మందియుఁ గారణ మడుగఁడయ్యెను. అందఱును గృహము వెడలిరి. గోమోజీ రావు సకారామును వెంటఁబెట్టుకొని కొంతదవ్వరిగి యచ్చట నతని చెవిలోమెల్లగా"ఓయీ! స్వలాభపరాయణులుదురాత్ములనగు వీరిని నమ్మకొని నాయుద్యోగము మాకుకొందునా? ఎటుపోయి యెటు వచ్చునో దొలతరావు జస్వంతరావులు తమతమ మనోరథముల నెఱ వేర్పఁదలఁచి యీయెత్తు లెత్తిరి. అవి నే నెఱుఁగనా? ఏమైనను రాణావారిని వచ్చి నింబపురమును గైకొమ్మని చెప్పు. ఇంక నీ వరుగుము."అని నొక్కి పలికి వాని నంపి తాను స్వగృహమున కరిగెను.

## ఎనిమిదవ ప్రకరణము.

"నేను మీముఖ్యమంత్రులలోనివాఁడనని మీరెంచుకొనుట లేదు. అట్లు మీరెంచుకొనినపక్షమున నాయాలోచనములకు మీరు చెవియొగ్గి యుందురు. పుత్రస్వీకారముఁ జేసికొని నిహ్మాలు మయిన హోల్కారువంశమును నిలుపుమని హితోపదేశము నొనర్చితిని. కాని నేనెగ్గుచేయలేదు. అయినను నామాటలు విషభోజనమువలె మీకు రుచింపవయ్యెను. మతిలేనివృద్ధజంబుకమువొక్కమాటలను, శతుకుల మంటవలె వేగిరపాటు గలపడుచువానికారుకూతలను, నమ్మకొని వారు మిమ్మద్ధరింపఁగలరని చిరకాలమునుండి రాజ్యమునకు మీకు నమితోపకార మొసర్చినమావంటివారిని నిరాకరించితిరి. వారుమిమ్ము ద్రోహము చేసినపుడే మీరు పశ్చాత్తాపముకొంది మరల మమ్మాదరింపఁగలరు. ఇంక నేను మీవాఁడనని నాయం దాశయించుకొన వద్దు. నేను మీకును మీరాష్ట్రమునకు నిష్టుఁడనని మీరెంచినారు కారు. గనుక నేనిట్లు యుందును. కుమారుని బెంచుకొనిరేని మీ యొద్ద నేనుద్యోగము చేయను. ఇవి త్రికరణశుద్ధిగ నేను వ్రాసిన మాటలు. ఇందుకు తిరుగులేదు." అని యున్నలేఖను ముదువుకొనుచు మహారాశీయహల్యాబాయి తనగదిలో నొకపీఠమునపై గూర్చుండి నడుమనమమ ముక్తాబాయి జాబును గూర్చి యనుపన్నెలకుబరాకుగఁ బ్రత్యుత్తరమిచ్చుచుఁ గర్తవ్యము నూహించుచు రాధాకాంతునినిమిత్త మెదురు చూచుచుండెను. అంతలో రాధాకాంతుఁడరుదెంచి యధోచితముగఁ దనరాణికిని మస్కరించి యుచితాసనమునఁ గూర్చుండెను. ముక్తాబాయి చిన్నతనముననుండి రాధాకాంతుని యందుఁ బితృభావముంచి గారవించుటచే నతనియొద్ద ఘోషాపద్ధతి

యక్కఱలేక యథేచ్ఛముగ మాటలాడును. మహారాణి యంతరాధా కాంతుని మొగము వైపుజూచి "యీచమత్కారమును నీవెఱుఁగవు కాఁబోలును. ఈచీటి చదువుకొమ్మని యాయుత్తరము నతనిపై వైచెను. అతఁడాయుత్తరమును నామూలాగ్రముగఁ జదువుకొనివిస్మయముతో నొకమాఱు గుండెకొట్టుకొని "అమ్మా జస్వంతిరా పెంతవాఁ డయ్యెను. ఇంతవాఁడగునని నే నెన్నఁడు నెఱుఁగను. అమ్మా వ్యసనహరము భ్రుకుటిమించి రాగముగఁ బడినది. మఱము జాగ్రత్తగ నుండవలె" నని చెప్పెను. అసవుడు నాదేవి "ఇటువంటితుచ్ఛులవేయి పన్నుగడలు బన్నినను నేరు బెదరను. వారికి వినాశకాల మాసన్న మగుటచే నిట్టిబుద్ధులు పుట్టినవి. వారు నాకు లోఁబడకున్నను వారి ప్రాణములు నాఖడ్గమునకు లోఁబడక మానవు. కాని మనకునెవ్వరు కృతజ్ఞతగ నుండరో వారినంటఁబోఁ బేరొక్కఁడు" మని ప్రత్యుత్తరమిచ్చెను. రాధాకాంతరావాపలుకులనాలకించిరాణిమనోధైర్యమున కుబ్బి "శివనానా మన కాప్తుఁడు. అతని నింబపురమం దుంచుటలో మీరు మంచిపని చేసినారు. గోమోజీరావు కొత్వాలు కూడ మంచి వాఁడనియె తోఁచుచున్నది. తుకాజీహొల్కారు కుక్కవంటి విశ్వాసము గలవాఁడు. కాని నీచుఁ డగుటచే నతనికి గొప్పయుద్యోగమీయఁదగదని యుగ్గడించుచుండ నతనిమాట కడ్డమువచ్చి రాణి "వంశముచేత నీచుఁడైనను గుణములచేతను రాజభక్తిచేతను మఱి తుకాజీ యుత్తముఁడు. అందుచేత నతనికి సైన్యాధిపత్యమొసఁగితిని. గోమోజీరావుసంగతి నిశ్చయముగఁ జెప్పఁజాలను. నీ వాతనిఁగూర్చి వాకబు చేయుచుండుము. కాని వీనికంటె నాకు నెక్కువవిచారము పట్టినది. ముక్తాబాయి కలఁతపడియున్నది. ఆమె తమ్మునినిమిత్తము బెంగపెట్టుకొనినది. మనోవ్యాధికి మందు లేదుగద ! దీని కేమి యుపాయము చేయవలెనో యెఱుఁగ" నని పలికెను. అప్పలుకులువిని

రాఘాకాంతరావు రాఁతో నిట్లనియెను. "ఆమె నిజముగ బెంగ పెట్టుకొన్నది. మనసు తమ్మునిమీఁద కరుగకుండ నిరంతరము నామె కుత్సాహజనకము లగుపలుకులు చెప్పువారుండవలయు. అట్లుచేయుటకు మీకుఁ దీరికలేదు. నాదగ్గఱ నొకదాసియున్నది. ఆమె బహు చనురాక్కరకథలు నేర్చును. ఏడ్చువారికైన నామెమొగము జూడ సకలదుఃఖములుపోవును. ఆమెను నేనిక్కడ కంపెదను. ముక్తాబాయి నామెకు జత చేయుఁడు. అంతట నామె దేహమునఁ గలరుగ్మతనశించును. ఇఁక నేసెలవున్నెగొని పోయివచ్చెదను. కాని యఘగ మఱచి నాఁడ. దాలతరావువిషయమై యేమిచేసినారు? స్త్రీ రాజ్య మేలుచుండ స్త్రీకి మానగౌరవము దక్కకున్నచో నింకఁ జెప్పునదియేమి? అన్నియు ముగిసినవెనుక మీరు కనుఁగొన్న నేమి లాభము? ఆమె ప్రాణత్యాగముఁ జేసికొనకమునుపేయామెపతివ్రత్యముచెడకమునుపే మీరు సాయము చేయవలెను." అను రాఘాకాంతుని కఠినోక్తులచే రాణికి రోషము జాలియుఁ గల్గినందున నామె "ఓయీ నేను జీవించియుండఁ గమలాబాయికి మానభంగ మగునా! దాలతరావును బిలిపించి యిప్పుడే మందలించెద. ఇదివఱకే రమ్మని వానికి వర్తమానము బంపితిని. ఎంతకష్టమునకైన నోర్చి యామెను రక్షింతు. నీవింకఁ బొమ్ము. దాలతరావు వచ్చువేళ యైనది" అని పలికెను. రాఘాకాంతుఁ డందుకుసంతసించి సెలవుగైకొని స్వగృహమున కరిగి కమలాబాయిస్థితి గనుఁగొనుమనియు నామెతోఁ గొన్ని రహస్యములు జెప్పుమనియుఁ దనభార్య నంపి యామెవిషయమై జాగ్రత్తగ నుండెను.

రాఘాకాంతరావరిగిన యొకగడియలోపున దాలతరావుతన యేల్చికదర్శనమునకుపచ్చి గుమ్మమునందుండి తనరాకఁ దెలియఁబఱచెను. లోపలికి రమ్మని సెల వయినతోడనే మొగమున లేనిగాంభీ

ర్యమును దెచ్చిపెట్టుకొని మొలలో నొకవేళ నపాయమేదైన జరుగు నేమో యని ప్రాణసంరక్షణార్థమై తెచ్చిపెట్టుకొన్న కయిజారుగనఁ బడకుండఁ జేసి లోని కరిగి రాజేంద్రసమక్షమునఁ సాష్టాంగనమస్కార మొనర్చి నిలువఁబడెను. రాజేంద్రాలుగునిమిషములు వానివంకఁ జూచి కూర్చుండుమనెను. తరువాత వారియుభయులకు నీక్రిందిసంభాషణ జరిగెను.

అహ.—పాపము మీమాయన్నగారు పోయినందుకు మాకుఁజాల విచారముగ నున్నది! ఈవేళకు నాలుగొకటి కాదా? నీకుఁ జెడ్డ కష్టము వచ్చినది.

దాల—(తలవంచి) ఏమిచేయఁగలము. కాలవశము.

అహ.—అతనిభార్య యెక్కడనున్నది? కొత్తగాఁ బెండ్లి యైనదఁట కాదా?

దాల.—ఇక్కడనేయున్నది. పెండ్లికాలేదని చెప్పుచున్నారు.

అహ.—ఛీ! ఏమిమాటలు, నాదగ్గఱఁగూడ నట్లేయనెదవేల. నీ వామెను బలవంతముగా వివాహముఁడ యత్నించు చున్నావఁట! నారాజ్యములో నీవుదుర్మార్గము చేయకుము. ఇటువంటివానిని తుమి యింపను. అన్నభార్యను బెండ్లియాడుటకు నీకు సిగ్గులేదా?

దాల—అమ్మా! నే నామెవిషయమై యెట్టి దుష్కార్యముఁ దలపెట్టలేదు. కిట్టనివారు చెప్పినయబద్ధములు నమ్మి మీరు నన్ను శిక్షింపఁ దలంచుచున్నారు. నే నట్టిపని చేయుదునా? అన్నభార్య తల్లికాదా? పెండ్లి కాలేదని నేను స్వీకరింపఁదలఁచితిని. పెండ్లి యైనమాట నిజమైన నాకామెవద్దు.

అహ.—సరే! జస్వంతరావు మాపైన నలుక వహించి నాఁడట. నీవును నందుఁ జేరినవాఁడవేనా? ఇంక నీవంటి శూరు లెందఱు—

చాలు—రామరామ! నే నేపాప మెఱుఁగను. మీపాదము లతోడు, శ్రీవిశ్వేశ్వరస్వామివారితోడు. సెల వైన జస్వంతరావును ఒట్టి యిచ్చెదను.

అహా—తనపాణిముల కాసపడ వద్దని జస్వంతరావుతోఁ జెప్పుము. మీరండఱుఁజచ్చినట్లు భావించుకొనుఁడు. ఇఁక నీవుపో.

అని యహల్యాబాయి చాలతరావు నంపెను. చాలతరావు నోటికివచ్చినన్నియసృతములాడి రాణీయాగ్రహమునకుఁ బాత్రుఁడు కాకుండఁ బులినోటఁబడి తప్పించుకొనిన మేకవలె సంతసించుచుఁ బోయెను. అట్లు చాలతరావింటికి వచ్చునప్పటికి భార్య దుర్గాబాయి గృహమందు లేనందున నిదె సఁడని కామభాధావివశుఁడై కమ లాబాయియొక్క కమలములవంటిపాదములపైఁబడి తన్ను వివా హము చేసికొమ్మని యామెను బహువిధములఁబ్రార్థించెను. కమల భయసంభ్రమములతో వడఁకుచు నాతనిఁ దనపాదములతోఁ దన్ని యాడరానిమాటలాడి యనేకవిధముల నిందించి రోదనము చేసెను. మన్మథబాణములచే దేహము చిల్లివడ ములుకులవంటియామెపలుకు లంతపనిఁ జేయవయ్యెను. సిగ్గతని నీవఱకే విఱుచుటచే నెగ్గు వాని కగపడడయ్యెను. అందుచే నాతఁడు వడకుచున్న యావన్నెలాడిని గట్టిగఁ బట్టుకొనిసండిటఁజేర్చియాలింగనసౌఖ్యముకొఱకుయత్నించు చుండ నామె బెదరిసి మార్జాలమువలె నోడలెల్ల రక్కి యఱువ సాగెను. అమె బరకులు వానియంగములనుండి రక్తముస్రవింపఁజేసి కుంకుమ నలందుకొన్న పెండ్లికుమారునివిలాసము నతని కొసగెను. అంతలో దుర్గవచ్చి తలుపు గొట్టినందునఁ గమల యామెకుఁ దలుపు దీసెను. చాలతరావు చేసినచర్యలను దుర్గ కమలాముఖమున విని యిట్టిమగనికిఁ బాను భార్యగా నుండుటకు సిగ్గుపడి కమల నూరార్చి మగనిని శూలమువఁటిమాటలతో నొప్పించెను. కాని నల్లతాయి

వలె నతఁడు నిరుత్తరుఁడై కమలను వశముజేసికొను నుపాయమును వెదకు చుండెను. ఇట్లతఁ డాలోచనలు సలుపుచుండఁగానే సూర్యుఁ డపరశైలశిఖరము నలంకరించెను. రాత్రి యందఱు భోజనముచేసి పండుకొన్నతరువాత నిద్రాసక్తులైరి. రెండుజాములరాత్రి యైన తరువాత దాలతరావు తాను నిద్రించుచున్న గదివిడిచి తళితళ మెఱయుచున్న ఖడ్గమును గేలఁ బూని కమలశయనించుగదిఁ బ్రవేశించి "దురాత్మురాల! కమలా! నీవునాకుసక్కఱకురానిదానవు. నీవుండిన నేమి చచ్చిననేమి? నిన్నిప్పుడు చంపివైచెద"నని ఖడ్గ మామెమెడ మీఁదనుఁడి యొకియేటున వేయఁ గత్తి నెత్తెను. అంతలో నామె ముఖవికాసచంద్రికలు కోపావేశాంధకారమును బాపినందున "ఈమె నిప్పుడు చంపను. ముందుముం దీమె తప్పక నావశము కాఁగలదు. కాకపోయినచో సప్పుడే తుదముట్టించెద" నని తనదుప్పరియత్నము మాని మఱలలోనికింజని నిద్రించెను. నాలుగుగడియలరాత్రియుండఁ గమల మొగముస మేలిముసుఁగు దిగజార్వైచికొని యెవరితోడను జెప్పక గృహమునుండి వెడలిపోయెను. ఎక్కడికరిగినదో యెవ్వరు నెఱుఁగరు. ఉదయమున దుర్గయు దాలతరావును గమలం గానక కలవలపడి దుండిరావును లక్ష్మణుని వెదకుమని పంపిరి. అందు దుండిరా వెచ్చటనో గంజాయిదాగి మత్తుగొని పండుకొని సాయం కాలమున వచ్చి కమల కనఁబడలేదని చెప్పెను. దీపము పెట్టిన తరువాత లక్ష్మణుఁడు వగర్చుకొనుచు వచ్చి దాలతరావుతో రహస్యముగ "అయ్యా! నల్లమందుచెట్లతోఁటలోనున్ననూతిలోఁబడికమల చచ్చినది. శవ మొకగడియకిందటఁ దేలిన"దని భయపడుచు జెప్ప దాలతరావు తలయూచి, "సరే భయమేమి నేను జేయవలసినపని తానే చేసికొనినది కాని యెవ్వరికిఁ దెలియకుండదహనముచేయుఁడు" అని పలికి నాలుగురూపాయలిచ్చి వానిని దుండిరావును బంపెను.

వీరిరువురు తోటలోనికిఁ జనునప్పటికి నూతియొడ్డున నొకవృద్ధుఁడును నొకపడుచువాఁడును నపుడే తేలినశవమును జూచి విలపించుచుండిరి. అందువృద్ధుఁడు. "అమ్మా! నిన్నీ బలవంతమరణముపాలుచేయుటకే వానికిచ్చి పెండ్లిచేసితిని. కాకున్నచో నీమఱఁది కింతచేటుకాలము రాదు." అని విలపింప నందుఁ బడుచువాఁడు వానినూరార్చి యిది యేడువఁదగినసమయముగాదు. ఎవ్వరో వచ్చుచున్నారు. పడపడ యని వానిని గెంటికొని పోయెను. తరువాత దుండిరావును లక్ష్మ ణుఁడును మెల్లగా శవమును బయటికిఁదీసి మోసుకొనిపోయి దహ నము చేసిరి.

---

## తొమ్మిదవ పరికరణము.

ధరణీమణికిఁ గాలపురుషుండు పట్టిన ధవళిచ్ఛత్రమువలెఁ జందుఁడు గగనభాగము సలంకరించి చెట్లకుఁ బర్వతములకు సమస్త పదార్థములకు సపేదపూఁతపూనిన తెఱఁగునఁదన వెన్నెల వ్యాపింపఁ జేసి వాని కపూర్వభావళ్యము నొసంగెను. ఆవెన్నెలలోఁ దనయజ మానునియాజ్ఞ శిరసావహించి దుండిరావు మహాపురసమీపమున నున్న గూడెముజేరి యందున్న ఋషికుటీరముఁ బ్రవేశించెను. ఋషి వానిం జూచి యాలింగనము జేసికొని "నాయనా! తండ్రీ! నీవువచ్చి తివా! మనరాణోబ మృతినొందినాఁడు గదా. దాలతరావు చేయు నది యేమియని యడుగుటయు దుండిరావు వానికినుత్తరముచెప్పుట కు యత్నించుచుండ నింతలో దీర్ఘకాయుఁడును మహాసత్త్వుఁడు నగు నొకనల్లనిమనుష్యుఁడు కుటీరముఁజొచ్చి వారిసంభాషణ కాటం కము గావించెను. ఆపురుషునిగడ్డము కాయముకంటెఁ గొంచెము నల్లనై జుట్టువలె నతిదీర్ఘమై యుండెను. ఆతనిశిరమున నల్లుకొన్న

జడలును జడలనడుమ నతఁడు చూడామణిగ నుంచుకొన్న నెమలి పింఛమును మెడను ధరించిన పలురంగులుగల పూసలును చేతనున్న గండ్రిగొడ్డలియు నతఁడు పర్వతప్రాంతముల వసించునాటవికుఁడని తెలియఁజేయును. చింతనిప్పులలె నుండువానికన్నగననుండి వెడలు దృష్టి భీతిగుండెగల దుండిరావునకుఁ గూడ భయంకరమై యుండె నని నింకఁ జెప్పనదియేమి? అతఁడు లోపలఁ బ్రవేశించి తనమోట మహారాష్ట్రపుమాటలతో నిట్లనియెను. "శాంతియా రా లేదా? ఈదుండిరావు వచ్చి మీతో నేమి చెప్పినాఁడు? మన మిఁకఁడు చెప్పినట్లు చేయవచ్చునా" అని యన ఋషి "ఓయీ గండా! వచ్చి కూర్చుండు" మని "నిమ్నోన్నతముగ విచారింప నలసినయంశములు నీదుండిరావు చెప్పినమాటలు వినుమని సంజ్ఞ మెఱిఁగింపుమని దుండిరావును హెచ్చరించెను. అనంతరము దుండిరావు మెల్లమెల్లగా నిట్లు పలికెను. "ఓయీ గండాభిల్లుఁడా! మనపుణ్యము పుచ్చినది. జస్వంతరావు, దౌలతరావు, గోపాలరావు మొదలగు పరిబలులు రాణీతోఁ బగసాధింపఁ గతిగట్టినారు. అందుచే నీవు నీభిల్లసైన్యములతో వారికి సహాయముగవచ్చి రాణి నెదిర్చితివేని యుభయులకును లాభ ముండును. నీవుగోరుకొన్నసొమ్ము నీవే తగ్గొమ్ము. అదిగాక మలహారురావు హోల్కారు మరణము నొందునపుడు తన మనుమఁడు చచ్చునేని కోడలు మరలనొకని దక్కెము జేసికొన వలయునని మరణశాసనము వ్రాసినాఁడు. వారిబంధుగులకుఁ బ్రాణాపాయుఁడై యున్నాఁడు. మనవా రాబాలుని హోల్కారుగఁ జేసి కొద్ది దినములలోఁ బట్టాభిషేకముజేతురు. కొత్తహోల్కారునకు మీరు సహాయము సేయుఁడు.

ఋషి—ఆహోల్కారును నే నెఱుఁగుదును. ఆహా! మిక్కిలి బాగున్నది. గండా! నీకుసంజేహమెందుకు? అహల్యాబాయి సింహా

సనముమీఁద నుండదు. రాధాకాంతరావుతోఁ జెప్పినాను. శ్యామసుందరదత్తు నాతో మాటాడినప్పుడు నేను వారిపక్షము పల్కితిని గాని నేను వారిసంహారము జూచువాఁడను. మలహారురావు నాకపకారము జేసినాఁడు. ఆకసి నేనిపుడుతీర్చుకొందును. దేశమును మంగలములోఁ బెట్టి వేఁచి వైవవలెను. నీ రెండువేల భిల్లసైన్యముతో దోఁపిడి వెంటనే యారంభింపుము. నీకు నాజీవన నిచ్చెదను, పరిజలకు నావయస్సునుబట్టి నాపైమిగుల భక్తిగలదు. వారు నామాయాసమువలనఁబడి మునిఁగినవారలు. నీవుజంకకు.

గండాభిల్లుడాపలుకుల నాలకించి యడవిజంతువులెల్ల ఖణిల్లని యొకవింతకేకవైచి "యిదిసరి. యిదిసరి. నాతమాష చూడుము. ఈపని నెఱవేరునేని నూఱుదున్నపోతులను శ్రీకాళికి బలియిచ్చెదను. దొరికినయెడల మనుష్యుని బలియిచ్చెదను. దుండీ నేనిందులకు సమ్మతించితినని మీదొలతరావుతోఁ జెప్పుము."

దుండి—మలహారురావు మనయీబుషికి నపకారముచేసెను. అహల్య కమలాబాయిని వివాహ మాడనద్దని దొలతరావును నిందించి యనరానిమాటలని పరిభవించింది. అదిగాక కమల నూఁతిలో బడి మృతినొందినది. కాఁబట్టి దొలతరావు రాణిపైఁగల కసి దీర్చుకొనుటకు మిమ్మునుఁ గలియఁగోరినాఁడు. ఇది బుషికిని మీకును నిష్టమని పరిభవుతోఁ జెప్పికొత్తహొల్కారుపట్టాభిషేకప్రయత్నములు చేయుచుండెడము. నీవును దోఁపిడి నారంభింపుము.

అనిచెప్పి బుషికి నమస్కరించి గండాభిల్లునొద్ద సెలవుగైకొని నఁబోవుచుండ నొకమనుష్యుఁడు పదునేడువత్సరములబాలుని నొకని వెంటఁ బెట్టుకొని వచ్చెను. ఈవచ్చినమనుష్యుఁడు సర్వలక్షణముల గండాభిల్లుకంటె నెక్కువవిలక్షణముగను, నెక్కువభయంకరముగను నుండెను. కాని యతనికంటెనొకయరడుగుపొట్టి. గండాభిల్లునికంటెఁ

బొట్టియ గాక యతఁడు వానికంటెఁగూర్కుఁడు. వెంటనున్న బాలుఁడు గడగడ నడఁకుచు వెట్టివెట్టిచూపులుచూడసాగెను. అతఁడు సౌందర్య శాలి. తాంతియాభిల్లు బాలునితో ఋషికుటీరము, డేరి గండాభిల్లుని జూచి, "ఓరీ నీనిమిత్త మీసుందరుఁడగు పిల్లవానిఁ దెచ్చినాను. భువన హానుండి యీకుట్టివాఁ డిందూరునగరమునకుఁ బయనమై పోవుమన్నాఁడు. ఈతని నీయిష్టమువచ్చినట్లు చేసికొమ్ము" అని యబ్బాలుని చేయిపట్టి లాగిచూపెను. ఋషి వానిమొగమును దీపము వెలుగునఁ బరీక్షించిచూచి "యీతఁడు కాళికి బలినిమిత్త ముపయోగించును. తీసికొనివెళ్లి బలియిమ్ము" అని యుత్సాహము గల్గునట్లు బల్కెను. పలుకుటయు నబ్బాలునిగుండె జల్లుమన యొడ లెల్లఁజెమటలు పట్టెను. పట్టివతోడనే, 'అయ్యో' యని కేకవైచి గుభాలునమూర్ఛిల్లి నేలవ్రాలిన మోహవలెఁబడి స్మృతిదప్పి యుండెను. తాంతియా వానినిజూచి మహాకోపముతో "దొంగవేషమువై చెదవా? బదాష్" అని గొరడాతోఁ జెళ్లుచెళ్లున వీపుపై రెండుచఱుపులఁజఱచెను. కాని భయావేశమే కవచముగాఁగల యాబాలుఁడు దెబ్బలవలన మేలుకొనఁ డయ్యెను. "ఇప్పుడే యీతని బలిపెట్టుదమురా" యని తాంతియా భిల్లు గండాభిల్లుని వెంటఁబెట్టుకొని యాబాలుని శవమువలె మోసికొని పోయిరి. ఈబాలునిప్రాణము నెట్లయిన రక్షింపవలయునని మాండీ రావునకు సదుద్దేశము గలిగినది. కాని యామాట వారితోఁ జెప్పి నచో వారు తన్నే చంపుదురని భయపడి యూరకుండి మెల్లగాఁ దనస్వామియొద్దకుఁ జనెను.

ఇదియైన కొన్నిదినములకే దేశమునం డక్కడక్కడ బందిపోటులు,కన్నపుడొంగతనములు, దారులు గొట్టుటయు నారంభమైదోషమంతయు నట్టుడికినట్లుమకసాగెను. స్త్రీలను జెఱపెట్టుట, ధూంగతనము మాన్పి మానప్రాణములకును మర్యాదలకును భంగము లేకుం

డఁ జేయ జనులండఱు రాణితో మొఱ్ఱలుపెట్టుకొని యీ రాజ్యము నుండి పాఱిపోవుదుమని చెప్పిరి. నిరంతరమును గ్రామములు పరశు రామప్రీతి యగుటచేతను, జనులు పులులవలె వేఁటాడఁబడుటచేతను అహల్యాబాయి ప్రజలయధైర్యము స్వసైన్యదోహమును దన యసహాయస్థితియు నరాజకమునుఁజూచి విసిగి చేయునదిలేక దుఃఖిత యయి రాజ్యభారమును విడిచి మంత్రులకు లోఁబడుట యుచితమని యోచించుటకుఁ గూడ సిద్ధమయ్యెను. అట్లుండి, రాధాకాంతుని శ్యామసుందరుని బిలిచి యామె వారితో నిట్లనియెను. "అయ్యా! ఇఁక నారాజ్య మెందుకు? నేను దీనివదలి కాశీనగరముఁ జేరి విశ్వేశ్వరస్వామివారి చరణముల నాశ్రయించుట మంచిదని తోఁచుచున్నది. పరమపతివ్రతయగు కమలాబాయి నిష్కారణముగా నూతిలోదిగి చచ్చినది. ఆనేరమునబట్టుకొని యీపాపాత్ములను శిక్షించువారులేకపోరి. మీఁదుమిక్కిలి జస్వంతరావుప్రేరణచే రఘునాథరావు మనపై దండువెడలునఁట! అది నిజమని పీష్వాసభలోనున్న దాదాజీగోక్లా తనతోఁ జెప్పెనని మనకృష్ణాపంతులునిన్ననే పునహానుండివచ్చి చెప్పినాఁడు. భీల్లు లొకమూలఁ బ్రజలను మాడ్చుచున్నారు. ప్రజలు నాజీవమున కుసూరుమన్నతరువాత నారాజ్య మెందుకు? పన్నులు గైకొని సుఖయించుటకా! నే నేమిచేయుదును" అని నిర్విణ్ణురాలై పలుకు మహారాణినిజూచి రాధాకాంతుఁడు "అమ్మా! యీదురాత్ములు లోఁబడకపోరు. పాప మెన్నఁడును నెగ్గదు. నేను, శ్యామసుందరదత్తు, తుకాజీ, శివనానా జీవములతో నుండ నిందూరురాజ్యలక్ష్మి యీదురాత్ములచేఁ జిక్కదు. మీరు మాకు ధైర్యము జెప్పవలసినది. మీరధైర్యపడ కుందురేని మే మెంతెంతశార్యములు నైన సాధింపనేర్తుము. విచారము వద్దు. అమ్మా! యీముక్తాబాయికి శరీరమున సుఖముగ నున్నదా? దాసి యెట్లున్నది" అనిపలుక

అహల్యాబాయి, "నేను మిమ్ము నమ్మియున్నాను. నీవును శ్యామసుందరపత్తునుబోయి దొంగలఁ బట్టుకొనుఁడు. మఱియొకవిచారము నాకులేదు. నీవు పంపినదాసిమూలమున నాకూఁతురు బ్రతికినది. అది కడుచమత్కారి. ఏడ్చువారిని నవ్వించును. సీతాబాయిమొగముజూడ నన్నివిచారములు నశించును." అనిచెప్పెను. శ్యామసుందరుఁ డంత "అమ్మా! యిదె నేనును రాధాకాంతరావుగారును నరిగి దొంగలలో ముఖ్యులఁ బ్రాణములతోఁ దెచ్చి మీకప్పగించెదము. సెలవొసఁగుఁడు. పోయెదము. తుకాజీని సైన్యముతో సిద్ధముగ నుండు మని యానతిండు" అని రాధాకాంతరావును దత్తును రాణీని వీడ్కొని పోయిరి.

## పదియవ ప్రకరణము.

సూర్యరశ్మియెట్టిదో యెన్నఁడు నెఱుఁగనట్టి చీమదూఱనిచిట్ట డవి యని చెప్పఁదగిన వింధ్యపర్వత ప్రాంతభూమియం దొకచోట, కొండగుట్టలచే నావరింపఁబడు నొకకోనలో నొకనాఁ డుదయమున నాకాశమును బీటలువాఱఁ జేయుమహాకోలాహలము ముదయించెను. అడవి మృగములవలె ఘీంకారాదిభయంకరధ్వనులతోడ భిల్లులందఱు మతావేశమునొంది భక్తిపారవశ్యముచేత నెదుట వృక్షమునఁగట్టఁ బడినబాలకునిపై దృష్టులు నిగిడ్చిరి. ఆబాలకునిశరీరమం దంతట జేగురుగంధము పూయఁబడెను. మొగమున నెఱ్ఱనికుంకుమఁబొట్టుపెట్టి యప్పుడప్పుడె యంటఁబడినతలనుండి నీటికణములుజాఱ వికచారవింద ములఁబోలు రెండుకన్నులనుండి బాష్పజలములొలుక నాబాలకుండు భిల్లులవలన శీఘ్రకాళికిబలి యీయఁబడుటకుసిద్ధముగ నుండెను. అతని

హృదయస్థితదుఃఖమును వేడికన్నీరు తెలుపు చుండెనేకాని నోటి మాటలు తెలుప్పటలేదు. వెనుక శాంతియాభిల్లు తోవలోఁ బట్టు కొన్నసుందరాకారుఁ డగుబాలుఁ డాదినమున గండాభిల్లుచేఁ దమ దేవతకు బలి యీయఁబడు చుండుటయే యీకోలాహలమునకుఁ గారణము. అమితానందరసమున నోలలాడుచు భిల్లులు భిల్లాంగనలు నుండ బల్లివలెఁ జెట్టున కంటిపెట్టుకొని యమితదుఃఖరసమున నీవత్స యుఁడులోకపరిత్యాగమునకు మాటగట్టుకొనెను. అప్పుడు వారిలోఁ నెల్లప్పెద్ద తళతళె మెఱయుఖడ్గముఁ బూని యెటునుండినఅకుటకు సులువుగ నుండునోయని కత్తి మెడపై నిడి భిల్లులు సింహనాదము సేయ భిల్లాంగనలు చప్పటలు చఱవ నొక్కవ్రేటును నైచెను. ఆవ్రేటుతో బాలునిశిరము తెగి నేలఁ బడపలసినదె కాని యాకుఱ్ఱవాఁడు మెడ కెండవవైపునకుఁ దిప్పినందున నాయేటు వానికిం దగులఁ దయ్యె. అంత నాకుమారుఁడు స్మృతిదెచ్చికొని చేతులుజోడించి గండాభిల్లుని జూచి నమస్కరించి, "అయ్యా! నన్నేల మీదేవతకు బలియిచ్చెదరు. మాతల్లికి నేనొక్కఁడనె కుమారుఁడను. ఈనడుమమాచిన్నతమ్ముఁడు మాకొంచికమువచ్చి చచ్చినాఁడు. నేను మాయక్కనుజూచి పోవలయు నని పుణహానుండి వచ్చుచున్నాను. నేనుఁ దండ్రి లేనిబిడ్డను. మిగుల బీదతనము ననుభవింపుచు దిక్కులేని నాకుటుంబమును బోషించు కొనుటకు నెక్కడనైనఁ బదిరూపాయలుద్యోగము సంపాదింపవలె నని పట్టెడాశతో మాబందువుల సోశ్రయింప నిటు నిందూరునగర ముసకుఁ బోవుచున్నాను. నేనేమో యుద్యోగము సంపాదించి తమ్ముఁ బోషించునంతటి పరియోజకుఁడనగుదునని గంపంతకోర్కితో నాతల్లి నాకయి యెదురు చూచుచుండును. నన్ను విడిచి యీపుణ్యము గట్టుకొమ్ము" అని ప్రార్థించెను. ఆప్రార్థనలు విన గొందఱు భిల్లులకును భిల్లాంగనలకును హృదయములఁ గరుణారసముదయించెను.

కాని శాంతియాభిల్లున కాగ్రహా ముదయించి గురువును జూచి "ఈపాపాత్ముని వదలవద్దు. వదలిన-చో దేవి కాగ్రహము వచ్చును. ఇదివఱకు మన మెన్నిపల్లెలు దోఁచిన మనము పట్టుపడ కుండుట కీమెకారుణ్యమెకదా కారణము. కావున వేగమె తలతెగనైవ్రఁడు" అని పలికెను. పలికినతోడనే మనుష్యాకారము నెత్తిన వ్యాఘ్రిము వంటి యాగురువు మనుష్యప్రాణములఁదీయుటలోఁగలిత రానుభవము గలతనకుడిచేతి నెత్తి శిరము దేహమునుండి తెగవైచుటకుఁ గత్తి మెడపైఁ జేర్చి వాటముఁ జూచి మఱల ఖడ్గము నెత్తెను. అందఱు "జయభగవతీ"యని యఱచిరి. ఆబాలుఁడు కనులు మూసికొని రామ రామయంచు మెడపైఁగత్తిపడిన దనుకొనెను. అంతలో మూఁగిన మనుష్యసంఘమునందు, వచ్చెవచ్చె మరాటిదండు మరాటిదండు, అని మహాధ్వనులు విడలెను. వెంటనే ప్రాణములకై పరతెంచు వారును బ్రాణములకై పరుగులెత్తువారును, విండ్లుచేతఁబూనువారును జెండ్లవలె రాభ్భృపట్టువారును నై భిల్ల భిల్లాంగనాబృందము చిందర వందర యయ్యెను. ఈనడుమ మరాటిదండువారిపైఁబడఁ దత్సైన్య ముఖమున నుత్తమతురంగముపై నెక్కి భిల్లులకన్నులకు రుద్రునివలె నున్న రాధాకాంతరావును, కుమారస్వామివలె వెనుకనున్న శ్యామ సుందరదత్తును గానఁబడిరి. గురువు ఖడ్గమును జంకక్రిందఁ బెట్టుకొని పాఱిపోవుటయుఁ గొందఱు భిల్లులు గురువుగారిమార్గమునవలంబించు టయు, మిగిలిన యాటవికులు మరాటులపైఁ బడి యెదిర్చి కొంత సేపు దూరమునన్నుండి శిలావర్షము గురిసియుఁ గొంతవడి యమ్ములవానలు వర్షించియుఁ గొంతసేపు ఖడ్గాఖడ్గిని బోరియు, హోరా హోరిగా యుద్ధముఁ జేసిరి. తుపాకులు, విచ్చుకత్తులు, బెబ్బిడ లగుసాగరకపుపనికిట్లుండుటచే మరాటులు శతఘ్నిసంహారమున నెక్కువ సులువుగలవారై మోటకయ్యమునేయు భిల్లులఁ దోలిరి.

వీరశిఖామణి యగు రాధాకాంతునకు వీఁపు పై నొక కత్తిపెట్ట
గాయము తగులుటయు, నీదుఃఖ ముపశమింప శ్యామసుందరదత్తు
భిల్లనాయకుఁ డగుగండాభిల్లు పట్టుబడుటయు ననుఁ రెండుకార్యమ
లీయుద్ధఫలితములు. వృద్ధుఁ డగు రాధాకాంతునకుఁ దగిలినగాయ
మపాయకరమైన దగుటచేఁ నటఁ దగినవైద్యము జరగ దని దత్తాత్ర
కొకబండి చేయించి తగుపరివారము నిచ్చి ముందుగా నిందూరునగ
మున కంపి తాను వెనుకనుండి దొంగను దీసికొనివత్తు నని చెప్పి
యాతని నంపెను. యుద్ధము జరుగుచుండఁ గొందఱుభిల్లులు బ
యీయాయఁబడుటకు వృక్షమునకుఁ గట్టఁబడ్డ బాలునికట్లు తొట్రిప
టుతోవిప్పి బఱబఱ లాగికొని పోయిరి. శ్యామసుందరదత్తు గండ
భిల్లుని వెంటఁబెట్టుకొని నలుగురసేవకులతో మెల్లమెల్లగఁ బయనమ
సేయుచుఁ గడుమన్నెములను, బర్వతప్రాంతములను దాఁటి రెండ
దినములకు మనబుషియున్న కుటీరస్థిమిాపమునకువచ్చి సాయంకా
మైనందున నచ్చట విశ్రమింపఁ దలఁచెను. దత్తుతోనున్న నలువురిసే
కులలో నొకఁడు గండాభిల్లునకుఁ బరిచితుఁ డుండుటచే వాఁడతనితో
నప్పుడప్పుడు సగము వినఁబడి వినఁబడకుండునట్లు మాటలాడుచు జా
గ్రత్తనట్లు కన్నీరు విడుచుచుఁ దన్నుఁ జెఱనుండి విడిపింపుమని బహు
విధములఁ బ్రార్థించెను. కాని కత్తెరబోనువలె దత్తుఁ దక్కినభటుల
నుండుటచేఁ బ్రత్యుత్తరమిచ్చుటకుఁ గాని చెఱనుండి వానిని విడిపి
చుటకుఁ గాని యూబంటోత్తితునకు వీలు లేదయ్యె. గండాభిల్లు తన
మరణ మింక నిశ్చయ మనియు నేచెట్టునకోకట్టి తన్నహల్యాబాయ
యురి దీయుననియుఁ గడు విచారగ్రస్తుఁడై చచ్చినపులివలె నుం
యేపని చేయుటకు వీలులేకుండఁ జేతులు విఱిచి కట్టఁబడినందు
నప్రయోజకుఁడై యుండెను. ఇందూరునగర మొకక్రోసు దగ్గఱ
వచ్చినకాలఁది తనమరణ మొకదినము సమీప మగుచున్నదని గ

డాభిల్లు రోజనము సేయుచుఁ దాను జేసినపాపములను, నరహత్య లను, రాజద్రోహములను దలంచి బెంగబెట్టుకొని నిచ్చాహారములఁ గైకొనఁడయ్యె. గండాభిల్లు చేఁజిక్కినవార్తఁ విన్నవారందఱు సంత సించి పండుగ జేసికొనుచుండిరి. ఈదొంగను శ్యామసుందరదత్తు ఋషికుటీరమునం దుంచి కాలుచేతులుగట్టి నలువురుసేవకులను జుట్టు కాపుపెట్టి జాముస కొక్కఁడని మేల్కొనుమని యానతిచ్చి తాను వెలుపల నొకమంచముపైఁ బండుకొనెను. అంతట ఋషి యాత నితో, "నాయనా! యీపాపాత్ముఁడు దొరికినందుకు దేశమంతయు సంతసించు చున్నారు. వీనిని వేగముగఁ గడతేర్పుము. ఈకార్యము చేసినందుకు నీకీర్తి శాశ్వతమై యుండును. ఈదురాత్ముఁడు ప్రజ లను బెట్టిన క్షోభ యింతంతకాదు. వారియుసురు నేఁడు తగిలినది కాఁబోలు." అని ముచ్చటించెను. "ఇది మీ యాశీర్వచనము. మీరు హర్షోల్కారవంశమునకు మేలు సేయఁ దలఁపఁ బే లెందుకు సేకూరదు? ఇది మీచలవ కాదా?" యని దత్తుత్తరము చెప్పెను. ఆసమయమున నొకతురక వెదకికొనుచు వచ్చి "అయ్యా, యిచ్చట శ్యామసుందరదత్తుగా రున్నారా"యని యఱచెను. దత్తు తత్తరపా టుతోలేచి, "అబ్దుల్‌నబీ యేమి యిప్పుడువచ్చినావు? తొందర లే వైన నున్నవా?" అనియడుగ, "మహారాజా! తొందరలులేవు రాణీ గారు మీకు హుకుము జారీ చేయించినారు. అది తెచ్చినాను" అని చెప్పి యుత్తరమును జేతికీయ నాజాబును దత్తుచదువుకొని, పాప మింతత్వరగా నదియగునని నేను దలఁపలేదు. అని యుత్తర మును మఱుచుచుండెను. ఋషి యది యేమనియఱుగు చుండఁగనె దత్తు లోపలికిఁబోయి ఋషిని రమ్మని పిలిచి గండాభిల్లును మేలు కొలిపి యిట్లనియెను. "ఓయీ! మహారాణిగారిట్లుత్తరమువ్రాసినారు. చదువుచున్నాను విను. "గండాభిల్లు నిటకుఁ దీసికొని రా నక్కఱ

లేదు. భిల్లులు, బిడారులు, గాండ్లు మొదలగు వనవాసు లీకముం దిట్టి రాజద్రోహము సలుపకుండ బుద్ధిగలుగునట్లు వారి వందఱఁ జేర్చి వారికి భయము గలుగునట్లు చెట్టునకుఁ గట్టి గండాభిల్లును తే పుడయమున నరిదీయవలెను." అని వారిసినారు. కాఁబట్టి నీమర ణము తేపుడయమున" నని కఠినముగాఁ జెప్పి తనకుఁ గొంచెము కన్నీరు వచ్చుటచే నటనుండలేక వెలుపలికిఁ జని పండువెన్నెలలోఁ బవ్వళించెను. గండాభిల్లు దత్తువచనములు విని విడుగఁబడినవాని చం దంబున కట్టుబొమ్మయై యప్పుడే చచ్చినట్లుండెను. తరువాత ఋషి వానిని గొంత యోదార్చెను. ఆపండువెన్నెలలో నాఁటిరాత్రి దత్తు నకు గండాభిల్లుయొక్కమరణవృత్తాంతమునుదెలుపవలసివచ్చినందుకు విచారమేకాక మఱియొకవిచారముగూడ జ్ఞప్తికివచ్చెను. ఆనాఁటి పూర్ణచంద్రదర్శనముచే దత్తుయొక్క మోహపయోధి యుబ్బి మలయమారుతప్రేరితములగు మహామోహతరంగము లున్నతము లగుటచే హద్దుమీఱెను. కమలయొక్క ప్రదర్శనమును వృషభ సంహారమును మొదలగు నాఁటిపనులెల్లఁ గన్నులకుఁ గట్టిన ట్లెదుటఁ గనఁబడి దత్తున కించుకసేపు గండాభిల్లుపై మఱపు గొల్పి రాజభక్తినిగూడ మఱపించెను. అందుచే చిత్తనైర్మ ల్యంబు చెడినందున నాతఁడు లేచి జాగ్రితగనుండుమని సేవకులతోఁ జెప్పి వానిని బుజ్జగింపఁ జేసి తనకుఁ గమలాదర్శనమైనస్థానమునకుఁ జనెను. అరిగి "హా! సుందరీ! హా కమలా! నీవెంత యల్పాయుష్మంతు రాలవైతివే! వృషభముబారినుండి తప్పించుకొంటివి గనుక చిరకాల జీవి వగుదు వనుకొంటినిగాని యింతలో నిట్టిబలవన్మరణము గలుగు నని తలంపనైతిని. నీవుస్వర్గమునకుఁ బోవుచు నాహృదయము హర హరించుకొనిపోయినావు. నన్నుఁగూడ నీసాన్నిధ్యమున కేలకొనిపో రాదు! నిన్ను జూచినకన్నులతో నింకొకకవ్యను జూడఁ జాలను,

నిన్నుఁ దలఁచిన మనసుతో నింకొకకన్యను దల్ఁపఁజాలను" అని విల పించి యూరటలేక "ఇచ్చటనొకచాని నిమిత్తము నేనొద్దును వాఁడి కోలలచేఁ గూలనేసితిని. ఇచ్చోటనె కదా నిన్ను సండిటం గడియఁ బట్టి నామనసార నీమొగము తెప్పవాల్పకచూచుచు నిన్నుఁగూర్చుం డఁబెట్టినది. ఇందేకదా నీవు నన్ను వాలుచూపులఁ జూచి నా కాన గొల్పినది" యని యూనాఁటిచర్య లెల్లఁ దలంచి యూయాస్థానముల కరిగి కూర్చుండుచు, లేచుచు, బవ్వళించుచు మన్మథబాణప్రహార ముల కోర్వక విహరించుచుండెను.

## పదునొకండవ ప్రకరణము.

ఇట్లు శ్యామసుందరవృత్తు విచారించి విచారించి పోస్తుచూచు నప్పటికి రమారమి జామురాత్రియుండెను. అందుచేఁ జాలనాలస్య మైన దని యెంతసేపు విచారించినను గతజలసేతుబంధనమే కాని మృతినొందిన కమల మఱలరాదని యెఱింగి ఋషికుటీరాభిముఖుఁడై చనెను. చనుచు మార్గమధ్యమున "తెల్లవాఱుచున్నది. గండాభి ల్లును నే నరిదీయింపవలెను కాఁబోలు! ఈవఱ కెన్నఁడు నిట్టిదారుణ కార్యము నేనొనర్చి యుండలేదు. ఈపని నాపాలఁ బడినందుకు నాకు మిగులఁ గష్టముగనున్నది. నే నెట్లుచేయుదును. అయినను రాజ భక్తియుఁ బ్రజాక్షేమమును జూచి యిద్దురాత్ముని జంపవలె. రాణి సెలవు తప్పదుగద" యని తనలోఁ దాను వితర్కించుకొనుచు నేవృ ద్ధుమునకు దార్కొనువేయించి యురిదీయింపఁదగునని మోచింపుచు నిరు పక్షికులనున్న మహావృక్షములఁ బరీక్షించుచు నడవ సాగెను. ఇట్లు నడచి నడచి యొకకొంతసేపటికి ఋషికుటీరసమీపమునకు నరుగు

దెంచి యాగుమ్మముముండఱ గన్ను చెదరునట్లు కుంకుమనీటినలె నున్న ర క్తమునుజూచి యాశ్చర్యముకొంది నిశ్చాంతపడినిలుచుండెను. నిలిచేనలుదెసలు బరికింపఁ దనసేవకులలో నొకని శిరమొకవై పునను మొండె మొకవై పునను బడియుండుట దనకన్నుల కగుపడఁగా దత్తు చి త్తము త త్తరమంద లోనికింజనియెను. చనినతోడనే వానియాశ్చర్య మే మని చెప్పుదును. కుటీరములోఁ దనమువ్వురు సేవకులుగాని గండా భిల్లుగాని కనఁబడరైరి. కాలుసేతులు వెనుకకు విఱుగఁగట్టఁబడుటచేఁ గడల మెడల నేరక నోటగుడ్డలు గ్రుక్కఁబడుటచే మాటలాడనేరక యొకమూలఁ బడియున్న ఋషిని మాత్రి మతఁడు చూచి మెల్లఁగా వానిని లేవనెత్తి యొకచోటఁ గూర్చుండంబెట్టి కట్లువిప్పి నోటనున్న గుడ్డలనూడఁదీసి యావై చిత్యమునకుఁగారణమడిగెను. ఋషి కొంత సేదదేరి నీరసముతో నిట్లు చెప్పెను "నాయనా ! నీవేలయడిగితివి ? నీకొంప నాకొంపఁ గూడఁ దీసితివి. నీవెట్టిపాపపుగడియల బయలుదేతి తివో, నీవు కుటీరమువెడలినతోడనే నలువురుభిల్లులు మాపైఁ బడిరి. తరువాత నేమిచెప్పుదును తండ్రి! విశ్వాసముగల శూరశిఖామణి యగు నీసేవకుఁడు కావలి కాచుచు వారి నెదుర్కొన వారొక్క ముహూర్తమున వానిని దమకత్తికి నెరజేసిరి. తరువాత, నేనెదిరింపఁ బోవ నన్నిట్లుచేసి చెఱలోనున్న గండాభిల్లును వదలించుకొని పాఱ పోయిరి. వారరిగిన కొంతసేపటికి నీమువ్వురుసేవకులు మెలఁకువదెచ్చు కొని నాస్థితిని జూడకయె దొంగ లే డని భయపడి యొక్కడికోపరు గెత్తిరి. ఇంత మించ నేనేమియు నెఱుఁగను. నాకుటీరమున నిట్టిపని జరిగినందున నన్నుఁగూర్చి పర్జి లేమని చెప్పుకొందురో యని నాకు దలకొట్టినట్లున్నది. పాపము పుణ్యము పరమాత్మం డెఱుఁగును." అని ఋషి తనవాక్యముసమా ప్తముజేయునప్పటికి, దత్తును విచా శ్చర్యసముద్రిమగ్నుఁడై తనశపము సమా ప్తమయ్యెనని యెంచుకొ

నెను. ఈసేవకులె వానిని విడచిరో భిల్లులే వధలించుకొని పోయిరో యని సంశయ మొందుచుఁ దనభవిష్యద్వృద్ధి యనువృక్షమునకుఁ బీజగుపాటువలెఁ బట్టస్థించిన యాకార్యమునకు వగచుచుని శ్చేష్టుఁడై గోడకుఁ జేరఁబడికూర్చుండి యిట్లువితర్కించెను. "హాదైవమా! ఎంత పని జరిగించితివి! నాకావిరహతాపము నాపాపముచేఁ గలిగినది కాఁ బోలును! ఏల ఖయిదీని విడిచి యేమరితిని? ఏమొగము బెట్టుకొని యింక నిందూరుపోవుదును. ఏమొగముబెట్టుకొని యహల్యాబాయి రాణిమొగముఁ జూతును. నేనేమో సంస్థానమంత నుద్ధరింపఁగలసమర్థుఁడ ననియు గృతజ్ఞుఁడ ననియు నన్నీకార్యమునందు రాణియు రాధాకాంతరావును నియోగింప నేను గామాతురుఁడనై చేతులార దొంగను వదలుకొంటిని. వాఁడు పాతిపోయెనని నే నెంతచెప్పినను నామాట లీకుట్రిదినములలో నమ్మువా రెవ్వరు? జస్వంతరావుతోఁ గలసి దొంగను నేను విడిచితినని జనులు సన్నాజన్నాంతము కలంకు నిగనెన్నుదురు. నేనిచ్చట మృతినొందక యిందూరుపురి కేలపోవల యును? అయినను రాణితో నాతప్పు విన్నవించి ప్రథమలోపమును క్షమింపుమని యామెపాదములపైఁ బడెదను. నాకంటె నాసేవకుఁడె కృతజ్ఞుఁడుగదా! రాణిసొమ్ము దినచుండుటచేఁ దనప్రాణము రాణి కిచ్చి రాజఋణమును దీర్చుకొనెను. ఇంతచదువు చదువుకొనియొక్కువ యధికారినై యైదుహాకలజీతము గలబంటుకొఁతుపాటి రాజభక్తిని జూపఁజాలనైతిని. ఛీ! నాబ్రితు కేల!" అని పరిపరివిధములఁ జింతించుచుండఁగలో నేవకులు మువ్వురు దీనముఖులైవచ్చి శ్యామసుందరదత్తు ముందట నిలిచిరి. దత్తు వారిని గనుఁగొని దిగ్గునలేచి, "దొంగ యేమైనాఁడురా" యనియడిగెను. అమ్ముగుటయువారు కన్నీరు తమిర్దోషత్వమును దెలియఁజేయ దత్తుపాదములపైఁ బడి, "స్వామీ! మేము మువ్వురము నిద్రించుచుంటిమి. మానిద్రిలో నీగొడవయెల జరిగినది.

మేము లేచునప్పటి కీబుద్ధి బద్ధుడైయుండెను. మాపిత్రియమిత్రుడగుమీసేవకుడు నిష్కారణముగ మృతినొందెను. మేము మెలకువవచ్చినతరువాత దొంగలు దొరకుదురేమో యని తలుముకొన్నపోతిమి. కాని మాశ్రమ వ్యర్థమైనది." అని రోదనముచేయుచు దనపాదములు విడువక యున్నవారికి హెచ్చరికపుట్టబలికి యభయహస్తము నిచ్చి బుషియొద్ద సెలవుగైకొని పయనము సాగించెను. ప్రాణములకు మానములకుగూడ హానికరమగునని తానే చేజేతజేసికొంటిననియు రాధాకాంతరావునకుగూడ దినమూలమునసపరీక్ష సంఘటిల్లునని యు, రాణి యిట్టివిషయములను దన్ను క్షమింపదనియు, నెటింగి యారంభమునవిచారభారము మెండగుటచే నాహార నిద్రలు మాని హెచ్చరిక లేమిచే నడక చకచక సాగక మెల్లగ నిందూరుపురి కరుగుచుండెను. త్రోవలో సేవకులలో నొకడను డత్తును గనుగొని, "అయ్యా! మనప్రాణముల రక్షించుకొనుట కుపాయమొకటి కలదు. దొంగపాటిపోయెనని చెప్పుటకు మాకు దొంగనరి దీసితి మని మనము చెప్పినచో మనప్రాణములు దక్కును." అన శ్యామసుందరుడుతనసుందరముఖమున మందహాసమలంకరింప "ఓయీ పిచ్చివాడ! అబద్ధమాడినచో దాగునా? భగవంతునియెదుట మనము దాచఁగలమా? అనృతము పై కెన్నఁడైనఁ బొక్కకపోదు. ఆయాలోచనఁ గట్టిపెట్టి మనమందఱము నిజమొప్పుకొందము. పైన దేవుఁడున్నాఁడు." అని మందలించి యెడతెగని పయనముతో దత్తు మహానగరమునఁ దనసోదరి నైనఁ జూడక యానాఁటిమధ్యాహ్నము రెండున్నరయామములకునిందూరునగరము జేరి రాధాకాంతునియింటికిఁ జనక తనపరిమాదము నెవ్వరితోను జెప్పుకొనక మృత్యుదేవత కెదురుపన్నాహము సేయువాని తెఱంగున నతిధైర్యముఁ గొంతుకుంజని రాణికిఁ దనరాక నెఱుఁగఁ జేసెను.

రాణితు త్తరువుపరికారము లోనికింజని శ్యామసుందరుఁడు నిలిచిన తోడనే యామె యాత్రిముతో, "గండాభిల్లు నురి దీసినావు కాదా? చచ్చు నప్పుడు వాఁ డేమన్నాఁడు? భిల్లులకు బుద్ధిచెప్పితివా" యని యడిగెను. ఆమాటలకుఁ బ్రత్యుత్తర మంతటియాత్రిముతో నీయక కొయ్యవలె నిలువంబడియున్న దత్తుంజూచి యామె, "ఏమిది పలుకవు? వాఁడేమయినాఁడు? చెప్పవేమి?" యని తొలుతకంటె నెక్కువ యాత్రిముతోడను, నెక్కువ వేగముతోడను దత్తును బలుకరించెను. అంతట వారిట్లు మాటలాడిరి.

దత్తు—(చేతులు జోడించి) అమ్మా! యే మని చెప్పుదును? గండాభిల్లా పాతిపోయినాఁడు.

అహల్య—(చెవుల నీపలుకు పడునప్పు డామె చముకు చుక్కతగిలిన తప్తలోహమునలె దుర్నిరీక్షయై) నీవింకఁ బ్రాణ ములతో నుండఁగనే?

దత్తు—నే నీవార్త నేలినవారికి విన్నవించుటకు జీవచ్ఛవము నైయున్నాను.

అహ—ఓరీమూర్ఖుఁడా! రాజద్రోహీ! జస్వంతరావుప్రముఖు లతోఁ గూడి రాధాకాంతరావు కష్టపడిపట్టుకొన్న దొంగలను లంచ ములుగ్రహించి వదలిపెట్టి దొంగ పాతిపోయె ననిచెప్పుట కింకను బ్రతికియున్నావా? ఇంతదూరము రా నేల? అచ్చట నెందుకు నీవు పొడిచికొని చావవైతివి? నీప్రాణములు నీకు దక్కనిత్తు నమకొం టివాయేమి పశువా!

దత్తు—అమ్మా! అది నారాజద్రోహమువలన నైనదిగాదు. పొరపాటు.

అహ—ఛీ! సిగ్గు లేక వంకలు చెప్పుకొనెదవేల? పొరబా టా? చేజిక్కిన యపరాధిని జేతులార విడిచితివి. పొరబా టెట్లగును?

ఛీ! నాయెదుట లే. నీమొగము జూచి నేను భరింపఁజాలను. నీయా యువు నేఁటితో మట్ట మయినది. నామంచితనము నాయాదరణము నీకు విషమైనది. ఓరీ, ఎవరురా. వీనిచేతులు విఱుచికట్టి వీనిని బట్టు కొమ్మ్మ. రాధాకాంతునిఁ బిలుచుకొని రమ్మ్మ.

ఇట్లు మెత్తనిలేశిపిల్లపై నుంకించు నాఁడుసింగమువలె రూక్ష వచనముల శ్యామసుందరదత్తును నొప్పించి వాని నొకభటుని యధీనముజేసి రాధాకాంతాదులయాగమనమును నిరీక్షించు చుండెను. దత్తుతోఁగూడ వచ్చినమువ్వురిసేవకులలో నొకఁడు రాధాకాంతుని గృహమునకుఁ జని జరిగినవృత్తాంత మంతయు వాని కెఱిఁగించెను. దత్తుఁడు దనకుమారునికంటె నెక్కువప్రేమతోఁ బెంచుకొనుచున్న రాధాకాంతుఁ డాయాకస్మికదుర్వార్తచే నడుమువిఱిగినట్లు దుర్బలుఁ డై తాను నాటినమొక్క నిమ్మ్మమగుసమయము వచ్చినదనివిచారింపఁదొడఁగెను. ఇంతలో రాజసేవకులు వానిని బిలువవచ్చుటచే నాతండు భయనమైతనగాయపుబాధపూర్ణముగఁగుదురనంధునిమెల్ల మెల్లగాఁ జేతికఱ్ఱసాయమున నడచుచు నంతిపురముఁ బ్రవేశించి నరకాసురసంహరణోన్ముఖ యగుసత్యభామవలె వెఱపుగొలుపుచూపులు గలయహల్యను గని యుచితనమస్కారముల నొనర్చి యెదుట నిలిచెను. అంతట నచట నీక్రిందివ్యవహారము జరిగెను.

అహ—ఏమయ్యా! నీవు మాకు మేకలమందలోఁ బెద్దపులిని దెచ్చిపెట్టినావు. సుగుణముల కెల్ల నితఁడు మణియెకాదూ. రాజభక్తికిఁ బెట్టినది పేరుగదా యితఁడు! ఆగుణము లేమైనవి! ద్రోంగను జల్లఁగాఁ బంపినాఁడు.

రాధా—అమ్మా! జరిగినసంగతియేమో మీరు విచారింపవలెను. అంతవరకు నతనియుద్దేశ మిది యని చెప్పఁదరముకాదు—

అహ—నీ కింతపక్షపాత మతనియం దుంపుటచేతనే యింత

మునిగినది. తేనేపూసినకత్తి యగు నీమూర్ఖునిచే నిష్కారణముగ మేము వంచింపఁబడితిమి. జస్వంతరావుమొదలగువారు నన్ను జూచి యిపుడు నగరా! మిమ్ము నమ్ముకొని నే నుభయత్రి వ్యర్థురాలనైతిని. ఇటువంటి పాపాత్ముని విడువరాదు. ఓయీ శ్యామసుందర! రాజద్రోహమునకు నీకు మరణదండన విధించినాను. అంతటఁగాని నాకోపాగ్ని చల్లారదు.

రాధా—(విచారముతో) అమ్మా! బాలునియందు దయ జూపుటకు నాప్రార్థన.

అహా—ఏమిదయ! దేశమునుద్రోచుకొనుదురాత్ముని విడిచిన దురాత్ముని, రాజద్రోహముసల్పినయపకారిని, శత్రువులలోదూఱిన దుర్మతిపరుని నే నెట్లు శిక్ష చేయకుందును? నీ ముసలిమాటల నిఁక గట్టిపెట్టుము. ఇతని నొక్కని జంపుట నాయభిప్రాయము కాదు. ఈకుట్రలో నింక నెందఱు చేరిరో విచారణచేసి వారి కందఱకు సంఘమరణము గల్పించుట కర్తవ్యము. కాఁబట్టి విచారణ సలుపు మని గోమోజీరావువద్దకు వీని నంపెదను. శ్యామసుందరా! నీసాక్ష్యమును నీవు దెచ్చుకొనుము. ఓరీ! భటులారా! వీనిని జెఱసాలలో నుంచుఁడు.

రాధా—అమ్మా! నేను జామీనుండెద. నాకు వీని నప్పగింపుఁడు.

అహా—జామీను గీమీనుబనికిరాదు. విచారణకావలయును. మీరందఱు నింక నరుగుఁడు.

అని యామె లేమనప్పటి కందఱునుజనిరి. శ్యామసుందరుఁడు మరణదండన వినినపుడును మనోధైర్యము విడువక నిశ్చలుఁడైయుండి రాధాకాంతుని వీడ్కొని భటులు గొనిపోవ జెఱసాలకుఁ జనెను. రాధాకాంతుఁడు కన్నీళ్ళతో నాతని విడిచి యింటికిఁ జనెను.

## పండ్రెండవ ప్రకరణము.

గండాభిల్లు శత్రువులచేఁ జిక్కినాఁ డని విన్నది మొదలు విచారణసమయమునఁ దమకుట్రను భిల్లులు బయలుపెట్టుదు రేమో యనియుఁ దమకాప్పు డగుగండాభిల్లు నిష్కారణముగ నురిదీయబడు ననియు బెంగగొని కాలుగాలినపిల్లులవలె దౌలతరావును, దుండిరావును, జస్వంతరావుగృహముచుట్టును గోమోజీరావుగృహముచుట్టును దిరుగ సాగిరి. అందుఁ బితికివారిలో నగ్రేసరుం డగుదుండిరావు తన ప్రాణములు బిక్కుబిక్కు మనుచుండుటచే నగరమున నుండక నగ్గఱ నున్న యొకగ్రామమునకుఁ బాఱిపోయి బందుగులింట దాఁగెను. శ్యామసుందరునిస్వాధీనమున నుండక భిల్లు తప్పించుకొని పోయిన వార్త చెవులకుఁ జల్లగ వినఁబడుట మొదలు తన ప్రాణమిత్రుఁడు తప్పించుకొనినందులకుఁ దమరహస్యములు బయలుపడునవస్థలు తప్పి నందులకును రాణితలంపులు భగ్నములైనందులకును దౌలతరావు మితములేని యానందమునొంది శ్యామసుందరదత్తునకు రాణి మరణ దండన విధించెననియు గోమోజీరావుచేత నతఁడు విచారణ సేయఁ బడు ననియుఁ దెలిసినపుడు కోర్కు లెల్ల సిద్ధించిన వనుకొని దుండి రావును బిలిపించెను. ఆపగ లంతయు వగలఁ బొగులుచు దత్తు చెఱ సాలలో నుండి తన యకాలమరణమునకును శాశ్వతాపకీర్తికిని దన సోదరికిఁ దనపైఁగల యనురాగమునకును సర్వేశ్వరు మాయలకును సక్కఁజపడఁజొచ్చెను. దీపములు పెట్టినవెనుక రవంత కలఁతనిద్దుర పట్టి యందుఁ దన్నుఁ స్తంభములపై నెక్కించినట్లును దాను మృతి నొందినట్లును దనసోదరి వచ్చి తనశవముపైఁ బడి యేడ్చినట్లును దుస్స్వప్నముంగని మేల్కొని నలుదెసలుఁజూచి మనునాఁడుదయమున జరుగఁబోవునది ముందుగా దృగ్గోచర మయినదని తెలిసికొని మన

సులో హా! దైవమా! నిన్న నీపాటికి గండాభిల్లునకు వాని మరణవా
ర్తను నేను జెప్పుచుంటిని. నేను నామరణవార్తను దలచుకొను
చుంటి. ఏమి యీ వైచిత్ర్యము! ఈనృధావిచారముకోరి గాలయాపన
యేల? త్వరగా నాకు స్వర్గలోకసుఖము గమలాదర్శనమును జేయిం
పుము. అనివేడుకొనుచు నొకమాఱు కన్నీరు పెట్టుకొనుచుం బరితాప
మొందసాగెను. శ్యామసుందరునివంటి బుద్ధిశాలియు బుద్ధిశాలియుఁ
గమపడుముఁకు వచ్చునని దమకతో నెగ్గుఁని యాత్మని నెట్లయినఁ
దమవైపు ద్రిప్పుకొనుటకు జస్వంతరావు ప్రముఖులు ప్రయత్నములు
చేయఁ దలఁచి కారాగృహాధికారి తమకుట్రలోనివాఁడె యగుట
జామురాత్రి యైనతరువాత జస్వంతరావు రహస్యముగఁ జెఱసా
యొద్ద కరిగి జీనచ్ఛవమువలెఁ బండుకొని యున్న దత్తుఁ జూచి జాలి
నొంది మెల్లగ వానిని లేపెను. దత్తులేచి తనయెదుట జస్వంతరావును
జూచి యదికల యేమో యని కలవలపడి నిజమని తరువాత నెఱిఁగి
యతఁడక్కడకు వచ్చుట కాశ్చర్యపడెను. అంతట జస్వంతరావు
వారిని బలుకరింప వారిట్లుమాట్లాడిరి.

జస్వంత—శ్యామసుందరా! రాజులను రాణులను నమ్మినవా
రి బ్రతుకులు తుద కెంతవఱకు వచ్చునో నీవు స్వానుభవముచే
నిప్పుడెఱిఁగితివా? చలచిత్తు లగుపభుపిశాచముల సేవించుటకంటె
ముష్టి యెత్తుకొని బ్రతుకుట మేలు. నిన్నుఁగూర్చి నాకు విచారముగ
చున్నది.

దత్తు—నాకర్మమునకు రాణి యేమిచేయఁగలదు? ఆ నేను
జేసినయపరాధమునకు నేను దగినశిక్ష ననుభవించుచున్నాను. ఆమె
లోపము లేదు.

జస్వంత—నీపిచ్చి నీకింకను వదలలేదు. నేను నిన్ను బ్రతికిం
చునుపాయ మొకటి చెప్పుదను. నామాట విని ప్రాణమును దక్కిం

చు కొనుము. నిన్ను జేసి కొత్వాలుగుగోమోజీరావు విచారణచేయు నుగదా. గోమోజీ నాకు మిత్రుఁడు. నీవు రాజీపత్రము విడిచిమాప త్రము వత్తు నని పరిమాణము చేసి తరువాత మాకత్రులోనుండి రాణితోఁ బోరెద వేని గోమోజీరావుతోఁ జెప్పి నిన్ను రక్షింపఁ జేసెదను. అట్లుచేసెదవా?

ఈప్రశ్నమునకు దత్తు త్తరము సత్వరముగఁజెప్పలేకపోయెను. మహాపాతక హేతువుకు దుర్గశాపాప్తికారణమునైన రాజద్రోహ మున కొడిగట్టి యాత్మరక్షణ మొనర్చు టుచితమో తుచ్ఛప్రాణ ములపై నాసగోరి న్యాయమగుదండన నొంది దేహముఁ జాలించుట యుచితమో వేగమె నిర్ణయింపనేరక తటపటాయించుచుఁ గొండొక సేపటి కిట్లుచెప్పెను. "అయ్యా! నాప్రాణము రాజభక్తివిషయమున భారపోయుదునని ప్రతిజ్ఞఁజేసి యున్నవాఁడను. రాజద్రోహముఁ జేయు టకు నాప్రాణ మొప్పకున్నది. మరణ మెన్నఁడైనను దప్పదుగదా. కుట్రివారిలోఁ జేరి రాణిని క్షోభపెట్టి ప్రజలను రేపి కొలఁదికాలము సుఖపడుటకంటె గౌరవముతో నీతుచ్ఛప్రాణమును విడచుటమంచిది. నన్ను ప్రతికించుటయుఁ జంపుటయు ధర్మాధికారులు రాణి కిడక్క వలె." అని జస్వంతరావు వానినిమ్మింగ్ని వెచునంతటి యలుక తోఁగన్ను లెఱ్ఱఁజేసి "దారుణపుచావున చావవలసినయోగముసీకుం డఁగనామాటలు విని భాగుపడుటకు నీకు మంచిబుద్ధి యెట్లు పుట్టును? నీకర్మమంతే చావుము" అని చివాలునలేచి చెఱసాల విడిచిపోయెను నాఁడట శ్యామసుందరుఁడు కాలిముందరికివచ్చిన యదృష్టదేవతను ద్రోచివైచితినని కొంచెముపశ్చాత్తాపము నొంది. మఱలఁ దాను సలిపినదిమె యుత్తమకార్యమని యూరటనొంది యెప్పుడు తెల్లవా ఱును? ఎప్పు డీయెహిక్కదుఃఖము పాయునని సిద్ధముగ నుండెను. ఆరాత్రి దాతలధావు గోమోజీరావును జూడఁబోయి, కొన్ని రాజకీయ

వ్యవహారముల ముచ్చటించి నడుమ దత్తువిషయమై ప్రసంగము రాగా వారిట్లు మాటలాడిరి.

దాల—జస్వంత రావుమాట మనము నమ్మఁబాలము. భిల్లులు దేశముపైఁబడి దోచుకో వలనుగాదఁట. రాజపుత్రులు దండెత్తి రావలనుగాదఁట! నీతి యుండవలెనఁట? కట్టు సాధించవలె నఁట. అది యుండిన నిదిరాదు. అంత నీతిమంతుఁడయ్యె నేని కట్టులో దిగనేకూడదు. దిగినవెనుక నన్నిపనులు జేయవలెను.

గోమో—అతనిని మొదటినుండియు నేనఁమ్మలేదు. అయితే దత్తుగతి యీలాగున వచ్చినదేమి? అతనిని విచారణ సేయుమని రాణి నాతోఁ జెప్పినది.

దాల—నేను బన్నిపనున్నగడ సఫలమైనది కాని నీవగ్గఱకు విచారణకువచ్చినప్పుడు మనమిదివఱ కనుకొనినట్లు నీవుదత్తును గడతేర్పవలయునుజుమీ! అతఁడును రాధాకాంతుఁడును జచ్చిరఁగాని మనము నెఱవేఱము. వారి కమలను నేనుబాధపెట్టుచున్నా ననియు నాపైను నేను వివాహా మాడుదు ననియు నాపై నేరములు రాణితోఁ జెప్పి లోకములో నాకెండునంగతులను జాటి నాకపరితిష్ట ఘటించిన వారు. రాణిమీఁదకంటె వారిమీఁద నాకెక్కువకసి గలదు. అందు శ్యామసుందరునిపై నాకుఁ గలకోపమునకు మితము లేదు. వాని నురిదీయించునట్లు సెలవీయవలెను.

గోమో—నే నిందు లేశమైన నన్యాయముఁ జేయ. నేనుపిల్లలు గలవాఁడను. ముక్కునకు సూటిగఁబోయి న్యాయమే చేసెదను.

దాల—మనలో మనకె యిన్ని భేదములుండఁగ మనమెట్లు నెగ్గఁగలము?

గోమో—అన్యాయముగఁ జంపినచో నామీఁదఁ, బ్రజలకు గోపముండదా?

చాలు—సరే! నీయిష్టము వచ్చినట్లు చేయుము. నే నరుగు చున్నాను.

అని చాలతరావు విసుగుతో నడగృహము విడిచి పోయినతరు వాత గోమోజీరావు మొగట లోపల చాగియున్న యొకపురుషుని "భేతాళా! యిటరావచ్చును రా" యని పిలిచి తనపక్కను గూర్చుండబెట్టుకొనెను. భేతాళసింగు హిందూస్థాననివాసియగు రాజపుత్రుడు. ఇనుపకడ్డీలవంటిభుజములు గుండ్రనితలయుం బచ్చనిమొగము పరకు నీలికాంతులు నొసంగుకోరమీసములును వానియాకారము భయంకరముగ జేయును. అతడు కూర్చుండ సభవారిట్లు మాటలాడిరి.

గోమో—సైన్యములోపాటికి నింబపురము వచ్చియుండునా?

భేతా—ఇంకను వచ్చియుండవు. ఈనగరమ మారాణావారికి దేహమున నించుక భారముగనున్నది. అందుచే నాలస్యమైనది.

గోమో—శివనానా తప్పక పాతిపోవును. అతనిదగ్గఱ విశ్వాసమెకాని బలములేదు. మీరు తుకాజీహోల్కారునకు మాత్రమే జడియవలెను.

భేతా—అతడు నింబపురముమీదికి రాకుండ మీరు జాగ్రత్తపెట్టవలయును. నిన్ననో నేడో రాణావారు నింబపురము వచ్చియుందురని తలంచుచున్నాను.

గోమో—నాకు వేఱే పనియున్నది. నీవింక బొమ్మ్మ. మఱచిపోక నాసొమ్మ్మ నాకిప్పించుసుమా?

అని భేతాళసింగు వీధియరుగుపై నిద్రించు భైరవసింగును వెంటబెట్టుకొని తనదారినిబోయెను. అనంతరము గోమోజీరావు తనలో "నాకోరిక యెన్నడైన నెఱవేఱి యీరాజపుత్రులునింబపురముం బట్టుకొని యహల్యాబాయిని బాఱదోలి తామే దేశమంతయు

నాకన్నిమించుకొని నాకు మంత్రిపదము నొసఁగుదురా? నేసంతటియ దృష్టవంతుఁడ నగుదునా" అని యోచించుచుండఁ దలుపు దోసు కొని వామనభట్టువచ్చి యెదుటనిలిచెను. ఆలోచనలమాని కొత్వాలు వానివై పుఁజూడ వాఁడిట్లనియె. "అయ్యా! ఆతఁ డేమియు లంచ మిచ్చుసట్టి స్థితిలోలేఁడు. వానికి బంధువులు లేరఁట"

గోమో—ఇచ్చువారు లేకేమి? మహాపురములో నతని భావ యున్నాఁడఁట. అతఁడు వీనిని వదలించుటకు నెంతధన మైన నాకు లంచ మిచ్చును. దత్తుప్రారబ్ధముసకు రాధాకాంతరావే లంచ మిచ్చును. కాని నేనాతనినిగ్గఅనుండి లంచము గ్రహింపను. అతఁడు నమ్మఁదగినవాఁడు కాఁడు.

వామన—నేను సాధ్యమైనంత ప్రయత్నముజేసి మీకుఁదండు వంటలైన లంచము తెప్పించెదను. మీరు లంచము లేనిపని చేయ నని పరిజ్ఞాగ్రకొన్నారుగదా!

గోమో—ఏమాత్రమైనను నగే కార్యము చెడకుండఁ దీసి కొనిరా. నీవింక పో. నేను నిద్రిపోవలయును.

అని వామనభట్టు సంపి తెల్లవారుదాఁక నిద్దుర లేక యిటు నటు పొరలుచు నెట్లో యారాత్రినాలుగుజాములు గడపి యుదయ మునఁబెందలకడ మేల్కాని రాణిదర్శనార్థమరిగెను. గోమోఁడని బర మవిశ్వాసముగల యుద్యోగస్థులలో నొకనిగ రాణి పరిగణించుటచే నాతనికిఁ దగునాసన మొసంగి కూర్చుండఁబనిచి గౌరవించి పనియే మని యడిగెను. అంతట గోమోఁజీ లేచి "అమ్మా! రాజ్య మల్లకల్లో లముగ నుండుటచే నాకు నిద్రిపట్టుటలేదు. జస్వంతరావుప్రేరణముచే రఘునాథరావుసైన్యమునువెంటఁబెట్టుకొని మనపై వచ్చుచున్నాఁడఁట!

అహా—ఏమీ! వచ్చుచున్నాఁడా! నీ కెవ్వరు చెప్పిరి?

నిజమని తోఁచదు.

గోమో.—అయ్యయ్యో ! మీరు మాయమర్మ మెఱుఁగరు. శ్రీపీష్వామాధవరావుగారు పినతండ్రికిఁ దగుబలమిచ్చి పంపినారు. మీరు తక్షణమె తుకాజీహోల్కరును వారిపై కంపఁదగును.

అహ.—తుకాజీనిగాదు. రాధాకాంతరావునంపుదును. ఈవేళ నీవు దత్తుపై వచ్చిన యభియోగమును విచారించి న్యాయమైన తీర్పు జేయుము.

గోమో.—రాధాకాంతుఁడు ముసలివాఁడు. అతఁ డేమియుఁ జేయఁజాలఁడు. తుకాజీని బంపుట యుచితము. మీఁద మీఁచి త్తము.

అహ.—ఎవరైన నేమి ? విశ్వాసముతోఁ బనిచేయవలెను. గాని నీవింకఁబొమ్ము.

అప గోమోజీ తనయేలికయొద్ద నుచితపరికారముగ సెలవు గైకొని నిష్క్రమించెను. రాణి రాధాకాంతుని బిలిపించి తగుసైన్య ముతోఁ దక్షణమెపూనా నగరమునుండివచ్చుచున్న రఘునాథరావుని కెదురుగఁజని వాని నోడించి రమ్మని యానతిచ్చెను. దత్తునకు మరణదండన తప్పించుటకుఁ బయత్నింపఁదలఁచుచున్న రాధాకాంతరావు పొరుగూరు పోవలసివచ్చినందులకును దత్తునకు సహాయము చేయలేక పోయినందులకును జింతించి వెళ్ళుట కిష్టము లేక తప్పక పురి వెడలెను.

---

## పదమూఁడవ పరికరణము

రాణిదర్శనముచేసి సంగతులు ముచ్చటించి గోమోజీరావు తిన్నగాఁదనకచ్చేరికివచ్చెను. కళాహీనమగు మొగముతోడను దయా హీనమగు హృదయముతోడను దనమొగమువలె వెలవెలఁబోవు లెల్ల

నివస్త్రములతోడను టక్కుటక్కుమను ముచ్చెలచప్పుడులు వందిమాగధులై తనరాక తెలియఁజేయఁ; జేత నొకకణుప్రుంగల సాలకట్టి విలాసార్థముగఁబట్టుకొని కచ్చేరికిదయచేసిన గొత్వాలును జూచి బంధుత్వాలుతులు దండములు పట్టిరి. అతఁడు కచ్చేరిలో నడుమువేయఁబడిన తనపీఠము నలంకరించుతోడనే నేరములుచేసినవారు క్రమక్రమమున వానియెదుటికిఁ దీసికొని పోఁబడిరి. తనకు సహాయము నొనర్పఁదగిన రాధాకాంతుఁడు తత్క్షణమె యూరికిఁజనుటయు శత్రుగణముతోఁజేరి తనపైఁగక్షవహించినగోమోజీ తన్ను విచారణ నేయుటయు స్వయముగ రాణికిఁ దనపైఁ గోపముదయించుటయు సరసి దత్తు తనకు మరణముప్పరని ప్రాణరక్షార్థము పరియన్నములఁగూడమానెను. శ్యామసుందరుని వానిగుణములను నెఱిఁగినవారగుటచే నతనివిచారణ జూడవలయునని నగరవాసులలోఁ బెక్కండ్రి కచ్చేరికివచ్చి యెడ తెరపినీయక గణగణధ్వనిజేయుచు నెక్కడఁజూచినఁదామేయై యుండిరి. రాధాకాంతునిభార్యయగు రోహిణీభాయి రాణిదర్శనము చేసి మెల్లగా బ్రసంగవశమున దత్తుమాట నెత్తి యతనిప్రాణరక్షణ జేయుట యుచితమని రాణితో మనవియొనర్చిన దయ్యి నామె కసరికొట్టి యిట్టియనావశ్యకవిషయములలో జోక్యముగలుగఁజేసికొన వలదని గట్టిగ మందలించినందున రోహిణియేకాక యితరులుఁగూడ నట్టిపరాభవమె తమకు జరుగునని భయపడి రాణితోదత్తువిషయమై ప్రసంగించుట మానికొనిరి. తనమాట విసలేదని జస్వంతరావు దత్తుపై నలుకఁబూని వానిపై సాక్ష్యము గుదుర్చుచుండ దౌలతరావు సహజముగా నాతని నాశనముఁగోరుచుండ లంచము దనకు సీయలేదని గోమోజీరావలుక వహించి తనతొంటికోపము నిపుడు దీర్చుకొనఁజూచుచుండెను. దత్తు తనకు లంచము నొసంగినచో గోమోజీరావు ప్రతికక్షులోనివాఁడని కోపము వదలి వానిని విడిచియె యుం

డును. గోమోజీకి ధనము నధికారము ప్రధానముగాని తనకట్టు నీతి ధర్మము మొదలగుపట్టింపులు లేవు. అప్పటి కింకను శ్యామసుందరునిభావమఱది యగుమురళీధరదాసును హీనసోదరి యగునానందయు రాగారి. ఇట్టిస్థితిలో స్వపక్షపరపక్ష సహాయకోన్ముఖుడును, విచారవివర్జుడును, నిరంతరనిర్మలచిత్తుడు నగు శ్యామసుందరదత్తు కొత్వాలుగానెయెదుట నిలువఁబెట్టఁబడఁ జూడనచ్చిన జనులెల్ల వాని సౌకుమార్యమును ఓలఁచియు గుణములఁ దలఁచియు దుఃఖితులై తేఱి యాతనిఁజూడఁజాలరైరి. దత్తుగోనుండిన మువ్వురు సేవకులు సాక్ష్యమునిమిత్తము కొత్వాలువానిచే రప్పింపఁబడి యెదుట నిలిచిరి. బ్లుషికుటీరములోనుండి దొంగ పలాయన మొందుటచే నాతని సాక్ష్య మావశ్యకమని వానికై కిందటిరాత్రియె కొత్వాలు పల్లకి సంపినందున నాతఁడును బయలుదేరెను. కానియప్పటికిఁ గచ్చేరికిరా లేదు. అట్టహాసము విస్తారముగ జరిగెను. కాని విచారణ ముహూర్తకాలములో మూఁడుముక్కలగోముగిసెను. అప్పుడు విచారణ మారంభము కాఁగాఁ గొత్వాలు దత్తును గనుఁగొని "నేరమునుజేసితివా" యని యడిగెను. నేను బుద్ధిపూర్వకముగ నేరమును జేయ లేదని ప్రత్యుత్తరమును జెప్పి యదురుబెదురు లేక యొఱఁదీసిన కత్తి వలె నిలువఁబడెను. తరువాత సాక్ష్యవిచారణ మారంభించి కొత్వాలు మువ్వురుసేవకులలో నొకని నీవిషయముఁగూర్చియడుగ వాఁడిట్లనియె. "నేనెఱిగినవఱకు నిజము మనవి చేసెదను. బ్లుషికుటీరములో మే మందఱ ముండఁగ దత్తుగారు గండాభిల్లుని దన వెంటఁ దీసికొని యెక్కడికో బోయిరి. అర్ధరాత్రి ఖయిదీని దా నొంటరిగ వెంటఁబెట్టుకొని పోవలదనియు నది ప్రమాదకారణ మనియు మేము వలదని వాదించినను మామాటలు వినక యతఁ డట్లు దొంగతో నెటకోయరిగెను. మేమును వెనువెంట రహస్యముగ నరిగి వారిసంభా

మణ గొంతవింటిమి. మాకువారిమాటలు స్పష్టముగ వినఁబడలేదు. కాని నాలుగువంచలగూపాయలు కానలేదు. లేని యెడల నేనునిన్ను విడువను" అను మాటలు మాత్రమువ్వఁబడినవి. తరువాతఁ గొంతసేపటికి దొంగ పాతిపోయినాఁడని యూహించి మాళోఁజెప్పెను. ఇంతకు మించ మేమేమియు నెఱుఁగము. శ్యామసుందరుఁడానుడువులు నాలుకించి వింతకథలు సృష్టించిన బంచాతియొక్క ద్రోహసాహసములు కచ్చెరువడి "ఇదికేవల మబద్ధము. దాలతీరావు మొదలగువారికుట్ర" అను దత్తుపలుకులు కాగ్రహించి "ఫి నోరుమూయుము. నిన్నెవరడిగినారు? ఇతరులజోక్యము సీకెందులోకని గోమోఁడీరావు వానిని మందలించి రెండవ సాక్షిని విచారణ సేయ వాఁడును మొదటి వాఁడప్పగించిన పాఠమునే యప్పగించి దత్తునకు మతియు నక్కజమునుగల్గించెను. మూఁడవవాఁడు కొంచెము మేధకుఁడుగావునసాక్ష్యమిచ్చునప్పుడు తడబడి యొకమాట జెప్పి తనసాక్ష్యమిరువురుకుఁగూడ నిరర్థకము సేయుటయేకాక నడుమ నొకసారి "యిట్లు నిన్నెవరు చెప్పమన్నా"రని దత్తు బెదిరించి యడుగ "దాలతీరావు చెప్పమన్నాఁడండి" అని "లేదండి నేనే చెప్పినానండి" యని వడఁక నారంభించెను. కచ్చేరీలో వేడుక చూడవచ్చి కూర్చున్నదాలతీరావుమొగము చిన్నఁబోయెను. చూడవచ్చినవా రందఱుమిక్కిలీ యన్యాయ మన్యాయ మని యఱచి చప్పట్లుగొట్టిరి. గోమోఁజీరావు మిగులఁగోపముతో "చీ మూర్ఖుఁడా! నీదొంగసాక్ష్యము నేనమ్మనుగా. నీతోడివారిద్దఱు నిజము బలుక నీవు దత్తువద్ద లంచము బుచ్చుకొని యబద్ధ మాడెదవా? చూడునిన్నేమిచేసెదనో చూడు మని యూవెంగలిబంచాతుతోకూఁ జాలింత పితీకిమందుఁబెట్టెను. దానితో వాఁడు తిరుగఁ దేలివిదెచ్చుకొని చెప్పవలసినట్లు చెప్పెను. ఇంతలోఁబల్లకిలోఁగూరుచుండి ఋషి యరుగుదెంచుటయు సభ్యులును గొత్వాలును

గూడ నాతని సన్మానము సేయుటకు లేచి నిలిచి నమస్కారముఁ జేసిరి. ఋషి నారాయణ నారాయణ యనుచు నందఱఁగూర్చుండ నియమించి యున్న తాసనమునఁ గూర్చుండెను. అనంతరమువిధేయ తాపూర్వకముగ ఋషి నిగర్వుని కొత్వాలు మోవిషయమునఁ దెలిసినంతఁ జెప్పనలయునని నాప్రార్థనయన ఋషి యిట్లనియె. నన్ను మీరు ప్రశ్నవైవనలదు. భగవంతునిమోముఁజూచి నిష్పక్షపాతముగ నేను జెప్పెదను. శ్యామ సుందరదత్తు నాకుటీరమునకప్పుడప్పుడు వచ్చుట కలదు. నాతోరహస్యమునఁ గొన్నికొన్ని యోచనలు సేయఁ బ్రియత్నించెను. దొంగ పాటిపోవుటలో దత్తుపారపాటుపడెనో బుద్ధిపూర్వకముగఁ జేసెనో చెప్పఁజాలను. రాజభక్తి యతనికి పిస్తారముగ నున్న దని నమ్మఁ జాలను. పొరపాటుచేతనో బుద్ధిపూర్వకముగనో రాజద్రోహముజరిగినది గనుక శిక్షకుఁ దగినవాఁడె యని నాకుఁ దోఁచు చున్నది. ఇతఁడసత్పురుషుఁడని నాయభిప్రాయము. అని ఋషి పలుక " ఛీ ! ఈ ఋషికూడనబద్ధమాడు చున్నాఁడు. ఏమిది యని దత్తు బిగ్గఱగ నఱచెను. అయ్యయ్యో! ధైవస్వరూపుఁడగు ఋషి యబద్ధమాడుచున్నాఁడని యనుటకు నీనాల్కయెట్లాడెను? మూఁఖుఁడా నోరు మూసికొను"మని గోమోజీరావు దత్తును గదిమి యూయభియోగము నిట్లు సమాప్తము చేసెను. ఓయీ శ్యామసుందరదత్తూ! నీయందమును నీవయసును జూడ నాకు మనసు గరుఁగు చున్నది. కాని నీచేష్టలు, నీస్థితికిని వయసునకును దగినవి కావు. చిన్నతనమునందే యింతటి కుట్రలు చేసినవాఁడవు. నీవు పెద్దవాఁడ వగుదువేని లోకములు ముంచివైచెదవు. అంతటి ధర్మస్వరూపురాలిని మోసముచేయుటకు నీమన సెట్టలొప్పినది? ఋషిమాటలఁబట్టినూచిన సేవకులసాక్ష్యము బట్టి చూచిన నీవపరాధివని నాకుఁ దోఁచుచున్నది. నీకిప్పుడు శిక్ష

విధింప వలయును. అనునప్పటికి దత్తు వానిమాటల కడ్డమువచ్చి "అయ్యా! మీరు నాకు విధించెడు శిక్ష మరణముకంటె నెక్కువగ నుండదు. నే నందుకు సిద్ధముగ నుంటిని గనుక నేనేమింగిననిజ మందఱముందుఁ జెప్పుచున్నాను. దొంగయు మనుష్యుని వంటివాఁడే. నీవును, జస్వంతరావుగోడను దొలతరావుగోడను జేరి పెక్కు కుట్రలు సేయుచు నేమియునెఱుఁగనివానివలె వేదాంతములు పలుకు చున్నావు. నీకుట్రలు నేనెఱుఁగుదును. నన్ను గోసినను రాజకో హము నాదిగ్గఱ లేదు. నేను ఘర మైరచాపు జచ్చుచున్నాను. నీవు నీచ మైనబ్రితుకు బ్రితుకు చున్నావు. ఎప్పటి కయినను నీసంగతి వెలుతురులోనికి రాక మానదు. డంబము చిరకాలము డాఁగ" డని దత్తు జనులు విస్మయమును జాలియు నొందుచుండ్లును గోమోఁడిరావు నిశ్చేష్టుఁడగునట్లు నిష్ఠురముగఁ బలుకుటయు సభయెల్ల నిశ్శబ్ద మయ్యెను. ఋషివచనంబుల నమ్మి కొందఱు శ్యామసుందరుఁడు దోషి యని వాదింప వానిమాటలు విని కొందఱు దత్తు నిర్దోషి యనియు మరణమున కనర్హుఁడనియు నెంచి కొత్వాలు తీర్పు నిమ్యకిముండే దత్తాతని గూర్చిరవచనములచే నొప్పించుటచే సతఁడేమి విపరీతపు తీర్పు నిచ్చునో యని యోచింపఁ దొడఁగిరి. అంతలో నొకసేవకుఁడు త్వరితముగ వచ్చి కచ్చేరిలో నున్నజనుల నొత్తిగించుకొని కొత్వాలు సమీపమునకుఁ బోయినిలిచి వానిచేతి కొకలేఖ నిచ్చెను. ఆజాబును మెల్లగాఁ జదువుకొని గోమోఁడిరావు చిఱునగవుతో సభ్యులనుజూచి "చూచితిరా వింత! శ్యామసుందరదత్తుపైఁ గలప్రేమచే రాధా కాంతరావు నాకు వ్రాసినలేఖ యెట్లున్నదో చూడుఁ" డని "నీవును నేనును స్నేహితుల మగుట నేఁడు సార్థకము కావలయును. కావల సినవాఁడవు. గొప్పయుద్యోగమున నున్నందులకు నాకీమేలు జేయుము. శ్యామసుందరుని నేను వృద్ధిలోనికిఁ దెచ్చు చున్నాను

వాఁడు నాకుఁ బుత్రసమానుఁడు. వానిమీఁద వచ్చినయీ నేరమును నీవు తప్పించి శిక్ష లేకుండ వాఁడు తప్పించుకొనునట్లు జేసి ప్రాణ ములు కాపాడుము. నీమేలు మఱువను. నన్ను రాజేశ్వరుఁడు దూర దేశమున కంపినారు గనుక పర్యాణములో నుండుటచే నేను నీతో స్వయముగ మాటలాడఁ బాలనైతిని. నీకుఁ గావలసినచోఁ గొంత లంచము కూడ నేను జాగ్రత్త పెట్టఁగలను. ఎట్లైనఁ గట్టివానిని విడు వుము. రాధాకాంతరావు" అనుకొకచీటి చదివి వినిపింప సభ్యులు రాధాకాంతుని తెలివితక్కువ న్యాయవిరుద్ధబుద్ధిని వేనోళ్ళ నిందించిరి. అట్టినీతిబాహ్య మగుననాలోచనపూర్వకకార్యము రాధాకాంతునివంటిలోకజ్ఞుఁడు చేయుట యనుచిత మనియు నందఱ శత్రుత్వపు పేర నట్టిరహస్యము లగజాబులు వ్రాయుట బుద్ధిహీనత యనియు రాధాకాంతునికీర్తి-కిభంగముగలిగినదనియు, దత్తు విచారింపఁదొడఁగెను. లేఖను జదివి గోవిందరావు బిట్టులుకఁగోఁ బండ్లు గీటుచు గుర్రెఱ్ఱఁజేసి నాకు లంచము నిచ్చుటకు రాధాకాంతరావు ప్రయత్నము చేయుట చూచినారా! బుద్ధిపోయినను నేను లంచము దీసికొందునా? న న్నింతయవమానము నతఁడు చేసినందుకు నేను రాణిగోఁ జెప్పి దీనికిఁ దగినంతచర్య జరపక మానను. అనుచిత మయినయీ లేఖను వ్రాసి రాధాకాంతుఁడు తనసీచబుద్ధిని గనఁబఱచుకొన్నాఁడు కాని నేను రాణివిషయమై యన్యాయము చేయుదునా? ముక్కుకు సూటిగఁ బోయెదను. నాసంగతి యెవ్వ రెఱుఁగరు. అని పలికి తత్క్షణమే తీర్పు జెప్ప నుద్యుక్తుం డయ్యెను. చూడవచ్చినవా రందఱు చెవులు దోరబెట్టుకొని తీర్పువిన సిద్ధముగ నుండ శ్యామసుందరుఁడు నిశ్చలహృదయముతోఁ దనగతిని జెప్పులార విన్నటకు వేగిరపడుచుం డెను. అప్పుడు కొత్వాలిట్లు తీర్పు వినిపించెను. "ఓయీ! శ్యామ సుందరా! నీవు చేసినరాజద్రోహమునకు నీకు నేను మరణదండన

విధించినాఁడను. రేపుసాయంకాలము నీ కుసిశిక్ష యగు" ననిబంధ్రపా
తులను జూచి వీనిని జెరసాలకుఁ గొనిపొండని యానతిచ్చి వెంటనే
సభాస్థానమును విడిచి యాత్రఁడు రాణిచేఁ దనతీర్పునా మోదింపఁబడ
జేసికొనుటకంతిపురికిఁ జనెను. తీర్పు విని జనులు రామరామ! హరి
హరీ! ఎంతకష్ట మెంతకష్టము! అయ్యో! యనుచు విలపించి యొక్క
రొక్కరుగ గోమోజీని నిందించుచు నిండ్లకుఁ జనిరి. అనవసర మగు
మనోవ్యధను దొలఁగించి కమలను సందర్శించుసుఖమునుద్వరితముగఁ
జేకురఁజేసిసందులకుఁ గొత్వాలునకు మ్రొక్కుచు శ్యామసుందరుఁడు
మొక్కనోనిమనోధైర్యముతోడను గలవలపాటు లేనిచూపులతో
డను రాజభటులచేఁ జెఱసాలకుఁ గొనిపోఁబడు చుండెను. అంతలో
మహాపురమునుండిదత్తుయొక్క సోదరియగునానందబాయియునామె
మగఁడు మురళీదాసును వచ్చి వానిదురవస్థ విని విలపించు చుండ
నందు నానంద కడసారి తనముద్దులతమ్ముని జూడఁ గోరుటచే మురళీ
ధరుఁడు తోవలో దత్తున కెదురుపడి యాతనిఁజూచి మనస్సు చెడి
వగచి సోదరి కొకసారి వానిఁ జూపుమని బంధ్రీతును వేఁడుకొనెను.
తనసోదరి నట్టిసమయమునఁ జూచుట కిష్టములేక దత్తువలదని రాజ
భటులతో వాదించినను దయాళు రగు వారు వానిమాట దోసి
తిన్నగావాని నానంద కడకుఁ గొనిపోయిరి. లావణ్యవర్షము గురియు
తమ్ముని మొగము విన్న బోవుటయు దీర్ఘబాహులు వెనుకకు విఱుగఁ
గట్టఁబడుటఁగాంచి జక్కనితలవెండ్రుకలు చీకాకుపడుటయు విచ్చుకత్తు
లతో రాజభటులు వాని వెంబడించుటయుఁ గనుంగొని యానంద
డెందంబు పగుల దుఃఖము పట్టలేక యోతమ్ముఁడా యని కేక వైచి
మూర్ఛిల్లెను. తనలో సమానదుఃఖితుఁడైన మురళీధరునిచేఁ జేయఁ
బడిన ద్రోహోపచారములచే నామె తెలివికొంది హా! తమ్ముఁడా!
యెంతకష్టము రా నాయనా! నే నెట్లుబ్రతుకుదునురా తండ్రీ! నీకుఁ

బెండ్లివారు వచ్చినారు వారితో నేమనిచెప్పనురా నాయనా! నావ రాలచెట్టా! నిన్నుఁజూచికొని నాముద్దులు ముచ్చటలు చెల్లునని మరియుచున్నానురా తండ్రీ! ఈపాపిష్టియుద్యోగము నీచావుకు వచ్చినదఁటరా! ఇంతమంది యుండ దేవునికంటికి నీవే కనఁబడితి వఁటరా! అని పఁపరివిధముల గుండెలు బాదుకొని తల గోడకువైచి కొట్టుకొని యెక్కడనైన ముష్టియెత్తుకొని బ్రతుకకుండ నీ కీకర్మ మెందుకు వచ్చెనోయి! మీభావను వెళ్ళాకోళము జేసెఁదువా రెవ్వరు బాబు! నాతో మాటలాడవేమిరా! నామీఁద గోపమా" యని గడ్డముపట్టుకొని బ్రహ్మరూలుచు ముద్దుబెట్టుకొనుచు నేడ్వసాగెను. "అక్కయ్యా! నాఋణము తీరిపోయినది. దుఃఖించినఁగార్యములేదు. నేను నీవాఁడనుగాను. బావా! ఆమె నూరడింపు. నాకు సెలవిమ్ము. పోయెద" నని పలికి దుఃఖ మాగక తానుగూడ సోదరివడిలోఁ బండుకొని దత్తు పెద్దపెట్టున నొకమాఱు రోదనమునల్పెను. ఆదుఃఖము జూడలేక బంధ్రాతులు గూడ నేడ్చిరి. తుదకు రాజభటులు దత్తును దీసికొని పోవుటకుఁ బ్రయత్నముసేయ, నానంద దుఃఖావేశముచే నోడ లెఱుఁగక "ఓరీదుర్మార్గులారా! నాతమ్మునిఁ దీసికొనిపోవుటకు మీరెవ్వరురా? మిమ్ము జంపివైచెదను. నాయెదుటనుండి పొండీ" యని విఱిచి కట్టఁబడినదత్తుయొక్క చేతులనువిప్పసాగెను. మురళీధర దాసును రాజభటులును వారించి యామెనొకమూలగదిలోనికిసాయ ముబట్టి యీడ్చుకొనితోసికొనిపోయి యందుఁ బడవైచిరి. తరువాత నానంద మూర్ఛిల్లినందున నదియె దాఁటిపోవుటకుఁ దగుసమయమని దత్తు "బావా! నామీఁద దయయుంచి నేనిదివఱకుఁ జేసినతప్పులు క్షమియింపుము. నాయాస్తి నామేనల్లునికి వ్రాసి నన్ను జ్ఞాపక ముంచుకొనుము. మాయక్కను దయతోఁజూచుచుండుము." అని బంధ్రా తులతో గుమ్మము దాఁటి వెడలెను. మురళీధరుఁడు వెనువెంటఁ జని

"నాయనా నిన్నుత్తమియించుటకు నీస్వల్పజీవితకాలమున నీదగ్గఱఁగ లిగినతప్పులేవి? నాకుడిభుజముపడిపోవుచున్నది. మేరుపర్వతమునలె నీవున్నావుగదా యని నిన్ను నేను నమ్ముకొన్నాను. నీవున న్నెకాకిని జేసి నీత్రోవను బోవుచున్నావుగదా? నాయనా! నీయందము నేలపాలు గావలసినదిసము వచ్చినది." అనివిలపించెను. అంతలోఁ భటులు వేగిరపడి గోమోజీరావునకు దత్తక్కడికునచ్చుటఁ దెలిసినఁ దమకు మాఁటవచ్చునని యాదత్తును చెఱసాలకుఁ గొనిపోయిరి. ఆదిన మునసే భోజనములులేక యానందామురళీధరులు మహాగాపురికరిగిరి. రాణి దత్తునకు గోమోజీ విధించిన శిక్ష సంగీకరించెను.

---

## పదునాల్గవప్రకరణము.

ఓసీ! సీతా! నీవుచెప్పెడుకథలు మిగులఁజమత్కృతిగ్రస్తో నిండియుండును. ఇంతచిన్నతనములో నింతఁతచితృములనెన్నఁడు నేర్చుకొంటివి? ఒకపర్యాయము కడుపు చెక్కలగునట్లు నవ్వింపఁగలవు. మఱియొకపర్యాయము భోరున నేడిపింపఁగలవు. హాస్యశృంగారకరుణారసములు నీసొమ్ములేయని తోఁచుచున్నది. నీవువివాహముజేసికొని నీయత్తవారియింటి కరుగుదువేని నేనెట్లుండఁగలను? అనిముక్తాబాయి తనకెదురుగఁగూర్చుండియున్న సీతాబాయినింగూర్చి పలికెను. రాధాకాంతరావప్పగించినదిమొదలుదాసియగుసీతాబాయిరాణియెడలఁదత్తుమాకికయెడనత్యంతవిధేయతతోఁ నడచుకొనుచుసమయోచితముగ వారిచిత్తరంజనకరము లగువినోదకథలఁ జెప్పి వారిచే శ్లాఘింపఁబడుచు వచ్చెను. మొదట నామెముక్తాబాయినిమిత్తమేర్పఱచఁబడినను దనవాక్చమత్కారముచేతను వాక్చమత్కారమును మిం

చుముఖసౌందర్యముచేతను, ముఖసౌందర్యము నతిశయించువినయా దిసద్గుణసంపదచేతను రాణిహృదయమును గూడ నాకర్షించినందున రాణిగూడ నామెచెప్పకథలను వినుచుఁ దనవిచారముఁ బాపుకొను చుండెను. సీత దాసియనియు ముక్త యజమానురాలనియుఁ బేరే కాని వారిరువురు నన్యోన్యానురాగము గలవాఁడై నెచ్చెలులై యొకరినివిడిచి యొకరునిమేషమయినఁ దాళఁజాలక పొద్దులుపుచ్చు చుండిరి. సీతబెట్టకుండ ముక్త యేపదార్థమును భక్షింపదు. రాత్రులు తనఁజెల్లి చూడకుండ ముక్త సీతను దనమంచము పైఁ బండుకొనఁబెట్టుకొనుటయు యీవనాతిశయమువల్ల నుదయించుకో ర్కుల నామెకుఁ జెల్పుటయుఁగూడఁ గలదు. దాసి నంతదయతోడను సమానగౌరవముతోడను నాదరించిన స్వపరగౌరవతారతమ్య మెఱిఁగిన తల్లి యేమనునో యనుభయముస ముక్త తల్లియెదుట నితరుల యెదుట సీతను దాసిగాఁ జూచి యాంతర్యమునఁ జెలివలెఁ జూడసాగెను. అహల్యాబాయియు సీతను సామాన్యముగ దాసియెడఁజూపుగౌరవముకంటె నెక్కువ గౌరవమును జూపుచుఁ బ్రేమము నూలుకొల్పుచు నామెకుఁ గొఱఁత రానీయక బహువిధముల నరయుచుఁ జిన్నిచిన్నియంశములలో నామెయోచనముఁ గూడఁ గైకొనుచు నామెబుద్ధి మెచ్చుకొను చుండెను. ముక్తాబాయి పైనుదాహరింపఁబడినపలుకులఁ బలుకుటయుసీత నవ్వుచు దీనికంతకు మీదయయే కారణము. నేను మిమ్ము విడుతు ననిభయపడకుండు. బ్రహ్మచర్యముతోడనే కాలము గడతేర్పవలెనని యూహించుచుంటినిగాని వివాహప్రయత్న మింతట తలఁపు లేదు. మీరు వివాహానంతరము నన్ను విడుతురేమో యని భయపడు చున్నాను సుండి" యని పలికెను. ఆపలుకులువిన ముక్తకు శరీరమం తటగగుర్వాటుదయించెను తలవంచుకొని సీతనుజూచి "నీకుబాత్తుగా

భయములేదు. అప్పు డప్పు డిట్టిమాటలు నాకుజ్ఞాపకముచేసి నాకుఁ గలవరపాటు గలుగఁజేయు చుందువు. నీవావిషయమై యెత్తబోకు" అని మందలించి జస్వంతరావును నేను గలిసి నను భాగ్యమే నాకుఁ గల్గు నేని మాయమ్మకు వానికి నిట్టికలతలు గలుగవు. ఏనాడూ! మాకుసంయోగము గలుగఁజేయువుగదా? అని చింతింపుచు సీతతో నీక్రిందిసంభాషణము జరపెను.

సీత—అమ్మా! గంగాధరజస్వంతరావుగారు మిమ్ముఁ బెండ్లి కలభింపఁగలరు. చింతవలదు.

ముక్త—కోరికలతో నాకుఁ బనిలేదు. అది వ్యర్థమనోరథ మని నేనెఱుఁగుదును. విరోధముచే మాయమ్మ నన్ను మఱియొకరిని వరియింపుమని నా కాజ్ఞాపించును. ఇష్టము గలవానిని విడిచి వేఱొక నిం జేసికొనుటకంటె మరణము మేలు.

సీత—నిజమే. అందుచేతనే కమలాబాయి పాపము జాలత రావును వరించుటకంటె మరణ ముచితమని యట్లు చేసినది. మీ యమ్మగారిపాలనములో నిది యొక్కటియే ఘోర మైనకార్యము జరిగినది.

ముక్త—అవును. ఆమె కడు నందకత్తెయఁట! నిష్కారణ ముగఁ జచ్చినది. సగే చచ్చినవారిజోలి మన కెందుకు? నాకాసంగతు లు చెప్పకుము. రాత్రి పీడకలలు వచ్చును. నీ వేదైన నొకవినోద కథ జెప్పుము. నీవుకథలను జెప్పి నారోగ్యముఁ గలుగఁ జేసినందుకు ముందుముందు నీకు నేనొకయుపకారము జేసెదను. ఇదినావాగ్దాన ముగ నీవు గ్రహింపుము. నీయందు నాకట్టిదయ గలదు.

సీత—(సంతోషముతో) అమ్మా! యిది నాకొక్కవరము. స మయ మైనప్పుడు తప్పక యియ్యవలయునుసుఁడీ. ఈవేళ మీకు వింత

మైనకథ జెప్పెదను. అమ్మగారు కూడ వచ్చి యాలకింపవలసినట్టి కథ. వారువత్తురేమో మీరు కనఁగొందురా?

ముక్త—అమ్మగారు కథల నాలకించుటకు మనస్థిమితము గలవారు గాలేరు. రఘునాథరావు దేశము పైవచ్చు చున్నాఁడని తెలిసి వానిమీఁదికి రాధాకాంతుని బంపినది. ఇంకను రాధాకాంతునియొద్దనుండి యుత్తరము రాలేదు. అతఁడుగూడ శత్రులఁగలసినాఁడని యీవేళ గుమారు బయలుదేఱినది. రాజపుత్రులు నింబపురము మీఁదికి వచ్చుచున్నారనియు సైన్యముల నంపుమనియు శివనానా జాబులు వ్రాసినాఁడు. లేఖను జూడఁగనే మాయమ్మగారికి గుండెలో ఱాయి పడినది. అది గాక క్రొత్తహోల్కా రొకఁడు మాజ్ఞాతి బయలుదేఱినాఁడఁట. వానికి నేఁడో రేపో పట్టాభిషేక మగు నఁట. ఇవి యన్నియు నీవేళయుదయమునఁ దెలిసినవి. ఆమె కేమియుఁ దోఁచుట లేదు. ఇంతియే గాక గండాభిల్లను దొంగను విడిచినందుకు నొకని కీడిసమున నురిశిక్ష విధించినది. ఆమె యాపని జేయించు చున్నది. అందుచేఁ గథ వినదు.

సీత—అమ్మా! యీ యదృష్టహీనుఁడెవఁడు? వాఁడు శిక్షింపఁబడవలసినదే.

ముక్త—నీ వెఱుఁగవా? రాధాకాంతునింట నుండెడుపడుచువాఁడు. శ్యామసుందరదత్తు.

ఆమెవచనములు చెవులఁ బడినతోడనే సీత భీతకురంగమువలె బెదరుచూపులు గలిగి నాలుక కొణుగుపోయినదానివలెఁ దడబాటు మాటలతో "హరిహరీ! ఆపిల్లవాఁడే" అని కూర్చుండలేక స్తంభమునకుఁ జేరఁబడెను. ఆమెయవస్థఁ గని ముక్త భయపడి, "ఏమిది? నీవు దత్తు నేమెఱుఁగుదువు? నీకింతవిచారమేల" అనెను.

సీత—అమ్మా! పాప మాదత్తు, నేనును, జిన్నతనమునుండు

మిగుల స్నేహితులము. దైవవశమున నిట విడిపోయినతరువాత నేను మాయింట దాసినై తిని. అతఁడుద్యోగియయ్యెను. చిన్నప్పటిస్నేహ ముచేమిగుల జాలిగలదు.

ముక్త.—మన మేమి చేయఁగలము? రాజద్రోహము చేసిన దురాత్ముఁడు శిక్షాపాత్రుఁడని నీ విప్పుడేకదా పలికినావు. నీమాట నీవు నిలుపుకొనుము.

సీత.—దాసి నగునేను నామాట నిలుపుకొనఁ జాలను. రాజ ప్రతిక్రియ లగుమీరు మీమాట నిలుపుకొనుఁడు. నాకుఁగావలసినసహా యముఁ జేసెదనని మీరిప్పుడే వాగ్దానముఁ జేసినారు కదా? ఇప్పు డామాట నిలుపుకొని మీరాయమ్మగారితోఁజెప్పి నానిమిత్త మీఁదత్తు ప్రాణములు రక్షింపుదురా? ఆమేలు నాకుఁ జేయుఁడు.

ముక్త.—ఇది యసాధ్యము. రాజకార్యములలో మాయమ్మ నామాట వినదు. నే నీపని జేయఁజాలను.

అని ముక్త సందేహవిముక్తయై పలుక సీత కనుఁదమ్ములమంచుబిందువులచందమున బాష్పకణములుదిగఁజార దుఃఖావేశముచే ధైర్యము జార భోరున రోదసము సేయఁ దొడంగెను. అందుచే ముక్త జాలిగొని యెట్లయినఁ దనయాపచ్చక్కి వినియోగపఱచి తల్లి మనస్సు దిగ్భ్రమునని బయలుదేఱి విచారగ్రస్తయై యున్నకాంతా మతల్లియగుతల్లిం గనుఁగొని యొకచోట మెల్లగఁ గూర్చుండి కొంత సేపటి కామెతో, "అమ్మా! రాజపుత్రులు నింబపురము నాకగ్రమంచి నారా?" యని పలికెను.

అహా.—ఆకగ్రమింపలేదు. తేపో యెల్లుండియో యాపని జరగును.

ముక్త.—అమ్మా! యీదినము నా దొకమనవి యున్నది. నీవు శ్యామసుందరదత్తును—

అహ—తెలిసినది. చాలుఁజాలు ! నీమనవిని గట్టిపెట్టుము. ఆవిషయమై చెప్పకుము.

ముక్త—అమ్మా ! అట్లనవద్దు. వానిని బ్రతికింపు మని సీత నన్ను వేఁడుకొన్నది. నాముద్దు చెల్లింపుము.

అహ—నీకు భయభక్తులులేవు. రాజకార్యవిషయములలో నీకు జోక్య మెందుకు? ముక్కుపచ్చలారనిపసిదానవు. నీవు నాకు రాజకార్యములలో నాలోచన చెప్ప వచ్చితివా ? దోహులను నే నురిదీయింపక సీసిఫారసువిని రక్షించినచో రాజ్యమునకువై పరీత్యము తప్పక వచ్చును. నీవెన్నఁడు నిఁక మీఁద నిటువంటిస్వాతంత్ర్యములు గైకొని నాకు నేవిషయముఁ నుపదేశముఁ జేయకుము.

ముక్త—అమ్మా ! నేనుపదేశము చేయలేదు. నేను బ్రార్థించుచున్నాను.

అహ—ఆదాసి వేఁడుకొనుటయు నీవు వేఁడుకొనుటయునా ? ఏమీ ! కొంచెముదయతో నాదరించుచున్నామని చానికి నోడలు దెలియుటలేదా ? దాసి యగుతనయంతరము రాణినగు నాయంతరము నెఱుంగిక సీత సిఫారసులుచేయ సాహసించినదా? బాగగిత్త యని చెప్పు. అలస్యమయిఁకొలఁది నెందఱో సిఫారసులు చేయుచుందురు. కనుక నీపూఁటనే వాని నురి దీయించెదను. నీతోనివను నీవు పోయి చదువుకొనుము. నేనిట్లన్నానని విచార మొందకుము.

అన ముక్తాబాయి యుడుకుబోతుతనమును దుఃఖమును డెంద మున సంపడింపఁ జన్నచోయి తల్లివద్దనుండి పోయి గంపంతయూ సశోకదనకై యెదుట చూచు సీతతో నిరాశగొలుపు నీపలుకులఁ దెలువ నామె విన్నఁబోయి విచారభారముచే నన్నము నీళ్ళు ముట్టక రోజు చుండెను.

## పదునేనవ ప్రకరణము.

ఉదయగిరిశిఖరంబుస రతనంపుబింబంబు
నేత్రానందకరమై పొడసూపి యజ్ఞానముఁ బాపుసద్గురూప దేశవాక్య
ములవలె నంధకారమును బాపుతనకిరణసహస్రములచేజగమున కమి
తోపకారము నొనర్చెను. వ్యాఘ్రసింహాదిక్రూరమృగములు చీఁకటి
గుహలలో డాగి తమవేట కనుకూలముగఁ బగ లేటికరుదెంచె నని
విచారింపఁ జొచ్చెను. ఆసమయమున మహాపురసమీపారణ్యమున
నొకయున్నతపర్వతశిఖరముపై వేనవేలుజనులు చేరి మహాకోలాహల
ధ్వనులఁ జేయుచుండిరి. ఏనుఁగుదంతములు సడవిపందికొమ్ములు
నెమలిపింఛములు పలువిధములగు పూసలపేరులు మొదలగుననాగర
కతసూచించునలంకారములఁ గైకొని భిల్లులు నాగరకత సూచించు
వేషములతోఁగొందఱుపురవాసులును. మధ్యస్థితిలోనుండినకొందఱు
కాఁపులును వచ్చి తత్పర్వతమున నాతురతతో నొకమహాకార్యమున
కెదురుచూచు చుండిరి. పర్వతముపైఁ జల్లదనమును వెదఁజల్లు
విశాలమగు పందిళ్ళు వేయఁబడియుండెను. పందిళ్ళకునలుదెసలనుమం
గళకరముగఁ గట్టఁబడిన పచ్చనిమామిడాకుల తోరణములునునడుమ
తోరణములతో దండలుగఁగట్టఁబడినవనపుష్పములును స్తంభములకు
జతగ నాటఁబడినకదళీకాతరువులును దత్ప్రదేశమునకు శృంగార
లక్ష్మిని రాజ్యలక్ష్మిని నాహ్వానము సేయుచుండెను. ఈకోలాహల
ముతో జనులు మహోత్సాహభరితమనస్కులైయుండఁ గొందఱు
పైత్తనమువహించి సందడి సేయవల దని జనుల నాజ్ఞాపించుచు
హస్తములయందుఁ దమకు నెవ్వరు నీయనియధికారమును దెల్పు
కఱలఁ దాల్చి యటునిటుఁ దిరుగసాగిరి. అంతలో "నిశ్శబ్దముగ
నుండుఁడువచ్చుచున్నారు.వచ్చుచున్నారు. జాగ్రత్త" యనుపలుకులు

వినఁబడఁ బ్రజలందఱు వచ్చుచున్న యాపురుషునిపైఁ గన్నులు నిగిడ్చి చూడసాగిరి. అప్పుడు ముందును వెనుకను నిరుగెలంకులను హస్తముల దండములు బూని వేత్రిహస్తులు స్తుతిపాఠములు సేయ ధనము చెఱఁబెట్టుటచేఁ బల్లెలనుండి వచ్చినలోభిబ్రాహ్మణులు స్వస్తి చెప్ప దుర్గంధభూయిష్ఠమగు నొకయడవియేనఁగుపయి సమర్పఁబడిన పాతివ్రత్యంబారిలో బాలీసుసకుఁ జేరఁబడి యొకసుందరపురుషుఁడిరువ దియాఱుసంవత్సరములవయస్సు గలవాఁడు కూర్చుండి యెడనెడఁ గనకరాశికై ప్రజలు గావించినయలంకారమునకు మెచ్చుకొనుచు వచ్చెను. అంబారీలో నాతని కెదురుగ నొకసల్లనిస్థూలకాయుఁడు కొన్ని రాజకీయవ్యవహారముల నాతనితోముచ్చటింప నీబాలుఁడుతల యూఁచుచుఁ గేలనప్పుడే త్రుప్పు పోఁ దోమినఖడ్గము తళితళ మెఱయఁ దనభవిష్యద్వృత్తాంతమును బందిళ్ళిమధ్యమున నిలిపెను. వెంటనే దౌలతరావు మెల్లఁగా నంబారిదిగి యాబాలునింగూడ వినయముతోడను భయముతోడను నొకరత్నకంబళమ్మపై దింపెను. దింపునప్పటికి భిల్లులు ఘింకారినాదములు చేసిరి. పల్లెనుండి వచ్చినకాఁపులు భయముచేనొత్తిగిలిరి. కొందఱు మనకొత్తహోల్కారుగారు వీరే యని యాబాలుని జూపఁదొడఁగిరి. గండాభిల్లు శాంతియాభిల్లు వెనువెంట నడువ చోపుదారులు మనుష్యుల నొత్తిగించి మాగఁము జూప, దౌలతరా యొకహస్తమును హరిహరపాండ్యాజీయొక హస్తమును బట్టి తన్ను నడిపింప బాలుఁడు వచ్చి సభాంతరమున వైవఁబడిన యొక వేదికపై నున్న చిన్నకుర్చీపైఁ గూరుచుండెను. దానిప్రక్కనే సింహాసన మని యొక పెద్దపీఠము వైవఁబడి యుండెను అందతఁడు సుఖాసీనుఁడయినతరువాత సభ్యులందఱుఁ దమతమయ స్థానములపైఁ గూరుచుండ నంతట దౌలతరావు లేచి సభలో నున్నధ్వని నివారించియిట్లుచెప్పెను. "ఓహో! ప్రజలారా! మిమ్ములఁ

నిక్కడకు నేను రావించిన కార్యము మీరెఱుంగుదురు. ఈదినము సుదినములలో సుదినము. ఈయన మనయేలిక యగుహోల్కారు గారు. తనమనుమఁడు గతించినపిమ్మట నీయనకే పెంచుకొమ్మని మలహారురావుహోల్కారుగారు మరణశాసనము వ్రాసిరి. ఈయన యున్నతమైనహోల్కారుకుటుంబమున నుదయించినవారు. ఆఁడుదాని యధమపరిపాలనములో నుండుట కిష్టము పరువుగల మగవారి కుండఁగూడదు. మీ రీమహారాజుగారిపాలనములు నమ్ముకొని యుండుఁడు. ఈయన ధర్మప్రభువులు. వెనుకటిహోల్కారుగారికిసన్నిహితజ్ఞాతులు ఈయనను బెంచుకొమ్మని జస్వంతరా వెన్నిచెప్పినను రాణి వినదయ్యెను. మీ కండఱకు నిష్ట మయిఁ దో నీయనకుఁ బట్టము గట్టెదను. ఇది మీకు సమ్మతమేనా?" అని చాలతరా వుపన్యసింప, భిల్లులు కాఁపులు మొదలగువారందఱు నైకకంఠ్యముగ మాకు సమ్మతమే మాకు సమ్మతమే యని యఱచి చప్పటలఁ గొట్ట నారంభించిరి. నింగి ముట్టినట్టిచప్పటలతోఁ బర్వతవాసితమున నున్న మృగసమూహములు బెదరి పాఱుచుండ చాలతరావు శ్రీమదాశ్రితాధిరాజ శ్రీమంతపంతుశ్రీయిందూరుపదపాదుపాశ్రీమహాదేవరఘునాథగోవింద శాయాజ్ఞహోల్కారుగారూ! దయచేసి సింహాసనమెక్కుఁడని యూతని సింహాసన మెక్కించి యొకజరీకుళాయినిదెచ్చి పన్నుత మిదియే నవరత్నకిరీట మని వానిశిరమునఁ బెట్టెను. తరువాత హరిహరపాండ్యాజీ లేచి "ఓజనులారా! ఇఁకమీఁద మనయేలిక శాయాజీహోల్కారుగారు. అహల్యాబాయికి మీరుదమ్మిడియైనఁ గప్పము గట్టవద్దు. కట్టినచో మరల మనరాజుగారి కీయవలసి యుండును గనుక మీరు రెండునష్టములు గల్గి చెడిపోదురు. ఇందూరురాజ్యమున నున్న గ్రామముల కన్నింటికిని నీవిధముగానే మేము త్తరములు తాఖీలు వ్రాయుచున్నాము. అహల్యాబాయి రాణి యని యెంచినవారికి

మానప్రాణములు దక్కవు. ఇదివఱ కున్నయుద్యోగస్థులఁ దీసివైచి కొత్తవారినేర్పఱుతుము. మీరందఱు మహారాజుగారికిలోఁబడినట్లు మీభక్తిఁ దెలుపుఁడు" అని సింహనాదముతోఁ బలుకెను. అంతట గండాభిల్లు తాంతియాభిల్లు మఱికొందఱుకాపులు కరణాలుఁ జేరి రాజసింహాసనమునకు సాష్టాంగనమస్కారమొనర్చి తమకత్తులపిడులు రాజున కందిచ్చి యందుమూలముగఁ దమ రాతనికి లోఁబడుటఁదెలిపి "స్వామీ! మేము మాపన్నులను మీకిచ్చెదము. అహల్యనుఁ రాణిగా నెంచము. మేము మీకొఱకు హోల్కారురాజ్యముకొఱకుఁ బ్రాణములు ధారబోయుదుము. దేశముల దోచుకొని యీమెతోఁ గత్తి గట్టి యుద్ధము జేసెదము!" అని ప్రమాణములఁ జేసిరి. అంతట శాయాజీహోల్కారుమహారాజుగారు సింహాసనము విడిచి లేచి యిట్లనిరి. "కాపులారా! మీకందఱకు సమస్తసుఖములు గలుగునట్లు మేముపరిపాలించెదము. అహల్యాబాయికాలమున మీకుఁగలకష్టము లన్నియు నశించెను. ఖర్చులకు సొమ్ము గావలయును గనుక మీరు పన్నులు త్వరగా దొలతరావునకు హరిహరునకు జెల్లింపుఁ" డని దొలతరావును జూచి నిన్ను మాసైన్యమునకు సేనాధిపతిగా నేర్పఱుచినాము. హరిహరుని జస్వంతరావును మంత్రులుగా నియోగించితిమి. గండాభిల్లు మన్నెసుల్తాను బిరుదములతోఁ నియడవులనేలనలసినది. మఱియు నహల్యకు జాబు వ్రాయుము. ఇందూరునగరము, కోట, సైన్యము, రాజ్యము, ఖజానా, మాదత్తజనకు లగుమలహారురావువారియాభరణములు మాకామె వారముదినములలోఁ పున నప్పగింపవలసిన దనియు నట్లు సమర్పింపదేని యుద్ధము సిద్ధమనియుఁ గలహా మొనర్చినదేని ప్రాణములతోఁ విడుచుటలే దనియు జీవితాశ గలిగినపక్షమున మాసొత్తుమాకిచ్చి మారాజ్యమునుండిమరి యెచ్చటికైనఁ బాఱిపోవలసిన దనియు, నామెకు వ్రాయవలసినది.

రీవాసర్కారువారికిని గ్వాలియరుసంస్థానాధిపులగు సింధియామహారాజు గారికిని మాకు సహాయము రమ్మని యుత్తరములు వ్రాయుడు.ఇది మీపని" యని ముచ్చటించెను. అంతలో గండాభిల్లు పదునేడేండ్ల వయస్సు గల యొక సుందరుడగుబాలుని దెచ్చి మహారాజునకు మ్రొక్కించి "దేవా! మాంతాంతిమాభిల్లు వీనినిమార్గమధ్యమునుండి తీసికొనివచ్చినాడు. మాదేవతకు వీనిని బలిపెట్టఁ దలంచితిమి. కాని రెండుమూడాటంకములు వచ్చుటచే వానియదృష్టము బలిమాని తిమి. వీడు చదువు వ్రాయఁగ నేర్చిన వాడఁట. వీనిని దమయొద్ద నుంచుకొని మావిషయములగు పనులఁ జేయించుచుండుఁడు" అని యాతనిని సమర్పింప మహారాజు బాలునిసౌందర్యమునకు మెచ్చు కొని వానినిఁ దాముంచుకొనుట కంగీకరింప నిదివఱకు రెండుసారులు మృత్యుదేవతనోటనుండి బయటఁబడినందులకు సంతసించుచు నాబా లుఁడు హోల్కారునవద్ద కరిగెను. తరువాత మహారాజు తననిమిత్తము వేయఁబడినగుడారములోనికి నీబాలకునితోడం గూడి వందిమాగధ స్తోత్రిములతోఁ జనియెను. కాఁపులు తమతమగ్రామముల కరుగ భిల్లు లాయుధముల ధరించి యాపందిళ్ళలోఁ బండుకొని యక్కడికే తమభోజనములు దెప్పించుకొని భుజియించిరి. కొత్తహోల్కారు గారు పట్టాభిషిక్తు లయినవార్త గ్రామములోఁ దెలియుటదోడనే సైన్య మభివృద్ధి నొందసాగెను పెండ్లిళ్ళులేని ఘోటకబ్రహ్మచారులు, బిడ్డలులేని గొడ్డుబోతులు, కొంపలుగాల్చుటలో నాఱితేరినప్రౌఢులు దారులఁ గొట్టుపచ్చిదొంగలు, బందెపోటుఁజేయు దోపిడిగాండ్రు నవలీలగ నరహత్యలు గావించుహంతకులు, రాజులక్ష్యములేనిగడే కారులు, మొండిబండలు, రాజుపై నాగ్రహము గలదురాత్ములు పెయ్యేల దుర్నీతిపరు లండఱు శాయాజీమహారాజుసైన్యమునఁ జేరి యెప్పుడు దేశముగొల్లగొందుమో యెప్పుడు స్త్రీలఁ జెఱఁబట్టుదుమో

యని కోరుచుండిరి. అహల్యాపాలనము నిష్టము లేనివారికిఁ గూడ నీసైన్యమును జూడ నొకవిధమైన భయముదయింప సకలదోషములు మూతీఁబవించి కొలువ నధికారము సేయుకలిగ్రుష్ణనివలె శాయాజీని వారించఁ దొడఁగిరి. ఇదియైనమఱునాఁడుదయమున హరిహరుఁడును దొలతరావు నొకటిగఁ గూర్చుండి యిట్లుముచ్చటించిరి.

దొల—ఓయీ హరిహర! జస్వంతరా వీపట్టాభిషేకమున కేమన్నాఁడు? నీవతని వదలి యిక్కడికి వచ్చినా వేమి?

హరి—జస్వంతరావునకు మనయీకార్య మిష్టము. అందుచే నతఁ డీవిషయమై మనతో మాటలాడునఁటఁ. కాఁబట్టి యీవేళ రాత్రి మన మిందూరునగరమునకుఁ బోవలయును. ఇష్టమున్నను జస్వంతరావు నాశ్రయించి నే నుండినచో నాకు నొకగవ్వయైనదొరకదు. అతఁడు దేశము దోచుకొనుటకు నొప్పుకొనఁడు. నీదయవల్ల నేను నాల్గుడబ్బులుసొమ్ము నార్జింపవలెనని యున్నది.

దొల—నిజమే. అతఁ డెందులోను శూరుఁడు. చిఱకు రాణిని బఱిమి మనమే భాగుపడుదుము చూడు. నాకు ధన మార్జింప వలెనను లేదు. కమలాబాయివిషయములో నాకు, రాణికిఁ గతువచ్చి నందున నన్నాళ్ళు యీడినమాటలకుఁ గసి దీర్చుకొనుటయే నాము ఖ్యోద్దేశము. పిల్లలు గలవాఁడవు కావలసినధనము నీవు దోచుకొని స్వీకరింపుము. మీవంటిబ్రాహ్మణులకిచ్చిన పుణ్యము.

హరి—నీవు నాకు చేసినయుపకారమునకుఁ జాలసంతసించితిని. ఈదుర్గిలలో నిన్ను మించినవాఁ డెవ్వడు లేఁడు సరే కాని యీచచ్చుముండకొడుకును హోల్కారుగఁ జేసినా వేమి? అనక వీఁడు మననెత్తిని బేడరాయునేమో.

దొల—ప్రస్తుతము వీనిని హోల్కారుగఁ జేసితిని గాని రాజ్యము స్వాధీన మ్తుయినతరువాత నీయుపాత్రిప్రుచుచ్చువీనుఁగత్తు

నాగనంపి నేనీరాజ్యము నైక్యొందును. అంతవఱకు నామకా, వాని నేర్పఱచితిని. ఇది రహస్యము జాగ్రత.

అని వారు సంభాషించునంతలో నొకకొత్త్తపురుషుఁ డటకు వచ్చుటచే వారు తమమాటలు సమాప్తము కావించి మహారాజుగారుస్నగుడారమున్నై పరిగిరి.

---

## పదునాఱవ ప్రకరణము.

"అమ్మయ్యా! నాప్రాణము లిప్పటికిఁ జల్లబడినవే సీత. నే నదృష్టవంతురాలను సుమీ" యని ముక్తాబాయి పలుకుటయు, సీత యాత్రిముతో, "అమ్మా! యేమి జరిగినది యెందుచేత మీరదృష్టవంతులు,? చెప్పవచ్చునేని నాకాసంగతి జెప్పుఁడు" అని ముక్తను వేగిరపెట్టుటచే నామెయిట్లనిచెప్పఁదొడఁగెను. "ఓసీ! సీత! నీవింకను నెఱుఁగవే! యెఱుఁగవా నిన్నరాత్రి మాయమ్మ సర్వజనశ్లాఘ్యమయినయొకకార్య మొసర్చెను. శ్రీగంగాధరజస్వంతరావుగారు, చాలతరావు, హరిహరపాండ్యాజీ మొదలగువారు దాదాపుగ నూఱ్వురుగూడి యొకమందిరమున మాయమ్మపైఁ గుట్రిలు పన్ను చుండిరి.ఆసాయంకాలమునసేరూయమ్మగారికివార్తలులేనియొకయుత్త రమువచ్చెను. ఆజాబులో వీరంబఱుఁ గుట్రిలు పన్నుదు రనియు జస్వంతరావుగారి వసంతగృహములోఁ గలిసికొందు రనియు వారిం బట్టుకోనఁట కదియె యద నియు నున్నది. ఆజాబు చదువఁగొనినవీరావేశము నొంది యమ్ములు విండ్లు ఖడ్గములు మొదలగునాయుధములతో మదగజేంద్రిము నెక్కి నయనకల్పారములయారుణ్యమునుజూచి పౌరులు భయకంపితులై పార వీరపురోచితవాక్యములు

దురాత్మలగుండియలు జల్లుమనఁజేయ బయలుదేఱెను. బయలుదేఱి యాకస్మికముగఁ దనపైఁ గుట్రలు పన్నుచున్న నరాధములతోఁటఁ జేరి కవాటములు బలిమిని భేదించి యావసంతగృహమున వసంత జయంత కాంతుఁడగుజస్వంతుని, వానిచెలిమికాండ్రను గొందఱను జూచి వారిలోఁ బెక్కండ్రిఁ బట్టుకొని బంధించెను. కాని దొలత రావు మొదలగువారు గోడలు దాటి పలాయితులైరి. అంతట వానండఱుఁ దమకుఁ బ్రాణదానమొసంగుమని రాణిని ప్రార్థింపఁ గాంతామతల్లి యగునాతల్లి కరుణార్ద్రకృపాధానురాలయి యందఱను క్షమించి యభయహస్తంబిడెను. దొలతరావు మొదలగువారు మండమతులై పారిపోయిరి. కాని లేకున్న మాయమ్మవారినిగూడ క్షమించి యుండరు. వారుమృత్యుదేవతకు బంధువు లగుటచే పారిపోయిరి. నాకోరిక దీర మాయమ్మయు జస్వంతరావుగారును సఖ్యత వహించినారు. అదియే నాకు శుభసూచకము" అద్భుతరస ముప యింపఁ బాలునాపలుకుల నాలకించి సీత తనచెలిమనోరథము సగము నెరవేరిన దనునానందమును, దనమనోరథము పూర్ణముగ భిన్నమైన ధనువిచారమును డెందమున మళ్లడిగొన నిట్లనియె. "అమ్మా! మన మిరువుర మొకశరీరముగ నుండునంతటినెయ్యము గలవారము. కాఁబట్టి శరీరము సగభాగము సంతోష మనుచిరువ్రుతో నుండ రెండవయర్ధము విచారమనుపఱివాతముచే స్పర్శజ్ఞానము లేక యున్నది. ఇది నీకు సమ్మతమేనా? నిరపరాధి యగుశ్యామసుంద రుని నానిమిత్తము బ్రతికింపుము" అని నల్లగలువతేకులనుండి వెడలు మకరందబిందువులవలెఁ గాటుకకన్నులనుండి జాఱిననల్లనిబాష్పములు ముక్తహృదయము గరఁగింప, సీతవిలపించిన ముక్త తనచేత నైనంత ప్రయత్నము జేయఁ దలంచి "ఓసీ యీదినమున మాయమ్మగారు నింబపురమున కరిగెదరు. రాజపుత్రులు వచ్చి నింబపురమును బట్ట

కొని దుర్గాధ్యక్షుఁడగుశివనానాను భారఁదోలిరి. అతఁడీదినమున మాయమ్మవద్దకు వచ్చినాఁడు. అందుచే తోపు మనమండఱము సైన్య సమేతముగ నింబపురములోని కిరుగవలయును. అచ్చటి కరుగుటకు ముందె దత్తును గూర్చి చెప్పెద. నీవు విచారింపక ప్రయాణమునకు సిద్ధమై యుండుము" అని పలికి తనతల్లియొద్దకుఁ జనియెను. అదివఱ కహల్యా శివనానా, తుకాజీహోల్కారు కొత్తగాలోఁబడిసజస్వంత రావు, మొదలగువారు పరివేష్టింప రాజకార్యాలోచనము నేయు చుండుటచే ముక్త తత్సమయమున కరుగుట యనుచిత మని ప్రక్క గదిలోఁ గూర్చుండి వారి విస్రంభసంభాషణముల నాలకింపుచుండెను అంతట సహల్యాబాయి యించుక విచారగ్రస్తయై శివనానాను జూచి యిట్లనియె. "ఓయీ! రాజపుత్రులు నింబపురమ్మునై నెంతటి సైన్యముతో వచ్చినారు? మరసైన్యమునఁదెంత ధనము దీసికొని పోవలయును?" అన శివనానా పదివేలుండునని నేఁ దలంచినాను. రాజపుత్రులు శౌర్యవంతులు. వారినిం గెలుచుట యసాధ్యము. కాఁబట్టి మనసైన్యముఁగూడనంతయుండవలెను. తుకాజీహోల్కారును నన్నును ముందుగ నంపుఁడు. మీరు సైన్యముతో రావచ్చును." అని రాణి కుత్తర మొసఁగెను. రాణి యూహలుకుల మెచ్చుకొని "యున్నవారిలోనీవును దుకాజియుఁగాక విశ్వాసపాత్రులెవ్వరున్నారు? రాధాకాంతరావును నేనిదివఱదాఁక నమ్మియుంటిని. శ్యామసుందర దత్తు నిరి దీయించుచున్నా ననుకోపముతో నతఁడు రఘునాథ రావుతోఁ జేరినాఁడఁట. అతఁడు నాశత్రువులలోఁ జేరుటని నే నెన్నఁడు దలఁప నైతి" నని విచారింపఁ దొడఁగ నప్పుడు తుకాజీ మెల్లగా నమ్మా రాధాకాంతుఁ డట్టివాఁడని నేను నమ్మను. అతని నియమములకు శత్రువులలోఁ జేరుట విరుద్ధకార్యము. ఇది యబద్ధ మేమో యని తలంచెదను. అని మనవి యొనర్చెను. ఆమనవి నను

గ్రహముతోఁ జెవి యొగ్గి విని రాణి తన చందువాపెట్టెలో నుండి యొకజాబు దీసి "నామాటలు మిమ్ము నమ్మింపలే కుండినను నీచిన్ని చీటియైనను మిమ్మునమ్మింపక పోదు. చదువుకొనుఁడీ" యని యాచీటి తుకాజీపైఁ బడవేయ నాతఁడు దాని నిట్లు చదువసాగెను. "శ్రీరఘు నాథరావు రాఘాకాంతరాయున కాశీర్వచనపురస్సరముగ వ్రాయున దేమనిన- నీవు నాకు మిత్రుఁడ వని నేను మిగుల నమ్మి యున్నాను. నన్ను మొదట మీదేశముపై రమ్మని జస్వంతరావు పిలిచినాఁడు. అతఁడు చలచిత్తుఁ డని వినుటచే నాతనిమాటలు నమ్మి నేను రానైతిని. నీవు నాతోఁ జేరి యహల్యాబాయితో యుద్ధము జేయుటకు సమ్మతించితివి గనుక నేను తోపు వచ్చి నిన్ను గలియుచున్నాను. నీవు పుత్రభావముతోఁ బెంచుకొనుచున్న శ్యామసుందరుని మీరాణి యన్యాయముగఁ జంపింపఁ దలంచుటచే నీకాగ్రహము కలుగుట దోషము కాదు. నీవు చేసినది రాజద్రోహము కాదు. కాని యిందూరు రాజ్యముయొక్క గుట్టుమట్టు లన్నియుఁ దెల్పుదునని నీవు వాగ్దానము జేసితివి కనుక యీవాగ్దానము నిలుపుకొంటివేని మాపీష్వాయొద్దనీకుఁదగినయుద్యోగమిప్పించెదను. రఘునాథరావు." ఆయుత్తరము జదువుకొన్నతుకాజీయు, విన్ననివనానాజస్వంతరావులును నాశ్చర్యముచేఁ గొయ్యలయి మాటలాడ నేరకుండిరి. రాణి వారి యాశ్చర్యమును జూచి "యాశ్చర్య మెందుకు? ఇట్టివారు మనరాష్ట్రములో ననేకులున్నారు. గంగాధరజస్వంతరావూ! నీవు పాతినకల హాంకురము మహావృక్షమై పెరిగి యున్నది గదా! నీవు లొంగినను నీనేఁ బ్రేరితులగువారు లోఁబడలేదు. దీని కంతకు నీవేకారకుఁడవు గదా" యనఁ దల వంచుకొని జస్వంతరావు తనయేలికతో "అమ్మా! యీద్రోహమునకు మూర్ధన్యదర్శకుఁడను నేనే. నాపొరబాటుక్షమించి నన్నెప్పటియట్ల మన్నింతురని ప్రార్థించుచున్నాను. నేను జేసినపాప

మునకు నాపశ్చాత్తాపమే నన్ను దహించుచున్నది. మీరు వేఱ శిక్షింప నక్కఱలేదు. ఇంక మీయాజ్ఞ నతిక్రమింప నని పరిమాణము చేయుచున్నాను." అని పరిపరివిధములు నామెను వేఁడుకొనెను. రాణియు వానిమాటలకు సంతసించి కారుణ్య మొలికించుకటాక్షములు బఱపి వానితో నిట్లనియె. "ఓయీ మనరాష్ట్రమున భిల్లుల బాధ యెక్కువగానున్నది. అదిగాక రెండుదినములకిందట శాయాజీసాలొక్కరను వీరుతో నొకకొత్తరాజు బయలుదేఱి పట్టాభిషేకముఁ జేసికొన్నాఁడఁట. వాఁ డెవ్వఁడో యీయనామధేయుఁడు మాకు సన్నిహితజ్ఞాతినని చెప్పుకొని ప్రజలను మోసము చేయుచున్నాఁడు. శాయాజీయను నొకజ్ఞాతి మాకుండెను. కాని యతఁడు మృతినొందె నని యెన్నరో చెప్పినారు. ఆమాట యబద్ధమో యీమాటయబద్ధమో తెలియదు. భిల్లులు వానితోఁ జేరినారు. దేశమునకు నిదివఱకే సేమములేదు. ఇంక ముందు బొత్తుగ సేమముండదు. అందుచేత నేనూరుఁడైన భిల్లుల నందఱ శిక్షించి వారినాయకులగుగండాభిల్లుమొదలగువారలఁ బట్టుకొని నాకప్పగించి దేశమున దోపిడి మాన్పఁ గలిగెనేని వానికి నాకుమార్తెయగు ముక్తాబాయి నిచ్చెదను. ఆకార్యమును జేయఁ గలవాఁడు పళ్ళేరములోని యీతాంబూలమును గ్రహింపవచ్చు" నని బంగారుపళ్ళెరమునఁ గర్పూరతాంబూలమిడెను. అందఱునొకడిమొగము నొకరుచూచుచు సందేహింపుచుండ జస్వంతరావు సంతోషభరితాంతరంగుఁడై లేచి యేలికతో నిట్లనియె. "అమ్మా! నేనీకార్యమును బూనెదను. భిల్లులను లోఁబఱచుకొనక జస్వంతరా వేలినవారిమొగముఁ జూడఁడు. నాకాదందువదన యగుముక్తాబాయిని విజయలక్ష్మితోపాటు పాణిగ్రహణముసేయుటయో, యోడిపోయి మృతినొంది వీరస్వర్గమున రంభాపాణిగ్రహణము సేయుటయో నాకు నీశ్వరుఁడు విధించినాఁడు.

ఈతాంబూలము నే నందుకొనుచున్నాఁడను." అనిపలికి తుకాజీశివ
నానాలు విస్మయము నొందఁ దాంబూలము నందుకొని గంగాధరుఁడు
నిలువ నవాల్య యాత్రనిం గని "గంగాధరా! నీవట్టికార్యమునకుం
దగుదువు. చిరకాలముకిందట నంకురించిన యనురాగఫల మచిర
కాలమున నిచ్చుఁగాక. నేను నింబపురమున్నే జనియెద. నేను మరల
వచ్చునటకు గండాభిల్లుగం డడంచి నీవు భిల్లులగండఁడవై యుండ
వలెను. నీవీకఁ బొమ్మ్మ. తుకాజీ! నీవు మన సైన్యములలో
నొకవంతు నుంచి తక్కినవాహినులఁ గొని శివనానాసమేతుఁడవై
రాజపుత్రులమీఁదికిం జని వారాకు బుద్ధి చెప్పుము. తక్కినసైన్య
ముతో రెండుదినములలో నేను వత్తు" నని యానతిచ్చెను. వెంటనే
రాణికి శోభనరొనర్చి సెలవుగైకొని వా రరిగిరి. అప్పుడు ముక్తా
బాయి మాలిన్యమెడలిన ముక్తాఫలమువలె ముక్తనిచారయై ముక్తి
నొందినదానివలె ముక్తభయయై యౌవనపారిదుర్భావముచేఁ బరి
పూర్ణమునొందినతనయంగముల సౌష్ఠవము వసంతకాలమునఁ గెంజిగు
రాకుల నొప్పు మల్లికాలతచందములు విడంబింప, నెన్నడుము జవజవ
లాడ మందగమనముతోఁ జరుసగవుతో నలంకరింపఁబడిన నెమ్మొగ
ముతో వికచారవిందయుగముఁబోలుకన్నుగవతోఁ జల్లికడకునచ్చెను
తల్లిచేసినశపథమును బురుషతల్లజుఁడగు గంగాధరుఁడు చేసినశపథ
మును ముక్తను సంతోషసముద్రిమున నోలలాడించు రెండుతెప్ప
లయ్యెను. వచ్చినకూఁతుం జూచి తల్లి "తల్లీ! నీనగుమొగము క్రొ
త్తవిలాసము నొందియున్నది. జరిగినసంగతులు వింటివా యేమి?"
యని తనకూఁతుహృదయ మావఱుకే జస్వంతునివఁక మరలినదని
యెఱుఁగుటచే నవ్వుచుఁ బలికెను. ముక్త లజ్జచే శిర మించుక వంచి
నేలఁ జూచుచు "తల్లీ! నామనవి నాలకించి మనసీతహృదయముచల్ల
బఱుచట్లు దురదృష్టవంతుఁడగుశౌర్యమునందరుని విడువుము. ఇది

చేయవేసి సీత దుఃఖించుము. సీత దుఃఖించిన నేను దుఃఖపడ మాను, నేను దుఃఖించిన నీకు దుఃఖము రాక మానదు. కాబట్టి నన్ను దయజూడు తల్లీ యని బ్రతిమాలెను. అనేనాలాపములు విని చక్రకూటరకు సీతపైఁ గలప్రేమాతిశయముచే జేయఁదలచిన కార్యమునఁగల పూనికయు నెఱిఁగినవగుటచే రాశి కూటుఁ గనుంగొని "నీ వింతమూర్ఖపుపని బట్టినావు. నీనిమిత్తము నే సతనిప్రాణములు నిచ్చితిని. కాని యాతని నారాజ్యమున నుండనీయకు. అతఁడు నాదేశము విడిచిపోవుచ ట్లుత్తరవు జేసెదను. నీవును నీసతియు నింక నింబపురపరిసరాములకు సిద్ధముగ నుండుఁడు" అని పలికి కూటు నొడఁబఱచి పంపెను. ఆమధ్యాహ్నమే శ్యామసుందరుఁడు చెఱలో నుండి విడిపింపఁబడి రాష్ట్రికులుండి తఱుమఁబడెను. తుకాజీయు శివనానాయు సరిగినరెండుదినములకు రాశి విజయభేరీకాహళధ్వానములు శత్రువులహృదయములు వణక్కలుచేయ మహిషాసుర నిర్మూలనకేళి కరుగుదుర్గామహాశక్తినలె జతురంగబలముతో నింబపురముపైఁ జనియెను.

---

## పదునేడవ పరికరణము.

తుకాజీహోల్కరును శివనానాయును సైన్యమును దీసికొని నింబపురమునకుం జని రాజపుత్రులచే నాక్రమింపఁబడిన నింబపురపు కోటను ముట్టడింపసాగిరి. రాజపుత్రసేనకు నుదయపురరాణా నాయకుఁడై కోటలోనుండి మహారాష్ట్రసేనల నెడదెఱపి లేకుండునట్లు తుపాకులబారులచే నొప్పించుచుండెను. రాణాకు రెండుకన్నులవలెఁ గఫటోపాయవేదు లగుభేతాళసింగును, భైరవసింగు లిరువురు రాజపు

త్రిలు సమస్తసహాయములు జేయుచు నిందూరుపురవార్తలు నహల్యాపరికుంశనార్తలును విన్నవించుచుండిరి. రాజప్రతిత్రిలు నింబపురము నాక్రమించుటకు ముఖ్యకారణము గోమోజీరావే కావున నతడు డెప్పటినార్తమూ మన్నింపు మూహసంచారు లగుచారులముఖముల భేతాళసింగునకు నెఱుగఁజేయుచుండ, నతడు రాణాకు నెఱుగఁజేయుచుండెను, గోమోజీరావు హోల్కారురాజ్యమయొక్క గుట్టుమట్టులతెలిసిన పిమ్మట వేయినరహా లతని కిచ్చెదనట్లు భేతాళసింగు వాగ్దానము చేసినందున నింబపురముపై రసప్రత్రిలను రమ్మనియు నచట దుర్గాధిపతియగు శివనానా పరాక్రమహీనుఁడనియుఁ జెప్పి గోమోజీ రాజప్రత్రులను రావించెను. రసప్రత్రిలమనోరథము తీరినను గోమోజీయొక్క మనోరథముతీరదయ్యెను. భేతాళసింగు వాగ్దత్తముచేసినదివ్య మతనికిఁ బంపుటగాని యతఁడు వాగ్దత్తజాబులకుఁ బ్రత్యుత్తర మొసఁగుటగాని సలుపఁడయ్యెను. అందుచే గోమోజీ తనకిష్టుఁడైన వామనభట్టుచేతికిఁ గొన్నియుత్తరములు వ్రాసియిచ్చి యవి భేతాళసింగున కిమ్మని చెప్పి వానిని నింబపురమున కంపెను. అతఁ డటుండ జస్వంతరావు రాజ్యభ్రష్టమునకుఁ దిరిగిపోవుటయు గోమోజీరావుస్వలాభపరాయణుఁడై ప్రత్యక్షకక్షకుదిగకుండుటయుఁ జూచి దౌలతరావు భిల్లులనుశాయాజీహోల్కారునునమ్మియుండుట కేవలము మంచిది కాదని రసప్రత్రిలతోఁగలసి కొంతపని జేయుట యుచితమని నింబపురమునకుఁ దానుగూడ మహారాష్ట్రిసైన్యము కంటె ముందుగఁ జని రాణాను దర్శించి యాతనిచే గౌరవింపఁబడి యచ్చట నుండెను. తుకాజీ బయలువెడలిన రెండుదినములకు శ్రీరాణి యహల్యాబాయి కొంతసేనతో నింబపురముపైఁ జనుచు మార్గమున నచ్చటచ్చట నిలుచుచు నాయాగ్రామములపై జలం బిలిపించి భయపడవలదనియు భిల్లులను జస్వంతరావు సంహరించి దేశమునకుప

కారము సేయుచునియు దురాత్ములు చెప్పుతేనెతేటలవంటిమాటలకు నోడి చెడిపోవలదనియు నుపదేశించుచుఁ బయనము సేయుచుండెను. చెరియొకపల్లకిలోఁ గూరుచుండి ముక్తాబాయియు సీతయు రాణివెంట వచ్చునెడ గ్రామములు సనాగరికులఁ గనుంగొనునప్పుడు వారొందు నాశ్చర్యమును వసములఁ బ్రీతూణముచేయునప్పుడు నెమలి, లేడి మొదలగు ముద్దులుమాటగట్టు జంతువులంజూచి పొందినయానందమును గుట్టలను మహోన్నతపర్వతములను గండకనుమలను సెలయేళ్ళను వీక్షించి యనుభవించిన సౌఖ్యమును వర్ణింప నలవి గాదయ్యెను. అదివఱ కెన్నఁడు సంతఃపురము వీడినవారు గాకుండుటం బట్టియు నిట్టివినోదములకుఁ గొత్తవారగుటఁబట్టియు యీవనప్రాదుర్భావము చే ముందువెనుక లెఱుఁగనివా రగుటఁ బట్టియుఁ బయనమే సుఖతరమని యెంచి నిశ్చయముగఁ దలుపులం దెఱచి చూచుట కారంభించిరి. సైన్యమున విస్తారభాగము తుకాజీతో సంపఁబడుటచే నహల్యా కొలఁదిమూకలతో బయలుదేఱి మదగజాధిరోహణముచేసి తాను సేనాగ్రిభాగమున నుండి శత్రువులొకవేళ పయిఁబడిన స్త్రీల కషాయము గలుగకుండునట్లు ముక్తను సీతను వెనుక రా బనిచెను. ఇందూరువదలినమూఁడవనాఁడు సాయంకాలమించిన్న నేరయొకయడవిలో మువ్వురు మనుష్యులొకమూఁక వరుసగా నడచిపోవుటకుఁ దగినవెడల్పు లేని యొకయిరుకుతోవఁబట్టి పోవుచుండెను. రాణి యధిరోహించినయేనుఁగు సుఖముగానడచుట కామార్గము చాలనందున నాజంతువును మిక్కిలి కష్టముతోఁ బయనము సేయఁ దొడఁగెను. వెనుకవారు ముందుకుఁ గాని, ముందువారు వెనుకకుఁగాని వచ్చుటకు వీలులేదు. అందుచేత మనుష్యులందఱుఁ జీమలబారువలె నొకరివెనుకనొకరు నడిచి యక్కడికి సమీపగ్రామమునకు సాధ్యమయినంతవేగముతోఁ బోవఁజూచిరి. గాబుముగఁ బీఁకటి సభమంతయు

వ్యాపించి యప్పుడప్పుడే పట్టిన నల్లమబ్బులసాయముకొంది యీమా
ర్గస్థులకు దారితెన్ను గానరీయకుండెను. ఉఱుములు మెఱుములు
నట్టహాసముచేసినందున జవ్వనులిద్దఱుఁ బ్రయాణము గొంచెము కష్ట
మని యోచించిరి.అంతలో నొండొరులధ్వనులువినరాకుండ జంఝూ
మారుతము వీవఁ దొడంగెను. ఆసమయమున నేమూలనుండియో
కొండచిలువ్వేటిపిల్లవాహమువలె మహారావములతో నలుదెసల నున్న
కొండలుచరచరదిగి యుగ్రధనుఃపాణులునవిలక్షణాకృతులునగుభిల్లుల
మూకలు వచ్చి యొకపెట్టున నేనయొక్క వెనకచక్కిందాఁగొనెను
తాఁకుటయు బాలికలిరువురు నాకర్ణిందనధ్వనిజేసి అమ్మా! దొంగిలు
దొంగ లనియఱచిరికాని వారిరోదన మరణ్యరోదనమై యామహా
వాయువుచే దిగమింగఁబడి యహల్యచెవుల కెక్కఁ దయ్యెను. భిల్లు
లయఱుపులు మోటసకిలింపులు గొంచెము రాణించెవికిఁ బొడకట్టెను.
గాని యామె తనసేనల వారు దాఁకి రని తెలియలేకపోయెను. అం
తట సామగ్రి మోయుకూలివాండ్రు నిర్విణ్ణహృదయులై భుజము
లపై బరువులు దింపి శత్రులకుఁ జేతులు జోడించి దండములు పెట్టి
తమప్రాణములు గాపాడుకొనిరి. ఎదిరించువా రెవ్వరు లేనందున
గండభిల్లు తక్కిన భిల్లులుసైన్యమున బియ్యము మొదలగుపదార్థములఁ
దమసేవకులచేతి కిచ్చి బాలికలున్న రెండుపల్లకులదగ్గఱకువచ్చితలు
పులు దెఱచెను. అతనిభయంకరాకారముఁజూచి ముక్త బాష్పయుక్త
యయ్యెను. సీత భీత యయ్యెను. అనంతరము భిల్లులతోఁ గొల్ల
సలుపవచ్చిన హంహారపాండ్యాధిపయామిటారులపైఁ జేతులు వైచి
యందు ముఖ్యముగ ముక్తయొంటనున్నయమూల్యరత్నముల సు
బాహువాబంగారునగలను దనిఖీ దీర దోచుకొనుచుండ నాలతకూన
లిరువురు మూర్ఛిల్లి యొన్నఁడో చచ్చిన ట్లుండిరి. ఇట్లు దోఁపిడిచేఁ
గోరిక సఫలమైనందున వారిసారథుఁడు సంతోషపారవశ్యముచేఁబలుకఁ

జాలక మాటిమాటి కానగలమాట జూచి మురియుచుండ "నీమె కా దామె, ఆమెకా దీమె" యని భిల్లులలో నొకవిధముగ వాగ్వాద మువయించెను. ఒకపట్ల నోరెత్తి మాటలాడఁజాలక హరిహరుఁడు ప్రేలితో నొకపల్లకిని జూపినందున వారు వాదము మాని యిదియె ముక్తాబాయి యని యాపల్లకి నాభిల్లులు భుజముపై నిడుకొని యనాయాసముగఁ గొండలు సెలయేళ్ళు దాటి పరువెత్తి యదృశ్యులయిరి. ఇంతనీవాత్ కర్ణాకర్ణిని రాణి యాలకించి పుత్రికావియోగదుఃఖముచే వెడలుబాష్పములం దుడుచుకొనుచుఁ గతిపయసైనికులతో రంగస్థలమునకు నొక్కనిమిషమున వచ్చి వారిలెను. కాని దొంగలు స్థలము విడిచిపోవుటయేకాక దృష్టిపథముం దప్పిరి. అంతట నామె హా! ముక్త! నన్ను విడచి యడవుల పాలైతివేయని విచారించుచు రెండవపల్లకినద్ద కరిగి మూసిన్నిల్లియున్న కన్నెం జూచి సీతా సీత యిటు రా నీచెలి భిల్లులపాలయినది యని లేపెను. ఆపలుకు లామెను మూర్ఛనుండి మేలుకొలిపినందున బాలిక కన్ను దమ్ములు విచ్చిచూచి "అమ్మా! దొంగలుపోయినారా, నాస్నేహితురాలిని గొనిపోయినారా" అని యహల్యాకంఠమునకుఁ జేతులుపెనవేసి కౌగలించుకొనెను. అహల్య యాశ్చర్యనిమగ్నయై "యేమిది? అమ్మా! నీవు ముక్తాబాయివా! పాపము సీతనే దొంగ లెత్తుకొని పోయినారా" యని కూతుఁగన్న మోహము, సీతచన్నఖేదముచిత్తమున మల్లడిగొన ముక్తాబాయిని లేవనెత్తి ముద్దుపెట్టుకొని సీతకై మిగుల విచారించి తనకంకెఁ జెలినిమిత్తము మిక్కిలి వ్యధనొందు కూతు నూరార్చుచు నామెను సేదదేర్చి వెంటఁ బెట్టుకొని తనగజముపై నెక్కించుకొని సైన్యమునఁ గలకల ముడిపి తిరిగి పయనము సాగించెను. తోవలో ముక్త సీతను దలంచుకొని "అమ్మా! యిఁక నేను సీతను జూడను గాఁబోలు. దానిమాటలేమమ్మా. అది పలుకుట

యమృతవర్షము గురియుటకాదటమ్మా. ఆహాహా! మఱువఁదలఁచి నను చానిచర్యలు మఱపురావు తల్లీ. అది దాసి యటమ్మా వర హాలకుప్పగాని. హా! సీత! భిల్లులచేతఁ జిక్కుపడరువాత నీవు నాకు దక్కుట యెక్కడిది? వా రేదేవతకో బలివెట్టుదురుగదా" యనివిల పింప కన్నీరు దుడిచి తల్లియామెనూరడించి సీతను వెదకించితెప్పింతు నని పలికి భిల్లులమీఁది కరుగునప్పుడు సీతజాడలు దీయుమని జన్వంత రావునకు రాసి జాబు సంపెను. అట్లు చని యారాత్రి సమీప గ్రామము జేరి యందుండి మఱునాఁడు మరల బయలుదేఱి పయ నముసాగించి కొన్నిదినములలో నింబపురసమీపమునకుఁ జనిరి. రాసిరాక మున్నెవిని తుకాజీ శివనావా మొదలగు సేనాధిపతులు భయసంభ్రమములతో నామె నెదుకొని యామెయేసుంగుల కిఱు కెలంకులందారు నడచి ప్రత్యేక మామ్మెకై వేయఁబడినగుడారములో నామెను బ్రవేశపెట్టి తద్దేహసంరక్షణార్థమై యేనూఱుగురుభోటులను గుడారముచుట్టుఁ గావలియుంచి రాసితో శివనావా యిట్లనియెను. "అమ్మా! మేముకచ్చి నాలుగుదినము లయినది. తుకాజీయు నేనును గడుజాగ్రతగఁ గోట ముట్టడించుచున్నాము. మీరుగూడ శ్రమపడ నక్కఱలేకయే కోట లోఁబడురు. మీదేహసంరక్షణార్థము మేముం చినయీసేవకులలో నేఁబదుగురు తురకలున్నారు. తురకలని వీరిని దిరస్కారభావముతోఁ జూడవలదు. మనవిషయమున హిందువుల కంటెను కృతజ్ఞులుగ నున్నారు. అం దీజమాఖానును సావాసవిఠ్ఠి మాక్కుఁడు. రాజపుత్రులు వచ్చునప్పటి కీశూరశిఖామణి యీరలేఁడు. కాని యుండినచో నింబపురము మీరు రావలసినయవసర ముండకపోవును. ఈతనిచేత మీ రన్నికార్యములు చేయించుకొన వచ్చును" అని చెప్పి యొక్కసుందరుఁడగు తురుష్కవీరునిం జూపి యప్పగించెను. రాణి యాఫలుకుల కలరి జమానుఖాను మొదలగు

మహమ్మదీయులయందు నమ్మక ముంచి వారిచే సంరక్షింపఁబడుచు గాఢముగా ముట్టడి జరఫుమని యాజ్ఞాపించి యుద్ధము నారితేఱని స్త్రీయయ్యు భయమనక పగలనక రాత్రి యనక గుఱ్ఱముపై నెక్కియు నేలఁగునపై నెక్కియు స్వయముగా నేలలు బురికొల్పుచుఁ బాళిలుమాలిన స్వభటుల రక్షింపుచుఁ బరభటులను జంపఁ జేయుచు నిరువురచేఁ శ్లాఘింపఁబడఁజొచ్చెను. నింబపురాంతఃపురకాంతలగర్భంబులవియఁజేయు ఫిరంగిగుళ్ళు గభిల్లుగభిల్లుమని కోటగోడలు దూల్లుపడఁజేయుచుండెను. రాజపుత్రీమహారాష్ట్రిసైన్యములు దూరములనుండి యొకరిపై నొక రగ్నివర్షములు గురియుచుండిరి. ఇట్లు ముట్టడి జరుగుచుండ రాణివచ్చినమఱునాఁటిరాత్రి గుడారములో రాణీయు, ముక్తయుఁ గూరుచుండి సీతనుగూర్చి ముచ్చటించుచుండఁ గావలి గాచు జమానుఖానుయొక్క కఠినమయిన కంఠధ్వని వారికి వినఁబడ రాణియొక సేవకుని బిలిచి యది యేమని యడిగెను. ఆసేవకుఁడు నమస్కారముఁజేసి "అమ్మా! నలువదియేండ్లవయస్సుగల స్త్రీ తమ దర్శనమునకు రాఁగోరుచున్నది. యుద్ధసమయములయందుఁ బరుల రానీయనని జమానుఖాన్ నామెను నిరోధించినాఁడు. అదియే యాగడ బిడయని విన్నవించెను. రాణి యామాటలు విని నవ్వి 'స్త్రీలను రానిచ్చిన నేమినష్ట ముండును! ఆమెను రానిమ్ము. ఆమె యేమి చెప్పునో' యని జమానుఖాననకు వర్తమాన మంప నతఁ డామెను లోపలికి వదలెను. పచ్చనిదబ్బపండువంటిదేహచ్ఛాయకలిగి పొట్టిగ లావుగ నున్న యాయుగన యెఱ్ఱనిచీర గట్టుకొని మొగమున నెఱ్ఱని కుంకుమబొట్టుతోడను గుఱుచలగు వెండుగొలుసులతోడను బలుచని మొగముతోడను వచ్చి రాణియెదుట నిల్చి "అమ్మా! నామెఱ నాలకింపుఁడు. నేను నింబపురవాసురాలను. నాకుమారుని శిననానా నిహ్ తుకముగఁ జెఱలో నుంచినాఁడు. అదిగాక యీముట్టడిలో

నాపని పట్టెకనని యిచినఱకుఁ బ్రతిజ్ఞ చేసినాఁడు. అందుచే నే నన హాయురాలనగుట మీమొద్దనుండఁగోరి నచ్చితిని. నాకుమారుని జెఱ నుండి విడిపింపుఁడు." అని రోదనము చేయ సాగెను. శివనానా యామెకుమారుని నిహేతుకముగఁ జెఱలోఁబెట్టఁడని నిశ్చయముగ నెఱిఁగి యతని నీసమయమున నావిషయమై యడిగినచో నేమికార్య భంగము వాటిల్లునో యని శివనానా సమయోచితకు నుద్యుక్తురాలు గాక భయపడినయాయంగననుమాత్రికు తనతోనుండుమని "అమ్మా! నీకుమారునకుఁగాని నీకుఁగాని భయములేదు. ముట్టడి యగునఱకు నీవు నాగుడారమున నుండుము. నేనుండ భయమేల" యని యామె భయ మణిపి రాణి యారాత్రి నిద్రించెను.

---

## పదునెనిమిదవ ప్రకరణము.

మనుష్యరక్షితములుగాక యెండకు నెండి వానకుఁ దడిసిన యడవిచెట్లనున్న పరిమళము గ్రహించి మందమలయానిలుండుతన గంధవహనామము సార్థకముగానరుదెంచి యుష్ణతపర్వతముపైగుడా రమునఁ గొలువుదీర్చినశాయాజీహల్కారయొక్క శ్రమలన్నియుఁ దొలంగఁ జేసెను. అతఁడొకకుర్చీమీఁదసుఖాసీనుఁడై యదివఱకుఁ బీల్చినగంజాయిమత్తుతగ్గినందున మఱలఁ గొంచెము గంజాయి తన దగ్గఱనిఁబవఁబడినబాలకునడిగినాలుగుగుక్కలుపీల్చివహవ్వావహవ్వా నీవు మంచివాఁడవురాకుట్టా నీపే రెవ్వరురామఱచినాను. ఫాజీఁదా" యని యాబాలు నడిగెను. హల్కారురాజవంశమున నుదయించిన వాని కిట్టి తుచ్ఛమైనయభ్యాసము లెట్లలవడె నని మనస్సున నొచ్చుకొనుచు నాబాలుఁడు నాపేరు బాజీరావు కాని ఫాజీ కాదండి

యనియుత్తర మిచ్చెను. శాయాజీ ప్రత్యుత్తర మిచ్చుటకుఁ బ్రియు త్నించుచుండ నింతలో గండాభిల్లుపాండ్యాజీలు గుడారపువాకిటనిల్చి హుళ్ళూక్కారువాఁ దర్శనముఁజేయఁ గోర నతఁడు వారినిరమ్మనియెను. వారు లోనికి వచ్చునప్పటికి శాయాజీ బాజీరావు నావలికఁడపి పా రచ్చటికి నచ్చినకార్య మేమని యడుగ హరిహరుఁ డిట్లనియె. "మహారాజా! అహల్యాబాయికిముక్తాబాయిపై ప్రేమ మిక్కుటమని విని గూఁతురు మనస్వాధీనములో నుంచుకొన్నపక్షమునఁ దల్లి మనము చెప్పినట్లులొప్పుకొని కుమారీక్షేత్రపాణిగ్రహణార్థము మనకు రాజ్యమువదలివేయు నని ముక్తాబాయిని దెచ్చినామము. ఈపద్ధా యము తమరు తప్పక రాజ్యము గైకొనవచ్చును. కావలసినచో నీమెను వివాహ మాడవచ్చును" ఈపలుకులు శాయాజీచెవులఁ బడి నతోడనే యేదీ నాపిల్లయురా లేచె యని వేగునఁ బీరమునుండి లేచి గుడారమువెలుపలికి వచ్చెను. గండాభిల్లింతలోఁ బల్లకీ దెమ్మని బోయలఁ గానతిచ్చుటయు వా రందున్నయంతకత్తెను మోసికొని వచ్చి హుళ్ళూక్కారునెదుట నుంచి తలుపులు దెఱచిరి. తమకు మన్నెసు ల్తానుబిరుదు నొసంగినతనయేలికయెడ విశ్వాస మధిక మగుటచే గండాభిల్లు పల్లవాధరిఁ గని ప్రభువువారు నీనిమిత్త మెదురుచూడ మొద్దులాగునఁ గదిలిరా వేమి యీపాటికి రాయని మృదుతరమృణా లములు నిరసించునామెబాహువల్లిఁ బట్టుకొనిలాగ మడకట్టువంటిళ్ళిని మోటుచేయు సోఁకుటచే నరము బెణికి కడుబాధగలుగ, "ఆమ్మా" యని జాలిపుట్టనఱచి ప్రతిమలాగు సీత వాఁడు లాగినవైపునకుఁ జని నిశ్చేష్టురాలయి పల్లకికిఁ జేరఁబడెను. శాయాజీశరీరము పులకలెత్తఁ గన్నెత్తి యాపుత్తడిబొమ్మ్మం జూచి మేలిముసుంగు దీయుమని యా నతీయ గండాభిల్లు కన్నియుడాసి వలదు వల దని యామెచేతులతో నడ్డగించుకొనుచున్నను జేతులు వదలించి మేలిముసుంగు దీసెను.

తీయుటయు మేఘమునుండి వెడలు మెఱుపువలె దెరచాటునుండి వచ్చుభామవేషమువలె భూమిని సుందరింపవచ్చినయచ్చరవలె నభ్రమునయించినపూర్ణచంద్రబింబమువలె ముఖకళలు పర్వఁజేయుము నాలఱాంగి నిలువ ముసలివాఁ డసుహారిహారుఁడు, శృంగారరస మెఱుఁగనిమోమువాఁ డగుచిల్లుకుఱు మోహాతురులై యున్వీకు లూర నాగరికుఁడుఁగు బహుచువాఁడు నగుశాయాజీస్థితి వర్ణింప నేరి తరము. ఇట్లు మోహసముద్రిముఁగ గొంతసేపు ముఱికలు వేసివేసి వారుమువ్వు రొకరినొకరు జూచుచు భయలజ్జలచే వారిం జూడఁ జాలక మొగ మావలివైపున కాబాలిక త్రిప్పుకొన్నను వంగి యా ముఖము గనులార గనుచుండ శాయాజీ వారలతో "హరహరా! ఈమె ముక్తాము, ముక్తను నే నెఱుఁగుదుము. ఆమె యింతసౌంద ర్యవతి కాదు. ఈమేపే రెఱుఁగను. కాని యాకారము నాపుఁ గొత్తదికాదు సుమా, యని సుందరీ! నీవెవరవే" యని యడిగెను. మహారాజుగారిప్రశ్న కామె యుత్తరము నొసంగుట కిష్టము లేని దయ్యిఁ దన్ను వారు ముక్తాబాయిగాభావించుచుండిరి. గనుక తన పేరుముక్తాబాయి కాదని మరవి యొసర్చినదో దన్ను వారు విడు తురను నాసచే నామె "నేను ముక్తుగాను నాపేరు సీత. ముక్తాబా యికి నేను దాసిగ నున్నాను. నన్ను దయచేసి విడువుఁడు స్వామి! మహారాజులు, నున్నతగుణవంతులు నగుతమకు దాసీసంగమముకూడ దుగదా" యని ప్రార్థింప నాముద్దులమాట లాలించి శాయాజీ సుందరీ నేను నీసుష్టుక మున్నానా? నాఁడు పునహానగరములో గుడిలోనికినీవు పోయి మరలి వచ్చుచుండ నేను నిన్ను భాగ్యగ్రహణము చేయలేదా! యని తన్నామెకు విన్నవించుకొనెను. అర్ధరాత్రివేళ నడివీధిలో స్త్రీని బెబ్బట్టఁ దలచిరదోషకర్మఁ డొంటరిగఁజిక్కిన దానిని విడువఁ డని యుఁ దనప్రున్నా మట్లున్నదనియు భగవంతునిపై భారమువైచి సీత

మిన్నకుండ, వివాహప్రయత్నము చేయుంపు మని హోల్కారు చెప్పెను. ఆపన్నసందిగ్ధకరమగు నాపర్వతశిఖరముపఁ బట్టాభిషేకమహోత్సవమువలెనే వివాహమహోత్సవమును జరుగుట మంచి దని గండాభిల్లు తగిలముహూర్తఁ ముచు మని హరిహరపాండ్యాజ్ఞఁ జెప్పి కావలసినమృగములను జంపి తెమ్మని నలుదెసలకుఁ దనభిల్లుల నంపెను. శాయాపతిహోల్కారున కీకన్యను వివాహము సేయుట యెందుచేతనో హరిహరునకిష్టము లేదయ్యెను. ఈవృద్ధభార్యాహ్మాణు నకుఁగూడ నామెయందు దాశగల్గుటయె ప్రాయశః దీనికిఁ గారణమై యుండఁ బోలు! అందుచే నాతఁడు శుభముహూర్తఁము నాలుగైదు దినములలోపుఁ లేదని తెలియుఁ జెప్పి వారంరాఁ సీత నొకగుడార మున నుంచి చుట్టురాలుపుఁ భిల్లులను గావలి యుంచిరి. మొనట సీత యక్కడికి వచ్చుటతోడనే శాయాపతి భాజీరావును గుడారమునుండి యావలకుఁదోలినందున నాతఁడు గుడారముచాటున కరిగి యచ్చటఁ గూరుచుండి వచ్చినయాయంగన యెవ్వరో యనిమాత్రిము వేగిరే పింప గుడారపుగుడ్డకున్న చిన్నరంధ్రమునఁ దనకన్ను లుంచి సీతను జూచెను. చూచినతోడనే యాకనికురూపున కేమిపుట్టెనో కాని బొట బొటఁగన్నీరు కాలువలై చెక్కులమీఁదుగ నేత్రోదకాయము నుండి ప్రవహింప భాజీరావు హా దైవమా ! సూకిరివ్రతకుఁగూడఁ దగని యాపద దెచ్చిపెట్టినావుగదా, యని విలపించి తాను దుఃఖించినజాడ యేరికినైనఁ దెలిసిన వారు తన్ను గారణ మడిగి తెలిసికొని బాధింతు రని కన్నీరుసత్వరమే తుడుచుకొని యెటు లైన సీత నొకపర్యా యము గలసికొని మాట లాడవలయు నని ప్రయత్నించెను. కాని యాదినమున సమయము దొరకకయ్యె. అతఁ డొకటిరెండుసారులు సీతయున్నగుడారముముందఱ కరిగి నిలువ భిల్లు లతని గదిమి కొట్టిరి. అందుచే నేమియుందోచక కాలుగాలినపిల్లివలె నిటుఁటుఁ దిరుగుచుఁ

.పెప్పినమాటలు చక్కగ వినఁబడమి శాయాజఁచేఁ జీవాట్లు దినుచు మితిమీఱిన సంతాప మొందసాగెను. అగుడారముఁ బ్రవేశించుటాది సీత నెమ్మదమున నుమ్మలికము హెచ్చ " ఓ భవానీనూత ! నాఁడు సన్యాసిరూపమున నీవే నాపరాధవము గప్పించితివి. నేఁడుఁగాగ్నిమధ్యమందు నన్ను ంచినట్లు క్రూర జనమధ్యమున నుంచితివి. నన్ను భంగిపుచ్చుటకుయత్నించువారు కాని నివారించువాఁడు లేరు. ఏమిపనిఁజేసినఁనీదారనే" యనివేయువిధములు మొఱ్ఱుచు హరిహరుఁడు పంప కఁపెంచినభక్ష్యములు గాని మహారాజుగారు ప్రత్యేకముగఁ దనసమిత్తమై వండించి పంపించిన మాంసాదికములుగ ని భక్షింపక యన్నముముట్టక సీరుగూడఁ దాగినక శుష్కోపవాసము చేసి భిల్లులచెరనుండి తప్పించుకొనిపోవునటుకు నుపవాసములు చేయుచట్లు బ్రతిన గావించెను.

శాయాజీ హోల్కారు సూర్యాస్తమయ మయిన తరువాత మదనబాణహతుఁడై పలుమాఱు సీతయున్నగుడారముయొద్ద కరిగి యటనుండుభిల్లునకు జంకి మఱలుచు మఱల నటువై పరుగుచు బ్రతిమాలియో బలాత్కరించియో యామెను దనస్వాధీనము జేసికొనఁ గోరుచుండెను. హరిహరపాండ్యాజీ వృద్ధుఁ డయిననుఁ వానికోరిక పసుచుపనమందుండుటచే నెట్లయిన నయమునఁనో భయమునఁనో బాలికను దాను స్వీకరింపఁగోరి నిద్దురలేక సమయమున కెదురుచూడసాగెను. బలవంతముగ గుడారము జేరినపక్షమున హరిహరుఁ డేమనుకొనునో యని శాయాజీయు శాయాజీ యేమిసేయునో యనిహరిహరుఁడు నొకరికొకరు జంకి చతురంగమున నొకగుట్ట మొకగుట్టముచేఁ గట్టఁబడిన పటుప్రస్థ నామెజగ్గఱ కరుగరైరి. దైవయోగమున నావృద్ధుఁడు బాలుఁడు పరస్పరమత్సరబద్ధులై భిల్లులు నిద్రించుచున్నను గుడారమును గాచుచుండిరి. హరిహరుఁడు నిద్రలేక శివమునఁలె నేలమేలుకొనుచు

న్నాఁడో యని మహారాజునిందింప నీకుట్టపీనఁ గేల దియ్యమువలెఁ దిరుగుచున్నాఁడో యని హరిహరుఁడు వానిని నిందింపఁ దొడఁగెను. ఒకమారు కామాగ్నికిఁ దోడు కోపాగ్ని గూడ జనింప శాయాజీ ఖడ్గము ధరించి హరిహరుని జంపఁ నుంకించి చప్పున తెలివి దెచ్చుకొని యది తనభవిష్యదభివృద్ధికి నాశనకారణ మని యూహించి మాని తుదకుఁ బ్రాణాములు విసికి కామపారవశ్యమునుండి తొలఁగింపఁబడి నిచ్చాపారవశ్యముకొందెను. అప్పుడు హరిహరుఁ డాబాడ దెలసి గుడారము జేరఁబోయి యమదూతలవలె భిల్లులు మేలుకొనుటచే వెనుకకుఁ జని రవంతసేపు కునికెను. ఆవగింజంతసమయ మెట్లయినఁ జేకుఱు నేని దానింబట్టి సీతాదర్శన మొసర్చి మాటలాడఁ దలఁచి రేయి కునుకు లేక శ్రమ పడుచున్న బాజీరావు వీ రిరువురు నిద్రాసక్తులు కా జూచి భిల్లు లంతకుముందే చేహములను మరచి గాఢను షుప్తులగుట నెఱిఁగి యది చీకటిరాత్రి యగుట నెంచి మెల్లమెల్లగ సీతయున్న గుడారపుపక్కకు వచ్చి నిశ్శబ్దముగఁ గూరుచుండెను. కూరుచుండి భూమినిదాఁకు గుడారపుముతకగుడ్డను దనచేతులతో మీఁదికి నెత్తి యల్లన దానికిందదూఱి లోపలఁ బ్రవేశించి చప్పుడు గాకుండ దేకి సీతకడ కరిగెను. నిగ్రహపట్టకున్నను బరధ్యానముగ నేమో యాలోచనసల్పుచుండిన సీతయొక్క మృదుదేహముపై బాజీరావుచేతులువైచి తట్ట నామెయులికిపడి శాయాజీయేమో యని వడఁకి ఛీఛీ దురాత్మా పోపో యని గద్గదస్వరముతో నఱచెను. ఆపలుకుల కలుగక బాజీరావు "నే నక్కయ్యా నేను బాజీరావును నీవు భయపడకు" మని మెల్లనఁ జెవిలోఁ జెప్పెను. అమృతసేచనము జేసినచందమున నామాటలు తనచెవికిఁ బ్రీతియొసంగఁ జేతులతో వానిదేహము దడవి పూర్వము దా నెఱిఁగిన యానవాళ్ళను బట్టి యతఁడు బాజీరావనిగ్రహించి "నాయనా నాయనా నీవును నామాయ

భిల్లులచేతనే చిక్కితివా" యని రవంతసేపు వగచి యాతని దగ్గఱ
దీసికొన నాతఁడు నామెయొడిలోఁ బండుకొని ముహూర్తము దాఁక
అక్కయ్యా! నన్నుభిల్లులు రెండుసారులు వారిదేవతకు బలి నెట్ట
నెంచిరి. ఈపర్యాయము మన మిద్దఱముగూడ నటులే యగుదు మే
మో, యని యేడువసాగెను. సీత వానివిలాపమును వారించి యిది
దుఃఖముఁజేయఁ దగినయదను కాదు. ఉపాయములచే మన మిచ్చట
నుండి దాటనలయును. నీవు నేను జెప్పినట్ల జేయుము. అని వానికిఁ
గొన్నిరహస్యములు చెప్పి యిక్కడ నీవున్నచో మనకు నిరువురకు
నాపద వాటిల్లును. సత్వరమే సాగిపోమ్ము. లేయని వాని నంపెను.
అతఁడును బూర్వప్రికారము గుడారము లొత్తిగించుకొని యావలఁ
బడి తనయేలికహాఁగారముఁ కరిగి తప్పస్థానమునఁ బా నెప్పటియట్ల
శయనించెను. ఉదయము హరిహారుఁడు హోల్కారుకన్న మున్నే
లేచి కాల్యకృత్యములందీర్చుకొని భాజీరాయనిఁ జేరఁ బిలిచి కుట్రా
సీతవద్దను నీవు సేవకుఁడ వగుటచేఁ బలుమాఱు పోవుటకు నీకుత్తరువు
గల్గునట్ల నేఁ జేసెదను. నీ వామెతో నాపైఁ బ్రేమ గల్గునట్లు నన్ను
వివాహమాడునట్లు లొత్తిచెప్పి నాకీయుపకారము జేతువేనిచెఱనుండి
నిన్నుపడిలించెదను. కావలయునేని నీకు ధనముగూడ సర్పించెదను.
అట్లు చేయఁగలవా యని వినయముసఁ బలికెను. ముసలివాని కింత
కోర్కె యున్నందుకు సగవును దన్నట్టి దుష్కార్యమున కాతఁడు
నియోగించినందు కలుకయు సతనిమనస్సున నుదయింప భాజీరావు
వానిని వారించుకొని కాలానుసారముగ వతిఁపఁదలఁచి, యయ్యా
నాకిది యిష్టమే. శాయాఁటకూడ నామెను గోరుచున్నాఁడు. వానిని
గడతేర్చినపఁదమున మీకేమెదక్కునని యుత్తరమీయ హరిహారుఁ
డది యెంతపని యీ రాత్రి చేతు ననిసంతోషముతో వాని
నంపెను.

## పందొమ్మిదవ ప్రకరణము.

అట్లు భిల్లుల శిక్షించుటకుఁ బ్రతినబూని జస్వంతరావు రాణి నడిగి కొంతసైన్యమును వెంటఁబెట్టుకొని భిల్లులనూడెమ్ముపైఁ బడి వారిలోఁ బలువురఁ బట్టుకొని కొండఱఁ జెరలో నుంచుచు ముఖ్యులగు నాయకులను వృక్షములకుఁ గట్టి యురిగీయించుచు నొకమాఱు వారు తిరుగఁబడుసమయపుఁ వారితోఁ వెనుదియ్యక కయ్యములు సల్పుచు నొకమాఱుపజయము నొందుచు జయాపజయములావలన నుద్భవించిన సంతోషవిచారములకుఁ దనమనసు పుట్టినిల్లగునటుల ముక్తాభాయిపై హృదయము నిల్పి విజయకాంక్షపై దృష్టి నిల్పి విహరింపఁజొచ్చెను. ఒకమాఱు గొండఱఁ బట్టి పరిమార్చుచుండ నొండవమాఱ మఱికొం దఱుభిల్లులు పల్లెలపైఁ బడి దోఁచుకొని బీద కాపుల గృహములు బరు రామప్రీతి జేయసాగిరి. అహోరాత్రములు నిద్రాహారములు లేక జస్వంతరావు ప్రాణములకు లక్ష్యపెట్టక యెండఱిని శిక్షింపుచున్నను భిల్లు లిసుకపాతరలవలెఁ దగ్గకున్నారి. కాని యాతనియెడ లెగనిపూనికవల్లను వహించినకార్యమువల్లను భిల్లులకుఁ దమవినాశకాలము దాపయిన దనుమాట తెలియుటయే గాక జస్వంతరావునామము విన్నపుడువారి కొకవిధమయినయడలు కూడ గలిగెను. కాని యాటవికనాయకుఁ డును ముగ్గొక్కసారి చిక్కి శ్యామసుందరునిలోపమునఁ బారినవాఁ డును శాయాజీకిఁ గుడిచేయి యయినవాఁడును, నగు గండాభిల్లున్న స్థానము జస్వంతరా వెఱుఁగక వానిని బట్టుకొనిన తనజన్మము సార్థకమనియు నతఁడు చిక్కినతోడనే భిల్లులు కోరలు దీసినపాముల వలె లొంగుదురనియు నందు శాయాజీ యసహాయుఁడయి రాణికి లోఁబడుననియుఁ దలఁచి గండాభిల్లునిమిత్తము సమస్తప్రయత్నము లను సల్పుచుండెను. భిల్లువంశమునకు జస్వంతరా వుత్పాతహేతు

వయి ఫలులచంపముసఁ దమవారి సతఁడు వేఁటాడుట విని గండా భిల్లు సహింపనోపక శాయూజీదగ్గఱఁ దాను గొలువుండి తాంతియూ భిల్లు నిచ్చి తనసేవఁ గూడ దేశనాశము జేయు మని పంపెను. భిల్లులతోడనే కాక సకలపాపములు మూఁటఁగట్టవించినట్లు బహుమురా త్మ్నులతో నీసేన గూడియుండినది. గ్రామములపైఁ బడినదాది తల్లు లకుఁ బాసిన పిల్లలతోడను మగలకుఁ బాసిన భార్యలతోడను దినుట కన్నము లేని బీదలతోడను దేశ మెంతక్షోభపడనలయునో యంత క్షోభ పడసాగెను. కాని లయకాలరుద్రుఁ డయిన జస్వంతరావును మృత్యువుమూఁగిపైఁ గొన్న తెఱఁగునఁ గృష్ణపంతనొక యోధనరుఁ డును గలిసి విధివిరామము లేక శతసహస్రములుగా వారిని యమా లయమున కంపుచుండిరి. హరిహరపాండ్యాఁ సీతకును శాయాజీకిని వివాహము జరగు ముహూర్తఁము నాలుగు దినములున్నదని చెప్పిన తోడనే గండాభిల్లు తాంతియాను వెంటఁ బెట్టఁకొని జస్వంతరావు యొక్క ఠాటిని చవి చూత మని తనకొండవిడిచి తక్కినభిల్లులకును రాజిభటులకును గయ్యములు జరగుస్థలమునకుం జనెను. ఆస్థలమున కరిగి మొగముసఁ గన్నులకుమ్మడఁ జేయి పెట్టఁకొని యతఁడు పార జూచుసప్పటికి నిరువదిమంది గట్టిపురౌతులతోఁ బోవుచున్న యొక యోధుఁడు దూరమునఁ గనఁబడ తాంత్యా "అతఁడు జస్వంతరావని తోఁచుచున్నది. మన మీసమయమున వాని నెదుర్కొనఁ జాలము. నీవు పోయి యీచుట్టుపట్టనున్న మనవారినందఱిని సిద్ధముగ నుండు డని చెప్పుము" అని వాని నంపి తా నొకగుహలో డాఁగెను. తాం త్యాభిల్లు తనయజమానునిసెలవుప్రకారముగ సమీపమున నున్నప ల్లెల కరిగి భిల్లులకు గండా వచ్చినవార్తఁ తెలియఁజేసి మరల నాగు హనైపు పోవుచుండెను. ఇంతలో నిరువదిమంది గలయోసమూహము గుహవద్దనిలిచి పలుదెసలు పరికించుచునప్పటికి వృక్షములచాటునఁగక్కి

యున్నయొకభిల్లుఁడు గనఁబడ "అదె భిల్లుఁడు! అదె భిల్లుఁడు వచ్చె" నని యఱచిరి. తోడనే జస్వంతరావు మార్గాయాసమున నది నఱకు మిగుల నసివాడిన కృష్ణపంతును గుహాముఖమున నొక చెట్టుక్రిందఁ నిల్పి తాను దక్కినభటులును గలసి యాభిల్లునిదెస కరుగ నతఁడు లేక్కి వలె దాఁటులువైచుచు ముండ్లపొదలను రాతిగుట్టలను నవలీలఁగ దుముకుచు విరికిఁ జిక్కక పరుగెత్త సాగెను. ఇచ్చటఁ గృష్ణపంతొక్కఁడును వృక్షచ్ఛాయవిశ్రమించుటఁ జూచి గండాభిల్లు మెల్లగ నీవలకు వచ్చి "తమ కెవరినిమిత్త మిందున్నవారు స్వామీ" యని వానిని బలుకరింప నాతఁడు "భిల్లులనిమిత్తమై మేము వచ్చినాము. గండాభిల్లును నీవెఱుఁగుదువా? అతని నప్పగించినపక్షమున నీకపాయము లేకుండఁ జేసెదను" అని కృష్ణపంతు ప్రత్యుత్తర మిచ్చెను. అంతట గండాభిల్లు "స్వామీ! గండాయింతకు ముందె యీపాంతములకు వచ్చినాఁడు. ఒకనిమిషముక్రిందట మీరు వచ్చితిరేని నేను జూపియుందును. అయినను వాఁ డీగుహలోనుండి వచ్చును. నావెంట రండి" యని యాతని నాగుహాప్రవేశము జేయించి యందతని నొకరాతిపైఁ గూర్చుండఁ బెట్టి యెవరయిన వచ్చుచుండి రేమో యని మఱల నొకమాఱు గుహాద్వారమునకు వచ్చి యెరులు వచ్చుట లేదని సంతసించి లోనికిం జనెను. ఇచట పరధ్యానముగ నున్నకృష్ణపంతును బలిమిని వెనుకకుఁ బడఁదోసి తనమొలలో నున్నసూరకత్తితో నాతనిమక్కు గోసి యొకచెవిలో నొకభాగము ఖండించి "యోరీ దురాత్మ! నేనేరా గండాభిల్లును. నన్నుఁ బట్టుకొనువారు మీరా" యని తక్షణ మాగుహానువిడిచి పాఁండమ్మాది కెగఁబ్రాకి తనయెంట వేలాడునిడుదగొరకొమ్మనుఁ విపరీతమయినవిధమునఁ జెవులు గింగురుమనునటు లొత్తెను. ఆకొమ్మనూఁదుట యూనవాలుగఁ గొని యాపాంతవాసు లగు

భిల్లులు మఱల నొకకొమ్మ నొత్తి ప్రతిధ్వని చేసి పుట్టలో నుండి వెడలుచీమలవలె నొకనసగ రెండుమూడు వందలమంది గండాభిల్లున్నదెస నచ్చిరి. తాంతియాభిల్లు తమ కాశ గొల్పి దిక్కసందున జస్వంతరావు తరచిన్న సేనతో గూడి వెనుకకు దిరిగి గుహాముఖముస బోసిముక్కను దెగినచెవియునుగల్గి సర్వించు రక్తముతో బాధపడుచున్న కృష్ణపంతును జూచి వెల్లబోయి స్పష్టముగ దెలియనివాని ముక్కుమూటలవల్ల గండాభిల్లు చేసినపరాభవము నెఱిగి కోగ్గోద్దీ పితుడైయుండ నింతలో గుమిగూడినభిల్లులు కొండమీదనుండి వీరిమీద నమ్మలవర్షములు గురియింప నారంభించిరి. మూడువందల మందిలో నిరువదిమంది కయ్యమునేయుట మృత్యువ్నేహము చేయుటయే యని జస్వంతరావు స్పష్టముగ నెఱిగియుఁ దాము వెన్నిచ్చి పారినచో వారు తరిమికొట్టి మొదలేబ్రితుక నీయరని తుపాకులతో గొంత యుద్ధముచేసెను. ఇట్లు జరిగినకయ్యమున మహారాష్ట్రుల తుపాకిదెబ్బలు తిని ముప్పందెమగురుకంకె నెక్కువసంఖ్యగలభిల్లులు నేలపాలయిరి. జస్వంతరాయనిబలములో సగముకంకె నెక్కువ హతులైరి. అంతట జస్వంతరావు రంగము విడిచి పోవఁ జూచుచుండ దూరమున నాతనిసేనలో నొకభాగము వానిని వెదకికొనుచు వచ్చుచుండెను. ఆబలము దృగ్గోచరము కాఁగా భిల్లులు పిట్టలవలె తుట్టున గొండమీదనుండి నానాముఖములఁబారి యదృశ్యులైరి. ఇట్లు పూర్వము లక్ష్మణునిచే శూర్పణఖకు జరిగినపరాభవమే గండాభిల్లుచే కృష్ణపంతునకు జరుగ నాతఁడు యుద్ధమును మాని సిగ్గుచే దనవికలాంగత తనకే యసహ్యకరముగఁ దోఁచ మెల్లగ నింటికిఁ జనెను. గండాభిల్లు తాంతియాను గూడుకొని మఱునాఁడు సాయంకాలమునకు శాయాజీహోల్కరు వారి సుమ్ముఖమునకు వచ్చి తన పూర్వోద్యోగముఁ గైకొనెను.

అట నింబపురమున దాంతరావు రసపుత్రులతోఁగలసి యహల్యాబాయిసైన్యమును నోడింపనలెనని యెంత ప్రయత్నము సల్పుచున్నను మహారాష్ట్రులే యీముట్టడిలోఁ బయిచేయి గలవారుగనుండిరి. గోమోజీరావు రాఁజపుత్రులకుఁ గావలసిన ప్రతిసహాయముఁ జేయుదు నని వారిని బిలిపించి తనలంచము వాపు సత్వరముగ నందఁ జేయింపనైరని వారిపై నలుక బూనెనేకాని తాను వాగ్దాన మొనర్చిన సాయము వారికిఁ దా నొనర్పఁజాలనందుకుఁ జింతిల్లఁడయ్యెను. కొత్వాలువద్దనుండి యేసహాయము లేకున్నదని రసపుత్రిపక్షపుదయపురాణా వాపు భిల్లులను శాయాజీనైనఁ దమకుఁ దోడుగ రప్పింపుమని దాంతరావును బయిమాటపుగుచువచ్చినను శాయాజీయపై మోజకుఁ డనియు వానిని బిలిచిన మును పున్నగోడు చెపు ననియు భిల్లులాటవికు లగుటచే దేశమును గొల్లగొనుటకే యప్పులు కాని నిక్కి కోటలు ముట్టడించి క్రమమయిరయుద్ధములు చేయుటకుఁ దగ రనియు నెఱిఁగి వారిని రప్పింపఁ దలఁపక యట్లున్నచోఁ దనకు నేమము లేదని యిదిగో వచ్చెద రదుగో వచ్చెదరని తేపు మాపని కాలయాపన మొనర్చుచుండెను. రసపుత్రులు కాగ్రహము వచ్చి తన్నెపుడు తుద ముట్టింతురో యని భయము గలిగి వారి నాతఁడు వదలఁ బ్రయత్నించెను. కాని వా రాతనిని దాఁటి పో నీయక వేయికన్నులతోఁ గాచుచుండిరి. ఒకవేళ నేమాయోపాయము చేసియైన నీబందెనుండి వదలించుకొని పోవుటమన్న నీవల జస్వంతరావు భిల్లులనిమ్మళముసకు నోడలు దాఁచుకొనక పని చేయసాగుటచే దనకు వారికడ నేమముండ దనుమాట నిశ్చయమని తెలిసికొని యక్కడికిఁ బోవుట యవివేకముగ నెంచి యెట్లయిన రసపుత్రులతోఁ నుండుట యుక్తమనుకొనెను. రసపుత్రిపక్షపు వాడినమాట తప్పని పురుషుఁ డగుటచే గోమోజీరావునకుఁ దాను వాగ్దానము చేసిన

వేయివరాలును భేతాళసింగుచేతి కిచ్చి యంపినను జత్తులమారితన మున సక్కను జంపి పుట్టినభేతాళుఁ డావిత్తము తానే యపహరించి గోమోజీరాయని కిచ్చినట్లు రాణాకువిన్నవించెను గోమోజీరాపుకడ నుండి భేతాళసింగు దగ్గరకు రాయబార మంపబడినవామనభట్టు మెల్లగాఁ గోటలోఁ బ్రవేశించి కొత్వాలు కీయపలసినసొమ్ము నిమ్మ నియు సొమ్మిచ్చినవెనుక నెంతయుసహాయము జేయుననియు వాని నడిగెను. భేతాళుఁ డాతనిపలుకులు విని "యోయీ, వామనభట్టూ గోమోజీరావునకు నేనుసొమ్మునిచ్చుటకు వాఁడు మాకుఁజేసినసాయ మేమి? నే నొక్కదమ్మిడీయైన వాని కీయను. నీకు నూరురూకల నిచ్చెదను. నీవీసొమ్ము దీసికొని యీసంగతి రాణాకుఁ దెలియనీయ కుండుమని వాని నొడఁబఱచి వానికి ముందె పదిరూకల నిచ్చి తక్కినది తరువాత నొసంగఁగల వని చెప్పి వానిని సమ్మతింపఁ జేసెను. తరువాత బాలతరావు రాజానుదర్శించి శాయాజీమహారాజు పట్టమున నహల్యాబాయికి సందేశ మంపుట కర్తవ్య మనియు రస పుత్రులు శాయాజ్ఞతోఁ గలిసి రని విన్న చో రాణి తప్పక కోరినపద్ధ తులపరికారము నొడంబడిక గావించుకొనుననియు నట్లువామనభట్టు రాయబారిగ నేగఁ దగినవాఁడనియు నచ్చట బలికి రాణాతోఁ జెప్ప వలసినయంశముల నెల్ల మనస్సునకు నాటఁ జెప్పి వామనభట్టును రాణాయనుమతిమీఱఁ దగుపరివారముతోడను జెండాలతోడను రాయబారమంపెను. వచ్చి యహల్యాబాయియనుమతిని నామె ఆ జారముఁ బ్రవేశించి వామనభట్టు పాణిముల నగ్గఁ బట్టుకొని భయ పడుచుఁ గూరుచుండ జమానుఖాను మొదలగు తురకలు పదుగురు తుకాజీశివనానామొదలగుసేనాధిపతులు రాణిని బరివేష్టించి యాసం దేశమును విన్నగోరి. అంతట రాణిమొగము జూచి వామనభ ట్టిట్లనియె. "అమ్మా! శాయాజీహోల్కరు మహారాజుగారు నన్ను

డమవద్ద కంపినారు. ఇందూరురాజ్యమున మీకు లేశ మైన భాగ మీయమనియు సర్వస్వముతమ పాలకజనకులగుమలహారు రావుగారిదే యగుటఁ డమకే రావలయు ననియు మనోవృత్తిగ మీకుఁ గొన్ని జాగీర్లు నిచ్చెదమనియు రాజ్యము వదలవలసిన దనియు వదలకున్న పక్షమున దాము రసపుత్రులతోఁ జేరుదు మనియుఁ తమతో మహా రాజుగారు మనవిచేయుచున్నారు. రాజపుత్రులకుఁగూడ నాల్గవవంతు రాజ్యమొసంగవలయు నట. దీనికు త్తరము జెప్పి నన్ను సత్వర మంపవలయు ననిపార్థించుచున్నాను." అని చెప్ప సహాల్య పక్కున నవ్వి "మీమహారాజుగా రెందున్నారు? వారు మాకగపడుదురా?" యన నాతఁడు "చిత్తము వింధ్యపర్వతములలోనున్నారు తల్లీ" యని ప్రత్యుత్తరమిచ్చెను. ఇచ్చునప్పటికి జమూనుఖాను వెనుకపాటున వచ్చి వామనభట్టుయొక్క భుజదండము గట్టిగఁ బట్టుకొని రాణితో "అమ్మా! వీఁడు కుట్రిలో జేరినవాఁడు వీనిని బట్టి చెరఁ బెట్టినచో నద్భుతములు గొన్ని మనకుఁ దెలియఁ గలవు సుఁడీ" యని విన్న వించి వానిరెండుచేతులకు నరదండలు బలిమివేసి, "నీవు ఖయిదీ వయినావురా" అని నిలువఁ బెట్టెను. ఇంతలో నీకార్యము సహింప నోపక వానితో వచ్చినరాజపుత్రులు వరలలో నుండితళతళమెఱయు కత్తుల నూడఁబెఱికి మహారాష్ట్రులపైఁ బడి నఱుకఁబోవఁ బ్రతివిధా నము నొనర్పఁబోవుతుకాజీమొదలగువారి వారించి, జమూను ఖాను వారిపై సింగపుఁగొదమచాఁపున దుమికి యాపదువురిలో నగమును దఱుణమే మృతి నొందించెను. తక్కినతురకలు రసపుత్రులఁ బొరిఁ గొనుటచేఁ దక్కినయేవురురసపుత్రులు నంతమడసిరి. వామనభట్టును జెఱబెట్టినవాతఁ డాశ్చర్యపడి రావు విని యుక్కు దక్కి శవము వలెఁ గళకాంతులు లేక దీర్ఘోచ్ఛ్వాసములఁ దన యటమటము బ్రకటి తము కాఁగ నింక దనమరణము నిశ్చయ మని బెంగఁ గొనెను.

## ఇరువదియవపరిక్రమము.

హరిహరపాండ్యా తనహృదయమును దెలిచి మనోరథమును దెలియఁబఱచి బాజీరావు నాకార్యమునఁ బనిసేయు మని నియోగించినతరువాత శాయాజీమహారాజు మేలొక్కని బాజీరావును జేరఁబిలిచియదివఱఁ కెన్నఁడు జూపనిదయ నాతనిపైఁజూపి మెల్లగానాతనితో నిట్లనియెను. "ఓరీ కుఱ్ఱవాఁడా! నీవు నాకొకకార్యము జేయవలయును. సీతను నాకు వివాహము సేయుటకుగండాభిల్లుమొదలగువారు నిశ్చయించినారు. కాని యామె కిష్టములేనట్లు కనబడుచున్నది. నామీఁద గాఢానురాగ ముసయించునట్లు నీవామెతోఁ బలుకనలయును నీవామెయొద్దికుఁ బలుమాఱు పోఁగలుగునటుల నేనుత్తరవు జేసెదను. నావంటిమహారాజు చెట్టవట్టి సుఖింపగలుగుట యామెకెన్నిజన్మముల కైనను దొరకునా? ఇప్పుడీపర్వతముమీఁదనొంటరిగ నేనుండుట యామెకలక్ష్యముగ నున్నది కాఁబోలును. తేపు రాజ్యము స్వాధీన మైనతరువాతఁ దానె రాణి కావచ్చును. వెండిగొలుసులతూఁగుటయ్యలలోఁ దుల లేనిరత్నభూషణములు ధరించుయోగ్యత కామె నోచుకొన్నది కనుకనే తనవంటిదాన్నిపై నావంటి మహారాజునకు ననురాగ ముదయించినది. నాకు శ్రీకొల్లాపురమహారాజుగారు సింధియామహారాజుగారు పిల్లల నిచ్చెద మని వర్తమాన మంపినారు. కాని నామన స్సీమెపైఁ దగిలి యున్నది. ఈమె నన్ను నిరాకరించినను బలిమిచే నైన నేసీమెపొందునొండక మానను కాఁబట్టి యీవివాహమునకు సమ్మతింపు మనియు ముందుగా నేను దానితోఁ గొన్నిరహస్యములు మాటలాడవలయును కనుక సమయ మెఱుంగఁ జేయు మనియు నామెతో నాపలుకులు గా మనవి చేసి యొడఁబఱచి రమ్మ్మి. ఇదియేరికిం దెలియనీయవలదు. సుమీ" యన్ని

మహారాజు నడుమ బాజీరావు కొంచెము యోచించి. "మీసేన కుడ నగునేను మీకుఁ బ్రియమును జేయనా ? అమెకు హరిహర పాండ్యాజీకూడమోహించియున్నాఁడు. వానిని మీరురహస్యముగఁ గడతేర్చ్తనేని యీమెమిమ్మునుఁ దప్పక వరింపఁగాఁదు సుఁడీ" యని విన్నవించుకొన మహారాజుబ్బి యీవేళి సాయంకాలమునకే హరి హరునకు స్వర్గసుఖ మిప్పించెద చూడు నాశక్తియని ప్రతిజ్ఞ జేసి కుఱ్ఱవానిని లోనికిఁ జననిమ్మని భిల్లులతోఁజెప్పి మదనాయత్తచిత్తుండై తహతహ బొందుచు శాయాజీ హరిహరుని జంపుటకుఁ గదలు చుండెను. జస్వంతరావుచేఁ దనబలము ముక్కముక్కలుగ ఖండింపబడుటకు వగచి గండాభిల్లు ప్రభువును దమముందుపోకలుఁ గూర్చి కతినముగ నడుగఁ దలచి వచ్చి గుడారము సొచ్చి యిట్లనియె. "మహాప్రభూ! ఏలినవారికి బట్టాభిషేక మయినదిమొదలు జస్వంతరావు మాచుట్టములును మేకపోతుల నటికినట్లు నఱుకుచున్నాఁడు. చాలతరావు త్వరలో వత్తుననిచెప్పి యీవఱకు రాఁడయ్యె. మేము దోఁచుకొనివచ్చిన ద్రవ్యమంతయు వ్యయముచేసి హాయిగాఁ బిండి వంటలతో మీరు ముమ్మారు భోజనము సేయుచు మానిమిత్తము శ్రద్ధ చేసినారు కారు. మీరు పరాక్రమవంతులనుకొని యింతమహా పదవి మీకిచ్చితిమిగాని మొట్టనే యింతవారగుటఁ దెలిసినచో బట్టము గట్టింపకుందుము మాతో మీరు కలసి యుద్ధమునకు వచ్చెదరా లేదా ?" యని నిష్ఠురోక్తుల నాడి భీల్లుఁడు నిలువ శాయాజీ వానిం గన్నెత్తి చూడ లేక తల వంచి మెల్లగ నిట్లనియెను. "నేను మిము నడపించి మీకు సేనానాయకుఁడనై రాజ్యముఁ గొనయత్నించుచుండఁగా నన్నిట్లాడఁ దగునా? వివాహమైనతరువాత గత్తిగట్టి యుద్ధముసేయవలెనని యున్నది అది యటుండ హరిహరపాండ్యాజీ మనపై రాణితో నేరములు చెప్పుచున్నాఁడఁట ఇతఁ

డున్నపట్టమున మనము నెగ్గఁజాలము. నీ వీరాత్రి వీనిని గడతేర్చు వేని బెండ్లియైనవెనుక మన మపుగుదము" అని చెప్ప భిల్లుఁడు గోపముతోఁ గన్ను లెఱ్ఱజేసి యుద్ధమైనతరువాత నీవువివాహమాడ వచ్చును. ముందుగా వద్దు. అదిగాక యీదినము నాదెండనకొడు కును నాకు జయము కలుగుటకై కాలికి బలియిచ్చుచున్నాను. బలి యైనవెంటనే మఁము వెళ్ళిచో జయమే గల్గును. తప్పు తప్పదు. హరిహరుఁడు మనపైఁ గుట్ర లెన్నఁకు బన్నకుండఁజేసెదనులే"యని గుడారమువెడలి యావలకుం జనెను. అతఁ డరిగినవెంటనే బాజీ రావు మహారాజువద్దకునచ్చి సిలిచి సంతోషముతోఁ"స్వామీ! మీరు చెప్పినట్లు సీతతోఁ బెప్పినాను. మీవంటినవమన్మథుని మహారాజును జెట్ట పట్టుటామె కిష్టముగ నుండక పోవునా? అన్నిటికి నామె యెప్పుకొన్నది కాని మీ రాగుడారమునకు రావలదనియుఁ దానే మగవేషము వేసికొని యీ గుడారమునకు రాత్రి వత్తుననియుఁ జెప్పుమన్నది. మీరు నన్నీదినముఁ జెఱ విడిపింపవలయును జుఁడీ. లేకున్న నేనిది చక్క జేయను" అని కర్ణానందకరముగఁ బలుక మహారాజుయొక్కశరీరము పులకరెత్త మనోరథసిద్ధి నేటికి గదా చేకురుట యని యానందమొందుచు నాతఁడు నిన్నీవేళ సాయం కాలమునకే చెఱవిడిపించి పంపెదను భయపడకు నీమేలు నేను మఱువఁజాలను మిత్రుఁడా ! యని గాఢాలింగన మొనర్చి యభ్యం జనముచేసి నూతనవస్త్రాలంకృతుఁడై సూర్యుఁడెపు డస్తమించునా యని పరితాప మొందసాగెను. ఒకమారు బాజీరావును బిలిచి నీమాటలు నాకు నమ్మకముగఁ లేవు. ఆమెచో నట్లుసమ్మతమని పలి కింపుము అని వేడుకొనుటచే గుడారముపక్కకు మహారాజును గొనిపోయి బాజీరావు "సీతా నీవిందాఁక చెప్పినట్లు చేయుదువుగా" యని లోపలనుండి కేక వేయ నామెయు నిశ్చయముగఁ జేసెద

సందేహమేల ? యనిమృదుమధురస్వరముతోఁ బ్రత్యుత్తర మొసఁగెను. అంతట గుండెదుఃకు తీరినఁదున శాయాజీభాఁటారాప్రయత్నము చేయుచు దొలతరావునొద్దకు నాతని సంపెదనని గండాభిల్లుతోఁజెప్పి యొడఁబఱచి పల్లకిని బోయలసిద్ధముఁ జేసెను. ఇంతలోసాయంకాలమైనఁదున సీత బాజీరావు చెప్పినట్లొప్పినమాట దప్పకుండ వతిఁపఁదలంచి చక్కని తెల్లయిజారును నట్టిదే యంగరఖాయు నట్టిదే తలపాగాయుధరించుకొనిచేతనొకఖడ్గముంబూని తనగుడారమునుండి సమయము బ్రతీక్షింపఁ దొడఁగెను. ఆరాత్రి సీతనిమిత్తము శాయాజీని సంహరింపఁ దలఁచి హరిహరపాండ్యాజీ రెండుజాములరాత్రి యైనతరువాత గాఢనిద్రాసమయమున వానిఁ దుర్గింపఁదగునని ముందుగాఁ దాను నిద్రించుచుండెను. ఇంతలో గండాభిల్లు గండర్గొడ్డలి భుజమ్మునపై వేసికొని యెవరికొఁడఁ జెప్పక హరిహరునిగుడారము సొచ్చి నిద్రాసక్తుఁడై తలనిండనున్న కోర్కులచే గడియ కొకస్వప్నము గనుచున్న యానిర్భాగ్యునిఁగని గొడ్డలి నెత్తి సత్తువ మీఱ నాతనికంఠభాగమున నొకదెబ్బ దీసెను. వెంటనే శిరమును మొండెమును వేఱుగఁ దొలగింపఁబడ మొండెము కొట్టుకొనుటయు నెల్లనిరుధిర ప్రవాహము గుడారము నింపుటయు భిల్లునినయసములకుఁ బర్వమునేయ నాతఁడు జుట్టుపట్టుకొని చచ్చిన వానితల యెత్తి తిన్నగా శాయాజీయున్న గుడారమునకుంజని వానిఁ గని "చూడు నీహరిహరుఁ డెట్లున్నాఁడో !" యని యూరక్తసిక్తమగు బుఱ్ఱ వానితొడపైఁ బెట్టెను అదిరిపడి శాయాజీలేచి గడగడ వణఁకి భిల్లుఁడలుక వహించెనేని దనపని యట్ల యగుననుతలంపుమదికిఁ దట్ట మెల్లగా "నీవు సాహసుఁడవు. మంచిపనిచేసినావు. నీవంటివాని నెందుఁ జూడలేదు. మన్నెసుల్తాను బిరుదునీకుఁ దగుసుమీ" యని వానినిస్తవమొనర్చి చల్లనిమాటలకో సాగనంపి తనపనిమీఁదఁ దానుండెను.

హరిహరుఁడు ధనమునువిడిచి, సీతనువిడిచి ప్రాణములువిడు చుటయు, సీత తనపాత్తున కంగీకరించుటయు, శాయాజీ బాజీరావును ముందుగఁ జెఱ విడిపించి పంపఁ దలఁచి పల్లకిఁ దెప్పించి బోయల సిద్ధముజేసి సీతతోమఱుల మాటలాడుచున్న బాజీరావునుఁగిలిచిపల్లకి నెక్కుమనెను. వెంటనే గుఱ్ఱారమునుండి యొక విగ్రహము వచ్చి యందుఁ గూర్చుండ బోయ లొక్కముహూర్తములో వానిని మోసి కొనిపోయిరి. అట్లు బాజీరావును ఁంపి సీతనిమిత్తమెదురుచూచుచు శాయాజీ మదనతాపము నొందుచు మాటిమాటికి నామె వచ్చు చున్నదేమో యని గుఱ్ఱారము వెడలినచ్చి చూచుచు మనస్తాపము నొందుచుండ నింతలోఁ దనమనోరథసిద్ధిజేయఁ దలఁచిపారిజాత వృక్షమునలె సుందరవదనారవిందము చీకటిగుఱ్ఱారమున వెన్నెలలు గాయగావలెయున్నచిల్లులు నిద్రించినవొకనాపురుషవిగ్రహముమహా రాజుయొక్కగుఱ్ఱారము బ్రవేశించెను. ప్రవేశించినతోడనేయెదురుగ నేగి శాయాజీ యాప్రభువనమోహావిగ్రహమును జేయి పట్టు కొని ముద్దుపెట్టుకొని తనమంచమునొద్దకుఁ దీసికొనివచ్చెను. ఆకపట పురుషుఁడును మెల్లగవచ్చి ప్రాణేశ్వరా ! మిమ్ముంవివాహమాడుటకు నాకు సందేహములేదు. కాని మీరు యుద్ధములు చేయుట కరుగు దురు. యుద్ధమున మరణ మొందుదురేమోయని నాకు భయము గలదునుఁడీ యని పలికెను. హోల్కా రామెపలుకులకు సంతసించి నేను యుద్ధమున కెన్నఁడును బోవను. భిల్లులను మోసపుచ్చుటకుఁ గయ్యము సేయుదు నని నే సందునే కాని యీమాట యబద్ధము. నిన్ను విడిచి నేనెం దరుగుదును? ఇన్నిదినములనుండి నేఁ జేయుప్ర యత్నములు సఫలము లయినవి. ఏదీ యొకముద్దుపెట్టు ప్రాణేశ్వరీ యని ముద్దు పెట్టుకొని చెల్కిలి నొక్కుచుండ నీవేషధారి యీశా మాత్రుని చెల్లున నొకచెంపవాయఁగొట్టెను. చుట్టున నసాలమంటిన

యాదెబ్బతో శాయాజీకిఁ గన్నులనుండి బాష్పములు రాసది తుడిచి కొని మెల్లన నిట్లనియె. "సుందరీ! అబ్బా! ఇదేటిసరసమే మూబపగిలినది. మాటలతో సరసము కాని చేతులతో నేమిటి" యని మందలించి యాసుందరిని గౌఁగిలింపఁబోవ నాటక్కరి తనమొలలోనున్న బాకు దీసి శాయాజీని నేలఁ బడఁదోసి కుడిపక్కన నొక్కపోటు పొడిచి తత్క్షణమే యేకికిం గసఁబడక యెట్టకో చనెను. శాయాజీ యాపోటుతో కెవ్వున కేక వేయుటచే నార్తరవము నాలకించి గండా భిల్లు గండ్రగొడ్డలి భుజముపై వేసికొని వచ్చి పడియున్న శాయాజీని జూచి యాశ్చర్య మొంది మెల్లగ వానిని లేవనెత్తి కారణ మడుగ నాతఁడు జరిగినవృత్తాంతమును సవిస్తరముగ నీరసముతోఁ జెప్పెను. ఆమాటలు చెవుల సోఁక గండాభిల్లు మహాగ్రహముఁ గనోబ్బములు ముడివడ నాటనిరీక్షణములనాతనిజూచి, "దురాత్మా! నాతోఁజెప్పక నీవిట్లు చేసితివి కనుక నీకింతే కానలయును. నీతి జంపుట కాదు. నేను నిజముగఁ జంపివేసెదనను చూపు. నీవు నీచుఁడవు కాని రాజువు కావు" అని మాటలచేనొప్పించి జేతిగొడ్డలినెత్తెను. అపరిమితభీతి పడుచు శాయాజీ యెట్లో లేచి భిల్లుని కాళ్ళుపాదములం బట్టుకొని నాతండ్రి నన్ను రక్షింపుము. నన్ను నిష్కారణముగ దూరత్రావు గంగలో దింపినాఁడు. నాకేదైనఁ గట్టుగట్టి నాపాణములు దక్కింపుము. అని బాలికలుగఁ బార్థనలు చేసి యేడ్చుటకు మొదలుపెట్టఁగా, గండాభిల్లు గొడ్డలి దింపి నిను నేను గట్టుగట్టుదు చావుమని తిట్టి గుడారము విడిచిపోయి సీతక్కా వెనకి యామెను బాదరావుపు గూడ గాఁక విసికి తనబస కఱిగెను.

## ఇరువదియొకటవపరిచ్ఛేదము.

మరునాఁడుసయమున మంగళతూర్యరావములు సెలంగ సహల్యాబాయి మేల్కొని కార్యములు నిర్వర్తించి మహోత్సాహపూరితమానసయై కోటముట్టడి జరుపుచుండ జమానుఖాన్ మామెకు సలాముచేసి రాధాకాంతరావు వచ్చియున్నాఁడనియు రాణిదర్శనముం గోరుచున్నాఁడనియు విన్నవించెను. రాధాకాంతరావుపై సంపూర్ణముగ నలుక వహించిన దగుటచే రాణి జమానుఖానుతో, "నోయీ రాధాకాంతునిమొగము నేనింకఁ జూడఁబాలను. అతనివిశ్వాసమును గూర్చి మాకుఁ గలిపిచ్చినమ్మకము పోయినది. శ్యామసుందరిదత్తును వదలిపెట్టుమని గోవిందరావుచేతఁ బాబు వాకియుటయు రఘునాథరావుతోఁ దాను జేరి నాపైఁ గక్ష బూనుటయు నాహృదయమున నాటినవి. అందుచే నాతఁడు నాకడకు రావలసినపనిలేదు. రఘునాథరావుకొద్ద కరుగు మనరాదా?" యని యుత్తరవు జెప్పెను. చెప్పి ఖానుని వానిపనిమీఁద నంపెను. ఖాను వృద్ధుండగు రాధాకాంతరాయునిపైఁ దనయేలికకు వచ్చిననిశ్చేతుకాగ్రహముచేఁ విచారించి తనశక్తిలో నాకార్యము లేకుండఁజేయుటచే సప్పటి కూరకుండెను. రాధాకాంతరాపీయలుకకుఁ గత మేమయియుండునా యని కొంతతడవు విచారించి జమానుఖానుని బిలిచి తా నరిగినదండయాత్రలో జరిగిన విశేషాంశముల నెల్ల నాతనికి రహస్యముగఁజెప్పి రాణిదయను సంపాదింపఁ బ్రయత్నలోపము లేకుండ నింబపురమునందే నివసించెను. అప్పటికి నింబపురిముట్టడిలోరసపుత్రులకంటెమహారాష్ట్రులే జయము నొందువారివలెఁ గన్పడుచుండిరి. రాణి కందుచే రాజపుత్రులను జయింపవచ్చు ననుధైర్యముదయించెను. ఆమెకుధైర్యమురశత్రువుల కధైర్యము కొకరూపై జనియించినందునఁ గడపటివారు జయమున

కుపాయములు వెనకటమాని సురక్షితముగఁబారిపోవుట కుపాయము వెదుకనారంభించిరి. రాజపుత్రిసేనకుఁ దినబడిసామగ్రియైనందుచవా రాకలికి నోర్వఁజాలక చిక్కులు పడుచుండిరి. కోటలోనికిసీటిచుక్క యైనఁ బోసీయక యహల్యాభాయి సీటియాధారములు నెల్లఁ గప్పించెను. ఫిరంగులమూలముఁ గోట భేదింపఁబడి రంధ్రములతో నిండియుండఁ జొచ్చెను. అందుచేఁ దమకు జయమునొందునాశ లేశమయినను లేదనియు సహల్య తమతో సంధి చేసికొనుదనియు నుదయపురరాజావారు నిశ్చయించి పారిపోవుటకు మహూర్తము నిర్ణయించుకొనుటకు మొదలు పెట్టిరి. శత్రుపుబలమును గట్టుకు దనకుఁ జిక్కినందున సహల్య వారి లక్ష్యములేక వారు లోఁబడిసట్లు యెంచుకొని జస్వంతరావు గండాభిల్లుల దక్క దిక్కునభిల్లులనెల్ల దాదాపుగ నిర్మూలించినట్లు విని యొక్క శాయాజీహోల్కరువిషయమైచక్క జేసికొనవలయునని నిశ్చయించి జమానుఖానుని బిలిచి శాయాజీ యొద్దకు రాయబారము గైకొని పొమ్మని యానతిచ్చి యొకమూల వీనుఁగవలె నోదిగియున్న వామనభట్టునోటినుండి సుహారాజువసించుకొండ నాసవాలు చెప్పించి తగుపరివారముతో నంపెను. నింబహ్రమున కాకొండ యొకవారముపయనములో నుండినందున జమానుఖాను రేయింబవళ్ళు నడచి శ్రీమ యనక యెండ యనక కొండలెక్క వాగులు దాటి యరణ్యములం గడచి మూఁడుదినములకు శాయాజీ యున్నస్థానమునకు వచ్చెను. నాటిరాత్రి శాయాజీ సరసమాడఁబోయి కత్తిపోటుదిని గండాభిల్లువద్దనుండి సహాయము నందక కొంతసేపు బాధపడి తనపక్కగుడ్డలలో నొకదానిని గాల్చి మసి చేసి తనగాయమునకుఁ గట్లు కట్టుకొని మఱియొకభిల్లుసాయమున మఱికొంత. యుపచారముచేయించుకొని గాయము గుదుర్చుకొని సత్తువ దెచ్చుకొని సమయము దొరకునేని వనకు రాజ్యము

గీజ్యము వలదని భిల్లులబారి నుండి పరతెంచి యేకాశిలోనైన ముష్టి యెత్తుకొని బ్రతుకవచ్చునని యత్నముగావించుచుండెను.పట్టాభిషేక మహోత్సవకాలమున దన్ను సేవించినభిల్లు లొక్కరొక్కరుగ దేశ ములపైఁ బడి జస్వంతరాయనిఖడ్గధారాగ్నికి మిడుత లగుటచేతను గొంద ఱాతనిధాటికి వెఱచి దూరదేశములకుఁ బారుటచేతను మఱి కొందఱు వనమృగములవలెఁ గొండగుహలలో దాఁగుటచేతను జమానుఖానువచ్చినప్పటికి రెండువందలకంటె నెక్కుడుభిల్లు లాపర్వ తమున లేరైరి. అరాత్రి గాయమే తగులకయున్న బలవంతముగ గండాభిల్లు శాయాజీని దనతోఁ గూడ యుద్ధముసకుఁగొనిపోయి యుండును. రాజముఖదర్శనము సేయువారికిఁ గూడ సమిత మైన భయమే కాని సాహసధైర్యములు గలుగకుండెను. జమానుఖాను రాశీదగ్గరనుండి సందేశార్థములు దెలుపవచ్చినాఁడని విని యామె యొడంబడిక చేసికొను సమయుఁ దనకు రాజ్యము పూర్ణ ముగ రాకపోయినను గొన్నిజాగీరు లయిన రాక పోవనియు శాయాజీ యువ్విభ్భరుచుండ సతనికి రాజ్యము గల్గినఁ దమకు నిలువనీడ చేకురునని భిల్లు లానంద మొంది ఖానుగారిని సగౌర వముగ నాదరించి సందేశము జరుపుటకు వారునిశ్చయించిరి. శాయా జీయుఁ దనపట్టాభిషేకకాలమున ధరించినదుస్తులను నాభరణములను దొడిగికొని శూరశిఖామణివలె మహారాజతీవితోఁ దన గుడారమునఁ గూరుచుండ నింతలోఁ దన పరివారముతో జమానుఖాను బ్రవేశించి మహారాజునుజూచి తనలో నవ్వు కొని తలయూచి సమర్యాదగా నమస్కారముచేసి యర్ధాసనముపై నాసీనుఁ డయ్యెను. గండాభిల్లు గండ్రగొడ్డలిని బూని తన మహారాజుయొక్క వామభాగమున నిల్చెను. అప్పుడు ఖాను హోల్కారుతో "స్వామీ! మీతో నేను గొన్ని రహస్యములు మాటలాడవలయును. మీభిల్లుల నావల కంపివేయ

వలయును. మీకొక సందేహములేకుండ నాతురకమహారాష్ట్రసేవకు లఁగూడ నావలకంపెదను. మీరట్లు చేయుదురా? యని మనవి యొనర్చెను. అంతట భిల్లులు, మహారాష్ట్రయోధులు గుడారములువాసి దూరముగాఁ జని, శాయాజీయు జమానుఖానును నిట్లుమాట్లాడిరి.

జమా—దేవా! మీరు రాణిగారి విషయమున నేదో సదుపాయమును జేయవలయును. ఆమెకు ముద్దులుమూటగట్టు నొక కొమార్తెకలదు గదా.

శాయా—రాణికి నేను రెండుమూఁడు జాగీరులు మాత్రమిచ్చెదను. నాకు రాజ్యమునంతయు నప్పగించి యిందూరునగరము విడిచి యామె యరుగవలసిన ది. ఇటులొప్పుకొనకున్న నే నొడంబడికఁ జేసికొనను.

జమా—పాపము దిక్కులేని యాఁడుదానిని మీరింతశ్రమపెట్టుట న్యాయముగాదు. మఱి యే షరతులనైనఁ నేర్పఱుపుఁడు.

శాయా—ముక్తాబాయిని నాకిచ్చి వివాహము చేసిన యెడల నేనామెను రాజ్యమునందుంచి యన్నివస్త్రము లిచ్చి కాపాడెదను.

జమా—పోనీ రాజ్య మంతయు మీ కామె వదలివేసినచో మీరామె కేమి యిచ్చెదరు? మీతోడను, మీభిల్లులతోడను నామె యుద్ధము చేయఁజాలదు.

శాయా—నెలకు నొక వేయిరూపాయల మనోవృత్తి నిచ్చెదను. అంతకంటె నెక్కువగా నే నేమియు సదుపాయ మామె విషయమునఁ జేయఁ జాలను.

జమా—ఆమె మిమ్ముఁ బెంచుకొన్నచో మీరు దత్తు లగుట కంగీకరింతురా?

శాయా—ఏమో అలోచించి చెప్పవలెను. ఆమె నాకుఁ దల్లి యగుట శ్రేయము కాదు.

జమాదారు ఖాన్ సెందుచేతనో కడుదీనముగా మాటలాడుటఁ జూచి శాయాజీహోల్కారు తనకు వారు జంకినారనుకొని గర్వించి యంతకంతకు నిర్లక్ష్యముగఁ బల్కనారంభించి యావల తన బాహుబలమును దానుఁ బ్రశంసించుకొని జమాదారుఖానుతోఁ, "నాయీ సేవాడిస మాటలు మాకు మహాసంతోషమును గలిగించుచున్నవి. నీవు మా యెడ నింతభయభక్తులతోఁ బలుకఁబట్టి ని న్నిట్లువిడిచితిమి కాని కొంచెము గౌరవ హీనముగాఁ బల్కితివేని నిన్నిక్కడ మట్టు వెట్టుదుము. నీ వదృష్టవంతుఁడవు. చెడ్డటక్కరివి. ఎవరివద్ద నెట్లుసూటాడ వలయునో ఱిపూర్ణముగ నెఱుఁగుదువు సుమీ! యని ఖానునకు నిలుపలేనంత యాగ్రహము పొడముటచే నాతఁడు దిగ్గున లేచి, "నేను మీపరాక్రమ మెఱుఁగుదును. మీరు చెప్పనలెనాయని యాతని రెండుభుజములు పట్టి గట్టిగ నొక్కి చేతిలోనున్న ఖడ్గము నూడఁబెఱికి కొనెను. తెల్లబోయి శాయాజీ నోరెత్తకయుండ "ఖాను నిన్ను రాణి తీసికొని రమ్మనిసది రా" యని నేలకుం దోసి రెండుచేతులు వెనుకకుఁగట్టి గుండెలపైఁ గత్తిమోపి, "దురాత్మా నీవు హోల్కారువా! నిన్నిప్పుడు నేను దుడమట్టించెద. నీకు దిక్కెవ్వఁడురా" యని యొక్కపోటున వాని నేయఁబోయి యంతట నిలిచి రాణి తాతని జీవముతోడ నుండఁగ నర్పించుట యుచితం బని పల్లకిఁ దెమ్మని తన భటుల కానతిచ్చెను. ఇంతలో నీసంరంభమును జూచి నూతిలోఁ బడిన వాని లాగు శాయాజీ వేసిన కేకలు విని గండాభిల్లు తన మూఁకలం దోడికొని తురకను నణుకుటకు వచ్చెను. భిల్లుల యట్ట హాసమును సైరింప నోపక ఖానుయొక్క యంగరక్షకసేనలో నున్న ముప్పదుగురు మహారాష్ట్రులు నిరువదిమంది తురకలు నదివఱకే తుపాకులలో మందు దట్టించినందున నొక పెట్టున వచ్చి గుడారపు గుమ్మముకడ నిలిచి భిల్లులను లోని కరుగనియ్యరైరి. భిల్లసైన్య

ప్రవాహము మహారాష్ట్రిబలమునుగట్టుచే నాపఁబడినందున శాయాజీ నిర్విణ్ణుఁడై భోరునఁనేమువఁ బాఱించించి తన్నువఁలుసుని ఖానునకేక భంగుల వేమకొనెను కాని ఖానుహృదయము . రాజద్రోహుల విషయమున మాణిక్యమువంటి దగుటచే వాని దీనాలాపములు వాని డెందమును గరగించనేర వయ్యెను. అప్పుడు కుపితులగు రెండువండల భిల్లులకును నేఁడుగురు మహారాష్ట్రిసైనికులకును ఘోరయుద్ధము జరిగెను. మనుష్యులు మనుష్యులను గొట్టుటయటుండ ధమ్ముధమ్మున భిల్లులు మహారాష్ట్రిల మతపాకులగుండ్లను రివ్వురివ్వున వచ్చు భిల్లుల యమ్ములును నొండొంటిఁగో వియ్యమొందసాగెను. తుపాకినుండి వెడలి పతితీసినపుడుండు నొక్కనింపుప్రాణమును గొనుటచే జస్వంత రావుచే హతముకాఁగ జేసించిన భిల్లపరిపంచమున కది పరిళయకాల మయ్యెను. ఆదినమున నూఱుగురుభిల్లులు యుద్ధరంగమునకు బలి యైరి. ఒకతుపాకిగుండు గండాభిల్లుయొక్కచెవికిఁ దగిలి దూసికొని పోవుటచే నాతఁడు రణరంగమును విడిచి వెంటనే పాణిరక్షణార్థ మొక కొండగుహలోనికిఁజనెను. యజమానుఁడరుగ గొట్టెదాఁటు వలె భిల్లులండఱు నొకరివెంట నొక రరిగి యరనిమిషములో రణ భూమి నిర్మానుష్యముగాఁజేసి శాయాజీయొక్క హృదయమును గూడ ధైర్యశూన్యమగునట్లు చేసిరి. మహారాష్ట్రిసైనికులు హతు లయిన భిల్లులపైఁబడి వారికడనుండిన గొఱకొమ్ములను నేనుంగు దంతములును మొసలిచావానిం దోఁచుకొని యుద్ధాంతమందు జయగ వలసిన పూర్వాచారమగు దోఁపిమున్నడనిపించిరి. తరువాత నొక ప్రాంతపల్లకిలో శాయాజీని గూర్చుండఁబెట్టి జమానుఖా నాస్థలమును విడిచి పరియాణము సాగించెను. ఈ పరియాణములో శాయాజీ తన యుత్కృష్టదండి తప్పించుకొనుటకుఁ జేత నయినంత యత్నము సలిపి కృతకృత్యుఁడుగాక పాణిములు వారి కప్పగించి యీశ్వరుని

పయి భారమును వైచెను. జమానఖాను మూడు దినములకు నింబ పురమునకుం జని తన పరిష్కారికమును దెలియఁజేయ నామె వానిని బహువిధముల మెచ్చుకొని యొక రత్నఖచితుంగరమును బహుమాన ముగ నొసఁగి తన యెదుటకు శాంతూజీని రప్పించెను. నిర్వ్యలీకము లాగున బర్గుడ్డాయున్న వానిని జూచి రాణి, "మాహాజాతి స్థిత్యవస్థలో నుంచుట నా కిష్టములేదు. నాకు సరిసమానుఁడు. నాకు మనోవృత్తి నియ్యఁ జాలినవాఁడు. ఈతనిని గౌరవింపకి యవమానింప నా మనస్సు తాళ" దని పల్కి బంధవిమోచనము జేయించి యొకపీఠ ముపైఁ గూర్చుండఁబెట్టెను. ఆ పలుకుల కులికి శాంతూజీ జమాను ఖాను చేసిన యన్యాయమునుగూర్చి రాణితో ముచ్చటింపఁదలంచి రాణి తన శక్తిముఁ దన్నడని నమ్మి యిట్లనియె. "మన మిరువు రము సమానులమయి యేకకుటుంబములోఁ జేరిన వార మయితిమి. అట్టి నన్ను నాగౌరవము పెంచకుండ నీతుకక చేతులు విఱిచికట్టి యిట్లిప్పుడు తెచ్చుట మీ రంగీకరింతురా? ఈతఁడు నన్ను మీ దగ్గ ఱకుఁ దెచ్చుటలో నీతని గొప్పలేదు! నేను రావలెనఁగొనుచుండఁగఁ దాను మీచే సన్మానింపఁబడుటకు నన్నిట్లు పరాభవించినాఁడు తల్లీ" అని మఱవి యొనర్ప రాణి తలయూచి సరే యావిషయమయి నేను విచారణసల్పెదఁగాక ! నీవాగుడారమున నుండుము. అ నియానతిచ్చి విచ్చుకత్తులతోనుండు పచ్చితురకలఁ గావలియుంచి సురక్షితముగ నాతని నా గుడారము నుంచెను.

శాయాఘాటహల్లాకరను నామధేయము నొసఁగి యీయిష్టా
వానిని బయికిఁ దెచ్చుటలో దొలత రావుయొక్క ముఖ్యోద్దేశమొకిఁ-
టియు జరిగిన దొక్కటియు నయ్యెను. క్రొత్తహల్లాకరునకుఁ
బట్టాభిషేకమగుటఁ బ్రజలు వినోదోడనే యహల్యాభాయిని విడిచి
తమవద్దకు వత్తురనియు రాజ్యమిఁక గప్పము గట్టరనియు రాజ్య మంకి
రాజ్యము విడిచి పోవురనియు నతఁడు గొంతెమ్మకోర్కిలతో నీకా
ర్యము గావించెను. తరువాతఁ బ్రజలు వీర మొగము చూడక పోవు
టయుఁ గొండలు మరాచాపలుమాత్రమును తమ్మఁజేరుటయుఁ జూచి
దొలతరావు బెంగగొని సపుత్రుఁడుగోఁజేరి వారికేవిధమైనసాయము
సేయఁజాలక పట్టినపట్టు వీడనలఁచిని పోత్రాహము సేయఁదొడఁగి
మరల శాయాఘాటమొక్క మొగమునుజూడక నిల్లుల దిలపెట్టక యేమి
చేసినను రాజపుత్రులే దిక్కని వారిని నమ్మియుండెను. తమ రాణి
పయిఁ దిరుగుబాటుచేసిన కొండఅనామధేయులమాటలునమ్మి రాణి
త్రోణ దెలియక యట్లు దేశముపై దండువిడియుటకును లంచము
దిని గోమోఁటిరావు సహాయ మొసంగనందులకు దొలతరావు
మాటలు చెప్పుటయే కాని చర్యలు జరపలేదందులకు నుదయపుర
రాణావారు మిగుల నొచ్చుకొనుచుఁ బశ్చాత్తాపముకొంది యీఁడు
దాసిని గెలువలేక వచ్చినాఁడని రాజపుత్రకుటుంబములు తన్ను
దెప్పునని విచారింపసాగెను. అట్లు పశ్చాత్తప్తులగు మహారాణా
వారిపాదసన్నిధికి వచ్చి నిశ్చేతోశసింగు నమస్కరించి యిట్లని
యెను—"దేవా! ఈదొలతరావు మన కుండి యేమి లేక యేమి?
ఈతని నేల సాధింపరాము. అదియటుండ నేను దమకార్యమునకుఁ
బ్రాణముసైన విడిచెద. నేను గోమోఁటిరావు మాటలునమ్మినిమ్ము

బోర్గిత్సాహపెట్టి యిటకుం దీసికొనివచ్చితి. అందుచేత నేనీరాత్రియొక యద్భుతముజేసి తమకు జయము చేకురఁజేసెద. నాకన్నజ్ఞమాత్రమొ సంగఁడు." అని రాణాచెవిలో నొకరహస్యముజెప్పి యాతనిసమ్మతి వడసి తనపరియత్నముఁ దానుండెను. లంతట వైరాగులముచల్లారిన దని యెఱిఁగింపనోయన నెండ చండతమాని యగుపడదయ్యెను. దేశ మంతయు వేఁపి మాడ్చినశత్రుమండల మిదెకుర్రింకుచున్నదని ముదు; ఁజాళధిమునుఁగుచున్నదనియుఁజూట నాభానుమండల మపరజలధిఁగ్రుంకె. శత్రిపు చండతేజంబడఁగిన వెనుక సన్మార్గినర్తులగుధనళేయశు లనేకులుందురని వెల్లడిసేయు తెఱఁగున సంబరము నక్షత్రకోటులుద యించె. అదికృష్ణపక్షమగుటచే వెన్నెలమాత్రము లేకయ్యె. ఆరా త్రిజామయినతరువాత ముక్తను నిదురబుచ్చి యహల్యాబాయిదగ్గఱ నున్న యాస్త్రీనిజూచి యమునా! నీకింతవిచారమెందుకు? ఈయుద్ధము ముగిసినదిగనుక శివనానానుబిలిచి నీకుమారునివడలించుటకు నేమియ భ్యంతరమున్నదో యడిగెదను. నీవిట్లువిచారింపకు. ఆహా!కడుపుతీపిని మించిన దేదియు లేదుగదా. ఇన్నిదినములుగడిపితివి. ఈరాత్రికూడ గడుపుము. నాకునిద్రివచ్చుచున్నది. నీవుమేలుకొనెదవాయనియడుగ "నమ్మా నాకు నిద్రివచ్చునా? ఇన్నిదినములనుండి యన్న మెట్టిదో యెఱుఁగను తల్లీ! నాకుఁ బుత్రిబిక్షబెట్టవేని యింక మృతినొందుదు సుమీ యమ్మా" యని రాణి పాదములపైఁ బడి కొంతసేపు విలపించి లేచి తనప్రక్కపైఁ గన్నులు దెఱచి పండు కొనెను. అహల్యాబాయియనుముక్తమనఃకంటకయైహాయిగగుండెపై జేయువైచుకొనినిద్రించెను. దాలతరా.వారాత్రినిద్దురలేక తనయవస్థ దలంచుకొని యింకఁ దన కెట్టియాసయు లేకని యేమియుందోచక యిటునటుఁ దిరుగుచుఁ గొంతసే పొకచోటఁగూరుచుండి యిట్లనివిల పించెను. "ఘనేనేలరాజ్యోహము జేసితిని. చేసినవాఁడ నిందుకొరవే

అనైతి. ఈరసపుత్రులు నన్ను నమ్మలేదు. ఏసహాయమును వారికి సలుపలేని నావంటి యపరిమోజకునియందు నమ్మకము వారేలనిల్పు దురు? ఆకమలపై నాకాంక్షోన్మోహ మేలయుదయింపవలయును! నా భార్య! హాదుర్గ! దుర్గా! నేనేసిగొంతుఁగోసి నాగొంతుఁగోసికొంటిని. ఇఁక నీసుందరవదనదర్శనమును నీమధురాలాపము లాలకించుటయు నాకు లేదు. నిల్లుల్లకోఁజేరి యచ్చటనుండక యేటికిచ్చటికివచ్చితిని? వీపునన్ను గడలనీయరు. నాభార్యచేసినహితోపదేశమును మండోదరీ వాక్యమును నిరాకరించిన రావణునివలె నిరాకరించి యిట్టిముప్పు దెచ్చిపెట్టుకొంటిని. నేనుజచ్చుచు నిరపరాధియగు శాయాటీ యనుపేరుఁ గల యా కుట్టువాని ప్రాణముల దీసి వానిని గోతిలో బడఁద్రొక్కి బిచ్చమెత్తుకొనియైన బ్రితుకకుండఁజేసినాఁడను. ఇప్పు డొకవేళరాణి పాదములపైఁబడి తమార్పణజెప్పుకొన్నచో లాభముండునేమో? ఏమినావెట్టి! నావంటిదోహిని రాణి బ్రితుకనిచ్చునా? హా దుండి రావా! నాజీవనమున కుసూరుమనుచు నీవెందున్నావు? హా దైవమా! నేను భాపినగుటచే నాకీమరణమనఁ గడుభయముజయించి యీమొం డిబ్రితుకు బ్రితుకవలెనని యున్నదిగదా" ఇట్లు పశ్చాత్తాపమొందు చుండిన దాలతరావుకొద్దకు హఠాత్తుగావచ్చి, "సీతోగొంచెమునని యున్నది. రాణావారు సీతోఁ గొన్నిరహస్యములఁ జెప్పమన్నారు. ఒకమాఱు కోటబురుజుమీఁదికి రాఁ అనిభేతాళసింగు వానింబిలిచెను. కోటలబురుజుమీఁది కొంటరిగనేగుటకిష్టములేనివాఁడయ్యు సెటులైన ఏప్పదుకదా యని సింగువెంట నియమితస్థానమునకు విధిలేక నడచి పోయి దాలతరా వెక్కలేక్క యెక్కలేక బురుజుపైనెక్కి కోటకిందికొకమారు తనదృష్టి బఱపెను. వెంటనే మహానరకమువలె నగాధమై యున్నకందకమును దిమ్మని దెసల నావరించినయంధకారమును మహా రాష్ట్రినకు భీతిగలిగించినందున నాతఁడు గజగజ వణఁకఁజొచ్చెను.

ఇంతలో భైరవసింగు వచ్చి వానింగలిసికొని దౌలతరావును చాదాపు గఁ బ్రాణములు లేనివానిగ నొనర్చెను. వానిభయమును జూచి నవ్వి భేతాళసింగు "నీకింతభయ మేల? నేను నిన్ను సలహా యడుగుటకుఁ దీసికొనివచ్చితిఁగాని నీకు హానిచేయుటకుఁ గాదు. అహల్యాబాయి సైన్యముసఁ గలకలము పుట్టినది. వారు పరిగెత్తుచున్న ట్లున్నారు చూడు. నావేళిచాయపై నిదానించిచూడు" అని రెండవవేళితో రాణీసైన్యమున్నచాయ నాతనికిఁ జూపెను. దౌలతరావు వెళ్ళివెళ్ళి చూపులఁ జూచుచు వానితో "వాపు నాఁగడుచున్నాఁడు. పారిపోవుచున్నది నిజమే" యని యుత్తరమిచ్చుసంతలో భేతాళసింగు భైరవసింగును మెల్లస గోకెను. తోడనే భైరవుఁడు డగుభైరవసింగు ఖడ్గమును దీసి యొక్కయేటుస సకలకలహకారణుఁ డగుదౌలతరావు శిరముఁ దెగఁవేసెను. మారుమాటలేక మహోత్సుకుఁడు బురుజు పైఁ బడి భేతాళసింగు నిర్ణయుఁడై గుబాలున నాతని నగ్గోలోకము నకుఁ ద్రోసినట్లు కందకముఁలోనికిఁ ద్రోసివైచి వెంటనే మాతని స్థూలకాయము దడదడ దొర్లుచుండ భేతాళసింగు 'మహానంద మొందుచు వాని మొండెమును గనులపండువుగఁ జూచుచు భైరవసింగుతో "మిత్రుఁడా! లంచముసొమ్ము మనమే యపహరించితిమని యీదురాత్ముఁడు రాణితోఁ జెప్పునని నాకనుమానము గల్గినది. అందుచేత నింతపని చేసినాఁడను. ఇక మనము సేయదలంచిన రెండవకార్యమున కరుగుదము రమ్ము" అని బురుజులు దిగి పాణి ద్వారము దాటి కోట వెలువడిరి. అప్పుఁడు సరిగా రెండుజాము లయ్యెను. ఉభయసైన్యము'లయందుఁ గావలి గాచు భటులు దక్క తక్కినవాఁడ్రందఱు నిదాసిసక్తులైరి. శత్రువులు పరాజితులై రేపో మాపో నింబపురమును విడిచిపోవుట కుద్యుక్తులైయున్నవారని విని యహల్యాబాయి సేనయంతయు నిద్రించుటయే గాక కావలి గాచు

యోధులుగూడ నిద్రికు లోఁబడి నడుమ నడుమ నులికిపడి చేతుల తోఁ దుపాకులం బట్టుకొనుచు నొడ లెఱుంగకుండిరి. రాణి గుడార మున యున్న యమున యమున నాసుందరి కుమారయోగముచేతనో మఱి యెందుచేతనో కునుకు లేక పలుమాఱు తరగదిలోనుండి రాణి గదిలోని కరిగి యహల్యను ముక్కాళ్ళాయి బరికించి చూచుచు గుడ్డ తలుపులం దెఱచి యావల కరిగి యమునలచప్పు డగుచున్న దేమో యని యాలకించుచు పంచస్థితమతము లేక తిరుగసాగెను. ఒకనూ ఱామె వీథిలోనికి రా జమాయఁగా నామె చూచెగాము గని యేది యో నేఁడు జరుగనున్నదని నిశ్చయించి నిద్రవిడిచిపెట్టి భద్రముగ నుండి యామెలక్షణములు మెలఁకవతోఁ బొడగనుచుండెను. ఆమె నాలుగుసార్లు గుడారమునకు కరిగి కొంతసే పచ్చట విశ్రమించి యైదవసారి గుమ్మము జేరునప్పటి కామె పాదముల కేదియో తగు లొక్కనెను. సర్పము కాలిని జుట్టుకొన్న దేమోయని భయపడి తొందరతోఁ గాలువిదిలింప మెత్తని యామెపాదములకు దృఢమైన మనుష్యదేహము తగిలెను. అది యేమని యామె వంగిచూడ నొక మనుష్యుఁడు మెల్లఁగా "నేను. భయపడి కేక వేయకు. యమునా లోపలికి రా" యని పలుక నామె తొట్రిపాటుతోఁ వచ్చినావా వచ్చినావా లోనికి రాయని తాను మునుముందు గుడారముఁ బ్రవే శించెను. వెంటనే యామనుష్యుఁడును తనతోఁ వచ్చిన తన మిత్రుని గూడ లెమ్మని యిరువురును యమునయున్న స్థలముఁజేరిరి "యము నా! భోగముకాన వస్తి నీవే భోగముదానవు. నిన్ను నే నుంచు కొన్నందుకు నాసామ్మి నీవింతకాలము దిన్నందుకు నాకీ రాణిగుడా రము బ్రివేశింప వీలు చేసితివి. నడచివచ్చినచో మనుష్యవిగ్రహము నానవాలు పట్టుదురని నేను వీఁడును నేలఁ బండుకొని దొర్లిదొర్లి

నచ్చినాము. ఇంక మేముకృతకృత్యుల మగుదుము. ఐనను దైవ మేమి చేయునో యని యమునయొక్క నిర్మలపుచెక్కుటద్దములు ముద్దుపెట్టుకొని లోపలికి దమ్ముని దీసికొని పొమ్మని చెప్పి నామె మార్గప్రదర్శకురా లయి వారి సహాల్యయున్న గుడారమునకుం దీసికొని పోయెను. వీ రిరువురు యమునానదీతీరమున లోని కరుగు నప్పుడే మజీయొక పురుషుడు జోడుతుపాకులను ముందుకూరి సిద్ధ ముగ నుంచుకొని యహల్య నిద్రించు గుడారమునకు వెనుకవైపున్న గమ్మునుచాటున బొంచియుండెను. కొన్నిక్షణములలోనే బ్రిథమునకు గుడారము సంతయుం బరికించి యొక మెత్తనిపాన్పుపై శరీరమును మఱచి జస్వంతరాయని దలంచుకొని పలుపరించు ముక్తా బాయి ముఖారవిందముం గాంచి నేను దీని జోలికిం బోవను. ఇది పసికూన యని యామెను గిడచి రాజకార్యాంశములం బలువరించుచు నొకమూల బ్రహ్మచర్యనిత్రము జరిపుటం దెలియఁజేయ నొక చాప పై మృదుభావమువు తలగడగం జేసికొని పవ్వళించిన రాణిం జూచి, "యీమెయే మన రాణావారి హృదయశల్య మగు సహల్య. ఈమెను గడతేర్చెదఁ" నని వెండిదీపస్తంభముపై వెలుఁగుదీపిక నుజ్వలిన మూదివేసి యహల్యకు దగ్గిఱ వచ్చి గుమ్మముముండఱ కావలి యుండుమని రెండవవాని కానతిచ్చి మొదట ఖడ్గసాధనమున నామెను దునుముటకుం దలఁచి కత్తి యెత్తెను. కాని యొక్కపోటున కామె చావవచ్చుఁ జావకపోవచ్చు. చావకుండినచో నల్లరి యగుఁ జుమీ యని యమున సమయానుకూలముగఁ జెప్పిన యాలోచనము బట్టి యాతఁడు తుపాకి నుపయోగింపఁ దలచెను. అపుషుఁడు తుపాకి బారుచేసికొని రాణియొక్క కుడివైపున మోకాళ్ళు నేలవాల్చి కూరు చుండఁ నాతనికి సరిగ నెదురుగ యమున సమయమునకు రాణిని గదల కుండఁ బట్టుకొనఁ దలఁచి రెండవపక్కను గూరుచుండెను. అంతట

నాతఁడు తుపాకి రాశిగుండెపై గురిపెట్టి యింతకంటె నెమ్మకొంతసు గొట్టిన వో మఱల మాట్లాడక పరలోకయాత్రి కామె వేంచేయునని యాగురి మార్చి కణతకఁబెట్టి బాగ్రత్తయని యముఁతోఁ జెప్పెను. అనల కెండుతుపాకులు గ్రక్కొన్న పురుషుఁడు కూడ రాశివై వే గురినిల్పి తెప్పవాల్పక చూడసాగెను. యమునయు మెల్లగ నహా ల్యాభాయిపైఁ జేతులు వైచెను. వైచిన తఱుణమే గుభిల్లు మని తుపాకినాదము వినఁబడెఁ. ఆధ్వనితో దద్దరిల్లి మహారాష్ట్రిసైన్య మంతయునిద్రనుండి ప్రబోధింపఁబడి శివనానా, తుకాబాఈలాల్కారు మొదలగు సేనాపతులు సకలయోధులు కలనరపడి లేచి హాహాకార ములతో రాశిమృతినొందినది రాశిమృతినొందినది యని యఱచుచు నామెగుడారమును జేరిరి. సైనికు లందఱు నాకస్మిందనధ్వనులతో నానాముఖములనుండి రాణిగుడారమువై పరుగసాగిరి. శివనానా కన్నీళ్ళతోఁ గావలివాండ్రఁ దిట్టుచుఁ గొట్టుచు మీయజాగ్రత్తచే నేమ్మ రాణి చచ్చినది రా దున్నపోతులారా నెదవలారా పశువులా రా మీమ్మ నందఱఁ జంపెదను జూపుఁడీ. అయ్యో యనిదుఃఖించు చులోనికరిగి దీపముదెప్పించి యతిదీనముగఁ బడియున్న యొకయాడు శవమును గాంచి యోతల్లీ ! యని యామెపైఁబడి యేడువనారం భించెను.

---

## ఇరువదిమూఁడవ ప్రకరణము.

అహల్యమృతినొందినవార్త శివనానందకరముగవినిశాయా జీహాల్కారు తనకీరకసింహాసనము దప్పక యీయఁబడునని యాసజ నింపఁదన దురవస్థను మఱచి, "యామెను నేను దహనముసేయవలె

ను. నన్నహితజ్ఞాతియుండగ మఱియొకఁడు వల్లకాదు. నన్నువదలం
బోయని భటులను నేగిరపెట్టెను. కాని నాకు జాగరూకులై వానిని
గాని వాసరభట్టునుగాని విడువఁడైరి. శాంతమురకునిదారమగునాలో
చరముఁడు బ్రసిద్ధికెక్కిన తుకాజీహోల్కారు గుడారము బ్రవే
శించి యేమ్చుచున్న శివనానాను గనుఁగొని వారించి యాస్థలమును
బరిరించి తనగంభీరస్వరముతోనిట్లనియె-"రాణిగారు సురక్షితులైయు
న్నారు గడబిడవద్దు. భయములేదు. ఈ యమున చచ్చిపడియున్నది.
ఆమెపక్కను రాజపుత్రుఁడొక్కఁడుకూడఁ బడిచచ్చినాఁడు. ప్రా
యశఃపీఁడు భేతాళసింగయియుండు నూరకొనుండి" యని పలుకఁ
బ్రజలు నిశ్శబ్దముగ నుండిరి. శివనానా యామాటల నాలకించి
యాశ్చర్యముతో నాకాశమునకు నిదానించి చూచి కలవలపా
టుచే లేచి జడిసిన బాలహరిణమువలె నోటమాటలేకయున్న కూతు
వీపుపైఁ జేయినైచికొని కూచుచున్న యహల్యనుగాంచి, అమ్మా
మీరు బాగున్నారా యని పాదములపైఁబడి రోదనముచేసెను. రాణి
వానిపైఁ దనచల్లనియభయహస్తమువేసి, యీపాణిదానం మఱఁడుచే
సెనో కాని నేనీగడియవఱకు బాగున్నాను. తనకుమారుని నీవుచెఱ
లోఁ బెట్టితి వను నొక వంకబెట్టుకొని యీయమున దురాత్మురాలు
శత్రువులచేఁ బడఁబడినది కాఁబోలు. నేఁది యెఱుఁగక దాని
మాటను నమ్మి లోఁ దనుంచినందులకు నాపని బట్టినది. వీఁడేనా
భేతాళసింగు. వీనినిఁగూర్చి పలుమాఱు విన్నవాఁడను. వాని చావు
నకే వాఁడిదువచ్చె ననిపలికి తానును ముక్తయు నందఱు కగు
పడుటకు గుడారము ముందఱకు వచ్చి నిలిచి వెలుతురు వచ్చుటకు
నెగళ్ళువేయించిరి. అప్పుడు రాణి సజీవురాలయి యున్నదని తెలి
యుటచే శాయాటీకి నిలువరఁ బ్రాణములు పోయెను. అప్పుడు
తుకాజీహోల్కారు రాణిగారో, "అమ్మా! యీ మహోపకారము

జేసినవాఁడు మనజమానుఖానయి యుండవలయును. ఏఁడీ యాత్రఁ జెక్కఁడనున్నాఁడు రాఁడేమి? యని నలుదెసలంజూచి యాతనింగా సక యత్రఁ డొకవేళ శత్రువులచేఁ జిక్కినేమోయని భయపడసాగెను. అంతలో వారియెదుటఁ జుట్టుజరీపట్టెలుగల యెఱ్ఱతలపాగ జుట్టుకొని పచ్చపట్టుషరాయి సర్వపట్టు నిలువుపుటంగీ తొడిగికొని తన యాకారము నెగళ్ళివెలుతురులో నొక వింతకాంతినొందు ముస్లు మూటఁగట్ట నొక కొత్తవ్యక్తి గ్రిమ్ము నిలిచెను. అంఁ తాశ్చర్యనిమగ్నమానసులై వాని మొగమును జూచి "ఏమిఁడ! శ్యామసుందరుడ తిట్లువచ్చినాఁడేమి? నీ వింతకాలము నెచట నున్నావోయి" యని యడిగిరి. అహల్య వానిని దప్పక చూచి నీవిక్కఁడనే యున్నావా యని వానిని బలుకరింప "అమ్మా! నిరపరాధి యగు శ్యామసుందరుఁడే జమానుఖాను సుఁడ"యని యేలికకుసమస్కరించెను. ఆపంది బాష్పములతో వానినెత్తి రాణి "నాయనా! నీమూలమున శాయాజీ మాచేతఁ బడినాఁడు. నీమూలమునఁ నే నేనును గూఁతురును భేతాళసింగుచేఁ బడక బ్రతికితిమి. నిరపరాధివగు నిన్ను నిహేతుకముగ నరిదీయింప యత్నించి తుదకు రాజ్యమునుండి తఱిమితిని.నా యపరాధము నీవు సైరింపఁదగుఁ జుమీ నాయనా" యని యాతని మెండమెండమృదూక్తులతో లాలించెను. శ్యామసుందరుఁడాపలుకులు కలరి "అమ్మా! నే నెప్పుడును రాజభక్తియుంచుఁ దీసిపోవనివాఁడనే. నే నాదినమున నరిదీయఁ బడుటకు సిద్ధముగ నుండియు జస్వంతరావు గారి వసంతగృహమున వారండఱుఁ జేరుదురని మీకుత్తరమునంపితి. అందువల్లనే కదా మీరు వారల్ బట్టుకొనఁ గలిగినారు" అనెను. ఆమాటలు విని యచ్చట నున్నవా రందఱు నాశ్చర్యము నొంది దత్తుయొక్కరాజభక్తిని వేనోళ్ళఁ బొగడసాగిరి. ఇంతలో నీకోలాహలము నాలకించి రాధాకాంతరావు వినయసంభ్రమములతో నేలిక

యెదుటకు పరుగుదెంచి చేతులు జోడించి "అమ్మా! యిదె రాధా కాంతుఁడు. కనుపిచ్చి చూచి రక్షింపుమీ" యన దేవి వాని మొగ ముఁ జూచి నీరఘునాథరావును విడిచినా వేమని యడిగెను. తనపై రాజద్రోహముఁ బేయమైన నేరముఁ స్థాపింపఁబడినందునఁ గొలఁ కులకుండి కన్నీరు గారఁ దన వృద్ధశరీరము వడఁక నశ్రే డిట్లనియెను. తల్లీ! గోమోఁడీరావుపందు మీకు మిక్కిలి నమ్మకము కలదు గాని యాతఁడు ద్రోహి. అతఁడు తము స్థితికిఁ జేరి కృతజ్ఞుఁడ నగు నన్ను మీనన్నిధినుండి సాగనంపఁ దలంచి రఘునాథరావు వచ్చు చున్నాఁడని మీతోఁ జెప్పి నన్ను దూరదేశమునఁ గంపెను. నేనెంత కాలము కనిపెట్టుకొని యున్నను రాఁబోకాని యాతఁడబలము గాని నామీఁదికిరాదయ్యెను. తుచ్ఛాత్మఁడు దండెత్తి రానిశ్చయించుకొన లేదని నాకుఁ దెలిసినది" రాజశేఖరుఁ డీమాటలు వినిపించినతోడనేవిశే షాశ్చర్యమొంది రాధాకాంతునితోఁ "నరే! నీవు దత్తు నన్యాయముగ వదలిపెట్టుమని గోమోఁడీరావునకు లేఖవ్రాసినావు. తరువాతరఘునా థరాయనివద్దనుండి నీకువచ్చిన జాబుకూడ మాకుదొరకినది. అందు కేమి యుత్తరము జెప్పెదవు" అని ప్రశ్నవేసెను. ఆప్రశ్నవినియుత్తర మీయలేక యొకకొంతసేపు తత్తరపడి యెట్టకేలకు నాత్మఁడు, "నేను గోమోఁడీరావునకు జాబులు వ్రాసినానా? రఘునాథరావువద్దనుండి నాకు గమ్మవచ్చిందా! అమ్మా! మీ రెంతవఱకు మోసపోయి నారు! నాపై నసూయ గలిగింపవలెనని గోమోఁడీరావు స్వయముగ వ్రాసియో మఱియొకరిచేత వ్రాయించియో యీజాబులు మీకుఁ జూపినాఁడు. జాబు జూడనిచ్చినచో వ్రాసిత యెవరిదో చెప్పెద ను" అని విన్నవించెను. విన్నవింప రాణి యీరహస్యమువినవలెనను నాత్రమతోఁ దనకు మున్నిచ్చిన గోమోఁడీరావు సంబంధము లగు రెండులేఖలు రాధాకాంతునిచేతి కిచ్చెను. ఆయుత్తరములు జదువు

కొని రాధాకాంతరావు తనయేలికతో డల్లీ యీవ్రాత వామన భట్టుది. వానిచేత వ్రాయించి గోమోజీ మిమ్ము మోసపుచ్చినాడు. వామనభట్టువల్ల గొన్ని రహస్యములు బయలకు వచ్చునని పలికెను. తమచేతఁ జిక్కియున్న వామనభట్టును రప్పించి రాణి వెంటనే యీ యిత్తరములఁజూపి యది యెవరివ్రాతయని యడుగ నతఁడు గద్గద స్వరుఁడై యీవ్రాత తనదని యొప్పుకొనెను. అంతట శ్యామసుందర దత్తు భట్టుదొడిగికొన్న యంగరకాజేబులు వెదకి యందుండి మఱి యొకజాబును దీసి రాణికిచ్చెను. వింతతరువాతవింత బయలు దేరుటచే రాణి కోపమునాపుకొని నవ్వుచు నాయిత్తరము నీక్రిందివిధమునఁ జదువసాగెను. "గోమోజీరావు భేతాళసింగునకు వ్రాయున దేమన మీకు నింబపురికోట స్వాధీన మగునట్లు నేను సకలసహాయము లను జేసియుండ నాకీయవలసిన సొమ్మునిచ్చుట మీకింత కష్టముగ నున్నది. మీరు వచ్చునప్పటికి మహాధీరుఁడైన రాధాకాంతుని మంచియుపాయముచే, దూరదేశమున కంపితిని. ఆవిశ్వాసమైనమీకు లేదు. ఈయిత్తరమందిన తత్క్షణము నాసొమ్ము నాకంపుము" అని రాసి చదివిన యా లేఖనువిని తుకాజీ శివనానా మొదలగువారు దత్తు, రాధాకాంతుఁడు నోరెత్తలేక కొత్వాలుచేసినదోహమునకు సిగ్గు పడి మిన్నకుండిరి. రాణి వారింజూచి నేనింతకాలమును గూరభుజం గములమధ్యఁ గాపురముజేసితిని. ఇంతింత మర్మార్థులుండ దేశము న కెట్లునేమము గల్గును. రాజపుత్రులు నింబపురిపై వానిమాటలు నమ్మివచ్చినారు. ఈభేతాళసింగు నాప్తాణములు దీయఁ దలఁచు టలోఁగూడ గోమోజీయొక్క యాలోచన యుండవచ్చును సుమీ యనెను. అనవుడు వామనభట్టు మెల్లగా, అమ్మా! గోమోజీరావు గారు నకారామను పేరుపెట్టి భేతాళసింగును వెంటఁబెట్టుకొని గుట్టు లన్నియుఁ జెప్పినారు. నేను గబుబీదవాఁడనై తినుట కన్నములేక

యీతఁడు చెప్పినపనిచేసి పొట్టబోసికొనుచుంటిని గాని నే నేలినవారి మీఁదఁ గతుఁబూనుటకు వీరిలోఁ జేఱలేదు. తమ పాదరక్షలు మోయుటకైఁ దగిని బీదబ్రాహ్మణుఁడను. నేను దమపైఁ గత్తిగట్టుట కెంతవాఁడను. నన్ను క్షమింపుము తల్లీ యని వేఁడుకొనెను. ఇది యగుసప్పటికి జాముకోడి కూసెను. రాణి నిద్రాభారముచే నలసి యండఱుకును సెలవిచ్చి ముక్తతోఁగూడఁ దాను నిద్రింప నరిగెను. చిరకాలమున కైన పరస్పరసమాగమమునకు రాధాకాంతుఁడును శ్యామసుందరవత్తును నానందభరితాంతరంగులై నిద్రింపక తమ కష్టములు జెప్పుకొని యుండఁగిలిన రాత్రికాలము గడపిరి. ఆరాత్రి భైరవసింగు తప్పించుకొని పారిపోయి కోటజేరి భేతాళసింగుయొక్క దుర్మరణవార్తఁ రాణావారికి విన్నవించెను. రాణావారావార్త విని భేతాళసింగుతోఁ దమయూసయుఁ దుదముట్టిన వని యెఱింగి ప్రాణములతో నింబపురము విడిచి యుడయపురము బ్రివేశించుట యుక్తమని యెంచి మఱునాఁడు రాత్రి భేరీధ్వక్కాదిధ్వనులు గట్టిపెట్టించి కొక్కెములు చుట్టించి చడిచప్పుడు లేకుండ హతశేషమైన సేనలతో గోటవదలి పారిపోయెను. అర్ధరాత్రిశూరశిఖామణులగు రాజపుత్రులు చేసిన తెగువ నుదయమున నహల్య వినఁ బంతసించి రణదుందుభినాదములు తనవిజయవార్తలఁ జాటఁ నున్నతధ్వజములు దనయూహ్న త్యముం దెలుప రత్నాకరముచందమున మహాఘోషసమేత మగు సేనలతో నుభయపార్శ్వముల ముఖ్యసేనాధిపతులు గొల్చి రా, నహల్య నింబపురికోటఁ బ్రివేశించెను. అటమహాపురముననానంద బాయి యొకనాఁ డుదయమున నింటఁ బ్రాచీపని జేసికొనుచుండఁగ మును పొకసారివలె గుమ్మములో నొకపల్లకి దిగెను. ఆసమయమునఁ బల్లకి నెక్కివచ్చువా రెవ్వరని సంశయముకలిగి యానంద పరుగెత్తు కొనివచ్చి చూచునప్పటికి మెల్లగఁ బల్లకి దిగి యొకవిలాసవతి యూ

నంద కెదురుగ వచ్చి యీమెను గౌఁగిలించుకొనెను. ఆనందయీమె గాక కద్భుతమొంది "కమలా! నీవు బాగున్నావా? నిన్నుఁజూచిచాల కాలమయినది. నీవు మృతినొందితి వని లోకులు చెప్పుకొన్నారు. మాదత్తును రాణి రాష్ట్రమునుండి వెళ్ళఁగొట్టినది. వాఁ డేమైనాఁడో నే నెఱుఁగనమ్మా" యని కిటఁ గడిజెట్టుకొనెను. శ్యామసుందర దత్తునకు భయము లేదని కమల యీమె నూరార్చి మాతమ్ముఁడు మార్గాయాసముచే డస్సినాఁడు. వానికిఁ గొంచె మన్నము జెట్టఁ గలవా యనుచు నడుగ నానంద యీసంగమున వాని కన్నము బెట్టెను. బాజీరావు భోజనము సేయుచుండఁగఁ గమలయు నానందయు నిట్లు మాటలాడిరి.

ఆనంద—నీ తమ్ముఁడు నిన్నెచటఁ గలిసికొన్నాఁడు? నీ వెందుండి వచ్చినావు?

కమల—నా నిమిత్తము మాయమ్మ మాతమ్ముని నిటకుఁ బంప వాఁ డదృష్టహీనుఁడై భిల్లులచేతఁ బడి రెండుసారులు చావు దప్పించుకొని యిట్టటునుండఁగ నేను రాణిదగ్గఱ సీత యనువేషముతో దాసిగనుండి దైవయోగమున భిల్లులచేతఁ బడితిని.

ఆనంద—అయ్యో! ఆదురాత్ములచేతినుండి యెట్లు తప్పించుకొన్నావు?

కమల—అక్కడ శాయాజీహోల్కారను నామధేయుఁడొకఁడు నన్ను బెండ్లియాడనలయు నని యత్నింప మేము వానిని మోసముచేసి యిటకు వచ్చినాము. బాజీరావు నాతమ్ముఁడు గాఁడను కొని యాదురాత్ముఁడు తనకొఱకు నన్ను గూర్చి వీసిచ్వారా ప్రియత్నించి నన్నుఁ దనకు సమకూర్చినపక్షమున మాతమ్ముని జెఱవిడిపించునట్లు వాగ్దానము చేసెను. నేను మగవేషము వేసికొని రాత్రి శాయాజీని దర్శించునట్లు నిర్ణయింపఁబడినందున నేను మగవానిలాగు

దొంగిలికొని యుంటిని. అప్పుడు మూర్ఖుడగు శామూజీ ముందుగ నా తమ్ముని జెఱవిడిపింప నిలుచి పల్లకీ దెప్పింప నే నాపల్లకిం గూరు చుంటిని. మగవేషముతో నుండునాకు నాతమ్ముఁడును భేది మేర్పఱి చుట కష్టమెసందున మాతమ్ముఁడే పోవుచున్నాఁడనుకొని యామం దుఁడు నన్ను విడిచిపుచ్చెను. తరువాత మాతమ్ముఁడు వానియొద్ద కరిగి వాని నొక్కపోటు బొడిచి యాస్థలము వాసి ముందు పయ నముచేయు నన్నఁ గలిసికొనెను. వింటివా మాయస్థ నాటి నీ యుపాయముఁబరికారముగ నేటివఱకు నేను నర్థించుటచే నాకు మాస హాని వాటిల్లలేదు.

ఇట్లు వారు పరస్పరస్నేహముచే గష్టసుఖములు జెప్పుకొనుచు నానిసమును గడపిరి. కమల యచ్చటఁ గొన్నిదినము లుండెను.

## ఇరునదినాల్గవ పరికరణము.

వామనభట్టు రాణిశిబిరమునఁ జిక్కినాఁ డనువార్త వినిన తోడనే గోమోజీరావు తనగుట్టిక దాఁగనేరదని తెలిసి దారపుత్రా దుల విడిచి యుద్యోగము మానుకొని నాఁ డర్ధరాత్రియందు నిందూ రునగరము వాసి పలాయనుఁ డయ్యెను. ఎక్కడి కరిగినాఁడో వాని సేవకులుగాని దారపుత్రాదులుగాని యెఱుఁగరు. గోమోజీ యధిక మయిన యాశయు స్వల్పమైన ధైర్యమును గల పిఱికి మహారాష్ట్రుఁ డగుట నతఁడు తన చర్యల భరింపనేరక నీశేషములపా లయ్యెను. జన్వంతరావు భిల్లుల నండఁ నాశనముజేసి కృతకృత్యుఁ డయ్యు గండాభిల్లుదొరకమి నిండారు సంతోష మొందక కొండలు, గుహలు, నడవులు, వాగులు సంచరింప సాగెను. దేశమును గొల్లగొన్న భిల్లు

లును శామాజీలోఁ జేరిన భిల్లులును దాచాపుగ హతులగుటచే నితర భిల్లులు భయకంపితులై దోపిడిని తలంపు విడిచి వ్యవసాయములు జేసికొనుటయు బిచ్చమెత్తుకొనుటయు నారంభించిరి. క్రొంతకాలమునకొంగ తనములు మొలవగువానిని మాని మాఖవేషములలోఁ జరులమొన్న సేవకులుగాఁ బ్రవేశించి పొట్టబోసికొనసాగిరి. అందుచే గండాభిల్లు చిక్కుట యసాధ్యమని జస్వంతరావు నిరాశకొంది తుద కక్కైరాణికి లేఖవ్రాయు వాని నప్పగించినంగాని ముక్తాబాయి నిచ్చుట లేదని రాణి వాని కుత్తర మంపెను. అదివఱకు పటిన్రశ్రమ యంతయు వ్యర్థమైనదని గంగాధరుఁడు మరలఁ బ్రయత్నము సేయుచు గోసాయీలను బయిరాగులను రప్పించి యడవులయందుఁ దిరుగునెడ వారికి గండాభిల్లుఁ డెంతైన గానంబడునేమోయని యరయుచు నానాశ్రమ లొందుచుండెను. అతఁ డొకనాఁడు మహూనగరమునకరుగ నచ్చటి జనులెల్ల నొకమహాత్ముఁడు గ్రామమునకు వచ్చినాఁడనియు నాతఁడు గండాసంగతి నెఱిఁగింపవచ్చు ననియుఁ దెలిపిరి. "ఇట్టి మహాత్ములఁ నెండఱనో నే నిదివఱకుఁ జూచినాఁడను. ఎవరును నాకు వానిజాడఁ దెల్పరైరి." అని తిరస్కారభావముగఁ బల్కి తన బసకుం జనియెను. అయినను మఱసు తాళక మధ్యాహ్న మొకసారి యామహాత్ముఁడు జయదేవుని మరమున కరిగి యాతని దర్శించెను. గాని యాతఁడు మౌనముచాటిభరణ మొసర్చిన బయిరాగి యగుటచే నాతని నీతఁడు పలుకరింపకయే యింటికి వచ్చెను. రాత్రి జపము ముగిసిన తరువాత నాబయిరాగి వచ్చియు రాని హిందీకీర్తనలు పాడుచు శ్రీకృష్ణునియము నావిహారములు రాధాసరసమును స్తవమొసర్చి యానందించుచుండ నచ్చటికి మఱియొక బయిరాగి వచ్చి తన సంచి నుండి దింపుకొని మొగటిపాని నడిగి గంజాయి కొంచెము గ్రహించి పీల్చి మహారాష్ట్ర భాషలో వల్లభాచార్య స్తవాము లగుపాటలుపాడసాగెను. ఇట్లిరువురు

విసుగు వచ్చువఱకు భగవద్ధ్యానము చేసి తమతమ కంబళములపై దాము పవ్వళించిన తఱి రెండవ బయిరాగి మొదటివానిని బలుక రింప మొఱలుపెట్ట నాతఁడు మహానభంగ మగునని కాఁబోలు పలుక నిష్ప్రభుడకి పదిహేళ్ళ కొక్కయు త్తరముఁ జెప్పుచునిద్రింపఁజొచ్చెను. రెండవవాఁడు విధివిరామము లేక ప్రశ్నలడుగఁజొచ్చుటచే నాతఁడు విసిగి లేచి కూర్చుండి నీ వెన్నిపళ్ళెళ్ళ లడుగఁదలఁచితివో యన్ని యడుగు మని కోపముతోఁ బలికెను. అప్పుడు వారికిట్లు సంభాషణ జరిగెను.

రెండ—మీరు నామీఁదఁ గోపపడవద్దు. గోసాయీలము. మనలో మనము చేదోడు వాదోడుగ నుండకుండిన నన్ను నెవ్వ రందురు. నేను కొన్నఁగ నీయాశ్రిమమున స్వీకరించితిని. మీరు మహాత్ములు. నా కుపదేశ మేదైనఁ జేయుఁడు.

మొద—నాకు మంత్రిములు రావు. రామా రామా యను మాట తప్ప నా కేమియు రాదు.

రెండ—మీ రేయేతీర్థములు తిరిగినారు. మి మ్మెక్కడనో చూచినట్టున్నది.

మొద—నేను బ్రియాగ, కాశి, గయ వెళ్ళినారు. నన్ను నీ వందుఁ జూచితివా?

రెండ—అయ్యా! యీదినములలోఁ బైరాగులకు సన్యాసులకు దేశసంచారము గష్టముగ నున్నది.

మొద—అవును. ఈదేశమున మిక్కిలి కష్టము. జస్వంత రావు బయలుదేరి ప్రతీసన్యాసిని బిలిచి' గండాళ్ళిల్లును నీ వెఱుఁగుదువా యని యడుగుచుండును. అందుచే నసేకులు తమకుఁ దెలీయక పోయినను వానినుండి తప్పించుకొనుటకు నేదియో యబద్ధము చెప్పుచుందురు.

రెండ—న న్నావిషయమై యాతఁ డడిగినాఁడు. నేనేమియుఁ జెప్పలేదు కాని మీరు చాలదేశములు తిరిగినారు. మీ రెక్కడ నైన గండాభిల్లుని జూచియుంటిరా? పాపము వానిజాడ లొంచెము నాకుఁ దెలుపఁగలరా?

మొద—నాకు గండాభిల్లు కనఁబడలేదు. అతని విషయమై వేరే ప్రయత్నించుటకంటె మహమ్మదనగర సమీపమున నున్న ఋషిని బట్టుకొన్న నన్నియుం దెలియును. ఆ ఋషియు గండాభిల్లుఁడును నొక్కటి. భిల్లుల కాలోచన మతఁడే చెప్పి వారి నంత దూరము దెచ్చినాఁడట.

రెండ—అవును. ఆ ఋషియే వారిపక్షము గాకున్నపక్షమున నిస్కారణముగ మొదట పట్టుబడిన గండాభిల్లు వాని కుటీరమునుండి యెట్లు పారిపోవును? ఆ ఋషిని బట్టుకొని యురిదీయింపఁ బ్రయత్నింతము. కాని గండా యెట్లుపాతిపోయెనో చెప్పఁగలరా?

మొద—అయ్యా! నా కెందుకు. గోడలకుఁ జెవు లుండును. ఈ సంగతులు పైకిఁ బొక్కిన నేదియు నెఱుఁగని మనలనుబట్టి యహల్యాబాయిదొర జస్వంతరావుగారును బాధపెట్టుదురు. మన మా సంగతులు చెప్పకొనవద్దు. రాజుతోఁపని పాముతో చెలగాటము.

రెండ—ఆ మాట నిజమేకాని యీ సంగతులు నే నెవరికిఁ జెప్పను. ఊహూఁ దిరుగు సన్యాసులము. మన కిట్టి వెందుకు? విన వలెనను కోర్కిచే నడిగితిని. మీ కిష్టమైనచో జస్వంతరావును నే నెఱుఁగుదుము గనుక వానితోఁజెప్పి ఋషిని శిక్షించునట్లు జేసెదను. ఇష్టము లేనిచో నదియు మాకెదను.

మొద—దుర్మార్గుఁడైన యా ఋషిని శిక్షించుట నా కిష్టమే. మన రాజీవిషయమై మనము పనిచేసి దొంగల నప్పగింపకపోయిన యెడల మనబ్రతుకు కెందుకు. ఆమె సదా పృత్వల్లి మనలను రక్షిం

చుట యెందుకు? ఆబుషిసంగతి ప్రయాగలో నొకనాఁడు తులసీదాసు మరములో నొకగోసాయి చెప్పఁగా విన్నాను. అది చెప్పెదను వినుఁ. వాఁడు బుషికాఁడు. మూఁడవపానిపట్టు యుద్ధమున వీఁడు మహారాష్ట్రులలోనుండి సగము యుద్ధ మైనతరువాత తురకలపక్షమునకుఁ దిరిగిపోయినాఁడు. తరువాత తురకలు గెల్చియు వీని నిరాకరించుటచే మఱల పీష్వారాజ్యమునకు వరిగిసచోఁ డిసను చంపుదు రని యీ హోల్కారురాజ్యమున నున్నాఁడు. వీనిపేరు మురారిపంతు. మిక్కిలి వృద్ధుఁడనని చెప్పకొనును గాని యంతవయస్సు లేదు. తా నెఱుఁగుదు నన్న విషయములు నెఱుఁగఁడు. వయస్సునుబట్టి వీనియంతఁ గౌరవము గల్గి మాటలనుబట్టి భక్తిగలిగి పరిజ్ఞీతఁడాగతానాగత వర్తమానవేదియని యరుకొని వానితో సర్వకార్యములలో నాలో చనము సల్పుచు మోసపోవుచువచ్చిరి. రాధాకాంతరావు మొనగు బుద్ధిమంతులుకూడ వీనిచే మోసపోయిరి. వాఁడు భిల్లులకు సాయమై దేశము దోఁపించినాఁడు. కొండకులు లేకని దిక్కులేని వాఁడనని వాఁడు చెప్పకొనునే కాని కొంకణ దేశములో వీని కందఱు నున్నారు. భిల్లులతో స్నేహముజేసి వారిచే నూళ్ళు దోఁపించి యా సొమ్ము బిడ్డల కంపును.

రెండు—ఆహా హా! ఎట్టిచిత్రము నేఁడు విన్నామండి. మీరు రాకపోతే నాల్గులుగదా! కాని గండాభిల్లెట్లు పారిపోయినాఁడో తెలియఁ జెప్పినారు కారు.

మొక—ఆహా! అరే మఱచిపోయినాను. నాఁడు బుషికుటీరము జేరి దత్తు దొంగనక్కఁడ విడిచి యొక్కఁడికో యరుగ బుషి యొళ్ళగొల్లనిచే దాపురమున్న భిల్లునకు వర్తమాన మంపి మువ్వురను రప్పించి గండాభిల్లును దోడుకొని పొమ్మనెను. వారు కావలిగాఁ ఉంపా)కును బండి గండాను వడలించుకొని పోవుచుండ బుషి తన

మీఁద దత్తున కనుమానము లేకుండఁ దన్నుఁ గూడఁ గాలుసేతులు కట్టుమని కోరి తన యిష్టప్రకారమే బంధింపఁబడెను. అంతటియుక్తి చేయఁబట్టి వానిదొంగతనము రాణియు దత్తును బట్టుకొనలేకపోరి.

ఈపలుకులు విని రెండవయోగి యెందుచేతనో మితములేని యానంది మొందుచు "మీరు సాక్షాత్తు విశ్వేశ్వరులు, రాణి మీ యెడల మిగులఁ గృతజ్ఞతఁ గనుంపురు సుఁడీ" యని పలుక నాతఁడు "మీరు ఋషిని బట్టుకొనవచ్చునఁట. కాని యీ సంబంధమున నాపేరు చెప్పఁబోకుఁడీ. నానిష్టములు తపములు చెఱుపుకొని నేను సాక్ష్యము లీకుఁ దిరుగనేర" నని పలికి యప్పటికిరాత్రి యతిక్రమించుటచేఁగుఱ్ఱు పట్టి గాఢముగా నిద్రిపోయెను. రెండవయోగి నిద్రిరానందున రామ స్మరణ జేసికొనుచు మేలుకొనియుండి మొదటివాఁడు నిద్రించిన వెనుక వానిదగ్గఱ కరిగి మొగముపై మొగముపెట్టి చక్కఁగ వానిఁ బరీక్షించి తలఁచూచి యనంతరము దూరముఁ నున్న వానిసంచి దగ్గఱుగఁ దీసి యది తనచంకఁ దగిలించుకొని చప్పుడు గాకుండ మెల్ల మెల్లగఁ దలుపులుఁ దీసికొని మరము దాఁటి చనెను. తరువాతనాతఁ డాసంచిలోనున్న వస్తువుల నెల్ల వెలికిఁదీసి యందొక ముద్దుటుంగర ముఁ మిగుల విలువగల రతన మమర్పఁబడినచానిని గని సంతసించి "యుంగరమా! నీవువిడిగాయుండి నాహృదయము దహించుచున్నావా! ఆమె యెందుపెట్టినది" యని కన్నుల నద్దుకొని ముద్దుపెట్టుకొను దానిని మూటగట్టుకొని తన యిచ్చవచ్చిన త్రోవ నరిగెను. ఇంతలో మొదటి బైరాగి మఱికొంత గాఢముగనిద్రించ "ఓజస్వంతరావు! రాకురాకు" మని పలువరించి మరల నిద్రించెను. అనంతరము నరిగ నొకజా మగువఱకు నిరువదుగురు దృఢదేహు లగుభటులతో జస్వంతరావు జయదేవమఠము దగ్గఱకు వచ్చి నిద్రించుచున్న యా బైరాగిని లేపి "స్వామీ! మిమ్మునే దోడుకొని రమ్మని రాణి సెలవయినది. మీరు

భిల్లులసంగతియు ముఖ్యముగ గండాభిల్లు సంగతియు నెఱుఁగుదు రని వారికిఁ దెలిసినది. అందుచేత నీలాలకిలో నెక్కి మీరు రాణిగారి దగ్గఱకుదయచేసి ముసివిషయమై భిల్లులవిషయమై సాక్ష్యమియ్యనల యును. రండి" యని పలికెను. బైరాగి యామాటల కాశ్చర్యము నొంది యాశ్చర్యము వదలి తన్ను భయము దృఢముగా నావేశించు టచే నివ్వెరపడి తడబాటుతో "నేనెఱుఁగను. నేను సాక్ష్యము నీయఁ జాల. నాజపము విఘ్న మొందును. నన్ను విడుపు" మని వేఁడు కొనెను. కాని జస్వంతరావు తాను బట్టినపట్టు వదలక "నీ మూలముఁ గాఁ రాజ్యమునకు మహోపకారము జరుగును. దయచేయుఁడి" యని వానిని లాలకిలో నెక్కించి తిన్నగా నిందూరుసగరమునకుఁ గొనిపోయెను.

---

## ఇరువదియైదవ ప్రకరణము.

అట్లు నింబపురపుకోట నాక్రమించుకొని రాణి గండాభిల్లుదొర కలేదనుచింతనక్క- తక్కిన సమస్తశత్రుసంహారమును దనచేనైనదని శ్రీకాళికావిశ్వేశ్వరునకు నమస్కరించి పూర్వమూరంగజేబుచే నాశన ముచేయఁబడిన యాదేవుని యాలయమును దాను గట్టింతునని మ్రొక్కుకొని శాయాజీతోడను వామనభట్టుతోడను ముక్తతోడను బయలుదేఱి మహాసంతోషముతో నింబపురముబాసి తుకాజీ, శివనానా, రాధాకాంతరావు, శ్యామసుందరదత్తు మొదలగు సేనానాయకులు పరివేష్టించి యుభయపార్శ్వములఁ గొలువ నిందూరుపురికి వచ్చెను. రాణిచేసిన యాభరణముచే శాయాజీ ధైర్యముం బూని తన కామె కొన్నిజాగీరులనైన నిచ్చునను వేరాసగల్గి నముమనకును నేమిచేయు

నో యని సందేహముతోఁ దానుచేసిన పొరబాటునకు వగచుచు రాణితోనరుదెంచెను. రాణి వచ్చునప్పటికి జస్వంతరావు యోగినొక మందిగమునకుంచి తానెన్నండును వానినిభాయక సకలోపచారములు స్వయముగఁజేయుచు నతిగౌరవముస నాదరించినగరమందంతటఁబచ్చ నిపందిళ్ళువేయించి తోరణములుగట్టించి యనఁటిబోదెలునాటించికల యంపులుజల్లించి ముగ్గులుపెట్టించి శృంగారించితన సేనతోనామెనెదు ర్కొని యామెచే గారవింపఁబడి యామెయు నగరపరివేశము చేయించి యామెసెలవుపుచ్చికారముగ వామనభట్టును శాయాజీమహారాజును గారాగృహపరివేశముజేయించెను. అప్పటికినసకాశలుచచ్చినవనుకొని శాయాజీతానుసజచ్చినయటులేయెంచుకొనిచెఱసాలలోఁగంటికిరెప్పకు నేకధారగా నాఁడుదానికంకెఁ బసివానికంకెనన్యాయముగనోదనము సేయఁదొడఁగెను. సీత యెందును దన కగపడఁజయ్యెనని ముక్తబెంగ గొని నిఁబవుళికరిగినదాది చిక్కి మఱల నలనగ నున్నందున రాణి సీతవిషయమై మరలఁ బ్రియత్నముసేయ నిశ్చయించి తనసరదారుల తోనామెను వెడకుమనెను. ఆరాత్రికిమురళీధరదాసును నానందభా యియుఁ దనవెంటరా సోదరసమేతయయి సీత రాధాకాంతుని యింటికివచ్చి చేరెను. రాధాకాంతకా వామెనాదరించిరోహిణీభాయి కింజూపనామెయు సగౌరవముగలోనికిఁదోడ్కొనిపోయి యామెకు నానం దకు భోజనమిడెను. మధ్యాహ్నమామెయు రోహిణియునానందయు రాణిదర్శనమునకర్థుగ రాణియు ముక్తయు సీతరాకవినిదిగ్గునలేచియె దురుగవచ్చిరి. అందుముక్త వీథిగుమ్మమువఱకువచ్చిసీతంగని కౌగి లించుకొని "యేమే నీవింతకాలము నన్ను వదలియెట్లుంటివేఁ అయ్యో నాకు నిజముగ నోటికన్నముబోలేదేసీతా. ఈవేళ నేనెంతయదృష్టవం తురాలనో సుమీ! రావే మాయన్మ నీకై వేగిరపడుచున్నది"యని వారలనందఱు నంతిపురికిఁ దోడ్కొనిపోవ రాణి వారిమువ్వురసగౌరవ

ముగ్గ గూర్చుండఁజెట్టిసీతంగని "యింతకాలముసీనెల్లుంటివి. భిల్లులు పాపము నిన్ను బ్రితుకనిచ్చిరా?" యని యడిగి యామె భిల్లుల వలస జరిగిన వృత్తాంతమ్మంతయు గమఁజమత్కారముగ దెలుప వినియెను. [illegible] స్త్రీపుంజలముగను విట్టిసి వాక్యమా ర్చెను.

అహా!—చేయఁదలచినకార్యము లన్నియు నైనవి. జన్మం తరాపు లోబడినాఁడు. నాఁబుత్రులు సచ్ఛీలురైరి. కాంతరావు వారిచే నిహతుఁడయ్యెఁ. దుర్జనుఁడగు గోమోడ ఏలాయనఁడయ్యె. భిల్లులునిర్మూలింపఁబడిరి. సీతదొరికినది. శాంతు డీకూడఁజేతఁబెక్కెను.

యుక్తం—ఇన్నిటిలో సీతకారకుఁట ముఖ్యముగాదాఅమ్మా.

అహా—కాని గిండుఁబిల్లు చిక్కఁలేదు. ఎప్పటికైన దొరకక పోఁడు. అన్నిటికంటె నాకెక్కినదాఁక యొక్కటిగలదున్నది. నేను గమలను రక్షింపలేనైతి ననుచింతము హృదయశల్యమైయున్నది.

గోహిం—అమా! అవిచారము తమ కెందుకు? ఈసీతయే కమల. కాంతరావునుచే నీమె శాధింపఁబడునని మంత్రులు సీత యను పేరు పెట్టి దానిగ మీకిప్పగించిరి.

అహా—ఆమె చానలేదు? ఈమెనే యుంమెకూ? ఇది మాయగా నున్నదే. శవమునుగూడ దహనముచేసినారని చెప్పినారే.

గోహిం—అమ్మా! ఆదినమునసే మఱియొకస్త్రీ మఱఁదలి తోఁ వివాదమూని కల్లమందుచెట్లతోఁటలో నూతిలోఁబడి మృతినొందినదట! ఆమెతండ్రి మొదలగువా రామెబలవన్మరణముచేఁ దమకు సూట నచ్చునని యుఁ దన యల్లునకు మూట వచ్చునని యునోరెత్తక యూరకుండుటచే నాశవము కమలశవమే యని పౌరులుభావించినారు. ఇట్లు మావారు చెప్పినారు.

అహా—అలాగునా? ఇది మఱి దావింతగ నున్నది. పాపము విధవవైన నీయొగము నాఁడు చూచుటకు బదులు నేఁడు చూచి పరా

మర్మ చేయవలసివచ్చినది కదా! కమలా! నీవింక వాలము నా యొద్ద నున్నను నే నెఱుఁగ నైతిని.

ఆనంద—అమ్మా! నామఁది జేకొనవలెను. ఈమె విధవ కాదు. అవివాహిత యగుకన్యక.

అహ—(కోపముతో) ఈయబద్ధములు గట్టిపెట్టి నిజముఁ బల్కుఁడు.

రోహి—అమ్మా! ఆగ్రహింపక! యీవిషయమై యీ మె నడుగుట మంచిది.

ముక్త—కమలా! సత్వరముగ నీ చమత్కారవచనములతో నమ్మతముఁ నీచరిత్రమును జెప్పి చాలకాలముంచి తుప్పుపట్టిన మాఁచెవులకు విందుచేయుము.

అహ—కమలా! నీచరిత్ర మామూలాగ్రముగ నెఱిఁగింపు.

కమల—తల్లీ! నాచరిత్రము నాలకించి న్యాయమైనరీతిసన్మా దరింపఁగోరెదను. శ్రీమాధవరావుగారి పాలనమందున్న పునహానగరము మాకాపురము. కులమునఁనున్నతుఁడై సంపదలలోనిరుపేదయగు నీశ్వరచంద్రునికుమార్తెను. మాతండ్రిగారి మరణాంతరమున మాతల్లి ధనాశకు లొంగి హరిహరపాండ్యాశ్రయు బ్రాహ్మణాధమునిప్రేరణచేఁ నన్ను వృద్ధుఁడగు రాఁగోజీవల్కారున కీయఁదలంచిననే నెన్ని సారులు వివాహమున కనిష్టత సూచించినను మావారు నామాటలు సరకుగొనకపోవుటచే రెండుమూఁడుసారులు రాత్రివేళ నేకొంటరిగ భవానీమాత యాలయమున కరిగి నా కావివాహము దప్పింపుమని యామెను వేఁడుకొంటి. దేవి యప్పటికేమియుఁ బ్రత్యక్షోపకారము నాకుఁ జేయనందున మాతల్లి యాత్మలాభము జూచుకొనికొంతద్రవ్యము వల్కారువద్దనుండి గ్రహించి పెండ్లినిశ్చయించి తానుఘనహాలో వివాహము జరుప శక్తికలది కానందున నిందూరునగరమునకునను

దీసికొనిపోయి పెండ్లియాడుమని నన్ను వాని కప్పగించెను. అతఁడు నన్ను పెండ్లిచేసుకొనవలెనని బయలుదేఱుటయు చూచుమఖ్యముగ వృద్ధ భముచే నుండియుటయు మిమ్మాలోచనలోనుంచిరి. తర్వాత కదుచుచెప్పఁదలఁచుకొనక మీమాటయఱ్ఱాజనెఱవేర్చ నాసౌఖ్యముల్లైనమీఁదట చుకొంటిని. గనుక నామెయిష్టప్రకారము నేను వర్తారునవెండ్లియాడుటకు నిష్టములేక యిష్టపడి వానివెంటనచ్చితిఁగాని వివాహమాడక ముందె యాతఁడు మృతినొందినాఁడు గాన నేను గన్యను.

అహ.—ఏమీ! డైనదోగము. నీమాటలయందునాకపనమ్మకము గల్గుచున్నది. నిన్నాతఁడు పెండ్లియాడకపోయినపక్షమునీవట్లు నెచ్చరిఁపఁడను నేనుచెప్పవైతివి? ఏసి వైచిన్య మేలయరుఁపించితివి?

కమల—అమాలు కథ తర్వాత మీరండఁబాయి చెప్పవలయును.

అనంద—అమ్మా! అందుకు తర్వాము నేనుజెప్పెదను. ఈమెయు గాయముతగిలిచిరాణోజీయు మాయింటికి వచ్చిననాఁటిరాత్రితనయవస్థనంతయు నాకుఁజెప్పి యీమెతనబ్రతుకుతెరువుకూర్చి నన్నడుగనే నిట్లు చెప్పితిని. "రాణోజీబ్రతికినచో సరే. నీవాతనిం బెండ్లియాడుట కర్తవ్యమే. అతఁడు పోయినచో నీవు దురాత్ముఁడైన దాలత రావునింట నుందువు గనుక వివాహముకాని కన్యక నని చెప్పవద్దు. కన్యనన్నచో నీవంటిదాని నతఁడు పెండ్లియాడకవిడునఁడు. ఇదివఱకు రాణోజీ యుదటితోఁడను దనభార్యననిచెప్పుచున్నాఁడుగనుక జరుల నాయభిప్రాయములోనే యుంచుట మంచిది. లోకులు నిన్ను విధవ యగుకొంరుని కాబట్టి దాలతరాయని దార్ఢ్యమును వారువారించి నీపక్షమున నుందురు. కన్నెవని చెప్పినచో ని న్నతనికిఁ గట్టిపెట్టక మానరు. అందుచేతఁ గొంతకాలము దాలతరాయని యిల్లు విడుచు వఱకు భర్తృహీనవలె నుండు" మనియుపాయముఁ జెప్పితిని. దానిం బట్టి యామె నర్తించి యుండును.

ఆమాటలువిని యహల్యాయు ముక్తయుఁ బొందినయాశ్చర్య
ము వారిమనస్సులెఱుఁగవలయు. తత్కథాశ్రవణముఁజేసినవారెఱుఁగ
నలయు. ఎట్టిసారములేని పొడిమాటలనైన రసనంతముగఁ జెప్ప
నేర్చుగల కమలాభాయి సారస్యముతోఁగూడిన స్వచరిత్రము నద్భు
తముగ విన్నవింపఁ దగినసాక్ష్యముండుటచే నహల్యకమ్మ యూరిరుప
మానలావణ్యరాశి విభవకానందుల కనిరి తారండ మొంది "నీకు మా
ముక్తకు నింక వివాహములు చేయుట యావశ్యకమే. నీమనోహరు
నేనెఱుంగుదును. మిగుల శ్రీమఁదెంది యేపుంటి రాకారునిపాణిముఖు
నీవు నాతోఁజెప్పి రక్షించితివో యాశ్యామసుందరుఁ డని నేఁ దలం
చెద నని యూరంటనఁజూచి "నీకిమ్మన కీమెనిచ్చి వివాహము చేయుట
నీకిష్టమేనా? రోహిణీశాభాయీ! నీవు కుమారునివలెఁ బెంచుకొనుచున్న
మీవత్తున కీమె యనుజాపయగునిల్లాలుకదా" యని యనుగ వారిరు
వురుఁ దమకుసమ్మతమని నొక్కి చెప్పిరి. అంతట నప్పలుకులకు ముసి
ముసినగవులు నగ కమల ముఖకమలము వికసింపఁ జిరునవ్వు తెర
చాటున కరిగి సిగ్గునఁ దలవంచుకొని చిరకాలముక్రింబట నాటఁబడిన
మనోరథబీజములంకురించి శరీరమంచంతట మొలకలెత్తెనోయన పుల
కలు వొడమఁగా మనోనేత్రము దెఱచి భువనసుందరుఁడగు శ్రీశ్యామ
సుందర సుందరముఖారవిందము నానందముర ధ్యానించి చూచుచు
నానందమహాంబుధి నోలలాడఁ దొడఁగెను. అంతట వారి కందఱకు
సెలవిచ్చి ముక్తబాయికోరికపరికారము కమలకు మందిరమునకుండఁ
బంచి రాణీ జస్వంతరావును బిలువరంప నతఁ డూర లేడని చెప్పిరి.
మధ్యాహ్నము బై రాగిదగ్గఱ శ్యామసుందరుని గాపుంచి జస్వంత
రావు తురంగము నెక్కి తగుపరివారముతో బుషికుటీరము బ్రాపిం
చెను. రాతి జామగువఱకు బుషిని వెంటఁబెట్టుకొని రాకయే తా
నొక్కఁడువచ్చి రాణిదర్శనముజేసి భిన్నులవిషయమై యెఱిఁగినవై రాగ

వచ్చియుండులఁ దెలిపి విచారణసేయుమని యడుగ మఱునాఁడుసభ
ముఁ జేయవచ్చునని వారినంపి రాణినిదిర్పించెను. భిల్లులబాధ యడఁగి
రాజ్యము సౌఖ్యోదయ మైనయట్లు చీఁకటిబాధ యడఁగి సూర్యో ద
యము కాఁగానే రాణి కాల్యములం దీర్చి బైరాగిని వెంటఁబెట్టుకొని
రమ్మని జస్వంతరావుసకువర్తమానమంపెను. బైరాగినిసగౌరవముగఁ
దిసికొనివచ్చి రాణియెదుట నొకపీఠముపైఁ గూర్చుండఁబెట్టి జస్వంత
రా విట్లనియె 'ఓయీ! నీకోరినపుముద్దుటుంగర మెక్కఁడిది స్వామీ'
అనఁ దెల్లబోయి బైరాగి పరిత్యుత్పన్నుఁ డేమియూహయవలయునని యో
చించుకొనుచు దిక్కులు చూచుచుండ రాణి చూయుంగరమందుకొని
చూచి "యిది మాముక్తాభాయిది. నాఁటిభిల్లులు దోఁచుకొన్నప్పుఁ
పోయినది. ఈబైరాగియు భిల్లులలోనివాఁడాయేమి" యని యడిగెను.
ఆపలుకులు విని జస్వంతరావు శాయాజ్ఞని రప్పించినచో దీనివిషయమై
తేలును. అట్లు చేయుఁడీ" యని శ్రీకుమారి మహారాజుగారిని రాణి
చెఱనుండి రావించెను రాజభటులు శాయాజ్ఞని నిలువఁబెట్టిన తరు
వాత జస్వంతరావు వానినిజూచి బైరాగిని జూపి "ఈతఁ డెవ్వఁ" డని
యడిగెను. శాయాజీ రోదనధ్వనితో "నీతఁడు గండాభిల్లుగాఁడా" యని
పలికెను. వెంటనే రాణి యాశ్చర్యమొంది యిట్లనియె. "అహల్యాబా
యికిహృదయశల్యమును జస్వంతిరావుసకుఁజిరకాలపర్యత్నఫలమును
దేశసౌఖ్యమునకుఁగాఁజిచిమ్మనునగుదురాత్ముఁడాయీబైరాగివేషము
ధరించినవాఁడు. గండాభిల్లుపేరు విన్నచో నిందూరురాజ్యముననున్న
సుందరులకు గుండియ లవిసెనుగదా! ఈతని మూలమున నేను నా
ప్రజలును నొక్కనాఁడైనఁ గడుపారఁ బట్టెడన్నముదినియెఱుఁగము.
కన్నార నిద్రయెఱుఁగము. ఈతఁడు నాభాగ్యనశమునఁ జిక్కినాఁడు.
భిల్లులనంజఁజఁ గూల్చుట యొకయెత్తు వీనినిగూల్చుట యొకయెత్తు
స్వామీ! నీకృపాణము నేను వీర్వురబాల గంగాస్నానా" యని పలుకుచుండ

భటులు గండాభిల్లునకు సంకెళ్ళువేసిరి. అంతట జస్వంతరా విట్లనియె. "అమ్మా! నేనేస్వయముగ బైరాగివేషముదాల్చి జయదేవర మరముదీసిం గలిసికొని యనుమానపడి ముక్తాబాయియొక్క యుంగరము వీని సంచిలోఁ జూచి వీఁడే గండాయని పట్టుకొంటిని. ఋషిని గూడబట్టుకొనవలెనని నే నాకుఁగీముజేరి వానిని బట్టుకొంటినికాని వెంటనే వాఁడు విసముదిని యక్కడనే మ్రుతిఁజెందినాఁడు. గండాభిల్లు ఋషికుటీరములోనుండి తలదాఁచుకొనఁ బ్రయత్నింపనాఋషి తనకు మాటవచ్చునని యందులకు సమ్మతింపఁడయ్యెనఁట. అందుచే గండాభిల్లు కోపించి బైరాగివేషముదాల్చిన నాతో ఋషిపై నేరములు చెప్పినాఁడు. అందుచే సీకఁడుచిక్కె, నాకఁడు దప్పెఁ. యిక్కడికీకశత్రుశేషమునుండ నిమ్మాలమునదిగదా" అనలుకులువినిరాణి భిల్లునకుమరణదండన విధించెను. తరువాత శాయూఁడనిగని "నీవుమొదటమూఢ్జాతియగు శాయూడవేమో యనుకొంటిని. అతఁడుమృతినొందినాఁడఁట. నీనిజనామము నీయునికి నీ నిచజన్మము నాకుఁ దెలిసినవి నీకును మరణదండన విధించినాను పో" యనియానతీయఁదనసుందరకాయము నేలఁగూల వాఁడుమూర్ఛిల్లి "అయ్యో! బిచ్చమెత్తుకొని బ్రతుకకుండ దాలతరావు నాకొంప దీసినాఁడు. ఎనుబది యేండ్లది మాయమ్మ జీవించియున్నది. చచ్చిచచ్చినేకొక్కఁడను బ్రతికినాను. క్షమింపుతల్లీ' యని ప్రార్థించి యూరఁడిచ్చెను. కాని యీమెవానిని క్షమింపదయ్యె. నెమలియీఁకలఁ దగులుచ్చుకొని నెమలినని చెప్పుకొను మాలకాకివలె శాయూఁ డనుపేరు బెట్టుకొని రాణికిసన్నిహితజ్ఞాతి నని స్వల్పకాలము మహారాజభోగ మనుభవించి దాలతరావుచేతిలోని కీలుబొమ్మయై దేశద్రోహకుఁ గారణుఁడైన మహారాజుగారును మన్నెసుల్తానుగారగు గండాభిల్లును నేకకాలముననే యురిదీయఁబడుటకుఁ జెట్లకుఁగట్టఁబడిరి. పాపముదుండిరావుఁ కెంతకష్టమునచ్చినది! దుం

డిరావును గండాబిల్లును నేకకాలముననే యురిదీయఁబడిరి. వామన భట్టును తుమిలించి రాణి వానిని రెండుసంవత్సరములు చెఱసాల నుంచెను. వికలాంగుఁడైన కృష్ణపంతునకుఁ బనిసేయనక్కఱలేకయే నెలకు నేఁబదిరూకలు జీవిత మేర్పఱచెను. రఘునాథ్మఁడగు బాజీ రావునకు నెలకు ముప్పదిరూకలు జీవిత మేర్పఱచి యొక యుద్యోగ మొసఁగెను. తరువాత నెనుకటియుద్ధములలో విశ్వాసవంతులగు వారికి బహుమానములు బిరుదులు నొసంగుచు శ్యామసుందరునకుఁ గొత్వాలుపని నొసంగెను. తరువాత వివాహములుసేయ నిశ్చయించి దత్తును గమలయు సమానశాఖలోఁ జేరిన శూద్రులేయని తెలిసి శుభముహూర్తమున వారిపుత్రికను ముక్తను బ్రతిజ్ఞాసముద్రి మును ధైర్యమును తెప్పించే నీదిన జస్వంతరావునకు వివాహములు చేసెను. శ్యామసుందర దత్తామల్హార సామ్రాజ్యలక్ష్మిని నాఁటికి నేఁటు కన్నుల కఱవుదీర వీక్షించునప్పుడును శరీరము శరీరముతోఁ దాఁకి నిలుచునప్పుడును వానికంటె నామెయు నామెకంటె వఁడును ననుభవించిన యానందమును మస్తిష్కవ్యాపార పారీణులును నింపు జవ్వనమునుండి ప్రథమసంయోగము గలవారును నూహించు కొందురుగాక! అట్లు వివాహితులై కమలాశ్యామసుందరులు మహా నందముతోఁ బరకాలము సకల సౌఖ్యములు ననుభవించిరి.

సమాప్తము.

# హేమలత

## మొదటిపరిచ్ఛేదము.

ఒకనాఁటి సూర్యాస్తమయ సమయమున శరీరమునందంతట భస్మమునుఁ బూసికొని కాషాయాంబరములుఁ గట్టుకొనిన యొకమార్గస్థుఁడు యమునానదివైపునకు వచ్చుచుండెను. అతఁడు ఏగ్రామమునుండి వచ్చుచుండెనో యేగ్రామమునకుఁ బోవుచుండెనో యెఱిఁగిన వారెవ్వరును లేరు. మార్గమధ్యమున నొకరిద్ద ఱాతనిని బలుకరించిరి. కాని వానికతఁ డెట్టి ప్రత్యుత్తరమును నీయలేదు. అది వేసవికాల మగుటచేతను, సకలజంతు భయంకరముగా నామధ్యాహ్నమున గాడ్పువీచుటచేతను, నామనుష్యుఁడు మార్గాయాసము వలన డస్సియుండెను. ఆతని యాయాసమునుబట్టి దూరప్రయాణము నతఁడు చేసెనని నిశ్చయముగా జెప్పవచ్చును. అతఁడు రమారమి నలువది సంవత్సరములు వయస్సు గలిగియున్నను, నంత వయస్సుగల వానివలె గన్పడఁడు. ఆమనుష్యుఁడు పొడగరికాఁడు కాని కేవలము పొట్టియని చెప్పుటకు వీలులేదు. శరీరము చామనచాయఁ గలదియై యుండును. ఆయనయుజూచువారందఱు నతఁడు సుందరపురుషుఁడని యనకమానరు. లావుగానున్న శరీరమునం దాపాదమస్తకము వఱకును భస్మమలఁదఁబడి యుండుటచేతను మెడలో యజ్ఞోపవీతము వక్షమువాటునుండి కనఁబడకుండుటచేతను, నతఁడు జాతిమనుష్యుఁడో లెక్కింపకొనుట దుర్లభముకాని, యాతఁడుత్తరహిందూస్థానవాస్త

వ్యాడనియు నందుబ్రహ్మక్షత్రియవైశ్యజాతులలో నొకజాతివాడని యుమాత్రమూహింపరచ్చును. తీవ్రమైన సూర్యతాపమువలన బయలు వెడలి చెమ్మటచేత శరీరమునం దలదుకొన్న భస్మ మక్కడక్కడ కరగిపోయి యతని సహజకోమలమైన శరీరమును జూపుచుండెను. గడ్డమును జడలును గతడపు యోగియని చెప్పుచున్నవి. కాని చక్కగా నవి ప్రకటగతపటచేత నూతనముగా నాశ్రమస్వీకారము నొనగ్పుపట్లు చూపగగి గిహింతురు. భగ్నభగ్నమని కాలుగాలు చుండినను, నెండవేడిమిచే శిరస్సు మాడుచుండినను, గతడపు పాదరక్షలుకాని గొడుగుకాని ధరింపకయే దినమంతయుఁ బ్రయాణము జేసెను. బైరాగులు నగ్నిహోత్రపు కట్టపాల, యతనిదగ్గఅనుండెనుగాని యోగిజనుల కత్యంతప్రియముగు గంజాయియుఁ జలుమును నందు లేవు. యమునానదీతీరమునకరగ్న మన్నురాపుర సమీపమునఁ కతఁడు నాలుగుగడియలపొద్దువేళ వచ్చిరఁ నేమికారణముననో పట్టణమునఁ బ్రవేశింపక కోసుదూరమున నున్న మామిడితోటలో దాఁగియుండి సూర్యాస్తమయమయినతోడనే యాస్థలమును విడిచి చీఁకటికాలమగుటచేత నొసలకంటఁబడకుండ యమునాతీరమునకుఁ బోవుచుండెను. నదీతీరమునఁ జేరినతోడనే చంకనున్న కట్టపాల నొకమూలఁ బడవైచి కాలుసేతులు జన్నీటఁ గడిగి మొగమ్మైము నానిర్మలోదకములఁ జల్లుకొని నాలుగుపుడిసిళ్ళ నీళ్ళుత్రాగి యచ్చట నిసుకతిన్నెపైనించుక శయనించెను. అప్పుడు యమునాజలబిందువులతోఁ గూడ మలయమారుత మరుదెంచి యాప్తమిత్రుఁడు వచ్చి మోదఁ జేయువైచి తట్టినట్టు గమమార్గాయాసము నొందియున్న యాతని శరీరమును స్పృశించి యాయాసము సవనయించెను. అతఁడును సకలజనసులభమైన యీదృవదత్తసౌఖ్యముచేత పరవశత్వమునొంది కనులు మూసికొని హాయిహాయి యని కొన్ని నిమిషములవఱకునుఁదనకష్టము

లనెల్ల మఱచిపోయెను. అసమయమునం దాకాశమున ననంతకోటి నక్షత్రములు మిరుమిట్లుగొలుపు మని జ్యోతులవలె బ్రకాశించుచుం డెను. అదినిర్జనస్థలమగుటచే నిలకోడి, చిమ్మట, మొలగజంతు వులు రోదతప్ప మఱియొకధ్వని యేమియు లేదు. నిశ్శబ్దముగనున్న యాస్థలమునందు శయనించినతోడనే యతనికి గన పూర్వవృత్తాం తము జ్ఞప్తికినచ్చి నానిని విచారమునందుముంచెను. వెంట నేయనుకుం "హాడ్డై నమా! ఎంతకష్టము గలుగఁజేసితివి. అహా! ఏమి తుంటకలచా గ్గస్యము. ఈమహాస్మృతీయపరిభుత్వ మెన్నఁడైన నశించునా" యని తనలోఁదానను చుకొనుచు వశముగాక వచ్చిన బాష్పజలమును దుడు చుకొని యాకాశమువంకఁ జూచునప్పటికిఁ జన్నమబ్బు కనఁబడెను. అది క్రిమక్రిమముగా గొప్పదై యాకసమునంతనునాక్రమించుకొను టచేతను, దానితో గాలిదుమారము వచ్చుటచేతను వర్షమువచ్చునని యోజించి యిసుకతిన్నె మీఁదఁ బవ్వళించిన యీయోగి యెచటతల దాఁచుకొందునాయని చింతింప నారంభించెను. కొంచెమాలోచించు కొనునప్పటికిఁ దాను బగలుచాఁగికొన్న మామిడితోఁపునకును నదికిని మధ్యనున్న పాడుదేవాలయ మాతనికి జ్ఞప్తికిరాఁగా నటకుఁబోవఁ బ్రయాణమయ్యెను. ఆదేవాలయమునకును నదీతీరమునకును గొన్ని గజముల దూరముమాత్రమే యుండుటచేత నీమనుష్యుఁడు త్వరితము గా నడిచి గుడివైపునకు వెళ్లెను. కాని యంతకుముందే చినుకులారం భమై యెండచేఁగాఁగియున్న యోగిశరీరమును వడఁకునట్లుచేసి మూత సి వస్త్రములఁ దడిపెను. బట్టతడుపుజల్లువాన కురియునప్పటికి మన బాటసారి దేవాలయపు ముంగిలిభాగమునకు నడచెను.

ఆదేవాలయము మనము వ్రాయుచున్న యీకాలమునాఁటికి శిథిలావస్థనొందినను పూర్వకాలమునందుఁ గొన్నిదినములు నతవశ యందుండెను. క్రీస్తుశకము 1016 వ సంవత్సరమునందు గుజనీమహా

మ్మదు హిందూదేశముపై దండెత్తి జగత్ప్రసిద్ధపుణ్యక్షేత్ర మగు మధురానగరమునందలి దేవాలయమును దోచికొనిస్వామివిగ్రహమును స్వహస్తములతో పెకలించి జేనాలయమున్నట్లు భూమితోపట్టము చేసెను. ఈదేవాలయమూరుబయటనుండుటచేతమ్లేచ్ఛులిభపుస్వయ ముగా నాశనము చేయలేకపోయిరిగాని యస్థులు విగ్రహానికి మొద ర్చియుండుటచేతనన్నంతకాలముమెదామునసించిరి. అనాటి నుండియు నాకోవెల లేలావిగ్రహశూన్యమయ్యు నిప్పుడప్పు డర్ధ రాత్రిములయందు మనుష్యవిగ్రహములతో గూడియుండుటగలదు. మూరదేశ నివాసములను చేయుచున్న భాటసారులను, వ్యవసంతు లను వణిజులను దోచికొని స్త్రీలను బెఱబట్టి స్వచ్ఛందవిహారము నేయు దుర్నీతిపరులగు దోపులకును దురాచారులకును నాదేవాలయము శరణ్యంబై యుండెను. అందుచేత దీపములు పెట్టినతరువాతమధురా నగరవాస్తవ్యులెవ్వరు నాదేవాలయాభ్యంతరము కరుగరు. అరిగినవారు పాయములేకపోరు. ఒకనాడు శవవహనమైనసుగ్గులుకడబడుటవలనను నింకొకనాడు మనుష్యులు ధరించు కొన్ని వస్త్రములును శిలుమును గన్పడుటవలనను జనులాదేవాలయముకు బొత్తుగా వచ్చుటమానిరి. ఈపట్టణదేశములకు నలుదెసలను దట్టముగనున్న వృక్షములు పెట్టనికోటవలె నుండుటంబట్టి చోరులకు సదుపాయ మెక్కువగ నుండెను. ఆకోవెలయమునందుఁ బూర్వము శాంత్యమైన మురళీనాద మొనర్చుచుఁ గాయకులహింపడగలపై నాట్యములసలుపు శ్రీకృష్ణుని విగ్రహముం డైనని పట్టణమునఁగల వృద్ధులప్పుడప్పు డాస్థలమును జూచునప్పు డనుకొనుచుండురు. తురుష్కులు చేసిన నాశనమునకుఁదోడు కాలము గూడ దేవాలయ ప్రాకారమును నాశనదేవతలు చేసెను. మన మిప్పుడు వర్ణించెడు కాలమునాఁటికి ముఖాలయమొకటి తక్క మఱే యేదియులేదు. గర్భాలయము సహజముగా నంధకారబంధురమై

యుండెను. నాటిరేయి మేఘములచే గుడియందుఁ జీకటి పది రెట్లధికముగ నుండెను. మర తెరువరు తడిసిన వస్త్రములు నారఁ గట్టి కట్టపాలయందున్న పొడిబట్టను దీసి కప్పుకొని మహోగ్రమహా వలె భయంకరముగా నున్న యా దేవళము బ్రవేశింప జంకుచుఁ జలిబాధ కోర్వఁజాలక లోనఁబొరఁబడి తప్పటడుగు లిడుచుఁ గొంత దూరముపోయి పూర్వము విగ్రహమున్నపట్టి యున్నతస్థలమునఁగూ ర్చుండెను. అతఁడక్కడఁగూర్చుండి తన పూర్వాశ్రమ సంబంధమగు దుఃఖాలోచన సముద్రము మున్నగ్గిన పరవశత్వము జెందియుండ నాసర్గనపరిదేశము సతనికి మనుష్యుల యలికిడి వినఁబడి యాతనిఁ జింతాసమాధినుండి మేలుకొలిపెను. నిర్మానుష్యపరిదేశమున సహుల యలుకు డగుట కతఁడాశ్చర్యపడి యది సిజమా యబద్ధమా యని వితర్కించుచుండఁగా నిర్దయమనుష్యులు చీకటియగ్గిదుఁదళతళమెఱు యుచున్న ఖడ్గములు హస్తములధరియించి గుమ్మికుమ్మడఁబనిలువఁబడిరి. లప్పటికి నవ్వ మాగిపోయినందున వారి దేహము లంతగా జడిసి యుండలేదు. చేతులనున్న ఖడ్గములను గోడకుఁ జేరవైచి గుమ్మికు మ్మడఁబనిలచి దేహములను దుమ్ముచుక్కానుచు వారొకరితో నొకరు మాటలాడక యెవరినిమి త్తమో నిరీక్షించుచుండిరి. ఇట్లుకొంతసేపు చూచి వారెరవురు లోనఁబ్రవేశించిరి. అందొకఁడుమహారాష్ట్రుఁడు; రెండవవాఁడు తురుష్కుఁడు. తురుష్కుఁడు దీర్ఘకాయముతోను, దూలములవలెనున్న భుజద్వయముతోను గుండెలను దాఁకుచున్న నల్లనిగడ్డముతోడను జూచువారికంటఁబడు భయమును గల్గించుచుం డెను. భయంకరమైన యాకృతి ముఖవలోకనము, జేసెడువారంతటి దయయనునది దనియందులేదని నిశ్చయముగఁ జెప్పఁగలరు. మహా రాష్ట్రుఁడు తొంచెము గొప్పకుటుంబమునం దుద్భవించినను గాలవశ ముచ ధనాదులు గోలుపోయి దురాచారుల స్నేహముఁజేసి దౌర్జన్య

ములందారితేఱెను గాని ముఖవిలాసముజూడఁ గొంచెము జాలిగల వాఁడనితోఁచును. అయిననుఁ దొంగతనము మనుష్యనధ మొసలను దుష్కార్యములనాచరించునెడ జంకును సందేహమును నిరువురకును లేవు. అదివఱకు గోడలకుఁ జేర్చివైచిన ఖడ్గముల నొరలలోనుంచి వారు దేవళము మునుముందఱఁగూర్చుండి యేదోయోజింపుచుండిరి. అంతమహామ్మదీయుఁడు మహారాష్ట్రనిఁజూచి యిట్లనియె.

సందా! బాలాజ్ యింకనురాకుండుటకు నేమి కారణము? అతనినిమార్గమునం దెవరైనఁ బట్టుకొనియుందురా?

సందు—గులామ్లీ! నీకింత వెట్టియెందుకు? మనబాలాజ్ యిదినఱకెన్నఁడైన నొకరిచేతఁ జిక్కినా? అతఁడు దేవాంతకుఁడని యెఱుఁగవా?

గులా—అవును! నేనెఱుఁగుదును. అందుచేతనేమనకీవఱకెన్నఁడును జక్కివ ర్తినలన భయము లేదు. మనరహస్యముబయలుపడలేదు.

సందు—మనచేతనీకార్యములఁ జేయించుచున్నరహిమాన్ ఖాసలాయుద్దీనుచక్కివ ర్తికడ గొప్ప యుద్యోగమునందుండఁగా మనకు నెవరిభయమును గలుగదు. అతఁడు సుఖవంతుఁడగుఁగాక!

గులా—మొన్నటిరాత్రి స్త్రీలను దోచుకొన్నప్పుడుదొరకిన సగిలలో నెన్నవవంతు మనము తీసికొనునట్లు పరిభవుగా రేర్పఱచినారు?

సందు—ఎంతయిచ్చిన సంతే మనమును బుచ్చుకొందము.

గులా—అదిసరే. కాని యాదినమున మనుష్యులను నఱికినట్లు నీవిదివఱకెప్పుడు నఱికియుండలేదు. ఒక దెబ్బకు రెండుతునకలుగదా! వహవ్వా! శభాబాస్! అటువంటి యేటు మఱిదొరకదు.

సందు—అడియొక్క లెక్కా? నెలదినములకిందటఁబ్రయాగలో యాత్రికవరుగఁజేరిన యోషధ్రీలను దోచుకొన్నపుడు

దయాదాక్షిణ్యములులేక స్త్రీలను శిశువులనుగూడ నటికివేసినాను. నాఁడు నీవున్నూడలేదా?

అని వీరిరువురు సంభాషించుకొనుచుండఁగ బోతెవిగ్రహమువలె నాలయమధ్యమున సుఖాసీనుఁడైయున్న మనబాటసారి భయముచే గడగడవడంకుచు నేమియుఁ జేయలేకయుండెను. వారిసంభాషణము నుబట్టి వారు మనుష్యహంతకులని యతఁడు తెలిసికొనెను. వారిదివఱ కతనినిజూడక తమరహస్యముల బయలుపఱచుకొనుచుండిరి. అప్పుడు నందుఁడు కొంచెము గంభాయి పీల్చవలెనని కోరి సంచిలో నున్న చెకుముకిరాతిని నినుపముక్కను దీసి వానిరాపిడిచే నగ్నిని సృష్టించి చిలుములో గంభాయిమాకును బొగాకునునైచి యందు నిప్పంటించి తాను నాలుగు గుక్కలను దాగి గులామున కందిచ్చెను. ఈనిప్పు వెలుతురున గులాము మనుష్యఁడాలయమున నున్నట్లు జాడగట్టి తన యనుమానమును నందుని చెవిలోనైచెను. సహజలక్షణమైన కౌర్యములకు గంజాయిమత్తు తోడ్పడ, వెంటనే నందుఁడుత్రోచుపాము వలె లేచి మన బాటసారియున్నవైపున కరుగుచుండఁగా గులామాతనిని వెంబడించెను. అదివఱకే భయకంపితుఁడైన మనతెరువరి యీదురాత్ములు తనవైపు వచ్చుచుండుటఁజూచి కెవ్వునఁగేకవిచి స్మృతితెఱుఁగక తన యున్నస్థలమునుండి కిందఁబడెను. అతనిఁజూచి నందుఁడును గులాము నాశ్చర్యపడి యొండొరులతో నిట్లు సంభాషించిరి.

నందు—అరే! అన్నయ్యా! ఏవఁడురావీఁడు?

గులా—ఎవఁడో మనమాటలువిని మనగుట్టుఁబైటఁబెట్టఁబలంచినదొంగ.

నందు—ఈభండాలు నిప్పు డేమి చేయుదము? ఏదీ కత్తి యీలాగున తే.

గులా—కి త్తి త్తో గొట్టవద్దు. ఈలాగునఁ జేయుదము. (అని చెవిలో రహస్యముగాఁ జెప్పెను.)

అట్లేరువుకుఁ గూడఁబలుకుకొనినిస్పృహాహృదయుఁడై యున్న యాదీపునినోట గుడ్డలఁగుక్కి శిరస్సునొకరును బాదములొకరును బట్టుకొని మోసికొనిపోయి యతఁడు గిజగిజ తన్నుకొనుచున్నను వదలక నదీతీరముఁజేరి లోతునీటందిగి, చావు ముండకొండెక, యని వాని నందుఁ బాఱవైచిరి. తరువాత వారేరువుకు నాలయముసకు వచ్చి యాతని కష్టపాలను వెదకి యందుండి కొన్నినస్తువులను సంగ్రహించి తమప్రియమిత్రుఁడైన బాలాజి గూడని నిశ్చయించుకొని యథేచ్ఛం జనిరి.

---

## రెండవ పరిచ్ఛేదము.

ఆగ్రామమునకు రామారమి పదునైదుకోశముల దూరమున "పాలి" యను చిన్నగ్రామము కలదు. తత్పరిసరమున నున్నమండలమునకు దానిని ముఖ్యపట్టణముగ నొనర్చి యందొక ప్రతినిధినే ర్పఱచి యాతనికి సర్వస్వతంత్రాధికారమిచ్చి చక్రవర్తియగు ఇల్లాయుద్దీను పరిపాలన మొనరుచుండెను. పాలిసర్దారున క్రమమయంబున రహిమానుఖాన్ ఖిల్లాదారుగ నుండెను. అతఁడు మొదట పారసీకదేశమునుండి వచ్చిన బానిసవాఁడయ్యుఁ దనస్తోత్రపాత్రనైపుణ్యమునఁ దురాచారసంపత్తి చేతనో యల్లాయుద్దీనుచక్రవర్తి కాప్తవర్గములోనివాఁడై నానాఁటికి నున్నతపదవుల నొందుచుఁ దుదకు నీయధికారమునొందెను. ఈతఁ డీనూతనపదవినొంది యివ్వటికి మూఁడుసంవత్సరములైనది. అధికారప్రాప్తియైనదిమొద లాతఁడు

గరోవ్వన్నత్తుడై రాజోద్యోగస్థుల నందఱ సగౌరవంబుతోఁ జూచుచు నిజాధికారమునకు లోఁబడిన ప్రజల ననేకకష్టముల పాలు చేసిసజనవిరోధియై యుండుటయేగాక యంతఃపురస్త్రీలను జెఱపట్టుటయు దురాచారులచే దొంగతనములు జేయించుటయు లోనగు దుష్కార్యకారుఁడయ్యుఁడై యఁట రాజ్ఞియు మంత్రియు మత్తుఁడై స్త్రీజనమధ్యంబునఁ గాలము బుచ్చుచుండెను. అది చిన్నగాఁ మనుటచే నచ్చట నున్నయుద్యోగస్థులలోనెల్ల ఘనుఁడగా గే మహోన్నత పదవినున్న కారణమున జన సామాన్య మాతని నవాబని చెప్పుకొనుచు నతని కటాక్షపాత్రు లగుటకు యత్నించు చుండురు. వెయ్యేల! చుఁడతరమైన భూమియొక్కపరిపాలనచే బ్రజలు మలమల మాఁడుచు నన్నవస్త్రములకు దూరులై యాకస్మికమరణ మెదురుచూచుచు సాధ్యమగునేని తామె యాతనిఁ దురుముట్టింపఁ దలంచుచుండిరి. ఈతఁడన్యాయతత్పరులగు హిందువులకె కాక సదాచారపరాయణు లగుమహమ్మదీయులకు ననిష్టుఁడుగ నుండెను.

క్రీ. శ॥ 1301 వ సం॥ రము వేసవికాలమున నొకనాఁటి మధ్యాహ్నము నదుగురుమనుష్య లశ్వారోహణమొనర్చి పాలిగ్రామ సమీపమునకు వచ్చుచుండిరి. అందు ధనశతురంగమునెక్కి మన్మథునివలె లావణ్యనిధియైన యొక రాజపుత్రకుమారుఁడు సేనానాయకుఁడై తోడివారలను దన మృదుమధుర వాక్యములచే హెచ్చరించుచు నెండతాపమున నున్నారనుచు వచ్చుచుండెను. మనసింగు రమారమి యిరువదియైదు సంవత్సరముల వయస్సుగలిగి మూర్తీభవించిన పూర్ణయౌవనమువలె సర్వాంగసౌష్ఠవముతోడను నిరంతరమందహాస విలసితమైన మొగముతోడను, విశాలవక్షస్థలముతోడను జూచువా రెల్లరు మెచ్చునట్లుండెను. అతని ధవళాశ్వముమీఁదఁ బాగసీక దేశపుజీను వేయఁబడియుండెను. చలువచేసిన తెల్లనిపరాయిదొడిగిలొని

విశాలమై జరీపట్టుతోఁ దలతలమని సూర్యకాంతిచే మెఱయుతలపా
గను ధరించి, నిగనిగకాంతులను గ్రిక్కుచున్న నల్లమొహమా లంగ
కకచ్ఛాడిగి, నడుమువఱకాతోఁ బిగించి, పైనున్న కాళ్ళాగోచాను నెం
డకిడ్డముగ మీఁదనైచుకొని గుఱ్ఱమును మాటిమాటికిఁ బబుకతోఁ
బెదరించుచుఁ బ్రయాణమునేయుచుండెను. తక్కినయకులు శిగోభూష
ణుండును, దనయేలికయు, భక్తూరుగాజ్యసంతోషపడను నగుభీమ
సింగుకు మదనసింగు శాలుఁడయ్యు నాంతరంగికుఁడగుటచేస్వామికా
ర్యనిర్వహణముకై యప్పుడాగ్రామగరమురాగాంతరమునసించు
చున్న చక్రివర్తియొద్దకుఁ బోయి తన ప్రభువు పంపినసందేశమును
దృష్టికరముగ నిర్వర్తించి చక్రివర్తిదయసంపాదించి తిరిగి చిత్తూరున
కతఁడు వోవుచుండెను. అలాయుద్ధి నతనితోఁగూడ నాజరుజంగను
నతని నిచ్చి పాలిగాముమువఱకు మదనసింగునకు సహాయమొనర్ప
వలసినదని పంపెను. నాజరుజంగు హిందూస్థాననివాసులగు మహమ్మ
దీయులలోఁ బ్రఖ్యాతిగన్న వంశభూతుఁడై గుణములచేఁ దనవంశ
మునకుఁ గీర్తిఁ దెచ్చుచుండెను. చక్రివర్తికాతనియందుఁ గొంత
నమ్మకము గలదు. మదనసింగు నాజరుజంగును సహజసద్గుణ సంప
న్నులు గనుక నాగాగ్రిగరమురం దున్నప్పు డిరువురకు స్నేహమ
య్యెను. అట్లిర్వఱును బయలుదేరి పాలిగాముసకు వచ్చుచుండఁగా
మార్గమధ్యమున బండిపోటుదొంగలసంఘ మొకటి వారిపైఁబడ
శౌర్యరాసియగు మదనసింగు నాజరుసహాయమున దొంగలనందఱఁ
బాఱఁదోలి యందనేకులవధించెను. స్వభావసిద్ధముగ నతఁడు మోటు
చొరవయుఁ దెగువయుఁగల శరీరలక్ష్యము లేని సాహసుఁ డగుటచే
సంపూర్ణ జయమునొందినను మెడమీఁదఁ జటికెనవ్రేలుపొడుగుగల
గాయము నొందవలసి వచ్చెను. ఎండవేడిమిచేతను, గాయపుమంట
చేతను, దాళ్ళజాలక రెండుమూఁడుపర్యాయము లతఁడు మూర్ఛిల్లసి

ద్ధముగ నుండి వెంటనే తెలివిదెచ్చుకొని కష్టముమీఁదఁ బ్రిమూణ మెుసర్చుచుండెను. ఏకధారగ స్రవించుచుఁ జూపఱకుఁ గనులు మిఱు మిట్టుగొలుపుచక్కముచే నతని యంగకాలన్నియుఁ జడిసి శరీరమున కంబుకొనిపోయి మిగుల బాధకరముగ నుండెను. మరణసింహముతోఁ జిత్తూరునుండి వచ్చిన సేవకు లేవురును భయకంపితులై నోటమాట లేక హృదయస్థితవిచారమును నేత్రబాష్పములవలనఁ దెలియఁజేయు చుండిరి. స్వల్పకాలపరిచయుఁడైనను నాజరుజంగు తన మిత్రుని యవస్థకు మిగులఁ గుందుచు నతనికి ధైర్యముఁ గలిగించుటకు బహు విధప్రయత్నంబులు సలిపెఁగాని యవియెల్ల వ్యర్థములయ్యెను. కొంత సేపు నిశ్శబ్దముగ నయ్యశ్వికులు నడచిరికాని తుదకు నాజరుజంగు రసపుత్రికుమారుఁ బలుకరించె. "నాలుగుగడియ లోపిక గలిగి యుండుము. గ్రామసమీపమునకు వచ్చినారము. అచ్చెట్లచాటున నున్నదే పాలిగ్రామము" అని హెచ్చరించి కొంచెము మంచితీర్థ మతనికిఁ దావనిప్పించె. నీరుత్రాగి కేవడేతి రసపుత్రుఁడు ధైర్యమును బూని గుఱ్ఱమునై గూర్చుండఁగా మరల నాజరుజంగిట్లనియె. "ఈ గ్రామమున మాబంధువుఁడును జక్రవర్తికిఁ బరమాప్తుఁడునైన రహీమానుఖానున్నవాఁడు. మనకు నమస్తోపచారములు నతఁడుచేయును." ఈమాటలతరువాత నిశ్శబ్దముగా వారందఱు నడచునప్పటికి గ్రామ మువారియెదుట ననతిదూరమునఁ గనఁబడెను. ఈయశ్వికులు గ్రామ సమీపమున కరుగుట, ఖానుయొక్క సేవకులు కోటబురుజులమీఁద నుండి దూరమునసే చూచి రహీమానుఖానున కెఱిఁగింప నతఁడును సముచితవస్త్రములు ధరించి వారినెదుర్కొని సగౌరవముగ నాదరించి మదనసింగుయొక్క దురవస్థనుజూచి గాయమునుమాన్పు మంగలి వానికై వర్తమానముసంపెనుగాని యతఁడూరలేనందునఁ గొంచెము విచారించి ఖాను నాజరుజంగుతో నిట్లనియె. "తమ్ముఁడా! మంగలి

వాడు లేడని మనము విచారింప నక్కఱలేదు. ఆవల మఠమున నొకవృద్ధుడగు బావాజీకలడు. ఆతడు డంభుడైనను గాయములను గడుసుగాసుగ శాగుచేయును. ఈతని నటకడ దిసికొని పొండు" అని చెప్పి తన సేవకులలో నొకనిని మరిమును బంపును. పరమసింగరు మెల్లమెల్లగా మరిమునకడ దీసికొనిపోవుటకు రాత్రినాలుగుఘడియలు కాలమైనది. బావాజీయును సాయంకాలాన్నహ్నికములను దీర్చుకొని భోజనముచేసి పండుకొనుటకు సిద్ధముగనుండెను. ఖానుచే నడపబడిన పరివారము ద్వారమునకండి ఖానయొక్క సేవకుడు బావాజీమహారాజ్, అని కేకలువేసి తలుపుతట్టెను. బావాజీ యాతని కంఠధ్వని నాకవాటమట్టి తడకడ కతడెవరినో గాయపడినవారిని దోడుకొనినచ్చెనని యెంచి తన పిక్కను బన్నళించిన మనుమరాలిని మెల్లగ డేతితోడిట్టి "హేమలతా! హేమలత! తలుపుదీయుమమ్మా" యని పిలిచెను. సాధుశీలయు నవనీతహృదయయు నగు హేమలత తనపితామహుడు పిలిచినంతటనే లేచి తన్నతడు పిలిచిన కారణ మడిగి విచారభారముచే గనులు నులిమికొనుచు నతిదీర్ఘమగు వేణీభరమువీడి పిక్కలపైబడ మెల్లమెల్లగ దలుపుదీసెను. లఘుడు రాజసేవకులవలన వేయబడిన కాగడాలవెలుతురున హేమలత ముఖము సంపూర్ణశరత్కాలచంద్రిమండలమువలె ముద్దులమూటగట్టుమండుటచే నొకనిమిషమువఱకును వారంతయు నిశ్చేష్టులై మరనసింగయొక్క యవస్థను మఱచి యనిమిషత్వమొందిరి యామె సౌందర్యము. వారి యాశ్చర్యమొక కొంతతగ్గువఱ కామె తాత డగ్గఱకుబోయెను. అంతట సేవకులు వృద్ధునిచేత దమ రాకకుగారణ మెఱిగించి స్మృతియొందగకయున్న రాజపుత్రుని జూపిరి. వృద్ధుడును వానికిట్టి పిక్కగదిలో నొకమంచము వేయించి పూర్ణాంధుడు గనుక గాయమును దనహస్తముతోడజడవి "యిదిదిట్టమైనగాయమే.

అయిసను రామదేవునిజయచే నాకిది సాధ్య మగునని తోఁచు చున్నది. మీరందఱు నావలకుఁ బొండు. ఒకగుమాత్రి మిచటనుం డుఁడని చెప్పి వారిసంజ్ఞ నవల కంపకముండే యంభుడయ్యు నేత్రము లున్నవానికంటె నేర్పుగ గాయమునుగట్టి దానిపై నొకప ట్టిక నై చెను. అంతవార్ధకముఁ గతనికిఁ గల యోపికకును సపారపి జ్ఞకును సంతసు నాశ్చర్యపడి కన్నులున్నపు డెంతనేర్పరియైయుం డునో యని యోడఁప నాలంగించిరి. తరువాత వారిపరివార ముల నొక్కనిఁ దక్కఁ దక్కినవారలసంజ్ఞ నావలకంపి పృథ్వుఁడు మనుమరాలిం జూచి "అమ్మాయి! పొగిస్తువోయినది పంపుకొన" మని చెప్పెను కాని యెందుచేతనో హేమలతకు నిద్రిరాకుండుటచే "దాదా! ఈయన యన్నను నేను గొంతవఱకుఁ గనిపెట్టి యుండెదను. పెద్దవాఁడవు నీవు నిద్రిపొమ్ము నే నిదివఱకు నిద్రి పోయినానని పిత్యుత్తరమిచ్చి తానామంచమున్నఁ గూర్చుండి మదన సింగు లక్షణములఁ జూచుచుండెను. యోగియు మదనసింగుయొక్క యుచితనివలన నతఁడుత్తమ రసపుత్రవంశస్థుఁడని యెఱింగి గాయ ముతగిలినకారణ మడిగి తెలిసికొనివిమ్మట నిద్రిపోయెను. రసపుత్రుఁ డును సుఖముగఁ గొంతవఱకు నిద్రించెను. హేమలత యతని మంచ ముదగ్గఱఁగూర్చుండి తెప్పవాల్పక చూచుచుండెను. హేమలత య సమానరూపలావణ్యములయం దాకాలపుస్త్రీలలో నెల్ల శిరోరత్నమై యుండెనని చెప్పుటకు సందియములేదు. నిరంతరము నామెను బాయ కుండు సద్గుణములుతక్క దదితరభూషణములామెకడలేవు. ఆకర్ణాం తవిశాలనేత్రములును, దొండపండువలె సహజారుణ్యములగల మోవి యు వంకరతిరిగి విండ్లవలెనున్న కొప్పమును, నిరంతరమందహాస మును, నామె ముఖారవిందలావణ్యమున బరిపూర్ణత నొందించెను. ఆమెమితోమహాఁడాగ్రామము వచ్చినప్పుఁ బాలికగ నుండుటచే

శుక్లపక్షచంద్రిమండలమువలె దినదినపరివర్ధనుశీలమగు నామెరూప మునుజూచి తత్పురవాసు లామెయెడ ననురాగపరమేతులయిరి. ఆమె రాజవీధిని బోవుతరి తేరిపాతి యామెను గన్గొనని బాటసారులును, దిక్కంరమునఁబుష్పహారములు వేయని పూలవర్తకులును, నామెకొఱ కుఁ జక్కిపెట్టని కోమటులును లేరు. కాని యీ జగన్మోహనాకార ము పరిజన కనేకులకు విచారకారణమయి యుండెను. ఇంతసౌందర్య విలాసవతియగు కన్య యేమహారాజు గర్భమునైన నునుచుకొనక నిరు పేదియయిన జాత్యంధుని మనుమరాలయి పుట్టి సామాన్య స్త్రీ వలె పాటుపడవలసివచ్చెను గదా యని జనులందఱు విచార మొందుచుం దురు. కొందఱాకులకు వన్నెదెచ్చు నామె పరిశ్రమహస్తములతో భావిసీరు తోడుసపు డామెవేళ్ళుకంది నొప్పులెత్తుటఁజూచిన స్త్రీలం దఱు నొక్కమారు కంటఁదడిపెట్టుకొని యీమె నేపనిని జేయనీయక తామె యామెకయి సకలకార్యములను జేయుచుండురు. ఈమెసంప్రా ప్తయౌవనయైనదిమొద లామెతాత యామెను వీధిలోని కరుగవల దనియు, దురాత్ములదృష్టిని బడవలదనియుఁ బలుమాఱులు చెప్పు చుండుటఁబట్టి మునుపటివలె నిలువెడలక గృహమునకే యుండుట కారంభించెను. అంధుఁడయిన పితామహుని పరిచర్యయం దతిశ్రద్ధ గలిగి యతని కామె సమస్తోపచారములు విసుగక చేయుచుండును. అందుచేతనే నిదాఘాంగ మగునేని తాతకనారోగ్యమగునని యతని నిశ్చింపుచ్చి యీమె రోగిమంచముకొద్దఁగూర్చుండెను. అప్పుడు రెండు జాములరాత్రియైనది. మదనసింగును గాఢనిద్రాసక్తుఁడై నఱుమ "ఓరి! దురాత్ములార! రండిరండి మీ ప్రాణము లపహరింపక మా ననుసుఁడీ!" యని రెండుసారులు పలవరించెను. ఒకపర్యాయముసేచి దాహముతాళ్కి యొత్తిగిలి పండుకొన్నప్పుడు మనుష్యావతారము ధరించిన సౌందర్యదేవతవలెఁ గట్టెదుట నిలిచి తనకు దాహమొసంగి

న కాంతారాత్మమును గన్నెత్తి చూచి మఱల నిద్రింపోయెను. హేమ లత యాతని ముఖారవిందమున సంకురించునప్పు తాను శుశ్రూషవ్వ వచ్చు, వాని శరీరమునఁ జెమ్మటపట్టునెడఁ దనశరీరమునఁ జెమట పట్టువఱకును విసనకఱ్ఱతోవిసరుచు గాయమువలన రాచకొమరుఁడు బాధపడునెడఁ దానెంతయు విచారపడుచు నతఁడు జ్వరపీడితుఁడగువేళ, తాతనులేపి యౌషధి మొసఁగుచు నతనితో సమస్త బాధలఁ దాను బడుచు సకలోపచారములఁ జేయుచుండెను. మదనసింగుయొక్కమనోహరాకారమును జూచుటాదిగ హేమలత కదినఁటకెన్నఁడును జనింపనిదియు నిట్టిదని నిరూపింపరానిదియు నగు నొకానొకమనోవికార ముదయించెను. దానితో బాలికకు రాచకొమరునియందు గనురాగముప్పతిల్లెను. హృదయము గాఢముగ ఱతిల్లియపుత్రునియందుఁ దవులొక్కని మరల్చుకొండమని యయ్యబల ప్రియత్నించిన మరలకయుండెను. అందుచే రాచకొమరుఁ డిచిరపరిచయుఁ డయినను, గుణ సముద్రుఁడై కడుసుందరుఁడగునీతని కింత బాల్యముఁన దింతకష్ట మేలసంప్రాప్తిం పఁజేసితివి దైవమా! ఈతఁడు నిరపాయుండయి బ్రదికి యెన్నఁడయిన బట్టఁగట్టునా" యని దైవము ననేకవిధంబులు వేఁడుకొనుచు నిష్టదేవతాప్రార్థన మొఱ్ఱుచు నామె చింతించుచుండెను. అప్పుడు రమారమి యొకజాముపొద్దుండుటచే కోడికూఁతలవలన యోగి మేలుకొని మనుమరాలిని బిలిచి "అమ్మా! నీవు రాత్రి యంతయు మేలుకొన్నావు. ఇఁక నేను గనిపెట్టుకొనియుండెదను. నీవు నిద్రింపుమ్ము" అని చెప్పి రోగిమంచముదగ్గఱకుఁబోయి యాతనినాడీ జూచి జ్వరమతి తీవ్రముగానుండుటచే మఱియొక కొత్తమందువేసి మనుమరాలిని నిద్రింపుచ్చి తా నొంటరిగఁ గూర్చుండెను.

అప్పుడు తనకు జరిగిన మహోపకారము జ్ఞప్తికిరా "ఆహాహా!

అలాయుద్దీను చక్రినర్తియొక్క కౌర్యము నన్నెంతవఱకుచెచ్చినది! భగవంతుఁడు దుర్మార్గులకుఁ దోడ్పడుట కలియుగ ధర్మము కదా? హా జలాలుద్దీను చక్రవర్తి! ఎంతమాన్పువు. అట్టి ధర్మశీలుఁ డగుపినతండ్రి నిజంపి సింహాసనమెక్కిన యలాయుద్దీనునకు నామీఁద దయ యెట్లుండును. ఇంతకు ద్వైవానుగ్రిహమేమో" యని యాత్మవిచారమొందు సప్పటికి రోగి దాహమధికమగుటవలన యోగితపతలంపుమాని దాహమిచ్చి శరీరముపైఁ జేయివైచి జ్వరముతగ్గెనదని యెఱిఁగి సంతోషించి రాచకుమారుఁడు జీవించునని నిశ్చయించుకొనెను. తరువాత నొంతసేపటికి కాకులుకూయ నుదయపర్వతశిఖర మలంకరించుచు సకల జనమిత్రుఁడగుసూర్యుఁ డుదయించి తన యరుణకాంతి దిగంత ములయందుఁ బర్వ బంగరుపూతవలె నలరు లోకమునిండ సమస్త పదార్థములపై వ్యాపింపఁజేసి వాని కపూర్వాలంకారి మొసంగెను. తన యాప్తమిత్రుని యవస్థ యెటులున్నదో యేమెఱుఁగఁగోరి సూర్యోదయపూర్వమునలేచి రహీమానుభానుపరిముఖులను లేపి తనవెంటఁ బెట్టుకొని వచ్చిన నాజరుజంగు తనమిత్రస్థితి యపాయమును దాటినదని సంతోషించెను కాని రహీమానుభానురోగి యోగక్షేమములఁ బరయక యవల పక్కగదిలోఁదలుపుచాటునఁ నిలునఁబడి యున్న హేమలతయొక్క యరుణపదపల్లవములఁ జూచి యాశ్చర్యపడి యా పక్కగదిఁ తనచిత్తమును నిలిపి, నాజరుజంగు మదనసింగులు తనతోఁ జెప్పుచున్న మాటల కసంబద్ధప్రత్యుత్తరంబుల నిచ్చుచు "నేను విన్న దానికిని నేఁడు చూచినదానికిని సరిపోయినది. నందుఁడు సమయము సకు లేకపోయెనుగద. అయిననేమి!" యని మనశ్శాంతి కలుగుమి వారితో "నాకీ దినమునఁ దల దిమ్ముగానున్నది. మీ రనుకొనుమా టలు నాకు వినఁబడుచుండుటలేదు." అని చెప్పెను. మదనసింగును నాజరుజంగును ఖానసాహెబుయొక్క ముఖలక్షణములు మాఱుట

యు నతం డసంబద్ధసంభాషణుం డగుటయు గ్రహించి కారణమూ హింపఁజాలక యూరకుండిరి. తరువాత నంగఱుఁ గోటకుఁ జనిరి.

## మూఁడవ పరిచరణము.

మదనసింగుసకుఁ గాయము తగిలిన మఱునాఁడు రహిమాను ఖానుఁ తనయంతఃపురమున నొకగదిలో దీర్ఘవిచారముఁ బొదివడుచుఁ గూర్చుండెను. అప్పుఁ డాతనియెదుట కిర్వురు సేవకులువచ్చి భయవినయములతోఁ వంగివంగి సలాములుచేసి కిట్లనిరి. అదిసంధ్యాసమయముగనుక కార్యాంతర మూహించుచున్న ఖాను వారిని గుర్తింపక "ఎవరువారు? "అని బిగ్గఱగనఱచిచూచి ఓహో! నందుఁడా! రెండనవాఁడెవఁడు? ఓరీ గులామల్లీ! మీరు సుఖముగా వచ్చినారా?, యని పలుకరించెను. అంతట నాసేవకద్వయము "ఏలినవారి కటాక్షమువలన మేమిరి గడియవఱకు సుఖముగానున్నాముస్వామీ" యని కంట నీరువెట్టుకొనఁ జొచ్చిరి. ఖానుసాహె బదరిపడి జరిగిన యావద్వృత్తాంత మెఱిఁగింపుమన వారిలోనందుఁ డిట్లని చెప్పసాగెను. మహాప్రభూ! ముందుగ నిన్నటివృత్తాంత మెఱిఁగించెదను. నిన్న నుదయ మెవరో పదుగురుమనుష్య లాగ్రామనగరమునుండి యెటకో బోవుచు మాకగపడిరి. భాగ్యవంతులగు బాటసారుల విడువవలదని యేలినవారిచ్చిన హుకుముపరికారము వారు ద్రవ్యవంతులవలె నుంటచే మే మిరువదిమైెదుగురము వారిపైఁ బడితిమి. తరువాత నేమి మనవిచేయుదును మహాప్రభూ! అం దొకసుందరుఁ డగురాజపుత్రుఁడు మాపైఁ బడి మాలోఁ దక్షణమే పండ్రెండుగురను స్వర్గమున కంపెను. మిగిలినవారాఱ్వురు గాయములఁజెంది మరణమునకు సిద్ధ

ముగ నున్నారు. కాని యారాజపుత్రికకు గాయము దిట్టముగఁ దగిలినది స్వామీ" యని చెప్పి కన్నీరు కాల్వలుగట్ట నేమ్మెచ్చు గద్గద స్వరముతో మఁ చాలాగాఁకూడ మృతినొందెను. మహాప్రభూ! యని గోడన మొరంపించెను. ఈవృత్తాంతము నవిస్తరముగ నాలకించిన తోడనే నా హేబునకు మహాకోపమును భయమును నాశ్చర్యమును నేక కాలమున జనియింప గడియదాక మాటాడలేక కొయ్యవలెనుండెను. తుదకు ధైర్యముఁ దెచ్చుకొని "యహా! యెంతపని చేసితిరి. కొంప మునిఁగినది. పాపముండకొడుకులు మీరొకకార్యము చక్కఁ జేయఁగలరా? అయ్యయ్యో! వారు చక్రవర్తికడకు రాయబార ముదెచ్చిన రాజపుత్రికుమారుఁడు మొదలగువారు. ఈగ్రామమున వారిప్పు డున్నారు. వారిలో మన నాజపుజంగుకూడ నున్నవాఁడు. నావిషయమై యతఁడు మొఱ్ఱఁగును. చక్రవర్తితో సంభాషింపకమానఁడు. హా మహాలాఅల్లీ! హా మహమ్మద్! ఈగండముగడచినయెడల నూఱుగురు శత్రులకు నన్నముఁ బెట్టించెదను. అని ధైర్యము వహలిపెఱికిస్వభావముగలవాఁడగుటచే నేవకులనిందింపఁదొడఁగెను. అప్పుడు గులామల్లి గడగడవణఁకుచుఁ జనయేలిక పాదములపైఁబడి మేమది యెఱుఁగక గోతిలోఁ బడినాము. మహాప్రభూ! మీగులాపు వాండ్రిని రక్షింపవలయు నని స్వామిని బ్రార్థించెను. తరువాత ధైర్యముఁదెచ్చుకొని ఖాను తదనంతరవృత్తాంతము నెఱిఁగింపుఁడని వారల నడుగ నందుఁడు నోట మాటాడక నొకసంచిని దెచ్చి యందుండి యొక కాగితములకట్టను బైటకుఁ దీసి, "మహాప్రభూ! ఇది యమునాతీరమున దేవాలయమువద్ద మాకొక యోగిదగ్గఱ లభించినది. వానిని గడతేర్చి యిది తెచ్చినాము. ఏలినవారు చిత్తగింపవలెను" అని చేతి కందించెను. ఆతఁడా కాగితముల నందుకొని దీపముఁదెప్పించి వానిని జక్కఁగఁ జదివి పరీక్షించినపు డంము మిగుల

రహస్య మగు కాగిత మొకటి కనబడుటచే విచారసహిత మగు భావముతోగము మందహాసముతో వికసించెను. నూతనముగ సంభవించిన యీకాగితముయందు దాను చక్కని కల్పిత కథ సంపాదించుకొనుట కాధారము కలిగినవి. అందుచే నానందపారవశ్యమున వెనుక చింత యుంచి గులాముకు భోజనమునకుం బొమ్మనిపంపి నందుని దూరముగ దీసికొని పోయి యిట్లు చెప్పం దొడంగెను. నందా! నీవు మిగుల విశ్వాసము గలవాడవు. నీతో నాకు రహస్యకార్య మొకటి కలదు. ఆకార్యముం జేసినయెడల నీచేలినిండ నరహాలు పోసెదను. ఈగ్రామమున నంగుం డగుమోహనస్వామి యనుసుంద రాంగిని నాకడకు నీవు మాయోపాయమునం సమ్మతితో తీసికొని రానలయును. దానిని వివాహమాడకున్న నేమి జీవింపజాలను. నీ నిమిత్తమయి నే నెదురుచూచుచుంటిని. అని చెప్పినతోడనే నందుం డులికిపడి శరీరము జల్లుమన "స్వామీ! ఆమె సద్గుణవంతురాలు. ముసలివాడగు మిగులమంచివాడు. జనుల కండఅకు నతనియందు భక్తిగలదు. అది నాకు సాధ్యమగునా" యని సందుమ తన యసమర్థత నెఱిగింపం గోపోద్దీపితుండై ప్రక్కనున్న ఖడ్గమును జేబూని విశ్వాసఘాతకుడా! నాసొమ్ముదిని నాకార్యమును జేయలేవా? ఇదిచేయవేని నీప్రాణము లిదక్కవుసుమీ" యనిబెదరింప మందుడగు నందుడు మ్లేచ్ఛుని పదములపైబడి దేవా! ఆగ్రహింపకుండు. నాప్రాణములలైన థారవోసి యీకార్యము సాధించెదను. గోవిందశాస్త్రియింట దాసియగు రాధవలన నీకార్య మగును. నెలలో సమకూర్చును." అని వాగ్దానము చేసినతరువాత దురుష్కుడు నందుని విడువ నతడు మృత్యుని ముఖమునుండి వెడలివట్లు సంతోషించుచు స్వామికార్యసాధనమం దుపాయములం బన్నందొడంగెను ఇదియిట్లుండ మదనసింగునకు గాయము నెమ్మదిగానున్నదని హేమ

లత యిష్టదేవతల కెల్ల ముడుపులుగట్టుము సంకోచించుచుండ నాజరుజంగు నమితానందభరితుడయి భగవంతునకు నమస్కరించెను. మదనసింగునకు నానాటి కారోగ్యము గలుగ నారంభించెను. రక్తక్షయమయినది గనుక నప్పటికి సిరసము గక్కు తక్కిన రోగమేదియుఁ గానరాకయ్యెను. ముసలివాని నేర్పుచే నరములకు బాము కలుగుచుండెను. తన ప్రియమిత్రుఁడారోగ్యస్నానమొనర్చుటకు నాజరుజంగా గ్నిముఁబాసి పోడలఁచుకోఁదున దానచట నుండు నంతకాలము భానుగారియింట బసచేసి పరిచిదిసమును భానుయొక్క దుర్గుణములకు, మర్కటచేష్టలను స్వానుభవమువలన గ్రహించుచుండెను. అందుచే సద్గుణసంపన్నుఁడైనందున, నన్యమతస్థుఁడయినను సింగునఁ బరమాగంబును స్వమతస్థుఁడు నాప్తబంధుఁడునై నను దుర్గుణుఁడయిన భానుకెడ నసూయయు నాజరుజంగునకుఁ గలుగ నారంభించెను. హేమలతచేయు వివిధోపచారములును నామెయొక్క పాతివ్రత్యమును సుగుణవైభవమును మదనసింగు హృదయమున నామె యెడ గాఢానురాగమును గల్గించెను. మధ్యాహ్నకాలమున సింగు నకు నిజ్రీరాగుండగా వెన్ననాఁటఁబాతాళగ్రంథ మేర్చుకొనిన హిందీ భాషలోని భక్తిరసప్రధానములగు నీతికీర్తనల హేమలత శాస్త్రీయతర కంరముతో నవ్వడస్పష్టముపాడుచుండును. ఒకప్పుడు తాఁ బెంచుచున్న చిలుకకు "రామరామ" యని పాటలు నేర్పుచు వినువారి చెవులకు విందు సేయుచుండును. ఈకన్య తన యీఁడుజోళ్ళకును స్థితికిని దగిన విద్యలను దనపితామహునిడగ్గఱ నేర్చియుండుటచే నన్యులెవరులేని సమయములయందుఁ దాతకు వినిపించువంకఁబెట్టి తేనెతేటలొలుకు మాటలతోఁ బుస్తకము జదివి సింఘనకు హృదయాసందమును గలిగించెను. అదిగాక పొద్దుపోవునపుడు వృద్ధుఁడును, వినోదకరములగు కథలను మ్లేచ్ఛరాజన్యవృత్తాంతములను దన చిన్ననాఁటి యుద్ధములను

గడుఁజమత్కారముతో వర్ణించి చెప్పుచుండును. ఆగ్రామవాసు లందఱును రహీమాఖాను చేష్టలను హాస్యాస్పదసంగములుగ మార్చి వానికిఁ జెప్పి నవ్వించుచుందురు. అందుచే నిరంతరానంద మగ్నుఁడై సింగు ద్వారలో నారోగ్యస్నానముఁ జేసెను. సింగు సద్గుణవంతుఁడని సద్వంశసంభూతుఁడనియు నెఱిఁగి నృపతియోగి తప దీసచరిత్రమును రాబకొమపసకుఁ దెలియ పఱపఁగోరి యాతనిఁ గూడ నొకటి రెండుసాఫులు తన యిచ్చ దెలిపెను. అతఁడును వినమ్రుఁడై చెప్పఁదొడఁగెను గాని యోగి యేకారణమునఁ జెప్పలేదు. చిత్తూరు నుండి బయలుదేఱి చిరకాలమగుటచే భీమసింహమహారాజు తనకొఱకు యెదురు చూచుచుండునని మిగుల నాతురుఁడై పోవుటకు సిద్ధముగనుండియు యోగి బలవంతపెట్టుటచే మఱియొకవార మట నుండఁ దమ్మతించి యొకనాఁడు రహీమాఖానుగారి దర్శనముఁ జేసి యాకచ్చేరియుఁ గోటయుఁ జూడవలెనని పోయి యనేక రాజకార్యములు ముచ్చటించుచుఁ బ్రసంగవశమున మదనసింగు ఖానుతో నిట్లనియె.—

మదన—మిత్రుఁడా! నీవు కోపగింపకుందువేని నీకొక సంగతి చెప్పెదను.

రహీ—మంచిసంగతికిఁ గోపమెందుకు! అవశ్యముగాఁ జెప్పవలసినదే.

మదన—ఈగ్రామమున మీరార్భాటము చక్కగాలేదు. మీరుపద్రవ లనవమాత్రము చేయుదురనియు బాధించుచుందురనియు నందఱుఁ జెప్పుకొనుచుండ వినుటకు నాకుఁ గష్టముగనున్నది. అదిగాక దొంగ తనము మొదలగునవి మీవలన జరుగుచుండునని జనులు దురభిప్రాయముఁ బడియున్నారు. అట్టి దురభిప్రాయమును మీసత్ప్రవర్తన మువలన మీరు పోఁగొట్టుకొనవలెను. మీపట్టణమున్న తుచ్ఛసేవకులను ద్వరితముగఁ బంపివేయుఁడు మంచిది.

అని యివ్విధమున హితోపదేశమును చేయుచున్న రాజకుల భూషణునిపయి మహమ్మదీయుఁడు తాఁచుపామువలెలేచి తనచేత నున్న ఖడ్గముతో నాతని నొకదెబ్బ వేయఁజూచెను గాని నాజరుజం గాతనిఁబట్టుకొని యూదార్జన్యము నివారించెను. వెంటనేసింగమువలె సింగునలేచి యాయుపాణిపై నిలువ ఖాను వెనుకదీసెను. అనంత రమామందిరము విడిచి మదనసింగు నాజరుజంగుతోఁ గలిసి మరము సకరుదెంచెను. తనదురాచారమును జక్కివర్తికి నివేదించి తన కపా యమును గలుగఁజేయుమనిరి నాజరుజంగు మదనసింగులపయిఖాను సాహేబున కీవఱకే యాగ్రహమును సనమానసమును నుదయించిన వి. గోరుచుట్టుపై రోఁకటిపోటనన్నట్లు నేటికథ దానినత్యున్నతస్థితికిఁ దెచ్చినది. రాజసందనునిసంబంధమున సజాతీయుఁడైననాజరుజంగుపై నతనికి మహాగ్రహము గలుగ, నేయుపాయములను బన్నియైనను నే నేరములను జక్కివర్తితోఁ జెప్పియైనను దాను నిర్దోషియనిపించుకొని వారపరాధులని దండింప జేయవలెనని మహమ్మదీయుఁడు యోఁచం పుచుండెను. శత్రురాజ్యమున నుండుట పాణిగాపాయకరమనిమద నసింగు పరియాణమగుచుండెనుగాని యతనిపరియాణము హేమలతకు దుఃఖకారణముగ నుండెను పైవాదము పటస్థమయిన మఱునాఁడు తెల్లవాఱునపుడు ప్రయాణము నిశ్చయింపఁబడెను. ఆరాత్రి హేమల త యన్నము ముట్టుకొనలేదు. ఎట్లయినను రాకొమరుఁడు పోకతీరద నితలఁచి వృద్ధయోగి రహస్యముగ నొకగదిలోని కాతనిం దీసికొనిపో యి రహస్యమును బయలుపఱుపకుండ ననేకపరియాణము లఁజేయించి యొట్టుఁబెట్టించి తన పూర్వాశ్రమవిచిత్రవృత్తాంతము లీతెఱంగునఁ జెప్పనారంభించెను. "నాయనా! నీవునాకుమారునివంటివాఁడవు. నిన్ను జూడ నాబంధువు లంజలు వచ్చినట్లున్నది. నాదీనమైనచరిత్ర నీకుఁ దెలియఁజేయుమనియు నీవలన నాకుపకారము కలుగుననియు నాయం

తరాత్మ నన్నుఁబోలి కేపించుచున్నది. అందఱనుకొనునట్లునేను భావాజీనిగాను. నేనుత్తమరాజపుత్రవంశస్థుఁడను. మాకాపురము జయపురము. కాలవశమున నేను స్వదేశమునఁబాసి ఢిల్లీచక్రవర్తియొద్ద పాఱుదారుగ నుంటిని. నేనును నాకుమారుఁడగుజనార్దనసింగును కీర్తివంశస్థాపకుఁడగు జలాలుద్దీనువద్ద సేనానాయకులుగా నుండి యతని యన్నకుమారుఁడును బ్రిస్తుతచక్రవర్తియుగు సలాయుద్దీనుతోఁగూడి దక్షిణహిందూస్థానమునకై దండెత్తినారము. అచట మహారాష్ట్ర రాజ్యము జయించినప్పుడు నేను జాల సహాయమును జేసినాఁడను. జలాలుద్దీనుఁడు నాయందు పుత్రివాత్సల్యముండెను. దక్షిణ హిందూదేశమునుండి వచ్చినతరువాత సలాయుద్దీనునకుఁ బినతండ్రిని గపట ముగ వధించి తాఁ జక్రవర్తియగుటకుఁ దురుద్దేశము కలిగెను. ఆకాలమున నాతని కాంతరంగికుఁడ నగుటంజేసి నాతో నాతఁ డాలోచింపరాగా నేఁటి దుష్కార్యమున కీయకొనక నిరుత్సాహము గలిగించి రాజభక్తివలన యువరాజును గొంచెము నిందించినాఁడను. అలాయుద్దీను మహాగ్రహముతో మఱలిపోయి యారాత్రి—హా! ఏమి చెప్పుదును—నారెండుకన్నులును దనఖడ్గముతోఁ బొడిచివైచి నాకు శాశ్వతమయిన యంధత్వమును దెచ్చిపెట్టెను. తరువాత నన్నుఁజంపుమని సుబేదారులలో నొకని కతఁ డుత్తరువిచ్చి నాప్రియపుత్రకు నారాత్రి జంపించెను. నాపూర్వస్నేహితులందఱు నన్నుఁజంపకుండ మాయోపాయములచే రక్షించి నన్నీగ్రామమునకుఁ బల్లకిలోఁబంపిరి ఈ పిల్ల యప్పటి కేడు సంవత్సరములు పసికూన నిప్పుడీయోజనమైన యాజీవనముకంటె మరణమే యుత్తమమని తలంచియు నీపసికూన నిరాధారయైనందునఁ జెట్టంతకొమ్మునకు జంపుకొనియు మొండిగా యిట్లు జీవించినాఁడను. అమఱునాఁ డల్లాయుద్దీను తనపినతండ్రిని జంపించి మఱికొన్ని దినములకు మహావైభవముతోఁ దాను జక్రవర్తి

యయ్యెను: ఈతడు సీలియా బాహ్నితియు లేనివాడు. ఒకటి తలచి యొకటి పలుకును. కుమారా! నాడిశ యిట్లున్నది. డెబ్బది యేండ్లవాడను నాకు మరణము సమీపించుచున్నది. ఈబాల సంపాస్తి యావత్తు. నేను మృతినొందిన దీనినెవ్వరైన బలాత్కారముగ నవమానింతురు. నాకుఁ గలదెంగ యిదియే; నాకిప్పు డిట్టులయినగ్ గ్రామ్రపు నగరము రావలెనియున్నది. భీమసింగుమహారాజుతో నా దీనదశ దెలిపి నాపయి ననుగ్రహము గలిగించిన నీకు మిగుల పుణ్యముండును నాపేరు నారాయణసింగు. ఆహాహా! నారాయణసింగుదశ యెంతటివ కు వచ్చినది. ఇగుపాస్మ్వము సెచ్చట దిక్కులేక యనాథుడ్నైయున్నాను గదా నాయనా! అనుచు సహాస్థైర్యమును విడుచుచుఁ గొలఁకిలనుండి వేడికిన్నీరులికి తన తెల్లగడ్డము దడియనేడ్వసాగెను. వజ్రిసమాన హృదయముసకు గనికరమునస్సయించు నారాయణ సింగు దీనచరిత్రమును విని మదనసింగు కుతీర్థయాత్రాకార్యమును విడిచి యొక్కనిమిషము విచారించి యిట్లనియె "తాతా! నీవు విచారింపకము కష్టములు డ్రైవికములు మీవిషయమయి భీమసింగు మహారాజుతో నేను జక్కగాఁజెప్పి మీపయి వారికనుగ్రహము గలుగునట్లు చేసెదను. మీకిష్టములు గట్టుకొనవని సమ్ముడు. మీమనుమరాలికిఁ దగిన యుత్తమవంశజాతుని నెనకి పెండ్లి చేయించెదను. నామాట నమ్మి యుండుడు కొద్దిదినములలో మీకు నేను నత్సమాచారంపెదను. అప్పుడు మీపు రండు. కేవలదయముస నేను నిశ్చయముగ బ్రియాణమై చిత్తూరు పోయెదను" అని చెప్పి యారాత్రి సుఖముగా నిద్రించెను. మఱునాఁడు రహీమానఖానునొద్ద సెలవుదీసికొని నాజరు జంగును నాగ్రా నగరమునకు ప్రయాణ మయ్యెను.

మఱునాఁడువేకువజామున శాజప్రతాపమహమ్మదీయ లొండొ రులవలన సెలవుపై కొనిపోవుసపుడు మదనసింగు నాజరుజంగును రహ

స్వస్థలముకుఁ గొనిపోయి గాఢాలింగన మొసర్చి "మిత్రుఁడా! మన మిరువుర మన్నదమ్ములవలె నుంటిమిఁ మన మన్యజాతులవార మైనను మాకు భేదములేదు. ఇంక ముందుండదు. నాకిదివఱకుఁజేసి నదిగాక యింకొక మహోపకారమును జేయనలయును. ఈవృద్ధుఁడు ను బాలికయు నిరాధారులై యున్నారు. వారికి గహిమూఖానువలన భయము గలదు. అతనివలన సహాయము గలుగకుండ నీవు జాగ్రత్త పెట్టవలెను. ఈచుట్టార నెవరికైనను వారి నప్పగింపుము. అన నాజరుజంగును నటులేచేయుదునని యాప్యాయకుఁ బ్రయాణము మాసెను. మదనసింగంతట నాజరునుజూచి "మనమింక మరల నెన్నఁడు కలియుదుమో! మాపుహరాజుకు మిమ్మఁకల్పించి మైత్రి సంధిచేసికొందు నేని మనము రాకపోకలు గలిగి మన స్నేహబీజమునొక్క ఫలముల నందనచ్చును. కాదేని ప్రళయ యుద్ధమున మనము కలిసికొందుము. సాధ్యమయినప్పుడు నీక్షేమము నాకంపుచుండుము. నేఁబోయివచ్చెదను సలాము" అని తన పరివారముతోడ బయలుదేఱి మాటి మాటికి హేమలతను దలంచుకొని వెనుకకుఁ జూచి విచారించుచు వెడలిపోయెను. ఆనాఁటిమధ్యాహ్నము నాజరుజంగు తనతండ్రికిఁ జరపరిచయుండగు నబ్దుల్ ఖరీముహూలవియనునాతనిం బిలిచి నారాయణసింగు నొప్పగించి వారి కపాయముకలుగనప్పుడు సహాయ మొసఁగుమని చెప్పి వానిచేనట్లుచేయుటకు వాగ్దానములగ్రహించి యారాత్రి బయలుదేఱి వెళ్ళెను. మాలవి యాగ్నిమముసందు జనమిత్రుండును భగవత్సేవాపరాయణుఁడు నయి యుండుటచే బ్రిజులకతనియం దతిగౌరవము కలదు. నారాయణసింగును వైద్యమూలమున సకలజనోపకారియగుటచేతఁ బ్రిజులెల్ల నతని కాప్తులయిరి. ఈ పరిచయములవలన మాలవియు నారాయణసింగును మిత్రులైరి. తమతమమతములఁ గూర్చి వాదములు సలుపుచు సుఖముగఁ గాలమును బుచ్చుచుండిరి.

## నాల్గవ పరిచ్ఛేదము.

మదనసింగు పాలిగాని మును విడిచిపోయినతరువాత హేమలత కొన్నిదినములవఱకు ముసుపటివలె నన్నపానాదులపై నిష్టము నిలుపక బెంగఁ గొని చిక్కియుండెను. కాని పాలితబడినవెనుక యధాస్థితి కామె మరలవచ్చి సుఖముగానుండినను రాజకుమారుని యంశమును మ్రుదుమధురభాషణంబులను మఱువక యెల్లప్పుడు తలంచుకొనుచుండెడిది. నారాయణసింగు మదనసింగు తనకిమిత్త మెన్నఁడు నర్థమానమంపునో యెన్నఁడు తాము తురుష్కరాజ్యపు సరిహద్దులఁ బాసి చిత్తూరురాజ్యమున సుఖముగానుందుమో యని యెదురుచూచుచు నామార్గమున బోవు బాటసారులనెల్లఁ బరీక్షించి యడుగుచు దినమొక యేఁడుగ గడపుచుండెను. మాలవికిని, నారాయణసింగునకును స్నేహము నానాఁటి కధికమైనందునఁ బ్రజలు వారిమైత్రికి మిగులనానందించుచుండిరి. నారాయణసింగునకును మనుమరాలికిని రహేమానుఖాను యొక్కదౌర్జన్యమును జూచినకొలఁది భయ మధిక మగుచుండెను. ఖానుసాహేబునకు హేమలతయందనురాగము క్రిమక్రమముగ నభివృద్ధిసెంద రాజకన్య మ్లేచ్ఛనాయకునిహృదయమునం దెల్లప్పుడునుండసాగెను. బలాత్కారముగనామెను బట్టితెప్పించి తనయంతఃపురమున బంధించి సఫలమనోరథుఁడగుట ఖానునకు సుళ్భమే కాని యందుఁ నేమికీడు మూఁడునో యనుభీతియు వారికాప్తుఁ డైనమాలవి కాగ్రహము వచ్చుననుభయమును వానిని బాధించుచుండెను. మాలవి సంపదలు లేక సామాన్యస్థితిలో నున్నను, వాని విద్వాంసంపదను బట్టియు, సత్ప్రవర్తనమును బట్టియు, జనుల కాతనియెడ భయగౌరవములు గలిగియుండినవి. ధనము స్వీకరింపక దీనుల కుచితముగ నౌషధము లిచ్చుటంబట్టియు

వయోవృద్ధుఁ డగుటంబట్టియు నారాయణసింగునందు జనులకు మిగుల గౌరవము గలదు. వారిపుర కపకార మొనర్చినవారు పల్లెల కంటకులను విరోధులై యుందురు.

స్వామికార్యముఁ దపస్వియత్నుఁడై నందుఁడు శక్తివంచన లేక పాటుపడుచు నేవిధమున నైన హేమలతను దన యజమానునకు సమకూర్పవలెనని సకలప్రయత్నములఁ జేయుచు ముందుగ రాధ తోస్నేహము చేసెను. ఈరాధ కిప్పుడు రమారమి పదునాఱు సంవత్సరములుండును. దానితల్లి భర్తను విసర్జించి లేచివచ్చి వ్యభిచారవృత్తి వలన జీవించి రాధ కెనిమిదిసంవత్సరములవయస్సున్నప్పుడుమృతి నొందెను. అప్పటినుండియు రాధ బ్రాహ్మణుల యిండ్లఁ బాచి పని జేసి బ్రతుకు చుండెను. అది యిప్పుడు గోవిందశాస్త్రి యను నాబ్రాహ్మణునియింటనుండెను. ఆమెయు క్రమవయస్కురాలైనవె నుక శాస్త్రివివాహముచేయఁదలఁచెను. గాని రాధ తనతల్లివృత్తి యందె ప్రవేశింప నిచ్ఛ గలదగుటచే శాస్త్రియుఁ దనయుద్యమము నుపసంహరించెను. రాధ మిగులసౌందర్యము గలయూడ్చాంగన యగుటచే స్వల్పకాలమున నామె గ్రామమున నున్నపడుచువాండ్రికంద ఱకు ప్రాణమిత్తురాలై యఱచేతి నిమ్మపండువలె నుండెయొకాక యొకపర్యాయము ఖానుగారిహృదయమును గూడ నాకర్షించెను. ధనమును నధికారమును గలఖానుమైత్రి యామె కిష్టమే కాని తన కన్నవస్త్రముల నిచ్చుచున్నహిందువుల కాగ్రహము వచ్చునని యామె వెనుకదీయుచుండెను. నందుఁడు దాసీపుత్రుఁడై కనుక రాధతో సులభముగ స్నేహము జేసి తనస్వామి మనోరథమును దెలియపఱచి కార్యసాఫల్యము జేయుమని ప్రార్థించెను నందునిమాటఁ దీసివైవలేక రాధ యందున కియ్యకొని భావాజీమత్థమున కనుదినము నుబోయి హేమలతతో నేదోవంక బెట్టి మాటలాడుచు నామెపరి

చుటయును సంపాదించెను. పరిచారిక మొదలు హేమలత కామె పనిపాటలు చేయుచ వినోదకథలను జెప్పి యామెను నవ్వించుచు నుండెనుగాని దుస్సహవాస మొసర్చుట కిష్టములేక రాధతో దిన్నగా మన హేమలత మాట లాడ దయ్యెను. ఈపరికారము మదనసింగు పాలిగ్రామమున నున్న కాలమునను రాధ రెండుసారులు హేమలతకొఱకు వచ్చి సింగును జూచి మోహించి యాతనితో మాట లాడఁ బ్రయత్నించిన దయ్యె నతఁడు పరిత్యుత్తర మొసఁగ కుండుటచే మరలవలసిన దయ్యెను. రాధకు మదనసింగునందుఁ గలమోహ మతిశయించి చాసిగ నున్నతన యంతరముకు రాజపుత్రుఁడగునతని యనఁతరమును నాలోచింపక యెట్లయినను తనివఁ దనవలలో వైచికొనవలయు ననియామె యత్నించుచుండెను. హేమలతకు సింగునందనురాగము గలదని యెఱిఁగి యామెయం దసూయ మనస్సునఁ నిల్పి రహిమాఁ ఖానున కీమెఁ సమకూర్చుకొడలఁ దనకు సవతిగా నీమెయుండ దని నమ్మి మదనసింగును దాను స్వాధీనపఱచుకొనవచ్చునని నిశ్చయించెను. అందుచే "నేకకిర్యాద్వ్యర్థకరీ" యని యామె ఖానున కుపకార మొనర్చునట్లుఁ దనమనోరథము నీడేర్చుకొనునట్లును గూడ నగునని రాధ హేమలతమనస్సు విఱుచుటకై పరిత్యజించి యప్పుడప్పుడును ఖానుయొక్క గుణగానములు నామెకడవర్ణించుచుండెఁ. ఒకనాఁడు ఖానుయొక్క సహపాఠిశయమును రాధ వర్ణింపగా శరీరమువడఁక హేమలత భయమందియాతనిపరిసంగమును దనవద్ద నెన్నఁడును లేవద్దని యామెకు గఠినముగా మండలించెను. అప్పటినుండియు నీదురాత్మ్మలు ఖానుపరిసంగములను మానుకొని నఁదునితో "నీక హేమలతపై ఖానుకు కాశ యుండఁ దగదు. ఆమె కీతనియం దిష్టములేదు. మదనసింగున కామె ప్రాణము లిచ్చు" ననిచెప్పఁగా ఖానుతోనందుఁ డావార్త విన్నవించునపుడు వానికిఁ

గలిగినదుఃఖము వర్ణింపనలవి కాదయ్యెనని యిట నేను వ్రాయనక్క
అ లేదు. కామోద్రేకమును విచారమును మల్లడిగొన మహమ్మదీ
యుడు హేమలతన్ నెల్లుఱ జేసికొని తీరవలయు ననికృతనిశ్చయు
డై నారాయణసింగునకును మూలవికిని మిత్రభేదము గల్పింపఁబ్రయ
త్నించెను గాని యందుఁ గృతార్థుఁడు గానేరకపోయెను. అందుచేత
నందుఁడును, ఖానును, యితరసేవకులు దగు నుపాయమును వెదకు
చుండిరి.

అది యిట్లుండ ఖానునకు హేమలతయందు నిష్ఠమోహ
ము దగులొక్కొన్నదని జనులు చెప్పుకొనుటవలన కర్ణాకర్ణిని నారా
యణసింగును మూలవియు, హేమలతయు విని యేసమయమున నెట్టి
యపాయము మూఁడునోయని భయపడుచుండిరి. విజేశీయు లయిన
వారిని రక్షించుటదనకువిధియని మూలవివారికపాయముఁ గాకుండగనే
మిచేయుదునా యని చింతింపుచుండెను. మదనసింగు వచ్చినంచియిప్ప
టికి నాలుగైదుమాసములు గడచినను వత్సరమాస మేదియుఁ గానం
దున నతఁడు తమవిషయమయి మఱచినాఁడని వా రాలోచించి
నిరాశపడి గతితోఁచక యుండిరి. తుదకు వారందఱు నాలోచించివృ
ద్ధుఁడును మనుమరాలును నక్కడకు నాలుగైదుక్రోసులదూరమునను
న్న యలీఘరపురమునకుఁ బోవలెనని నిశ్చయించిరి. అందుచేతవారి
వారిని బ్రయాణముచేసి యాయూరందనకుఁగల యిష్వారుముఖ్యుని
తులికకు నుత్తములు వ్రాసియిచ్చి సాధ్యమైనంతత్వరగఁబ్రయాణమై
పోవలసినదని చెప్పి వారితోఁ బోవుట కిష్వారునేవకుల నేర్పఱచెను.
ఆమధ్య హేమలతకు జ్వరమువచ్చుటచేఁ బ్రయాణ మాగిపోయెను.
మూలవియు నారాయణసింగుతోఁ స్నేహముచేయుట తనకనిష్టముగను
న్నందున ఖానువానితోఁ స్నేహము చాలింపవలసినదనియాయనకు వ్య
మానమందెను. మూలవి దానిని లక్ష్యపెట్టక యందుఁ గోపమతిశయింప

వారి గర్వభంజన మొనర్చుటకుఁ గృతనిశ్చయుఁడై సమయమునకెదు రుచూచుచు సాహెబుదినములఁగడపుచుండెను. ఈనడుమ హేమలత జ్వరమువలన మిగుల బాధనొందుచున్నందునను, నదియేయౌషధము చేతను లొంగకున్నందుననను వృద్ధుఁడు కొందఱియోచన మీఁదనా గ్రామమునకువచ్చియున్న గోసాయినిఁబిలిపించి యాతనితోఁ దన మనుమరాలివృత్తాంతముఁజెప్పెను. గోసాయినిజూచి హేమలతనమస్కరించి యెదుటనిలువ సతఁడామె నాశీర్వదించి యామెమొగమువంకఁ దేఱిపాఱజూచి ముసలివానిశరీరము నామూలాగ్రముగఁ బరీక్షించి మిగులనానందమునొంది తనయాసందసూచకముగఁ గొన్ని మాటల ననుటకు యత్నించియు, బలవంతముగ దుస్సంతోషము నాపికొని ఆహా మీరిరువురును జీవించియున్నారా! ఎన్నిదినములకు మీరగపడినారఁ! భగవదనుగ్రహము మనపైఁ బూర్ణముగఁగలదు అని తనలోనెనుకొని హేమలతనాడి పరీక్షించి కొంచెము దృష్టిదోషముతగిలిన దని రక్షరేకు నొకచానినిచ్చి కంఠమునఁ గట్టుకొమ్మని చెప్పి, యామె చేయి ముద్దువెట్టుకొని తరువాత వృద్ధునియొద్దకుఁబోయి యనేకవ్యవహారముల ముచ్చటించుచు నడుమనిట్లనియె. "అయ్యా! తమసంగతి నంతేను నేనెఱుఁగుదును. మీరు బ్రిదికియున్నారని నేనిదివఱకెఱుఁగను. నేఁడు సుదినము" అని గోసాయి పలుకఁగా వృద్ధుఁడుభయపడి నాయనానీవెవరు? నాసంగతి బయులుబెట్టకుము అని బతిమాలుకొనెను గోసాయియు వృద్ధునిహస్తమునబట్టుకొని నేనెవ్వరయినమీకెందుకు? నాసంగతి ముందుముందెఱుఁగఁగలరు. నాప్రాణములమీఁద మీకు నమ్మకముగలదేని మీరహస్యము నేను బయలుపఱుపనని ప్రమాణముచేయుచున్నాను భయపడకుఁడు. నేనింక నిటనుండరాదు" అని చెప్పి వాడివలన సెలవుగైకొని గోసాయిపోయెను. ఆదినమునగోసాయి గోవింద శాస్త్రిచోటఁ బిదారగించి యాగ్రామమునేఁగుచుండెను.

ఆనాఁటిసాయంకాలమున పాలికోటలో నొకవిధమయినకళ
ళము పుట్టెను. అక్కడనుండి కన్నులార నది చూచినవారికెకానియ
న్యులకుఁదెలియదు. దీపములు పెట్టినతోడనే రహిమానుఖాను సాధా
రణముగ. యుద్ధరంగమునకుఁబోవు సమయములయందు ధరించు
వస్త్రములను గవచమును, ఖడ్గమును ధరించుకొని తను యధికారము
క్రిందినున్న రాజభటులందఱు నట్లు కలహసమయానుకూలమగువేష
ముల ధరింపవలెనని యాజ్ఞాపించెను. అట్లు సర్వపరియత్నములు జరి
గించి రాజభటసమేతుఁడయి ముష్కరుఁడగు నాతురుష్కుఁడు రెండు
జాములరాత్రియైనవెనుక గ్రామమంతయు నిశ్శబ్దముగ నున్నపుడున్న
ద్ధుఁడు నివాసముచేయుచున్న మరియును జుట్టువెచి లోపలివారినిపిలు
వుమని సేవకులలో నొకనిని నాజ్ఞాపించెను. అతఁడును శావాజీఅనివిలు
వ రోగప్పీడితులెవరో యాపటిలోనుండి వచ్చినారని విసుగుగొనక తడ
వినను లేచివచ్చి తలుపుదీసెను. వెంటనే నిర్దయాత్ముఁడగుకఱకు
తురక డెబ్బదిసంవత్సరముల పాయముకలిగి యశక్తుఁడయి నిరాధా
రుఁడయి గుర్తిడ్డితనమునఁ గదలలేక యతిదీనుఁడయికాలముఁబుచ్చుచు
న్న నారాయణసింగు చేయిపట్టుకొని కఠినస్వరముతోనీదౌర్జన్యమును
గుట్టిలును విని నిన్నుఁదక్షణమే పట్టికొని చెఱసాలయందుంచవలసి
నదని, చక్రవర్తిగారు మాకుత్తరువునంపినారు. అందుచేతనిదిగోనిన్ను
పుడు పట్టికొన్నాను' అనిచెప్పి "తెక్కలువిఱిచికట్టుఁడు బాగ్రతయ
ని సేవకులతో నుడివెను. కర్ణశూలములవలెనున్న యాపలుకులువిని
నిశ్చేష్టుఁడయి వృద్ధుఁడునిలువఁబడి "అయ్యా! హేమలతా!"యనియొ
కకేకవైచిఁఅయ్యయ్యో! నేనేమిచేసినాను. నావలననేమియపరాధము
వచ్చినది. చక్రవర్తియుత్తరువు నేనున్నఁడు నతిక్రమించలేదు. న
న్నుఁబట్టికొనుట యన్యాయము. నన్నువిడువుఁడు, అని దీనస్వరము
తో మనవిచేసికొనుచున్న వృద్ధునిమాటలను వినిపించుకొక రాజభటులు

గట్టిగ బిగియఁదీసి తెక్కలు నొప్పిపెట్టునట్లు వెనుకకువిఱిచికట్టిరి. నా రాయణసింగుదీనాలాపములు నాలకించి రాజభటులుగూడ దయగల వారయిరి. కాని మూర్తీభవించిన పాపదేవతయగు రహీమాఖానును వానివిలాపమునుఁజూచి, ఓరీ! బద్మాష్! లుచ్చా! ముసలిదొంగ! నోరుమూసికొనుము. లేకున్నఁ గొరడాదెబ్బలుతినెదవు. ఏమియునెఱుగ నివానివలె నటించెదవేమి? నీవురాజప్రతిష్ఠలనుగలిసి చక్రవర్తిమీఁద గుట్రలు చేయుచున్నావు. మీయింట బసచేసిన మదనసింగుతోనీవు మాట్లాడినరహస్యములు నేనెఱుఁగుదును. నాజరుజంపు నీకుట్రలనెల్లఁ జక్రవర్తికిఁ జెప్పినాఁడు. అందుచేత నాతఁడునిన్నుఁగారాగృహము నకంపుమని యాజ్ఞయొసఁగెను. నీపాపము నీవే యనుభవింపుమని నిష్ఠురముగఁబలుకఁ దనపైనచ్చిన యపవాదమునకును దురవస్థకును మిగులఁగుందుచు వృద్ధుఁడుండ నీకోలాహలమంతయు విని హేమలత దిగ్గునలేచి బంధింపఁబడియున్న పితామహునిగాలయమునివలెనెదు టనిల్చియున్న రహీమాఖానునియమహతలరీతిఁ దనపితామహుని బట్టికొనియున్న రాజభటులను, జూచి వెఱగొందఁడి శరవేగముతోసతని కడకుఁబోయి బాబా! దాదా? యని కెవ్వునఱచి, వానిని గౌఁగిలించికొని రోదనము చేయసాగెను. రాజసేవకులకు వెఱచిదో యనునట్లు సహజగాంభీర్యమును ధైర్యమును నారాయణసింగును విడిపోవ మనుష్యస్వభావమునఁబట్టి పొరలిపొరలివచ్చు దుఃఖమునాఁపలేక యి తఁడు మనుమరాలిని గౌఁగిలించికొని స్త్రీవలె అమ్మా! నేను జెరసాల కుఁబోవుచున్నాను, అని పెద్దపెట్టున నేడ్చెను. ఇట్లువాపోవువారినిసు పురనుజూచి దయాహీనుఁడగు రహీమాఖాను విచారముకు లేశము నొందక హేమలతసౌందర్యాదులనుగని యూనందించుచువారినివిడఁ డీయ భటుల కాజ్ఞయొసఁగి ముసలివానినిలాగనారంభించెను. ఈనడు మ గ్రామమునఁనున్న వారందఱు నీకలకలధ్వనులవలననుఁగొన్నముట్టు

చున్న వారిరోదనధ్వనులవలనను మేలుకొని, మఱమునఁ జుట్టుకొని యావిచిత్రమునుజూచుచుండిరి. దుఃఖభారమున నిలువలేక తాత్రమె డకుఁ దనబాహులతికలను బెనవైచి గాఢాలింగనముఁజేసికొని విలపించుచున్న హేమలతను విడఁదీయుట దుర్ఘటమని తలఁచి తురుష్కులు ముసలివానిని లాగుచుండ నందొకఁడు కొరడాలతో బాలికచేతుల మీఁద రెండుదెబ్బలుకొట్టెను. ఆనొప్పిచే బాలిక కొఁగిలింతవదలెను. వెంటనే రాజభటులు నారాయణసింగును గెంటుకొనిపోవుటఁజూచి 'అయ్యో! దాదా! దాదా! నేనెట్లుబ్రతుకఁగలను! నన్నెవరికప్పగించి పోవుచున్నావు! నాకెవరుదిక్కు! నన్నుఁదీసికొనిపోవేమి? నేఁజచ్చిపోవుదున; నేనుండలేఁ. అయ్యో! మాటాడవేమి! దాదా, యనిసక లజనులహృదయములును నీళ్లపోవునట్లఱచి మొదలుగఁబడిన వృక్షము వలె నేలఁబడి మూర్ఛిల్లెను. ఆమె మూర్ఛిల్లినవెనుకి నారాయణసింగును రాజభటులు దీసికొనిపోవుటకు వలనుపడెను.

అంతట రహీమాఖాను సేవకులలోఁగొందఱికాతనినప్పగించి 'ఓరీ ముసలివానిని దీసికొనిపోయి కోటలోఁ జెఱలో నుంచుఁడు. నాకింకను బనియున్నది. నేనిప్పుడేవచ్చెదను' అనివారలఁబంపి హేమలతయింటికి నిర్వురుసేవకులఁగావలియుంచి తానావలవీధికిఁగొంచెము సాగిపోయెను. అచట నారాటీ గుమిగూడిన గ్రామస్థులలో హేమల తానారాయణసింగుల దురవస్థ దలఁచి కంటఁతడిఁబెట్టనివారును మహమ్మదీయుని నిందింపనివారును లేరు. కానియాయుధపాణులయియున్న రాజభటులకు వెఱచి యెవరును సాహసించి యాదురాత్ముల దౌర్జన్యమునుమ్మన్నవరయిరి. గాఢమూర్ఛనొంది హేమలతశరీరము నెఱుఁగక రెండుమూడుసారులు 'దాదా! దాదా! తెల్లవాఱినదిలెమ్ము' అనియు, 'మదనసింగు! మదనసింగు! అనియుఁ బలవరించి మరల మూర్ఛిల్లెను. గ్రామస్థులు కావలియున్న రాజభటులకు వెఱచి యామెకు సహాయ

మొసఁగకయె కృష్ణక్రమమున నొకరొక్కరుగఁబోవనారంభింపఁగాం
తసేపటికి నెవ్వరును లేకపోయిరి. ముష్కరతురుష్కుఁడు సపరివార
ముగఁ బట్టణములో మహమ్మదీయులు నివాసముచేయు భాగమునకు
బోయి యబ్దుల్ఖరీమను మహాలవిగృహమును ముట్టడించి, సుఖముగ
నిద్రించుచున్న మహాలవిని బ్రిక్కమీఁదనేపట్టికొని బంధించెను. ఆతని
దారాపుత్రులకు కర్తవ్యమునెఱుఁగకగొల్లున నేడ్వసాగిరి. ఆవీధివారంద
ఱువచ్చి భానును గారణమడిగిరి. కాని మొదట నాతఁడు నిరుత్తరుఁ
డై తుపాకిట్లు లనియె. ఈనఁడుమహమ్మదీయుఁడైయుండియు హిందు
వులతో స్నేహము చేయుచున్నాఁడు. కాఫరులతోనాలోచనలుగల
యీపాపాత్ముఁడు సత్యమతస్థుఁడగునా! అదిగాక రాజప్రత్యేఁగలిసి
చక్రవర్తిపైఁ గుట్రలుపన్ను చున్నాఁడు. మతవిరోధియు రాజద్రోహి
యునగు నీదురాత్మునిఁబట్టి బంధింపవలసినదని చక్రవర్తివద్దనుండి నా
కు హుకుము వచ్చినది. అందుచేతఁ బట్టికొన్నాను. అనిచెప్పి పైకక్ర
లు వెనుకకు విరియఁగట్టించి మహాలవిని జెఱుకంపెను. కామాతురుడు
నీర్ష్యావేశితుఁడగుటచే రహిమానుభానొక్కరాత్రి తనబలవద్విరోధుని
నిర్వురను బట్టుకొన్నందున సానందించుచు సఫలమనోరథుఁడయివా
రినిర్వురఁ జేతిలెుకగడిలోనుంచి తలుపులుమూయించి తాళములువే
యించెను. తరువాత గడియరాత్రియుండ నతఁడొంటరిగబయలుదేఱి
మఱమునకువచ్చెను. అప్పుడుతానచట కావలియుంచిన సేవకులిద్దఱు
ను గాఢముగ నిద్రించుచుండిరి. హేమలతపరిధమమూర్ఛిల్లినచో
ట లేనందున రహిమానుభాను గదిలోనికిఁబోయిచూచెను. అందును
నామె గస్పడనందున నిల్లు నాలుగుపక్కలను దొడ్లును భానుగారు
స్వయముగ వెదకికొనిరిగాని హేమలత యగపడలేదు. ఆశాభంగము
ను దుఃఖమును బొదింప సాహే బాడలెఱుఁగక నిద్రించుసేవకులను
దన్ని నిద్రలేపి హేమలతయేదిరా? యని యముగ వారునుదిగులుపడి

మాటలాడక చూడనారంభించిరి. వారినివెంటఁబెట్టుకొని ఖానుకోట కుఁబోయి తన మందిరమున శయనించి గ్రామమున బ్రాహ్మణ క్షత్రి యవైశ్యశూద్రవివేచనము లేక ప్రతిగృహమును, మాలమాదిగలూ డెమ్మును, మహమ్మదీయులయిండ్లను, నూతులు, గోతులు, చెఱువులు మొదలగువానిని వెదకించెను. కాని హేమలత యెందునుగానఁబడద య్యె. తుదకు నిరాశపడి కోపమెట్లునదిరక కావలియుండి పరాకున హేమలతను దాఁటిపోవనిచ్చిన సేవకులఁబిలిచి యం దత్యంతోపకారి యగువానిని ఱమించి మేళకుండగు రెండవవానికిమరణదండనవిధిం చెను. పాపము చిరకాలము దాఁకలు కొట్టికొట్టి మార్గస్థులఁజంపిచంపి దోఁపిడియై ఖానునకాప్తుఁడై నగులామల్లికినేఁడుమరణముతప్పదయ్యెను. వానిని వృక్షమునకుఁగట్టించి కత్తితో ఖాను తానేనతనికివైచెను. అం తకును మనశ్శాంతిలేక పిచ్చివానివలె నటునిటుఁదిరుగుచు గడ్డమునొ కసారి సవరించుకొనుచుఁ గుళ్ళాయి నేఁబాఱవైచుచు, సేవకులనెల్ల దిట్టుచుఁ జెఱసాలకడకుఁబోయి నారాయణసింగును మరుమరాలివిష యమై యడుగుచు వానినిసంహరించెదనని బెదరించుచు నన్నము ముట్టక సకలావస్థలఁబొందుచు ఖాను విలపించుచుండెను. ఇదియిట్లుండ రాధ మఱునాఁటియుదయమునలేచి హేమలతగృహమునకువచ్చిమత మంత్రయు వెలవెలఁబాఱి చిన్నఁబోవుటయుఁబాలికపెంపుతామచిలుక దిగులుపడియుండుటయు నామె యాహుకొనువస్తువులన్నియు నెక్కడి వక్కడనుండుటయు ముసలివానిమందులసంచియు వానినెన్నఁడునుఁబాయని చేతికట్టయు నటఁ బడియుండుటయుఁ జూచి కలిసచి శ్రయయ్యె నామె స్త్రీజనస్వాభావికమగువిచారము బొందకతప్పదయ్యెను. త రువాత రాధ గృహమునంతను వెదకి హేమలత మ్లేచ్ఛునిపాలఁ బడి యుండునని తనమనోరథ మీడేరునని సంతోషించి హేమలత వస్తువు లన్నిటిని వెదకనారంభించెను. తేనదగ్గఱనున్న మాఱుతాళములతో

బోషాణముతీసి యందున్న సందుకాపెట్టెమూత తెఱచి హేమలత యాభరణములను దొంగిలించి యందున్న రెండుకాగితములను దీసి చదువుకొన్నదగుటచే వానినిమెల్లగా జదువుకొని,నగలకంటెవానిక యి సంతోషించుచు నెవరును జూడకుండ రవికెలోదాచెట్టికొని పోయెను. అటు మదోన్మత్తుడై చిత్తవైకల్యముగలిగి ప్రవర్తించురహీమా ను ఖానుసకు సల్లాయుద్దీనుజక్కివర్తియొద్దనుండి పరమానాయొకటివచ్చెను. చిత్తూరుదండయాత్రనుగూర్చిఖల్లాదారులతోనెల్ల యోజంపవలసి యున్నదినిఖానును జక్కివర్తి రమ్మనెను.నిరంకుశమగు చక్కివర్తియు త్తరువు నతిక్రమింపజాలక యొకవారములో ఢిల్లీకిబోవుచు,సింగును మాలపిని విడువవలదని తనకింది యధికారితోదెప్పి చనెను. గాగిమ స్థులంటను హేమలత బలవంతముగ మృతినొందెనని నిశ్చయించిరి.

---

## అయిదవ పరిచ్ఛేదము.

మహమ్మదీయులు భరతఖండమును బరిపాలించినంతకాలమును ఢిల్లీనగరము రాజధానియైయుండెను. ఈఢిల్లీచక్కివర్తులెరారాజులవలన గప్పములగ్రహించి మూర్ధాభిషిక్తులను బాదాక్రాంతులఁ జేసిరి. ఈఢిల్లీచక్రవర్తులె యీనేతుహిమాచలమగు భరతఖండము నేకచ్ఛత్రముగఁ బాలించిరి. గజనీమహమ్మదు పండ్రెండుసారులు హిందూదేశముపై దండెత్తి దేశమునెల్లఁ గొల్లగొని లక్ష్మిని దనవెంటఁ గొని దారిద్ర్యదేవత నిట నిలిపి చన్నయనంతరము మహమ్మదు గోరి యను నతఁడు ఢిల్లీమహారాజుగ నుండిన పృథ్వీమహారాజును ధనేశ్వరయుద్ధమున వధించి దేశము నాక్రమించెను. తన్మరణానంతరము బానిసరాజులు 1303 మొదలు 1290 వఱకు నుత్తరహిం

దూస్థానమును పాలించిరి. వారు బలహీనులయినవెనుక వృద్ధుడ
య్య జలాలుద్దీను భుజబలముచే పానిసలనుగెల్చి సింహాసన మెక్కి
కిల్జీవంశస్థాపకుడయ్యెను. జలాలుద్దీన్ చక్రవర్తి 1290 మొదలు
1295 వ సంవత్సరమువఱకు మాత్రమె పరిపాలించెను. రాజ్యకాల
కాలము స్వల్పమైనను మహమ్మదీయు లదివఱకెన్నడు నెఱుగని ద
క్షిణహిందూదేశముపై ప్రథమదండయాత్రి 1294 వ సంవత్సరము
న జరగెను. అది జలాలుద్దీనునకు నన్నకుమారుడును కపటోపాయ
ధురీణుడును, రాజనీతివిశారదుడు నగునల్లాయుద్దీను సేనానాయ
కుడై నడిపి మహారాష్ట్రదేశము నాక్రమించెను. ఆకాలమున మ
హారాష్ట్రదేశమున దేవగిరినగరము రాజధానియై యుండెను. అల్లా
యుద్దీను మహారాష్ట్రదేశాధీశ్వరుడగు రామదేవమహారాజును గెల్చి
యాత్రడు ఢిల్లీకి సామంతరాజుగ నుండునట్లును గప్పము గట్టునట్లు
ను నొడంబఱచి బహుసగరములను గొల్లగొన్న దోపిడిధనముతో
డను, కానుకలతోడను బినతండ్రి నెదుర్కొనుట కరిగెను. అరిగిన
తోడనే యతడు పినతండ్రిని జంపించి తాను జక్రవర్తికా గోరి
యపారసేనాసమేతుడయియుండుటచే దనమనోరథమును సులభ
ముగ నెఱవేర్చికొని మహావైభవముతో 1295 వ సంవత్సరమున సిం
హాసన మెక్కి 1316 సంవత్సరమువఱకును రాజ్యము చేసెను.
ఈతడు లోకవ్యవహారములం దారితేఱిన దిట్టరియేకాని కుటిలుడు.
కార్యసాధన మొనర్పంగలబాహుశాలియెకాని నీతిలేనివాడు. ఈత
డు ఉత్తరహిందూస్థానమును దాదాపుగ స్వాధీనముజేసికొనిననురాజపు
త్రిస్థానమునుజయింపలేదు. ఈతడుసింహాసనమెక్కునాటికిదక్షిణమున
మహారాష్ట్రముదక్క దక్కినదేశము లెవ్వియు వానిపాలనమునకు
లోబడియుండ లేదు. దేవగిరి, మహారాష్ట్రసామంతుడగు రామదే
వేలువండెను. ఓరగల్లు రాజధానిగ దిగ్విజయదేశము కాకతీయవంశ

జులు పాలించు చుండిరి. భిలాలువంశస్థులు ద్వారసముద్రమునుండి మైసూరు రాజ్యమునేలు చుండిరి. కర్ణాటకమునస్వదేశ రాజులుపాలించు చుండిరి. రాజస్థానమునుదక్షిణ రాజ్యములను స్వాధీనపఱచుకొనవలయు నని యలాయుద్దీను చిరకాలమునుండి కోరచుండి దక్షిణహిందూదేశ ముపై మాలికాఫరను సేనానాయకుని గొప్పసైన్యముతో నంపఁగా నతఁడును దనప్రభువువలె నీతిసంపత్తి లేనివాఁ డగుటచే మాయచేత నో బలముచేతనో స్వదేశప్రభువుల నడఁచి రామేశ్వరమువఱకుఁగల దేశ ముల జయించి యనేక పురాతనరాజకుటుంబముల నిర్మూలన మొన ర్చెను. ఈతఁడు దక్షిణదేశమందుండఁ జక్రవర్తి రాజస్థానదండయా త్రకు గూర్చి యోఁచించుచుండెను. ఢిల్లీనగరమునందున్న సైన్య మును జాలకాలమునుండి యుద్ధమునకు సిద్ధమగునట్లు జేయుచు నితర మండలములయం దుండుసైన్యంబులఁగూడ బిలిపించి సన్నాహమొన ర్చుచు సైనికులకెల్లఁ గావఁ సినభోజనసామగ్రిలను, గజములను బళు వులను సిద్ధపఱచుచుఁజక్రినర్తి ప్రయత్నముసేయుచుండెను. ఒకనాఁటి సాయంకాలము సంధ్యారాగము నగ్నీయమై ఢిల్లీనగరముపైఁగట్టఁ బడిన యెఱ్ఱనివితానమువలె వెలయుచుండెను. సంధ్యారాగముక్రమ ముగ నదృశ్యమయి వెన్నెల వ్యాప్తమయ్యెను. నల్లని యమునానదీ జలమునందు ఢిల్లీనగరము మేడలతోడను, మిద్దెలతోడను, మహాగోపుర ములతోడను నీటఁ గట్టఁబడినపట్టణమువలెఁ బ్రతిబింబితమై కనుపట్టు చుండెను. సాయంకాలము నమాజునకు భక్తులఁ బిల్చువారికేకలతో మజీదులు పరిపూర్ణ మగుచుండెను. మసీదుల యగ్రిభాగములును, హిందూదేవాలయశిఖరములును మహాసౌధోన్నత గోపురములును వెన్నె లలో ధగధగలాడుచు నగరముయొక్కయున్నతస్థితినిధ్రువ పొడవుచేఁ ధెలియఁ జేయుచుండెను. నగరమధ్యమునన్నన్న కోటలోసరోవరమధ్య మున నిలసిల్లు తెల్లనామర్మరములఁ జక్రినర్తివసియించునేడంతస్థులమేడ

కొత్తకాంతులతో నావెన్నెలయందుఁ గప్పట్లుచుండెను.

ఆనాఁటిరాత్రి నాలుగుగడియ లయినతరువాత చక్రవర్తి రహస్యములు మాటలాడుకొనుగదిలో మెత్తనిపరుపులువేయఁబడిన యొక కుర్చీమీఁదఁ గూర్చుండి హుక్కాత్రాగుచునుండ సతీవినయముతో నంతఃపురసేవకుఁడగు నొకనల్లనిదీర్ఘకాయముగల తురక గదిఁ బ్రవేశించి చక్రవర్తిపాదములదగ్గర సాష్టాంగపడి భయవినయములతో, మహాప్రభూ! ఏలినవారి గేలాపువాని దొకమనవి యున్నదని మెల్లగఁ బలికెను. ఆమాటవిని యదినఖ కేదో యోజించుచున్న చక్రవర్తి మహాకోపముతో బానిస నొకతన్నుఁ దన్ని, ఏమిరా! లుచ్చా! నీ వెంత కఱచెదవురా, యనిభయంకరముగఁ గేకవై చెను. బానిసయు వడఁకుచు,"స్వామీ! పాలిఖల్లాదారు రహీమానుఖానువచ్చియున్నాఁడు. సెలవుదయచేసినపక్షమునఁ దమపాదములసన్నిధికిఁ దోడుకొని వచ్చెదనని పలుకుటయుఁ జక్రవర్తి తనయంగీకారసూచకముగఁదల యూఁచిన, సేవకుఁడు ఖానుగారినివెంటఁజెట్టుకొనివచ్చి గదిలోనికంపి తానావల నిలుచుండెను.ఖానుసాహేబు పాలిగారిమమునవసించుసప్పటిగర్వమును వదలి చక్రవర్తి సమ్ముఖమున నేలఁబడి తత్పాదముల నంటి సలామొనర్చెను. చక్రవర్తియు వానినిజూడఁగానే వానిదురాచారములఁగూర్చి నాజగుజంగు విన్నవించినయంశములు జ్ఞప్తికిరా మండిపడి, ఓరి! రాజద్రోహి! మాద్వేషమునఁ గలదగ్రివ్యవంతులను సామంతులను దోపించుటకా నీకధికారమిచ్చినది? చీ! నీమొగముఁజూడరాదు. నీవు నాయెదుటనుండి పో, యనితనపాదములపైఁ బడియున్నయాతనిఁ ద్రోసివైచి రెండుతన్నులుదన్నెను. స్త్రీవలె రోదనముజేయుచు,"ఓమహమ్మదీయమతసంరక్షకా! ఓసకలలోకచక్రవర్తి! నేను మీబానిసను. నేనేపాప మెఱుఁగను, నిష్కారణముగ నాపైఁదనోర్వలేక తుచ్ఛులెవరో నేరములు జెప్పినారని"విలపించుచున్న యా ని

ర్భాగ్యునిఁజూచి చక్రవర్తియించుక కరుణించి, నీనిర్దోషత్వమును నీవెట్లు స్థాపింపఁ గలవు? అటు చేసికొనినపక్షముననే నీప్రాణములు దక్కఁగలవు. తేపు సాయంకాలమువఱకు నీకుగడువిచ్చినాను. తేపు రాత్రిదర్బారు. ఆసమయముముఁకు నీవుసంసిద్ధుడవై యుండవలెనని పలికి యాపూఁటకుఁమియించెను. ఈవాక్యములతోమనశ్శాంతికలిగి రహీమాఖాసంతోషించి మహాప్రభూ! ఏలినవారు ధర్మమూర్తులు. తేపుసాయంకాలము నేనునిర్దోషినని స్థాపించుకొనఁగలను.అంతేగాక రాజపుత్రిస్థానంలోనున్నయాత్రికు గూర్చి యత్యంతరహస్య మయినకాగితములుగూడ నాకులభించినవి. అవి యన్నియు నేనుమీకు నిచ్చెదను. అప్పుడు నాపత్నిన్గనమును మీరెఱుంగఁగలరు. ఇంక నేను సెలవుగైకొనిపోయివచ్చెద నని భూపు చెప్పిన సలాయుద్దీ నా శ్చర్యమును సంతోషమునుగదురఁజల్లనికటాక్షవీక్షణములు వానిపైఁ బఱపుచు నీకు లభించిన కాగితముల నీరాత్రిచెచ్చి మాకుఁ జూపవలయును. ఆకాగితములఁ జూచినదాఁక మాకుఁ దోఁచదు. నీవతివేగమేగి వానిని దీసికొనిరమ్మని చక్రవర్తిపలుక మందహాసముతో సెలవుగైకొని బసకుఁబోయెను.

---

## ఆఱవప్రకరణము.

పృపంచమునం దిప్పటికి నిలిచియున్న పురాతనపుకట్టడముల లోనెల్ల మిగులనున్నతమయి సర్వజనస్తుతనీయమయియున్నది, డిల్లీనగరమునకు నైదుకోసులదూరముననున్న కుతుబుమైనరను గోపురమని చెప్పవచ్చును. ఇదికుతుబుద్దీననుమహమ్మదీయఋషిపేరఁ గట్టబడినది. ఇది కట్టుట కారంభించిన యిరువదిమైదు సంవత్సరములకు

ముగింపఁబడినది. ఇప్పటి కది నిర్మింపఁబడియాఱువందలయేఁబదిసంవ
త్సరములు గడచినను నేఁటికిని జూపఱకుఁ గనులపండువు జేయుచునా
శనదేవతాపాలఁబడక మహమ్మదీయుల శిల్పిశాస్త్రనైపుణ్యమును బ్ర
కటించుచున్నది. అదియిన్నూఱటేలువదిరెండడుగుల యెత్తుగలిగిగర్భ
మందు వంకరగఁజాముమెలికిలవలేఁ దిరిగియున్నమున్నూఱతొంబది
తొమ్మిదిమెట్లతో నెలయుచుండును.పూర్వకాలమునఁదిల్లీరాజ్యమును
బరిపాలించిన మహమ్మదీయచక్రవర్తులగోరీలు దీనిమట్టునున్నవి. నేఁ
డు దీనిసమీపమున నొకచిన్నగ్రామముబయలు దేఁదినది. మఱముపర్ణిం
చుచున్న కాలమునాఁటికిఁ గూడ తత్సమీపమునఁ గొన్ని సమాధు
లుండుటచే జనులు రాత్రిలందుఁ డఱచుగ నాపరిక్కకుఁ బోవుచుం
డుట లేదు. ఈగోపురమునకిఁ బోవువారు శ్రమకిలుగకుండవిశ్రాం
తిఁ గ్రొత్తనుటకు నడుమనడుమనంతస్తులు మందిరములుఁగట్టఁబడియు
న్నవి. వీనిన్నెల్లఁ గడచి చివరియంతస్తుపై కెక్కి చూచువారినేత్రముల
కుఁగ్రిందనుండు మనుష్యులు పిల్లలవలెఁగన్పడుదురు. దీనియందుసా
ధారణముగాఁబరదేశగతులగుష్ఠకీలువసించుచుందురు. ఆనాఁడుసూ
ర్యాస్తమయ మైనవెనుక నిద్దఱుశిష్యులు వెంటరా నొకఫకీరు మెల్ల
మెల్లగ గోపురపుమెట్లనుండి క్రిందికిదిగెను. మెట్లసన్నిటినిదిగికిందికి
వచ్చి తనశిష్యులతోఁ గొన్నిరహస్యములనుజెప్పి చెఱియొకవైపునకుఁ
బంపి వారు బయలుదేఱిన నాలుగుగడియలఁ కతఁడు తత్పరిదేశమును
బాసి పరమువంకఁ బోవుచుండెను. అతఁడు షష్టివయఃపూర్ణుఁడగు
వృద్ధుఁడని నెఱసినగడ్డము తెలియఁజేయుచుండెనుకాని శరీరదార్ఢ్యము
జూచువారంతవయస్సుండుననిసిన్నమ్మరు. తనశరీరమునఁ బ్రాంతయంగ
రకాధరించి తలగుడ్డనుబెట్టికొని పూసలతావళమును దిప్పుచు నతఁ
డు పురముఁ బ్రవేశించి వీథులవెంబడిఁ దిరుగుచుండెను. రహీమాను
ఖాను చక్రవర్తియొద్ద సెలవునైకొనిరాజమందిరమునుబాసివీథిలోనికి

వచ్చువఱకు ఫకీరును దనచేతికారు చప్పుడు చేయుచు వినోదమునుగ ల్గించుపాటఁ బాడుచు నాస్థలమునకువచ్చెను. చక్రవర్తి తనవిషయము న నేమిచేయునో తనకాగితము దనవృత్తాంతములను నమ్మునో, న మ్మక ప్రాణములఁదీయించునో యని భయపడుచు మందగమనము తో వచ్చుచున్న ఖాన ఫకీరునుజూచి వారు భూతభవిష్యద్వర్తమాన ముల నెఱిఁగివారగుటఁ దానును విని యుంటఁ దన భవిష్యదవస్థనీఫకీ రు నడిగి తెలిసికొనఁ దలయునని తలంచి యాతనిసమీపమునకుఁబో యి విషయముతోఁ "అస్సలా మాలేఖు" మ్మని సలాముచేసెను. ఫకీ రును "ఆలేఖుంసలా"మని యదట నిలిచెను. అంతట వారిట్లుమాటా డిరి.

ఖాను—మీరు కులంబర ఫకీరులా? ముదార్య ఫకీరులా?

ఫకీ—నేను కులంబరఫకీరునె. అయ్యా! నాసంగతినీకెందులకు

ఖాను—అయ్యా! తమరు మహాత్ములు. పైగంబరులవంటి వారు. నాకు నేఁ డొక్కయాపద తటస్థించినది. అదియెట్లగునోమీరు తెలుపవలెను.

ఫకీ—(మాటవిని కొంచె మాలోచించి) హా! మహమ్మదు! మాలాఅల్లీ! నామీఁదదయగలిగియుండుఁడు. అయ్యా! నాకుఁదెలిసి నంతవఱకు నీయవస్థను దెలిపెదను, అది నిజమగునేని నీవు నూఱుగు రు ఫకీరులకు నన్నము పెట్టఁగలవా?

ఖాను—సందేహ మేమి! మీసెలవుప్రకారము జేసెదను.

ఫకీ—అయ్యా! నీవేరు రహీమానుఖానుకాదా?

ఖాను—(ఆశ్చర్యముతో) చిత్తము.

ఫకీ—నీపైని దుర్మార్గులు చక్రవర్తితోనేరములఁజెప్పిరి కాని మహమ్మదువారిదయవలన నీదగ్గఱనున్న కాగితములనుబట్టి నీమా టలోపైనుండును. నీశత్రువులు నశింతురు.

ఈవాక్యముల నాలకించినతోడనే ఖానత్యాశ్చర్యము నొంది "మీరు సర్వజ్ఞులరు. నేను బాపాత్ముడను. నాపాపములు నశించునట్లును నాకు శుభములుగల్గునట్లును నన్ను మీరాశీర్వదించి దేవతలఁ బ్రార్థింపవలెను." అనివేఁడుకొనెను. అంతట ఫకీరు సంతోషముతో నీపై నల్లాకు దయ గలదు. మహమ్మదీయుఁడ వగుట నీపాపము లుక్షమింపఁబడినవి. కాఫరు లందఱు నీచేత హతు లగుదురు. నీకు శుభమగు బొమ్మ అని, తాను సాగిపోయెను. ఖానును మహానంద ముతోఁ దనబసకరిగెను. ఆలోపునఁ జక్రవర్తి ఖానురాక కెదురు చూచుచు, నిర్హేతుకమైన యాలస్యమునకు వానిని నింధించుచు స మీపమున నున్న భానిసలపై మండిపడుచుఁ గొంతసేపటికి ముఖ్య మంత్రియైనజహందరులోపికి వర్తమానమంపెను. అతఁడును వచ్చి చక్రవర్తికి సలాముచేసి చేతులు జోడించుకొని యెదుట నిలువఁ జక్రవర్తి కూర్చుండు మని కనుసన్నఁ జేయ నొకపీఠమునైఁ గూర్చుండెను. అంతటఁ జక్రవర్తి వజీరును జూచి రహిమానుఖానుకొన్ని రహస్యము లగుకాగితములఁ దెచ్చినాఁడట ! వానిని మనము పరీక్షింపవలెను. అని చెప్పఁగా నావజీరు ఖానునిమిత్త మెదురు చూచుచు నుండెను. అంతలో రహిమానుఖాను కాగితములకట్ట చేతఁ బట్టుకొని మెల్లమెల్లగా మేడమెట్ల నెక్కి మూఁడవయంతస్తు మీఁదకు వచ్చి చక్రవర్తియు వజీరును నున్న మందిరముఁబ్రవేశించి వినయపూర్వకవందనముల సల్పి యెదుట నిలిచెను. చక్రవర్తి వాని నుచితాసనమునఁ గూర్చుండ నియమించి యతనిచేత నున్న కాగితము లకట్ట నండకొని విప్పిచూడ, నందు నాలుగైదు కాగితములుండెను. ఆకాగితములు మహారాష్ట్రభాషలో నుండుటవలన, నాభాష యందె వరికిని దెలియ కుండుటను వారందఱు మోఁచించి రాజభక్తిగలిగి మాయోపాయములం దాఁతేఁతేని వసంతభట్టను మహారాష్ట్రభాష్ల

హ్మానునకు వర్తమానము నంపిరి. అతఁడును నర్ధరాత్రి వచ్చినవర్తమానమునకు భయపడుచుఁ, జపలచిత్తుఁడైన పాదుషావలన నేమికీడు మూఁడునో యని, యీగండము గడచినయెడల భవానికిఁ గుంకుమపూజ జేసెద, నని మ్రొక్కుకొని యచ్చటికి వచ్చెను. అతని నుచితగౌరవముతోఁ గూర్చుండ నియమించి చక్రవర్తి యాకాగిత మునిచ్చి చదువుమనెను. అతఁడును నామాలాగ్రముగ వానినెల్లఁ దనలోఁ జదువుకొని యైదుకాగితములసియు నైదవడమాత్రము ముఖ్యమైనదనియుఁ జెప్పి దాని నిట్లు జదువనారంభించెను.

"శ్రీసూర్యకులప్రదీపకు లగుభీమసింగు మహారాజువారికి దే వగిరిరాజు రామదేవు నమస్కారములఁజేసి వ్రాయుమన్న దేమనిన ఈమధ్య మీకును గ్రూరుఁడైన యల్లాయుద్దీనుచక్రవర్తికినిమనస్పర్థలు గలిగినట్లును, జిత్తూరు రాజ్యముపై నతఁడు దండెత్త నూహించు చున్నట్లును మేము వినుచున్నాము. అది నిజమగునేని మిగులవిచారము నొందుచున్నాము. ఈవఱకు దక్షిణహిందూస్థానమునకు వచ్చి మమ్మాతఁ డోడించుట మీరు వినియుందురు. సమానాపదలోనున్న మనమిరువురమును క్షత్రియకులజులమునేక దేశీయులమునగుటచేనన్య మతస్థుఁడు దురాచారుఁడు నగుచక్రవర్తిపైఁ గలిసి యుద్ధముఁ జేసినపక్షమునగెలువకపోము. పౌరుషధనులు నభిమానసముద్ధులునగు మీకు మేము దోడ్పడినయెడల దైవానుగ్రహమువలనఢిల్లీనుండిమ్లేచ్ఛులను బాఁబోలవచ్చును మ్లేచ్ఛుఁడగు చక్రవర్తి దురాచారుఁడగుటచే స్వబలమునంపనేకు లతని కనిష్టులుగ నున్నారని విని సంతోషించుచున్నాము. మీదేశముమీఁద దండయాత్రముందుగజరగు నేని మాబలమును మీకు సాహాయ్యముగ నంపెదము. అదియింతట జరుగదేని మాకు మీరు సహాయముచేయుఁడు. నీతివిశారదుఁడగునీమోగిమనకుత్తరప్రత్యుత్తరములఁదెచ్చియిచ్చుచుండును. దీనికి

వెంటనే యుత్తరము నంపఁగోరుచున్నాము. త్వరపడవలయును.

రామదేవువాక్కిలు."

అనిమహారాష్ట్రిభాష నున్న యాయుత్తరమును బారసీకభాష లోనికిమార్చి చక్రవర్తికి విన్నవించి వసంతభట్టారకుఁడెను. చక్రవర్తి కాగ్రహమును నాశ్చర్యమును నేకకాలమున జనించెను. ఉత్తర హిందూస్థానమందున్న గొప్పరాజ్యమగుచిత్తూరును దక్షిణమునగొప్ప రాజ్య మగుదేవగిరియును గెలిసినఁ జక్రవర్తి వారలగెలుచుటయసాధ్యము. అందుచేఁ జక్రవర్తి భయపడి కిర్తవ్యమూహించుచుసీకీకాగితము లెట్లులభించినవి? అని ఖానును నడిగెను. ఖానేమోయబద్ధములఁ జెప్పుట కాలోచించు చుండెను. ఈయుత్తరమునబట్టిచూడ నీవఱకు రాజపుత్రులు మహారాష్ట్రుల కేమియువ్వాసినట్లు కనఁబడదు! మహారాష్ట్రులు ముందుగ రసపుత్రులకు వ్రాసినకాగితములుమనకుదొరకినవి కాఁబట్టి భీమసింగీవార్త యెఱుఁగఁడు. అనివజీరుపలుకఁ దద్వచనములయందుఁ జక్రవర్తి విశ్వాసముంచి యీనని తలఁచూఁచి నీకెవరివద్ద నివి లభించినవి? అని ఖానును మరల నడిగెను. అంతట ఖానులేచి చక్రవర్తి కభిముఖుఁడైనిల్చి చేతులుజోడించి, "ఓమహాప్రభూ! మనసింగుపై మీకుఁగలగొప్పయభిప్రాయమునుజెఱుపుటకు నాకిష్టములేదు. అయినను మీయాజ్ఞ శిరసావహించి రాజ్యముకొఱకును మీకొఱకును బాటుపడునట్టివాఁడనగుటచేఁ జెప్పకతప్పదు" అనెను. విని యాశ్చర్యమునొంది మదనసింగుసమాచార మెందుకు? అతని కీవృత్తాంతము తెలియునా యేమి? వేగముగఁ జెప్పు మని చక్రవర్తిత్వరపెట్ట ఖానిట్లనియె. ఈకాగితములు నాకు మదనసింగునొద్దనేలభించినవి. అతనిదగ్గఱ నీకాగితము లున్నవనివిని నాసేవకుల నంపి బలవంతముగ వీనిని దెప్పించితిని. నేనీపని కేవల రాజభక్తితో నొనర్చినను దాసులుగొట్టించి దోఁపిడి చేసితినని యేలినవారితో దుర్నామ్నులు చె

ప్ప విశ్వసించి నాపయినలుక వహించినట్లున్నది. ఆమదనసింగునకును యోగికినిబరమమైత్రి కలదు. అయోగియెవరో నిలుకడమీఁదఁదెలియవలయును. అనవుడు జక్కివర్తి యాగగ్రహము పట్టఁజాలక తత్క్షణమే యామర్మజ్ఞునిఁ బట్టి యేల చెఱలో వేయలేదు? నీవు సమయోచితబుద్ధి లేనిగాడిదవు, అని తిట్టుచుండఁగా రహిమానిట్లు చెప్పుచుండెను. "మదనసింగును నఱకవలెననియే నేను రోషముతో ఖడ్గమునెత్తి యాపాపాత్మునిపయిఁ బడితిఁగాని నాజపుజంగుననున్నఁ బట్టుకొనియాపెన". అనవుడుమండిపడి వీరమునుండిలేచి చక్రవర్తి నాజరుజంగడ్డువచ్చెనుగా? అతఁడును వానితోఁ గలిసెనా? యనియడిగెను. అంతఖానుమెల్లన నిట్లనియె, "దేవరవారు నన్నుఁజూచుమించినపడుమున నాసంగితి మరవిచేసికొందును. మదనసింగునకు నాజపుజంగాప్తమిత్రుఁడు. లతఁడీకుట్రలోఁ జేరకున్నయెడ, విదేశీయులు విమతస్థులునగువారి కీస్నేహమెట్లు కుదురును? దానికి నిదర్శనముగ నిప్పుడు చదివినయుత్తరములో మనబలములోఁగొందఱు రాజపుత్రులతోను మహారాష్ట్రులతోనుజేరుదురనియుండలేదా? నాజరుజంగుమొదలగువారుండుటచేతనే యీయుత్తరమునటులున్నది." అనిచక్రివర్తికిసలహాముచేసి ఖానుకూర్చుండెను. తరువాతఁజక్రివర్తి వజీరును వసంతభట్టునుజూచి నాజరుజంగువిషయమున మీయభిప్రాయమేమి? అనిపలుకవజీరిట్లనియె "ఆవిషయమున నాతఁడెట్లు చెప్పుకొనునో విని కర్తవ్యమూహించుట శ్రేయము" అనుచుండఁగా పాదుషా దీని కతనివలన వినుట యెందుకు? లిఖితనిదర్శనముండఁగానిందబద్ధమేమున్నదిఅనెను తాను ద్రవ్వినగోతిలో మదనసింగును నాజపుజంగును దప్పకపడుదురను పూర్ణవిశ్వాసముతో రహిమానుఖానానంద మొందుచుండెను. చక్రివర్తి రాజపుత్రుల్పై దండెత్తుట కర్తవ్యమగునాకాదాయనితనలోఁ దానాలోచించుకొనుచు, రాజపుత్రుల దేశముపైదాడివెళ్ళదమావద్దా? మదనసింగుతో సంధియాత్రి లేదనిచెప్పినాము. ఈవిషయము

న మీానుభిపాయమేమి? అనియడిగిన రహిమానుఖానిట్లనియె. మ హాప్రభూ! రాజస్థానదండయాత్రమీరు మానవలదు. రాజపుత్రులు పైగాంభీర్యము గలవారే కాని నిజముగ బిఱికివారు.చిత్తూరు జయిం పకున్న యెడల మహమ్మదీయులు రసపుత్రులను జయింపజాలరని పా జలకు మనస్సు గౌరవము తగ్గును? అనిచెప్పగానే చక్రవర్తియనది సరేయని యేపురాత్రి దర్బారుగును. అప్పుడు దండయాత్రసంగతి నె ల్లరకుదెలియు జేయుడుము. ఈరాత్రిప్రొద్దువోయినది.మీరురహస్యము నుబయలు పఱుపకుడు, అని చక్రవర్తి లేవగా రహిమానుఖానపుడు మరలమదనసింగుతో దేవరవారయుద్ధమునకు రామనిచెప్పటమిగుల లాభము. మరము దండెత్తి రామనివా రసుకొనుచుండ నాకస్మికముగ వారిపైబడి యోడింప వచ్చు, ననెను. పాదుషాపకపక నవ్వి శభా బాస్ మంచియోచనచేసినావు. నీవంటిబుద్ధిమంతుడుమారాజ్యములో నింకొకడు లేడు. అని వజీరునువీడుకొలిపి రహిమానుఖాను వసంత భట్టును దీసికొనిపోయి వేఱువేఱుగ నిద్దఱికిని జెఱియొకరహస్యమును జెప్పి పుచ్చెను. ఖాను తనబసకు బోవుచుండ మార్గమున గులందిరు ఫకీరు మఱల నగపడి యతనిని బలుకరించి నీపని నేజెప్పిన ట్లయినది గదా ? యని యడుగగా నైన దని చెప్పి ఖాను ఫకీరుకోరిక మీాద నతని కారాతీర్చి జరిగినవిశేషము లన్నియు విన్నవించెను. మఱునాటి యుదయమున జక్రవర్తి రహిమానుఖానును దనసన్నిధికి రావించి దండయాత్రనుగూర్చి ముచ్చటించుచుండగా మఱింతపోత్సాహము కలిగింపఁ దలచి ఖాను దేవరవారికి నే నొకప్రియము విన్నవించెద. చిత్తూరురాజ్యసంరక్షకుడగుభీమసింగుమహారాజుభార్య పద్మినియను నొకజగన్మోహనాకార కలదు. ఆమెను బోలుసుందరులు పృథివంచమున లేరు. మహాచక్రవర్తులైనతమ కాసుందరితగినది. ఈదండయాత్రవలన రాజస్థానము లోబడుటయేగాక పద్మినియు మీకు లభించును అని

విస్మయించినతోడనే యమితానందభరితుఁడై చక్రవర్తి వజ్రిస్తుంగ రము ఖానునకు బహుమానము నొసంగి, సాయంకాలపుదర్బారునకు మరల రమ్మని యాతని సంపివైచెను.

---

## ఏడవ పరికరణము.

ఆనాఁటిరాత్రి కొలువుకూటమునదర్బారు జరిగెను. నానాభాగ ములనుండి ఖల్లాదారులు, జమిందారులు, పెద్దలు వచ్చి చక్ర వర్తికిఁ దమతమయధికారగౌరవంబుల కుచిత మగరీతిని నజరులనర్పించి యర్హమర్యాదల నొందిరి. చక్రవర్తిపలన ననేక బిరుదములఁ బొందిన ఢిల్లీనగరవాసు లగుమహమ్మదీయప్రభువులుఁ గూడ వచ్చి దర్బారు నలంకరించిరి. అంతట నాజరుజంగు వచ్చి యుచితాసనమునఁ గూర్చుండెను; సభ పూర్ణమైన వెనుక చక్రవర్తి రాజపుత్రస్థాన దండయాత్రనుగూర్చి తన యభిప్రాయమును బూర్ణముగ నెఱిఁగించి సైన్యములును, సేనానాయకులును యుద్ధసన్నద్ధులై యుండవ లయునని యాజ్ఞ యొసఁగెను. అదివఱ కెప్పుడును దర్బారులయందు నాజరుజంగు నతిగౌరవముతోఁ జూచి యాతని యాలోచన నడిగెడి చక్రవర్తి యాడిన మాతనివంకఁ జూడక, దర్బారుముగిసెడువఱకుఁ బ్రభోప ముతో మనలోననేకులు రాజద్రోహులున్నారు. మాసామ్రాజ్యము మాశత్రుపక్షమునఁ జేరి మాప్రాణములఁ దీయఁ గోరుచున్నఖా రీసభలో ననేకులు గల రని పలుక సభాస్థలమెల్ల నిశ్శబ్దమయ్యెను. అచటఁజేరిన సామంతు లందఱు నొకరిమొగమువంక నొకరుచూడ నారంభించిరి. అప్పుడు జరగుచున్నకలవరపాటునవలోకించిన చక్రవర్తి సభ నుద్దేశించి, మీరందఱు నిట్లనుమాన మొందవలదు, మాకిట్టి

యనుమానమునకు నెడ మొసఁగినవాఁడు మాకత్యంతాప్తుఁడని మే మిదివఱకెంచుకొనుచు వచ్చిననాజరుజంగు. అతఁడు నాజప్రుత్రులలోఁ జేరి మనపైఁ గుట్రలుఁజేయుచున్నాఁడఁట. అతనికుటుంబమునకు మే మొసలిపిన మహోపకారమునకు మాకితఁడుచేసిన ప్రత్యుపకారమిదా యని యెఱుఁగెత్తి చక్రవర్తి పలుక, నాజరుజంగు గుండెలు ఝల్లు మనియెను. రహీమానఖాను ముఖము మందహాసముతోఁగూడుకొని యుండెను. మహమ్మదీయసామంతులహృదయము లాశ్చర్యముతోను విచారముతోను నిండినవి. పిడుగువలెఁదనపైఁబడిన యపనిందభరింప లేక నాజరుజంగు ధైర్యముదెచ్చుకొని చక్రవర్తికభిముఖుఁడై "మహా ప్రభూ! నాచేసిన యపరాధ మేదియు నేనెఱిఁగినంతవఱకు లేదు. నా యపరాధమును నాకెఱిఁగించి యది యిందు బుజువుచేసి యీమహా జనమధ్యమున నన్నుశిక్షించుటయుచితముగాని నిష్కారణముగ శూల ములవంటి మాటలతో నన్ను బాధపెట్టుటతగదు. నేనునారాజునకును నాదేశమునకును వ్యతిరేకముగ నెన్నఁడు బ్రివర్తింపలేదు." అని సభ్యులకెల్లఁ జాలిజనియింపఁ బలికిన నాజరుజంగు వచనంబులు చక్రవర్తి లక్ష్యపెట్టక మహాకోపమున "నీవింక మాటలాడవలదు. నీవు చేసిన యపరాధమునకు నీయుద్యోగము నూడఁదీసినారము. నీవు నేన కధిపతిగ్ననుండఁదగవు. నీతండ్రితాతలయంచలిగౌరవమునుబట్టి నిన్ను [illegible]తోఁ విడిచినాము. పొమ్ము" అని తక్షణము సభనుండి నిష్క్రమించెను. నాజరుజంగు పరువుగలయుత్తరహిందూస్థానమహమ్మదీయ కుటుంబములోనివాఁడు. అతనితండ్రిబానిసవంశమునాఁటనుండి [illegible]జక్రవర్తులకొలువునున్నండి యావంశనాశనానంతరమున జలాలుద్దీనువద్ద సేనానాయకుఁడుగ నుండెను. ఈకాలమున వృద్ధుఁడై పనిచేయఁజాలక తనకుమారుని రాజసేనయందు నియోగించితానింటి నద్దనుఖముగఁగాలక్షేపముఁ జేయుచుండెను. చక్రవర్తికినాజరుజంగుపై

నీవఱకును నమ్మకము దయయు నుండెనుగాని రహిమానుఖానుని దుర్బోధనలనలస నిష్ప డలుక ప్పుట్టెను. అట్లు పరాభవము నొంది నాజరుజంగు తనగృహమునకరిగి జరిగినవృత్తాంతమును జనకున కెఱిం గింప నతఁ డావార్తవిని యద్భుతపడి రాజభక్తికి బుట్టిన ల్లని ప్రజలచే స్తోత్రిమఁ దిన తనకుటుంబమున కది గౌరవహానత యని చింతాక్రాంతుఁడయ్యెను. ఇచటఁ జక్రవర్తిదర్బారునం దున్నవారిని జూచి "యీకొలువులోని సరదారులెవ్వరును, లోలోపలఁగుట్రిబుసలు పక నాకుఁ బ్రతిపక్షులుగా నుండువారు నిరాటంకముగ నాకొలువు విడిచిపోవచ్చు" నని సెలవిచ్చెను. అమాట నాలకించి సభాసదు లెవ్వరును లేవనెత్తి గాని యొక పురుషుఁడుమాత్రిము లేచెను. మాయలమారియగు వసంతభట్టను మహారాష్ట్రుఁడు తన మానసము నుండిలేచి నిర్భయంబుగఁ గంఠమెత్తి యేలికతో నిట్లనియెను. "ఓ మహాప్రభూ! ఈవఱకుఁ జాలకాలమునుండి తమవద్దసేవఁజేసినవాఁడను. నేనింకఁదమనద్దనుండఁజాలను. ప్రభువువారికూరస్వభావమును జూడ నాకిం దుండుట కిష్టముగ నున్నది. నాకు సెలవొసంగుఁడు" అని మహారాష్ట్రుఁడాడినతోడనే పండ్లు పటపటఁగొఱుకుచు దురాత్మ! మాకొలువు నీకుభారముగనుండినఁ బోఁదగును. కాని యిట్టికాఱుకూతలఁ గూయనేల? మాపతిపక్షులు నిర్భయముగఁ గొలువువిడిచిపోవచ్చునని మేమభయహస్త మిచ్చియుండుటచే నిట్టికాఱు లఱచియును భ్రాణములకోఁ బోఁగలిగితివి పొమ్ము" అని చక్రవర్తి "ఈతఁడు మాకిదివఱకుఁ జేసినసేవఁబట్టి వధింపక విడిచినారము. వెంటనే యీతనిఁ దీసికొనిపోయి కారాగృహమున బంధింపుఁడు" అని భటుల కాజ్ఞాపింప వారట్లుచేసిరి. ఇట్లురాజస్థానదండయాత్రిను బ్రికటించిచక్రవర్తిదర్బారుచాలించెను. అందఱునుదమతమనిలయముల కరిగిరి. నాజరుజంగుతండ్రి మహావిచారమున మునిఁగి తనకుమారుని

వెంటఁబెట్టుకొని యారాతిరి చక్రవర్తిదర్శనముచేసి యుచితసత్కారమునొంది వేడుకొనఁగాజక్రవర్తిదండయాత్రకోఁ దనసైన్యముతోఁ గూడ నాజరుజంగు వచ్చుటకుమారాత్రిముసెలవొసంగెను. అంతట్రిరో దృష్టినొంది నాజరుజంగు దండ్రియు నింటికిం జనిరి. మఱునాఁడు సూర్యోదయకాలమున ఢిల్లీనగరమునందు వసంతభట్టు చెఱలోనుండి పాఱిపోయెనని యొకవాడుక పడెను. అట్టిమహాద్భుత మిదివఱకు నెన్నఁడుఁ గనివిని యెఱుఁగమని జనులు పరిపరివిధములఁ జెప్పుకొన సాగిరి. కొహ్‌గృహాధికారి భయముచే వడఁకుచువచ్చి పాదుషాపాదములపైఁబడి యేడ్చుచు నావార్తఁదెలిపి తుమియింప వేఁడుకొనెను. చక్రవర్తియు నాశ్చర్యముకొంది యాతనికభయమిచ్చి వసంతభట్టును బట్టి తెచ్చినవారికి నూఱునఱహాలు బహుమానముగ నిచ్చెదమని పట్టణమునఁ జాటఁబంచి యతనినివెదకుటకై యనేకులను బంపెను.

అక్కడనట్లు నారాయణసింగు చెఱలో నుంచఁబడిన రాత్రి వర్ణింపనలవిగాని మహాదుఃఖము నంది తెల్లవారినదాక నిద్రలేక తనకు సంభవించినమహాపదకంటె మనుమరాలిసంగతి యేమయ్యెనాయని యెక్కువసంతాపము నొందనారంభించెను. మఱునాఁడుదయమున హేమలత యెచ్చటఁగనఁబడ లేదని తెలిసినప్పు డామె మృతినొందియుండునని నిశ్చయించుకొని యతఁడు కంటికి నీలకు నేకధారగా నేడ్చుచు నడుమనడుమ మూర్ఛిల్లి యామూర్ఛలో హేమలతా! మందులసంచి తెమ్మనికలువరించుచుఁ గలఁతనిదగిలిగిసప్పుడు మరుమరాలిపై దుస్స్వప్నములఁ గనుచు లేచి విలపించుచు, మల కువగనుండునప్పుడు, అమ్మా! హేమలతా! చిన్నతనమునుండి ముద్దల్లి దండ్రిలులేని పసిపిల్లను నిన్నుఁబెంచి నేఁడు నేలపాలు చేసినాను. అమ్మా! నీవేనూతిలోఁబడి చచ్చినావు. నాకడుపుమీఁదఁదలపెట్టుకొని నీవిఁక నెన్నఁడును నిద్రిబోవుగదా. కథలనుజెప్పుమని నన్నిఁకరాత్రి

బలవంత పెట్టువారెవరు? అయ్యయ్యో! ఆనాటిరాత్రియే మనకు గడసారి కాబోలును లని పరిపరివిధముల హేమలత చేసినచేష్టలను నామె ముద్దుమాటలను దియ్యనిపాటలను, దలచితలచి పిలపించుచుండెను. అమ్మునాటి మధ్యాహ్న మతనికి గోవిందశాస్త్రి భోజనమును దెచ్చిపెట్టెను. ఈపరికారమొకవారముగతించునప్పటికిఖాను ఢిల్లీకిబోవలసి వచ్చెను. ఖానస్థానమునందంతకంటె గరోటకుండొకడు నియమింపబడెను. అతడు ఖానుచేతికిందనున్న చిన్న యుద్యోగస్థుడేయైనను నధికారియైనతోడనే గర్వముగలవాడై జనసామాన్యముతో మాటలాడుట తన గౌరవమునకుదగదనియు దనతో సమానులు లేరనియు దురభిప్రాయమునొంది తనకంటెనైను కటిఖానే గుణవంతుండని జను లనుకొనునట్లు నర్తించుచుండెను. అతడాయుద్యోగమునకువచ్చిన నాల్గుదినములకుజెజ్జరపరీక్షచేసి నారాయణసింగును మూలవిరాజుచి నారాయణసింగు బ్రాహ్మణులు తెచ్చియిచ్చిన భోజనమును దినగూడదు. ఇచ్చటమహమ్మదీయులు వండిన యన్నమునుదినవలయునని యాజ్ఞనొసంగెను. ఈయుత్తరువు వలన మహమ్మదీయుండగు తనకు భ్రాంతిలేకపోయినను పరమత సహనము గలవాడగుటచే సూలవి నారాయణసింగుస్థితికి మిగులదుఃఖింప నారంభించెను. మఱునాడు మధ్యాహ్నము తుపాకిలిద్దఅన్నమువండి చిప్పలోవైచితెచ్చి నారాయణసింగును భుజింపుమనిరిగాని యోత్తడ్డుతక నుపవాసములుచేయుమండడగా నతనికి బ్రాణాపాయము వచ్చునటెమడలడకర్తవ్యమేదనకుమాటవచ్చునని భయపడియొక్రొత్త యధికారి యాతనికెప్పటియట్లు బ్రాహ్మణులన్నము పెట్టవచ్చునని యుత్తరువుచేసెను. వారాపత్కారముగా జేయుచుండిరి. ఈసాహేబు మతవిషయమైన పట్టుదలగలవాడని మహమ్మదీయులెఱిగి మూలవిని గారాగృహమునుండి విడువుమని సాహేబును బలవంత పెట్టసాగిరి.

వారిపోత్సాహమునకును స్తోత్రములకును సాహేబు మిగులసంతోషించి యొకనాఁడు చకితవిద్వద్దనుండి తనకు తర్జుమపు వచ్చెనని సూత్రములని విడుదలచేసెను. తోడివానిని విడిచి తన్ను బాధించుట నారాయణ సింగునకుఁ గష్టముగనుండుటకు మాటుగ హూలవి స్వేచ్ఛగానున్న పట్టణమునఁ దనవిషయమై పనిచేసి తనకు బంధవిమోచనఁగల్గించు నని సింగు సంతోషించుచుండెను. హూలవియును విడువఁబడినతోడనే తన ముసలినెచ్చెలికి సాయము చేయుదునని వాగ్దానముచేసి తద్విషయమయి ప్రయత్నము చేయుచుండెను.

---

## ఎనిమిదవ ప్రకరణము.

ఉత్తరహిందూస్థానమునందలి క్షత్రియకుటుంబములలో రాజస్థాన ములోనిమీవారు రాజ్యమునేలుకుటుంబమేమొక్కవోనిపరాక్రమము తోడను సత్కీర్తితోడను నగ్రగణ్యమైయొప్పును. మహమ్మదుగోరీ హిందూదేశముపై దండెత్తినచ్చి యాకాలమున నుత్తరహిందూస్థా నమునం దుండెడిరాజులనెల్లస్వదేశములనుండి పాఱఁదోలెను. అప్పుడు రాజ్యభ్రష్టులైన రాజకులశిఖామణు లందఱును దద్దేశమున స్వతంత్ర రాజ్యముల నేర్పఱచుకొని వసించుటఁజేసి యాదేశముఁకు రాజస్థాన మనుపేరు కలిగెను. ఆరాజస్థానమునం దనేక రాజప్రకృతికుటుంబము లున్నను వారిలోఁ జిత్తూరుకుటుంబము నేఁటికినిగౌరవమునందుఁద్దొల్లిటి స్థితికిఁ దీసిపోకయున్నది. మీవారు రాజ్యమునకుఁ జిత్తూరురాజధాని యైయుండెను. ఆకాలమునందు రాజస్థానమునఁజిత్తూరునకుసమానమైన పట్టణ మేవిషయమునను లేదు. చిత్తూరురాజవంశము శ్రీరాముని ద్వితీయపుత్రుఁడగు కుశమహారాజసంతతి యని చెప్పుదురు. అందు

చేత సూర్యవంశజు లనియు రాజకులప్రదీపకు లనియు వారిని రాజు లందఱు గణింతురు. పరాక్రమమునందును సత్కులప్రసూనతయం దును సద్గుణవైభవమునందును రాజస్థానము నందలి తక్కినరాజులు చిత్తూరురాజులకుఁ దీసిపోవుటంజేసి వారందఱుఁ బాలకాలమునుండి చిత్తూరుకుటుంబగౌరవము నెఱింగి యారాజులను దమకుసార్వభౌము లుగనేర్పఱచుకొని వారియాజ్ఞలకు బద్ధులై యుండెడివారు. శత్రురా జులు రాజస్థానముపై దండెత్తినపుడు చిత్తూరురాజునకుఁ దక్కినవారందఱు నొకకట్టుగవచ్చి సాహాయ్యము జేయుచుండుటయు గలదు. మఱియు వర్ణించుకాలమునఁ జిత్తూరునకు మహారాజు లక్ష్మణసింగనునొక బాలుఁడు. చిన్నతనముననే యాతనితండ్రి పరలో కగతుఁడగుటచే నాతనిపినతండ్రియు శూరశిఖామణియు సింహపరా క్రముఁడునగు భీమసింగమహారాజు లక్ష్మణసింగునకు సంరక్షకుఁడ యి రాజ్యపరిపాలన మొనర్చుచుండెను. అతఁడు యుద్ధమునం దెంత శౌర్యవంతుఁడో రాజకార్యములయం దంద నిపుణుఁడు. అతనికి రణ రంగమున నెంతసాహసమో న్యాయపరిపాలనమునం దంత శాంత ముండెను. లక్ష్మణసింగప్పటికిఁ బదునాలుగేండ్లప్రాయము గలకు మారుఁడైనను శౌర్యసద్గుణములచే మిగుల వృద్ధుఁడై యుండెను. రాజస్థానముపై ఢిల్లీచక్రవర్తి యగు నలాయుద్దీను దండెత్తునని భీమసింగు విని చక్రవర్తి సమ్ముఖమునకు మదనసింగును రాయబా [illegible]ంపెను. చిత్తూరునేనానాయకుఁ డగు పరితాపసింగునకు మదన సింగన్నకుమారుఁడు. అతఁడు బాలుఁడయ్యు దృఢశరీరభక్తియుక్తు డు విమలగుణసంపన్నుఁడు నగుటచే మహారాజున కాంతరంగికుఁడై రాజకీయవ్యవహారములయందుఁ గొంతభారము గహించి పాటుపడు చుండెను. ఇందుచేత నాతఁడు చక్రవర్తికడకు నంపఁబడి పాలిగా మును విడుచునంతవఱకును జరిగినవృత్తాంతమును మీరందఱు వెఱుఁ

సుదురు. చిత్తూరునుండి రాయబారిగ నేగినమదనసింగు దర్బారునం
దుఁ గడుచమత్కారముగ సంచరించుటచేఁ జక్రవర్తి యాతని నె
క్కుడుగౌరవముతోఁ నాదరించెను. కాని కార్యములయం దాతనితోఁ
గపటము విడిచి మాటలాడలేదు. చిత్తూరుపై దండయాత్రిజరుపు
టకుఁ దనకిష్టము లేకనియు నెట్టికారణముగూడ లేకనియు రాజ
ప్రతినిధితోఁ నత్యంతమైత్రికుండుటఁ దనమనోరథ మనియు జక్రవర్తి
యాతనితోఁ బలికి యతనిని సబహుమానముగ దేశమున కంపెను.
మదనసింగు చిత్తూరునకు వచ్చినవాఁడె తనసందేశార్థమును భీమసిం
గుమహారాజునకు నిశ్శేషముగఁ దెల్పెను. అంతట మహారాజును
దక్కిన యుద్యోగస్థులును సంతోషముసఁ బొంగి మదనసింగును స్తో
త్రిముజేసిరి. మదనసింగింటికి వచ్చిపుత్తోడనే తఁడపినతల్లియగు సు
వర్ణబాయికి నమస్కరించి యామెయాశీర్వచనములఁ బొంది యనేకా
శీర్వాదములఁగూర్చి యామెతోఁ ముచ్చటించెను. మాటలాడునప్పుడు పర
భ్యానముచేతఁ దడబడుచుండుటయు నారాత్రినిదురలేక నటునిటు వి
హరించుటయు సువర్ణబాయిచూచి యతఁడు మోహపరవశుఁడై
యుండెనని కనిపెట్టెను. మఱునాఁ డుదయమున మదనసింగుతోఁగూ
డఁ బ్రియాణము జేసినకృష్ణసింగనుసేవకుని దత్కారణమునఁగ నా
తఁడు హేమలతసమాచారమును నామె యందాతని చిత్తముఁ దగు
లుటయు సమగ్రముగా విన్నవించెను. సువర్ణబాయి యుత్తమకులస్థు
రాలగుటచే హేమలతవంటి బీదకన్యను దనకుమారునకు భార్యగా
గ్రహించుట కిష్టపడక తనభర్తయగు పృథ్వీరాపసింగున కావార్తఁ దెలి
గించి యతఁడును దనతోఁ సంకీభవించునట్లు జేసెను. మదనసింగు రెం
డుసంవత్సరములపాయము గలవాఁడైనపుడు తండ్రి మాధవసింగు
మహాయుద్ధమున మృతుఁ డయ్యెను. మృతినొందిన భర్తకళేబర
ముతోఁ నాతనిభార్యయు మదనసింగుతల్లియు నగుమోహిని యు

వాడుకపరికారము సహగమనముచేసెను. సువర్ణబాయికి బిడ్డలులేకు గనుక బావకుమారుఁడగు మదనసింగును బెంచుకొని యామె కడు గారాముగఁ జూచుకొనుచుండెను. పరితాపసింగునకు మాళవసింగు దమ్ముఁడగుటచే నాతనిసేనానాయకత్వ మితనికిచ్చి చిత్తూరుప్రభువు లీతనిగౌరవించిరి. అనాఁటనుండియు సువర్ణమతనిత ల్లిగనుఁబ్రతాపసింగును దండ్రిగను నెంచికొని మదనసింగు తల్లిదండ్రుల మఱచి సుగుణసం పత్తి గలవాఁడై తండ్రికిని గుటుంబమునకును గీర్తిఁదెచ్చు చుండెను. మదనసింగు చిత్తూరు ప్రవేశించి హేమలతా నారాయణసింగులను మఱువక యొకదినమున మహారా ష్ట్రంటిగి నున్నప్పుడు పాలిగ్రామ మున సకలకష్టములతోఁ గాలముబుచ్చుచున్న వృద్ధుని వాని మను మరాలిని రాజస్థానముకుఁ బిలిపింపవలయు ననిచెప్పి యనేకవిధ ములఁ బ్రార్థించెను. ఏమూళ్ళుఁడగు భీమసింగు వారల దైన్యమును విని విచారించి చక్రవర్తికిని దమకును జరుగుచున్నసందేశములు ము గిసినతరువాతఁ గొన్ని నాళ్ళకు వానిని రావింప నగు ననిచెప్పి మద నసింగును సంతోషపెట్టెను. మదనసింగునకు హేమలతయందు రాగము నానాటికి దృఢ మగుచుండ నామె యెంతదూరము నున్న ను సింగుహృదయ మామెసమీపమునఁనే యుండెను. ఇట్లు మదన సింగు మదనాగ్నిచే వేగుచు నాగతానాగతవేది యని ప్రసిద్ధి కె క్కినచిదానందయోగిదర్శనము జేయఁగోరి యొకనాఁ డతఁ డున్న రామదేవునిమరమున కరిగి యోగిని దర్శించి నమస్కారముజేసి య తఁడు గనసన్నఁజేయ నొకచోటఁ గూర్చుండి యితఁ డింత నిండు జవ్వనమందే యోగాశ్రమస్వీకార మేలచేసెనోయని యోచించుచుం డెను. చిదానందయోగి సాక్షాత్కరించువాఁడగు మని జనులు చెప్పుకొ నుట కలదు. మదనసింగు ముఖవిలాసము జూచి యితఁ డేదోపని మీఁద వచ్చినాఁ డని తెలిసికొని యోగి "బాబా! ఏమి సీ విటు వచ్చినావు?" అని యడిగెను.

మద.—స్వామీ! మీదర్శనమునకే వచ్చినాను.

చిం.—నీవేదో యమృగవలెనని వచ్చినట్లున్నావు అమృగ వచ్చుకు.

మద.—అయ్యా! దూరదేశమున నాకాప్తులున్నారు. వారును ఖుషాలై యున్నారా?

చిం.—నాకు తురకలా? హిందువులా? ఏజాతివారు?

మద.—హిందువులు మారాజపుత్రులు.

ఇట్లు మదనసింగు చెప్పినతోడనే కొంచె మాలోచించి చిం నందయోగి పైకిఁజూచి స్ఫటికాక్షసూత్రమును దిగ్గి సంచిలోనుండి యొకతాటియాకు గ్రంథమును దీసి యొక చిన్నప్పుల్లతో మూడుమాటు లావుస్తకముపయిఁ గొట్టి గ్రంథమును విప్పి యేదియో చూచి యోగి యిట్లనియె. బాబా! నీవడిగినప్రశ్న రామదేవు నను గ్రహముచే నాకుఁ బూర్ణముగఁ దెలిసినది. నీ వడిగినవారిలో ముసలివాఁడొకఁడున్నాఁడు. పదునాలేండ్లకన్య యొకతెయుఁ గలదు. వారిద్దఱు నాపదలో నున్నారు. ఆమె యతనివద్ద లేదు. పరదేశమందున్నది. వారి కింతలోఁ గష్టము తొలఁగునట్లు తోఁచదు. అని చెప్ప మదనసింగునకు ముఖనికాసము తగ్గెను. తరువాత యోగివద్ద సెలవు గైకొని యాత్రఁడింటి కరిగి యాదిన మన్నమును ముట్టక విచారగ్రస్థుఁడై యుండెను. రాత్రి జామైనతరువాత మదనసింగు మంచముపై శయనించి యుండఁ గృష్ణసింగు వచ్చి యాత్రనితో "అయ్యా' మహారాజుగారు త మ్మొకసాత రమ్మని వర్తమానము పంపినారు. వీధిలో వారిసేవకుఁడున్నాడు" అని నమ్రతతో విన్నవించుటయు వెంటనే మదనసింగు తల్లిదండ్రులకావార్తఁ జెప్పి రాజసమ్ముఖమునకరుగుటకుఁ దగు వస్త్రాలంకారములధరించి యశ్వారోహణముఁ జేసి తిన్నగఁగోట కుఁజని, రాజపుత్రభటులుకావలియున్న యనేకద్వారములుగడచి

మహల్ పరివేశించిగుట్టముదిగి మహారాజుకూర్చుండియున్న గదిలోనికిఁ బోయితనయేలికయెదుట నిలుచుండెను. భీమసింగతనినిజూచి "గురూ రా! ఇచ్చటఁగూర్చుండు"మని చెప్పి వీరమునుజూపెను. అగదిలోనొక యున్న తాసనము భీమసింగు గూర్చుండియుండఁగా రత్నసింగును బ్రిక్కను గూర్చుండి వినతండ్రివైపు జూచుచుండెను. వారికట్టెదుట నెట్టని వస్త్రములు గట్టుకొని నిలువఁబడియున్న యొకపురుషునిజూపి "కుమారా! ఈతఁడొకవిచిత్రవృత్తాంతమును జెప్పుచున్నాఁడు. నీవును దానిని విని కార్యాంశము నాలోచింపుము" అని మహారాజు మరసింగుతోఁ జెప్పి యెదుట నున్న యాపురుషునివంకఁ జూడ నతఁడు "మహారాజా! నేనుమహారాష్ట్రదేశస్థుఁడను; బ్రాహ్మణుఁడను. నాపేరు వసంతభట్టు. నేనీనడుమ ఢిల్లీచక్రవర్తియగుఔరంగజేబుదగ్గిరకొలువులో నుంటిని. కాని యతని దౌర్జన్యమును దురాచారమునుజూచి సహింప లేక యాతనికొలువు విడిచివచ్చినాను. గోవులను జంపు మ్లేచ్ఛులదగ్గఱ నింతకాలము గొలువుసలిపినపాపము నాకాశీవిశ్వేశ్వరుఁడు క్షమించును గాక! స్వదేశీయులును వేదశాస్త్రసంరక్షకులునగుమీరు లువు నిఁక జేయవలయునని మీపాదములచెంతఁ జేరినాఁడను" అని విన్నవించిన యాకథ విని మదనసింగు మహారాజున కభిముఖుఁడై "స్వామీ! ఈతనిచరిత్రము నాకు సందేహాస్పదముగ నున్నది. దేవర వారును మోసంపవలె" ననెను. ఆమాటలువిని భీమసింగుతో దేవా! ఈబాలుని మాటలునమ్మి నాపైననుమానపడఁబోకుఁడు. నేను జేయఁ బోయెడి యుపకారము ముందుముంచు నాకార్యములవలననే మీకు బోధపడును. అలాయుద్దీనుయొక్కగుట్టుమట్టు నాదగ్గర నున్నందున నేను మీరనాయాసముగఁ జక్రవర్తినిగెలుచునట్లు చేయఁగలను" అని మహారాష్ట్రుఁడు పలుక భీమసింగు సచ్ఛీలుండగుటచే ననుమానపడక వానికి నెలకు పదివరహాలు జీత మేర్పఱచి యుద్యోగమిచ్చెను. మహా

రాష్ట్రుని చమత్కారసంభాషణమున బాలుఁడైన లక్ష్మణసింగు వాని యెడల వసురాగము గలిగియుండెను. మదనసింగు కేలనో కాని వసంతభట్టు చూపులును, రూపును జూచినవెనుక నాతనియం దని ష్టము కలిగెను. కాని తనయేలిక వానినాదరించుటచే దానును గౌర వముతో నాతనిఁ జూచుచుండెను. అందఱును సంభాషణ చాలించిన తరువాత లక్ష్మణసింగు మహారాష్ట్రునిజూచి 'అలాయుద్దీనుమీదేశ ముపై దండెత్తునా'యని యడిగెను. వసంతభట్టు కొంచెము యోజించి 'స్వామీ! తమదేశముపైఁ జక్కివర్తి దండువెడలఁడు. అతనికి రాజ పుత్రులచేపవిన్నఁ గడుభయము' అని పలికిన వసంతభట్టుమాటలను మహారాజును లక్ష్మణసింగును విశ్వసించిరి. మదనసింగువారివలెదృఢ విశ్వాసముంచలేదు. కాని కేవలము నమ్మకపోలేదు. ఆసంభాషణము ముగిసినపిమ్మటభీమసింగు మదనసింగు పరిముఖులకుసెలవుకొనంగెను. అనాఁడు మొదలు కుమారుఁడయిన లక్ష్మణసింగుమహారాజునకు వసం తభట్టు ప్రాణమిత్రుఁ డయ్యెను. భీమసింగునకు నత్తఁడాంగ్లేయుఁడై యుండి సర్వకాలములయందు నాలోచనము జెప్పుచుఁబ్రభుసమ్మా నముచే జనులకును గౌరవాస్పదుఁడై యుండెను. అదియట్లుండ మదన సింగు త్రికాలవేది యగుచిదానందయోగిమరిమునకనేకపర్యాయము లరిగి వేదాంతవిషయములను రాజకీయవ్యవహారములను ముచ్చటిం చుచు నుండుటచే యోగికిని మదనసింగునకును స్నేహ మయ్యెను. అందుచేత మహారాజుకుఁ గూడ యోగిని రెండుసారు లాతఁడు చూపి వారి కాతనియందు గౌరవము కుదురునట్లు చేసెను. యోగి రాజపుత్రులయందత్యంతాభిమానముకు మహమ్మదీయులయం దసూ యయు మెండుగఁజూపుచు, మదనసింగునకును రాణాకునుఁఫిల్లీవిషయ వర్తమానముల నెట్లో తెప్పించి యనుదినము దెలియఁజేయుచు వచ్చెను. అందుచేత యోగితోఁ బలుమారురాజులర్ధరాత్రిముల రహ స్యములు మాటాడుచు వచ్చిరి. ఇట్లు నాలుగుమాసములు గడచెను.

## తొమ్మిదవ పరిచ్ఛేదము.

ఒకనాటిరాత్రి సేవకులుపెట్టినకాలుగుడియలకుమదనసింగును బ్రితాపసింగును గూర్చుండిరాజకీయవ్యవహారములు ముచ్చటించికొను చుండిరి. ఆసమయమున వేరులాగుచున్నజడలతోడను శరీరమునిండ నలదుకొన్నభస్మముతోడను తెల్లనివస్త్రములగల కృష్ణాజినముతోడను మెల్లమెల్లగా బిదాసంగడెోగి వచ్చి వారికట్టెదుట నిలిచెను. అతడు తళుకుగా రాత్రులయందుఁ బ్రితాపసింగుగృహమునకు వచ్చుటకలదు. కాఁబట్టి యాసేవకుడుదెందిరకార్యమునకెఱిగి ప్రితాపసింగు వెంటనే లోనికిఁ జనెను. మదనసింగులేచి నమోనారాయణ! బావాజీ!, యని నమస్కరించి యాతనిం గోష్ఠ్యనిగదిలోనికిఁబోయి వచ్చినకార్యమేమని యడుగ యోగియిట్లనియె. ఓబాబా! నీవు రాజభక్తిగల రసపుత్రులలో నగ్రగణ్యుఁడవు. రాజునిమిత్తముప్రాణములనైనధార వోయఁ గలసాహసికుఁడవు గనుక నేను నీనిమిత్తమువచ్చితిని. ఈరాత్రి చిత్తూరునగరమునందు నేను ముందుగా మీతోఁజెప్పఁదగనిపెూరకృత్యములు జరుగఁడలఁచి యున్నవి. మరమీరాత్రి యేమాత్ర మశ్రద్ధచేసిననుమనమాజన్మాంతము విచారింపవలసి వచ్చును. తెల్లవారిన దాఁక నీవు నాతోనుండుము' అని యోగిపలుక మదనసింగుశరీరము వడఁక నారంభించెను. యోగియాతనిపైఁ జేయివైచి నాయనా! భయపడకు. నేనుండగ నీకగరమున కాపద కలుగదు. నీవు వచ్చునపుడు యుద్ధముచయందు నిహస్తమలంకరించు ఖడ్గమునుదీసికొనిరమ్ము. నీవు నీరాజపుత్రివేషమునుమార్చి బ్రాహ్మణవేషమునుధరించి జాముపర రాత్రియైన తరువాత యోగానందమఠము దగ్గర నన్నుఁ గలసికొనుము. జయశ్రీరసాగరశయన. యనినీప్రపలికిన వెంటనే నేను నిన్నానవాలు పట్టెదను. నేనుమళ్ళొకనిమాట లాడుచుండినయెడ నీవునా

కడకు రావద్దు. ఈరాత్రి నీరాజ్యమును నీదేశమును నీవుగాపాడుకొం
దు, వని యోగి చెప్పి వెడలిపోయెను. అతని సాగనంపి రెండునిమిష
ములు మదనసింగు వానిమాటల సారాంశమేమైన యుండునా యని
యోజించెను. కాని తెలియరాలేదు. అతడు లోనికింజని పరితాపసిం
గును జూచి యోగికిని దనకును జరిగినసంభాషణమును సవిస్తరముగ
దెలియఁజేయ నాతఁడు విస్మయమునొంది కుమారునితో నాయనా! నీ
వాలస్యమును జేయక త్వరగ నరుగుము. యోగిమాటలయం దర్థము
విస్తారముగనున్నదని నేనూహించెదను. అతడు మదరాజ్యమునై మి
గులభక్తిఁ గలవాఁడగుటచేఁ గారణాంతరమునఁ యోగిగానున్నట్టులగప
డునుగాని నిజముగా యోగికాఁడని నాయభిప్రాయము. త్వరగా నీవు
బ్రాహ్మణవేషమువైచికొనుము. అని యాతనికుత్సాహజనకములగు
మాటలఁజెప్పెను. మదనసింగు తత్క్షణమేలోనికిఁబోయి తనరాజచిహ్న
ములనెల్లఁ దీసివైచి మొగమునిండ బూదిఁబులిమికొని చిన్న యంగ
వస్త్రమును గట్టికొని చేతితో నొకచెంబును భుజమునై నొకదర్భాస
నమును సంతరించి తండ్రియెదుటికివచ్చినమస్కరించెను. అంతటఁ బ్ర
తాపసింగును కుమారునిఁ జూచి, నాయనా! నిజముగ బ్రాహ్మణుని
వలెనున్నావు. అని లోపలకత్తియమర్పఁబడిన చేతికట్ట నతనికిచ్చెను.
అది గైకొనిమదనసింగుపోవుచుండఁగానర్ధరాత్రమునందుదుర్జనసంచా
రము లగువీథులకొంటరిగఁ దనకుమారుఁ డరుగుట కిష్టములేకపరితా
పసింగుతత్సహాయముగ నిద్రించుచున్న కృష్ణసింగును లేపి నిద్రమత్తు
నకు గంజాయిమత్తు తోడుగఁ దూలుచున్న వానిని వెంటనంపెను.
అప్పుడు వారిరువురును గృహమువిడిచి పోవునప్పుడు పరితాపసింగు,
"నాయనా! కడుజాగ్రత్త. శత్రువులనేకులుందురు. నీకపాయమేదైన
నుండునేని కృష్ణసింగును నావద్దకుఁ బంపిన నేనువెంటనే తగుబలము
తో నీసహాయార్థము వచ్చెదను. అని చెప్పి వారల సంపెను. వారరిగి

నవెనుకబ్రితాపసింగు తనశరీరమింటనున్నను మనస్సుకుమారునిమీఁ
దికే పోఁగా నానాఁటిసంగతులనెల్ల మదిలో నూహించుకొనుచుఁ జి
త్తూరురాజ్యక్షేమముగూర్చి భయపడుచుఁ బురముఁ గుటుంబు జ
రుగుచున్నవనివిచారించుచు నడుమనడుము "ఓభగవంతుఁడా! అతిపు
రాతనమైన చిత్తూరురాజ్యమున కాపదరాకుండఁజేయుము. అవశ్యక
మైనచో నాప్రాణములనైన నిచ్చెదను. నాకుట్టువానిని సుఖముగనిం
టికిఁ దెమ్ము" అనిప్రార్థించుచు నిద్రిరాక పఱుపుమీఁదులు వీధితలుపు
లుదెఱచి చూచుచు, నారాత్రి కలవరపడుచుండెను. అట్లు మహన
సింగును గృష్ణసింగునబయలు దేఱిపదినిమిషములలో రాజవీధికిఁజనిరి.
గింజాయిమత్తు పూర్ణముగఁ గృష్ణసింగును విషమందుల నడుచుచునే
యతఁడు కుక్కుపాట్లు పడుచు యజమానుఁడువచ్చి వీఁపుమీఁదఁబట్టఁ
గా మేలుకొని వశివశిఁ బరుగెత్తుచు సతని వెంట వచ్చుచుండెను.
వారు రాజవీధిమధ్యమునకువచ్చునప్పటికి బాములరాత్రియయ్యెను.
అది వెన్నెలగలదినముగానందున నంధకారము నగుముంతే నావరిం
చెను గాని గగనమండలమునందు వజ్రిములవలెఁ దళతళ మెఱయు
చున్న నక్షత్రికోట్లు కొంచెము వెలుతురునిచ్చుచుండెను. పట్టణమెల్ల
మాటుమఱుగుటచే మనుష్యసంచారమంతగా లేకపోయినను జలువ
వస్త్రములఁ గట్టుకొని యత్తరుమొదలగుసుగంధద్రవ్యములను గమ్మ
పూఁదావులను దమరాకకుఁ దెలియఁజేయఁ దాంబూలములుచు
వేశ్యాంగనాగృహముల నలంకరింపఁబోవురసికశిఖామణులుమాత్రము
కొండఱండ్రందు వారి కిగపడుచువచ్చిరి. అక్కడక్కడ రెండుమూఁ
డుమిఠాయిమకాణములును నొకటిరెండు తమలపాకులదుకాణములు
నుపక్క దక్కినబజారులెల్ల మూయఁబడియుండెను. మెల్లమెల్లఁగ
నడచి రాజవీధినిబాటి పక్కసందులోనుండి కొంతదూరము పోయి
మదనసింగు తనకు యోగిచెప్పిన గుర్తులనుబట్టి యాపేధినున్న చిన్న

మఠమును జేరి కృష్ణసింగును వీధిలో నుండనియమించి తాను లోనికిఁ బోయెను. అతఁడు మరముఁ బ్రవేశించునప్పటికిఁ జదానందయోగి యెవరితోనో రహస్యములు మాటలాడుచుండుటంబట్టి మఱససింగు వెంటనే యోగిదగ్గఱ కరుగక యొకయరుగుమీఁదఁ గూర్చుండి వారి సంభాషణము వినుచుండెను.

చిదా.—ఏమిరా! దామోదరా! ఫిల్లీవార్తలేమి?

దామో.—స్వామీ! చక్రినర్తి డండయాత్రిమాట నిజము. ప్రయాణసన్నాహము జరుగుచున్నది. ముళ్ళిపట్టణము మరములో మనవాండ్రిండ్లనునెప్పటివర్తమానములనప్పుడు తెలిసికొనుచున్నారు.

చిదా.—అట్లయిన నీవు పో! (అని వాని నంపి) ఓరీ సదాశివా! ఇటురా.

సదా.—మహాప్రభూ! ఆపల్ల మీరు చెప్పినచోట సుఖముగనున్నది. నేను జూచి మాటలాడి వచ్చినాను. ముసలివాఁడిండే యున్నాఁడు.

చిదా.—గంజాయిదుకాణమునకు వెళ్ళినావా? అందలి విశేషము లేమి?

సదా.—ఆసంగతి జెప్ప మఱచినాను. రాముఁడు గంజాయి మత్తుచే రహస్యము వెడలఁగక్కినాఁడు. ఈదినమున జరుగఁదలఁచినదియు మనము విన్నదియు నిజమే.

చిదా.—నీవింక పొమ్ము. ఓరీ గంగా! రారా నీవార్తలేమి?

గంగా.—మహారాష్ట్రిరాజులు మ్లేచ్ఛకాఫరుచేనోడింపఁబడిరి. ఆదేశమునుగూర్చి మన మింక నాశ పడఁగూడదని మనభావాజీలు చెప్పినారు. గోకులమఠమున గోసాయీ లిచ్చినయుత్తరములివిగో! (అని యుత్తరము లిచ్చెను)

ఆయుత్తరముల గ్రహించి చిదానందయోగివారినందఱు నంపి తనయెదుట గుండమున వెలుఁగుచున్న యగ్నిహోత్రిపుకాంతి నాలే ఖుఁడు జదువుకొని యేదో యోఁచించుచుండెను. అప్పుడు మదనసింగు జయ్ క్షీరసాగరశయన, యనియఱచెను. చిదానందయోగి త్వరితగతి లేచి మదనసింగును నెంటఁబెట్టుకొని లోపలికి వచ్చి తలుపుగడియ వైచెను. కృష్ణసింగు నీధిలో మట్టిచెట్టుకిందఁ బెట్టఁ బఱచుకొని నిద్రి పోవనారంభించెను. చిదానందయోగి వేషభాషాదులఁజూచి మదనసిం గాశ్చర్యముకొంది కొంతసేపటికి, స్వామీ మనమేమిచేయవలయును దాదాపుగ రెండుజాములరాత్రియైనది యనెను. యోగి తద్వచనము లాలకించి కొండెము యోఁచించి మదనసింగును ఎగ్గఱుగ రమ్మనియిట్లు నియె. "బాబా! నీవాయుష్మతో సిద్ధమైవచ్చినావా? ఏదీ! కత్తియె క్కడ" అని మదనసింగు, నేనెవరినైన వధింపవలెనాయేమి? ఎవరిని? ఈవేషముననున్న మీరెవ్వరోనాకెఱిఁగింపుఁడు. ఈవిషయముననన్ను సంతుష్టునిగఁజేసిరేని మీసేవపునకుబద్ధుఁడను అని రాకొమరుఁడుపలు కయోగివానికుడిచేయిపట్టుకొని కుమారా! నావృత్తాంతమును బూర్ణ ముగ నీకెఱిఁగింపరాదు. అయినను నీసందేహనివారణార్థము నేనొక సంగతిఁజెప్పెదను. చిత్తూరురాజ్యసంరక్షణమునకై నేను నాశక్తిని ధారవోయుచున్నాను. దేశముయొక్కనానాభాగములకుమాఱువేష ములోమనుష్యులసంపి యీయావృత్తాంతములెఱుఁగుచున్నాను. నేను గూడ శౌర్యవంతమైనవంశస్థుఁడనే కాని కారణాంతరమున నీయా శ్రమంబును స్వీకరించితిని. నేను జెప్పినట్లు నీవీరాత్రి నడచికొనిననా పాణిగ్రహణమునైనఁ గోల్పడి నీకాపద రాకుండఁ జేసెదను అని చెప్ప మదనసిం గాశ్చర్యపడి మీరు రసపుత్రులరా! అట్లయిన నేను దమ యాజ్ఞప్రకార మీరాత్రి నిస్సందేహముగ నొనర్చెద, ననినుఁ జూవఱ కే రాత్రిపొద్దుపోయినది. ఇఁక మనపనిమీఁద మన మరుగుదము.

రమ్మ్మ, అనియోగి లేచెను. మదనసింగును లేచి యాతనిని వెంబడింప నిరుపురును నడువ నారంభించిరి. అప్పుడు సరిగ రెండుజాములరాత్రి యగుటచే నమ్మహానగరవాస్తవ్యులందఱు నిర్భయముగ నిద్రిపోవు చుండిరి. వీధులన్నియు నిర్మానుష్యములైయుండెను. ఉత్తమకులస్థులె న్నఁడు బ్రివేశింపఁ గూడనిపేటలను సందులను గొందులను వారు తిరుగుచుండిరి. అప్పుడుమదనసింగు "ఆహాహా! ఈవీధులయందగ్గరాత్ర ముల సరహత్యలు జరిగిన్ను దిక్కు లేదు గదా. ఒంటరిగ నీసందుల నరుగువాఁడు నిరపాయముగఁజనఁడు" అని తనలోనునకొనుచు గమ్య స్థా మెదురుచూచుచుఁ జిదానందయోగితోఁగూడ నరుగుచుండెను.

## పదవ పరికరణము.

ఆమాఱుమూలసందులలో నొకచోటశిథిలముకొంది చూచు వారలకు జాలిగలిగించునొకపురాతనమందిరముండెను. అదిపూర్వము సంపన్నులగు నున్నతవంశజులుగాఁపురముండుగృహమే. కాని,తద్వంశ జులు కుమార్తెలవివాహములకయి చేసినఋణములఁ దీర్పలేక సర్వ స్వముఁ గోలుపోయి యిల్లువిడిచి దేశాంతరములకరిగిరి. అప్పటినుండి యు నది పాడయి యుండెను. మదనసింగును జిదానందయోగియు నాఁటిరాత్రి యామార్గమునఁ బోవుచు దానికిఁ గొంచెముదూరమున నాలుగుపాడుగోడలను జూచిరి. ఆగోడలమధ్య నొకచిన్న పెంకుటిల్లుం డెను. కాని వీధిలోనుండి నడిచిపోవువారి కందు గృహమున్నట్లు కనఁబ డదు. ఆయింటికి ద్వార మేవైపున నున్నదో యెవ్వరు నెఱుఁగరుగాని గోడకడుగున నున్న పెద్దతూము మనుష్యుఁడు దూరిపోవునంతటి విశా లముగనుండుటఁబట్టి గృహమున కరుగువారందులోనుండిదూఱి లోని

కరుగుదురు. దీనింబట్టి యీగృహము మరాచార్యులకు శరణ్యం బయి యుండు నని చెప్పనక్కఱ లేకయే మనమూహింపవచ్చును. ఆగృహ సమీపమునకుఁబోయినతోడనే చిదానందయోగి మనకుఁగావలసినది యీయిల్లే. ఇక్కడ నిలువుము. అని సింగనాపెను. చిదానందయోగి తూములోనుంచి లోనికిదిగి, తనకాపడసంభవించునెడ మదనసింగును లోనికిరమ్మని యాత్మనిని దూముకగ్గఱ వీథిలో నిలిపెను. ఆతఁడు లోపలి కరుగునప్పటి కాయింట నిపుణు పురుషులు మాటలాడు చుండిరి. అందొకఁడు దృష్టశౌర్యము గలక్షీణహిందూస్థానవాస్తవ్యుఁడు; రెండవవాఁడతనికుమారుఁడైనబాలుఁడు. వారిసంభాషణలనాలకింపఁదలఁచి యోగి తనచేతనున్న కంబళమును గప్పుకొని యూపంచను గూర్చుండి యుచ్ఛ్వాసనిశ్వాసములను వటలక మెదలకయుండెను. అప్పుడం దున్నవారిట్లు ముచ్చటించిరి.

బాలు—ఏమయ్యా! కొంపముగు లయినది. వారింకను రాలే దేమి?

బ్రాహ్మ్మ—మహారాజా! చిత్తము. వారు తప్పక వచ్చెదరు. మదనసింగు మాల సందఱనీరాత్రినిహ్మాలించుటకుఁ బ్రతిజ్ఞఁగైకొన్న వాఁడు. మీ రాజవంశమునకు మదనసింగు మిగులశ్రేయముజేయునట్లు గపడుచుగాని వాఁడు చక్రవర్తితో మిగుల స్నేహము గలిగి యున్నాఁడు. మిమ్ముఁజంపి మీశిరస్సును జక్రివర్తికిఁగానుకగాఁంపెదననివాగ్దానము చేసినాఁడు. అందుచేతనే దుర్మార్గుఁడయినమ్లేచ్ఛునివలననతఁడట్టి గౌరవము నొందెను. వారు సమయమునకు వచ్చుచుందురు. వారుపట్టణమునఁ జేయుకుట్రల నెల్ల మీకు నివేదించుటకే సుఁడీ, మిమ్ము నీ మాఱుమూలకుఁదోడ్కొనివచ్చినాఁడను. మీకుభయము రవంతయు లేదు. నాచేతఁ గత్తియున్న దిదిగో—

బాలు—భయము నాకుఁగాదు. నాజాతిలో నెవ్వరికిని లేదు. నాచేఁ గ త్తి యుండఁగా నాకుభయమేల? మదనసింగు మాకింత ద్రోహముచలఁచునని మేమెన్నఁ డెఱుఁగము. వారినీదిశముఁ బట్టు కొని భీమసింగుమహారాజుస కప్పగింపవలెను.

బాహ్మ్—మహారాజా! దేవరవారికి నే నుపదేశించినదానికం టె మీ రెక్కువవిషయమునీరాత్రిచూడఁగలరు. వారు కుట్రిఁజే యుటపు ఁ సాధారణముగ నీగృహాముకు వత్తురు. నేఁడెందుచేతనో యిటకు రాలేదు. వాఁ రిబైటతోఁటలో నేఁడు కుట్రిలు చేయు చుండి యుందురు.

బాలు—మన మక్కడకుఁ ద్వరితముగ వెళుటయుక్తము. తొ ల్లివాఱకము దెల్లయిన నాదురాత్ములఁ బట్టుకొందము.

బాహ్మ్—నానిమి త్తమొక సేవకుఁడు రావలెను. వాఁడు వ చ్చినతోడనే మన మాస్థలమున కరుగుటయు. నేనావలకుఁ బోయిచూ చివచ్చెదను.

అని బాలు నాచీఁకటింటనిలిపిబాహ్మ్ణుఁడీవలకువచ్చుటకుయ త్నించుచుండెను. ఆమాటల నాలకించి చిదానందయోగి తూము నుండి సత్వరముగా బైటకుఁజని మదనసింగును వెంటబెట్టుకొని అ బ్బాయి! ఇటురా. లోపలియుండి బాహ్మ్ణుఁడీవలకు వచ్చుచున్నా డు. వానికి మన మగపడకుండ నాగోడచాటున నుండము. వాఁడొక సేవకునితో మాటలాడునంట. ఆమాటలఁగూడవింటమని యాతని దీసి కొని పోయెను. లోపలనుండి బాహ్మ్ణుఁడు బైటకు వచ్చుటప్పటికి వాని కిరువది గజములదూరమున సేవకుఁడైన యానందదాను వ చ్చెను. అత్తఁడు తనదగ్గఱకు వచ్చినతోడనే బాహ్మ్ణుఁడు "ఆనందా! విశేషములేమి? బండిసిద్ధముచేసినావా?" యనియడిగెను. అంతట నా నందుఁ డానందము నొందఁ చిత్తము! సర్వము సిద్ధమైనది మనశంకరుఁ

డుకు బండివాడుకూడ నాయనపాఇలై సిద్ధముగనున్నారు. మీరు కుఱ్ఱవాని దీసికొని వచ్చుటయే యాలస్య మని చెప్పెను. ఆమాటలువిని బ్రాహ్మణుఁడమితానందముపొందియాచందదాసునుసంకేతస్థలముకంపి మరల రహస్యగృహమును బ్రవేశించెను. పొంచుండియున్న చిదానందయోగియు మనసింగును వారిసంభాషణలనాలించితామును వారి ననుసరించిపోవుటకునిశ్చయించిరి. ఆసమయమున యోగి రాజపుత్రునివిలోకించి కుమారా! ఈబ్రాహ్మణుఁడుమనకుఁ బరమశత్రువు. వానినుకొన్న కుఱ్ఱవాఁడుమనకుఁ బరమాప్తుఁడు. మనపాణములు విడిచియైన బాలుని రక్షించి యీబ్రాహ్మణుని నెట్లయిన మట్టు పెట్టవలెను. నేను జయకాళీ, యనుకప్పుడీ బ్రాహ్మణుని సీఖడ్గముతో సంహరింపుము. దీని రహస్యము తెల్లవారకముందే నీవెఱుఁగఁగలపు" అని చెప్పి రహస్యపుత్రునకుఁ బోధించెను. బ్రాహ్మణుఁడు లోనికరిగి యాబాలునివెంటఁబెట్టుకొనివచ్చితాముదాటియాఱుబైట నున్నమామిడితోఁపుపైపుకుఁ బ్రయాణమయ్యెను. తమబాడ వారు లక్ష్మీఁదహరండ యోగియు సింగును వారి ననుసరించుచుండిరి. ఇట్లు కొంతదూరము చనినపిదప గమ్యస్థానమగు మామిడితోఁపు కట్టదుటఁగన్పించెను. అంధకారదేవతకు నిలయమైన యాతోఁట ముందుగా బ్రాహ్మణుఁడును బాలుఁడును బ్రవేశించిరి. మన యోగియు శిష్యుఁడును వారి వెనుకనే చనుచుండిరి. ఆతోఁటనడుమ నొకచోట బాలునిఁ గూర్చుండనియమించి బ్రాహ్మణుఁడుముందుకువచ్చి రహస్యముగఁ దనసేవకులనుబూచి యోగిరాఁకరా! ఓరియానంచా! తుపాకులు కత్తులు సిద్ధముగా నున్నవా! తుపాకులలో మందుకూర్చిమీమీపాత్రత్నముల నుంచుఁడు. అని హెచ్చరించెను. అనవుఁడుబద్ధాంజలులై సేవకులు, మహాప్రభూ! సర్వముసిద్ధమైనవి. ఢిల్లీనుండి పాండురంగనాథుఁడుసన్యాసివేషముతోఁ గొన్ని యుత్తరములను మీకుఁదెచ్చి

చొచ్చి మరమునందు బసచేసియున్నాడు, అనివిన్నవించిరి. ఆపలుకులు యోగివిని సంతోషించెను. బ్రాహ్మణుడాసేవకుల వచనములు విని మన కార్యసాఫల్యమిం దినమునైనది. ఇంకను త్వరముతోడ్బ్రయోజనము లేదు. తెప్పుచిత్తూరుసంగతులనువిని యత్నడే మనకడకువచ్చును. మనమాతనిదిగ్గిఅ కఱుగనక్కఅలేము. బండికి గుఱ్ఱములబన్నడు" అని యాజ్ఞాపించెను. నిశాసంచారమెన్నడెఱుగనియాబాలుడు బ్రాహ్మణునివిపరీతవేషములను రహస్యాలోచనములను జూచి సందేహింపనారంభించి నాయర్ధరాత్రిమున నానిర్జనపరిదేశమున నాగాఢాంధకారమున బాబ్రాహ్మణుడు సహాసరసమేతుడై యుండుటచేత దన కెట్టియపాయమునైన జేయుగలడని భయపడసాగెను. ఒకవి దేశీయునిమాటలు నమ్మి యంతఃపురములబాసి తానట్టియకాలమున మాఱుమూలకు వచ్చినందులకు నతడు చింతింప జొచ్చెను. కాని, బాలుడైనను ధైర్యసంపన్నుడగుటచే మాత్సర్యము విడువక కాన లచినకార్యమున కెదురు చూచుచుండెను. అంతట బ్రాహ్మణుడు బాలకునిసమీపించి "స్వామీ! వారుతోటలోనికివచ్చినారు. మేము వారల బట్టుకొనియెదము. దురాత్ములబలస సహాయముగలుగకుండ మీరీబండిలోనుండుచూచ్చుండుడు." అనితెచ్చకటమునుజూప భయసందేహములు ద్విగుణములై మనస్సుగలంప బాలకుడాశకటమధిరోహించెను. బ్రాహ్మణుడు పిమ్మట నానందదాసు శంకరుని దూరముగాబిలిచి బండివషిగాదోలుడు. ఆతేసికోసులకొకచోట నంచెబండ్లకలవు గనుక మన మతివేగముగా బోగలము. ఈతడు ఇంకెతన మధికముగా జేసినప్పుడు తుపాకులతోడ బేల్చివేయవచ్చును గానిముందుగా నట్టిపనిజేయక సాధ్యమైనంతవఱకు బ్రాహ్మణులతో నీతనిఫిల్లికిదీసికొనిపోవుడు" అని యాదురాత్ములసుత్సాహమొసంగి తాను శకటములోనెక్కెను. అసమయమున దినదేలీయస్య యథా

యముగ నుంటఁజూచి గాంభీర్యమునవిడిచి తొట్రుపాటుతోఁ జిన్నా
నండయోగి మదనసింగును జూచి బాబా! కత్తి. కత్తి. నవమస్మథస
మానుఁ డగునాబాలుఁడు మనస్వామియు రసపుత్రికులతిలకమనగు
శీకుమారలక్ష్మణసింగుమహారాజుగారు దుర్మార్గుఁడగునాబ్రాహ్మణుఁ
డాతని నపాయసముపెట్టుమున ముంపఁదలఁచినాఁడు. కనుకజాగ్రత్త
గనుండుము. అని రహస్యముగఁ జెప్పెను. అర్ధరాత్రిముఁగ జనయేలిక
నిజాంతఃపురములఁ బాసి పయోముఖవిషకుంభమునఁబోలునొకదురా
త్ముని విశ్వసించి వచ్చినందులు కాత్మగతమున మెచ్చుకొనుచు సతని
కపాయమగునేమో యని ముంపుపు దుముకఁ జూచుచు దైవమును
ధ్యానించు మదనసింగు పరిపరివిధములు విచారింపనారంభించెను. చి
దానందయోగి మాత్రిము బండిపై దృష్టినిలిపి యెప్పనాల్పక చూచు
చుండెను. తనతోఁగూడ బ్రాహ్మణుఁడును శకటమారోహించినందున
బాలుఁడు వానిఁజూచి నిశ్శంకముగ నిట్లనియె. నన్నీతోటకు దెచ్చుట
లో నీయభిప్రాయమేమి? నీవేమైన ఁ దోహము చేయఁ దలంచినా
వా? యని యడుగఁగానే బాలునికంఠముపైఁ జేయివైచి నొక్కిపట్టి
నిన్ను నేను ఖైదీగ ఢిల్లీనగరమునకుఁ గొనిపోవుచున్నాను.అల్లాయుద్దీ
ను నిన్నుఁ దెమ్మని మాకునాజ్ఞయిచ్చినాఁడు. నేఁడునీవునాచేతఁజిక్కి
నావు. నీవింక నేమి చేయఁగలవు? రాజపుత్రుఁడవగుదువేని ధైర్యము
జూపి తప్పించుకొమ్ము. పారిపోవ యత్నించితివా నాచేతఁ జచ్చితివని
నమ్ము, అని కూర్చుఁ డగువసంతభట్టు రెండవచేయి తనవాఁడికత్తి
వంకఁ బఱపెను. ఆయాపదఁజూచి వెఱవక రాకొమరుఁడు తనమొల
నున్న ఖడ్గము నూడఁజఱికి హస్తమున ధరించునంతలో మదనసింగు
స్వామిప్రాణరక్షణమున కరుదెంచి నిలునిలు దురాత్మా, యనితోట
ప్రతిధ్వనులెసఁగ నఱచి ఒంటిమీఁదకుఱికి మూయఁబడియున్న బండి
తలుపును ధడాలుఁదన్ని విసుగఁగొట్టి లోనఁ బ్రవేశించెను. వనంత

భట్టు బ్రాహ్మణవేషధారియగుమదనసింగును గుర్తింపలేక భయకంపితుఁడయి యుండ మదనసింగు కోపోద్దీపితుఁడై యామహారాష్ట్రాధిపమని బండిలోనుండియీడ్చి నేలఁబడవైచెను. ఆసందడాసును శంకరుఁడును ఖడ్గపాణులైయున్న యోగినిగూడఁజూచిబెదిరిధైర్యమునఁ దమకుఁ దీసిపోవనిబండివానితోఁ గలిసి వెనుకకుఁ దిరిగిచూడక పరుగిడిరి. మదనసింగు మొదటబ్రాహ్మణునిప్రాణము గాపాడఁదలఁచెనుగానిదు రాత్ముఁడయిన వసంతభట్టు ఖడ్గము దనపైఁ విసరిసందునను, యోగి, జయకాళి యని కేక వైచినందునను మదనసింగాదెబ్బతప్పించుకొనితన ఖడ్గముతోఁ బ్రాహ్మణాధమునినొక్కయేటున సంహరించెను. తరువాత నర్ధరాత్రిమున నీచులను విశ్వసించి రాఁగూడనిస్థలమునకు వచ్చినందుకు లక్ష్మణసింగును యోగియు మదనసింగును మృదువుగామందలించి యారాత్రి యాతని నింటికిఁ జనవలదని మరమునకువెంటఁబెట్టుకొని పోయి యతనికి సకలోపచారములఁ జేసిరి. తనప్రాణము రక్షించిన యాబ్రాహ్మణుఁడెవ్వఁడో లక్ష్మణసింగు తెలియఁగోరెను. కాని వారుభయులు రేపుటిర్చారున మావిషయమై మీరెఱుఁగ నిలరుగానమమ్మెమియు నేఁడుగ వలదని ప్రత్యుత్తరమొసఁగ లక్ష్మణసింగుతన కృతజ్ఞతాసూచకముగ రత్నఖచితశిగలతసక త్తిని మదనసింగునకుబహుమానముగ నొసఁగి యారాత్రియటఁ బవ్వళించెను. చిదానందయోగి మదనసింగును వెంటబెట్టుకొనియవశిష్టమగు కార్యమును సమాప్తమొందఁజేయుటకు మరలబ్రయాణమైపోవుచు లక్ష్మణసింగుతోమీరు తెల్లవారినతరువాత మానిమిత్తము వేచియుండక మీగృహమునకరుగవచ్చును. మాసేవకులీలోపల మీకుఁ గావలసినయుపచారములు చేయుదురు. అని చెలగ్రదీసికొని సాగిపోయెను.

## పదునొకండవ ప్రకరణము

అట్లు లక్ష్మణసింగును మరి మువ్వురు విడిచిపెట్టిన సింగును చదానం
ది యోగియు సనుశిష్టకార్యములను సమాప్తిగొండింపుటకుఁ దమప్రి
యాణమును మరల నారంభించిరి. ఈపర్యాయము చిత్తూరునగరము
యొక్కపశ్చిమభాగమునకుఁ బోనలసియుండెను. వారు ప్రయాణమై
పోవునప్పటికి రమారమి జాముస్నరప్రొద్దురుడెను. అప్పటికి వీధులు
నిర్మానుష్యముగి నుండుటచే వారిరువురును మునుపటికంటెవడిగనడచి
పెక్కుసందులఁ గడిచి కొంతసేపటికి విశాలమైన బౌద్ధమఠమునమీప
మునకువచ్చిరి. రాజస్థానమునందాకాలమునబౌద్ధమతవ్యాప్తిలేదుగాని
తన్మతము భరతఖండమునకెల్లఁ బ్రధానమతమై యుండునప్పుడుచిత్తూ
రునందీమఠము నిర్మింపఁబడినది. మనము వాయుకాలమునకు బౌ
ద్ధులు నివాసముచేయుట లేకున్నను దానిపూర్వనామమునఁనే యది
పిలువఁబడుచు వచ్చెను. అందు సన్యాసులును యోగులును పర్యాణ
వశమున నొకటి రెండుదినములుండి పోవుచుందురు. మనకపటబ్రాహ్మ
ణుఁడును యోగియు మఠద్వారమునకుఁ జని లోపలబ్రవేశింపఁబోయి
రిగాని యొకసేవకుఁడు వారిని గదిమినిలిపెను. మదనసింగంతట ని
లువక సేవకుని నొకచేతితోఁదోసి యోగితోఁగూడ గుమ్మము దా
టగా నాసేవకుఁడు వారి కడ్డముపోయి వారితో నిట్లు మాటాడెను.

సేవ—మీరెవరు? ఈమఠమునందు మీ కేమిపనియున్నది?

మద—ఇక్కడ మాస్నేహితుఁడున్నాఁడు. ఆయననునిమిత్తమై
వచ్చినాము.

సేవ—మిమ్మెవరు పంపినారు? ఎవరినిమిత్తమువచ్చినారు?

మద—నీవిక్కడివాఁడవా? విదేశీయుఁడవా? ముందామాట
చెప్పుము.

సేవ—మాదీగ్రామము కాదు. నేను జ్ఞానానందులవారి శిష్యుడను.

మఠ—జ్ఞానానందుల వారిసర్శనము కేమేమురువచ్చినారము.

సేవ—అట్లయిన నర్ధరాత్రిమం దే రావలెను? వేపు పరులు రండు.

చిదా—ఈరాత్రి రమ్మని స్వామి మాకు త్తరవుచేసినాఁడు. నీవీ యసంబద్ధప్రశ్నలతోఁ గాలముపుచ్చక మాకాక వారి కెఱిఁ గింపుము.

సేవ—అట్లయిన లోపల మన్నాగేమో చూచినచ్చెదను. ఆయన యిట్టిసమయములయందు శ్మశానములో జపము చేసికొను చుందురుగాని యింటిదగ్గఱ నుండరు. ఉన్నట్లయిన మీపేరు చెప్పెదను. మీరెవరు?

చిదా—మమ్మ నసంతభట్టు పంపినాఁడు. అతి రహస్యము లున్నవి.

సేవకుఁ డీమాటలనాలకించి లోపలికిఁ బోయి మరముఁకు వెనుకపక్కగోడలో సొరంగమువలెనున్న నేలకొట్టులోఁ గూర్చుండియున్న జ్ఞానానందస్వాములవారింజూచి యీమనుష్యులజాడఁ దెలుప స్వామి కొంచెమాలోచించి యాక్రొత్తవారలవిషయమై సమస్తముఁ దెలియఁ గోరి తాను మఠమందున్న యొకగదిలోఁ బ్రవేశించి తలుపుమూసి కొని వీరి నిరువురను దద్వారముదగ్గఱకు రమ్మని వర్తమానము నంపెను. వారట్లువచ్చి గదిగుమ్మముదగ్గఱ నిలువ జ్ఞానానందులవారు మదనసింగు చిదానందులతో నిట్లు మాట్లాడిరి.

జ్ఞానా—అయ్యా! మీరెవరు? నాతో మీకేమిపనియున్నది?

మఠ—అయ్యా! తమరు మావిషయమై యనుమానపడవద్దు. మేమనుష్యులముగాము. తలుపుదీసి మాతో మాట్లాడుఁడు.

జ్ఞానా.—అట్లయిన నేను మిమ్మ్ నమ్మ్టకొక యూనవాలు చెప్పుఁడు.

చిదా.—మీకేరు పాండురంగనాథుఁడు కాదా ?

జ్ఞానా.—(ఆశ్చర్యముతో) అవునవును.

అని తత్క్షణమే తలుపుదీసి వెలువడెను. అతని పసుపుపచ్చని దీర్ఘకాయము గన్గొనినతోడనే యోగియు సింగును వానిని గపట సన్యాసిగ నెఱిఁగిరి. అంతట వారందఱు నిట్లు సంభాషించిరి.

జ్ఞానా.—అయ్యా! మీచరిత్రములు గొంతచెప్పి మావసంత భట్టు వృత్తాంతమును దెల్పుఁడు.

చిదా.—అయ్యా! వసంతభట్టీపురమునకు వచ్చినదానిగ మే మిరువుర మాతనియనుచరులమైయుంటిమి. ఆతఁడు మాకు నెఱిఁగింప కుండ నీవఱకే కార్యమును జేయలేదు. ఈరాత్రి శ్మశానసింగును జెఱఁ బెట్టినాము. అందుకే తమసందర్శనమునకు నన్నాతఁడువడిగ నంపెను.

ఆపలుకు లాలించి జ్ఞానానందస్వామి యాత్రికుతో 'పట్టుకొ న్నారా? పట్టుకొన్నారా? అహాహా! ఔరా! ననంతా! పరిజ్ఞయనఁగా నీదే పరిజ్ఞరా. చక్రవర్తివలన మనకగు గౌరవమును నేను వర్ణింపఁజా లరు.' అని పరితృప్తజనితమగు నానందమును బట్టఁజాలకతక్కువచక ములగు మాటలాడి 'అతఁడెక్కడనున్నాఁడు? నన్నేమి చేయుమన్నా ఁడు' అని యడిగెను. మిమ్మ్శ్మశానమే వెంటఁబెట్టుకొని రమ్మని మాకు సెలవిచ్చినాఁడు. జోడుగుఱ్ఱములబండిపై బాలునినెక్కించి బంధించినా ము. మీరు వచ్చినవెంటనే పరిపూర్ణమైపోవచ్చును. చక్రవర్తి వసం తునకిమ్మని తమచేతికిచ్చినయుత్తరమునుగూడఁదేవలయునని మీతో మనవిచేయుమనెను' అని చిదానందయోగి చెప్పెను. ఆమాటలువిని పాండురంగనాథుఁడాశ్చర్యమొంది వారు వసంతునియాంతరంగికులని నమ్మెను. మదనసింగును జిదానందయోగి జ్ఞానానందులవారిని ద్వార

పెట్టి, మనవనిని తమ్ము వారు మూడిళ్ళలోఁ గనిపెట్టుకొనియుండురు. ఇఁకఁబొగిడ్రెంతోలేదు తమరాలస్యముఁజేసినఁదెల్లవారునప్పటికిఁ బదికోసులుపోవలసిన సాగిపోలేము' అని చెంచ్చరింప జ్ఞానాసంసు వారు తన పాతాళమందిరమునకరిగి చెంబులోఁబెట్టి భూమిలోఁ బాతిపెట్టిన యుత్తరములగ్రహించి మనతూరశిఖామణులిరువురుఁ దనవారని భ్రమపడి నిద్రాణమయ్యెను. అట్లుబొద్దమరియుభాసి నాసాపుర్వ్వ రును గలిసి తూర్పుదిక్కుఁ గభీముఖులై నడుచుచుండిరి. జ్ఞానాసందుల వారు చిత్తూరుసగరమునొక్క మూలమూలసందులనెఱుఁగరు గాన జిదానందయోగి యాతనిని మార్గముఁజెప్పించి క్రొత్తసందులనుండి తీసికొనిపోవుచున్నను నాతఁడది గ్రహింపలేకపోయెను. కొంచదూరము నచ్చినతరువాత వారికిఁ గిందిసంభాషణము జరిగెను.

జ్ఞానా—వాకిపాటికి మునుపటివోటనుండి నెడలిపోరుగదా?

చిదా—మనము వెళ్ళినచ్చాఁక వారక్కడనుండి యమ్మఁగైనను గదలరు. త్వరగారండు.

జ్ఞానా—మనమందరము మిగుల సదృష్టవంతులము. మనకుఁ జక్రివర్తివదగ్గఅనుండి మంచి బహుమానములు దొరకఁగలవు. మన మొక్కపనిజేయవలయును. అది మీరతిరహస్యముగనుంచవలయును. ఈబాలుఁడు మనవాఁడేకదా?

చిదా—ఈకుఱ్ఱవాఁడు మనవాఁడే. మీరు సందేహింపక స్వేచ్ఛగా మాటాడవచ్చును.

జ్ఞానా—ఎసరే సరే! దగ్గఅగారమ్మనాయనా' (అనిత్రోవలో నిలిచి మెల్లగా) ఈచిత్తూరునగరమునకు సంరక్షకుఁడై రాజున కాంత రంగికుఁడగు మదనసింగనుకొకరసపుత్రవీరుఁడుకలఁడఁట. అతఁడుమహా పరాక్రమవంతుఁడఁట. అతఁడుండఁగ మనకీచిత్తూరురాజ్యము లోఁబడ దుగనుక మనమెట్లయిన నతని నీరాతిరిపట్టుకొని వధింపవలయును.

ఈవేళ సతీడు చిక్కకున్నపక్షమున మన మిూపురమున నాల్గుదినము లైనను లచి యూతనినంగ్రహముకొందింపవలయును. ఈకార్యముజేయకున్న మనకు మాటదక్కదు. నీవభిప్రాయమేమి?' అని కాశీస్మాణవేష ధారియగు మదనసింగుడడిగెను. మదనసిం గామాటలువిని జ్ఞానాసం దులవారికి దనసైన్యగల మహాకోపమున కాశ్చర్యమొంది చేతికత్తిలో నమర్చబడిన కత్తిపిడిపైన జేయివైచి యుగ్రరూపునిమిత్తము చిదా నందయోగి మొగమువైపు జూచుచుండెను. చిదానందయోగి కొన్ని సంజ్ఞలచే మదనసింగు పర్యవసానమును మాన్పి యింకను వానిదగ్గఅ నుండి కొన్నిమాటలు పిసంగోరి స్వాములవారి కిట్లు ప్రత్యుత్తర మిచ్చెను.

చిదా—"నాకును బరకాలమునుండి మదనసింగునుగడతేర్పవలెనని యున్నది. అత్రడసహాయుడూరుడు. వానిసంగతిమనయింకు ట్టివాడు చక్కగా నెఱుంగును' అని మదనసింగును జూపెనువెంటనే మదనసింగిట్లు వానితోడ జెప్పసాగెను—

"అయ్యామదనసింగనకును నాకును నేనే యతడన్నంతయై క్యముగలదు. కాని యూతడు రాజుపక్షమువాడు; నేను జకీవర్తి పక్షమువాడను. అయినను బ్రభుభక్తిచేత మేమూతనిగడతేర్చుటకీవ ఆకే కుట్రికొకటి పన్నియున్నాము. అతనిందోడ్కొనివచ్చుటకునొక మనుష్యునంపితిని. ఈపాటికి వారువచ్చియేయుందురు. కుక మన మూసంకేతస్థలమునకు శీఘ్రముగబోవుము' అనెను అంతట స్వా ములవారానందపరవశులై "నేనేయాకార్యమునుజేసెదను. ఈచేతుల తో రాజపుత్రనిపాశముల దీసి చక్రవర్తినద్ద పారిపోమికముసు లైకొనవలెను. అనియుత్సాహవాక్యము లబలుకఁజొచ్చెనుతరువాత వారు పరిగమమున వసంతభట్టులక్ష్మణసింగుతో రహస్యాలోచనలు సలిపిన యాగోడుమధ్యమున్న కుటీరమునద్దకు స్వాములవారిని గొని

పోయి యదియే మదనసింగువచ్చెడి గృహమనిచెప్పి ముందాతూము. లోనుండి వారు లోనికరిగి పిమ్మట నతనింగూడ దీసికొనిపోయిరి. ఆగృహముసకరిగి స్వాములవారు చీకటిలోఁగూర్చుండి తనకిష్టపాల యందున్న యుత్తరము వెలుతురుచుఁ జదువ్యా ! "మనసైన్యము వారు తోఁటలోఁ గాచుకొనియుందురేమో! మన మసగివచ్చి యనియడిగిరి.

'మనము మదనసింగుని పంపుట యవశ్యకముగాని తోఁట కరుగుటముఖ్యముగాదు. మనుష్యులామని వారినిజకే నిశ్చయించుకొని లక్ష్మణసింగులోఁ బైనమైపోయియుందురు. లక్ష్మణసింగు వారిచేతఁ బడ మదనసింగు మరిచేతఁబడును. అందుచేత మనమిచ్చలమును బాయవద్దు. మేమిచటనుండి వీథిలోనికరిగి వారు వచ్చుచున్నారేమో చూచివచ్చెదము' అని చిదానందయోగి చెప్పి స్వాములవారి నొడఁ బఱచి మదనసింగునుగూడి వీథినైపుజని వారిట్లు మాట్లాడిరి.

చిదా—అబ్బాయి! ఈతని నిచట నేమిచేయుదుము ? చంపి వేయుటుచితమగునా?

మద—నిరాయుధుఁడై యసహాయుఁడైనపురుషుని జంపుట మన శౌర్యమునకుఁ దగినకార్యముగాదు. కాఁబట్టి నేనీక్షణమున మా పితండిగివద్దకరిగి యీతనిఁదోడ్కొనివచ్చి వీనిఁబట్టుకొని జోపుటయ మున తాణాకు నప్పగింపఁ బ్రియమిల్లించెదను.

చిదా—ఈయుపాయము చక్కగా నున్నది. నీవు మీపితండ్రికడ కరుగుము. నీవువచ్చినదాఁక నేనిచట నుండెదను.

అని పలికి యోగి మదనసింగునంపి స్వాములవారు దాటిపో కుండఁ దానచ్చటఁ గావలియుండి ప్రతాపునిరాక కెదురుచూచుచుం డెను. మదనసింగును వడిగనింటికిఁజని తనరాకనిరీక్షించుచున్నపితం డ్రికడకరిగి సపరివారముగ నాతని వెంటఁబెట్టుకొని యారాత్రిజరిగిన

నృత్తాంతములు పరిహాస్యముగ నాతనికిఁ జెప్పుచు స్వల్పకాలముననే కుటీరమువద్దికువచ్చెను. ఈసుమతి చిదానంద యోగి లోపలికరుగఁ బోవ 'వారు వచ్చుచున్నారా?' యని స్వాములవారడుగ యోగి వారిసమిత్తము మరబ్రాహ్మణకుట్టవాని నంపినాఁడను. ఇప్పటికివారును వచ్చుచుందురు గాని మీకార్తత్వమొగమును జూచినతోడనే పారిపోవుదురేమోయని భయమగుచున్నది.' అనిపలికెను. ఎట్లయినఁ గార్యమువిఘ్నము గాకుండ సఫలముచేయుట స్వాములవారి యభిప్రాయమగుటచే 'అయ్యా! నేను ముసుఁగువెట్టుకొని యిక్కడఁగూర్చుండెదను. వారు రాఁగానే నాకాలు గోకుఁడు. అప్పుడులేచి వానిఁ వధించెదను' అని స్వాములవారుశరీరమునిండముసుఁగువేసికొని యొకమూలఁగూర్చుండిరి. చిదానందయోగి వెంటనే వానికిఁ పాలయందలి కాగితములకట్టను సంగ్రహించి స్వామితోఁగొన్ని యంశములు ముచ్చటించుచుండఁ బ్రితాపసింగును మదనసింగును నాకస్మికముగలోనికినచ్చిరి. వెంటనేస్వాములవారు లేచి 'వీఁడేనా మదనసింగు! కత్తి కత్తి' యని కలవరపడుచుండ మదనసింగు ముందటికివచ్చి 'ఓరీ! పాపాత్ముఁడా! నీకుఁ గత్తి యెందుకురా! నీబ్రితుకునకుఁదోడు నీవు మదనసింగును జంపఁగలవా? అట్లయిన రారమ్ము. నేనేమిదనసింగును. ఇదిగోకత్తి' అని కత్తినందించుచుండఁ బ్రితాపసింగునాజ్ఞచే నతనిపరివారము స్వామివారిపైఁబడి పెడతెక్కలుకట్టి బలవంతముగఁబట్టిబంధించిరి. తరువాతఁబ్రితాపసింగు స్వాములవారిని దినమంటికిఁదీసికొనిపోయి తెల్లవాఱువఱకు వాని నొకగదిలోనుంచెను. చిదానందయోగి తాను స్వాములవారి కష్టపాలనుండి సంగ్రహించిన కాగితములకట్ట మదనసింగునకిచ్చి దర్బారునందాకాగితము తాఁకాకు సమర్పింపఁబలయునని చెప్పి తాను మఠము నకుఁబోయెను.

అమఱునాఁ డుదయమునమహారాజావారి దర్బారునియమింపఁ బడెను. సభామంటపమునకు రాజబంధువులును, రసపుత్రకోటులును సామంతులును వేఱువేఱుగఁ దమతమ బిరుదచిహ్నములతోడనుసేవ కసమూహములతోడను, సమస్తభూషణములు ధరించివచ్చి తమగౌరవ ముకుఁదగుస్థానములయందుఁగూర్చుండిరి. అప్పుడుమనగజేండ్రిము నుండి మెల్లగ దిగి కనకదండములధరించి కైవారిమునేయువేత్రహస్తు లిరుగడలఁ గొలువ సేవకులు మార్గమును బ్రదర్శించుచుండ శ్రీపృథ్వీ రాజసింగుమహారాజావారు, భీమసింగుమహారాజులవారును గొలువుకూ టమునుజేరిరి. సభామందిరము రెండువేలమంది మనుష్యులకాలము నఁ గూర్చుండునంతటి విశాల్యము గలిగి సాలగ్రామ శిలానిర్మితము లై స్నిగ్ధములయినగోడలతోడను, పైనున్న బల్లకూర్పుమోదఁజేయఁ బడిన విన్నాణపు లక్కపనులతోడను నేలఁ బఱవఁబడిన నానా వర్ణముల రత్నకంబళిములతోడను మహాలక్ష్మీ విలాసభాసురమై యలరుచుండెను. అట్టి కొలువుకూటమునుజేరి తన్మధ్యంబునస్ఫటికశిలా నిర్మితమగు వేదికపై ధగధగ మెఱయుచున్న బంగరుకోళ్ళ దంతపు సింహాసనమ్ముపై మహారాణాలక్ష్మణసింగు సుఖాసీనుఁడయ్యెను. ఆయ నకు దక్షిణభాగమున రసపుత్రకులపరిపాలకుఁడగు భీమసింగును భీమ సింగునకావల సింగపుఁగోదమలవంటియోధని పండ్రెండుమంది కుమా రులును వారి కావల వారి మేనమామలు రాజపుత్రసేనాధిపతియు భీమసింగునకు ముద్దులమఱఁదియు నగు గోరాసింగును, వానిముందఱ బాలుఁడయ్యు బరాక్రమవృద్ధుఁడని పేరుగాంచినగోరాసింగుపుత్రుఁ డగుబేడల్‌యును గూర్చుండిరి. మహారాణా కెడమప్రక్క సామంత

రాజులును వారి కాలపు మంత్రిప్రధానాయకసేనాముఖ నియోగులును, వారివెనుక విదేశాగతులగు రాయబారులును నూరుచుండిరి. కాని ప్రతాపసింగుమదనసింగు లేమికారణమునకో రానందునసభ్యులంతయు దత్కారణము నూహించుచుండిరిగాని తెలియకపోయెను. మదనసింగుప్రతాపసింగులు రాకుండుటకుగారణమును తెలియఁగోరి సభ నుద్దేశించి యిట్లనిరి. ఓసభాసదులారా! అలాయుద్దీను మనదేశమునైదండెత్తుటనుగూర్చిన యథార్థస్థితి మీ రెఱుఁగుదురుగదా! మనకో తెలియఁగోరిమిమ్మిటు రప్పించుటకయి నిర్బాగు పిలిచినాఁడను. కాని నిన్నటిరాత్రిక్రద్విషయమై పరిపూర్ణముగ మేము తెలిసికొంటిమి. ఆయంశములనిచట నుపన్యసించుట ముఖ్యమైనను మదనసింగుప్రతాపసింగులు రానందున సందేహింపవలసివచ్చెను. వారు రాకుండుటకుఁగారణమెవరైనఁ నెఱుఁగుదురే? అనవుడు స్వామిద్రోహులకులాకు దూరలెల్లఁ దెల్లఁబోయి తత్కారణము నెఱుఁగకయొండొరుల మొగములు చూచుకొనుచు రాత్రిచరిగిశయంశముల నాలకించుటకు నాసక్తిముఖులై చూచుచుండిరి. ఆసభలో ననేకులు వసంతభట్టు రానందున గుసగుసలాడుచుండ నాసమయమున నొక సేవకుఁడువచ్చి ప్రతాపసింగుమదనసింగులువచ్చుచున్నట్లు రాణాతోఁజెప్ప సభ్యులందఱు వారిరాక కెదురుచూచుచుండిరి. అప్పుడొక పచ్చనిదృఢశరీరముగల మనుష్యుని వెంటఁ బెట్టుకొని యాయుధపాణులై వారిరువురునువచ్చి రాణాకుసమస్కరించి యామనుష్యునిరాజు నెదుట నిలువఁబెట్టిరి. ఆమనుష్యునకు రెండుతెక్కలునువెనుకకువిఱిచి కట్టఁబడియుండెను. తలయెత్తక నేలచూపులఁ జూచుచు సన్యాసివేషముతో నిలుపఁబడియుండిన వానినిజూచి సభ్యులు మహాశ్చర్య మేదియో వినక పోమని యాత్రముతో నిశ్శబ్దముగ నుండిరి. అంతటఁ బ్రతాపసింగుతనస్థానమునఁగూర్చున్నతోడనేమదనసింగు తనయేలిక కభిముఖుఁడై చేతులజోడించి యిట్లు చెప్పసాగెను. మహాప్రభూ! ఈ

నిలువఁబడినవాఁడు మహారాష్ట్ర బ్రాహ్మణుఁడు. ఇతఁడలాయుద్దీనున కాంతరంగికుఁడై మరవద్ద మాయోపాయముచేత జీవించుచున్న యా వసంతభట్టునకుఁజక్కినర్తకడనుండియు త్తరప్రత్యుత్తరములఁదెచ్చుచుఁ డన్నెవరుఁబట్టుకొనకుండ సన్యాసివేషముతోనున్నాఁడు. ఈతనివృత్తి యిదియైనట్లును వసంతభట్టు దురాత్ముఁడైనట్లును వీనిదగ్గఱనాకుదొరకిన యాయుత్తరములే సాక్ష్యము నిచ్చుచున్నవి. వీని నిజమైనపేరు పాండురంగనాథుఁడైనను జ్ఞానానందస్వామి యనుపేర వర్తించుచున్నాఁడు. అని నాచేతనున్న యుత్తరములు లక్ష్మణసింగునకడిచ్చెను వసంతభట్టు దురాత్ముఁడని విఱుటకు నాసేకులాశ్చర్యపడిరి. పారసీక భాషలోనున్న యాయుత్తరములనులక్ష్మణసింగుగోరాసింగునకిచ్చిచదువుమన నతఁడాకాగితములన్నిఁబరీక్షించియందుముఖ్యమగు నొకదాని నీకిందిప్రకారము చదువ నారంభించెను. శ్రీశైలచక్రవర్తి యగు నలాయుద్దీను వసంతభట్టునకు వ్రాయునది యేమనిన—మిత్రుఁడా! నీతో నేను గపటకలహమును గల్పించుకొనుటయు నిజముగ నాగ్రహము వచ్చినవానివలె నేను సభయందు నటించుటయు, నారాత్రి నిన్ను నేను రహస్యముగఁ జెఱసుండి విడిపించుటయుఁ జిత్తూరునగరమునకు నిన్ను నేను తద్రిహస్యము నెఱుఁగుట కంపుటయు నీవఱి కెవ్వరు నెఱుఁగరు. నీవు లక్ష్మణసింగును జెఱపెట్టుటకు విశేషముగ శ్రమపడు చున్నావనివిని సంతోషించుచున్నాను. ఎట్లయిన లక్ష్మణసింగునుబట్టి తప్పక తీసికొని రావలయును. అప్పుడు రాజపుత్రులుతమప్రభువుప్రా ణములన రక్షించుకొనుటకు మనమెట్లు చెప్పిన నట్లు విందురు. దండ యాత్రిమాట నిశ్చయమే. యైనను నేను. దండెత్తనని వారితో దృఢ ముగఁ జెప్పుచు వారేమరిల్లి యుండునట్లు జేయుము. మహమ్మదు అలాయుద్దీను, అనియాయుత్తరమునుగోరాసింగు చదివినతోడనేరాజ పుత్రులనేకు లాశ్చర్యకోపమగ్నులైరి. అంతట భీమసింగు పాండురంగ

నాథునిఁజూచి దీనికి నీవేమి చెప్పెదవు? నిజము చెప్పుము." అని యడుగఁ బాంచురంగనాథుఁడు, నేను మీకుఁబదులు చెప్పను. మీయిష్ట మునచ్చినట్లు చేయుఁడు, అని యుత్తరమిచ్చెను. వింతట లక్ష్మణసింగు సభ్యులనుద్దేశించి, వసంతభట్టు మఁతాప్రుఁ గపటక్కరియైవర్తించుటచే నగరము దుర్నాథుఁడని యెవ్వరు నెఱుఁగరు. నాపైఁ గొంచెము కుట్రలు జేయుచున్నారనియు వారలను నాకిచ్చిగతువనియుఁ జెప్పి సమ్మించి నన్ను విన్నగాఁటి వాఁడొంటిగిఁ గోటుకుఁ దీసికొనిపోవు బండిలో నెక్కించి నన్ను ఖైదీగ శ్లోకిఁబట్టికొని పోనఁబ్రియత్నించెను. నేను తప్పించుకొనఁబ్రియత్నింప నాపాణములఁ గూడ నపహరింపఁ జూచెను. నాభాగ్యవశమున మన చిదానందయోగియు మఱొకఁడుఁవచ్చి యాగోముఖవ్యాఘ్రమునుజంపి నాపాణసంరక్షణ మాచరించిరి. యోగితోవచ్చి నాపాణములు నిలిపిన మహాపురుషుఁ డెవ్వఁడో యని పలుక మదనసింగు రాజపుత్రమధ్యమునుండి సింహమువలె లేచి వచ్చి "జేవా! బాహ్మణవేషముతో మిమ్మురక్షించిన వాఁడను నేనే. మీరు నాకు బహుమానముగ నొసంగినఖడ్గరత్న మిదిగో, అని సభాసదు లాశ్చర్యపడు నట్లు కరమొత్తిపలికెను. భీమసింగామాటలు విని తనప్రీముండి లేచి యానంద మాపఁజాలక యుమాపాణరక్షణ మాచరించినందులకు మదనసింగును గౌఁగిలించికొని యనేక విధముల స్తోత్రముచేసెను. తనపాణములఁ గాచినమహాత్ముఁడు మదనసింగని తెలియ లక్ష్మణసింగు దనకరమున వ్రేలాడుచున్న ముక్తామలహారమునుదీసి మెడనువైచి యాతని నాలింగనము జేసికొనెను. భీమసింగునాజ్ఞచే బాంచురంగవిభుఁడప్పుడే కారాగృహమున కడపఁబడెను. అంతట వారు దర్బారును ముగింపఁదలఁచుచుండఁగా నటకు వేగిరపాటుతోఁ జిదానందయోగి వచ్చి కొలువులో నున్న సమస్తరాజపుత్రవీరులకు దాటి రాణాకు నెదురుగఁ జనెను. అతనిని

జూచి రాజాయుసు భీమసింగును లేచి నమస్కరించి తమకృతజ్ఞతను దెలుపుచూటలేవో యనఁబోవుచుండఁగా వారిని వారించి చిదానంద యోగి "ఓమహారాణా! ఓభీమసింగుమహారాజా! దురాత్ముఁడైనవసం తభట్టుపలుకులనమ్మిమీరుయుద్ధసన్నాహములుమానుకొనియున్నారు అలాయుద్ధీను దండయాత్రవెడలి మనకు నిరువదికోసులదూరమునకు వచ్చియున్నాఁడు. రెండుమూఁడుదినములలో మనపై నాకస్మికముగఁ బడుచున్నాఁడు; గాన నిఁక మీనిడ్రలనుండి మేలుకొనుఁడు, అని యెలుఁ గెత్తిపలికెను. భీమసింగు సాధారణముగ నట్టియవసరములందుఁ దన్నెఱఁగియకుండు మనోధైర్యమునుజిక్కఁబట్టి యిట్లనియె. "చిదానందులవారి మాట నిక్కము; వారు సత్యమును దెలిసికొనినఁగానిమన కిట్లుచెప్పరు. అయినను మీరుభయపడకయిప్పటికుండి తగుపర్యత్నములఁజేయుఁడు. అనిన వెనుక యోగి రసపుత్రులారా! సూర్యచంద్రవంశజులగుమీరు మీపితాపములఁజూపునవసరము నచ్చినది. మీదేశమునందును, మీరాజునందును మీకుఁబూర్ణాభిమానమున్నఁ బ్రాణములఁ గాశింపకఁ బోరాడుఁడు. కులదేశాభిమానముల మానిదేవాలయముల నాశనముజేసి బ్రాహ్మణులనుజంపి గోవులనువధించుమహమ్మదీయులకు మీరు చిత్తూరుకోట నప్పగించఁ దలఁచినపక్షమునఁగూరకుండుఁడు" అని ప్రోత్సాహవాక్యములు పలికెన్. రసపుత్రులేక వాక్యముగ "మారాజునిమిత్తము దేశమునిమిత్తమును మాప్రాణములను ధారవోసెదము. ఇదెయుద్ధసన్నద్ధులమయ్యెదము. అనియఱచిరి. లక్ష్మణసింగును భీమసింగును వారినభినందించి వీడ్కొలిపి యంతఃపురములకుఁ బోయిరి.

---

## పంచమాశ్వాస పరిసమాప్తము.

"హేమలతా! హేమలతా! ఇటురమ్ము" అని లోపలనుండి యొక యెలుగిట్టి పురుషుడు విసవఁబడినతోడనే హేమలతవీధిగుమ్మము నుండి లోనికిఁబరుగెత్తి శివప్రసాదువద్దకుఁబోయి "అయ్యా! ఎందుకుఁ బిల్చినారు" అని యడిగెను. శివప్రసాదామెనుజూచి "అమ్మాయీ చక్కినది చిత్తూరుపై దండువెడలుటకు సైన్యములు నానాభాగములనుండి పిలిపించుచున్నాఁడు. అందుచేత మనచుట్టుపట్టిమీఁదుగ మహారాష్ట్రులగు రాజసైనికులుపోవుచున్నారు. నీవువారికంటఁ బడకుము. అయిన నాకు విన్నప్పగించినందులకు మరలనిన్ను నేనాయనకప్పగించి మాట దక్కించుకొనవలెను. నీవువీథిలోనికిరుగకుము" అని హితోపదేశముఁ జేసెను. హేమలత యీమాటలు గమనించి "వీథిలో నాకు ముప్పివాఁడు చిత్రముగఁగాఁబడుచున్నాఁడు! అని వినుటకయి వెళ్ళినాను. ఇదె పాఁడుమనయింటికేనచ్చుచున్నాఁడు" అని హేమలతపరిత్యుత్తరమిచ్చెను. హేమలత పాలిగ్రామమున నహిపూనుభాను ధాటికోడి మూర్ఛిల్లియుండి నామెకు జ్వరము తగ్గినపుడు వందు కొసంగి రక్తు లేఖ గట్టినగోసాయి యీమెను మెల్లమెల్లగానావలకుఁ దీసికొనిపోయి యొకబండిపై నెక్కించి తిన్నగా కుల్వానగరమునకుఁ గొనిపోయెను. అచ్చోటఁదనకు బ్రాణమిత్రుఁడయిన శివప్రసాదునకు నామెనప్పగించి యత్యంతజాగ్రత్తగ నుండుమనియుఁ, దాను వచ్చినపుడు గాని పనినసింగువచ్చినపుడుగాని యీమెనఁబవలయు ననియుఁ జెప్పి యాతఁడుపదెను. శివప్రసాదు పండితసత్ప్రదాయమునఁ జేరిన బ్రాహ్మణుఁడు. అగ్నిహోత్రికుఁడు. అందుచేఁ దివ్యవంతుఁడునుమాటచెల్లుబడిగలవాఁడును నై ధర్మకార్యములఁ జేయుటయందు తనధనమును గొంతవ్యయపఱచుచు సత్కీర్తిగనుఁడై యుండుచు హేమలత వారియింట

నిశ్చయముగ నుండెను. గాని పితృసమానుడయినందున తాతకారా గృహవాసి యగుటకును కనకుడల్లిడంబ్రిలుగాని సోదరులుగానిమతి యేయిత్తరదిక్కుగాని లేనందుకును మనస్సున నెల్లప్పుడు నామెచింత నొందుచుఁ జిక్కి శల్యమైయుండెను. ఆమెనూరార్చుటకు శివప్రసాదు కుమారిక యగుచంద్రావతి యనేకప్రయత్నములఁ జేయుచువచ్చెను. గాని యవియెల్ల వ్యర్థములయ్యెను. చంద్రావతిభర్త యప్పటికిరెండు సంవత్సరములకిందట దేశాంతరమరిగి తిరిగిరానందున వ్యక్తురాలైన యామె మిగులదుఃఖభారముచేత నలిగియుండి, తల్లోసమానదుఃఖు రాలగు హేమలత నూరార్చుచు నామెచే దానాశ్వాసింపఁబడుచుఁ బొద్దిస్తులు పుచ్చుచుండెను. కాలము సకలదుఃఖభారములనుపశమింపఁ జేసెను. కాఁబట్టికిమకిమముగ హేమలత,చంద్రావతి మధురభాషణములచేఁ గొంతయూరటఁ గల్గి యుండెను. ఇట్లు కొన్నిమాసములు గడిచెను. అనాఁ డుదయమున శాంతస్వాంతర మయినహిందీపాటలఁ బాడుచు ముష్టివాఁడు ప్రసాదుగారియింటికిరాఁగా హేమలతగానకళాప్రవేశము గలదగుటచే నాపాటలు విని ముష్టివానికిఁ బెట్ట దోసెడు బియ్యము దెచ్చెను. హేమలతను బిచ్చగాఁడెందుచేతనో యాపాడమస్తకమును జెప్పవాల్పక జూడఁజొచ్చెను. బిచ్చగానివికృతదృష్టికి జడిసి బియ్యము త్వరితముగఁబెట్టి పాకలోనికిఁజనిచంద్రావతికామాటజెప్పెను. విని చంద్రావతి వచ్చునప్పటికి బిచ్చగాఁడు మరలిపోయెను.

ఇదిజరిగిన కొన్నిదినముల కొకనాఁడు హేమలత దీపములుపెట్టి సతరువాత మడతసింగునుగూర్చి తలంచుకొని తన్సంయోగము లభించుట దుర్లభమని విచారముపొందుచుండఁగా శివప్రసాదొకసేవకుని వెంటఁబెట్టికొని లోపలికి వచ్చెను. అతఁడు హేమలతను చంద్రావతిని దనవద్దనుంచుకొని దాని వృత్తాంతమును జెప్పుమనఁగా "అయ్యా! తమయింట హేమలత యన్నదనిపేరిసి శ్రీమదనసీఁగ పాన పెట్టఁబో

ట్టికొనిరమ్మనినన్నఁబంపినాఁడు. వివాహప్రయత్నముసర్వముఁజరిగిసిద్ధ ముగనున్నది. చిత్తూరిరాజు భీమసింగుగా రీమెఁదోడి తెమ్మని పల్లకి యుఁ బండ్రెండుబోయలనుగూడ బోయలనిరువురబంటులనుగా వెంట నంపి నారు. చక్రవర్తికిని రాజపుత్రులకును మహాయుద్ధముసంపాదింపఁగను సాధ్యమైనంత శీఘ్రముగ రప్పింపుమని వారుచెలువిచ్చినారు. మీఁదు మీచిత్తము అనిచెప్పి సేవకుఁడూరకుండెను. ఈ మాటలు హేమలత హృదయాంతరంగమునకువికసింపఁజేసెను. చంద్రావతి హేమ లతావియోగము గలుగునని విచారభరముదాల్చెను. నీయిష్టమేమని శివప్రసాదు హేమలతనడిగెనుగాని యామెయుత్తరమీయదయ్యెను. శివప్రసా దవనంతరముఁ దనభార్యకావృత్తాంతమును జెప్ప నామెయ భిప్రాయము నీయఁజాలక తడఁబడఁజొచ్చెను. రాత్రి జామగనిప్పటికి బోయలు పల్లకినెత్తికొనివచ్చి గుమ్మముముందట నిల్చిరి. శివప్ర సాదు వారికండఱకు నన్నముపెట్టించి పండుకొనుసదుపాయముచేసె ను. చంద్రావతి, హేమలత మనస్సులోఁ జిత్తూరుహోవుట కిష్టమున్న ట్లు మాటలవల్ల సూచకముకా నీఁడంగి తలిదండ్రుల కెఱిఁగింప వారు ను హేమలతవివాహము నాపుటమేలుకాదనియు మొదట నామెనప్ప గించిన యోగికూడ మదనసింగువద్దకంపుట కిష్టపడెననియు, నాలో చించి యామెను చిత్తూరునంపుటకు నిశ్చయించుకొనిరి. మఱునాఁడు మధ్యాహ్నము ప్రయాణము నిర్ణయింపఁబడెను. శివప్రసాదును, భా ర్యయు, నామెకు దమపుత్రికవలెఁ జూచుకొనుచున్నందుకఁ జీరలురవి కెలు మొదలగువాని నిచ్చిరి. హేమలత వారినివదలలేక కన్నీటిధా రల్లకి నెక్కెను. శివప్రసాదామె నొంటిగా విదేశీయులతోఁ బంపుట యుచితముకాదని మిగులఁ గృతజ్ఞుఁడును, శూరుఁడునగులాహీరియునుఁ నొకశూద్రుని బల్లకివెంట సహాయముగనంపెను. మఱియును ఢిల్లీనగ రముమీఁదుగఁ దీసికొనిపోవలసినయుఁ జిత్తూరునగరమునకుఁదిన్నగఁ

గొనిపోవలసినదనియు, బ్రాహ్మణుఁడుచెప్పి సాగిపొమ్మని బోయల కా జ్ఞాపించెను. లాహిరియును నిరువురు సేవకులును వెంటరానందఱుదగ్గఱ వేఱువేఱ సెలవుగైకొని హేమలతఁజూముపొద్దు వేళకుల్వాపురమును బాసి మదనసింగును గలసి సుఖంచునపేక్షతోఁ బ్రయాణముచేయు చుండెను. లాహిరి స్వామిభక్తిగలవాఁడు. సాహసుండె యగునుగాని యొకరేమిచెప్పిన నది సులభముగనమ్మి మోసపోయెడుమూఢుఁడు. అందుచేతనే శివప్రసాదుతనితోఁ బలుమాఱు జాగ్రత్తగానుండుమని చెప్పెను. లాహిరియు సాధ్యమైనంతవఱకుప్రమత్తుఁడై పల్లకివెంటనడు చుచుండెను. ఇట్లు కొంతదూరము ప్రయాణము చేసినతరువాత వారు ఫజీబాదుకడకు సాయంకాలమునకు వచ్చిరి. ప్రయాణమువలన డస్సి యున్నబోయలుకొంచెము కల్లునీరుతాగుటకుగ్రామమునలోకి చెట్టు కిందఁ బల్లకినిదింపిరి. కూడనున్న సేవకులిద్దఱుగంజాయిపట్టుపీల్చఁగఁ జూచి లాహిరి మనస్సు పట్టఁజాలక తానునురెండుగుక్కలుపీల్చెను. తదనంతరము బోయలువచ్చి మరలఁ బ్రయాణమునారంభించిరి. ఫజీబాదుదగ్గఱనే చిత్తూరునకరుగుటకు వేఱుబాటను గ్రహింపవలయును అయినను, బోయలును సేవకులును మార్గమును దప్పింపక ఢిల్లీవైపుఁ బోవుచుండిరి. లాహిరి యదివఱకు మార్గమును మార్చుఁడని వారి నముగఁ దలఁచియు మత్తుచే సమయమున కూరకుండి వారితోఁ గలిసి చిత్రములైనపాటలఁబాడుచు నడుచుచుండెను. మద్యపానమత్తులగు టచే బోయలు వడినవేగ నడిసాగిరి. రాత్రి జాముప్రొద్దు పోవునప్పటికి వారందఱు ఢిల్లీనగరముఁ బ్రవేశించిరి. నగర ముఖద్వారమును దాఁటి వారునాలుగడుగులుసాగిపోవునప్పటికి దీపప్రకాశిడను గంబళ ముగప్పికొని కూరుచున్న యొకమనుష్యుఁడు బోయలంజూచిటీరీ! యిటుయిటు అని మార్గమును జూపెను. అది యానవాలుగ బోయలు రాజవీధిని విడిచి సందుగొందులవెంట నడువ సాగుటఁ జూచి లాహిరి

గంజాయిమత్తు పూర్ణముగదిగినందునవశివడి పక్కనునిలిచి చిత్తాపు వచ్చినాములే అమ్మా! యని హేమలతను లేపెను. మనససింగుదర్శనము లభించునని యూహాపూర్వకము నందు శయనించినయీబాలిక యీహాహాటవిని ప్రాణములేచిరాగా దలుపుతీసి వీధులఁజూచుచుండెను. తరువాతఁ గొన్నివీధుల, గడిచి బోయలొకసందులో నున్నగృహాకారస్థులు గల యొకగృహాముదగ్గఱకుఁ బోయి కంబళమును గప్పుకొన్నమనుష్యుఁడు నిలుపుఁడని చెప్పఁ దామచటనిల్చి పల్లకి దింపిరి. ఇప్పటికి లాహిరికి బావాపుగఁ దెలివివచ్చెను. పల్లకి దింపిన తోడనే కంబళము గప్పుకొన్న సేవకుఁడనచ్చి పల్లకితలుపును దెఱచి అమ్మా! స్త్రీలు కనిపట్టుకొనఁ యున్నారు. లేచి రమ్ము అనిపలికెను. లోపలస్త్రీ లొకదాసిసయి నేల యంపె తన్ను గౌరవింపరైరని హేమలత యోఁచించుచు మెల్లఁగఁ బల్లకివిడిచి లాహిరిని వెంటఁబెట్టుకొని తప్పటడుగులిడుచు లోనికిఁజనెను. ఆయింట హేమలత ప్రవేశించునప్పటికి నందు దీప మెవరను లేకయ్యెను. ఈమాయ యేమని మన హేమలత యోఁచించుచుండ నొకసేవకుఁ డరుదెంచి లోపల స్త్రీలున్నారు. వారికి ఘోషాకలదు. మీలాహిరిని లోనికిఁ దీసికొని రాకుము. అని చెప్పెను. అంతటనామె చేయునదిలేక లాహిరిని బాగ్రత్తగనుండుమని మెల్లఁగాఁ జని యొకగదిఁ బ్రవేశించెను. ఆగదిలో నొకచిన్నదీపము మాత్రము గూఁకటిలోనుండుటఁబట్టి నిలిచియున్నమనుష్యులమొగమునుజూడఁజొచ్చెను. ఆగదిఁబ్రవేశించి రెండడుగులదూరమరిగి హేమలత యెదుటనతిదీర్ఘకాయమును భయంకరమగుగడ్డమునుదాల్చి ప్రత్యక్షయమునినలె నున్న రహీమానుఖానువిగ్రహముఁ జూచెను. చూచియాకస్మికభయముచే శరీరము గజగజవడఁకఁ నోట మాటరాక చేష్టలుడక్కి యెట్టకేలకు లాహిరీ!లాహిరీ యని భయాతిశయముచే నేలమూర్ఛిల్లెను. నేలఁబడుచున్న యామెనుదనచేతులతో

నిలిపిపార్వతీశ్వరీ! భయపడకు. నేనుండగనీకేమిభయములేదనిరహీమా నుఖానామె నాపఁబోయెను. కాని దుఃఖావేశముచే శరీర మెఱుఁగని యామెకుమోహావేశముచే శరీర మెఱుఁగనిఖాను బట్టికొనలేకపోయె ను. హేమలతపై ధ్యానము నిల్పియున్న లాహిరి 'లాహిరి'యనుకేక తఁచెవిని బడినతోడనే బాలిక కషాయ మేదోపట్టనమయినదని లేచి గడియ వేయఁ బఱియున్న తలుపుఁ దన్ని చేతులతో గుంజెను గాని యెవ్వరును దీయువారులేకపోరి. వెంటనే యిల్లువెడలి వీధిలోనికివచ్చి యెలుఁగెత్తి 'అయ్యో! అయ్యో! రక్షింపుఁడు. రక్షింపుఁడు.' అని కేకలు వేయనారంభించెను. అప్పుడు రాత్రి జాములపోర్లిస్సపోయి నందున జనులందఱు నిద్రాసక్తులై యుండిరి. ఈ కేకలచేవారు మేలు కొని మహాపాయ మేదో వాటిల్లినదని యాపరిధిపురుష్యులెల్ల వడివడి నాయుధములధరించి లాహిరియున్నవైపునకు వచ్చిరి. లాహిరి వారిని జూచి అయ్యా! యీయింట నొకస్త్రీని దెఱఁబట్టుచున్నారు తలుపు లు మూయబడియున్నవి. మీరామె ప్రాణములను రక్షింపవలెను. అనిచెప్ప వారందఱుఁ గోపోద్దీపితులై గడ్డపారలతోఁ దలుపులుబ్రద్ద లుగఁగొట్టి లోనఁ బ్రవేశించిరి. అప్పటికి రహీమానుఖానును, గంబళి కప్పుకొని మార్గప్రదర్శకుఁడైన నందుఁడును పాఱిపోయిరి. బంగాళి బొమ్మవలె హేమలత నేలఁబడి యప్పుడే తెలివి దెచ్చికొని కరుల మూసికొని భయముతో 'అయ్యో దైవమా!' అని యేడ్చుచుం డెను. వా రామెను లేవదీసి యా దుర్మార్గులందు లేరని యామెకు ధైర్యము చెప్పిరి. ఆవచ్చినవారిలోఁ జకిరనగర్-యొద్ద గొప్పయుద్యో గమున నున్నచందర్సేనుఁ డను బంగాళాక్షత్రియుఁ డొకఁడుండెను. ఆయన యేఁబదియేండ్లవయస్సుగల వాఁడగుటను సకలకష్టసుఖములు నాటినవాఁ డగుటను, బాలికపై జాలి గలిగి తనయింటికి రమ్మని లాహిరిసమేతముగ నామెను గొనిపోయెను. అందఱును రహీమాను

భానును నిందించుచు నింద్లకుఁ జనిరి. ఆయింటిదొడ్డిలోఁ జెట్లక్రింద దాఁగికొని యున్నరహిమభానుభానును సందుఁడును మనుష్యులసందడి తగ్గినతోడనె మరల గృహముఁ బ్రవేశించిరి. అంతట రహిమభాను భానులు విచారగ్రస్తులై కొంతసేపటికి తమకు భంగపాటుగలుగుటకుఁ జింతిల్లి సందునితోఁ నందా! పాపము, నీవుబిచ్చగానివేషమువైచికొని గ్రామములెల్లఁ దిరిగి హేమలత యున్నచోటుతెగి నచ్చి నాకుపకారము జేసినావు. మనము మడతసింహపేరుపెట్టి యామెను రప్పించి నాము గాని నామనోరథము సఫలముకాలేదు. నీశక్తికి నడ్డెవ్వరు మెచ్చలేదు గదా, యని నిట్టూర్పు విడుచుచు నాయిల్లువిడిచి సందునితోఁగూడఁ బోయెను.

అట్లు చంద్రసేనుఁడు మామను గృహముకుఁ గొనిపోయి భోజనము బెట్టించి తరువాత నిట్లనియె. "అమ్మా నీవునుఁ తీర్థయాత్రకన్యవని చెప్పుచున్నావు. నీవుపోయింట నుండవచ్చును. కాని యింకనాలుగు దినములకు మాచక్రవర్తి చిత్తూరుపై దండుపోఁ తీర్మానకరుగుచున్నాఁడు. నేను నాకుటుంబముతోఁ నరుగుచున్నాను. నీవు వచ్చినయెడల వెంటఁ దీసికొనిపోవుదును. రానియెడల నిన్నెవరి కప్పగించి పోవలెనోతోఁచకున్నది. అనిచెప్ప నామె యాతనితోఁ చిత్తూరుబోయెద ననెను. లాహిరి హేమలతతోఁగూడ చంద్రసేనునియింట మూఁడుదినములుండి కుల్వానగరమునకుఁబోయి యావార్త శివప్రసాదున కెఱింగించెను.

---

## పదునాలుగవ ప్రకరణము.

చక్రవర్తి మహాసేనాసన్నాహమును జేసికొని రాజస్థావముపై దండు విడియుటకువెడలెను. ఆమహాసైన్యమందు హిందువులు, సిండా

రీలు, జాటులు, బౌద్ధులు, జైనులు మొదలగు స్వదేశీయులును, అరబ్బులు, పారసీకులు, తురుష్కులు, నాఁబ్రగనులు, అబ్సీనియనులు, తార్తారీలు, మొగలాయీలు, మొదలగు నసేకమహమ్మదీయులును జేరియుండుటచేత నాశిబిరము కడలి వచ్చుచున్న మహానగరమునలె నుండెను. కృషుశిక్షయుఁ దగుపరీక్షయు లేకుండుట సైనికులెంతయో, శిబిరానుచరు లెంతయో, కొల్లలయి తమంతటవచ్చి చేరినవారెంతయో యెవ్వరు నెఱుఁగరు. ముందురణదుందుభులు దిగంతములుపరిధ్వనులెసఁగ మోగియుఁ దళతళ మెఱయుఖడ్గములను హస్తములుఁ జాల్చి యమ్మహాపాదులమూఁపులనిడి జయైకదీక్షతోఁగాల్బలములు మొనట నడచుచుండెను. అవ్వెనుక పారసీకతురంగములనెక్కిచేతులతో బల్లెములఁబట్టి నొక్కుమ్మడి నాశ్వికులు వెడలుచుండిరి. వారివెనుక మదగజేంద్రములపై బంగరుకంబళములతోడను వెండికప్పుతోడ గాగిలు నంబారీలలోనెక్కిపచ్చపట్టుపరుపులపైఁగూర్చుండి సేవకులువింజామరలిడ సకలసేనాసముదాయమకుఁడై శ్రీశిల్పీశ్వరుండగు నలాఁగుద్దీను చక్రవర్తి వచ్చుచుండెను. చక్రవర్తికిరుకెలంకులనుదృఢీకృతమృత్యుదేవతలగు మహమ్మదీయసామంతులంగరక్షకులై నడుచుచుండిరి. వారివెనుక శిబిరానుచరులును వారివెనుక నేనుఁగులనెక్కియుఁబల్లకులలోఁగూర్చుండియు శ్రీచక్రవర్తియొక్కయు హిందూమ్లేచ్ఛప్రభువులయొక్కయు సైనికులయొక్కయు నంతఃపురస్త్రీజనంబులును సరగుచుండిరి. ఇందేచంద్రసేనునికుటుంబమును వచ్చుచుండుటఁజేసి యమృతమతియు నొకపల్లకియందుఁ గూర్చుండి పరిమాణము సేయుచుండెను. చందశ్రీసేనుని భార్య హేమలతను దనసోదరివలెఁ గాపాడుచుండెను. సైనికులకోలాహలధ్వనులును హయహేషలును గజబృంహితములులును, బల్లకులయోంకారనాదములును, బ్రహ్మాండమును బ్రద్దలుసేయసాగెను. ఈసైన్యము చిత్తూరునకుఁ బదియేనుక్రోసుల దూరమునకు

వచ్చినప్పుడు చక్రివర్తిసైన్యము నిశ్శబ్దముగా నడుచువలయునని యు, శత్రువులు తమరాకను గుర్తింపరాదనియు, రణదుందుభులు మ్రోయి యుండవలదనియు, నాజ్ఞలిచ్చెను.

నిరంతరప్రయత్నుడై తిరుగువిధానంబయోచించే నంపఁబడిన వేగులవాండ్రు సైన్యమువచ్చుచెఱింగి యోగికివిన్నవింపసతేఁడావార్త రాణాపు దర్బారుసందుఁదెలియఁజేయుటమనమీవఱకే చదివినారము. ఆరాత్రి చక్రివర్తి సైన్యముయొక్కరాకను దానిస్థితిని దెల్సికొ మ్మని భీమసింగు మగరసింగును గోరాసింగును బంప వారు చూచి వచ్చి యావార్తరాణాకును భీమసింగురకును విన్నవించిరి. అంతట రాజపుత్రులు చిత్తూరుసంరక్షణముకు సమస్తప్రయత్నములఁజేయ సాగిరి. రాజపుత్రసైన్యములకు కూరాగేరకు గోరాసింగును బ్రితాపసింగు సేనాధిపతులుగ నియమింపఁబడిరి. మదనసింగు శ్రీభీమసింగుగారికిని శ్రీరాణాకును రంగరక్షకుఁడుగ నియమింపఁబడెను. మూర్తిమంతమగు ప్రితాపమువలెబ్రితాపసింగు సైన్యములెల్లఁ జక్కఁజేయ నారంభించెను.

అమహామ్మదీయసైన్య మట్లు ప్రయాణముచేసి మెల్లమెల్లఁగఁ జిత్తూరుదగ్గరకువచ్చి కోటయెదుట విడిసెను. సైన్యమునుగనుఁ గొని భీమసింగు రసపుత్రులనెల్ల సిద్ధముచేసి కోటసంరక్షణమున కాజ్ఞ నొసఁగెను. అలాయుద్దీనుచక్రివర్తియుఁ గోటముట్టడి నారంభించి తన కాప్తుఁడు రాజోయవ్యనహారమలయుం దాలోచన చెప్పువాఁడునగు రహీమాఖానసకు సేనాధిపత్యమునొసఁగెను రహీమాఖానుకల్గి బట్టనేఱనిపిరికివాండ్రలోఁ జేర్పఁబడఁదగినవాఁడయ్యు, గౌరవార్థమీ మహోద్యోగము నఁగీకరించెను. కోటగోడ యిరువదిరెండడుగుల యెత్తుగలిగి మైకడుగలవెడల్పుఁ గలిగియుండెను. కోటచుట్టు నగాధ మైనకందక ముండెను. అకందకమ మీఁదనుండి లాగివేయఁబడుటకు

వీలుగానున్న యొకివంతెన యుండెను. ముట్టడియాపంథమైనతోడనే మహమ్మదీయులు ఫిరంగులను బారుచేసి కోటగోడను నిర్మూలించ బ్రయత్నించిరి. కాని యది దుర్లభమయ్యెను. పలుమాఱు పట్టణ ములవెనుక పటాలములువచ్చి యగడ్తలుపూడ్చితోఁబూడ్చి కోటగోడ లపైఁ గవిసెను గాని రసపుత్రులబాణాసారమున హతములయ్యెను. తరువాత మ్లేచ్ఛులు లగ్గలకెగసి కోటఁబట్ట సాహసించిరి గాని పై నుండి రాజపుత్రులు నిప్పులును మసిబిసచముఱను, శిలలును వారిపై వైచుటచేఁజచ్చిరి. మహమ్మదీయు లెన్నిభంగులఁ బ్రయత్నించినను గోట స్వాధీనము గాకుండుటఁజూచి చక్రవర్తి స్వసైన్యనాశనము నకు విచారింప దొడఁగెను. ముట్టడి ఫలములేక యనేకమాసము లుండుటఁజేసి యుభయసైన్యములును విసిగి యెట్లయిన ముట్టడి నివారణమైన బాగుండు ననితలఁచుచుండెను. అలాయుద్దీను సంధి జేసి కొనుటకు సిద్ధముగ నుండెను. గాని రసపుత్రులు ముందుగసంధికిరా రైరి. ముందుగ సంధియగుటఁ దన కవమానకర మని చక్రవర్తి వెనుదీయుచుండెను. భీమసింగుమహారాజుభార్య యగుశ్రీపద్మినిని జక్రవర్తికి సమర్పించినపిమ్మట నాతఁడు చిత్తూరుముట్టడి మాని స్వదేశమున కరుగుటకు సమ్మతించునని చక్రవర్తిరహిమానుఖానుచే సందేశము సంపుటచే నభిమానధనులగు రాజపుత్రులు తమకోపాగ్ని పజ్వరిల్లి శాత్రవారణ్యమును డహింపఁ గృతప్రతిజ్ఞులైరి. రాయ బారిని వధించుట పాపమని భీమసింగుచెప్పివారింపకున్న నాదినమున ఖానుశిరస్సు వేయింపక్కలైయుండును. రాజపుత్రులెల్ల రోషమున జేవురించినమొగములతో భయంకరాకారులై పగదీర్చుకొనవలెనన్న యుత్సాహముతో సింహనాదములఁ జేసిరి. రహిమానుఖాను శత్రు మండలమధ్యమున గజగజ వడఁకుచుఁ బ్రాణములనుచేతఁ బట్టుకొని యుండెను. తరువాత వారు ఖానునంపి కవచశిరస్త్రాణములు ధరించి

యుద్ధసన్నద్ధులైరి. ఈవార్తనల్లాయుద్దీనువిని మరల ముట్టడి నారంభించెను. ఉభయసైనికులు నొండొరులపై దారుణాగ్నివర్షములు గురియించుచుండిరి. చిత్తూరుపరివేశించిన కొన్నిదినములకు హేమలతచంద్రసేనునితోడి దినకు మదనసింగుపైగల యనురాగమును మదనసింగునకుఁ దనపైగల యనురాగమును దెలిపి నాజరుజంగునకుఁ దనరాక నెఱిఁగింపుమని ప్రార్థించెను. అతఁడు హేమలతశిబిరమునంపుట నాజరుజంగున కెఱిఁగింప వారిరువురు నెట్లయిన నామెమదనసింగు నొద్ద కంపుటకుపాయముల నెదకుచుండిరి. అట్టి యుద్ధసమయమున నామె నవలి కంపుట తమకు హానికరమని యెంచి వారప్పటి కూరకుండిరి.

ద్రరాయబారము జరిగిననాలుగుదినములకు ముట్టడి యతితీవ్రముగనుండఁగ సాయంకాలమునందుఁబ్రతాపసింగుగృహమునొద్దకొక బండివచ్చి నిలిచెను. ఆబండిలో నొకముసలిదియుఁ బదియాఱేండ్లప్రాయముగల యొక కన్నియయుఁ గూర్చుండిరి. బండివారిగుమ్మమువద్ద నిల్చినతోడనే ముసలిది బండిదిగి మదనసింగుగారున్నారా? యనివాకిటఁ గూరుచున్న కృష్ణసింగునడిగెను. మదనసిం గంతకుముందెరెండు గడియలక్రిందట నింటికి వచ్చియుండుటచేఁ గృష్ణసింగామాటవిని తలయూఁచి లోపలికరిగి తన యజమానుని వెంటఁబెట్టుకొని వచ్చెను. బండినైపు వచ్చుచున్న మదనసింగునుజూచి ముసలిదియెదురుగాఁబోయి అయ్యా! మీదర్శనమునిమిత్తము మీప్రియురాలగు హేమలత వచ్చినది. అదిగో అనిమేలిముసుఁగు మఱుగునసనుండి సిగ్గుచే బండిచాటునసున్న యాసుందరిని జూపెను. ఆమాటలువిని మదనసింగునకుఁ బంచప్రాణములును లేచి రా సంతోషమును నివారించికొని లోపలికిరండని యిరువురను బిలిచెను. అంతట నాబాలికనుమాత్రము మదనసింగు వెంటఁబెట్టుకొని తనగదిలోనికిఁదీసికొనిపోయి కూర్చుండనియ

మించి, యెట్లు పాలిగ్రామమునుండియీమెవచ్చెనోయీవృత్తాంతము నెఱుఁగఁజేయుమని యడుగ అయ్యా! నేను మిగుల శ్రమఁజెందిమీ నిమిత్తము వచ్చినాను. మాతాతగారు మృతినొందినారు. నేనుదిక్కు-లేకయున్నాను. నాసంరక్షణభారము మీదేయని యిటువచ్చితినిఅని చెప్పి కంటనీరు వెట్టికొనసాగెను. మదనసింగామెయెడ దయార్ద్రుఁడ యి "సుందరీ! నీకుభయములేదు. మాపితండ్రికోడలు బిడ్డల్లోఁ డను జెప్పి నిన్నెట్లయిన నేను విప్పక వివాహమాడెదను. నీవు మా యింట నుండుము" అని చెప్పుసప్పటికిఁ బ్రతాపసింగు వారున్నగదిఁ బ్రవేశించెను. పితండ్రినిజూచి మదనసింగు సంభ్రమముతోఁ దెల్ల బోయిచూడసాగెను. ప్రతాపసింగు కొత్తవిగ్రహములఁజూచినాయ నా! వీఁడెవఁడు' అనియడిగెను. మదనసింగులజ్జానతముఖుఁడైయూర కుండ ముసలిది అయ్యా! మీకుమారునిహృదయము నాకర్షించిన హేమలత యీమెయే' యని యుత్తరమిచ్చెను. ప్రతాపసింగునకట్టి వివాహమనిష్టమైనను కుమారుని కాగ్రహముకలుగుననివారినిలోనికి దీసికొనిరా నాజ్ఞాపించెను. అంతలో ముసలిదియు నావలికరిగినందున సభ్యాలిక మోహాతిశయముచే శరీరమునెఱుఁగక మదనసింగుసమీప ముసకుఁబోయి నేను నీచానచే నీవునన్ను వివాహమాడునట్లు నాకు వాగ్దానముచేయుము. అని మదనసింగును గాఢాలింగనము జేసికొని వదలకుండెను. భయముతో మదనసిం గాకొగిలింతను వదలించికొని సుందరీ! నీవు రాచకన్నెయవు. పెండ్లిగాకముందు నన్ను గౌఁగిలించి కొనుట తప్పుసుమీ! యని నివారించి యుత్తమకులోత్పత్తియుకన్యయగు హేమలత కవ్యాజనస్వభావమగు లజ్జను జరిత్యజించి యట్లు జేయుట కాశ్చర్యపడుచు గదివెలుపలికి వచ్చెను. అంతలో భర్తచేనంపఁబడిన సువర్ణపాయి తత్పరిదేశమునకరిగి కుమారుని జూచి నవ్వుచుఁ దనకుఁ గోడలు కాఁదలఁచిన యబ్బాలికను. సగౌరవముగ గృహమునకు

వెంటఁబెట్టుకొని పోయెను. ముసలిదియుఁ దనకు బంధువులున్నారని చెప్పి వెడలిపోయెను.

---

## పదునేఁడవ ప్రకరణము.

---

అమలునాఁడు పద్మినివైపు బద్మినిప్రతిబింబమునువైనొక పర్యాయము రాజపుత్రులు తనుఁ జూడనిచ్చినయెడ ముట్టడి మాని పోవుటకుఁ జక్రవర్తి సమ్మతించినట్లు మాసమునంపెను. అందువిషయమై దర్బారుజరుగ నందుఁ జేరిన సామంతులలోఁ గొందఱుదియు నవమానకరమనివాదించిరి. మఱికొందఱుద్దములోఁ బద్మినీదేవినీడనుజూపుట యవమానకరము కాదని యభిప్రాయపడిరి. స్వకులక్షయమునకును, దేశనాశనమునకును భీమసింగు వెఱచి తనభార్యయొక్కనీడను చక్రవర్తికిఁ జూపుటకు నియ్యకొనెను. కాని యాచక్రవర్తియొక్కఁడే రావలయునని కట్టడిచేసెను. రాజపుత్రులు నిరాయుధుఁడుగను నిస్సహాయుఁడుగనున్నవానిని వధింపరన్న దృఢవిశ్వాసముతోఁ జక్రవర్తి కామాంధకారముచేఁ గనులు కానక రహిమానుఖాను కొక్కనివెంటఁబెట్టుకొని కోటఁజొచ్చెను. చక్రవర్తికిఁ దగినగౌరవములు నొనర్చి భీమసింగు తనభార్యనీడ నొకయద్దములోఁ బ్రతిబింబితమగునట్లుచేసి యాతనికిఁ జూపెను. నీడలోజగన్మోహనాకారముదాల్చియున్న యాస్త్రీలోకసుందరియగు పద్మిని నిజముగ నెట్లుండునోయని యద్భుతపడి సంతుష్టాంతరంగుఁడై పిమ్మటఁ గోటవెడలిపోవుటకుఁ జక్రవర్తి సిద్ధమైయుండెను. ఆసమయముగఁ జక్రవర్తియు భీమసింగును నిట్లు మాట్లాడిరి.

చక్రి—నేను మీరుచేసిన మర్యాదలకు జాల సంతోషించి నాఁడను. ఈవఱకు నేను మిమ్ముఁజేసిన యవమానములకు నాకు విచారముగనున్నది. ఇఁకముందు మీరును మేమును స్నేహితులమై యుండవచ్చును.

భీమ—మీనిత్తమువచ్చినట్లు చేయవచ్చును. మానహానికంకెఁ బ్రాణహాని మేలు. మేమెవరికైనను వెఱుచువారముకాము.

చక్రి—అవును. నేనుమీసంగతి నెఱుఁగక దుర్మార్గుల మోజసమువలన మీదేశముపైఁ దండెత్తినాఁడను. క్షమింపవలెను.

భీమ—క్షమియించుట యేల? పోరబాటునకు నెవ్వరేమి చేయఁగలరు?

ఇట్లు చక్రివర్తియు భీమసింగును మాట్లాడుచుండ నొంటిగ దొరకిన మహమ్మదీయవిభుని వధింపవలెననుకోరిక యేరికిని జనింపదయ్యె. అంతటఁ జక్రివర్తి శిబిరమునకు మరలఁ బ్రయాణమగుటచే భీమసింగుచక్రివర్తిని సాగనంపుటకుఁ దనకోట విడిచి కొంతదూర మొంటరిగసాగిపోయెను. అప్పస్తుతములగు కొన్నిమాటలఁ జెప్పుచుఁ జక్రివర్తికి భీమసింగును దనసేనానివేశముదాఁక గొనిపోయెను. అప్పుడాకస్మికముగ నదివఱకుఁ జక్రివర్తిచేనియమితులై పొంచుండియుండిన కఱకుతురకసైనికులు భీమసింగుమహారాజుపై నొక్కపెట్టునఁబడిరి. మనోధైర్యమున హిమాద్రియగు భీమసింగు ఘోరమైన యీమోసముచేకునాశ్చర్యపడి తనకత్తితో ననేకభటుల నాపెనుకాని సైన్యముల పారముగనుండుటఁబట్టియు రసపుతుర్రిలు దూరముగానుండుటఁబట్టియు భీమసింగు విజయమొందఁజాలక యలసియుండ రహీమానుఖానువచ్చి యాతనిపైఁజేయివైచి 'నిన్నుఖైదిగఁ బట్టుకొన్నాము రారమ్ము' అని లాగెను. అప్పుడు మహమ్మదీయపరిభవులువచ్చి రాజపుత్రసింహమును జెఱఁబట్టిరి. పద్మినినిసమర్పించినఁగాని బంధవిమోచనముఁ జేయుట

లేదని చక్రవర్తి స్పష్టముగ నుడివెను. భీమసింగు మ్లేచ్ఛులచే జిక్కిన వార్త చిత్తూరుకోటలో దెలిసినపుడు కోటలోనున్న వారిదుఃఖమింతిం తయని చెప్పనలవికాదు. దుర్నిరీక్ష్యపరితాపుడగు భీమసింగసూ ర్యుడుశాత్రవసైన్యమను పశ్చిమాంబుధి నడగిపోవుటచేతపుడప్పద్మి నీముఖారవిందంబు వికాసహీనతనొందెను. నగరమున నాబాలగోపా లముగ జనులుభోజనములుమాని దుఃఖావేశముచే మాటలాడజాల రైరి. కన్నీరాటువైచిన నొకరిమొగమునను నెత్తురుచుక్క లేకుండెను. కోటయు, మేడలు, నుద్యానవనములు, మందిరములువెలవెలబోయిచూ జిన్నవోయెను. సైనికులెల్ల నస్సురుస్సురనుచు దిగులునొందుచుండిరి. మదనసింగు తనబోంటిసాహసికులు కొందఱితోడ జక్రవర్తి సైన్యము పైబోనడలంచెనుగాని యాపడుచుదనపు బ్రియత్నమును గోరా సింగుమార్చెను. అనంతరము రాజపుత్రవీరులు నిజమందిరములకరిగి యారాత్రి కర్తవ్యమూహించుచుండిరి. పరితాపసింగను మదనసిం గును విచారముతో నింటికేగినిరి. మదనసింగు దనసోదరాలి సేమ ముగనుగొని తరువాత నొకకుర్చీమీదగూర్చుండిసపుడు మెల్లగ సువర్ణభాయి వానికడకునచ్చి కూర్చుండి యిట్లని చెప్పనారంభించెను "నాయనా! నాదొకచిన్నమాటకలదు. నీకీబీదశాలికపై నెట్లుప్రేమకు దిరైనో నేనెఱుగనుగాని యిదిదారాభ్యుదయాలని తోచుచున్నది. మే లిమునుగుదీసిచూడ నిదినాకంత యండముగ గనబడలేదు. అంద మట్లుండ దీనిదగ్గఱ దొంగతనముసూడనున్నది. ఈదినమున నావజ్ర ఘటుంగరముపోయినది. అదితీసినట్లు చాసీజనులు చెప్పినారు. అది నీ పెళ్ళియురాలగుటచే వారేమియుననజాలకూరకుండిరి'అని తల్లివచించిన మాటలుశూలములవలెనుదన చెవులబడ మదనసింగు దుఃఖమున కు మితములేకపోయెను. గాని తల్లి యబద్ధమెన్నడుఁ దనతోబలుక దని తానెఱిగి యది సేవకులుచేసినమాయ యనినమ్మి తల్లితో

'అమ్మా! హేమలతపయి నీకు నిష్కారణముగ దురభిప్రాయము కలిగినది. ఆమె సద్గుణపుంజము సుమీ. నీకు నిలకడమీఁద నిజము దెలియును. నీమాటలచే నన్ను బాధింపకుము" అని పలికెను. 'ఎట్లయిన నీవు దీసినివివాహమాడ వలనుగాదుసుమీ' యని సువర్ణఛాయి లోపలికరిగెను. మదనసింగు సందేహాస్పదహృదయముతోఁ దన ప్రియురాలున్నగదిలోనికిబోయెను. అచటమంచముపైఁ బవ్వళించియున్న యాబాలిక మేలిముసుఁగువెంటనే మొగమున్ వెచ్చికొని రోదన మొనర్చుచు మదనసింగు పాదములపైఁబడి యిట్లుచెప్పసాగెను. "ప్రాణేశ్వరా! మీతల్లిగారును సేనకులును నన్ననమానించుచున్నారు. నేనెండై ననుబడి మృతినొందుటకు సిద్ధముగనున్నాను. మీదర్శనముజేసిపోవలెనని జీవించితిఁగాని యిదివఱకే నేనుమృతినొందవలసినది. నామీఁద మీరింతనిర్దయబూనుటధర్మముగాదు. మాతాత మీకుఁజేతిలోఁ జేయివైచి నన్నప్పగించినాఁడుగదా, యని విలపించుచున్న ప్రియురాలి మాటలకు హృదయముకరఁగ మదనసింగు నిరుత్తరుఁడయ్యెను. ఆమె యంతటితోనిలువక మూఁడుత్తరములఁదీసి నావిషయమై మీలవి నాజరుజంగుపరిముఖులకు వ్రాసినయుత్తరములఁజూడుఁడు. అందు నాసత్ప్రవర్తనమునగూర్చి యాయన యెట్లుశ్లాఘించినాఁడో మీరెఱుఁగుదురు." అని యుత్తరములఁ జేతికిచ్చెను. మదనసింగు వానింజదువుకొనినతరువాత నారాత్రి తనప్రియురాలి విషయమగు విచారమును భీమసింగునుగూర్చినచింతయుఁదన్ను బాధింపఁజొచ్చెను. అంతలో నాయోగి తోఁదన కాలమునుగడపుట యుచితమనియెంచి యాతనిమఠమునకరిగెను. విచారమునుసూచించుచున్న యాతనిమొగమునుజూచి యోగి కారణమునుజాలసారులు తఱుచితఱుచియడుగఁగ మదకుమదనసింగు తనప్రియురాలివిషయమయినచర్యనెఱిఁగించెను. హేమలత మదనసింగునియింటనివసియించుచున్నదని యోగివిని యామెపయి నపనిందవచ్చినందులకుఁ

జంతించి మదనసింగుతో "ఆమెవచ్చినదా? తల్లిదండ్రులులేనియాపిల్ల పై నెట్టినిండవచ్చెను. ఆమెను నేనజూచి మాటలాడవలెనని యున్నది. నీకేమయిన సభ్యంతరముకలదా?" అనిపలికెను. తనకెట్టి యభ్యంతరము లేదని మదనసింగుత్తరముజెప్ప యోగి తక్షణమే వారి యింటికారాత్రి పయనమయ్యెను. మదనసింగు యోగితో గృహమును బ్రవేశించి బాలికయున్నగదింజేరి యామెనజూచెను. ఆమెతో గొన్ని రహస్యములు మాటలాడవలసియున్నదని యోగిచెప్ప మదనసింగు వెలుపలికరిగెను. తరువాత యోగి బాలికకడ కరిగి "అమ్మా! జ్వరము నివారిచిగానున్నదా? యని యడిగెను. దాని కామెయుత్తరమునీయక యోగిపై నూరకచూచుచుండ సతడును నీవెందుండి యిక్కడకు వచ్చినావుకుమారీ" యనియడుగ నామె మాటలాడదయ్యె. యోగి యామెహస్తమునబట్టికొని నీవు నాపుత్రికవు. సిగ్గుపడకుము" అని ప్రియములాడ నామె సిగ్గువడి మాటలాడుటకు సమ్మతించెను. వారిట్లు మాటాడిరి.

చిదా—నీవు నేటిదాక నెందున్నావు? ఎవరిసంరక్షణమునను న్నావు?

బాలి—నే నాయలీళురులోఁ రాజులయింట నుంటిని.

చిదా—నిన్ను పాలినుండి యెవరు తీసికొనివచ్చినారు?

బాలి—ఆగడబిడనుండి నేనేవచ్చినాన్తు నన్నెవరుఁ జేలేదు.

ఈపలుకులువిని చిదానందయోగి యనుమానపడి యామెమే లీముసుఁగుదీసి మొగమువైపు పాఱఁజూచి మరల ముసుఁగిడి యీవలకువచ్చి మదనసింగుతో నీమెకు నీవడుమఁ గలిగినకష్టములచే మతిచాంచల్యము సంపొ్రప్తమైనది. నాకడకంపుము. నేను మందులనిచ్చి రెండుదినములలో బాధ్యముకుదురునట్లు చేసెదను. అనిలోనికరిగిబాలికతో అమ్మా! నీకు మదనసింగు తప్పక భర్తకాగలఁడు, నీకు శరీ

రమునఁగొంచెము పుగ్మతగలదు. నామరమునన్నిన్ను రెండుదినములుం చుకొనిమందిచ్చి పంపెదనురా. యనిచెప్పి మదనసింగు సమ్మతిమీఁ దవామెను గొనిపోయెను. మదనసింగును శంతాకాంతుఁడై యూరా తిని పండుకొని నిద్రిరాక కలవరపడుచుండెను. యోగి మరమునకు బాలికను గొనిపోయి యామెనునిద్రిపుచ్చి తనప్రియశిష్యుఁడైన సదా శివునిబిల్చి యాచిన్నదానివిషయముఁ నాతనితో నేమోచెప్పి యా రాత్రి తానును సుఖముగ నిద్రించెను.

---

## పదియాఱవ ప్రకరణము.

ఆమఱునాఁడుపయము నిద్రిమీఱుకొనకముందే సేవకులరుదం చి మహారాణావారు రమ్మని వర్తమానమంపిరని చెప్పి మదనసింగు వస్త్రాలంకారములఁదాల్చి తనయశ్వమునెక్కి మరమునందున్న తన ప్రియురాలి యోగక్షేమము సరిసిగొనుటకు యోగికడకు వచ్చెను. యోగి మదనసింగుని రహస్యముగ నొకగదిలోనికిఁ గొనిపోయి యా తనితో ఁబాబా! యీపడుచు హేమలతకాదు. పాలిగ్రామమున నుఁ డెసిరాధయను దాసిసుమీ. దీనివిషయమై దయఁ జలఁపక నేను దగి నట్లు శిక్షించెదను. నీదారినినివరిగి పనిఁజూచుకొనుము" అనిచెప్పెను. ఆపలుకులువిని మదనసింగత్యంతాశ్చర్యముకొంది తన్నట్లు మోసపు చ్చిన రాధ శిక్షార్హురాలని యొప్పుకొనెను. కాని స్త్రీయ పటచే ష్ట మించి పాణిహరిని లేకుండఁ జేయుమని యోగిని బ్రార్థించి తాను గోటకరిగెను. అప్పటికిఁ బ్రితాపసింగు గోరాసింగును మొ దలగు పరిధానయోధులువచ్చి దర్బారునఁగూర్చుండిరి. మదనసింగు

దనకుచితమగు నాసనమునఁ గూర్చుండి భీమసింగును మ్లేచ్ఛులబారి నుండిరక్షించుటకుఁ దగునుపాయ మాలోచించు చుండెను.

అప్పుడు గోరాసింగులక్ష్మణసింగునభృత్యులనుబూచియిట్లనియె. మన మీసమయమునఁ జక్కిన ర్తియొద్దకు మదనసింగును రాయబారిగ నంపుదము. అంతటిన్యాయముతోఁ బ్రవర్తించిన మాయెడమీరింత యన్యాయముతోఁ బ్రవర్తించుట సత్పురుషోచితము కాదని చక్కి వర్తికి నతఁడు దెల్పి యతనిలోపము నతని కెఱిఁగించినను నతఁడు మనమాట క్రియ్యకొనఁడేని తగుచర్య జరుపుదము" అని గోరాసింగు నుడువ నంత అదియుక్తమని మదనసింగును సందేశార్థమరుగుమనిరి. మదనసింగు స్వామికార్యార్థి మెంతటి సాహసకార్యమునైనఁ జనాచరింపు నుద్యుక్తుఁడగుటచే నీకార్యమునకు సమ్మతించెను. అతఁడుమరలనిం టికి రాక సువర్ణభాయికడ సెలవుగైకొనక కొలువుననున్న పినతండ్రిక నమస్కరించి యతనిచే నాశీర్వచనములఁ బడసి రాణావద్ది సెలవుగై కొని చక్కివర్తి సమ్ముఖమునకుఁ గతిపయసేవకులతోఁ బోయెను.

ఇటఁ జదానందయోగి యరుణోదయమునలేచిస్నానసంధ్యా దికములఁదీర్చికొని సదాశివునిచేరప్పింపఁబడిన మంగలివానినొకచోటఁ గూర్చుండుమని గాడిద నొకచెట్టునకుఁ గట్టించి రాధను దనకడకుఁ బిలిపించి యాగ్రహముతో "ఓసీ మూర్ఖులారా! నీసంగతి నేనెఱుఁగు దును. నీవు పాలిగాఁమములోనుండు రాధవు. చిత్తూరు నీవెట్లువచ్చి తివి?" అని యడిగెను. అది భయసంభ్రమములచే నోడ లెఱుంగక కొంతసేపుండి తెలిసి యింక బొంకిన కార్యము లేదని యిట్లనెను. "స్వామీ! మదనసింగు పాలిగాఁమమునకు వచ్చినపు డాయనమీఁద నాకు వెట్టిమోహ ముదయింప నాఁపుకొనలేక హేమలత ప్రాణపా లనుఁడని యెంచి నేనామెవేషము వైచికొనివచ్చి నాకర్మవశమున బట్టుపడితిని నాకుఁ బ్రాణదానముఁజేయనలెను. నేనుమీబిడ్డను" అని

యోగిపాదములపైఁబడి హృదయము కరఁగునట్లు రోదనమారంభించెను. యోగి జాలిఁగొని పాణిదానము జేయుటకు వాగ్దానముజేసి దానిని దొడ్డిలోనికిఁ దీసికొనిపోయి తానొకచేయియు సదాశివుఁడొకచేయియుఁ బట్టికొని యీవఁపరిపూర్ణరాలగు నామెను వికృతాంగిగ నొనర్పఁదలఁచి క్షౌరముజేయుమని మంగలివాని కాజ్ఞయొసఁగ వాఁడు తుమ్మెదతెక్కలవలె నల్లనిసై నిమదలగు రాధశిరోజములభారము బాపి విధవవలెఁ జేసెను. వికృతాంగియగునామెను యోగి తత్క్షణమె గాడిదపైఁ గూర్చుండ నియమించి చిత్తూరునగరము విధులవెంటఁ దిప్పించెను. గ్రామనివాసులెల్ల మందలు మందలుగ నామెనుజూడ వచ్చి కడుపులు పగులునట్లు నవ్వసాగిరి. ఇట్లు సంభవించిన పరాభవము భరింపలేక రాధ యీపూఁటనగరమువిడచి గ్రామాంతరము బోయెను. అక్కడ మదనసింగు చక్రవర్తి శిబిరమునకుఁజని తనరాక నతని కెఱిఁగించెను. అక్కడి మదనసింగువంటికూరశిఖామణిని శత్రుమండలమున లేకుండఁ జేయుటకుఁ జిరకాలముండి పర్యత్నించుచున్న చక్రవర్తి యాతనిరాకవిని రహీమానుఖానునకువర్తమానము నంపెను. రహీమానుఖాను మదనసింగుపైఁగల యసూయచే నాతని రాయబారము వినకక్కఱలేదనియు వెంటనే యాతని బెఱఁబెట్టఁ దగుననియుఁ జక్రవర్తి కి నాలోచనచెప్పెను. చక్రవర్తి తత్ప్రికారముగ మదనసింగును గారాగృహమునఁ బెట్టించి రహీమానుఖానును నచటఁగావలియుండనాజ్ఞాపించెను. మదనసింగు ననుచరులలోనొకఁడు సత్వరముగఁబఱతెంచియతనియవస్థను బ్రితాపసింగునకువిన్నవించెను. భీమసింగు చెఱలోఁ బడినవాఁ డెట్లు చిత్తూరున కుఖముదయించెనో యటులే నేఁడును మదనసింగువిషయమైనుఃఖముదయించెను. ప్రితాపసింగు విచారమునకు నలవిలేదు. సువర్ణబాయి కీసంగతి తెలిసినపుడు గాలితాఁకున నేలపైఁబడు తీఁగవలె నామెమూర్ఛలోయి, తెలిసినతరు

వాత నన్న పాసములు ముట్టక దుఃఖపారవశ్యముకొందియుండెను. ఆ దివసమట్లు మహమ్మదీయశిబిరమున మహానందముతోడను రాజపుత్రీ శిబిరమున దుఃఖముతోడను గడచిరవెనుక మఱునాఁ డుదయమున జక్రవర్తి- మదనసింగసు జెఱఁబెట్టి గుడారమునకుఁజని యొకపీఠమ్మపై నాసీనుఁడై యతనిని దనయెదుటకుఁ దీసికొనిరమ్మని యాజ్ఞాపించెను. భటు లట్లతనిఁ దోడితేఁ మదనసింగు తుపుష్కనికట్టెమట నిర్భయముగ నిలిచి యుండెను. ఆతనిధైర్యసంపదకుఁ దనలోఁ జక్రవర్తి- యచ్చెరువడి వానితో నిస్సందేహముగా నిట్లని చెప్పఁ దొడంగెను. "ఓయీ! కాఫరు! రాజపుత్రీ! నీవు మాచేఁబడినావు. నీకుఁ బ్రాణ ములఁ దక్కించుకొనవలెనని యున్నపక్షమున నాకార్యము చక్కఁ జేయుము. పద్మినిని మాకు సమకూర్చునట్లుమీభీమసింగునకుసలహా చెప్పి కార్యసాఫల్యము గావింపుము. అట్లయిన నీప్రాణసంరక్షణ మొనర్చుటయెగాక భీమసింగునువిడుచుటయు నీకనేకవిధములనుబహు మానములను నొసఁగుటయుఁగూడ నగును. లేకున్న నీకు మరణ దండన విధించెదను. నీసుందరకాయమును నీపరాక్రమమును జూడ నాకు జాలియగుచున్నది. నీవు మరణమును గోరెదవా, నీప్రాణము లను రక్షించుకొనఁ గోరెదవా?" యనిచక్రవర్తి- పలుక భీమసింగు మహాకోపోద్దీపితుఁడయి నేత్రవ్యయము చింతనిష్ఫలవలె జేవురింప మొగ మెట్టఁబారఁ బరవశుఁడై తానుమ్లేచ్ఛసార్వభౌమునిస్వాధీనము నందుండుటయుఁ దనకు మరణము సంప్రాప్త మగుటయు మఱచి నిర్భయముగ నిట్లు పలికెను. "చీ! నీదురాలాపముల నింకఁ గట్టి పెట్టుము నీవు పౌరుషవంతుఁడ వనియు మానాభిమానములు గల వాఁడవనియు నే ననుకొంటిసి గాని యింత నీచుఁడవని నే నెన్నఁ డెఱుఁగను. నీకు భీమసింగుమహారాజుభార్య యగు మహాపతివ్రత పద్మిని కావలయుఁగా? మేముత్తమక్షత్రియవంశ సంభూతులముగాని

కఱకుతురకలమగాము మాకు మానాభిమానములే తల్లిదండ్రులు. ప్రాణములఁ దీసివేయుదుననిన నీవు బెదరించుమాత్రమునఁతుచ్ఛప్రాణములకుజడిసి నీచకర్మము నొనర్చువా రనుకొంటివి కాఁబోలును! ఈతుచ్ఛకర్మమునొనర్చి జీవించుటకంటెఁ మాకు శూరజనసులభమగు మరణమే మేలు. పరాక్రమవంతుఁడవేని యీదుర్భాషలుడిగి కత్తిగట్టి మాతోఁ మగవాఁడవై పోరుము."అని యనేకభఁగుల నిందించుచున్న మదనసింగుమాటల కాశ్చర్యపడి చక్రవర్తి మేర మీఱిన కోపముతో"నీదుర్మార్గునిజంపివేయుఁడు. వీనినాలుకనగోసి యెట్టిగాఁగాలినయినుపకట్లను వీనికన్నులలోఁ జొప్పించి పిమ్మటఁ దలఁదెగవేయుఁడు."అని రహిమానఖానుకకానతిచ్చి తత్క్షణమెయాగుడారమునుండి వెలుపలికి జని భీమసింగును జెఱవెట్టిన గుడారమున కరిగెను. కామపీడచేఁ జక్రవర్తికి యుక్తాయుక్తజ్ఞానము నశించినందున నతఁడు భీమసింగుసమ్ముఖమున కరిగి తనహృదయపద్మమును బాయకుండిన పద్మిని సంయోగమున దనకుఁగూర్పవలసినదనియాతని వేఁడుకొనెను. కీచకునిమాటల కలిగినభీమసేనునివలెఁ జక్రవర్తిమాటల కలిగి భీమసింగు రౌద్రరస మొల్క నిట్లనియె. "అపకీర్తితోఁ జనకాలము జీవించుటకంటెఁ గీర్తితోఁ మరణమునొందుట యుత్తమము. రాజపుత్రిరక్తము నరములయందుఁ బ్రవహించు నంతకాలమును, గంరమునఁ బ్రాణము లుండునంతకాలమును భీమసింగు మరణమునకు వెఱచినైచ్యమున కొడంబడు నని స్వప్నమున నయిన నమ్మకుము. నాకు మరణము మాటవంటిదికాని భయకారణము కాదు. నాకుమరణము సంభవించినను సరే; రసపుత్రివంశములు నిర్మూలమైనను సరె! నేనట్టి కార్య మొనర్పను,"అని ప్రత్యుత్తర మియ్యఁగా నాగ్లేచ్ఛచక్రవర్తి భీమసింగు మదనసింగుల నిరువుర రంపివేయవలెనని సంకల్పించుకొనెను. అందుచేత మదనసింగును తత్క్షణమే యంతమొందింపవలదనియు

మఱునాఁడు భీమసింగుతోఁగూడఁ దుదముట్టింపవచ్చుననియు రహీమానుఖానుతోఁ జెప్పెను గాని మరల నారాత్రి కొండజీయాలోచనముచొప్పున భీమసింగును వధించుట మానుకొనెను. ఇప్పటికైనను బద్మినిపైఁ దనకాసనశింపనందున భీమసింగును జంపిన వ్యవహారము మొగలే మోసముచేసినయు నతఁడు నేమముగ నుండిన రసపుత్రులు పద్మినిఁ దనవద్దకేనాఁటికైన నంపియతనిప్రాణములు రక్షించుకొందు రనియు నమ్మి భీమసింగునకు మరణదండన మాన్పెను. మదనసింగు చా వామఖునాఁడు నిశ్చేతమయ్యెను. రహీమానుఖా నాకాన్యనిర్వాహమునకు నియమింపఁబడినందున నతనియానంగము నర్పింప దుస్సాధ్యమైయుండెను. ఆమధ్యాహ్నమె యినుపకట్టలను గొలిమిలోఁబెట్టి యెట్టగఁ గాల్పించుచుండెను. ఆసాయంకాలమునందు రహీమాను ఖానువద్దకు నందఁమువచ్చి "స్వామీ! హేమలత చందసేనునిగుఱార ములోనేయున్నది. ఆరాత్రిచంద్రసేనుఁడామెనగొనిపోయెననివిన్నాను మీఁద మీచిత్తము" అని విన్నవింప నాఁడఁబోయుసతీర్థమెదురయినట్లు తనహృదయమును బీడించుకన్య తనశిబిరమున నుండుటకుసంతోషించి రాత్రిరెండుగడియలైనతరువాతఁ దనయశ్వమునెక్కి ఖానుచందసేనుని గుఱారమునకరిగి యాతనిఁబిలిచి తనకు నెట్లయినహేమలతను సమర్పింపుమని యాతని బతిమాలుకొనెను. ఆతని మూఢ్యమునకును దుర్వర్తనమునకును జండసేనుఁడచ్చెరువడి యాతనితోఁ "మేమ్ముఱాజులము. మీరు తురకలు, మాకన్యనెట్లు మీకియ్యఁగల మని యడిగినావు; చాలుఁజాలు! నీచర్యలు గట్టిపెట్టుము. లేకున్నఁ జక్కివర్తితో నిది చెప్పెదను. అని మండలించెను. రహీమానుఖానింటికరిగి భగ్నపరియత్నుఁడగుటకుఁ జింతిలుచుండెను. చందసేనుఁడు వెంటనే చక్కివర్తిసన్నిధి కరుగుదెంచి వినయపూర్వకముగ జరిగిన వృత్తాంతమంతయు నెఱిఁగించెను. రహీమానుఖానుయొక్క దౌర్జన్యమునకుఁ

జక్రివర్తిమండిపడి చంద్రసేనునిబంపి భానుని బిలిపించి కఠినముగ నాతని మందలించెను అంతటఁ దనమీఁద నేరము కప్పించుకొనుటకు భానుపాయమును వెదకి తుదకొకపన్నుగడ నూహించి యేలికతో నిట్లు విన్నవించెను. "మహాప్రభూ! అతనివర్ధనున్న బాలిక నిజముగ నప్సరస. పద్మినివలె నుండును. పద్మిని కామెబంధువని విని యామె నెట్లయినఁ దమకు సమర్పింపవలెనని చంద్రసేనుని నేఁడిగితిని గాని యాకన్యనానిమిత్తముకాదు" అనివిన్నవించినభానుమాటలచే మదన వికారముకయింప భానుపైఁ దయజూపి యంపి తత్క్షణమే చంద్రసేనుని రప్పించి హేమలతను దనశిబిరమునకుఁ దీసికొనిరావలయునని యాన తిచ్చెను. ఆమాటలువిని చంద్రసేనుఁడు నిర్విణ్ణుఁడై యచిరహేమాను భానుమాయఁగా దెలిసికొని చక్రివర్తిసమ్ముఖమున మాఱుమాట్లాడ లేక సరేయని వెడలెను. మార్గమునఁబోవుచుఁ దానింతకాలము దిక్కులేని రాచకన్నియమర్యాదగాపాడి తుదకు నిర్దయాత్ముఁడయిన మహమ్మదీయచక్రివర్తి కప్పగింపవలసివచ్చెనని విచారముకొందుచు గుడారమునకు వచ్చి యతఁ డావార్త దనయింతికిని హేమలతకును దెలియఁజేసెను. హేమలత యవ్వచనములాలకించి - సకలదీనులకును న్యాయమొసఁగి స్త్రీలఁజెఱబట్టుదురాత్ములశిక్షింపవలసిన చక్రివర్తియే స్త్రీలఁ జెఱుపఁదలంచినపుడు తనమర్యాద నిల్పుట దుర్ఘటమని నిశ్చయముగ నమ్ముకొని, దైవముపై భారమువైచి యెంతెంతవారి నాశించిన నెన్ని దినములకును దనకష్టము కంతము సంభవింప దయ్యెనని యారాత్రియెల్ల విచారించుచుండెను.

---

## పదియేడవ ప్రకరణము.

హా! దైవమా! నన్నింతదిక్కుమాలినదానిగానేఁజేసితివి? పవిత్రమగునట్టియు గౌరవముగలిగినట్టియు రాజపుత్రినంశమునఁబుట్టితిని నిర్భాగ్యురాలయి శివపసాదుపంచను గొన్నినాళ్ళును జందసేనునియింటఁ గొన్నినాళ్ళును వసియించి మహాస్మదీయుల భారిఁబడుచున్నాను. నాకేల మరణముగలుగఁజేయవు? హా తాతా! ఎందున్నావు? అయోధ్యలల్లీ! నాబాల్యమునందె నీవు మృతినొందుటచేతగద నాకిటి యవస్థసంభవించినది. ఇపుడులోనున్నదుఃఖమునెల్లఁదెలుపుకొండమన్న నిసుపార్శ్వముల బంధువులైనలేరు. నేనేమిచేయుదును. మరణమే నాకు శరణమగుఁగాక! బలవంతముగఁ జక్రవర్తిచే నవమానింపఁబడుటకంటె మర్యాదగ మృతినొందుటమేలుగద, అని తనలోఁ దాననుకొనుచున్న హేమలతవద్దకుఁ జందసేనుఁడువచ్చి యామె గౌరవమును గాపాడలేనందులకు విచారించుచు 'అమ్మా! యీదినమున నిన్నుఁడప్పక తీసికొనిరావలసినదని చక్రవర్తి మరల నాకు వర్తమానము పంపినాఁడు ఈమాట నీతోఁ జెప్పఁజాలక నేను సంకోహించుచున్నాను. ఏమిచేయుటకును దోఁచదు. అయినను నాప్రాణముల నీనిమిత్తము పోఁగొట్టుకొందును. నామరణాంతముఁగానినీకుఁ బరాభవము సంభవింపదు. భయపడకుము" అని పలుక హేమలత యామాటలు విని 'నానిమిత్తము మీరు మృతినొందవలదు. నాకవమానముఘటిల్లెడుపక్షమున నాచేతనున్న వజ్రిమును సూఱుకొని త్రాగుటకుసిద్ధముగనున్నాను. నావజ్రిప్రభుండగరమె నాత్రుటమానమును బాపనోపును. ఆచెఱలో నీవటకు మృతినొందియున్న మాతాతను సత్వరమె నేనుగలిసికొందును.' అని యాత్మహత్యకు సిద్ధముగనున్న సుందరాంగికిఁబ్రత్యుత్తరమిట్లనఁజాలక మరల నొకపర్యాయము నీవిషయమై పరియ

త్నించెద, నని చండికాసేనుఁడు కన్నీళ్ళతో వెడలిపోయెను. హేమలత పరితాపమును దనకొఱకుఁ బల్లకివచ్చునని యెంచుచు మృత్యుదేవత రాక కెదురుచూచుచుండెను.

ఆదిన ముదయమైనదిమొదలు రహీమాఖానుఁ మదనసింగును దుడముట్టించు మహోత్సవముగలుగునని మహానందముతో నుండెను. హేమలత తన సంయోగముకొఱకు సమ్మతింపందుచు నామెపై గసిదీర్చుకొందలంచి చక్రవర్తి కామెనెఱిఁగించెను.ఆకారణముచే నతఁడు రెండురెట్లు సంతోషముగ నుండెనంటకు సందేహములేదు. బాముపొద్దెక్కినతరువాత మదనసింగును బూర్వోక్తప్రకారముగ వధింపవలసినదని చక్రవర్తియొద్దనుండి ఖానున కుత్తరమువచ్చెను. వెంటనే ఖాను మిగులనెట్లగిఁ గాలుచుయినుపకట్టులను బట్టించుకొని యిరువురు సేవకులతో మదనసింగు వసియించు గుజారమునకుఁబోయి మదనసింగునుజూచి మరణముకు సిద్ధముగనుండుమని చెప్ప ఖానుతో నతఁడు దనకు మృత్యువు తృణప్రాయమనియుఁ దాను సిద్ధముగ నుండెననియు ధైర్యగాంభీర్యములఁబలికెను.అంతటఖానుకోపమునఁ బండ్లు పటపటఁ గొఱుకుచు నినుపకట్టులను మదనసింగుకన్నులపైఁ బెట్టి కాల్పుఁడని సేవకుల కానతిచ్చెను. సేవకులును నరహత్యయం దాతితేఱినవారగుటచే యజమానుఁడాజ్ఞ తత్క్షణమే శిరసావహించి కాలిన యినుపకట్టులు నెత్తిపట్టుకొని మదనసింగుసమీపమునకరిగిరి. వెంటనేనందుఁడు సింగును వెనకకుఁబడఁద్రోయ తత్క్షణమే యిరువురుసేవకులు మదనసింగు రెండుచేతులు నొకతాటిపి ఱుచికట్టి పాదములబాటనవ్రేళ్ళను గూడబంధించిరి. అప్పుడు మదనసింగుమదస్సున నీశ్వరధ్యానమొనర్చుచుండెను. ఇపుడొకఁడజక్రివర్తిమాట విందువేని నిన్ను రక్షించెదను. అట్లు చేసెదవా? యని రహీమాఖానుడుగ నిర్భయముగనతఁడు నేనట్లు చేయను. నీయిష్టమువచ్చినట్లు చేయుము, అని యుత్తరమిచ్చెను.

అప్పుడు వారినుపకిట్టిను గన్నులదగ్గఱకుఁ దెచ్చునప్పటికి వెనుకనుండి యొకసేవకుఁడఱుచువచ్చి,నిలువుఁడు! నిలువుఁడుచంపవద్దనికేకవై చెను. ఆమాటలువిని రహీమానుఖాను తిరిగిచూచి యీమనుష్యుఁడెవ్వఁడని యఱుచుండ సతఁడొక సాహేబుతో వధనాఁపవలసినదని యుఁ జక్రవర్తి ఖానుమరమ్మనెననియుఁ జెప్పెను. ఆఘోరకృత్యము నాఁపి ఖాను మదనసింగుబంధములను విప్పించి చక్రవర్తిగుడారమున కరిగెను. చక్రవర్తియెదుట రసప్రభుఁడొకఁడుకూర్చుండెను. ఖానును జూచినతోడనేచక్రవర్తిరసప్రభుత్వనివంకఁ దిరిగి రాయబారమును వి శదీకరింపుమని కోరెను. రాయబారములు నడుపుటయందు మిగులనే ర్పుగల దుర్గసింగు చక్రవర్తితో నిట్లనియె. "అయ్యా! నారాణాయు శ్రీపద్మినీదేవియు విన్నవింపుమన్న సంగతులను నేను మీతో మనవి చేయుచున్నాను. భీమసింగుగారని మదనసింగును మీరు చెఱసుండివి డిపింతురేని పద్మినీదేవి మీభార్యయైయుండుట కొప్పుకొన్నది. భర్త ప్రాణరక్షణమునకును, దనకాయమునైన సమర్పింపదలఁచి పద్మిని మీసాంగత్యమునకు సమ్మతించినదో" అని దుర్గసింగు విన్నవింపఁజక్ర వర్తియమితానందపరవశుఁడై యఱచి ధీరమునుండి లేచి రహీమాను ఖానుని గౌఁగిలించికొని దుర్గసింగును మెచ్చికొనెను. అంతట దుర్గసిం గు మఱల ఆపద్మినితోఁగూడ మానగరమునందుఁగల గొప్ప స్త్రీలం దఱు నిటకువచ్చి సాగనంపెదరు. వారేఁడునందలకంచె నెక్కువగ నున్నారు. అందఱుఁ బల్లకీలలో నెక్కివత్తురు. వారు ఘోషాస్త్రీలుకాఁ బట్టి వారికిఁ బ్రత్యేకముగ నొకగుడారమునిచ్చిమహమ్మదీయులదృష్టిఁ బడకుండ మీరుజాగ్రత్తపెట్టవలెను, అనవుఁడు చక్రవర్తి సందేహా మెందుకు? మిగుల జాగ్రత్తపెట్టెదను. త్వరగారమ్మను త్వరగా రమ్మ ను. పో పో, యని కేకలువేయసాగెను. ఇట్లుచెప్పి దుర్గసింగుచక్రవ ర్తిని వీడుకొనిపోవునప్పుడు చక్రవర్తి రసప్రభుత్వనికుఁ దనకంఠమున

నున్నరత్నములహారమును బహుమానముగనొసఁగెను. ఆరాజపుత్రుఁడరిగినదిమొదలు చక్రవర్తికిఁ బద్మినిపై ధ్యాసమెక్కువగుటచేనతఁడు తీవ్రముగ మదనాగ్ని పాలయ్యెను. ఒకమాఱు సంతోషముచే వెఱ్ఱి వానివలె నఱచుచు, నొకపర్యాయము సేవకులకు బహుమానము లిచ్చుచు, నొకమాఱుతోఁచక గుట్టుముపై నవారిచేయుచు మదనావస్థ నొందుచుండెను. పద్మిని ప్రముఖులగు రాజపుత్రిసుందరు లబలలగుట చే నాయుధపాణులగు భటులనుజూచి భయపడుదురని చక్రవర్తినిరాయుధులై యుండునట్లుసైనికుల కానతిచ్చెను. వారును నాయుధములనువదలి బంగు నిషాచేయ హాయిగ నిద్రిపోవుచుండిరి. మదనపీడితుఁడగు నతనికి నెంతసేపటికిఁ బొద్దుపోనందునఁ దనఖాజీని రహిమానుఖానుని రప్పించి వారితోఁ గొంతసేపు దనకు రాఁబోవు నూతనభార్యనుగూర్చి పరిపరివిధముల ముచ్చటించుచుండెను. అట్లు కొంతసేపు ముచ్చటించి తనపెండ్లి నిశ్చయమనియెంచి తాను శయనించు మందిరమును జక్కగ నలంకరింప నాజ్ఞాపించి యమూల్యవస్త్రాభరణములను ధరించెను. దుర్గసింగుదెచ్చినరాయబారమును వినియుండుటచేఁ జక్రవర్తి హేమలతమాట మఱచియుండ మధ్యాహ్నము చందగినేనుఁడే ప్రభుదర్శనమునకువచ్చి పద్మినిరాకను జక్రవర్తిముఖముఁ వినియిదియె హేమలత నపాయమునుండి రంజింపుచుట కదనని యెంచి చక్రవర్తితో నిట్లనియె. "మహాప్రభూ! హేమలతను దీసికొనివత్తునా, వద్దా? అమె మీయొద్ద నుండినయెడల మీకొక కష్టము సంభవించును. హేమలతయుఁ బద్మినియు సవతులై యుండుటకు మహారాజపత్నియగు పద్మినియొల్లదు. ఆమె యిందుకాగ్రహము దెచ్చుకొని మరలిపోవునే మోయనిశీనాకు భయమగుచున్నది. అని చంద్రసేనుఁడనఁ జక్రవర్తి హేమలత తనకావశ్యకములేదని వాకుర్చెను. వ్యాఘ్రిముఖమునుండి భయలువెడలిన కురంగమట్లు చందగినేనుఁడు పంతోపించుచుఁ బ్రభు

వుకొద్ద సెలవుగైకొనిపోయి యావార్త హేమలతకును దనభార్యకును దెలిపి వారితోఁగూడ నానందమొందుచుండెను. సాయంకాలమగుట తోడనే చక్రవర్తి మధురాహారములు భుజించి యథ్యంగనమొసర్చి పద్మినిరాకను నిరీక్షించుచుండెను. వచ్చెడి స్త్రీజనంబులకెల్ల నొకపెద్ద గుడారమువేయఁబడి యుండుటచే వారు ఘోషాతో లోపలికరుగుటకు వీల్పొడెము. ఈమహోట్టహాసమును విని పద్మిని సాహసముకును రాజపుత్రుల యవినీతికిని రాజస్థానమయొక్క దురనస్థకును మదినసిం గు భీమసింగు లద్భుతపడుచుండిరి. పతివ్రతయగుపద్మిని మ్లేచ్ఛరాజ సంభోగమున కియ్యకొనుటకుఁ గారణ ముండకపోదని చంద్రసేనాదులును, నాజరుజంగును నాలోచించిరి. నాజరుజంగుప్రేజక్రివర్తికిరహిమానుఖానుచెప్పెపు మాటలవలనఁ గోపము నానాఁటి కథికమగుటచేఁ గనఁబడినచోట మాటలాడుటయును నతఁడు మానెను. నాజరుజంగు మహావిచారముతోఁ డన రాజభక్తిజూపుసమయ మెప్పుడువచ్చునా యని దేవునిఁబ్రార్థించుచుండెను. ఆనాయంకాలమున సూర్యాస్తమయమైనతరువాతఁ జిత్తూరుకోటలోనుండి యొక్కపరుషగఁ దురుష్కశిబిరమునకు నేడువందలపల్లకులు రాసాగెను. పల్లకికి నల్వురుబోయలుండిరి. కోటమెఱలు శత్రువుల స్కంధావారముదాఁకనేక పంక్తిగనున్న పల్లకులనుమోయు బోయల యోంకారనాదమువలన మహమ్మదీయుల కర్ణపుటములు పగులుచుండెను. శిబిరమున నొకచోటనాలుగుపల్లకులను దెరలఁగట్టించి చక్రవర్తి స్త్రీలపల్లకులను నాస్థలమునకుఁ దీసికొనిపొండని బోయల కాజ్ఞాపించెను. లోపలకరిగిన మనుష్యులు తురకలకగపడకుండఁ దమఘోషా నిలుపుకొనిరి. శత్రుసైనికులు పల్లకులవంకఁ జూచుచున్నశ్రద్ధతో నిరాయుధులై యుండిరి. ఆ పల్లకులలో బంగరపుఁబనిచేసిన పల్లకియందుఁ బద్మిని కూర్చుండెనని చక్రవర్తితో బోయలు చెప్పిరి.

పద్మకుమార్లు నియమితప్రదేశమున కరిగినపిమ్మట వానితోడ గూడ నచ్చిన దుర్గసింగు చక్రవర్తియొద్దకుఁజని యిట్లనియె. "అయ్యా! పద్మాదేవి యింక మీకట్టపుదేవియగును. కాబట్టి శాశ్వతవియోగము సంభవించుచుండుటచే దసభర్తతో నొకమాఱు కడసారిమాట లాడఁగోరుచున్నది. అందుచేనొకగడియ సెలవ్రదయచేయుఁడవలెను." అని పలుకుటయుఁ జక్రవర్తి సరేయని సెలవొసఁగెను. పిమ్మట పద్మినిపల్లకీ భీమసింగుగుడారమునకుఁ గొనిపోఁబడ వారిసపుర నొకగది యవఱకును మాట్లాడుచుండిరి. కామాతురుఁడైన యల్లాయుద్దీను షమ్మైనను వియోగమున కోర్వలేక పద్మినితో సత్వరముగా నది పింపఁదలఁచియు, భీమసింగును విడువక ఢిల్లీనగరమునకు బండెగాఁగొని పోవఁ దలఁచియు రహీమానుఖానును బిలిచి యీ రహస్యములను బట్టి బొమ్మను యానతిచ్చెను. రహీమానుఖాను నిజసైన్యముతో నచటి కరుగునప్పటికి రాజపుత్రస్త్రీలుండు మందిరమునుండి యొకపల్లకి వారి కెదురుగ నిచ్చెను. పల్లకివెంట నాయుధపాణులగు రసపుత్రులనేకు లుండి యందున్నవారిని రక్షించుచుండిరి. ఎదురుగనచ్చివారిపరియాణ మును నిషేధించుటకు మ్లేచ్ఛభటులు ప్రయత్నించిరి. కాని రసపుత్రు లు నిలువనందున వారలకిరువురకును సంకులయుద్ధము జరుగసాగెను. అంతలో భీమసింగు పాతిపోవుచున్నాఁడని మహాధ్వనియొకటి శిబిర మున వ్యాపింప రహీమానుఖాను మోసమేదోసంభవించినదని తెలి సికొని ప్రాణభయమగునని యెంచి వడివడిఁ జక్రవర్తినద్దకుఁ బరుగెత్తి విచారముతో "స్వామీ! మోసము! మోసముజరిగినది" అని యఱచె ను. అల్లాయుద్దీనులికిపడి లేచి యది యెట్టిదనియడుగ ఖాను తొందర

తో నిట్లుచెప్పెను. "మహాప్రభూ! పల్లకులలోఁ గూర్చుండివచ్చినవారు స్త్రీలుకారు. ఒక్కొక్క పల్లకియం దొకరసపుత్ర కూరుఁడుకూర్చుండెను. పల్లకులమోయువారందఱు రసపుత్రసిపాయిలేకానిబోయలుకారు. వారు బోయలవేషములుదాల్చి పల్లకులలో నాయుధములుఁ దెచ్చికొన్నారు. మనసైనికు లశక్తులగనున్నందున మనమిపుడిసమునకో డిపోదుము. భీమసింగుపల్లకిలోఁగూర్చుండికోటకుఁబాఱిపోవుచున్నాఁడు. నేనాతనినాఁపఁజాలనైతిని" అని భీను విన్నవించుచుండఁ జక్రిన ర్తి నిశ్చేష్టుఁడై కొంతసేటి కూడలెఱిఁగి రాజపుత్రులు త్రవ్వినమహావిపత్సమునకుమసఁబడి తానుపుడిససైనికులును మృతినొందవలసిన చెనని చిత్తించి ధైర్యముఁ దెచ్చికొని "హా మాలాలల్లీ! హామహా ! హాహాన్సేక్! హాహన్సేక్! అ నాజపుఁడంగ్! అనే అనే అల్లా అల్లా అయ్యో! పరుగెత్తి భీమసింగును నఱికిపుచ్చుకొనిరండు. అయ్యో! పద్మినీ! పద్మినీ! పట్టుకొండు. సిపాయీలులేదియుద్ధసన్నద్ధులుగండు. ఓయీ! ఇబ్బిహీం, ఓయీ! జహాంఖర్, లెండి లెండి. అరే! జోహారుల్లా త్వరపడుఁ" అనియఱచుచుఁబోయెను. ఈలోన మునుపటిస్థలమునఁదాగియున్న రాజపుత్రశిరోమణులు భటసమేతముగ నాలుగువేలతోమ్మిదినందలయందియు నొక్కసారిగా హల్లమ్మసివచ్చి యశక్తిగనున్న మ్లేచ్ఛసైన్యమునుఁజాఁకిరి. అతిత్వరితముగ లేచి మహమ్మదీయసైనికులుతమతమ యాయుధములు ధరించి రసపుత్రులనెదుర్కొన నుభయసైన్యములకును ఘోరయుద్ధము జరిగెను. ఆకస్మికమహాయుద్ధములో మహమ్మదీయులు స్వసైన్యపరసైన్యభేదమెఱుఁగఁజాలక తమవారినిసహితమాచీఁకటిలోఁ బొడిచికొనసాగిరి. ఈలోన సురక్షితముగ నగరముజేరి భీమసింగు మూలబలమునెల్లఁ దీసికొనిదక్షిణభాగమునమహమ్మదీయసైన్యమునుదాఁకెను. బాఁపడిన యీసైన్యమునకును మ్లేచ్ఛులకును ఒరిగిన మహాయుద్ధము నిర్ణింప దుస్సాధ్యమై యుండెను. తమమూన

ప్రాణములకు హాని తటస్థించునని శిబిరమునందున్న స్త్రీలాకర్ణింపసక్వ
ని జేయ యుద్ధముమాని కొందఱుసైనికులు దారపుత్రాములసంరక్ష
ణకై వెనుకకుఁ బరుగ్గలిడుచుండిరి. కొబ్బరిపుచ్చెలవలె డెబ్బడెబ్బకు
నెగిరిపడుచున్న మనుష్యులపుట్టెలును ప్రవిందురక్తముతో నేలఁ గుభా
లునఁబడు మొండెములును దళతళ మెఱయుయోధుల యాయుధంబు
లును దక్క మఱేమియు నచ్చటఁ గనఁబడుటలేదు. రసపుత్రులను
మహమ్మదీయులుసుహత్తులైనతనబంధుమిత్రికళేబరములమీఁదనుండి
నిర్దయాత్ములై నడచిపోవుచుయుద్ధముఁ గొనర్చుచుండిరి. పడినవారితో
డను, పడెడువారితోడను, గాయములచేబాధపడి యేడ్చువారితోడను,
దేహమునువిడుచునెడ నీశ్వరస్మరణముజేయువారితోడను, వెన్నిచ్చి
పఱుగెత్తువారితోడను, యుద్ధభూమినింకియుండెను. ఈమధ్య మహా
శూరుఁడగు ప్రతాపసింగు భీమసింగును విడిచి చక్రవర్తిని జేఱి
బెట్ట రుద్యమించి నాలుగువంశల సైనికులను దోడుకొని యల్లాము
ద్దీను గుఱారముపై నరిగెను. చక్రవర్తి మీఁదికి రాజపుత్రులు
వచ్చుటఁ జూచి స్వామి ప్రాణరక్షణ మనశ్యము కర్తవ్యమని
మహమ్మదీయులెల్ల నఖినశిఁ బ్రతాపసింగు నాపుటకు వ్యాఘ్రములు
వలె రోషావేశపరవశులై చని ప్రతాపసింగును దాఁకిరి. ప్రతాప
సింగు మధ్యాహ్నసూర్యునివలె దుర్నిరీక్ష్య ప్రతాపుఁడై మహా
మ్మదీయభటులకు భీతి గొలుపు చుండెను. మహమ్మదీయులు రస
పుత్రులమీఁదికివచ్చుటయుఁ జచ్చుటయునేకకాలమునసంభవించెను.
ఎందఱుతురకలను రసపుత్రులు చంపినను దురకలసేన యధిక మగు
టచే మరల యథాప్రకారముగ సైనికులు ముందుకుఁ జనుచుండిరి.
తుపాకుఁడిమలపుట్టవలె మోటతురకలు చుట్టుముట్టుటచే స్వల్పసంఖ్య
లరాజపుత్రులు క్రిమిక్రిమిగున క్షీణించిరి. ఏమిచిత్రమోకాని రా
జపుత్రసైనికులలోనొక్కఁడైనను రణరంగమునువిడిచిపరుగెత్తఁడయ్యె.

కంఠమునఁ బాణ మున్నంతవఱకును రసుపత్రులుఖడ్గమును విడువక యుద్ధము జేసిరిగాని శత్రువుపైచేతికిఁగ త్తినీయఁగైరి. ఇట్లు సైన్యము పలుచబడినందుఁ బ్రతాపసింగు ఖడ్గమును డాలునుబూని యకాల మృత్యుదేవతవలెఁ దురకలపైఁబడి యనేకులను దెగనఱుక నాతనిథాటికి వెఱచి ముందఱివారు చెల్లాచెదరై పరుగులిడిరి. తరువాతనలువదియోధులతో రణరంగమునిలిచియున్న ప్రతాపసింగుపై పెనుకనున్నతురకలు గవిసిరి. ప్రతాపసింగు దేహమంతయు గాయములతో నిండి చిమ్మినగొట్టములుండి వచ్చువసంగమట్లు గాయములనుండి రక్తము స్రవించి చుట్టుప్రక్కలనున్నవారిపైఁ బఱచుచుండెను. రక్తోద్యమునఁ బుట్టియ మసకట్టయు సింగు నడుమ నడుమ సొమ్మసిలుచు డెబ్బడెబ్బకు నొక్కొక్కతురకను గూల్చుచుండెను. ఆసేఁ బ్రతాపసింగునఁ నిహతులైనవారు దాదాపుగ నూరుమందియుండిరి. బలహీనుఁడైయున్న ప్రతాపసింగుమీఁదికిరహిమానుఖానువడివడివచ్చి తాఁక సింగు గుఱ్ఱముమీఁదనున్న ఖానునుదిగలాగితనఖడ్గమాతనిపై నెత్తెను. అప్పుడు మ్లేచ్ఛసేనాధిపతి యగు రహిమానుఖానును ప్రతాపసింగు పాదములపైఁబడి "నేనునీబిడ్డనంటివాఁడను. నన్ను జంపినను మీయింటి కుక్కను జంపఁ జూచినను నొకటే బాబూ! నాకుప్రాణము దాన మునేయుము. నాతల్లికి నేనొక్కఁడనే కుమారుఁడను. నాకు బిడ్డలు పుట్టిర మీపేరు పెట్టెదను. నన్ను నమ్మిపెట్టు మహాత్మీ! నన్ను వదలిపెట్టినయెడల మాచక్రవర్తి యున్న రహస్యస్థలము మీకుఁ జూపెదను. అతనిని మీరు చంపి మీకాసిఁ కీర్తికొనవచ్చుగాని నావంటి దిక్కుమాలినవానిని జంపిన నేమిప్రయోజనము" అని పీనుగుపలుకులు విడిచి పదపరిభంసులు వేఁడికొన జాలిగుండె గలప్రతాపసింగు వానిని విడిచిపుచ్చెను. రహిమాను గండముకుండి బయలుపడి మఱియొకయోధుఁడు కనఁబడకుండఁ గొంతసేపు చచ్చినయేనుఁగు

చాటున దాగికొని యక్కడనుండిలేచి రాజపుత్రులలెక్క వచ్చినపల్లకులలోనొకదానియందు రహస్యముగ కలదాచికొనెను. అటనటకు జెఱలోనుండినమహాసింగు మహమ్మదీయుల కలకలముచూచి చకిత్వర్తి తన్ను విడిపింపడనియెఱిగి యూరనిచే మోసపోకముండేమీలుకొని తనగుడారమునుండి నెడలివచ్చి రసపుత్రపీరులను గిలిసికొనెను భీమసింగు వానినిగనుగొని కొంతసైన్యమాతనికిచ్చిప్రతాపసింగునకు సహాయ మొరకు మని యంపి నాతండును సత్వరముగ జకిత్వర్తిగుడారమునుంకవచ్చి పాశావశిష్టుడై యప్పటికిని దనపాణరక్షణమొనర్చికొనుచున్న పితృతండ్రిని జూచెను. మహాసింగు పితృతండ్రియవస్థను గనుగొని యతనిశరీరమును బరీక్షించుచప్పటికి బ్రతాపుని దేహమున ముప్పదిరెండు పెద్దగాయములును నెనిమిదిచిన్నగాయములు నుండెను. మహాసింగు పితృతండ్రితో "అయ్యా! మీరు మహాశిబిరమునకరుగుడు. మీరింకయుద్ధమొనర్పలేరు. వ్రణవైద్యులచే గాయములసంగట్టకట్టింపుడు" అనిచెప్పబ్రతాపుడు "నాయనా! రణముండియుంటికి భయమున నీవఱకు నేరుకొగలేము. నేనింకబోరాడలను. రక్తవర్షము చేతడిసిసయీ మంటిపడుపుసైబండుకొనియెద. నీవుజకిత్వర్తిమీదికరిగి వానిని బట్టుము. లేకున్న వఱింపుము. నానిమిత్తమై విచారింపకుము." అనిపలుకమహాసింగు విచారముతోడ బితృతండ్రిపాణములు కాశవడలుకొనిచకిత్వర్తిమీదికరిగెను. చకిత్వర్తి యంగరక్షకసైన్యముతోడ నొకచిన్నగుడారమునుండి సైన్యము పలాయన మంటకును రాజపుత్రులు చేసెడియుక్తిని విచారించుచుండ బ్రాణసంరక్షణమొ ర్వకొనుచుండెను. మహాసింగుయంగరక్షకులు నిశ్చేష్టితులు గాగ తండు శత్రిసైన్యమును నుగకి కోకాస్మికము సింగిపుగొడమవలెఁ జకిత్వర్తియెదుటనిలిచి యూయుచు మెత్తులోనఁ జకిత్వర్తిమీపమునున్న నాజపుజంగు వారిపురికొను నదుమువచ్చి నిలిచి ఖడ్గ

మునుదిప్పుచు నాతనిదాకెను. నాఁడుజంగమయమయముకు రాకుం డినఁ జక్రివర్తియాదినమునఁ బరలోకవాసియై యుండును. చక్రివర్తి మనసింగురుజూచినిర్విణ్ణుఁడై చేష్టలుడక్కి కడలి పాఱిపోఁజూచుచుండెయ్యె ను. లప్పుడు నాజరుజంగమునసినసింగుతోనిట్లనియె. "మిత్రుఁడా! నాఁ టికి నేఁపు సిరిస్మసైయెనని నేమొరికొండును. నాపాణములుండినంత వఱకు నీవుచక్రివర్తివై పఱిగఁజాలవు.అక్కఁడనేనిలువుము. ఒక్కయ రుగు దాఁటిపెచ్చితివా నిపాణములు నీకుఁదక్కవు. మాస్వామి పా ణత్రాణముకంకెనారక్షణ మెక్కువకాదు." అని శౌర్యసమొల్కి రాజభక్తి పిలుపూరిము లగుమాటలతోమరససింగును నిలుపఁజాలఁడా శ్చర్యపడి, చక్రివర్తి యప్పశ్చనంతుఁడిగుటచే నీవాతనికి నేఁడడ్డము వచ్చినావు. నీతో యుద్ధముచేసి గెలిచి చక్రివర్తిని బరిమార్చెదను. అని పలికి యాతనితో యుద్ధమారంభించెను. లట్టిరువుగను గొంతసే పు యుద్ధముసలిపి యెవ్వరిను గెలువఁజాలమను విసుగుచుండిరి. అం తలో యుద్ధమాపివేయుమని భీమసింగుత్తరువుజేయ మదనసింగు మ రలెను. అదినమున రాజపుత్రసీరు లనేకులు మృతినొందిరను దుదకు మహమ్మదీయులు చెల్లాచెదరై నానాముఖములకుఁ బాఱిపోయిరి. ఈ సమమ మనచిదానందయోగి కాగడాలను వేయించుకొనివచ్చి నూరు గురుభటులతోనంగస్థలముజొచ్చి తురకలగడ్డములను దిటిటోలతోఁ గా ల్చుచు వారివస్త్రములను శరీరములను దహనమొనర్చుచుఁ జత్రివిచి త్రముగ వారినిఁ జంపనారంభించెను. మహమ్మదీయు లప్పటికి నిశ్శే షముగ నోడింపఁబడిరి. సరదారులుచచ్చిన గుఱ్ఱము లొకవై పుగ నేఁగఁగలు మఱియొకవంకకుఁ జనసాగెరు. స్త్రీలా ర్తనాదములతోనటు నిటుఁ బఱపులిడ మ్లేచ్ఛసైన్యమునఁ గలవలమును బాధయు నధికమ యెయ్యెను. ఎటఁజూచినఁబీరఁగలు, నెచటఁగనుగొన్న రక్తస్రివాహ ములు, నెందుఁజచిన శవములు, నేమివిన్న నార్తధ్వనులు నయ్యెను.

అట్లున్న రంగిస్థలమున మృత్యుదేవత విచ్చలవిడిగ సంచరించుచున్న ట్లు మహాభయంకరమై యుండెను. రాత్రించరులజాములకు సైనికులు శిబిరమునువిడిచి పాతిరి. రనప్రాత్రులు తెల్లవాఱువఱకు నుండిరి.

---

పదహారవస్కంధ పరికరణము.

---

ఇట్లు సమస్తసైన్యమును శత్రువులచే వధింపఁబడుటయుఁ దనకు పాపకర్మము సంభవించుటయుఁ బద్మినీదేవి చేకూరకుండుటయుఁజూచి చక్రవర్తి రణరంగము విడిచి సత్వరముగ భద్రగజముపై నెక్కి తన కావత్కాలము సహాయ మొసర్చిన నాజరుజంగును వేనోళ్ళ నుతి యించుచు నాతనిఁబాడి నేయఁగపై నెక్కించుకొని సుమండియు ఢిల్లీనగ రమునకుఁబ్రయాణమయ్యెను. శిబిరమునసరంచివచ్చిన స్త్రీజనమెల్ల నాక్రందనధ్వనులతోఁ బరుగెత్తనారంభించినపుడు వారివారిభర్తలు వారికి సహాయముగఁబోయి వారి కపాయము వాటిల్లకుండఁగఁజేసిరి. చందబ్రిసేనుఁడు యుద్ధము జరుగుచున్నంతవఱకును రంగస్థలమునుబాసి చనక చక్రవర్తిపై న్యములు పఱచినవెనుక జయాశావీడి శిబిరమునకుఁ జని భార్యనుగనుఁగొని హేమలతతోఁగూడఁ బ్రయాణమై వెడలుమని యానతిచ్చెను. హేమలత వారిగుడారమున లేదని భార్యయెఱింగింపఁ గొంతసేపు చందబ్రిసేనుఁడు బాలికకొఱకు వెదకి యామెసు గన లేక తుదకు విసిగి హేమలతకు మహామ్మదీయులలో, శత్రువులలో నెవరో తీసికొనిపోయియుందురని నిశ్చయించి కొంచెము విచారించి తనరాజు వెంటఁ దాసరిగెను. మదనసింగు పినతండ్రియనస్థయెట్లున్నదో యని త్వరితగతి నావంకకు వచ్చెనుగాని యానడుమనే భీమసింగు ప్రితాప సింగునిమిత్తము మనుష్యులనంపి వెదకి యాతనిఁ దోడ్కొనిరమ్మని

వారికానతిచ్చిపంపుచుఁ గాయమునిండగాయములతోనున్నయమ్మహా
శూరశిఖామణిని వారుభీమసింగుగారిదగ్గఱకుఁదీసికొనివచ్చిరి. భీమసిం
గును వానిస్థితినిబట్టి యతఁడు జీవించుట దుష్కటమనియెంచినను బా
ణములున్నంతవఱకు మనుష్యప్రియత్నములు మాఱుట యనుచిత
మగుటచే వ్రణాన్వేద్యునికాతని నప్పగించి, తమమందిరమునకుఁ గొని
పోవనియమించెను. ఇటతండ్రిభీమసింగుకొడ్డనుత్రిప్పుచుఁ డాయున్నవార్త
మనసింగువిని గాయములుతగిలి ప్రాణములతో యుద్ధభూమిని బడి
యున్న తనయాప్తులగురసపుత్రుల కొకఁ డిప్పించి బ్రిటికింఁదలఁచి
కొందఱు రాజపుత్రులతోఁ యుద్ధభూమిని సంచరించుచుండెను. రహీ
మానుఖానును ప్రాణశీతిచే ఖడ్గమును డాఁచి యంతఃపురస్త్రీవలె నొక
పల్లకిలో యుద్ధము ముగియునఱకుఁ గూర్చుండి తమసైన్యమును
శత్రుసైన్యమును యుద్ధభూమిని విడిచినతరువాతఁ బల్లకీతలుపులు తెఱ
చిబైటకువచ్చి మెల్లఁగా నడచుచుండెను. అతఁడట్లుపోవుచుండి నతని
యదృష్టహీనతచే మార్గమున మదనసిం గెదురుపడెను. అతనిఁజూచిన
తోడనే ఖానసాహేబుగారు మీఁదిప్రాణములు మీఁదనే పోవ జీవ
చ్ఛవమువలె నిలువఁబడి తనకు మరణ మతనిచేఁదప్పదని శూరుని
చావుచచ్చుట కష్టముగలుగ ఖడ్గమునుజేతఁబట్టుకొని మదనసింగుపైఁ
బడనరిగెను. మదనసింగతనియేనుఁదప్పించుకొని ఫ్లేచ్ఛసేనానాయకుఁ
డుక్కుదక్కినేలవాలినట్లొకదెబ్బకొట్టెను. బాటసారులనుదోపించిన
పాతకమును స్త్రీలనుజెఱఁజెట్టినదోషమును నిరపరాధులపైఁజక్రవర్తి
కాగిహముఁగలిగించిన కార్యమును వాని కాసమయమున జ్ఞప్తికి
రానతఁడు మనఃక్లేశమునొందితుదకుమహమ్మదువారినిసర్వేశ్వరుఁడై
న యల్లాను జలఁచికొన మక్కావైపు మొగముదిప్పిప్రాణమువిడిచి
కొనెను. తనమిత్రులకు మందుమాకులిప్పించి తగినవారి నుపచారము
సకు నియమించి మదనసింగు పోద్దుజూచి దెందుబాము లైనదని

తెలిసికొని గృహాభిముఖుఁడై యరుగుచుండ నతనివెనుకనొకమనుష్య విగ్రహమునచ్చి వీపుపైఁజేయునైచి యాకస్మికముగ నతని నాపెను. మదనసింగలికిఁడి తిరిగి చూచి తనయెమటఁ జిటాఁకునస్సరముల పాదయముగల యొకగాలకునిఁజూచి యాశ్చర్యపడి నీవెవ్వఁడ వని యడిగెను. నాపేరు కుమారసింగ; నేను నాజపుతుఁడను. అని యాతఁడుత్తరమిచ్చెను. అంతట వారిట్లు మాటాడిరి.

మద—నీపేరాతఁ డెందుండి యిటు వచ్చు చున్నాఁడు? నీచరిత్రముఁ గొంతఁజెప్పుము.

కుమా—అయ్యా! నేనీవఱకుఁ బ్రతివర్ష మిటులవ్రస నుంటిని. పాలిగాఁడమున నున్నానారాయణసింగు మాతాత. హేమలత నా చెల్లెలు. మేము చాలకాలముకిందట విదేశమునకు వచ్చితిమి. మాతండ్రి నాచిన్నతనముఁదనే మృతిఁజొందెను.

మద—ఆహాహా! నీమాట లాశ్చర్యమును గల్గించుచున్నవి. హేమలతకు నన్నయుండుట నేనిప్పుడు వింటిని. ఆహా! నీమొగ మచ్చముగ నామె మొగమువలెనే యున్నది. హేమలత యిప్పుడెందున్నది? ఆమెనఁజూచి చాలకాలమైనది. మీతాత యేమయ్యెను?

కుమా—మాహేమలతా? ఆమెయు నీశిబిరముఁకే వచ్చినది. కాని యీయల్లరిలో నెటకోపోయియుండును. ఆమె దొరకుట దుర్లభమని నాకుఁ దోఁచుచున్నది.

మద—అయ్యో! నాకాసంగతి తెలియఁజెయ్యక, నీ నేను చేయుదును? నాకామె దొరకుకొల్లు? ధైర్యము నాయెడ నిర్వ్యుఁడై యున్నాఁడు.

కుమా—నీ కామెయందంతప్రేమ యేల? నీ వామెను వివాహమాడెదవా యేమి? నీకామె పై నంతరాగ మున్నట్లు లామెకు నీపై నుండునా?

మద—నీవాలాగున నన్నబోకుము. ఆమెకు నాయందనురాగ మున్నది. ఆమె యెందున్నదో నేనెఱుగనుగాన దానిని చున్నాను. దయచేసి నీవు చెప్పుము. ఆమె నిజముగ నీశిబిరముతో వచ్చినదా? అట్లయిన నామెకొఱకు వెదకుదము నాతోరమ్ము.

అని మదనసిం గాశ్వికముతోనడుగగ కుమారసింగు మందహాస ముతో "నీవు తొందరపడకుము. తెల్లవారినతరువాత నోపిక పట్టుము" అనిచెప్పి పాలిగాశ్వికము రహీమాఖానుకు హేమలతవిషయముగజరి గించిన దౌర్జన్యమును, నారాయణసింగును జెఱసాల కంపుటయు, హేమలత గోసాయీనాథుని కుల్వానగరమున శివపరిసాదునింట నుండుటయు, నూయోపాయమునసామెరహీమానుఖానుషిల్లీకిదీసి కొనిపోయి బలాత్కరింపజూచుటయు జంకరిసేనునిదయవలనభాధా విముక్తినొంది యామె చక్రినర్తిశిబిరముతో వచ్చుటయు నాదిగా గలపూర్వవృత్తాంతము నెఱిగించెను. రహీమానుఖాను చేసిన దౌర్జ న్యమును విని సింగు మిగుల విచారముకొంది హేమలతపై జాలియు ననురాగము నెక్కువకాగా నామెను జూపు మని కుమారసింగును వేగిరపెట్టెను. కాని యతడేమియుం జెప్పక సన్నసీ వేవిషయ మునను బ్రశ్నలువైచి బాధ పెట్టకుము. ఱేపు నాసంగతిం జెప్పి మా చెల్లిలిసంగతిగూడ బయలు పఱచెదను. అనిపలుక మదనసిం గూర కుండెను. అతనిమనము నాందోళనమధికమయ్యెను. వారిరువురును గొంతసేపు నడచి నగరమును సమీపించునప్పటికిం వారికిం జిదానంద యోగి కనబడెను. యోగినిజూచి కుమారసింగు వినయముతో నమ స్కరించి చేతులు జోడించి నిలువ యోగి వాని నాశీర్వదించి యూన వాలుపట్టి తనబసకు రమ్మని బలవంతము చేసెను. కుమారసింగు మదనసింగునొద్దసెలవుగైకొని యూరాతి యోగితోనరిగెను. మదన సింగుమాత్రము కుమారసింగుమాటలయందర్థమురయుచు నాతని

ముఖవిలాసమునం దొకయాకర్షణముండుటచే ధ్యాన మావైపుంచి యింటి కరిగెను. కుమారసిం గారాతీర్చి చిదానందయోగిమఠమున భుజింపించి సుఖముగా నిద్రించెను. మదనసిం గింటి కరుగునప్పటికిఁ గృష్ణసింగు రోదనముచేయుచుఁ బ్రితాపసింగు గాయములచే మరణావశిష్టుఁడై రాజమందిరమున నుండెనని యు, సువర్ణభాయి యటకరిగెనని యుఁ జెప్పి యాతని నటకుఁ బొమ్మనెను. ఆమాటలువిని మదనసింగు దుఃఖభారముచే నపువఁజాలక కన్నీళ్ళువిడుచుచు మెల్లమెల్లగా రాజాంతఃపురముబ్రివేశించెను. భీమసింగు మహారాణాలక్ష్మణసింగు గోరాసింగు మొదలగువారండఱు మదనసింగునకెదురుగవచ్చి శత్రుజయమున కాతనిబహూకరించి పితండ్రియొద్దకుఁ దోడ్కొనిపోయిరి. జయసంతోషమును బితృమరణదుఃఖమును నేకకాలమున సింగుహృదయమున జనియింప నాతఁడు లోపలి కరిగి గాయములచే బాధపడుచుధైర్యమువిడువ పినతండ్రినిఁజూచి దుఃఖమునుబట్టఁజాలక యాతనిపైఁ బడి యేడ్వనారంభించెను. సువర్ణభాయి కుమారుని గౌఁగిలించికొని నాయనగారు పోవు చున్నారు తండ్రీ! యని రోదన మారంభించెను. అంతట మదనసింగు ప్రితాపసింగు మొగముమీఁద మొగముబెట్టుకొని "కక్కా! నేనుదల్లిదండ్రుల నెఱుఁగను. నీవేనన్ను గారాబముతోఁ దండ్రి లేనిలోపము కనఁబడకుండఁ బెంచినావు. అయ్యో! నన్నువిడిచిపోయెదవా! నాకెవరుదిక్కు? నే నింక నెట్లు జీవింతును?" అని వాపోవఁదొడఁగెను. శౌర్యరాశియగు ప్రితాపసింగు వానిని వారించి "నాయనా! నీవు రాజపుత్రుఁడ వగుదువా కావా? మరణ మెన్నఁడయినఁ దప్పదుగద. నేను వీరపురుషోచిత మగు మరణమునొందుచున్నాను. దేశస్వాతంత్ర్యమునకుఁబోరాడిమృతినొందుచున్న నన్నుఁ గూర్చి సంతోషించుటకుమాఱు దుఃఖించెద వేల? నీవు రాజభక్తిగలిగి జాగ్రత్తగ నుండుము." అనిబోధార్చి భీమసిం

గురు మహారాజాలక్ష్మణసింగునబిలిచి మదనసింగునుజూపి "అయ్యా! నాకును మాయన్నయగుమాళవసింగునకు నిత్తడో కుమారుడు. ఈతని మీపుమారునిగ నెంచికొని లోపములను తుమిమించి రక్షించి గొనుడు" అనిచేలిలోఁజేయివైచి యప్పగించెను. ఇంతలోఁ బ్రితాప సింగున కాయాసము రాఁగా నండఱును రామ రామ రామ యను చు హరినామస్మరణ మొనర్చిరి. అప్పుడు భగవద్ధ్యానముతోఁ బ్రితాపసింగు లోకాంతరమునకరిగెను. తరువాత సమితగౌరవముతో నూఁగించిపరితాపునకు భీమసింగుగహనసంస్కారములు జేయించెను. మదనసింగు పినతండ్రి కుత్తరక్రియలుచేసి పితృఋణమును దీర్చికొని పితృవియోగమునకు హేమలతా వియోగముతోడ్పడఁ జింతిల్లుచుండ సువర్ణ బాయియెఱిగి కుమారునిజూచి "నాయనా! నీవింక వివాహ మాడి యిల్లు నిలువఁబెట్టికొమ్ము. నీమనోనాయకి యగు హేమలత యున్నచో నామెకు జేకొనుము" అని పలుక నామాట లమృతసే చనమట్లు మదనసింగున కపారసౌఖ్యమును గలిగించెను. కాని హేమ లత యెందునుగానరానందుననతఁడుదీర్ఘవిచారమగ్నుఁడయి యూనా డుదయమునఁ బిదానంది యోగిమఠమునకరిగెను. కుమారసిం గాతొలి నాఁడే మరమును బాసి చనినట్లు చిదానందయోగియెఱిగింప మదన సింగు హేమలతజాడలు తెలియసందులకువిచారించుచు నింటికివచ్చు చుండెను. అప్పుడు రాజవీధిలో నొకపల్లకి యాతనికంటఁబడెను. అప ల్లకివెంటవచ్చుచున్న యేఁబదివత్సరముల ప్రాయముగల యొకతురక మదనసింగును గురుతుపట్టి "మదనసింగుగారూ! నిలువుండీ" యని పిలువ నతఁడును నిలిచిచూచి. యామనుష్యు నానవాలుపట్టి పేరు స్ఫురణకురాసందున జ్ఞప్తికిదెచ్చికొనుచుండెను. అంతట నాతురక సింగుతో "అయ్యా! మీరు నన్ను గుర్తింపఁజాలరు. నాది పాలీ గ్రామము, నాపేరబ్దుల్ఖనీముగాలవి. పల్లకిలోనున్న యతఁడు మన

లినారాయణసింగు. ఇతనిని మీరాదరింపుడు." అనసంతోషముతో బల్లకినింటికిదోడ్కొనిపోయి నారాయణసింగును సగౌరవమున నాదరించి హేమలతక్కె యాత్తడు వెడకుటవిని చిత్తూరుసం దామె లేదని చెప్పి మీరుపాలిగ్రామమునుండి యిటక్కెట్లువచ్చిరో మాకుఁ దెలియఁ జేయుఁడి" యని మదనసింగడిగెను. రహీమానుఖాను దౌర్జన్యమును, దానుజెఱసాలయందుంచుటయు, రహీమానునకుబదులుగవచ్చి నవాఁడు తన్నుహింసించుటయు, వేటకుఁబోయినప్పుడొకవ్యాఘ్రము వానిపైఁబడి వధించుటయు గ్రామస్థులు తన్నువిడిపించి హేమలతను వెడకించి యెందును గానకుండుటయుఁ జెప్పి యామె చిత్తూరుసం దున్నదేమో యని మూలవిని సహాయముగఁదీసికొని నేనిటకు వచ్చినాఁడను. ఈతనిదయవలన నేనాపదనుండి బయటఁ బడితిని. అన్యమతస్థుఁడైనను నీతఁడు నాకొనర్చిన యుపకారమునకు నే నీతని ఋణము నెన్నిజన్మములకైనను దీర్పఁజాలను. మాహేమలత యెందును లేదని మీరనుచున్నారుగద. అయ్యో! నే నేమి చేయుదును? అమె యిక్కడనుండునని గంపంతయాశతో వచ్చినాఁడను. ఇంక నే మృతినొందుటమేలుగాని జీవించుట మేలుగాదు. ఈమూలవి నన్నునమ్మికొని చక్రవర్తిరాజ్యమునుబాసి చిత్తూరునఁ గాపుర ముండ నిశ్చయించుకొని వచ్చినాఁడు. నే నొకవేళ మృతినొందినను నీవే మాలవిసాహేబున కుపకారము జేసి యిక్కడనుండునట్లు జేయుము. అనిచెప్పునారాయణసింగుపలుకులు విని మదనసిం గబ్బుల్ఖరీమున కథయ మిచ్చి హేమలతను వెదకించు చుండెను.

## ఇరువదిన పరికరణము.

ఆమఱునాఁడు మధ్యాహ్నము దర్బారు జరగు నని భీమసింగు పరికటించెను. రాజపుత్రులెల్ల నియమితకాలమునకుసభామంటపమున కరిగియుచితాసనములఁ గూర్చుండిరి. భీమసింగును మహారాణాయును వచ్చి కొలువు దీర్చి యుద్ధమునందు వీరస్వర్గమునకుఁ జన్నశూరశిఖామణులనుగూర్చి విచారము దెలిపి శరీరమును లక్ష్యింపక యుద్ధ మొనర్చిన విక్రమశాలుల కనేకబహుమానములను బిరుదులను నిచ్చి వారిని మిగుల గౌరవించిరి. అందు ముఖ్యముగ మదనసింగుసాహసధైర్యములకు రాణా మెచ్చికొని శౌర్యనిధియగుప్రతాపసింగుసేనానాయకత్వమునకు నాతని నియోగించిరి. రాజపుత్రసేనానాయకత్వము నందుటకు మదనసింగు మహానందమునొందినను, నాఁడుచిత్తూరుసభామంటపమునఁ బినతండ్రి లేకుండుటయు, సభయెల్లఁ జిన్నబోవుటయునాతని యుద్యోగమును చాను స్వీకరించుటయు నాతనికిఁగొంతదుఃఖముగల్గించెను. ఆయుత్సవము దాదాపుగ ముగియునప్పటికి నలుబదియేండ్ల వయస్సుగలయొక చామనచాయమనుష్యుఁడు త్తమరసపుత్రులుధరించుకొను వస్త్రాలంకారములతో సభ కరుదెంచి రాణాయెదుట నిలిచెను. అతఁడారీతిగ మున్నెన్నఁడొకొలువునకు రానందున నాతని నెవ్వరు నానవాలుపట్టి తగుగౌరవమునొనర్పక విస్మయమొందుచుండ భీమసింగాతని నుచితాసనమునఁ గూర్చుండఁ బనిచెను. మదనసింగు మొదలగు వారీతని మొగము మున్ను జూడినట్లున్నదని తమలోఁదాము గుసగుసలాడ నారంభించిరి. అప్పు డానూత్తనపురుషుఁడు లేచి సభాసదులను తనవృత్తాంతమును వినఁ నీవధరింపుఁ డని వేఁడికొని యిట్లు పలికెను. "రాజపుత్రులారా! నాచరిత్రమతిదీనమైది. నేనొకపరువు రాజపుత్రవంశమునం దుదయించితిని, నాబాల్యమునఁ నే నా తల్లి

మృతినొందుటచేనేనబ్రియాగలోనామేనమామలవద్ద బెరిగితిని. మా కాపురము రాజస్థానమున నున్న జయపురమైనను నేనుఢిల్లీచక్రవర్తుల పాలనముక్రింద నున్న దేశములోనుండుటచే జలాలుద్దీనుచక్రవర్తియొ ద్దసేనాధిపత్యమునుగ్రహించి, యిరువదియేండ్లుదాటకముందేనేనాచక్ర వర్తి యనుగ్రహమునకుఁ బాత్రుఁడ నైగొప్పవాఁడనైతిని. జయపుర మునందు నాతండ్రి నాతల్లి పోయినతరువాత మఱల వివాహ మాడి ద్వితీయభార్యయుబిడ్డలును మృతినొందుటచే నైరాగ్యముగలవాఁడై పర్యాగకువచ్చి మామేనమామల పోత్సాహముచేఁ జక్రవర్తియొద్ద సైన్యాధిపత్యమును సంపాదించెను. అలాయుద్దీను దక్షిణదేశమునుండి వచ్చి జలాలుద్దీనను జంపింది తానె చక్రవర్తి కాఁదలంచి యాకార్య మునఁ దోడ్పడుమనినన్నును నాతండ్రినినడుగమేమునిశాకరించితిమి. అందుచేనాపై నాగ్రహముగల్గి మాతండ్రికన్నులనుదసచేతిక త్తితోఁ బొడిచినైచినన్ను వధించుటకుయత్నింపఁగానేనామహాపదడప్పించికొని పాఱిపోతిని. నాభార్యయునంతకుముందేరెండుసంవత్సరములక్రిందటఁ బరలోకగతురాలైనందున నప్పటికి నేఁడెనిమిదేండ్లవయసుగలనాచిన్న కుమారికను శిబిరమున విడిచి నేదేశాంతరములకు మాఱువేషముతో నరుగఁ బూనితిని. తురకలవలన నాకింతద్రోహము జరుగుటచే నెట్ల యిన నల్లాయుద్దీనుపై హిందూరాజులఁబ్రేరేపించి దండెత్తించికసిదీర్చి కొనఁ దలఁచి నేను దక్షిణహిందూదేశమునకుఁబోయి మహారాష్ట్ర రాజగురామదేవుని మిత్రోఁ గలియున ట్లొడఁబఱచి వారియొద్దనుండి మీకు తరములగూడఁ దెచ్చితినికాని మధురానగరమున నేనొకపాడు దేవాలయమునయోగివేషముతోనుండరహిస్యముగానేగకులునన్ను యమునానదిలోఁ బడఁద్రోసి యాకాగితములనుహరించిరి. ఈత వచ్చినవాఁడ నగుటచే దైవానుగ్రహమున నే నాజలగండమ్మునుండి బైటఁబడి, గోసాయివేషముతోఁ బాలిగ్రామము కరిగి యచ్చట

నాతండ్రి యగునా రాయణసింగును నాముద్దుకూఁతురగు హేమలతయు బ్రిదికి యుండుటకు సుతసించి రహిచూనుఖాను హేమలతను బెఱఁ బెట్ట నుంకించుచుండ నామెయుత్సించి కుల్వానగరముకుఁ దోడ్కొని పోయి నాస్నేహితుఁ డగుశివప్రసాదునింట నుంచితిని. తరువాత రాజ స్థానముపైఁ జకిన ర్తి దండెత్తు ననుచూట విని ఢిల్లీసగరమునజరగు చర్యలను గ్రహించి రాజపుత్రుల కెఱిఁగింపఁ గోరి కులుందరు ఫకీ రుగా రహిమానుఖానువద్దనుండి రహస్యములు వైటకుఁ దీసితిని. అంతటనుండియు నేనిసగరమునఁ బదాసందయోగివేషముతో నుండి రాజపుత్రులసైమముసకు నాతపస్సున్నెల్ల భారవోసితిని. ఆరాత్రిమహా రాణాలక్ష్మణసింగుగారిని మరసింగు సాహాయ్యముబలననరక్షించిన సంతభట్టును, జ్ఞానాసంపన్నస్వాములవారివేషముపైచ్చి.ని యుత్తరములు దెచ్చిపాండురంగనాథునిఁ బట్టికొని వసంతభట్టును జంపించి పాండు రంగనాథుని మీకప్పగించితిని. నే ననేకసేవకుల నుంచికొని వారిని నానాభాగముల కంపి వసంతభట్టాదులరహస్యముల నెఱిఁగి నేఁపతుర కల నోడించి సఫలమనోరథుఁడనైతిని. నా పేరుజనార్దనసింగు. హేమ లతనాకూఁతురు. అంధుఁడగునారాయణసింగు నాతండ్రి. హేమలత నావద్దకు వచ్చినది. కాని నాతండ్రిజాడలుదెలియలేదు. ఎఱిఁగిన వా రున్నయెడల నా కాతనిజాడ నెఱిఁగించి మన్ను ధన్యునిజేయుఁడు. నా కుమార్తెను మదనసింగునకిచ్చి వివాహము చేసెదను. ఇట్లు జనార్దన సింగు తనపూర్వవృత్తాంతమును సభ్యులకుఁ దెలియఁజేయ వారాశ్చ ర్యపడి యండఱు నాతనివంక దృష్టి నిలిపి చూచు చుండ. హేమలత చిత్తూరునగరమున నున్న జనియు నామెను దనకిచ్చి వివాహము చేయుట నిశ్చయమనియు జనార్దనసింగు పలుకుటచే మొదట మదన సింగు మిగుల నుప్పొంగుచు నారాయణసింగు తనగృహమునున్నట్లా తనితోఁ జెప్పి తనతోఁ బిమ్మని పిలిచెను. పాలిగామముఁడి రాజస్థాన

మున కాయంధుఁడు వచ్చుట కాశ్చర్యము నొంది జనార్దనసింగుచిర కాలముకిఁదటఁజూచినతనతండ్రినిపరిఁపఁగోరి రాజాయొద్దనసభ్యుల కడను సెలవుగైకొని తనమరమునకుఁజని యొకపల్లకిలో హేమలతను గూర్చుండఁజెటి వెంటఁజెట్టికొని మదనసింగులోనరిగెను. చిరకాలము నుండి పరస్పరవియోగముగలయా ప్తబంధువుల విచిత్రసమ్మేళనము నేత్రోత్సవముగఁ జూడఁగోరి భీమసింగును సభ్యులను మహారాజాతో బయలుదేఱి మదనసింగుగృహమునకుఁజనిరి. మదనసింగు తనయదృష్ట వశమునఁ గనగృహముఁలంకరించిన మహారాణాపరిశ్రమలకు యథా శక్తిని గొనివించి యత్యాసక్తము లిడ వారంగణముఁ గూర్చుండిరి. మనుమరాలు గనఁబడనందులకు దుఃఖించుచున్న నారాయణసింగు నొద్దకుఁ జని, మదనసింగు "తాతా! మీహేమలతనచ్చిరిదిసుమీ!" యని పలికెను. ఱోడనే నారాయణసింగదరిపడి "నాయనా! ఏదీ! మా హేమలత? ఏదీ! నాయనా! నిజమేనా చెప్పుచెప్పు"మని వేగిరపడు చుండఁగంతలో హేమలత మేఘములచాటునమెఱుపులెనచ్చి "దాదా! దాదా!" అని పిలుచుచు నానందాతిశయమున రన్యపురుషు లుండి రనుమాట మఱచి యానందభాష్పములతో ముసలివాని యొడిలోఁ గూర్చుండి యతనికంఠమును గట్టిగఁగౌగిలించుకొనివిలపింపసాగెను. నారాయణసింగునుమనుమరాలిపైఁ జేయివైచి కనులనుండి భాష్పము లామెశిరముపైఁబడ "అమ్మా! నాటికినేఁడు నిన్ను జూచితిని. నిన్ను జూచి యానందించుటకు నీతండ్రి లేఁడు గదా తల్లీ"యని పరిపరిభం గులఁ దనసంతాపసంతోషములను మాటలచేతను జేష్టలచేతను దెలుపు చుండెను. అప్పుడు మదనసింగు వృద్ధునితో "తాతా! నీకుమారుఁడు వచ్చినాఁడు చూచెదవా!" యని పలుక నారాయణసింగు తనపుత్రిఁ డావఱకె యలాయుద్దీనుచక్రనర్తిచే జంపఁబడినట్లు గృహమగునమ్మ కముగలవాఁ డగుటచే నామాటనమ్మక "నాయనా! మీరు నన్నేల

పరిహసించెదరు! నాకొడుకెక్కడ ? నాకగపడుటెక్కడ? జలాలుద్దీను చచ్చుటకుము దాగాతి నాకును నాకుమారునకును ఋణముతీరినది. అటువంటి పుత్రిరత్నము నావంటిపాపకర్ముల కేలపక్కను? నాయనా ! జనార్దనసింగూ! ఇక నాకగపడవుగని" అని విలపించుచున్న నారాయణసింగుమాటల కడ్డముపచ్చి "జనార్దనసింగు దాదా! నామాటల నానవాలుపట్టఁజాలవా? నేనుజనార్దనసింగును. ఆరాత్రి నేనల్లాయుద్దీను చేతఁ బడకుండ డైవాసుగ్రహమునబ్రతికి శిబిరమున విడిచి యింత కాలమును మాఱువేషముతో బహుదేశములఁదిరిగి సమస్తయాత్రలు సేవించి తుదకుఁ భాలిగ్రామమునకు నచ్చి మీరు బ్రతికియుండుట నెఱిఁగి మఱశ్శాంతిఁ గలిగియుండి నేఁడుగలిసికొన్నాను" అనిజనార్దనసింగు తన పూర్వాశ్రమవృత్తాంతమును నెఱిఁగింప నారాయణసింగు వానికింరమునబట్టి తనకుమారుఁడని తెలిసికొని యక్కునఁ జేర్చి, యనిర్వాచ్యానందము నొంది "నాయనా! చక్రవర్తి నాకన్నులను బొడిచివేయకముందు నిన్ను గన్నులారఁజూచినాఁడను. నేఁడు నిన్నుఁ జూచి సంతోషింపనాకుఁ గన్నులులేవు. అయినను నీవును హేమలతయు నాకు రెండుకన్నులయి యున్నారు. మీరు దొరకుటె నాకు గనులు లభించుట" యని పలికి సంతోషమున వెఱ్ఱివానివలె నుండెను. జనార్దనసింగు హేమలతను శివప్రసాదుగృహమునకుఁ గొనిపోవునాఁడు గాని యీరెండుదినములలోఁ దనయొద్దనున్నపుడుగాని, తానాపెకుఁ దండ్రి యగుటఁజెప్పనందున దనకు జ్వరముతగిలినప్పుడు రక్షరేఖ గట్టిన గోసాయియె తనతండ్రియని హేమలత పృథమపర్యాయమున విని విస్మయమొందెను. తా నామెనువిడిచిపోవునాఁటి కెనిమిదినంవత్సరములబాలికగ నుండి నేఁడు సంపూర్ణయౌవనయై యుండుటచే జనార్దనసింగు చాలకాలమున కగపడిన కూఁతును ముద్దుపెట్టుకొని యొడిలోఁ గూర్చుండఁబెట్టుకొనెను. తరువాత సువర్ణభాయి హేమ

లతను జూడఁగోరినందున జనార్దనసింగామెను లోనికంపెను. సువర్ణ యు హేమలత సౌందర్యాదులను, మొగమునరసపుత్రికళను, సత్కుల జాతచిహ్నములను విసయసంపత్తినిజూచి యీమె యెట్లయినఁ దన కుమారునకిల్లాలై బాలుఁడని కోరుచుండెను. అప్పుడు మదనసింగు జనార్దనసింగును జూచి "అయ్యా! హేమలతకు సహోదరుఁడైన కుమారసింగెచట నున్నాఁడు? అతఁడు దినమున, మీమతిముఖము వచ్చెఁగద" అని యడుగ "నాయనా! ఆకుమారసింగే యీహేమలతయయ్యెను. యుద్ధమునందు జరిగినకలకలములో హేమలత దుష్టుల పాలఁబడకుండఁ బురుషవేషము వైచికొని యీమెను పెట్టుకొన్నది." అని జనార్దనసింగుత్తరముచెప్పెను. హేమలతయొక్క సమయోచిత బుద్ధికిని యుక్తికిని మదనసింగాశ్చర్యపడుచుండ నప్పుడు భీమసింగు లక్ష్మణసింగునెదుట, జనార్దనసింగు హేమలతను మదనసింగునకిచ్చి వివాహము చేసెదనని చెప్పి, తనతండ్రికిని నావివాహ మిష్ట మగుటచే దద్విషయపర్యత్నముల నొనరుప్పఁడని భీమసింగుతోడను దిక్కునరసపుత్రులతోడను జెప్పెను. పరితాపసింగు మృతికొందుటచే బెద్దలెవ్వరును లేరని మదనసింగుపట్టుమున భీమసింగు సర్వపర్యత్నములనుజేయించి పందిళ్ళు వేయించెను. నారాయణసింగు జనార్దనసింగును హేమలత వివాహ మహోత్సవమునకును దమకుందిరమునకు రండని భీమసింగు పిలిచికొనిపోయెను. సంపూర్ణశరత్కాలచంద్రిమండలము సహసించు హేమలతముఖము నవలోకించి ముద్దుపెట్టుకొనిమెఱుఁగు దీగఁబోలు నామె దేహమును బిగ్గఁగౌగిలించికొను నిమిష మెన్నఁడు వచ్చునాయని మదనసింగు నిమిష మొకగడియవలె గడుపుచుండెను. ఏపొందిన మన్మథునివలె నల్లపట్టుకుచ్చులఁ బోలుమీసముతోడను నీలోత్పలములనంటి నేత్రములతోడను సంపూర్ణచంద్రబింబమువంటి ముఖముతోడను దనహృదయమును బోయకున్న మదనసింగును దలఁచి

కొని హేమలతయు వానిఁ గలిసికొనుచుండిన మెదురుచూచుచుండెను. అంతట నొక నుదినమున సుముహూర్త మేర్పడఁగా జనార్దనసింగు హేమలతామదనసింగులకు సకలరాజపుత్రముఖ్యులనన్నిధనిమహావిభవముతో భేరీమృదంగాదిమంగళధ్వనులతో వివాహము గావించెను. పద్మసీదేవి హేమలతయొక్క వినయాదినుగుణములకు మెచ్చియో, పుత్రసనూనఁడైన మదనసింగుపైఁ గలప్రేమనెంచియో, యామెకు సమస్తాభరణములను బెట్టి తనయింటఁ బెండ్లికుమార్తెనుజేసెను. చూచినవారందఱు సది యనకులదాంపత్యమనిపొగడ హేమలత మదనసింగును వివాహమాడెను. వివాహమహోత్సవ మైదునాళ్లును మహావైభవముతో నడచెను. మదనసిం గేకపత్నీవ్రతస్థుఁడై విద్యా మంతురాలయిన యామెసౌంగత్యముచే నపారసౌఖ్యము నొందుచు నారాయణసింగుతోడను మామగారితోడను సుఖముగాఁగాలక్షేపము చేయుచుండెను. వివాహమైన నెలదినముల కబ్దుల్ఖరీమువలని మదనసింగు భీమసింగునకుజూపి యాతఁడు ఫ్లేచ్ఛరాజ్యమును బాసి చిత్తూరురాజ్యమున నుండుట కనుజ్ఞ వేఁడుచుండుటఁ దెలియఁ జేయ భీమసింగందులకు సంతోషించి యాతనికి నెలకుఁ బదివేలవరాలవేత నముగలయుద్యోగమునిచ్చి యాతని కుటుంబమునుగూడ రప్పించెను. అనాఁటనుండియు మొలవి చిత్తూరువాస్తవ్యుఁడై మహారాణాకొలువు నొనఁగెను.

తరువాత హేమలత సుఖముగనున్న వార్తను శివప్రసాదునకుఁ జంద్రసేనునకును దెలియఁజేయుటకు మదనసింగు వారికడకు మనుష్యులనంపెను. హేమలత తనకుఁ గడునహితయొసర్చినచంద్రావతి కుత్తరము వ్రాసి యామనుష్యులచేతి కిచ్చెను. హేమలతామదనసిం గులయనురాగఫలమై, వివాహమైన రెండు సంవత్సరములనాఁటికి వారి కొకకుమారుఁడుదయించెను. అతనికి మదనసింగు మాధవసిం

గని తనతండ్రిపేరు పెట్టెను. తరువాత వారి కనేకులు కుమారులు గుమార్తెలుం జనించిరి. మదనసింగు రాజభక్తియుక్తుడై తనతండ్రి కంటెను బినతండ్రికంటెను బరాకర్రిమమునఁ బేరుగాంచి శత్రుపుంజక బక్కలోబల్లెమై రాణాకు గుండెకాయ యై పృథ్వీపాత్రాభివృద్ధి గలిగి వర్ధిల్లుచుండెను.

సంపూర్ణము.



శ్రీసుజనరంజనీ ముద్రాక్షరశాల, రాజమహేంద్రివరము.